# రాయలసీమకథాసాహిత్యం – వృత్తిజీవితచిత్రణ

(హైదరాబాదు విశ్వవిద్యాలయం తెలుగుశాఖకు సమర్పించిన పిహెచ్.డి. పరిశోధన గ్రంథం)


పరిశోధన

**శ్రీధర్ కందుకూరు**

పర్యవేక్షణ

**ప్రొఫెసర్ తుమ్మల రామకృష్ణ**

తెలుగు శాఖ

మానవీయశాస్త్రాల విభాగం

హైదరాబాదు విశ్వవిద్యాలయం

హైదరాబాదు – 500 046.

# Rāyalasīma kathā sāhityaṁ - vr̥tti jīvita citraṇa

(Rayalaseema katha sahitym – vrutti jeevitha chitrana)

A Thesis submitted to the University of Hyderabad in partial fulfilment of the requirements for the award of

Doctor of Philosophy

in Telugu

By

Sreedhar Kandukuru

Regd. No. 15HTPH04

Under supervision of

Prof. Tummala Ramakrishna

Department of Telugu

School of Humanities

University of Hyderabad

Hyderabad -46

# DECLARATION

I, **Sreedhar Kandukuru,** hereby declare that this Thesis entitled "**Rayalaseema katha sahityam – vrutti jeevitha chitrana**" Submitted by me under the guidance and supervision of **Prof. Tummala Ramakrishna** is a bonafide research work. I also declare that it has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma. I hereby agree that my thesis can be deposited in Shodganga/ INFLIBNET

Date: **Sreedhar Kandukuru**
Place: Hyderabad Regd. No.15HTPH04

# CERTIFICATE

This is to certify the Thesis entitled **“Rayalaseema katha sahityam – vrutti jeevitha chitrana”** submitted by **Mr. Sreedhar kandukuru,** bearing **Regd. no. 15HTPH04** in partial fulfilment of the requirements for the award of Doctor of Philosophy in the School of Humanities, Department of Telugu is a bonafide work carried out by him under my supervision and guidance.

The thesis is free from plagiarism and has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma.

**A. Published in the following publications:**

1. “**Rayalaseema vrutti katha sahityam - parisheelana”** (ISSN NO: 2456-4702), vol. 16. Issue no.11(2) November 2019. BHAVA VEENA. Ugc approval no.42500
2. **“Rayalaseema vrutti kathallo – samskruthi sampradayaalu”** (ISSN NO: 2277-7881), vol.9. issue no.6(7) june 2020. International journal of multi disciplinary educational research.

**B. Presented papers& participated in the following conferences:**

1 **“Rayalaseema vrutti kathallo – samskruthi sampradayaalu”** (National Seminar), by The Department of Telugu D.K. GOVT. College for women Nellore.ap
2. **“Rayalaseema vrutti kathallo – vastuvu, katha kathanam”** (National Seminar) by the Department of Telugu the pedanandipadu college of atrs& sciences govt. college, pedanandipadu, guntur.ap.
3. Topic **Telugu Research methods** organised by The Department of Telugu D.K. GOVT. College for women Nellore.ap.

Further, the Student has passed the following courses towards fulfillment of coursework requirement for Ph.D./was exempted from doing coursework (recommended by Doctoral Committee) on the basis of the following courses passed during his M. Phil., program and the M.Phil, degree was awarded.

| Course Code | Name | Credits | pass/fail |
|---|---|---|---|
| 1. TL700 | Research Methodology | 4.00 | PASS (A) |
| 2. TL701 | History of Telugu Research | 4.00 | PASS (A) |
| 3. TL702 | Studies in Specialized Area | 4.00 | PASS (A) |
| 4. TL703 | Broad Field | 4.00 | PASS (A) |

I

**Research Supervisor** **Head, Telugu** **Dean, Humanities**

# విషయసూచిక

పుట సంఖ్య


కృతజ్ఞతలు

ప్రవేశిక 1

1. ఉపోద్ఘాతం 1

2. పరిశోధన ఆవశ్యకత 2

3. పరిశోధన పరిధి 3

4. పూర్వపరిశోధనలు 3

5. అధ్యాయ విభజన 5

6. ఆంధ్రప్రదేశ్ లో వెనకబడిన కులాల జాబితా (BCలు) 6

7. వృత్తికథల పట్టిక 13

**అధ్యాయం – 1**

**రాయలసీమ భౌగోళిక స్వరూపం**

1.0. పరిచయం 18

**1.1. రాయలసీమ చారిత్రక అంశాలు** 18

1.1.1. రాయలసీమ ఆధునిక చరిత్ర 20

1.2. **భౌగోళిక స్వరూపం** 21

1.2.1. శీతోష్ణస్థితులు 22

1.2.2. నదులు 22

1.2.3. ఉష్ణోగ్రత 23

1.2.4. వర్షపాతం 24

**1.3. రాయలసీమ – జిల్లాల ఏర్పాటు** 24

1.3.1. చిత్తూరు జిల్లా 24

1.3.2. కడప జిల్లా 26

1.3.3. అనంతపురం జిల్లా 27

1.3.4. కర్నూలు జిల్లా 28

# అధ్యాయం – ౨

# రాయలసీమ కథాసాహిత్యం – పరిచయం


2.0. పరిచయం 29

**2.1. రాయలసీమ తొలికథ ఏది? 29**

2.1.1. ఋతుచర్య 29

2.1.2. రోజాంబ–శ్వేతాంబ 30

2.1.3. కడపటి పైసా 30

**2.2. అనంతపురంజిల్లా కథాసాహిత్యపరిచయం 32**

**2.2.1. రచయితలు 32**

2.2.1.1. ఆంజనేయులు, సీరిపి 33

2.2.1.2. ఆంజనేయులు, బాలగొండ 33

2.2.1.3. ఆలూరి శేషాచార్యులు 34

2.2.1.4. ఇనాక్, కొలకలూరి 34

2.2.1.5. కందాళ శేషాచార్యులు 36

2.2.1.6. కేశవరావు, దేశెట్టి 36

2.2.1.7. చిదంబరరెడ్డి, సడ్లపల్లె 36

2.2.1.8. దేవపుత్ర, చిలుకూరి 36

2.2.1.9. నారాయణ, సింగమనేని 39

2.2.1.10. నారాయణస్వామి, బండి 41

2.2.1.11. పార్థసారథి, సనగరం 42

2.2.1.12. ప్రసాద్, ఎస్వీ 42

2.2.1.13. భాషా, జి 42

2.2.1.14. మహర్షి, జి.ఆర్ 43

2.2.1.15. రఘుబాబు 43

2.2.1.16. రమణ జీవి 44

2.2.1.17. రమేశ్, బద్వేలి 44

2.2.1.18. రాఘవేంద్రరావు, కల్లూరి 45

2.2.1.19. రామకృష్ణ, జి 45

2.2.1.20. రాయుడు, కె.యం 46

2.2.1.21. విద్వాన్ విశ్వం 46

2.2.1.22. శాంతి నారాయణ 47

2.2.1.23. శ్రీనివాస్, అంకె 48

2.2.1.24. షరీఫ్, జూటూరు 49

2.2.1.25. హిదయతుల్లా, దాముగుట్ల 49

**2.2.2. అనంతపురంజిల్లా కథారచయిత్రులు** 49

2.2.2.1. కస్తూరి వేంకట సుబ్బమ్మ 49

2.2.2.2. జయలక్ష్మిరాజు, ఎ 49

2.2.2.3. దీవెన, చిలుకూరి 49

2.2.2.4. దేవకి 50

2.2.2.5. నిర్మలారాణి, జి 50

2.2.2.6. లక్ష్మిదేవి, కుడాల 50

2.2.2.7. శశికళ, ఆర్ 50

2.2.2.8. షహనాజ్ 51

**2.3. చిత్తూరుజిల్లా కథాసాహిత్యపరిచయం** **51**

2.3.1. రచయితలు 53

2.3.1.1. అబ్దుల్‌ఖాదర్, వేంపల్లి 53

2.3.1.2. అర్జున, గార్ల 54

2.3.1.3. కామేశ్వరరావు, టేకుమళ్ళ 54

2.3.1.4. కాశీనాథ విశ్వం 54

2.3.1.5. కృష్ణమూర్తి, టి.ఎస్.ఎ. 55

2.3.1.6. కృష్ణమూర్తి, నాయుని 55

2.3.1.7. కృష్ణారెడ్డి, పులికంటి 56

2.3.1.8. కేశవరెడ్డి, పెనుమూరు 59

| | |
|---|---|
| 2.3.1.9. కొండమాచార్యులు, ముదిపర్తి | 59 |
| 2.3.1.10. గంగాధరం, నూతలపాటి | 60 |
| 2.3.1.11. గురవయ్య, మల్లెల | 61 |
| 2.3.1.12. గురునాథ పిళ్ళై, కలువకుంట్ల | 61 |
| 2.3.1.13. గోపిని కరుణాకర్ | 61 |
| 2.3.1.14. గోవింద్, మూరిశెట్టి | 62 |
| 2.3.1.15. చంద్ర, ఎం.ఆర్. | 62 |
| 2.3.1.16.చంద్రశేఖర్, సి.ఎన్. | 63 |
| 2.3.1.17. జాఫర్, సయ్యద్ | 63 |
| 2.3.1.18. టి. ఆర్మొగం పిళ్ళై | 63 |
| 2.3.1.19. డా॥ కన్నయ్య నాయుడు, లంకిపల్లె | 63 |
| 2.3.1.20. డా॥ రాసాని | 64 |
| 2.3.1.21. త్యాగమూర్తి శర్మ, పురాణం | 65 |
| 2.3.1.22. దామోదరనాయుడు, గార్లపాటి | 65 |
| 2.3.1.23. దేవేంద్రాచారి, సుంకోజి | 66 |
| 2.3.1.24. నరసింహాం, కె.ఎస్.వి. | 66 |
| 2.3.1.25. నరసింహులు గుప్త, ఓలేటి | 66 |
| 2.3.1.26. నరేంద్ర, మధురాంతకం | 67 |
| 2.3.1.27. పాపన్న గుప్త | 68 |
| 2.3.1.28. పూతలపట్టు శ్రీరాముల రెడ్డి | 68 |
| 2.3.1.29. ప్రభాకరరెడ్డి, నక్కల | 68 |
| 2.3.1.30. బాలకృష్ణారెడ్డి, కట్టమంచి | 68 |
| 2.3.1.31. బాలరాజు, కె.యం. | 69 |
| 2.3.1.32. బాలసుబ్రహ్మణ్యం పిళ్ళై, కరణం | 69 |
| 2.3.1.33. బాలాజీ, జిల్లెల | 69 |
| 2.3.1.34. బాలాజీ, పలమనేరు | 69 |
| 2.3.1.35. భాస్కరనాయుడు మన్నవ | 70 |

2.3.1.36. మహేంద్ర, మధురాంతకం 70
2.3.1.37. మురళి, మేర్లపాక 70
2.3.1.38. మోహన్, మేడసాని 71
2.3.1.39. రమణ, కె.ఎస్. 71
2.3.1.40. రవిచంద్రన్, కంపల్లె 72
2.3.1.41. రవినాయుడు, వుజ్జని 72
2.3.1.42. రాజగోపాలనాయుడు, పాటూరి 72
2.3.1.43. రాజారాం, మధురాంతకం 73
2.3.1.44. రామకృష్ణ నాయుడు, కె 77
2.3.1.45. రామకృష్ణ, తుమ్మల 78
2.3.1.46. రామాచార్యులు, శ్రీనివాసపురం 78
2.3.1.47. వీణావాణి, వీరపల్లె (వి. ఆంజనేయుల నాయుడు) 79
2.3.1.48. వెంకటరత్నం, సి.హెచ్ (ద్వారకా) 79
2.3.1.49. వెంకటరామారెడ్డి, అవిలేలి 80
2.3.1.50. వెంకటసుబ్బయ్య, వల్లంపాటి 81
2.3.1.51. వెంకటసుబ్బారెడ్డి, టి 82
2.3.1.52. శైలకుమార్, చిత్తూరి 82
2.3.1.53. శ్రీనివాసులురెడ్డి, పేటశ్రీ 82
2.3.1.54. శ్రీరామచంద్రమూర్తి, జొన్నవిత్తుల 83
2.3.1.55. సత్యనారాయణరావు, వక్కంతం 83
2.3.1.56. సదానంద, కలువకొలను 84
2.3.1.57. సభా, కె (కనక సభాపతి పిళ్ళై) 87
2.3.1.58. సుదర్శనం, ఆర్.ఎస్. 89
2.3.1.59. సుబ్రమణ్యం నాయుడు, నామిని 89
2.3.1.60. సౌదా 91
**2.3.2. చిత్తూరుజిల్లా కథారచయిత్రులు 91**
2.3.2.1. అరుణకుమారి, ఎం.ఆర్. 91

2.3.2.2. అరుణకుమారి, గల్లా 92
2.3.2.3. పుష్పాంజలి, ఎ. 92
2.3.2.4. ప్రేమావతి, దండాల మునిరెడ్డి 92
2.3.2.5. భాగ్యలక్ష్మి, జోలిపాళెం 93
2.3.2.6. మంగమ్మ, జోలిపాళెం 93
2.3.2.7. మధుజ్యోతి, కొలకలూరి 93
2.3.2.8. మైథిలి, బిరుదవోలు 93
2.3.2.9. లీలావతి, పొన్న 93
2.3.2.10. వసుంధరాదేవి, ఆర్.యస్. 94
2.3.2.11. శారద, కాంటూరు 95
2.3.2.12. శారదాదేవి, ఆచంట 95
**2.4. కడపజిల్లా కథాసాహిత్య పరిచయం 96**
2.4.1. రచయితలు 97
2.4.1.1. అనంతకృష్ణశర్మ, చెరువు 97
2.4.1.2. అయ్యగారి నరసింహ మూర్తి 97
2.4.1.3. ఇబ్రహీం 97
2.4.1.4. ఎచ్. మహబూబ్ మియ్యా సాహెబ్ 98
2.4.1.5. ఓబుల్ రెడ్డి, తవ్వా 98
2.4.1.6. కేశవగోపాల్ 98
2.4.1.7. ఖలందర్, ఎన్.ఎస్. 98
2.4.1.8. గంగాధర్, వేంపల్లి 98
2.4.1.9. గోవిందరెడ్డి, సొదుం 99
2.4.1.10. చక్రవేణు 99
2.4.1.11. చదువులబాబు, డి.కె. 100
2.4.1.12. చెన్నారామమూర్తి 100
2.4.1.13. జయరాం, సొదుం 100
2.4.1.14. జానకిరాం, మలిశెట్టి 102

| | |
|---|---|
| 2.4.1.15. డాక్టర్ రామచంద్ర, ఎన్ | 102 |
| 2.4.1.16. దాదాహయత్ | 102 |
| 2.4.1.17. నరసింహారెడ్డి, పి | 104 |
| 2.4.1.18. నాగరాజు, రెడ్డి | 104 |
| 2.4.1.19. నాదమునిరాజు, భారతం | 104 |
| 2.4.1.20. పద్మనాభరెడ్డి, కుప్పిరెడ్డి | 105 |
| 2.4.1.21. ప్రసాద్, బత్తుల | 105 |
| 2.4.1.22. బుచ్చిరెడ్డి, కేతు | 106 |
| 2.4.1.23. బ్రహ్మం, టి.వి. | 106 |
| 2.4.1.24. మహమూద్, ఎస్.పి. | 106 |
| 2.4.1.25. మోహన్, కొమ్మిశెట్టి | 106 |
| 2.4.1.26. మోహ్నా | 106 |
| 2.4.1.27. రమణ, సొదుం | 107 |
| 2.4.1.28. రమణారెడ్డి, ఎం.వి. | 107 |
| 2.4.1.29. రమణారెడ్డి, బిజివేముల | 107 |
| 2.4.1.30. రమేశ్, రాచపూటి | 107 |
| 2.4.1.31. రాధేయ | 108 |
| 2.4.1.32. రామకృష్ణారెడ్డి, పి | 108 |
| 2.4.1.33. రామచంద్రయ్య, ఎ | 109 |
| 2.4.1.34. రామచంద్రారెడ్డి, గుండం | 109 |
| 2.4.1.35. రామచంద్రారెడ్డి, రాచమల్లు | 109 |
| 2.4.1.36. రామసుబ్బారెడ్డి, యస్.పి. | 112 |
| 2.4.1.37. రెడ్డి, వై.సి.వి. | 112 |
| 2.4.1.38. లక్ష్మీకరరాజు, డి | 114 |
| 2.4.1.39. విజయసారథి, నాగులారపు | 114 |
| 2.4.1.40. విశ్వనాథరెడ్డి, కేతు | 114 |
| 2.4.1.41. విశ్వప్రసాద్, పాలగిరి | 118 |

2.4.1.42. వెంకటరామిరెడ్డి, నన్నపురెడ్డి 119

2.4.1.43. వెంకటరెడ్డి, దేవిరెడ్డి 119

2.4.1.44. వేణుగోపాలరెడ్డి, మల్లెమాల 119

2.4.1.45. శంకరరాజు, ముంగర 120

2.4.1.46. శశిశ్రీ 122

2.4.1.47. శ్రీనివాసులు, ఆరవేటి 122

2.4.1.48. షరీఫ్, వేంపల్లె 122

2.4.1.49. సత్యాగ్ని (షేక్‌హుస్సేన్) 122

**2.4.2. కడప జిల్లా కథా రచయిత్రులు 123**

2.4.2.1. అరుణారమణ, కొమ్మద్ది 123

2.4.2.2. డి. పాపమ్మ 123

2.4.2.3. పూండి చెల్లమ్మ 123

2.4.2.4. రాణీ పులోమజాదేవి 123

2.4.2.5. శ్రావణి, సన్నపురెడ్డి 123

**2.5. కర్నూలు జిల్లా కథా సాహిత్యపరిచయం 124**

2.5.1. రచయితలు 125

2.5.1.1. అజీజ్, ఎస్.డి.వి. 125

2.5.1.2. ఆనందరాజు, సంగిపాణి 125

2.5.1.3. ఇనాయతుల్లా 125

2.5.1.4. ఈరన్న సవ్వప్పగారి 125

2.5.1.5. ఉమామహేశ్వర్. జి 125

2.5.1.6. కపిల (చంద్రశేఖర్) 126

2.5.1.7. కుమార్, కె.బి.యస్. 126

2.5.1.8. కృష్ణగోపాల్, బి 126

2.5.1.9. కృష్ణమూర్తి, శిష్టు 126

2.5.1.10. గాడిచర్ల హరిసర్వోత్తమ రావు 126

2.5.1.11. గోపాలకృష్ణ, రాప్తాడు 127

| | |
|---|---|
| 2.5.1.12. చందన్ | 128 |
| 2.5.1.13. జహీర్ అహ్మద్, సయ్యద్ | 128 |
| 2.5.1.14. జానకీరామ్, వాసికోటి | 128 |
| 2.5.1.15. డా॥ రవికృష్ణ, గుర్రాల | 128 |
| 2.5.1.16. డా॥ హరికిషన్, యం | 128 |
| 2.5.1.17. దినకర్ | 129 |
| 2.5.1.18. నాగరాజు, ఎస్ | 129 |
| 2.5.1.19. పాణి | 129 |
| 2.5.1.20. ప్రభాకరశర్మ, వి.ఎస్. | 129 |
| 2.5.1.21. మధుసూదన్, బేరి | 129 |
| 2.5.1.22. మనోహరరావు, దాసరి | 130 |
| 2.5.1.23. రవి, తెలకపల్లి | 130 |
| 2.5.1.24. రాఘవేంద్రరావు, టి | 130 |
| 2.5.1.25. రాజు, కె.ఎన్.ఎస్. | 130 |
| 2.5.1.26. రామకృష్ణ ప్రసాద్, ఈమని | 130 |
| 2.5.1.27. రామచంద్, జి.పి. | 130 |
| 2.5.1.28. రామచంద్రరావు, రంగనాథ | 131 |
| 2.5.1.29. విజేంద్రనాథ్ ప్రసాద్ | 131 |
| 2.5.1.30. విద్వాన్ రమణశాస్త్రి, వెంకట | 131 |
| 2.5.1.31. వియోగి | 131 |
| 2.5.1.32. వెంకటకృష్ణ, జి. | 132 |
| 2.5.1.33. వెంకటేశ్వర్లు, గుంపుల | 132 |
| 2.5.1.34. వెంకటేష్, టి | 133 |
| 2.5.1.35. వేణుగోపాలరావు, నారపరాజు | 133 |
| 2.5.1.36. వేణుగోపాల్, కాశీభట్ల | 133 |
| 2.5.1.37. శర్మ, జె.ఎస్.ఆర్.కె. | 134 |
| 2.5.1.38. శ్రీ మహావిష్ణు, సముద్రపు | 134 |

2.5.1.39. శ్రీనివాసమూర్తి, తీర్థాల 135
2.5.1.40. శ్రీరాగి 135
2.5.1.41. సరస్వతి, యామినీ 135
2.5.1.42. సాయిబాబా, గన్నమరాజు 135
2.5.1.43. సుందరరాజు, నాగప్పగారి 135
2.5.1.44. సుదర్శనరావు, చవాన్ 136
2.5.1.45. సురేశ్‌బాబు, టి. 136
2.5.1.46. స్వరూప్ సిన్హా, బి.వి. 136
2.5.1.47. హెచ్చార్కె (హనుమంత రెడ్డి) 136

**2.5.2. కర్నూలు జిల్లా కథా రచయిత్రులు 137**

2.5.2.1. కమలామణి, చెరుకూరి 137
2.5.2.2. కోమలాదేవి 137
2.5.2.3. చంద్రకళ 137
2.5.2.4. జయ, ఎస్ 137
2.5.2.5. డాక్టర్ శ్రీదేవి, కొండూరి 137
2.5.2.6. నాయకి, ఎ (నాగమ్మ) 138
2.5.2.7. మీరాబాయి, కె 138
2.5.2.8. రుక్మిణి, విరూరు 138
2.5.2.9. రెహతాజ్ బేగం, టి 138
2.5.2.10. వసంత ప్రకాష్ 138
2.5.2.11. విజయలక్ష్మి, చక్కిలం 138
2.5.2.12. విశాల వియోగి 139
2.5.2.13. వెంకటరమణ, కోవెల్ల 139
2.5.2.14. శమంత, రేవనూరి 139
2.5.2.15. సుభాషిణి, కె 139
2.5.2.16. స్వరూపరాణి, చల్లపల్లి 140

## అధ్యాయం - 3

## రాయలసీమ కథాసాహిత్యం – వృత్తి జీవితచిత్రణ


3.0. పరిచయం 141

**3.1. కులవృత్తుల చరిత్ర** 141

**3. 2. తెలుగు సాహిత్యంలో వృత్తుల ప్రస్తావన** 144

3. 2.1. ప్రాచీన సాహిత్యంలో కులవృత్తుల ప్రస్తావన 144

3. 2. 2. కల్పనా సాహిత్యంలో కులవృత్తులు 145

**3.3. మంగలివృత్తి చరిత్ర** 148

3.3.1. ప్రసిద్ధ నాయి బ్రాహ్మణ సంగీత విద్వాంసులు 151

3.3.2. ప్రసిద్ధ నాయీబ్రాహ్మణులు 152

3.3.3. విజ్ఞానశాస్త్రంపై ఆధిక్యం 152

3.3.4. ఇతర దేశాలకు తరలిపోయిన గ్రంథాలు 153

3.3.5. ఉపనయన సాంప్రదాయం 154

3.3.6. మంగలి చేసే పనులు 154

**3.3.7. మంగలి వృత్తి కథలు** 154

3.3.7.1. తలలేనోడు 154

3.3.7.2. పల్లె మంగలి కతలు 156

3.3.7.2.1. అడపం 156

3.3.7.2.2. అతడు బయల్దేరాడు 159

3.3.7.2.3. అడివోడు 161

3.3.7.3. మహావిద్వాంసుడు 163

3.3.7.4. దృశ్యాదృశ్యం 164

3.3.7.5. నీ లీల పాడెద దేవా 165

3.3.7.6. మంగలి వృత్తి ఇతర కథలు 165

**3.4. చాకలి వృత్తి చరిత్ర** 166

3.4.1. మాచయ్య పటం కథ 168

3.4.2. సామాజిక పాత్ర 170

3.4.3. చాకలి సామెతలు 171

**3.4.4. చాకలి వృత్తి కథలు** 172

3.4.4.1. పిండీకృత శాటి 172

3. 4. 4. 2. మ్యార 172

3.4.4.3. గంగమ్మ తల్లి సాక్షిగా 174

3.4.4.4. కాలిన గూడు 175

3.4.4.5. చాకలివృత్తి ఇతర కథలు 176

**3.5. చేనేతవృత్తి చరిత్ర** 177

3.5.1. పద్మశాలీ అర్థ వివరణ 177

3.5.2. పద్మశాలి ఎవరు? 177

3.5.3. కులం మూలాలు 178

**3.5.4. చేనేత వృత్తి కథలు** 179

3.5.4.1. ఏటిఒడ్డు చేపలు 179

3.5.4.2. సంకట విమోచని 179

3.5.4.3. ఈ తాళి చాలు 180

**3.6. కురుబ వృత్తి చరిత్ర** 180

3.6.1. ఒగ్గుకథ 182

**3.6.2. కురబ వృత్తి కథలు** 183

3.6.2.1. అవశేషం. 183

3.6.2.2. నాలుగో నాటకం 184

**3.7. యాదవుల వృత్తి చరిత్ర** **184**
3.7.1. యాదవ వంశం 184
3.7.2. యాదవులలో రాజకీయ ప్రముఖులు 185
3.7.3. యాదవ సంబంధిత ఇతర తెగలు 185
**3.7.4. యాదవ వృత్తి కథలు** **185**
3.7.4.1. చిచ్చు 185
**3.8. దాసరివృత్తి  చరిత్ర** 187
**3.8.1. దాసరివృత్తి కథలు** 188
3.8.1. 1. గరుడస్తంభం 188
3.8.1.2. మాయమైన గానం 189
**3.9. కంసాలివృత్తి చరిత్ర** 190
3.9.1. వృత్పత్తి 190
3.9.2. అయోకారుడు 191
3.9.3. ధారుకారుడు 191
3.9.4. కాంస్యకారుడు 191
3.9.5. శిల్పకారుడు 191
3.8.6. స్వర్ణకారుడు 192
**3.9.7. కంసాలివృత్తి కథలు** 192
3.9.7.1. కొలిమి. 1193
3.9.7.2. అన్నంగుడ్డ 193
3.9.7.3. సానరాయి 193
**3.10. కుమ్మరి కులవృత్తి చరిత్ర** 194
3.10.1. మూల కథలు 194
3.10.2. కుమ్మరి కుండలను తయారు చేసే విధానం 195

3.10.3. కుటీర పరిశ్రమగా కుమ్మరం 197

**3.10.4. కుమ్మరి వృత్తి కథలు** 197

3.10.4.1. వెన్నెల బొమ్మలు 197

3.10.4.2. మూలాధార చక్రం 198

**3.11. గౌడవృత్తి చరిత్ర** **199**

**3.11.1.** కల్లుగీతవారు 200

3.11.2. రాజకీయ గౌడ ప్రముఖులు 201

**3.11.3. గౌడవృత్తి కథలు** **201**

3.11.3.1. కల్లుముంత 201

## అధ్యాయం – 4

## వృత్తిజీవనచిత్రణ కథలు – వస్తుశిల్పాలు

4.0. పరిచయం 203

**4.1. వస్తు వైవిధ్యం** 205

**4.2. పాత్ర చిత్రణ** 208

4.2.1 మొగిలప్ప, నరసయ్య (అడపం కథ) 208

4.2.2. గూగుడు, రత్నయ్య (పిండీకృతశాటి) 209

4.2.3. నరసింహులు, నాగరాజ్ (కాలిన గూడు) 209

4.2.4. రాంబాబు (మ్యార) 209

4.2.5. నారాయణ (గరుడ స్తంభం) 210

**4.3. కథా కథనం** 210

4.3.1. ప్రథమ పురుష కథనం 210

4.3.2. ఉత్తమ పురుష కథనం 211

4.3.3. లేఖా కథనం 212

**4.4. సంఘర్షణ** 213

**4.5. సన్నివేశం** 214

**4.6. ఎత్తుగడ** 215

4.6.1. సంభాషణాత్మక ఎత్తుగడ 215

4.6.2. నేరుగా కథను ప్రారంభించే ఎత్తుగడ 216

4.6.3. వర్ణనాత్మక ఎత్తుగడ 216

**4.7. సంఘటన/సంవిధానం** 217

**4.8. ముగింపు** 218

4.8.1. పాత్రలకు సంబంధించిన ముగింపు 219

4.8.2. సాధారణ ముగింపు 219

4.8.3. ఆశ్చర్యాత్మకమైన ముగింపు 219

4.8.4. విషాదాత్మకమైన ముగింపు 220

**4. 9. శీర్షిక** 220

**4.10. శైలి** **221**

## అధ్యాయం – 5

## వృత్తి జీవన చిత్రణ కథలు – భాషా వైవిధ్యం

5.1. కథారచన భాష 224

**5.2. భాష వైవిధ్యం** 224

5.2.1. వృత్తి కథల్లో మాండలికం 226

**5.3. తెలుగు జాతీయాలు** 231

5.3.1. వృత్తికథల్లో జాతీయాలు 232

**5.4. తెలుగు సామెతలు** 235

5.4.1. వృత్తికథల్లో సామెతలు 237

5.5. ధ్వన్యనుకరణ పదాలు 238

5.6. అన్యదేశ్యాలు 240

5.7. మంగలి వృత్తి పదాలు 243

5.8. చేనేత వృత్తి పదాలు 244

5.9. చాకలి వృత్తి పదాలు 245

5.10. కురబ/యాదవ/ గొల్ల వృత్తి పదాలు 246

5.11. కంసాలి వృత్తి పదాలు 247

5.12. కుమ్మరి వృత్తి పదాలు 248

5.13. గౌడ వృత్తిపదాలు 249

5.14. దాసరి వృత్తిపదాలు 249

సింహావలోకనం 250

పరిశోధన ఫలితాలు 255

ఉపయుక్తగ్రంథ సూచి 257

అనుబంధం 264

ప్రచురణ పొందిన పరిశోధన పత్రాలు

సదస్సులలో పొందిన ప్రశంసా పత్రాలు

# కృతజ్ఞతలు

- దిగువ మధ్యతరగతి కుటుంబాల్లో పుట్టినా, 'మన కష్టానికి ఎప్పుడో ఒకప్పుడు ఫలితం దక్కుతుందని' చెప్పి ఉన్నత విద్యవైపు ప్రోత్సహించిన తల్లిదండ్రులు రామాంజులమ్మ, రెడ్డెప్పలకు...
- విద్యా సంబంధమైన పరిశోధనలు సమాజాన్ని అర్థం చేసుకోవడానికి, సమాజ అభివృద్ధికి ఉపయోగపడాలని భావించి, జీవితం పట్ల, సాహిత్యం పట్ల, పరిశోధన పట్ల, ఇంకా చాలా విషయాల పట్ల అవగాహన కల్పించి, నిర్మాణాత్మకంగా, ప్రణాళికాబద్ధంగా నా పరిశోధన కొనసాగడానికి కారకులైన మా గురువు తుమ్మల రామకృష్ణ గారికి...
- మమ్మల్ని విద్యార్థులుగా గాక తోడబుట్టిన అన్నదమ్ములుగా భావించి ఆధరించిన శ్రీమతి విజయలక్ష్మి గారికి(గురువుగారి భార్య)......
- పరిశోధన సమయంలో సంపూర్ణ సహకారం అందించిన శ్రీమతి దివ్యవాణికి....
- విద్యాపరంగా ఉన్నతిని కోరుకునే అక్కబావలకు, అన్నవదినలకు....
- తెలుగుశాఖలో పరిశోధన చేయడానికి అవకాశం కల్పించిన విశ్వవిద్యాలయానికి...
- తెలుగు సెమినార్ల ద్వారా పిల్లలు చాలా విషయాలు తెలుసుకుంటారు అని ఎప్పుడూ సెమినార్లు నిర్వహించే హ్యుమానిటీస్ డీన్ ఆచార్య శరత్ జ్యోత్స్నారాణి గారికి...
- ఎప్పుడు కనిపించినా ఆప్యాయంగా పలకరించి పరిశోధన వివరాలు అడిగి తెలుసుకునే ఇప్పటి తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య అరుణకుమారి గారికి...
- ఏ సమస్య ఎదురైనా హాయిగా నవ్వుతూ పరిష్కరించుకోవాలి అని చెప్పే ఆచార్య రాములుగారికి,
- ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నప్పటికీ మంచితనంతో విద్యార్థులతో స్నేహభావంతో పలకరించే ఆచార్య దార్ల వేంకటేశ్వరరావుగారికి...
- ఎక్కడ కనిపించినా శ్రీధర్ అని పేరుపెట్టి పిలిచి పరిశోధన పూర్తి చేయి అని ఎప్పుడూ ప్రోత్సహించే ఆచార్య ఎండ్లూరి సుధాకర్ గారికి...

- పరిశోధనలో నిరంతరం కృషి చేస్తున్న ఆచార్య గోనా నాయక్ గారికి, ఆచార్య పమ్మి పవన్ కుమార్ గారికి, ఆచార్య విజయలక్ష్మి గారికి, డా. బాణాల భుజంగ రెడ్డి గారికి, డా. విజయకుమారి గారికి...
- పరిశోధనలో కథల సేకరణకు సహకరించిన డా. సతీష్, డా. నాగరాజు అన్నలకు...
- అలాగే హైదరాబాదు విశ్వవిద్యాలయం గ్రంథాలయ సిబ్బందికి, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాయం గ్రంథాలయ సిబ్బందికి, సి.పి.బ్రౌన్. గ్రంథాలయ సిబ్బందికి...
- పరిశోధనకు సంబంధించిన కథలు రాసిన కథకులకి, కథల సేకరణకు బాగా ఉపయోగపడిన కథానిలయం నిర్వాహకులకి....
- ఎల్లప్పుడూ తోడునీడగా ఉండే నా మిత్రబృందానికి....
- సకాలంలో పరిశోధన పూర్తి కావడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు

కృతజ్ఞతలు

# ం. ప్రవేశిక

## 1. ఉపోద్ఘాతం

ఆంగ్ల భాషాసాహిత్యాల ప్రభావంతో తెలుగులో ఆధునిక సాహిత్య ప్రక్రియలు పుట్టుకొచ్చాయి. ఆధునిక సాహిత్య వచన ప్రక్రియల్లో కథానిక ప్రక్రియ విలక్షణమైనది, విశిష్టమైనది. చిన్న నిడివిలో తక్కువ పాత్రలతో, తక్కువ సంభాషణలతో కథన రూపంలో ఉండేదే కథానిక. కథానిక చిన్నదిగా ఉంటుంది. ఆంగ్లంలో కథానికను short story అని అంటారు. తెలుగులో మొదటి కథానిక రచయితగా గురజాడను చాలా మంది ఆమోదిస్తున్నారు. కానీ, గురజాడ కన్నా ముందే బండారు అచ్చమాంబ, రాయసం వేంకట శివుడు, ఆచంట వెంకటరాయ శర్మ ఇంకా కొంతమంది కథకులు, కథకుల పేరులేని మరికొన్ని కథానికలు ఉన్నాయని వివనమూర్తి సంపాదకత్వం వహించిన '**దిద్దుబాటలు**' (తానా ప్రచురణలు. 2015) ద్వారా తెలుస్తుంది. కాబట్టి నూతన పరిశోధనల ద్వారా చరిత్రను సవరించుకోవాల్సిన అవసరం తప్పనిసరిగా ఉంటుంది.

రాయలసీమలోని కథాసాహిత్యం గురించి తెలుసుకోవాలని ఈ పరిశోధనకు పూనుకున్నాను. రాయలసీమ భౌగోళికంగా మిగిలిన తెలుగు ప్రాంతాల కన్నా భిన్నమైనది. రాయలసీమ ప్రాంతంలో వృత్తులు చేసుకొంటూ జీవనం సాగించే కుటుంబాలు ఎక్కువ. అయితే తెలుగు కథా సాహిత్యంలో వృత్తి జీవన కథలు చాలా ఆలస్యంగానే ప్రారంభమైనాయి. 1925 ప్రాంతంలో చింతా దీక్షితులు సంచారజాతులపై కథలు రాసినా వాటి ప్రభావంతో విరివిగా కథలు వెలువడలేదు. 1970 దశకంలోనే ఒకటి రెండు బలమైన వృత్తిజీవన కథలు వెలువడినట్లు తెలుస్తోంది. కారణం ఆయా వృత్తులపై ఆధారపడి బ్రతికిన వాళ్ళ కుటుంబాల్లోని వారికి విద్యాగంధం లేకపోవడమే. ప్రజాస్వామిక భావాలు, విద్య అందుబాటులోకి వచ్చిన తర్వాతనే విభిన్న శ్రేణుల్లోంచి కథకులు పుట్టుకొచ్చారు. రాయలసీమ నుండి 1990 తర్వాత విరివిగా వృత్తికథలు వచ్చాయి. నేను రాయలసీమ ప్రాంతానికి, అలాగే కులవృత్తి నేపథ్యం గల కుటుంబానికి

చెందినవాణ్ణి కనుక అక్కడ నుండి వెలువడిన కథా సాహిత్యంలో వృత్తి జీవితం గురించి పరిశోధన చేయాలనే సంకల్పంతో **రాయలసీమ కథాసాహిత్యం – వృత్తి జీవిత చిత్రణ** అనే అంశంతో పరిశోధన చేశాను.

## 2. పరిశోధన ఆవశ్యకత

సమాజంలో మార్పు సర్వసాధారణం. ఈ మార్పు వల్ల లాభాలు ఉంటాయి, నష్టాలు ఉంటాయి. ఈ మార్పులను తర్వాత తరాలకు తెలియజేసేది సాహిత్యం. ఈ సాహిత్యం సమకాలీన సమాజానికి ప్రతిబింబం. అందులో భాగంగానే రాయలసీమ కథా సాహిత్యంలో ఆకాలం నాటి వృత్తులను తెలిపే కథలు ఉద్భవించాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో వృత్తులు అంతరించిపోవడానికి గల కారణాలను పేర్కొని బాధపడేవారు కొందరైతే, వృత్తి పనులకే పరిమితమైపోకుండా అందరితోను సమానంగా బతకగలిగే అవకాశం వచ్చిందని ఆనందించేవారు మరికొందరు. ఇలా రెండు పార్శ్వాలను రాయలసీమ కథా రచయితలు పేర్కొన్నారు. కాబట్టి వృత్తులు అవసరమా? లేదా? అనే ప్రశ్నకు సమాధానాలు చెప్పడం చాలా కష్టం. సమాజాభివృద్ధిలో వృత్తులువారు నిర్వహించిన పాత్ర అత్యంత విశిష్టమైనది. కానీ వృత్తి ఆ కులాల వాళ్ళ ఎదుగుదలకు గుదిబండగా మారింది. కులాలు మూలంగా సమాజంలో అంతరాలు ఏర్పడ్డాయి. హెచ్చుతగ్గులు అడ్డుగోడలు అయినాయి. కులాన్నిబట్టి గౌరవించడం ఎక్కువైంది. ఉన్నత కులాలు, తక్కువ కులాలు అని భేదభావం ఏర్పడింది. సామాజిక అవసరాలు వృత్తిని సృష్టిస్తే, కులం మనుషుల మధ్య అడ్డుగోడల్ని సృష్టించింది. 'మనుషుల పుట్టకముందే కుల నిర్మాణ చట్రం ఉండడం వల్ల మనిషి ఆ చట్రంలో కూరుకుపోతున్నాడు. కులం అంతరిస్తే తప్ప సమాన సామాజిక గౌరవాలు అందరికీ అందవు'. అని తుమ్మల రామకృష్ణగారు అంటారు. ఎవరూ నేను ఫలానా కులంలో పుట్టాలని పుట్టరు. కులాన్ని బట్టి కాకుండా గుణాన్నిబట్టి గౌరవాన్ని ఇవ్వాలి. వృత్తులు చేసేవారు కోరుకునేది ఏమిటంటే సమాజంలో సమానత్వం. వృత్తులు చేసేవారిని తక్కువ భావంతో కాకుండా వాళ్ళు మనుషులే అనే భావన సమాజంలో కలుగజేయాల్సిన అవసరం ఉంది.

## 3. పరిశోధన పరిధి

తెలుగులో కథా సాహిత్యం చాలా విస్తృతమైనది. కథలు ఆ ప్రాంతీయ, సామాజిక, రాజకీయ, సాంఘిక పరిస్థితులను తెలియజేస్తాయి. తెలుగు మాతృభాషగా మాట్లాడే ప్రజలు రెండు రాష్ట్రాలుగా ఇప్పుడు విడిపోయాయి. ఈ రెండు రాష్ట్రాల నుండి కొన్ని వేల కథలు వచ్చాయి. వాటన్నిటిని పరిశీలించడం సంస్థాగతంగా చేయాల్సిన పని. ఈ సిద్ధాంతగ్రంథ పరిధి దృష్ట్యా రాయలసీమ నుండి వెలువడిన వెనుకబడినకులాల వృత్తిజీవన చిత్రణ కథల్ని (మంగలి, చాకలి, కుమ్మరి, చేనేత, దాసరి, కురబ, యాదవ/గొల్ల, కంసాలి, గౌడ,) మాత్రమే పరిశోధనకు ఎన్నుకోవడం జరిగింది.

## 4. పూర్వ పరిశోధనలు

నా పరిశోధనాంశం **"రాయలసీమకథాసాహిత్యం – వృత్తిజీవితచిత్రణ"** అనే అంశంపై పరిశోధన జరగలేదు. (ఆధారం: విశ్వవిద్యాలయాల్లో తెలుగు పరిశోధన. 2013) అయితే రాయలసీమకు సంబంధించిన కథా సాహిత్యంపై కొన్ని పరిశోధనలు జరిగాయి. వాటిని కింద అకారాది క్రమంలో తెల్పాను.

### పిహెచ్.డి. గ్రంథాలు

1. ఓబులేసు,పి. ***"బి.సి.కథా సాహిత్యంలో కుల వృత్తులు – సామాజిక విశ్లేషణ"*** కుప్పం: ద్రవిడ విశ్వవిద్యాలయం.2016.
2. గంగాధరం, వేంపల్లి. ***"రాయలసీమ కథా సాహిత్యం – ఒక పరిశీలన"*** తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం.2010.
3. పార్వతి ఎం. ***"రాయలసీమ రచయితల కథల్లో రైతు"*** తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం.2007
4. భాను నాయక్, కె. ***"రాయలసీమ ముఠాకక్షల కథలు - పరిశీలన"*** హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయం.2007.

5. రంగయ్య,పి. ***"సీమకథలు – సామాజికాంశాలు"*** హైదరాబాదు: ఉస్మానియా విశ్వవిద్యాలయం.1996.
6. రాఘవేంద్ర, బి. ***"రాయలసీమ కథానిక – వ్యవసాయ రంగ చిత్రణ"*** అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం.2010.
7. సుందర్రాజు, ఎన్. ***"రాయలసీమ కథలు – ప్రాదేశిక చిత్రణ"*** హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయం.1998.

**ఎం.ఫిల్. గ్రంథాలు**

1. పద్మావతి,బి. ***"అనంతపురం జిల్లా కథానిక – స్త్రీ జీవిత చిత్రణ"*** అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం.2007.
2. ప్రజాపతి,ఎ. ***"రాయలసీమ కథకులు – కరువు చిత్రణ"*** హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయం.2006.
3. రాఘవేంద్ర,బి. ***"అనంతపురం జిల్లా కథానిక – వ్యవసాయ రంగ చిత్రణ"*** అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం.2006.
4. రాజశేఖర్ స్వామి, ఎం. ***కర్నూలు జిల్లా కథా సాహిత్యం – వృత్తి జీవిత చిత్రణ"*** హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయం.2016.
5. సునీల్ కుమార్ రెడ్డి, ఎ. ***"చిత్తూరు జిల్లా తొలితరం కథలు– విశ్లేషణ"*** హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయం.2016.
6. హరినాథ్ రెడ్డి,ఎ. ***"సీమ కక్షల కథలు – కథకుల పరిమితులు".*** కుప్పం: ద్రవిడ విశ్వవిద్యాలయం.2011.

## 5. అధ్యాయ విభజన

ఈ పరిశోధన సామాజిక దృష్టి కోణం(Social Aspects) నుండి పరిశీలించి పరిశోధించి విశ్లేషించాను. నా పరిశోధనాంశాన్ని కింది విధంగా అధ్యాయ విభజన చేశాను.

**మొదటి అధ్యాయం : రాయలసీమ భౌగోళిక స్వరూపం**

**రెండో అధ్యాయం : రాయలసీమ కథాసాహిత్యం – పరిచయం**

**మూడో అధ్యాయం : రాయలసీమ కథా సాహిత్యం – వృత్తి జీవిత చిత్రణ**

**నాలుగో అధ్యాయం : వృత్తి జీవన చిత్రణ కథలు — వస్తుశిల్పాలు**

**ఐదో అధ్యాయం : వృత్తిజీవన చిత్రణ కథలు — భాషా వైవిధ్యం**

**సింహావలోకనం : పరిశోధన ఫలితాలు**

**అనుబంధం : వృత్తి కథకులతో ముఖాముఖి**

**మొదటి అధ్యాయంలో** రాయలసీమకు '**రాయలసీమ**' అనే పేరు ఎలా వచ్చింది, రాయలసీమలో ఉన్న నదులు, శీతోష్ణస్థితి, వర్షపాతం, సరిహద్దు ప్రాంతాలు, చారిత్రక నేపథ్యం, జిల్లాల ఏర్పాటు మొదలగు విషయాలు తెలియజేశాను. ఈ ప్రాంత పరిస్థితులను భౌగోళికంగా చారిత్రకంగా తెలుసుకుంటే వీటి ఆధారంగానే కథలు అర్థం చేసుకోవడానికి వీలవుతుంది. **రెండో అధ్యాయంలో** రాయలసీమలో కథ ఎప్పుడు మొదలైంది, మొదలైనప్పటి నుండి నేటి వరకు గల ప్రసిద్ధ కథకులను, వారి కథలను జిల్లాల వారిగా అకారాది క్రమంలో పరిచయం చేశాను. పరిశోధనాంశం రాయలసీమకథ కాబట్టి స్థూలంగా రాయలసీమ కథకులను, కథలను పరిచయం చేయడం ఇందులో ప్రధాన ఉద్దేశం.

అనంతపురం జిల్లాకు చెందిన 25 మంది రచయితలు, 8 గురు రచయిత్రుల వివరాలతో పాటు, చిత్తూరుకు చెందిన 60 మంది రచయితలు, 12 మంది రచయిత్రుల పరిచయ, రచనా వివరాలు, కడప జిల్లాకు చెందిన 49 మంది రచయితలు, 5 గురు రచయిత్రుల పరిచయం, వారి రచనల వివరాలు, కర్నూలు జిల్లాకు చెందిన 47 మంది రచయితలు, 16 మంది రచయిత్రులను పరిచయం చేశాను.

**మూడో అధ్యాయంలో** రాయలసీమ వృత్తికథలలోని వృత్తిజీవిత చిత్రణను తెలియజేశాను. కులవృత్తుల నేపథ్యాన్ని, ప్రాచీన సాహిత్యంలోను, ఆధునిక తెలుగులోని కల్పనా సాహిత్యంలోను గల కులవృత్తుల ప్రస్తావనను తెల్పాను. అలాగే రాయలసీమలోని కథకులు వృత్తిని నమ్ముకొని బతికేవారి జీవిత స్థితిగతులను వృత్తికథలలో చిత్రాంచారు. ఆ వృత్తి జీవితచిత్రణను తెలియజేశాను. ఈ కథలు వెనుకబడిన కులాల (B.C) వృత్తులకు సంబంధించినవి మాత్రమే. ఆంధ్రప్రదేశ్ లో వెనకబడిన కులాల జాబితాను ఇప్పుడు పరిశీలిద్దాం.

## 6. ఆంధ్రప్రదేశ్ లో వెనకబడిన కులాల జాబితా (BCలు)

ఆంధ్రప్రదేశ్ లో వెనకబడిన కులాలు నాలుగు గ్రూపులుగా మొత్తం 143 కులాలు వున్నాయి. వాటిని గురించి తెలుసుకుందాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 'గ్రూప్ ఏలో 54, 'గ్రూప్ బిలో 27, 'గ్రూప్ సిలో 1, గ్రూప్ డిలో 47, గ్రూప్ ఇలో 14 కులాలున్నాయి.

**గ్రూప్. ఏ**

- కులాలు : 54
- 1. అగ్నికుల క్షత్రియ, పల్లి, వాడ బలిజ, బెస్త, జాలరి, గంగవారు, గంగపుత్ర, గూండ్ల, వన్యకుల క్షత్రియ, వన్నెకాపు, వన్నెరెడ్డి, పల్లికాపు, పల్లిరెడ్డి, నెయ్యల, పట్టపు, ముదిరాజు, ముత్రాసి తెను గోళ్ళు
- 2. బాలసంతు, బహురూపి
- 3. బండార
- 4. బుడబుక్కల
- 5. రజక, చాకలి, వన్నార్.
- 6. దాసరి
- 7. దొమ్మర
- 8. గంగిరెద్దుల
- 9. జంగం
- 10. జోగి

- 11. కాటిపాపల
- 12. కొర్చ
- 13. లంబాడ, బంజార
- 14. మేదరి, మహేంద్ర
- 15. మొండివారు, మొండిబండ, బండ
- 16. నాయీ బ్రాహ్మణులు. నాద బ్రాహ్మణులు, ధన్వంతరీకులు, మంగళ, మంత్రి, భజంత్రీ
- 17. నక్కల
- 18. పిచ్చిగుంట్ల, వంశరాజ్
- 19. పాముల
- 20. పార్థి, నిర్షికారి
- 21. పంబల
- 22. పెద్దమ్మవాళ్ళు, దేవరవాళ్ళు, ఎల్లమ్మవాళ్ళు, ముత్యాలమ్మవాళ్ళు,దమ్మలి
- 23. వీరముష్టి, నెత్తికోతల, వీరభద్రులు
- 24. వాల్మీకి, బోయ, బేదారు, కిరాతక, నిషాది, ఎల్లపి, ఎల్లపు పెద్ద బోయ, తలయారి, చుండు
- 25. పేరుకల
- 26. గూడల
- 27. కంజరభట్ట
- 28. కెప్మారె, రెడ్డిక
- 29. మొండిపట్ట
- 30. నొక్కారు
- 31. పెరికిముగ్గుల
- 32. యాత
- 33. చోపెమారి
- 34. కైకాడి
- 35. జోషినందివాలా
- 36. ఒడ్డెర, ఒడ్డీలు, వడ్డి, వడ్డెలు

- 37. మందుల
- 38. మెహతారు (ముస్లిమ్)
- 39. కూనపులి
- 40. పట్ర
- 41. కూరాకుల, పొందర
- 42. సామంతుల, సామంత, సాంతియా, సౌంతియా
- 43. పాలఏకిరి, ఎకిల, వ్యాకుల, ఎకిరి
- 44. నాయనివారు, పాలెగారు, తోలగారి, కావలి
- 45. రాజనాల, రాజన్నలు
- 46. బుక్క అయ్యవారు
- 47. గోత్రాల
- 48. కాశికాపడి కాశికాపూడి
- 49. సిద్దుల
- 50. శిక్లిగార్
- 51. పూసల
- 52. ఆసాదులు, ఆసాది
- 53. కెయిత,
- 54. కెవిటి

**గ్రూప్. బి**

కులాలు: 27

- 1. ఆర్యక్షత్రియ, చిత్తారి,జీనిగర్, చిత్రకార నకాశ్
- 2. దేవాంగ
- 3. గౌడ, ఈడిగ, గమళ్ళ, కలలీ, గౌండ్ల, శెట్టిబలిజ, గాజుల బలిజ
- 4. దూదేకుల, లద్దాఫ్, పింజారి, నూర్‌బాష్
- 5. గాండ్ల, తెలికుల, దేవతిలకుల

- 6. జాంగ్రె
- 7. కుమ్మరి, కులాల, శాలివాహన,
- 8. కరికాలభక్తుల, కైకోలన్, కైకోల, సెంగుందం, సెంగుంతర్
- 9. కర్ణభక్తుల
- 10. కురుబ, కురుమ
- 11. నాగవడ్డీలు
- 12. నీలకంఠి
- 13. పట్కర్, కత్రి
- 14. పెరిక, పెరిక బలిజ, పురగిరి క్షత్రియ
- 15. నెస్సి, కుర్ని
- 16. పద్మశాలి, శాలి, శాలివన్, పట్టుశాలి, సేనాపతులు, తొగటశాలి
- 17. శ్రీశయన, సెగిడి
- 18. స్వకులసాలి
- 19. తొగట, తొగటి, తొగటవీరక్షత్రియ
- 20. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ, అవుసల, కంసలి, కమ్మరి, కంచరి, వడ్ల, వడ్ర, వడ్రంగి, శిల్పి
- 21. లోధ్, లోధీ, లోధా
- 22. నగరాలు
- 23. బొందిలి,
- 24. ఆరె మరాఠి, మరాఠ (బ్రాహ్మణేతర), సురభి నాటకాల వాళ్లు,
- 25. నీలి .
- 26. బుడుబుంజల,భుజ్వా,భడ్బుంజా
- 27. గుద్యా,గుడియా

### గ్రూప్. సి

---

- క్రైస్తవ మతంలోకి మారిన షెడ్యూల్డ్ కులస్థులు:1

---

### గ్రూప్. డి

కులాలు: 47

- 1. అగరు
- 2. ఆరెకటిక, కటిక
- 3. అటగర
- 4. భట్ట రాజులు
- 5. చిప్పోళ్ళు, మేర
- 6. గవర
- 7. గొడబ
- 8. హట్కారు
- 9. జక్కల
- 10. జింగారు
- 11. కాంద్ర
- 12. కోష్టి
- 13. కాచి
- 14. సూర్య బలిజ, కళావంతులు, గణిక,సూర్యవంశి
- 15. కృష్ణ బలిజ, దాసరి, బుక్కా
- 16. కొప్పుల వెలమ
- 17. మధుర
- 18. మాలి, బారె, బరాయి, మరార్, తంబోలి,(తెలంగాణా)
- 19. ముదిరాజు ,ముత్రాసి,తెనుగోళ్ళు
- 20. మున్నూరు కాపు (తెలంగాణా)
- 21. నాగవంశం
- 22. నెల్లి
- 23. పొలినాటి వెలమ

- 24. పూసల
- 25. పాసి పస్సి పాసీ
- 26. రంగ్రేజు, భవసార క్షత్రియ
- 27. సాధు చెట్టి
- 28. సాతాని, చెత్తదాసరి చాత్తాదశ్రీవైష్ణవ
- 29. తమ్మలి
- 30. తూర్పు కాపు,గాజుల కాపు,
- 31. ఉప్పర, సగర
- 32. వంజర, వంజరి వంజలి
- 33. యాదవ, గొల్ల
- 34. ఆరె,ఆరెవాళ్ళు,ఆరోళ్ళు
- 35. సదర ,సదరు
- 36. అరవ, అయ్యరక,
- 37. అయ్యరక
- 38. నగరాలు
- 39. అఘముదియన్, అఘముదియార్, అగముడివెల్లలార్, అగముదిముదలియార్, తులువవెల్లలాస్
- 40. బెరివైశ్య, బెరిచెట్టి,
- 41. అతిరాస
- 42. సోంది,సుంది
- 43. వరాల
- 44. శిష్టకరణం
- 45. లక్కమారికాపు
- 46. వీరశైవ లింగాయత్
- 47. కుర్మి

14 రకాల ముస్లింలను సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన బీసీల్లో చేర్చాలని ప్రభుత్వం 2007లో నిర్ణయించింది.

- 1. అచ్చుకట్లవాండ్లు, సింగలి, సింగంవాళ్లు, అచ్చుపనివాళ్లు, అచుకట్టువారు,
- 2. అత్తరు సాయిబులు, అత్తరోళ్లు
- 3. దోభీ ముస్లిం, ముస్లిం దోభీ, ధోబి ముసల్మాన్, తురక చాకలి, తురక చాకల, తురుక సాకలి, తురకల వన్నన్, చాకల, సాకలా, చాకలా, ముస్లిమ్ రజకులు
- 4. ఫకీరు, ఫకీరు బుడ్‌బుడ్కి, గంటి ఫకీర్, గంటా ఫకీర్లు, తురక బుడ్‌బుడ్కి, దర్వేష్ ఫకీర్
- 5. గారడీ ముస్లిమ్, గారడీ సాయిబులు, పాముల వాళ్లు, కనికట్టు వాళ్లు, గారడోళ్లు, గారడిగ
- 6. గోసంగి ముస్లిమ్, పకీరుసాయిబులు
- 7. గుడ్డి ఎలుగువాళ్లు, ఎలుగుబంటు వాళ్లు, ముసల్మాన్ కీలుగుర్ర వాళ్లు
- 8. హజమ్, నాయి, నాయి ముస్లిమ్, నవీద్
- 9. లబ్బి, లబ్బాయి, లబ్బన్, లబ్బ
- 10. పకీరియా, బోరెవాలె, డేరా ఫకీర్లు, బొంతల
- 11. ఖురేషి, కురేషి,ఖసబ్, మరాఠి ఖసబ్, కటిక ముస్లిం, ముస్లిం కటిక.
- 12. షైక్, షేక్
- 13. సిద్ధి, యాబ, హబ్షి, జసి
- 14. తురకకాశ, కక్కుకొట్టెజింకసాయిబులు, చక్కిటకానెవాలె, తిరుగుడుగుంటలవారు, తిరుగా టిగంట, రోళ్లకు కక్కు కొట్టేవారు, పట్టర్ పోదులు, చక్కటకారె.

అయితే ఈ కులాలు అన్నిటికి కులవృత్తులు లేవు. కొన్ని కులాలకు కులవృత్తులు ఉన్నా ఆ వృత్తుల గురించి కథా సాహిత్యం రాలేదు. రాకపోవడానికి కారణం ఆయా కులాల్లో అక్షరాస్యత లేకపోవడం. నేను రాయలసీమకు పరిమితమయ్యాను అందుకని అక్కడి నుండి వెలువడిన మంగలి, చాకలి, చేనేత, గౌడ, కంసాలి, కురబ, యాదవ/గొల్ల, దాసరి, కుమ్మరి వృత్తుల కథలను మాత్రమే పరిశోధనకు ఎన్నుకున్నాను. ఈ కథలు కొన్ని కథా సంకలనాలు ( పల్లె మంగలి కతలు, అడపం, పడుగు పేకలు, కర్నూలు కథ, తెలుగు కథకు జేజే, మా వూరి మంగలి కతలు, చిత్తూరు

కథ, కడప కథ, సీమ కథలు...) కథా సంపుటాలు (గుర్రప్పడి చాకిరేవు కథలు, చిలుకలు వాలిన చెట్టు, వొంతు, జ్వలనం, పయనం...), వివిధ పత్రికల నుండి కథానిలయం ద్వారా స్వీకరించాను. వాటిని కింద పట్టిక రూపంలో పొందుపరిచాను. వీటిని మాత్రమే నా పరిశోధనకు ఎన్నుకున్నాను.

## 7. వృత్తికథల పట్టిక

| వరుస సంఖ్య | రచయిత పేరు | పుస్తకం పేరు/పత్రిక పేరు | కథ పేరు | వృత్తి |
|---|---|---|---|---|
| 1. | కొలకలూరి ఇనాక్ | ఊరబావి | తలలేనోడు | మంగలి |
| 2. | తుమ్మల రామకృష్ణ | పల్లె మంగలి కతలు | అడపం | మంగలి |
| 3. | మల్లెమాల వేణుగోపాల రెడ్డి | అడపం | (వ్యా) కుల వృత్తి | మంగలి |
| 4. | పులికంటి కృష్ణా రెడ్డి | అడపం | క్షురకర్మ | మంగలి |
| 5. | రాప్తాడు గోపాలకృష్ణ | పల్లె మంగలి కతలు | అతడు బయలుదేరాడు | మంగలి |
| 6. | శ్రీనివాస మూర్తి | పల్లె మంగలి కతలు | అడివోడు | మంగలి |
| 7. | తుమ్మల రామకృష్ణ | మట్టిపొయ్యి | పరాభవం | మంగలి |
| 8. | తుమ్మల రామకృష్ణ | మట్టిపొయ్యి | మహా విద్వాంసుడు | మంగలి |
| 9. | జి. వెంకట కృష్ణ | చిలుకలు వాలిన చెట్టు | దృశ్యాదృశ్యం | మంగలి |
| 10. | రామల్లి బాలకృష్ణ మూర్తి | ఆంధ్రజ్యోతి (21.10.07) | మా అమ్మ తడాఖా | మంగలి |
| 11. | రామల్లి బాలకృష్ణ మూర్తి | ఆంధ్రజ్యోతి(28.10.07) | ముసుగేస్తే అంతే | మంగలి |
| 12. | రామల్లి బాలకృష్ణ మూర్తి | ఆంధ్రజ్యోతి (04.11.07) | విబూది మంత్రం | మంగలి |
| 13. | రామల్లి బాలకృష్ణ మూర్తి | ఆంధ్రజ్యోతి (11.11.07) | పనసపండు | మంగలి |
| 14. | రామల్లి బాలకృష్ణ మూర్తి | ఆంధ్రజ్యోతి (18.11.07) | పాటల పీక | మంగలి |
| 15. | రామల్లి బాలకృష్ణ మూర్తి | ఆంధ్రజ్యోతి (25.11.07) | సన్నాయి గురువు | మంగలి |
| 16. | రామల్లి బాలకృష్ణ మూర్తి | ఆంధ్రజ్యోతి(02.12.07) | పులి మహారాజు | మంగలి |

| | | | | |
|---|---|---|---|---|
| 17. | రామల్లి బాలకృష్ణ మూర్తి | ఆంధ్రజ్యోతి (09.12.07) | కత్తీకత్తెర | మంగలి |
| 18. | రామల్లి బాలకృష్ణ మూర్తి | ఆంధ్రజ్యోతి (16.12.07) | నా మంగలి మేళం | మంగలి |
| 19. | రామల్లి బాలకృష్ణ మూర్తి | ఆంధ్రజ్యోతి(23.12.07) | మాఅమ్మకికూడా తెలుసు | మంగలి |
| 20. | రామల్లి బాలకృష్ణ మూర్తి | ఆంధ్రజ్యోతి (30.12.07) | భలే చిన్నస్వామి | మంగలి |
| 21. | రామల్లి బాలకృష్ణ మూర్తి | ఆంధ్రజ్యోతి (13.01.08) | ఉజ్జోగమొచ్చింది | మంగలి |
| 22. | రామల్లి బాలకృష్ణ మూర్తి | ఆంధ్రజ్యోతి (21.01.08) | భజంత్రీలు | మంగలి |
| 23. | జిల్లెల బాలాజి | సిక్కెంటిక | సజీవం | మంగలి |
| 24. | జిల్లెల బాలాజి | సిక్కెంటిక | కొలువు | మంగలి |
| 25. | జిల్లెల బాలాజి | సిక్కెంటిక | జ్వలనం | మంగలి |
| 26. | జిల్లెల బాలాజి | సిక్కెంటిక | సిక్కెంటిక | మంగలి |
| 27. | మూరిశెట్టి గోవింద్ | మా వూరి మంగలి కథలు | సిన్ననాటి గేపకాలు | మంగలి |
| 28. | జిల్లెల బాలాజి | తెలుగువెలుగు (01.12.14) | వొంతు | మంగలి |
| 29. | మూరిశెట్టి గోవింద్ | మా వూరి మంగలి కథలు | కాలసెక్రం | మంగలి |
| 30. | మూరిశెట్టి గోవింద్ | మా వూరి మంగలి కథలు | చీమల దండు | మంగలి |
| 31. | టి. సతీష్ | ప్రస్థానం | కూదు | మంగలి |
| 32. | మూరిశెట్టి గోవింద్ | మా వూరి మంగలి కథలు | మెట్టు దిగిన మణేగోడు | మంగలి |
| 33. | మూరిశెట్టి గోవింద్ | మా వూరి మంగలి కథలు | ఊరొక్కాకు | మంగలి |
| 34. | మూరిశెట్టి గోవింద్ | మా వూరి మంగలి కథలు | మా ఇంట్లో సుభకార్నేం | మంగలి |
| 35. | మూరిశెట్టి గోవింద్ | మా వూరి మంగలి కథలు | సెయ్యని నేరం | మంగలి |
| 36. | మూరిశెట్టి గోవింద్ | మా వూరి మంగలి కథలు | అందం తిరగబడింది. | మంగలి |
| 37. | మూరిశెట్టి గోవింద్ | మా వూరి మంగలి కథలు | మణేగారి దురాగతాలు | మంగలి |
| 38. | మూరిశెట్టి గోవింద్ | మా వూరి మంగలి కథలు | మంచికాలం | మంగలి |
| 39. | మూరిశెట్టి గోవింద్ | మా వూరి మంగలి కథలు | మణేగారి పనంటే మాటలా? | మంగలి |

| | | | | |
|---|---|---|---|---|
| 40. | మూరిశెట్టి గోవింద్ | మా వూరి మంగలి కథలు | కల్సుంటే మేలు | మంగలి |
| 41. | ఉమామహేశ్వర్.జి | సాక్షి (20.05.2012) | నీ లీల పాడేద దేవా | మంగలి |
| 42. | మూరిశెట్టి గోవింద్ | మా వూరి మంగలి కథలు | దూరపు కొండలు | మంగలి |
| 43. | మూరిశెట్టి గోవింద్ | మా వూరి మంగలి కథలు | ఇంటి ముందర తిన్ని | మంగలి |
| 44. | మూరిశెట్టి గోవింద్ | మా వూరి మంగలి కథలు | కలలు కల్లలు | మంగలి |
| 45. | మూరిశెట్టి గోవింద్ | మా వూరి మంగలి కథలు | నోటికాడ కూడు | మంగలి |
| 46. | మూరిశెట్టి గోవింద్ | మా వూరి మంగలి కథలు | మారుతున్నకాలం | మంగలి |
| 47. | మూరిశెట్టి గోవింద్ | మా వూరి మంగలి కథలు | మాటంటే మాటే | మంగలి |
| 48. | కొలకలూరి ఇనాక్ | ఊరబావి | పిండీకృత శాటి | చాకలి |
| 49. | డి. నాగమ్మ | కర్నూలు కథ | మ్యార | చాకలి |
| 50. | కె. సుభాషిణి | మర్మమెల్లగ్రహించితి తల్లి | గంగమ్మతల్లి సాక్షిగా | చాకలి |
| 51. | జి. వెంకటకృష్ణ | సేకరణ | కాలినగూడు | చాకలి |
| 52. | రాసాని | ఆంధ్రప్రభ (14.11.90) | సుర సాగర మథనం | చాకలి |
| 53. | జి. ఆర్. మహర్షి | ఇండియా టుడే (06.03.1994) | నేను బతకలేను సిన్నమ్మ | చాకలి |
| 54. | మధురాంతకం నరేంద్ర | నవ్య దీపావళి సంచిక 2009 | న్యాయం | చాకలి |
| 55. | సాహిత్య ప్రకాశ్ | నయనంఆలపించిన రాగం | ఇస్త్రీ పెట్టె | చాకలి |
| 56 | మోహన | ఆంధ్రజ్యోతి (21.01.1977) | రాములవారి గుడి ముందు | చాకలి |
| 57 | మూరిశెట్టి గోవింద్ | అముద్రితం (రేవు) | పోలీసు స్టేసన్లో పంచాయతి | చాకలి |
| 58 | మూరిశెట్టి గోవింద్ | చాకిరేవు కథలు | ఆరిమానుగంగమ్మతిరుణాలు | చాకలి |
| 59 | మూరిశెట్టి గోవింద్ | చాకిరేవు కథలు | చాకిరేవు | చాకలి |
| 60 | వేంపల్లి గంగాధర్ | ఆంధ్రజ్యోతి (28.10.2008) | చాకిరేవు దుఃఖం | చాకలి |
| 61 | మూరిశెట్టి గోవింద్ | చాకిరేవు కథలు | మా సిన్మా యాత్ర | చాకలి |
| 62 | మూరిశెట్టి గోవింద్ | చాకిరేవు కథలు | వసంతాలు | చాకలి |
| 63 | మూరిశెట్టి గోవింద్ | చాకిరేవు కథలు | తిరుమల శనారాలు | చాకలి |

| | | | | |
|---|---|---|---|---|
| 64 | మూరిశెట్టి గోవిండ్ | చాకిరేవు కథలు | కంభాలమిట్టలో చాకిరేవు | చాకలి |
| 65 | మూరిశెట్టి గోవిండ్ | చాకిరేవు కథలు | కార్తీక పండుగ | చాకలి |
| 66 | ఎం.ఎం. వినోదిని | చినుకు (01.08.2001) | చాకలికూడు | చాకలి |
| 67 | దాదాహయత్ | పడుగు పేకలు | ఏటి ఒడ్డు చేపలు | చేనేత |
| 68. | కేతు విశ్వనాథ రెడ్డి | పడుగు పేకలు | సంకట విమోచని | చేనేత |
| 69. | చెన్నా రామమూర్తి | పడుగు పేకలు | ఈ తాళి చాలు | చేనేత |
| 70. | రాచపూటి రమేష్ | పడుగు పేకలు | తాతకో నూలుపోగు | చేనేత |
| 71. | పుత్తా శ్రీనివాసులు | పడుగు పేకలు | డొల్ల | చేనేత |
| 72. | బండి నారాయణ స్వామి | రంజని (25.01.1991) | అవశేషం | కురబ |
| 73. | రాసాని | ముల్లుగర్ర | నాలుగో నాటకం | కురబ |
| 74 | జి. వెంకటకృష్ణ | చిలకలు వాలిన చెట్టు కథలు | వేపకాయంత నిజం | యాదవ/గొల్ల |
| 75. | రాసాని | పయనం | నేలరాలిన వసంతం | యాదవ/గొల్ల |
| 76. | యం. హరికిషన్ | కందనవోలు కథలు | చిచ్చు | యాదవ/గొల్ల |
| 77. | రాసాని | ఆంధ్రప్రభ (27.05.92) | చావుకూడు | దాసరి |
| 78. | రాసాని | ఆంధ్రప్రభ (14.11.08) | వీరజాటి | దాసరి |
| 79 | రాసాని | నవ్య (10.11.04) | ఇరసాల మిట్ట | దాసరి |
| 80. | యం. హరికిషన్ | కందనవోలు కథలు | మాయమైన గానం | దాసరి |
| 81. | జి. వెంకటకృష్ణ | గరుడ స్తంభం | గరుడ స్తంభం | దాసరి |
| 82 | జి. వెంకటకృష్ణ | గరుడ స్తంభం | హృదయ స్పర్శ | దాసరి |
| 83 | జి. వెంకటకృష్ణ | గరుడ స్తంభం | సంచారి | దాసరి |
| 84 | తవ్వా ఓబుల్ రెడ్డి | కడపకథ | కడుపాత్రం | దాసరి |
| 85. | కొలకలూరి ఇనాక్ | ఆంధ్రప్రభ (23.03.08) | కొలిమి | కంసాలి |
| 86. | సుంకోజి దేవేంద్రాచారి | ఆంధ్రజ్యోతి(27.10.02) | అన్నంగుడ్డ | కంసాలి |
| 87. | సుంకోజి దేవేంద్రాచారి | ఆంధ్రప్రభ(27.06.03.) | సానరాయి | కంసాలి |
| 88. | రాసాని | పయనం | కొలిమి | కంసాలి |
| 89. | లంకెపల్లెకన్నయ్యనాయుడు | జీవనం | వెన్నెల బొమ్మలు | కుమ్మరి |

| | | | | |
|---|---|---|---|---|
| 90. | వీరపల్లె వీణావాణి | సాహిత్య నేత్రం | మూలాధార చక్రం | కుమ్మరి |
| 91. | గోపిని కరుణాకర్ | తెలుగు కథకి జేజే | కుమ్మరి చక్రం | కుమ్మరి |
| 92 | పి. రామకృష్ణా రెడ్డి | పెన్నేటి కథలు | ఆంకట్ట | కుమ్మరి |
| 93. | కె. సభా | సభా కథలు | కల్లుముంత | గౌడ |

**నాలుగో అధ్యాయంలో** రాయలసీమలోని వృత్తికథల్లోని వస్తువు, శిల్పం ఎలా ఉంది, శిల్పంలో భాగాలైన కథనం, పాత్రచిత్రణ, ఎత్తుగడ వంటి అంశాలు కథకులు ఎలా నిర్వహించారో సోదాహరణంగా వివరించడం జరిగింది.

**ఐదో అధ్యాయంలో** భాషా విశేషాలు అంటే మాండలిక పదాలు, వృత్తి పదాలు, అన్యదేశ్యాలు, జాతీయాలు, సామెతలు, ధ్వన్యనుకరణ పదాలు మొదలగు వైవిధ్యాలు తెలియజేశాను.

చివరగా సింహావలోకనంలో పరిశోధన ఫలితాలను తెలియజేసి, అనుబంధంగా వృత్తి కథకులతో ముఖాముఖిని పొందుపరిచాను.

# అధ్యాయం – 1

# రాయలసీమ భౌగోళిక స్వరూపం

## 1.0. పరిచయం

ఈ అధ్యాయంలో రాయలసీమకు '**రాయలసీమ**' అనే పేరు ఎలా వచ్చింది, రాయలసీమలో ఉన్న నదులు, శీతోష్ణస్థితి, వర్షపాతం, సరిహద్దు ప్రాంతాలు, చారిత్రక నేపథ్యం, జిల్లాల ఏర్పాటు మొదలగు విషయాలు తెలియజేశాను. ఈ ప్రాంత పరిస్థితులను భౌగోళికంగా, చారిత్రకంగా తెలుసుకుంటే వీటి ఆధారంగా కథలు అర్థం చేసుకోవడానికి సులభమవుతుంది. అందుకనే నా పరిశోధనలో మొదటి అధ్యాయంగా పొందుపరిచాను.

## 1.1. రాయలసీమ చారిత్రక అంశాలు:

రాయలసీమను మౌర్యులు, పల్లవులు, శాతవాహనులు, చాళుక్యులు, విజయనగర రాజులు పరిపాలించారు. క్రీ.శ. 1336–1650 వరకు అధికారంలో ఉన్న విజయనగర సామ్రాజ్యంలో రాయలసీమ రతనాలసీమగా, రాయలేలిన రత్న గర్భగా కీర్తించబడింది. చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలు రాయలసీమలోని జిల్లాలు. రాయలసీమ జిల్లాలకు "దత్తమండలాలు", "సీడెడ్ జిల్లాలు" అని పేర్లు కూడా ఉన్నాయి. రాయలసీమ అనే మాటను మొట్టమొదట ప్రయోగించిన కావ్యం రాయవాచకం (క్రీ.శ. 1590–1602) ఇందులో "రాయలవారిశీమ" అనే ప్రయోగం ఉంది. 16, 17 శతాబ్దాలలో నడిమింటి వేంకటపతి రచించిన "అభిషిక్త రాఘవము" అనే ప్రబంధంలో మట్లి అనంతరాజు పౌరుష వర్ణనా సందర్భంలో ఈ "రాయలసీమ" అనే ప్రయోగం ఉంది.

> **ఉ.** "గాయకులశ్వరాయ బలభానుల మట్ల అనంత రాజకా
> క్ష్మేయక ధార ద్రవ్విరని చెప్పెదరింతయుకాక వేలుపున్
> '**రాయలసీమ**'లోన చతురంగబలంబుల తోడ వైరముల్
> పాయక యున్నవారు సరిపాళెము వైచినమట్ల జస్రమున్"

క్రీ.శ. 5, 8 శతాబ్దాల మధ్య కడప, కర్నూలు జిల్లాలను పాలించిన రేనాటి చోళులు తమ శాసనాలలో ప్రాచీన తెలుగును ఉపయోగించి ఉన్నారు. రాయలసీమలోని కడప, కమలాపురం

తాలూకా కళమళ్ల గ్రామంలో మొట్టమొదటి తెలుగు శాసనం (క్రీ.శ.575–600) లభించడం విశేషం. ఈ కళమళ్ల శాసనం వేయించిన వారు చోళ మహారాజైన ధనంజయుడు.

'చిత్తూరు జిల్లా రేణిగుంట సమీపంలో రాళ్లకాల్వ వద్ద జరిగిన త్రవ్వకాలు, కడప జిల్లా ఎర్రగుంట్లలోని పాండవగుళ్లు, రాయచోటి సమీపంలోని సరస్వతిపల్లెలో జరిగిన త్రవ్వకాలు, కర్నూలు జిల్లా 'బెలూన్ గుహలు' లాంటివి ప్రాచీన మానవుని ఉనికికి సంబంధించిన అనేక ఆధారాల్ని చూపించినట్లు ప్రముఖ చరిత్రకారుడు – ఆచార్య హెచ్.డి. సంకాలియా తెలియజేశారు'[1].

రాయలసీమ ప్రాంతం 1565 తల్లికోట యుద్ధం తర్వాత 1677–1678 వరకు శివాజీ పాలనలో ఉండేది. తర్వాత నిజాం పాలనలోను, ఆపైన మైసూర్ రాజ్యంలో హైదరాలీ పాలనలో ఉండేది. 1792 ఒప్పందంతో నిజాం ఆధీనంలోకి వచ్చింది. ఆ తర్వాత క్రీ.శ. 1792–99 సంవత్సరాల మధ్య టిప్పుసుల్తానుకు తూర్పు ఇండియా కంపెనీ సైన్యానికి మధ్య జరిగిన యుద్ధంలో టిప్పుసుల్తాన్ ఓడిపోయాడు. ఆ తర్వాత టిప్పుసుల్తాన్ పాలన కింద ఉన్న నెల్లూరు, చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు మొదలైన ప్రాంతాల్ని నిజాం నవాబు పరిపాలించేవాడు. ఈ ప్రాంతాల్ని నిజాం సీడెడ్ జిల్లాలను తూర్పు ఇండియా వారికి (బ్రిటిష్ వారికి) అప్పజెప్పాడు. ఫలితంగా దత్తమండలాలు లేదా సీడెడ్ జిల్లాలుగా వ్యవహరింపబడుతున్న ఈ ప్రాంతాలు బ్రిటిష్ ఆధీనంలోకి వెళ్లాయి.

18వ శతాబ్దంలో పాలెగాళ్ల అరాచక పాలనలో రాయలసీమ ప్రజలు చితికిపోయారు. భద్రత కరువై సాంఘిక జీవితం అల్లకల్లోలమైంది. తూర్పు ఇండియా పరిపాలనలో రాయలసీమ నిత్య కరువు కాటకాలకు నిలయంగా మారిపోయింది. రాయలసీమ ప్రాంతంలోని కరువులు రైతాంగానికి జీవన్మరణ సమస్యగా తయారయ్యాయి. జాతీయోద్యమం దేశమంతటా వ్యాపించింది. ఆంధ్రదేశంలో కూడా జాతీయోద్యమం రగులుకుంటున్న రోజులవి. తెలుగువారు ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించడం కూడా ప్రారంభించారు. తెలుగు ప్రజలకు "దత్త" అనే మాటపై ఏవగింపు కలిగింది. దత్త అనే పేరు బానిసత్వానికి మారుగా ఉపయోగిస్తున్నట్లు అనిపిస్తుండేది. ఈ సమయంలోనే చిలుకూరి నారాయణరావు ఉద్యోగం కోసం రాజమహేంద్రవరం నుంచి అనంతపురం వచ్చారు. అప్పటికే 'దత్త' అనే మాటపై ఉన్న వెగటును విని అర్థం చేసుకున్నారు. సీమ ఘనతను మంజరీ ద్విపదలో పొగిడారు.

"దత్తనందురు నన్ను దత్తనెట్లగుదు
రిత్త సమాటల చేత చిత్తము కలిగే
.... ....... ....... .......... ....... .....
యమర జేసెనటన్న మట్లన్నదిది"

## 1.2.1. రాయలసీమ ఆధునిక చరిత్ర:

దత్త మండల ప్రజలు తమ హక్కులు, అవసరాల కోసం, సంఘటితమై రాయలసీమ అభివృద్ధిని గురించి ఆలోచిస్తున్న రోజులవి. అలాంటి సమయంలో క్రీ.శ. 1928 నవంబరు 18వ తేదీన కడప కోటిరెడ్డి అధ్యక్షతన ప్రథమ దత్తమండల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దత్తమండలానికి ఏ పేరు పెడితే బాగుంటుంది అనే చర్చ జరిగింది. దత్త మండలాలు అన్న పేరు రాయలసీమ వాసులకు ఏవగింపుగానే ఉంటూ వచ్చింది. కానీ దానికి ప్రత్యామ్నాయాన్ని ఎవరూ ప్రతిపాదించలేదు. మొట్ట మొదటిసారిగా ఆ పని చేసినవారు చిలుకూరి నారాయణరావుగారు. 1928 నవంబరు 17, 18 తేదీలలో నంద్యాలలో ఆంధ్ర మహాసభ జరిగింది. రెండవ రోజు కడప కోటిరెడ్డి అధ్యక్షతన మొదటి దత్తమండల ప్రతినిధుల సమావేశం జరిగింది. అందులో దత్తమండలాలు అన్న పేరుకు ప్రత్యామ్నాయం ఏమిటన్న చర్చ వచ్చింది. చిలుకూరి నారాయణరావుగారు "రాయలసీమ" అన్న పేరును సూచించారు. అది వెంటనే ఆమోదాన్ని పొందింది. "వదురుబోతు" పత్రిక సంపాదకుడు పప్పూరి రామాచార్యులుగారు తీర్మానాన్ని ప్రతిపాదించారు. సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

గుత్తికేశవ పిళ్ళై, కడప కోటిరెడ్డి, పప్పూరి రామాచార్యులు, కల్లూరి సుబ్బారావు, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, టి.ఎన్. రామకృష్ణారెడ్డి మొదలైన మొదటి తరం రాయలసీమ నాయకులూ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, గడియారం వేంకటశేషశాస్త్రి, పుట్టపర్తి నారాయణాచార్యులు, విద్వాన్ విశ్వం, తిరుమల రామచంద్ర వంటి కవులూ, విద్వాంసులూ "రాయలసీమ" అన్న పేరుకు విస్తృతమైన ప్రచారాన్ని తెచ్చి పెట్టారు. గతంలో హిరణ్యక రాష్ట్రం, ములికినాడు, రేనాడు మొదలైన అనేక పేర్లు కలిగిన ఈ ప్రాంతం ఆధునిక చరిత్రలో "రాయలసీమ"గా స్థిరపడింది[2].

03.01.1946లో చిలుకూరివారు "మన రాయలసీమ భాషా సంపద" అనే అంశం మీద రేడియో ప్రసంగం చేస్తూ "రాయలసీమ" పేరు పెట్టినందుకు గర్విస్తున్నట్లుగా చెప్పుకున్నారు. అలాగే టేకుమళ్ల కామేశ్వరరావు "నా వాఙ్మయ మిత్రులు" అనే గ్రంథంలోను 1948 నాటి

"మహోదయ" వారపత్రికలోనూ "రాయలసీమ" పేరును చిలుకూరి వారే పెట్టినట్లు తెలుస్తుంది అని అన్నారు.

క్రీస్తు శకం 1336 నుంచి 1650 సంవత్సరం దాకా అధికారంలో వున్న విజయనగర సామ్రాజ్యంలో రాయలసీమ ప్రాంతం ఉచ్చ స్థితిలో ఉండేది. నాడు విజయనగర రాజులు ఈ ప్రాంతాన్ని వ్యవసాయకంగా అభివృద్ధి చేశారు. నీటిపారుదల ఏర్పాట్ల కోసం ప్రత్యేక శ్రద్ధ వహించారు. చెరువులు, కాలువలు, ఆనకట్టలు కట్టించారు. 'బహుశా ఆనాడు రాయలసీమలో గుడిలేని ఊరు ఉండేదేమో కానీ చెరువు లేని ఊరు ఉండేది కాదు'[3] అని ప్రముఖ రచయిత వల్లంపాటి వెంకటసుబ్బయ్య అన్నారు.

విజయనగర రాజుల ఏలుబడిలో ఆహార పంటలే గాక పత్తి, చెరుకు, కొబ్బరి, తమలపాకు, పోక, ధాన్యం పప్పు దినుసులు మొదలైన వాణిజ్య పంటలు కూడా విస్తారంగా పండించారు. నాడు ఈ ప్రాంతాన్ని సందర్శించిన విదేశీయులు ఎందరో నాటి పరిపాలనను ఘనంగా కీర్తించారు. కానీ 1650లో పెనుగొండ వద్ద జరిగిన యుద్ధంలో విజయనగర రాజ్యాన్ని పూర్తిగా ధ్వంసం చేశారు. ఆ తర్వాత రాయలసీమ ప్రాంతం అనేక చేతులు మారి చివరిగా బ్రిటిష్ వారి ఆధీనంలోకి వచ్చింది. 1800 సంవత్సరంలో నిజాం ప్రభువు దత్తమండలం (సీడెడ్ జిల్లాలు) గా రాయలసీమ ప్రాంతాన్ని బ్రిటిష్‌వారికి అప్పగించారు. అయితే విజయనగర సామ్రాజ్య పతనం తర్వాత ఇక్కడి పరిస్థితులు మారిపోయాయి. కరువు కాటకాలకు నిలయమైంది. ఈ పరిస్థితుల పర్యవసానాలు తరతరాలుగా కొనసాగుతున్నాయి.

## 1.2. భౌగోళిక స్వరూపం:

రాయలసీమ ప్రాంతం సముద్ర మట్టానికి 300 అడుగుల నుండి 700 అడుగుల ఎత్తులో ఉంది. రాయలసీమకు ఈశాన్య మరియు పశ్చిమ ప్రాంతాన కర్నాటక, ఉత్తరాన తెలంగాణా, తూర్పున ప్రకాశం మరియు నెల్లూరు జిల్లాలు, దక్షిణాన తమిళనాడు రాష్ట్రం ఉంది. ఎక్కువగా ఈ ప్రాంతంలో ఎర్రనేలలు, ఎర్రపొడి నేలలు, నల్లరేగడి నేలలు ఉన్నాయి. పుత్తూరు, సత్యవేడు తాలుకాలలో అల్యూమినియం నేలలు, కర్నూలు జిల్లా ఉత్తర భాగంలో నల్లరేగడి నేలలు విస్తరించాయి. అడవులు, నదులు, కొండలు, ఖనిజాలు, పంటలు, పుణ్యక్షేత్రాలు సాంస్కృతిక రూపాలతో వైవిధ్యాన్ని సంతరించుకుంది.

## 1.2.1. శీతోష్ణస్థితులు:

రాయలసీమ ప్రాంతం $12^0$ 37 – $16^0$ 18 ఉత్తర అక్షాంశం నుండి $76^0$ 47 – $79^0$ 55ల తూర్పు రేఖాంశముల మధ్య ఉన్నది. ఈ ప్రాంతం 67,400 చదరపు కిలోమీటర్లు ఆంధ్రప్రదేశ్‌కు దక్షిణ ఈశాన్య ప్రాంతంలో వ్యాపించి ఉన్నది. రాయలసీమ వాతావరణాన్ని నాలుగు రకాలుగా విభజించవచ్చు. డిసెంబర్ నుంచి ఫిబ్రవరి వరకు చలికాలం, మార్చి నుంచి మే నెల దాకా ఎండాకాలం (వేసవి కాలం), జూన్ నుంచి ఆగస్టు వరకు గాలి కాలం, సెప్టెంబర్ నుంచి నవంబర్ వరకు వర్షాకాలంగా విభజించవచ్చు.

రాయలసీమలో కొండలు విస్తారంగా ఆక్రమించుకుని ఉన్నాయి. కడప జిల్లాలో పాలకొండలు, వెలిగొండలు, లంకమల, మల్లేల కొండలు, శేషాచల, నల్లమల కొండలు విస్తరించి ఉన్నాయి. తూర్పు కనుమలు చిత్తూరు జిల్లాకు నైఋతి భాగంలో ప్రవేశిస్తాయి. శేషాచలం కొండలు అత్యంత ప్రాధాన్యత పొంది ఉన్నాయి. మదనపల్లె సమీపంలో 4,000 అడుగుల ఎత్తులో హార్సిలీ కొండలు ఉన్నాయి. అనంతపురం జిల్లా గుత్తి మండలంలో ముచ్చుకోట కొండలు, నాగసముద్రం కొండలు, ధర్మవరం వద్ద మల్లప్ప కొండలు, పెనుగొండలు, మడకశిర కొండలు ఉన్నాయి. కర్నూలు జిల్లాలో నల్లమల కొండలు, ఎర్ర కొండలు ఉన్నాయి.

## 1.2.2. నదులు:

రాయలసీమ ప్రాంతంలో ప్రవహించే ప్రధాన నదులలో పెన్నా, తుంగభద్ర, పాపాఘ్ని, చిత్రావతి ముఖ్యమైనవి. జీవనదుల కంటే వర్షాధారిత నదులే ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నాయి. అనంతపురం జిల్లాలో పెన్నానది ప్రధానమైనది. కర్నాటక రాష్ట్రంలోని నందికొండలో పుట్టి, హిందూపురం మండలం దక్షిణాన చేలూరు గ్రామం వద్ద ప్రవేశిస్తుంది. చిత్రావతి నది కర్నాటకలోని కోలార్ జిల్లాలో నందిదుర్గం వద్దగల హరిహరేశ్వర్ కొండల్లో పుట్టి చిలమత్తూరు మండలంలోని కొడికొండ గ్రామం వద్ద జిల్లాలోకి ప్రవేశిస్తుంది. వేదవతి (హగరి) నది బ్రహ్మసముద్రం మీదగా ప్రవహిస్తుంది. జయ మంగళ నది పరిగి మండలంలో ప్రవేశిస్తుంది. కుషావతి నది చిలమత్తూరు వద్ద, స్వర్ణముఖి అగళి వద్ద, పాపాఘ్ని నది తనకల్లు వద్ద, మద్దిలేరు నల్లమాడ మీదుగా, పండమేరు రాప్తాడు మీదుగా ప్రవహిస్తున్నాయి. అయితే ఇవి జీవనదులు కావు, వర్షాధారితమైనవి.

చిత్తూరు జిల్లా పాపాఘ్ని, పింఛా, కౌండిన్య, పొన్న, ఆరణి, స్వర్ణముఖి, బాహుదా, కల్యాణి, కుశస్థలి అనే వర్షాధారిత నదులు ప్రవహిస్తున్నాయి. పాపాఘ్ని నందికొండల్లో పుట్టి మదనపల్లెకు పశ్చిమంగా ప్రవహించి అనంతపురం జిల్లాలో కలుస్తుంది. పుత్తూరుకు ఉత్తర భాగంలో ఆరణి నది

పుట్టి సత్యవేడు ప్రాంతాల మీదుగా చెంగల్పట్టు చేరుతుంది. స్వర్ణముఖి నది చంద్రగిరి కొండల్లో పుట్టి తిరుపతి, శ్రీకాళహస్తిల ద్వారా నెల్లూరులో కలుస్తుంది. బాహుదా నది హార్సిలీ కొండల్లో పుట్టి మదనపల్లె, వాయల్పాడుల మీదుగా కడపలోని పెన్నానదిలో కలుస్తుంది. కుశస్థనది పుత్తూరు ప్రాంతంలో పుట్టి నగరి మీదుగా వెళ్లి చెంగల్పట్టులో కలుస్తుంది. కల్యాణి నది ఆదరం కొండల్లో పుట్టి శ్రీనివాస మంగాపురం ద్వారా చంద్రగిరి సమీపంలోని ముక్కోటికి పడమర వైపున స్వర్ణముఖి నదిలో కలుస్తుంది. పింఛానది పుంగనూరు మండలంలోని ఆవులపల్లి అడవుల్లో జన్మించి పుంగనూరు, వాయల్పాడుల మీదుగా ప్రవహించి కడప జిల్లాలో బాహుదాలో కలుస్తుంది.

కడప జిల్లాలో పెన్నా, చిత్రావతి, కుందూ, పాపాఘ్ని, సగిలేరు, చెయ్యేరు, పింఛా, మాండవ్య, గుంజన నదులు ప్రవహిస్తున్నాయి. పెన్నానది ప్రొద్దుటూరు, జమ్మలమడుగుల మీదుగా ప్రవహిస్తుండగా, చిత్రావతి పార్నపల్లె మీదుగా, కుందేరు నది గండికోట మధ్య ప్రవహిస్తోంది. పాపాఘ్ని నది ఆదినిమ్మాయిపల్లె వద్ద పెన్నానదిలో కలుస్తోంది. సగిలేరు గిద్దలూరు వాయువ్య భాగంలో నల్లమల కొండల్లో పుట్టి పోరుమామిళ్ళ ప్రాంతంలో ప్రవహించి పెన్నానదిలో కలుస్తోంది. చెయ్యేరు నది రాయచోటి మండలంలోని సరిపల్లెవాండ్ల పల్లె ద్వారా నందలూరుకి ప్రవేశిస్తుంది. పింఛా చిత్తూరు జిల్లా పుంగనూరు మండలంలోని ఆవులపల్లి కొండల్లో జన్మించి, ముడుంపాడు దగ్గర రాయచోటి మండలంలోకి ప్రవేశించి, రాయవరంలోని బాహుదా నదిలో కలుస్తుంది. గుంజన నది శేషాచలం పర్వతాల్లో పుట్టి కోడూరు రైల్వేస్టేషన్‌కు దక్షిణ దిశలో పోతురాజు పల్లె నుండి శెట్టిగుంట మీదుగా ప్రవహించి పెన్నానదిలో కలుస్తుంది.

కర్నూలు జిల్లాలో ప్రవహించు ప్రధాన నదులు తుంగభద్ర మరియు దాని ఉపనదులైన హంద్రి, కుందం, తుంగభద్ర పడమటి కనుమల్లో పుట్టి ఉత్తరం దిశగా కర్నూలులోకి ప్రవేశిస్తుంది. తుంగభద్రకు ఉపనదైన హంద్రి మద్దిగెరలో నుంచి ప్రవహిస్తూ ఎర్రమల కొండలు, కోడుమూరు మండలంలోని లద్దగిరి వద్ద ప్రవేశించి కర్నూలు వద్ద తుంగభద్రలో కలుస్తుంది.

### 1.2.3. ఉష్ణోగ్రత:

రాయలసీమలో సమశీతోష్ణ వాతావరణం వుంటుంది. ఉష్ణోగ్రత మార్చి – మే మాసం వరకు $37^0$ సెంటిగ్రేడు నుండి $44^0$ సెంటిగ్రేడు వరకూ, నవంబరు నుండి జనవరి వరకు $17^0$ సెంటిగ్రేడు నుండి $28^0$ సెంటిగ్రేడు వరకూ రమారమి ఉష్ణోగ్రత ఉంటుంది. చిత్తూరు జిల్లా మదనపల్లె, వాయల్పాడు, పుంగనూరు, పలమనేరు ప్రాంతాల్లో వేసవి ఉష్ణోగ్రతలు కొంత తక్కువ.

సీమలో సెప్టెంబరు నెలలో ఉత్తర తూర్పు పవనాల ప్రభావం వలన గాలి చల్లబడుతుంది. అక్టోబర్ తర్వాత వాతావరణం పొడిగానూ, ఆహ్లాదకరంగానూ ఉంటుంది.

### 1.2.4. వర్షపాతం:

సెప్టెంబరు నుంచి నవంబరు వరకు రాయలసీమ ప్రాంతంలో వర్షాకాలం. నైఋతి ఋతుపవనాలు, ఈశాన్య ఋతుపవనాల వల్ల వర్షాలు కురుస్తాయి. నిరంతరం మార్పులతో కూడిన వర్షపాతం ఇక్కడ కురుస్తుంది. 60 సెంటీమీటర్ల కంటే తక్కువ వర్షపాతం చాలా ప్రాంతాల్లో నమోదవుతూ ఉంటుంది. అనంతపురం జిల్లా భౌగోళిక ఉనికి దురదృష్టవశాత్తూ ద్వీపకల్పం యొక్క మధ్య భాగం నందు ఉండడంవల్ల, తూర్పు, పశ్చిమ కనుమల వద్ద పీఠభూమి ఉండుట వల్ల అత్యల్ప వర్షపాతం ఈ జిల్లాలో నమోదవుతోంది. జిల్లా సాధారణ వర్షపాతం 544.0 మి.మీ. ఇది రాష్ట్రంలో అన్ని జిల్లాలకంటే అత్యల్ప వర్షపాతం. వర్షాలు రాకపోవడం వలన తరచూ అనంతపురం జిల్లా కరువు కాటకాలతో సతమతమవుతోంది.

## 1.3. రాయలసీమ – జిల్లాల ఏర్పాటు:

రాయలసీమలో మొత్తం నాలుగు జిల్లాలున్నాయి. అవి వేర్వేరు కాలాలలో విభిన్న అంశాల నేపథ్యంలో ఏర్పాటు చేయబడ్డాయి. వాటి వివరాలు పరిశీలిద్దాం.

### 1.3.1. చిత్తూరు జిల్లా:

ఆంధ్రరాష్ట్రం ఆవిర్భవించక ముందు తమిళదేశంలో ఒక చిన్న ఊరు ఉండేది. దీనిని తమిళ భాషలో 'చిత్ర ఊర్' అని పిలుస్తుండేవారు. 'చిత్ర' అంటే 'చిన్నదైన' 'ఊర్' అంటే 'గ్రామ'మని అర్థం. వాడుకలో ఆ నోట నలిగి 'చిత్ర ఊర్', 'చిత్రూర్'గాను, తర్వాత మరికొంత కాలానికి ఇది 'చిత్తూరు'గాను రూపాంతరం చెందింది. ఇదే నేటి చిత్తూరు జిల్లా. చిత్తూరు జిల్లాకు ఉత్తర భాగాన కడప జిల్లా, దక్షిణాన తమిళనాడుకు చెందిన ఉత్తర ఆర్కాడు, ధర్మపురి జిల్లాలు, తూర్పున నెల్లూరు జిల్లా, పడమరలో అనంతపురం జిల్లా, కర్నాటకలోని కోలార్ జిల్లాలు ఉన్నాయి.

ఉత్తర ఆర్కాట్, కడప జిల్లాలోని భూభాగాలను కలిపి ఏర్పరచిన ఈ చిత్తూరు జిల్లాను 1911 ఏప్రిల్‌లో చిత్తూరు ముఖ్య కేంద్రంగా ఆవిష్కరించారు. నాటి జిల్లాకు చిత్తూరు, పలమనేరు, చంద్రగిరి తాలూకాలు ఉత్తర ఆర్కాట్ జిల్లాకు సంబంధించినవి. మదనపల్లి, వాయల్పాడు కడప జిల్లాకు సంబంధించినవి. జమీందారి రూపంలో ఈ జిల్లాకు చేర్చినవి పుంగనూర్, శ్రీకాళహస్తి, పుత్తూరు, పాల కార్వేటినగర్ ఎస్టేట్, అటు తర్వాత 1928లో ఉత్తర ఆర్కాట్‌లోని కన్‌గుండి తాలూకాలో 22 గ్రామాలు మినహాయించి మిగతా భాగమంతా చిత్తూరు జిల్లాలోని పలమనేరు

తాలూకాకు కలిపారు. ఆనాటి మైసూరుకు చెందిన మరో 8 గ్రామాలు ఈ జిల్లాలో 'ఎన్‌క్లెవ్స్' అయి ఉన్న కారణం చేత వాటిని 1950 చట్టం కింద చిత్తూరు జిల్లాకు బదిలీ చేశారు. 1960లో పటాస్కర్ అవార్డును అనుసరించి ఈ జిల్లాలోని తిరుత్తణి తాలూకాలోని అధిక భూభాగం, 282 గ్రామాలు, తిరుత్తణి నగరంతో సహా తమిళనాడులోని చెంగల్‌పట్ జిల్లాకు కలిపారు. తమిళనాడులోని తిరువళ్ళూరు తాలూకాకు చెందిన 76 గ్రామాలు, పొన్నేరి తాలూకాకు చెందిన 72 గ్రామాలు ఈ చిత్తూరు జిల్లాకు కలిపారు. 1951 జనాభా లెక్కల ప్రకారం ఈ జిల్లా విస్తీర్ణం 15,255 చదరపు కి.మీ. 1961 నాటికి ఇది 5,189 చ.కి.మీ.కు తగ్గిపోయింది. ప్రజలు నివసించే గ్రామాలు 1485. జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్‌లూ, 15 తాలూకాలు, 20 సమితులు ఉన్నాయి. 1985 మే మాసంలో తాలూకాలు రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వం 66 రెవెన్యూ మండలాలుగా ఏర్పరచింది.

ఈ జిల్లాలో ఆసక్తిదాయకమైన ప్రదేశాలు కొన్ని ఉన్నాయి. చిత్తూరుకు 56 కి.మీ. దూరంలో తిరుపతికి 11 కి.మీ. దూరంలో రెంటికీ నడుమ చంద్రగిరి తాలూకా ముఖ్య కేంద్రంగా ఉంది. కాట్పాడి, రేణిగుంట రైల్వేలైను మీద ఈ చంద్రగిరి నగరం రైల్వే స్టేషను ఉంది. నగరానికి దక్షిణాన స్వర్ణముఖి నది ప్రవహిస్తున్నది. చంద్రగిరిలోని కోట, రాజప్రసాదాలు లాంటివి ప్రజల సందర్శనా ప్రాంతాలు. క్రీ.శ. 1640లో ఇక్కడి రాజమహల్‌లోనే చంద్రగిరి రాజు ఆంగ్లేయులకు మద్రాసు సముద్ర తీరాన ఉన్న కొంత భూభాగం ఇచ్చాడు. క్రీ.శ. 1000 సంవత్సరం నాటికి ఇమ్మడి నరసింహ యాదవరాయ అనే రాజు ఈ ప్రాంతంలో ఒక చిన్న కోట కట్టాడు. ఆ తర్వాత విజయనగర రాజులు ఈ కోటను విస్తరించారు. ఆంగ్లేయులు దీనినే మరింత పెద్దదిగా పునర్నిర్మించుకున్నారు. కింది వైపు రాతితోనూ, పైవైపు ఇటుకతోనూ నిర్మించిన రెండు రాజమహలులు ఈనాటికీ అక్కడ కనిపిస్తూ ఉంటాయి.

తిరుపతికి ఐదు కిలోమీటర్ల దూరంలో స్వర్ణముఖి నది, ఉత్తర తీరాన తిరుచానూరు ఉంది. శుకమహర్షి ఈ నది ఒడ్డునే తపస్సు చేశాడని స్థల పురాణంలో చెపుతారు. ఈ వూళ్ళోనే అలిమేలు మంగ లేక పద్మావతి దేవాలయం ఉంది. చిత్తూరు నుంచి 67 కి.మీ. దూరంలో మొత్తం భారతదేశంలో ప్రసిద్ధికెక్కిన తిరుపతి పుణ్య క్షేత్రం ఉన్నది. ఇక్కడ అనేక ఆలయాలు, పవిత్ర స్థలాలు ఉన్నాయి. ద్రావిడ శిల్పకళా నైపుణ్యానికి ఈ దేవాలయాలు ప్రతీకలు.

## 1.3.2. కడప జిల్లా:

కడప జిల్లా రాయలసీమకు నడిబొడ్డున వెలసిన జిల్లా. కడప జిల్లాకు తూర్పు వైపు నెల్లూరు జిల్లా, దక్షిణం వైపు చిత్తూరు జిల్లా, పడమటి వైపు అనంతపురం జిల్లా, ఉత్తరం వైపు కర్నూలు జిల్లా ఉంది. కడప జిల్లా మొత్తం వైశాల్యం 15,359 చదరపు కిలోమీటర్లు.

కలియుగ ప్రారంభంలో కృపాచార్యులు ఈ ప్రాంతాన్ని సందర్శించడం వల్ల 'కృపనగరం'గా, 'కృపావతి' మండలంగా పిలవబడింది క్రీ.శ. 640లో చైనా దేశపు బౌద్ధ యాత్రికుడు హుయాన్‌త్సాంగ్ కడప ప్రాంతాన్ని 'చులియా' (చోళుల భూమి)గా పేర్కొన్నారు. విజయనగర సామ్రాజ్యానంతరం గోల్కొండ సుల్తాన్ కుతుబ్ షా సైనికాధికారి పేరు మీద 'నెఖ్‌నామాబాద్'గా కడప పిలువబడింది. టోలరిమ తన గ్రంథంలో 'కరిగే', 'కరిపూ' అని పేర్కొన్నాడు. కానీ ఎక్కువమంది 'ద్వారం' అనే అర్థం ఉన్న కడపే ఈ కడపకు మూలం అని చెబుతారు. ఈ జిల్లా ఏర్పడిన కొత్తలో ఉత్తరాన కృష్ణా నుంచి దక్షిణాన కౌండిన్య వరకు విస్తరించి ఉండేది. 1792లో శ్రీరంగపట్నం సంధి జరిగింది. అప్పటి నుండే దాని పాలనా చరిత్ర ప్రారంభమయ్యింది. దీనిని పరిపాలించడానికి మన్రోను కలెక్టర్‌గా నియమించారు. ఇతని క్రింద నలుగురు సబ్‌కలెక్టర్లు ఉండేవారు. అప్పుడు కడప జిల్లాలో 17 తాలూకాలు ఉండేవి. ఈ తాలూకాలను విభజించి వాటి పరిపాలన సబ్‌కలెక్టర్లకు అప్పగించి, మరికొన్ని తాలూకాల పరిపాలనా విషయాలను మన్రో చూసుకునేవాడు.

19వ శతాబ్దపు మధ్య భాగంలో ఈ జిల్లాలో జమ్మలమడుగు, దువ్వూరు, కోయిలకుంట్ల, చిట్వేల్, సిద్ధవటం, చెన్నూరు, కమలాపురం, గుర్రంకొండ, మదనపల్లి, పులివెందుల, రాయచోటి, కంబం, దూపాడు, బద్వేల్ తాలూకాలు ఉండేవి. రెవెన్యూ ఆదాయం రూ. 25 లక్షలు ఉండేవి. ఈ జిల్లాకు అనుబంధంగా ఉన్న పుంగనూరు జమీందారిని 1856లో దీనిని ఆనుకుని ఉన్న ఉత్తర ఆర్కాట్ జిల్లాకు బదిలీ చేశారు. అదే సంవత్సరంలో జిల్లాలోకెల్లా పెద్దైన పులివెందుల తాలూకాను పులివెందుల, కదిరి తాలూకాలుగా విభజించారు. సరిహద్దుల్లో జరుగుతున్న దొంగతనాల వలన ఈ విభజన చేయవలసి వచ్చింది.

1858లో కంబం, కోయిలకుంట్ల తాలూకాలను మరికొన్ని ఇతర ప్రాంతాలను కలిపి కర్నూలు జిల్లా ఏర్పరచినారు. 1860లో చెన్నూరు, కమలాపురం తాలూకాలను విలీనం చేసి కడప తాలూకాగా పేరు పెట్టారు. 1861లో దాపూడు తాలూకా పేరు మార్కాపూరుగాను, దువ్వూరు తాలూకాను ప్రొద్దుటూరుగా మార్చారు. జిల్లాలో కొన్ని రకాల నేరాలు పెచ్చు పెరిగిపోయాయి.

అందుచేత స్థానిక అధికారులు, మద్రాసు ప్రభుత్వము భారత స్టేట్ సెక్రటరీ కలిసి ఈ జిల్లాతో పాటు మరికొన్ని జిల్లాలను పునర్వ్యవస్థీకరించడానికి నిర్ణయించారు. 1910 అక్టోబర్ 1వ తేదీన కదిరి తాలూకాను అనంతపురం జిల్లాకు బదిలీ చేశారు. 1911 ఏప్రిల్ 1వ తేదీన మదనపల్లి, వాయల్పాడు తాలూకాలను కూడా కడప నుండి విడదీసి చిత్తూరు జిల్లాకు కలిపారు.

### 1.3.3. అనంతపురం జిల్లా:

అనంతపురం గ్రామాన్ని చిక్కప్ప ఒడయర్ కట్టించినట్లు ఆధారాలున్నాయి. ఇతడు విజయనగర రాజయిన మొదటి బుక్కరాయలకు (క్రీ.శ. 1344–1377) మంత్రి చిక్కప్ప ఒడయర్ ఒక పెద్ద చెరువు తవ్వించి దానికి రెండు వైపుల నుండి నీరు పోవడానికి రెండు కాలువలను, వాటికి అనుబంధంగా రెండు గ్రామాలను కట్టించాడు. అందులో ఒక గ్రామానికి రాజు పేరు బుక్కరాయ సముద్రమని, రెండవ దానికి రాణి అయిన అనంతమ్మ పేర 'అనంత సాగర'మని పేరు పెట్టాడు. ఆ పేరే అనంతపురంగా మారిందని ఒక ఐతిహ్యం[4] అనంతపురం జిల్లా మొత్తం వైశాల్యం 19,130 చదరపు కిలోమీటర్లు.

1881–82 సంవత్సరాలు అనంతపురం జిల్లా చరిత్రలో ముఖ్యమైనవి. ఈ సంవత్సరాలలో బళ్ళారి జిల్లాను రెండుగా విభజించి ఒకదానిని అనంతపురం జిల్లాగా ఏర్పరిచారు. 1983 డిసెంబరులో ఇదే జిల్లాలోని రాయదుర్గం తాలూకాలోని కొన్ని ప్రాంతాలను, బళ్ళారి జిల్లాలోని రాయదుర్గం తాలూకాలోని మరికొంత ప్రాంతాన్ని కలిపి కళ్యాణదుర్గం తాలూకాగా నిర్ణయించారు. 1895లో మరలా 21 గ్రామాలను రాయదుర్గం తాలూకా నుండి కళ్యాణదుర్గం తాలూకాకి మార్చారు. 'మేయర్' అనే బ్రిటిష్ అధికారి సిఫార్సు మేరకు 1910వ సంవత్సరంలో కడప జిల్లాలోని కదిరి తాలూకా మొత్తాన్ని అనంతపురం జిల్లాకు మార్చారు. 1950వ సంవత్సరంలో ప్రవేశపెట్టబడిన 'ప్రావిన్సెస్ అండ్ స్టేట్ ఆర్డర్' అనే చట్టం మేరకు 'మడకశిర' తాలూకాలోని కనజానహల్లి, సారియమ్మనహల్లి, కోటగార్లహల్లి గ్రామాలను; హిందూపూరు తాలూకాలోని సంతకుంటపల్లె గ్రామాన్ని కర్ణాటకకు బదిలీ చేయడం జరిగింది. 1953 అక్టోబర్‌లో ప్రవేశపెట్టిన 'ఆంధ్రప్రదేశ్ స్టేట్ యాక్ట్' మేరకు రాయదుర్గం తాలూకాను బళ్ళారి నుంచి ఈ జిల్లాలో చేర్చడం జరిగింది.

### 1.3.4. కర్నూలు జిల్లా:

ఇక్ష్వాక రాజులలో మొదటివాడైన బాహుబల శాంతముని కాలంలో మహాతల వరస్కందనాగుడు దీన్ని నిర్మించాడని, కాబట్టి ఈ పట్టణానికి 'స్కందనప్రోలు' అనే పేరు ఏర్పడిందని చెప్తారు. కాలక్రమేణా 'స్కందనప్రోలు', 'కందనప్రోలు'గా మారి, 'కందనపోలు' తరువాత, 'కర్నూలు'గా మారిందని అని ఒక వాదన 'స్కందన' సంస్కృత శబ్దం 'కందన'గా మారి ఉండవచ్చు అని చరిత్రకారుల భావన. ఒక జాగీరుగా చలామణి అయిన కర్నూలు క్రీ.శ. 1800వ సంవత్సరంలో బ్రిటిష్ వాళ్ళకు దారాదత్తం అయింది. కోయిలకుంట్ల, చెన్నంపల్లె, నోస్సం తాలూకాలలో 21 ఇతర ప్రాంతాలను కలిపి 1807లో ప్రధాన కలెక్టరు విభాగంగా ఏర్పాటు చేశారు. చాగలమర్రి, సిరివేలు, నంద్యాల, పాణ్యం, నందికొట్కూరు, ఆత్మకూరు, ద్రోణాచలం, గూడూరు తాలూకాలలో 1860–61ల మధ్యకాలంలో విస్తృతమైన మార్పులు చేర్పులు చేశారు. చివరకు పత్తికొండ, నంద్యాల, కోయిలకుంట్ల, సిరివేల్, కంబం, దూపాడు, రామల్లకోట, నందికొట్కూరు అనే ఎనిమిది తాలూకాలను ఏర్పాటు చేశారు. కొన్ని తాలూకాలకు పేర్లు మార్చి, పునర్నిర్ణయం చేశారు. అప్పటి నుండి ఫిబ్రవరి 1948 వరకు ఏ మార్పులు జరగలేదు. ఆ సంవత్సరంలో బనగానపల్లి అనే చిన్న రాజ్యాన్ని ఈ జిల్లాలో కలిపారు. దానిని ఒక స్వాతంత్ర్య తాలూకాగా పరిగణించారు. 1970 ఫిబ్రవరి ప్రకాశం జిల్లా ఏర్పడినప్పుడు ఈ జిల్లాలోని గిద్దలూరు, మార్కాపురం తాలూకాలను దానిలో చేర్చారు.

ఇది రాయలసీమ గురించి స్థూల వివరణ మాత్రమే.  తర్వాత అధ్యాయంలో అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలులోని కథకులను, కథలను గురించి తెలుసుకుందాం.

---

[1] భూమన్. రాయలసీమ ముఖచిత్రం. పుట20

[2] రాయలసీమలో ఆధునిక సాహిత్యం – సామాజిక సాంస్కృతిక విశ్లేషణ. పుట.14

[3] రాయలసీమలో ఆధునిక సాహిత్యం – సామాజిక సాంస్కృతిక విశ్లేషణ. పుట.16

[4] ఆంధ్ర విజ్ఞాన సర్వస్వం – ద్వితీయ సంపుటం, పుట.12

# అధ్యాయం – 2

# రాయలసీమ కథాసాహిత్యం – పరిచయం

## 2.0. పరిచయం.

ఈ అధ్యాయంలో రాయలసీమలో కథ ఎప్పుడు మొదలైంది, మొదలైనప్పటి నుండి నేటి వరకుగల ప్రసిద్ధ కథకులను, వారి కథలను జిల్లాలవారిగా అకారాది క్రమంలో పరిచయం చేశాను. నా పరిశోధనాంశం రాయలసీమ కథ కాబట్టి సంక్షిప్తంగా రాయలసీమ కథలను, కథకులను పరిచయం చేయడం ఇందులో ప్రధాన ఉద్దేశం.

## 2.1. రాయలసీమ తొలికథ ఏది?

ఇటీవల కాలంలో రాయలసీమ ప్రాంతంలో 1882 కాలం నాటికే 'ఋతుచర్య' కథ ఉన్నదని అప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి ***'తొలితరం రాయలసీమ కథలు'*** (2015: అజ్జ క్రియేషన్స్) అనే పుస్తకంలో పేర్కొన్నారు. అలాగే  గురజాడ దిద్దుబాటు కన్నా ముందే 92 కథలు ఉన్నాయి అని నిరూపిస్తూ **దిద్దుబాటలు** అనే పుస్తకం 2015లో తానా వారు ప్రచురించారు. దీనికి వివిన మూర్తి సంపాదకత్వం వహించారు. వీటిని బట్టి చూస్తే రాయలసీమ నుండి వచ్చిన మొదటి కథ **ఋతుచర్య** (1882) అనీ చెప్పవచ్చు. అయితే కథకుని పేరు లేదు. కనుక  కథుకుని పేరు ఉన్న కథ **రోజాంబ – శ్వేతాంబ (1913)** గా పేర్కొనవచ్చు. దీని రచయిత గాడిచర్ల హరిసర్వోత్తమరావు. ఇది ఎలాగో కింద చర్చద్వారా తెలుసుకుందాం.

### 2.1.1. ఋతుచర్య

రాయలసీమ కథా విషయానికి వస్తే సీమ కథలకు సంబంధించినంత వరకు "ఋతుచర్య" 1882 (జనవినోదిని)  మొదటి కథ. రాయలసీమలోని ఒక పల్లె కేంద్రంగా నడుస్తుంది. నెల్లూరు–కడపల మధ్య పెన్నేటి ఒడ్డున వుండే సోమేశ్వరం కనుమకు ఈశాన్య భాగాన కోనలోని బోయపల్లె నేపథ్యంగా కథ కొనసాగుతుంది. ఒక సంవత్సర కాలంలో యాత్ర రూపంగా సాగిన ఈ కథలో రాయలసీమ ప్రాంత గ్రామీణ జీవనం, సంప్రదాయాలు, ఉత్సవాలు, పండుగలు, వ్యవసాయం, పశువులు ఇంకా అనేక అంశాలు ఉన్నాయి. ఈ కథను రాయలసీమ స్థానిక జీవితం తెలిసినవారే రాసి ఉండవచ్చు అని చెప్పవచ్చు.

### 2.1.2. రోజాంబ–శ్వేతాంబ:

1913లో వచ్చిన ఈ కథను కర్నూలు జిల్లా నుండి స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొన్న గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు రచించారు. ఇందులో రోజాంబ–శ్వేతాంబ అనే ఇద్దరు అక్కాచెల్లెళ్ళు, ఒక భల్లూకము ఇందులో ప్రధాన పాత్రలు. శీతాకాలంలో చలికి తట్టుకోలేక వారి గుడిసెలోకి ఆశ్రయం కోసం వచ్చిన భల్లూకానికి ఆశ్రయం ఇవ్వడం, అడవిలోకి వెళ్ళిన రోజాంబ–శ్వేతాంబలు ఆపదలో వున్న ఒక ఎలుగును రక్షించడం, వాడు నాణెము ఇవ్వడం, ఆ నాణెముల కోసమై ఒకడు వీరిని దూషిస్తుండగా తాము సహాయం చేసిన భల్లూకం వచ్చి గోళ్ళతో చీల్చివేయడం, వాని మరణం వల్ల భల్లూకం రూపు మారి రాజపుత్రునిలా మారడం. తను రాకుమారుడినని నా ద్రవ్యమపహరించి నన్ను ఎలుగుబంటిగా చేసేనని అతని ముందు చరిత్ర చెప్పడం, తరువాత అందరూ కలిసి కుటీరానికి వెళ్ళి సంతోషంగా జీవిస్తుండడం ఇది కథ.

### 2.1.3. కడపటి పైసా:

ఈ కథను రచించిన కథకుడి పేరు లేకపోవడం వల్ల 1918లో వచ్చినటువంటి ఈ కథ ఏ జిల్లాకు చెందినదో చెప్పడం కష్టమైన విషయమైనప్పటికీ కథలో వున్నటువంటి కొన్ని అంశాల వల్ల ఆ కథలో ప్రస్తావించిన స్థలాన్ని బట్టి కర్నూలు అని చెప్పవచ్చు.

కడపటి పైసా కథ 'తుంగభద్రానది తీరం' అనే వాక్యంతో మొదలౌతుంది. పురుషోత్తమ నాయుడు తుంగభద్రానదిలో అక్కడ నుండి ఇంకొక తీరానికి పోవడానికి నదిలో పయనమై తనలో తాను మాట్లాడుకుంటూ అవతల గట్టుకు చేరుకుంటాడు. ఎవరిపైనా ఆధారపడి జీవించాలని తనలో తాను మదనపడుతుండగా అతని ముందు నుండి సరస్వతి మార్కు సిగరెట్టు పొగ వాసన వస్తుంది. దానిని ఒక్క మారు పీల్చాలని తన దగ్గరున్నటువంటి కడపటి పైసాను గుర్తుకు తెచ్చుకున్నాడు. దాని కోసం కర్నూలులోని కుమ్మర వీధిలో వున్న షాపులన్నీ వెతకి చివరికి ఒక్క షాపులో అతనికి కావల్సిన సిగరెట్టు కొంటాడు. సిగరెట్టు అంటించగా వర్షం వస్తే కొట్టంలోకి వెళ్ళాడు. అంతలో అక్కడికి ముసలివాడు వచ్చి 'నేనేంతో శ్రమతో మా చుట్టాలతో వెతికించాను. ఎక్కడైనా దాక్కున్నాడేమోనని మనుషులను పంపించి వెతికిస్తున్నాను. కానీ కనపడలేదు నా మనవడు' అన్న మాటలు పురుషోత్తముని చెవిలో పడతాయి. వెంటనే పురుషోత్తముడు బయటకు

వచ్చి తనే ఆ మనిషిని అని చెప్తాడు. అప్పుడు తాతా మనవళ్లు ఇద్దరూ ఆలింగనం చేసుకుంటారు. అంతకు ముందు నిరుపేదగా ఉన్నటువంటి పురుషోత్తముడు లక్షాధికారి అయ్యాడు. ఇది కథ.

పై కథలను బట్టి 1882లోని ఋతుచర్య కథను రాయలసీమ జీవితమున్న తొలికథగా పేర్కొనవచ్చు. కథకుడి పేరు లేనందువలన కథకుడెవరో చెప్పలేం. 1913 అక్టోబర్‌లో హిందూ సుందరి పత్రికలో వచ్చిన 'రోజాంబ-శ్వేతాంబ' అనే కథను గాడిచర్ల వారు రాశారు. 1918లో 'కడపటి పైసా'ను సీమప్రాంత నేపథ్య కథగా సంగిశెట్టి శ్రీనివాస్ గుర్తించారు. రోజాంబ-శ్వేతాంబ కథలో భల్లూకము రాకుమారనిగా మారటం అద్భుతమైన సంఘటనతో ముగించడం జానపద కథా లక్షణాలలో ఒకటి. కడపటి పైసాలో భాష కాస్త గ్రాంథికం వున్నప్పటికీ వస్తు, శిల్ప పరంగా ఆధునికతతో కూడుకున్న కథగా చెప్పవచ్చు. ఇందులో కథకుడి పేరు లేదు. స్థల, కాలాలను బట్టి కథలో ప్రస్తావించిన తుంగభద్ర తీరం, కర్నూలు లోని కుమ్మర వీధి, పెద్ద వీధి అని చెప్పడంవల్ల కర్నూలుకు సంబంధించిన వారే ఈ కథను రాసి వుండవచ్చని చెప్పవచ్చు.

'1941కి ముందు సీమ కథ' అనే వ్యాసంలో తవ్వా వెంకటయ్య 1926 జూన్లో 'మతభేదం', 'మీనాక్షి' కథలను రచించిన అయ్యగారి నరసింహమూర్తి, బొగ్గవరపు నారదయ్య శ్రేష్ఠిలను తొలి రాయలసీమ కథకులుగా పేర్కొన్నాడు. తవ్వా వెంకటయ్య రాసిన వ్యాసానికి ప్రతిస్పందనగా '1918లోనే తొలికథ' అనే వ్యాసంలో సంగిశెట్టి శ్రీనివాస్ 1918 అక్టోబర్‌లో 'సౌందర్యవల్లి' మాసపత్రికలో ప్రచురితమైన 'కడపటి పైసా'ను రాయలసీమ తొలి కథగా తెలియజేశారు. కథకుడి పేరు లేకుండా ప్రచురితమైన ఈ కథను గాడిచర్ల హరిసర్వోత్తమగారే రాసి వుండవచ్చునని ఎందుకంటే సౌందర్యవల్లి అనే పత్రికను గాడిచర్లవారి సతీమణి రమాబాయి సంపాదకత్వాన వెలువడింది. అంతకు ముందు రోజాంబ-శ్వేతాంబ కథ 1913 అక్టోబర్ 1న 'హిందూ సుందరి' అనే పత్రికలో వెలువడింది. ఈ కథలో వస్తువును పరిశీలిస్తే కథ ప్రాచీన రూపంగా, అద్భుత కథగా వున్నప్పటికీ శిల్పపరంగా ఒదిగిన తీరు నైపుణ్యంతో లేదు. కడపటి పైసా కథలో యువకుడు 'నా ఉద్యమములు లోపకారములని, ఎవరిపై ఆధారపడకుండా స్వతంత్రంగా బతకాలని ఆలోచిస్తాడు'. ఇక్కడ ఉద్యమం, స్వతంత్రం అన్న పదాలను బట్టి స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో చురుగ్గా పాల్గొన్నటువంటి గాడిచర్ల వారే ఈ కథను రాసి వుండవచ్చునన్న సంగిశెట్టి శ్రీనివాస్ అభిప్రాయం సమంజసం అని చెప్పవచ్చు.

అంతకు ముందు 1941లో 'చిరంజీవి' అన్న కథను రచించిన జి. రామకృష్ణ ద్వారా అనంతపురంకు, అదే సంవత్సరంలో వచ్చిన 'కడగండ్లు' అనే కథను రచించిన కె. సభా చిత్తూరుకు సంబంధించిన రచయితలను మొదటి సీమ కథకులుగా చెప్పుకున్నాము. తర్వాత తవ్వా వెంకటయ్య, సంగిశెట్టి శ్రీనివాస్, అప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి వంటి నవపరిశోధన ఫలితంగా సీమ కథను 1882కు తీసుకెళ్ళారు.

వేంపల్లి గంగాధర్ 'రాయలసీమ కథలకు ఆద్యులు' అనే వ్యాసంలో జి. రామకృష్ణ అనంతపురం జిల్లాకు, కె. సభా చిత్తూరు జిల్లాకు, సముద్రం శ్రీమహావిష్ణు కర్నూలు జిల్లాకు, నాదమునిరాజు కడపజిల్లాకు సీమ తొలి కథలుకుగా గుర్తించారు.

అయితే ఇటీవల జరిగిన పరిశోధనల ఫలితంగా కింది వారిని సీమ తొలి కథకులుగా గుర్తించడం జరిగింది.

| | | | |
|---|---|---|---|
| **కడప** | అయ్యగారి నరసింహమూర్తి | మతభేధం | 1926 జూలై |
| **అనంతపురం** | ఆలూరి శేషాచార్యులు | బాలామణి | 1926 డిసెంబర్ |
| **చిత్తూరు** | యం.వి. పాపన్న గుప్త | శారద | 1927 జనవరి |
| **కర్నూలు** | గాడిచర్ల హరిసర్వోత్తమరావు | రోజాంబ–శ్వేతాంబ | 1913 మార్చి |

పై చర్చద్వారా రాయలసీమ తొలి కథ – **ఋతుచర్య** (కథకుని పేరులేదు. 1882) గాను, కథకుని పేరువున్న తొలి రాయలసీమ కథ – **రోజాంబ– శ్వేతాంబ** (గాడిచర్ల హరిసర్వోత్తమ రావు. 1913)గాను ఇప్పటి వరకు చెప్పవచ్చు. భవిష్యత్తులో జరిగే పరిశోధనల వల్ల ఇందులో మార్పు వచ్చే అవకాశం ఉంది.

## 2.2. అనంతపురం జిల్లా కథా సాహిత్యపరిచయం:

ఇటీవల పరిశోధనల వల్ల అనంతపురం జిల్లాలో కథ సాహిత్యం ఆలూరి శేషాచార్యులతో మొదలైందని తెలుస్తుంది. ఆ తర్వాత కథకుల పేర్లు లేని కథలు దొరికాయి. కథకులపేర్లు ఉన్న కథకులలో కందాళ శేషాచార్యులు, విద్వాన్ విశ్వం, జి.రామకృష్ణ ఉన్నారు. కానీ 'అనంత' కథను ఆధునిక స్పృహతో ఆధునిక రూపంతో ప్రారంభించిన వాళ్లు సింగమనేని నారాయణ, విద్వాన్ పి.

దస్తగిరి. వీళ్ల తర్వాత ఆ వారసత్వాన్ని కొనసాగిస్తున్న వాళ్లు చిలుకూరి దేవపుత్ర, బండి నారాయణస్వామి, శాంతి నారాయణ మొదలయినవాళ్లు. రాయలసీమలో జి.రామకృష్ణ రాసిన 'చిరంజీవి'(26.3.1941, విజయవాణి) ఈ జిల్లా నుంచే వెలువడింది. సింగమనేని నారాయణ సంపాదకత్వంలో రాయలసీమ కరువును ఆవిష్కరిస్తూ 'సీమ కథలు' (ఆగస్టు, 1992), ఇనుపగజ్జెల తల్లి కథాసంకలనం ప్రచురితమయ్యాయి. కొలకలూరి ఇనాక్ – ఊరబావి, చిలుకూరి దేవపుత్ర – ఏకాకి నౌక చప్పుడు, ఆరు గ్లాసులు, బందీ, బండి నారాయణస్వామి – చమ్కీదండ, సావుకూడు, వీరగల్లు, కథాసంకలనం, శాంతి నారాయణ – పల్లేరుముళ్లు, నమ్ముకున్న రాజ్యం కథా సంకలనాలు, జి.ఆర్. మహర్షి – మా వూరి మహా వైద్యగాడు, సడ్లపల్లె చిదంబరరెడ్డి – ఇసక, ఎస్వీ ప్రసాద్ – వ్యసనం, చిలుకూరి దీవెన – విషమసంధ్య కథలు విస్తృతంగా ఈ జిల్లా నుంచి వెలువడి గుర్తింపును పొందాయి.

**గమనిక: అన్ని జిల్లాల కథకులను అకారాది క్రమంలో తెలియజేశాను.**

## 2.2.1. రచయితలు:

అనంతపురం జిల్లాకు చెందిన కథారచయితల పరిచయం – రచనలు.

### 2.2.1.1. ఆంజనేయులు, సీరిపి:

01.07.1891 నాడు అనంతపురం జిల్లా ధర్మవరంలో వీరు జన్మించారు. విజ్ఞాన వల్లిక పత్రిక నడిపారు. స్వర్ణఖని, అన్యాపదేశము, రామదాసు చరిత్ర, గౌతమ బుద్ధ చరిత్ర, శారద, విద్యానగర చరిత్ర, కుమదవల్లి, రాయలసీమ కథలు, వధువు, కబీరుదాసు చరిత్ర, ధర్మవర చరిత్ర, జీర్ణ విజయనగర దర్శిని మొదలైన రచనలు చేశారు. సీరిపి ఆంజనేయులు తొట్టతొలిగా అనంతపురం జిల్లాలో 1950–60 ప్రాంతాల్లో నవలా ప్రక్రియకు శ్రీకారం చుట్టి 'శారద' అన్న సాంఘిక నవలను గ్రాంథికంలో రాశారు. బాలసాహిత్యాన్ని విశేషంగా రచించాడు. ఆయన రచించిన 'రాయల వాచకం' ఆంధ్రదేశంలో సుప్రసిద్ధమైన తర్వాతి తెలుగు వాచకాలకు ప్రామాణికమైనది. అప్పటిలోనే ఈయన తన రచనల మీద విశేషంగా పారితోషికాన్ని పొందినట్టు తెలుస్తోంది. బాల సాహిత్యంలో కథలు వీరు రాశారు. 27.11.1974లో పరమపదించారు.

### 2.2.1.2. ఆంజనేయులు, బాలగొండ:

స్థానిక పోలీసు ట్రైనింగ్ కళాశాల కార్యాలయంలో బాలకొండ ఆంజనేయులు పనిచేస్తున్నారు. వీరి మొదటి కథాసంకలనంలో మొగ్గల్జడ (09.01.1992, ఆకాశవాణి అనంతపురం), ముళ్ళదారి (ఆగస్టు 1993, ప్రజాసాహితి ప్రత్యేక సంచిక), తప్పెట

(04.02.1996, ఆకాశవాణి అనంతపురం), విశాలమై ఇరుకు (మే 2000, ఆకాశవాణి కడప), సన్మానం (16.11.1992, ఆకాశవాణి అనంతపురం), ఉగాది ఉషస్సు (13.03.1998, ఆకాశవాణి కడప), మూడు ముళ్ళు (01.04.1991, తొలి ప్రొద్దు పక్షపత్రిక), కడవ సగినం (1992, ఆంధ్రజ్యోతి దీపావళి ప్రత్యేక సంచిక), నిప్పుకు చెదలు (15.10.1991, తొలిప్రొద్దు పక్షపత్రిక), అదుపు (15.01.1992, తొలిప్రొద్దు పక్షపత్రిక), బ్రతుకు బండి (05.04.1994, ఆంధ్రప్రభ వారపత్రిక), తప్పెవరిది? (31.10.1999, ఆకాశవాణి అనంతపురం), చెరువుకట్ట (17.11.1996, కథాపంచమి), కోనేరులో పూచిన తామర (అక్టోబర్ 2005, రాజహంస మాసపత్రిక) కథలున్నాయి. ఈయన తన కథల్లో చక్కటి అనంతపురం, మాండలికం, గ్రామీణ వాతావరణం, పల్లీయుల నమ్మకాలు, వారి అమాయకత్వాన్ని చిత్రించారు.

**2.2.1.3. ఆలూరి శేషాచార్యులు.**

ఈయన అనంతపురం జిల్లాకు చెందిన మొదటి కథకుడిగా ఇప్పటివరకు చెప్పవచ్చు. ఈయన వ్యక్తిగత విషయాలు తెలియనప్పటికీ భారతకథానిధి పత్రిక (1926)ఆధారంగా బాలామణి, ధర్మపత్ని అనే కథలు రాశారని తెలుస్తుంది.

**2.2.1.4. ఇనాక్, కొలకలూరి:**

1939లో జన్మించిన ఆచార్య కొలకలూరి ఇనాక్ పిహెచ్.డి. పట్టభద్రులు. ఈయన గుంటూరుకు సంబంధించిన వ్యక్తి అయినప్పటికీ ఉద్యోగ రిత్యా రాయలసీమలో ఉండడం వల్ల తన కథల్లో రాయలసీమ సంస్కృతి ఎక్కువగా కనబడుతుంది. కాబట్టి తనను అనంతపురంలో కథకునిగా ఇందులో చేర్చాను. ఈయన గుంటూరి ఎ.సి. కళాశాలలో లెక్చరర్‌గా ప్రారంభమైన వృత్తి జీవితంలో అంచెలంచెలుగా ఎదిగి, బోధనలో నలభై సంవత్సరాల అపారానుభవం గడించి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్‌గా పదవీ విరమణ చేశారు. కేంద్ర సాహిత్య అకాడమీ, జ్ఞానపీఠ అవార్డు కమిటీల్లో సభ్యులుగా ఉన్నారు. 1954లో రచనా వ్యాసంగానికి శ్రీకారం చుట్టిన వీరు రాష్ట్రమంతటా పలు కవి సమ్మేళనాలలో పాల్గొన్నారు. ఎనిమిది నవలలు, ఎనిమిది కథానికా సంపుటాలు, ఏడు నాటకాలు, రెండు వ్యాస సంపుటాలు, నాలుగు నాటికా సంకలనాలు వెలువరించారు. ఆయన రచన 'ఊరబావి' ఫ్రెంచ్, జర్మనీ భాషల్లోకి, ఇతర రచనలు అనేకం తమిళం, కన్నడ, హిందీ, ఆంగ్ల భాషలలోకి అనువదించబడ్డాయి. డిసెంబర్, 1983లో విడుదలైన వీరి "ఊరబావి" కథా సంపుటిలో ఊరబావి (2.07.1969, ఆంధ్రప్రభ వారపత్రిక), ఆకలి (1972, ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక), కొత్త ఇల్లు (అక్టోబర్ 1969, జయశ్రీ), పని గుండె

(అముద్రితం), ఆహత జ్వాల (1970, ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక), పిండీకృత శాటి (1969, ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక), పశ్చాద్భూమి (1968, ఆంధ్రపత్రిక), తలలేనోడు (అముద్రితం), క్షమాభిక్ష (1971, ఆంధ్రపత్రిక).

1988లో విడుదలైన 'సూర్యుడు తలెత్తాడు' కథా సంకలనంలోని కథల విషయానికి వస్తే – ఇదేం న్యాయం, కామదహనం, లాటరీ బతుకులు, రుచి, రెండు వికసించిన పుష్పాలు, మీకో నమస్కారం, పిడికిలి, విష్యూ హ్యాపీ క్రిస్‌మిస్, ఏడీ సూర్యుడు?, గాలిలో దీపం, గళాసెత్తు దయ్యం, కొత్తచూపు, మల్లెమొగ్గ, బొమ్మలాట, క్రిస్‌మిస్ శుభాకాంక్షలు, తరాల అంతరాలు, సంస్కరణం, ఉద్యోగం, ఒకే ఓటు, ఏమౌతాడు, ఏదీ గమ్యం, ప్రమాదం, గంగా స్నానం, ఆనందభాష్పాలు, వేప చెట్టు, ఇంకేం కావాలి, చిన్ని, ఏర్నీళ్లు, ఇదీ కథ.

జూన్ 1999లో విడుదలైన 'అస్పృశ్యగంగ' కథా సంకలనంలో రెండు కన్నీటిబొట్లు, గమ్యం, ప్రయాణం, తాకట్టు, పంతం, నల్లులు, పొట్ట పేగులిబ్బంది గోడు, డౌరి డెత్, విముక్తి, విపర్యయం, ప్రేమకు చావు లేదు, బొట్టు, రుచి, బతికించారు, పరిష్కారం, మరో దారి లేదు, బూటు పాలిష్, గొడ్డు దొంగ, అస్పృశ్యగంగ కథలున్నాయి. 2007లో విడుదలైన 'కట్టడి' కథాసంకలనంలో మా అమ్మే, ట్రోఫీ, మెదడు వాపు, గాజుపూస, గుండె మార్పిడి, స్నేహామృతం, పాదపూజ, అసలు రహస్యం, లేబరోళ్లు, పిల్లని కంటాను, సగం ప్రజాస్వామ్యం, తాతా కారు కావాలి, ప్రేమ బందీ, శివ, రాధారాధన, నాకీ అదృష్టం చాలు, ముట్టడి, దైన్యం లేని జీవనం కథలున్నాయి. ఇనాక్ రచనలపై పరిశోధనలు జరిపినవారు ఆరు పిహెచ్.డి. డిగ్రీలనూ, తొమ్మిది ఎం.ఫిల్. డిగ్రీలనూ అందుకున్నారు. సైనికపరమైన గౌరవం కల్నల్ అనే హానరరీ టైటిల్ కూడా ఇనాక్‌కు లభించింది.

ఆంధ్రశ్రీ, కళాసరస్వతి, సాహితీ సామ్రాట్ కథకు చక్రవర్తి తదితర బిరుదులందుకున్నారు. బెస్ట్ టీచర్ అవార్డు, అంబేద్కర్ నేషనల్ అవార్డు, బెస్ట్ ఎడ్యుకేషనలిస్ట్ అవార్డు, నేషనల్ ఇండిగ్రేషన్ అవార్డు, పైడి లక్ష్మయ్య సాహిత్య అవార్డు, సాహిత్య అకాడమీ – తెలుగు విశ్వవిద్యాలయం అవార్డు, మద్రాస్ తెలుగు అకాడమీ అవార్డు, ఢిల్లీ తెలుగు సంఘం అవార్డు, మూర్తిదేవి అవార్డు మొదలగునవి ఆయనను వరించాయి. 40 పుస్తకాలు ప్రచురించారు. 'కథా ప్రక్రియ'కు ప్రాణం పోశారు. కుల వివక్షను, సాంఘిక దోపిడీని, జీవన సంఘర్షణను ఆయన తన కథల్లో బలంగా చిత్రించారు.

### 2.2.1.5. కందాళ శేషాచార్యులు

ఈయన అనంతపురం జిల్లాలోని బుక్కపట్నం, కొత్తచెరువు గ్రామాలలో ఉపాధ్యాయుడిగా పనిచేశాడు. సాధన పత్రికకు కథలు వ్యాసాలు రాసేవాడు. ఈయన బ్లాకీకుక్క చరిత్ర, కూలివాడు, లక్ష్మీకటాక్షం, 101 మార్గము, బడిపంతులు, రైల్వేగైడు, బి.ఏ. అర్జి, ఆకలి వంటి కథలు సాధన పత్రికలో (1936-42) రాశారు.

### 2.2.1.6. కేశవరావు, దేశెట్టి:

చాలా కాలంగా హిందూపురంలో ఆంగ్లోపన్యాసకుడుగా పనిచేస్తున్న దేశెట్టి కేశవరావు వ్యంగ్య హాస్య రచించటమే కాక అనేక ఇతర తెలుగు కథలను ఆంగ్లంలోకి, ఆంగ్లం నుంచి తెలుగుకు అనువదించాడు. అట్లాగే చింతా రంగనాయకులు, వై.సి.వి., వెంకటరెడ్డి అనేక ఇతర భాషల నుంచి కథలను తెలుగులోకి, తెలుగు నుంచి హిందీలోకి అనువదించారు. వీరిద్దరి అనువాద కథలు కొన్నేళ్లుగా 'విపుల' మాసపత్రికలో చోటు చేసుకుంటున్నాయి. వీరు అనువాదాలే కాక స్వతహాగా ఎన్నో మంచి కథలను రాశారు.

### 2.2.1.7. చిదంబరరెడ్డి, సడ్లపల్లె:

1953 ఆగస్టు 15న వీరు జన్మించారు. 1997లో 'భారతి' మాసపత్రికలో పద్యరచనతో సాహిత్య యాత్ర ప్రారంభించారు. బాల గేయాలు, భావనా పల్లవం అనే కవితా సంపుటాలు ప్రచురించారు. అనంతపురం జిల్లా రచయితల సంఘం నిర్వహించిన 'రాయలసీమలో హింస' కథల పోటీలో వీరి కథ 'ఇసక' ప్రథమ బహుమతి పొందింది. ఈ కథ ఆంధ్రప్రభ వారపత్రిక 24 జనవరి 1995 సంచికలో ప్రచురితమైంది.

### 2.2.1.8. దేవపుత్ర, చిలుకూరి:

గ్రామీణ జన జీవితమే కాక పట్టణ జీవితం కూడా తెలిసి కథా నిర్మాణం చేపట్టిన రచయిత చిలుకూరి దేవపుత్ర. కాల్వపల్లెలో 24 ఏప్రిల్, 1952లో జన్మించారు. తల్లి సరోజమ్మ, తండ్రి ఆశీర్వాదం. దేవపుత్ర కథలు మానవత్వం పరిమళాల్ని విరజిమ్ముతుంటాయి. పాఠకుల హృదయాలను ద్రవీభూతం చేస్తాయి. దేవపుత్ర 'ఆరుగ్లాసులు' కథానికా సంపుటిని 1988లో ప్రచురించాడు. 1990లో 'ఆరుగ్లాసులు' కథానికా సంపుటికి నూతలపాటి అవార్డు పురస్కారం లభించింది. 'ఏకాకి నౌక చప్పుడు', 'బందీ', 'హొంకర టింకర హొ' కథా సంపుటాలు వెలువడ్డాయి. దేవపుత్ర కథలు కొన్ని హిందీ, కన్నడ, ఆంగ్ల భాషలలోకి అనువాదమయ్యాయి. దేవపుత్ర 'చీకటిపూలు', 'అద్దంలో చందమామ' అనే రెండు నవలలను కూడా ప్రచురించాడు. 'చీకటిపూలు'

కారాగార శిక్షను అనుభవిస్తున్న బాలనేరస్థుల జీవితాన్ని అద్దంపడితే, 'అద్దంలో చందమామ' హరిజనాభ్యుదయం కోసం ప్రభుత్వాలు చేస్తున్న చట్టాలు, ప్రవేశపెడుతున్న పథకాలు ఎలా వైఫల్యం చెందుతున్నాయో నిరూపిస్తుంది. 1975 తరువాత రాయడం ప్రారంభించిన రాయలసీమలోని తెలుగు కథకులలో చిలుకూరి దేవపుత్రగారొకరు. తొలి నుంచీ సాహిత్య సాధన పైనే తన దృష్టినంతా కేంద్రీకరించడం చేత, రాయడం మొదలు పెట్టినప్పటి నుంచీ తన సాహిత్య సాధనను, మంచిని పెంచడం కోసమూ, చెడును వ్యతిరేకించడం కోసమూ ఉపయోగించడం చేత ఆంధ్రదేశంలోని ప్రముఖ కథకులలో ఆయనకు సముచితమైన స్థానం లభించింది.

వీరి మొదటి కథా సంకలనం 'ఆరుగ్లాసులు'లో సమిధలు (ఆగస్టు 1979, ప్రజాసాహితి మాసపత్రిక), మానవత్వం (అక్టోబర్ 1977, ప్రజాసాహితి మాసపత్రిక), జీవన మాధుర్యం (జనవరి 1980, ప్రజాసాహితి మాసపత్రిక), విడుదల (30.1.1987, ఆంధ్రజ్యోతి వీక్లీ), జుల్మానా (08.04.1987, ఆంధ్రప్రభ వారపత్రిక), ఆర్డర్లీ (-5.08.1987, ఆంధ్రప్రభ వారపత్రిక), మేమూ మనుషులం (28.06.1980, ఆనందజ్యోతి వారపత్రిక), ఇది ఇక్కడి న్యాయం (డిసెంబర్ 1978, నూతన మంత్లీ), రాక్షస నీడ (ఆగస్టు 1988, విపుల మాసపత్రిక), ర్యాగింగ్ (డిసెంబర్ 1979, ప్రజాసాహితి మాసపత్రిక), ఇరుకు (18.12.1987, ఆంధ్ర వారపత్రిక), ఆరు గ్లాసులు (07.03.1986, మయూరి వీక్లీ).

'ఏకాకి నౌక చప్పుడు' కథాసంకలనంలో ఊడలమర్రి (ఆగస్టు 1993, ఆహ్వానం మాసపత్రిక), అవిటివాడు (16.02.1990, ఆంధ్రజ్యోతి వారపత్రిక), పిలాతు (1993, ఆంధ్రజ్యోతి దీపావళి సంచిక), రెండు రెండ్ల నాలుగు (20.06.1992, ఇండియా టుడే), తోక తెగిన ఎలుక (1992, ఆంధ్రజ్యోతి దీపావళి సంచిక), ఐడెంటిఫికేషన్ (15.03.1989, ఆంధ్రప్రభ వారపత్రిక), ఆపద్ధర్మం (అక్టోబర్ 1992, ఆంధ్రభూమి మాసపత్రిక), ఆడ గుమస్తా (మార్చి 1994, రచన మాసపత్రిక), మునకే సుఖం (1994, ఆంధ్రజ్యోతి దీపావళి సంచిక), కాంపెన్సేషన్ (06.09.1991, ఆంధ్రజ్యోతి వారపత్రిక), ఏకాకి నౌక చప్పుడు (12.05.1993, ఆంధ్రప్రభ వీక్లీ), మన్ను తిన్న మనిషి (01.05.1991 , ఆంధ్రప్రభ వారపత్రిక).

2006లో విడుదలైన 'బందీ' కథాసంకలనంలో తోడు (15.07.1997, ఇండియా టుడే), ఆపద (2002, ప్రస్థానం సాహితీ సంచిక), ఔషధం (03.10.1997, ఆంధ్రజ్యోతి వారపత్రిక), గురుదక్షిణ (27.05.2001, ఆదివారం వార్త), ఆయుధం (2000, ఇండియా టుడే వార్షిక సాహిత్య సంచిక), విలువలు (16.05.1991, ఆదివారం ఆంధ్రజ్యోతి), ముంపు (1995,

ఇండియా టుడే వార్షిక సాహిత్య సంచిక), చేదు పాట (ఏప్రిల్ 2002, హస్తరేఖలు సంచిక), భేతాళుడు మళ్లీ చెట్టెక్కాడు (09.11.2005, నవ్య వీక్లీ), నెర్లు (25.03.2001, ఆదివారం ఆంధ్రభూమి), నాయన రాడా (21.03.2004, నవ్య వీక్లీ), విలోమం (26.05.1995, ఆంధ్రజ్యోతి వీక్లీ), ప్లాటు (1997, సాహిత్యనేత్రం ఉగాది సంచిక), సింహం నవ్వింది (27.02.1991, ఆంధ్రప్రభ వీక్లీ), అవిభాజ్యం (28.09.1995, ఇండియా టుడే), బందీ (28.12.1994, ఆంధ్రప్రభ వీక్లీ), చివరి మనుషులు (15.10.2006, ఆదివారం ఆంధ్రజ్యోతి).

'వొంకర టింకర వొ' కథా సంకలనంలో, అడినోవా (19.12.2003, స్వాతి వీక్లీ), ప్రేమ లేఖ (మార్చి 1989, విపుల మాసపత్రిక), పిడుగులు (అక్టోబర్ 1994, ఆహ్వానం మంత్లీ), దొంగైతే బాగున్ను (సెప్టెంబర్ 1989, విపుల మాసపత్రిక), పిల్లికి పిలక లేదు (నవంబర్ 1994, ఆహ్వానం మంత్లీ), మీసాలు (13.01.1993, ఆంధ్రప్రభ వీక్లీ), మంత్రి వెడలె (8.06.1997, ఆదివారం వార్త), కాలి ముల్లు (డిసెంబర్ 1993, విపుల మాసపత్రిక), దొంగొచ్చాడు (18.11.1990, ఆదివారం ఆంధ్రజ్యోతి), జ్ఞాపికలు (27.041997, ఆదివారం ఆంధ్రజ్యోతి), హోంసిక్ (27.05.1986, మయూరి వీక్లీ), తిమిరి ఇసమున (24.09.1995, సరికొత్త కథాసంకలనం), కౌచు పిట్టలు (21.01.1996, ఆదివారం ఆంధ్రజ్యోతి), ఎందెందు వెదకి చూసినా (ఏప్రిల్ 2002, పత్రిక మాసపత్రిక), ఇట్లు తమ విశ్వాసపాత్రుడు (17.05.1998, ఈనాడు ఆదివారం), గడి–నుడి (16.03.1988, ఆంధ్రప్రభ వీక్లీ), వొంకర టింకర వొ (1990, ఆంధ్రజ్యోతి ప్రత్యేక సంచిక), శ్రీవారు – తాళం చెవి (4.02.1996, ఆదివారం ఆంధ్రప్రభ).

తను కథారంగంలోకి ఎలా ప్రవేశించాడో దేవపుత్ర మాటల్లోనే – "1977 ఆగస్టులో రంగనాయకమ్మగారు 'ప్రజాసాహితి' మాసపత్రికను ప్రారంభించారు. ఆ పత్రికలో 'కథలకు ఆహ్వానం' అంటూ ఒకచోట బాక్స్ కట్టి ప్రకటించారు. కొత్త కథకులైనా సామాజిక స్పృహతో రాసి ఉంటే తప్పక ప్రచురిస్తామని తెలిపారు. నాకు సామాజిక స్పృహ అంటే ఏమిటో తెలీదు. ఎట్లయినా సరే ఒక కథ రాసి పంపించాలనే ఆలోచన మెదడుని పురుగులా తొలచడం మొదలుపెట్టింది. అప్పట్లో మా సొంతూరు కాలువపల్లిలో ఓ సంఘటన జరిగింది. అదేమిటంటే – 'ఒక అమ్మాయి చిన్న వయసులోనే విధవ అయింది. ఆమె మేనమామ కర్నాటకలోని భద్రావతి నుంచి చుట్టపుచూపుగా వచ్చి, మాయమాటలు చెప్పి ఆమెని గర్భవతిని చేసి, పత్తా లేకుండా వెళ్లిపోయినాడు. ఆ అమ్మాయి తండ్రి ముక్కోపి, తాగొచ్చి ఆ అమ్మాయిని తిట్టి, కొట్టి ఇంట్లోంచి గెంటేసినాడు. కులస్థులు ఎవరూ ఆమెని చేరదీయలేదు. ఆ అమ్మాయి తండ్రి తిడతాడని భయపడి,

ఊర్లోనే అడుక్కుని తింటూ కాలం గడిపింది. నెలలు నిండాయి, నొప్పులు ప్రారంభమయ్యాయి. చీకట్లోనే దగ్గర్లోని చేదబావి దగ్గరికి చేరింది. నొప్పులకి తట్టుకోలేక కేకలు పెడుతూ ఉంది. ఎవరేగానీ ఆమె దరిదాపులకి పోలేదు. అయితే, ఏదో పని మీద మా ఊరికి వచ్చిన బొందలేడు గ్రామానికి చెందిన ఒక ముసలామె, కులస్తులందరూ ఆమెని అడ్డుకుంటూ ఉన్నా – "ఈ పొద్దు ఇంట్లో, రేపు మంట్లో ఉంటాము... అట్లా మనకేందమ్మా పట్టింపులు, పాపం, ఆ పాప ఎట్ల అగసాట్లు పడతాందో సూడీ!" అంటూ పోయి ఆ అమ్మాయికి కానుపు చేసింది. మరుసటిరోజు ఈ విషయం విన్న నాకు ఆ ముసలామె దేవతలా అనిపించింది.

ఒక సంవత్సరం తర్వాత ఆ సంఘటనని కథగా రాస్తాననీ, దాంతో నేను రచయితయి పోతాననీ పొరపాటున కూడా అనుకోలేదు. ఆ సంఘటనని కథగా రాయడానికి మూర్తిగాడితో చర్చించాను. ముసలామె పాత్రను కథలో ముసలివాడిగా మార్చేశాను. పరీక్ష రాసే పిల్లాడిలా లేవకుండా కూచుని నాలుగ్గంటల్లో పూర్తి చేశాను కథని. 'మానవత్వం' అని పేరు పెట్టి 'ప్రజాసాహితి' పోస్టు చేశాను. సరిగా వారం తర్వాత ఆ కథను ప్రచురణకు తీసుకున్నట్టు రంగనాయకమ్మగారి నుంచి కార్డు అందింది. ఎంత సంతోషించానో మాటల్లో చెప్పలేను. అక్టోబరు 1977 ప్రజాసాహితిలో ఆ కథ అచ్చయింది. నా కథనీ, నా పేరునీ అచ్చులో చూసుకోవడం ఎంత అద్భుతంగా ఉండిందో – ఎంత ఆనందించానో... ఇంక చూడూ... మంచి మంచి కథలు రాసి పెద్ద రచయితనయిపోతానన్న ధీమా వచ్చేసింది. చిన్నా చితకా సంఘటనలన్నింటినీ కథలుగా రాయడం, పత్రికలకి పంపడం, ఎన్ని కథలు రాశానో – అవన్నీ అచ్చయి ఉంటే ఈ పాటికి ఎంత అధ్వాన్నమైన రచయితగా మారేవాడినో, ఏమో" అని అంటాడు దేవపుత్ర.

### 2.2.1.9. నారాయణ, సింగమనేని:

సింగమనేని అనంతపురం పట్టణానికి దగ్గరలో వున్న మరూరు బండమీదపల్లి గ్రామంలో మధ్య తరగతి రైతు కుటుంబంలో 26 జూన్, 1943లో పుట్టారు. తిరుపతి ఓరియంటల్ కళాశాలలో శిక్షణ పొందారు. గ్రామీణ ప్రాంతాల హైస్కూళ్లలో తెలుగు పండిట్‌గా పనిచేసి 2001లో పదవీ విరమణ చేశారు. ఈ జీవిత నేపథ్యం ఆయన కథా సాహిత్యంలో కళాత్మకంగా ప్రాణం పోసుకుంది. అనంతపురం జిల్లాలో 1940 ప్రాంతంలో జి. రామకృష్ణ, చిలుకూరి నారాయణరావు, తూమాటి దొణప్ప కొన్ని కథలు రాసినా, సలక్షణమైన ఆధునిక కథకు శ్రీకారం చుట్టినవారు సింగమనేని. కథా వస్తురూపాలను ఉన్నత స్థాయికి చేర్చారు. మార్క్సిస్టు తాత్వికత ఆయన జీవితావగాహనను సంపన్నం గావించింది. ఆయన కథల్లో ఈ అవగాహన ప్రతిఫలించింది.

1999కు ముందు రాసిన కథలు జూదం (1988), సింగమనేని నారాయణ కథలు (1999) అను పేర్లతో రెండు సంపుటాలుగా వచ్చాయి. సింగమనేని కథా సాహిత్యం అపూర్వమయిన అనంతపురం జిల్లా (అనంత) రైతాంగ జీవన చిత్రాలను లిఖించింది. వీరి మొదటి కథ 17 ఏళ్ల వయస్సులో రాసిన 'న్యాయం ఎక్కడ?' జూలై 2, 1960 'కృష్ణా' పత్రికలో ప్రచురితమైంది. వీరు మూడు నవలలు రాశారు. 'ఆదర్శాలు – అనుబంధాలు' (1965), 'అనురాగానికి హద్దులు' (1966), 'ఎడారి గులాబి' (1972) ప్రచురితమయ్యాయి. వీరి కథలు: జూదం (నవంబర్, 1978, ప్రజాసాహితి), ఉచ్చు (ఫిబ్రవరి, 1979, ప్రజాసాహితి), పరీక్ష (జూలై 1979, ఉపాధ్యాయ), బుడగలు (సెప్టెంబర్ 1979, విపుల మాసపత్రిక), జవాబు (జనవరి 1982, విపుల మాసపత్రిక), విష్ (24.03.1982, ఆంధ్రప్రభ వారపత్రిక), ఊబి (15.09.1982, ఆంధ్రప్రభ వారపత్రిక), ట్రాజెడీ (ఫిబ్రవరి 1983, విపుల మాసపత్రిక), హింస (17.08.1983, ఆంధ్రప్రభ వారపత్రిక), దోపిడి (27.06.1984, ఆంధ్రప్రభ వారపత్రిక), విముక్తి (16.09.1987, ఆంధ్రప్రభ వారపత్రిక), నీకు నాకు మధ్య (జూలై 1988, యువ మాసపత్రిక), అడుసు (అక్టోబర్ 1991, ఇండియా టుడే), పరీక్షిత్తు (1991, ఆంధ్రజ్యోతి దీపావళి సంచిక), నిషిద్ధం (డిసెంబర్ 1993, ఆహ్వానం), ప్రమాద వీణ (జనవరి 1993, విపుల మాసపత్రిక), అవాస్తవికత (ఆగస్టు 1994, రచన మాసపత్రిక), జ్ఞాతము – అజ్ఞాతము (14.04.1995, ఆంధ్రజ్యోతి వారపత్రిక), దృశ్యము – అదృశ్యము (1995, సరికొత్త కథా సంకలనం), మకరముఖం (1995, ఇండియా టుడే వార్షిక సంచిక).

ఈ కథలతో పాటు: వాసంత తుషారం (మార్చి 1997, సాహిత్య నేత్రం), ఒక గతి – ఒక శృతి (సెప్టెంబర్ 1997, ఇండియా టుడే), యక్షప్రశ్నలు (ఆగస్టు 1998, ఆంధ్రజ్యోతి దినపత్రిక), తిరిగి ఆలోచించండి (7.08.1999, చెలిమి వారపత్రిక), రెండు దృశ్యాలు – ఒక వ్యత్యాసం (21.08.1999, ఆంధ్రభూమి వారపత్రిక), అనంతరం (23.05.2000, ఇండియా టుడే మాసపత్రిక), శ్రమైక జీవన (డిసెంబర్ 2000, పత్రిక మాసపత్రిక), అలజడి (నవబంర్ 2002, కదలిక), తరగతి గదిలో తల్లి (12.07.2004, ఎ.పి.టి.ఎఫ్. సావనీర్), ఫిరంగిలో జ్వరం (ఫిబ్రవరి 2005, రచన మాసపత్రిక), అగాధం (అక్టోబర్ 2000, కదలిక), ఒక పయనం (నవంబర్ 2005, ప్రజాసాహితి), ఒక అసందర్భం (7.08.1999, చెలిమి), ఇంటింటి కథ (ఫిబ్రవరి 1997, ఉపాధ్యాయ), విరమణీయం (ఫిబ్రవరి 2002, ఉపాధ్యాయ), వేషం

(24.09.1993, అంజలి వారపత్రిక, గ్రక్కున విడవంగవలయు (25.10.2010, ఈ భూమి వారపత్రిక), నడిపిస్తే నడిచి (16.12.2008, ఆదివారం ఆంధ్రజ్యోతి).

సాదా జీవనశైలిని, సంతోషదాయకమైన మానవ సంబంధాలను సింగమనేని కథలు ప్రతిపాదిస్తాయి. ఆయన కథలు జీవన తాత్త్వికతకు సాహిత్య దర్పణాలు.

**2.2.1.10. నారాయణస్వామి, బండి**:

స్వామి పూర్తిపేరు బండి నారాయణస్వామి వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు, ప్రవృత్తిరీత్యా రచయిత. అనంతపురంలో 03.06.1952న జన్మించారు. వీరి తల్లిదండ్రులు పోలేరమ్మ, తోట వల్లూరప్ప. వీరు మొత్తం 30 కథలు రాశారు.

పరుగు, నీడల మెట్లు, రెండు అబద్ధాలు, చమ్కీ దండ, పద్మపాదం, అద్దం, నిన్నటి ఊపిరి, నీడల ముడులు (03.11.1989, ఉదయం వారపత్రిక), ఇరుసు, అధోముఖం, అగాథం (1989, ఆంధ్రజ్యోతి దీపావళి ప్రత్యేక సంచిక), అగామి వసంతం (02.08.1994, ఆంధ్రప్రభ వారపత్రిక), తల్లిమట్టి (26.01.1990, ఉదయం వారపత్రిక), ఒక హెచ్. సరస్వతి కథ (జనవరి 1997, ఆహ్వానం), అవశేషం (ఉదయం వారపత్రిక), ఎవరి వేరు ఎక్కడ (జూలై 1993, ప్రజాసాహితి), అమ్మ (31.03.1989, ఆంధ్రజ్యోతి వీక్లీ), వానరాలే (20.03.1991, ఆంధ్రప్రభ వీక్లీ), నడక (11.12.1996, ఆంధ్రప్రభ వీక్లీ), బతుకు ఊబి (1992, కథా వేదిక), ఊరుతల్లి (డిసెంబర్ 1994, ఆహ్వానం మాసపత్రిక), పిప్పి మనిషి (జూలై 1992, అరుణతార), పూచిక పుల్లలు (జూలై 1995, విపుల మాసపత్రిక), నీళ్ళు (15.03.1991, ఆంధ్రజ్యోతి వారపత్రిక), సావుకూడు (19.12.1989, ఆంధ్రప్రభ వారపత్రిక), తెల్లదయ్యం అను గ్రామవివక్ష కథ (11.05.2003, ఆదివారం ఆంధ్రజ్యోతి), రంకె (ఆదివారం వార్త అనుబంధం), ప్రమేయం (మే–జూన్ 2002, అమెరికా భారతి), సంఘ పశువు (సరికొత్త కథా సంకలనం), ప్రశాంతం (సాహిత్యనేత్రం త్రైమాసిక), సాలమ్మ (02.03.2005, నవ్య వారపత్రిక), పల్లెమాదిగ అను గ్రామవివక్ష కథ (22.01.2006, వార్త ఆదివారం అనుబంధం), ఇరుసు (జూన్ 16–22, 1993, ఆంధ్రప్రభ).

రైతు జీవితంలోని చేదు అనుభవాలు, ఒడిదుడుకుల అనుభవం వున్నవాడు. తనను తాను తెలుసుకునే ప్రయత్నంలో ఒంటరిగా ధ్యానం చేస్తూ సామూహిక జలపాతంలోకి దూకుతున్నవాడు. అతి తక్కువ కాలంలో అంటే దాదాపు ఒక దశాబ్దంలో ఒక సంపుటికి సరిపడు కథానికల్నీ, రెండు నవలల్నీ రాసిన ప్రతిభావంతుడు 'స్వామి' తీవ్రమైన జీవన ప్రవాహంలో కొట్టుకొస్తున్న పచ్చిపచ్చి గాయాల జ్ఞాపకాల చమ్కీ దండలు స్వామి కథలు. జీవితంలోని అనుభవాలు, అనుభూతులు,

అనుబంధాలు, నమ్మకాలు, అపనమ్మకాలు, రాగద్వేషాలు, భౌతిక అభౌతిక సత్యాన్వేషణలు నేపథ్యంగా అతి సున్నిత పార్శ్వాలను స్పృశిస్తూ వెలువడినవి 'స్వామి' కథలు.

### 2.2.1.11. పార్థసారథి, సనగరం:

దాదాపు జి. రామకృష్ణ సమకాలికుడు సనగరం పార్థసారథి 'పార్థసారధి కథలు' ప్రచురించారు. వీరి సమకాలికుడు దేవుళ్ల సత్యనారాయణతో కలిసి 1950–60ల మధ్య కొన్ని కథానికలు, నాటికలు రాసినట్లు తెలుస్తున్నది.

### 2.2.1.12. ప్రసాద్, ఎస్వీ:

కొత్తచెరువు మండలం, తలవర్ల గ్రామంలో 26 జూన్, 1975లో వీరు జన్మించారు. వీరి తల్లిదండ్రులు ఎస్. రామకృష్ణాచారి, కె. సంజమ్మ, ఎస్వీ ప్రసాద్ 'సంధ్య సమీర' కలం పేరుతో కూడా కథలు రాశారు. తొలి కథ 'జీవన సంధ్య' 1995 ఈనాడు, ఆదివారం అనుబంధంలో ప్రచురితమైంది. వీరి కథ 'వ్యసనం' 2003 న్యూఢిల్లీ 'కథ' సంస్థ నిర్వహించిన కథల పోటీలో తృతీయ బహుమతిని పొందింది. ఇంతింతై కప్పడింతై హాస్యకథ, పేపరూ ఫీలియా అను ఓన్సు వ్యాధి అనే మరో కథను కూడా ఎస్వీ ప్రసాద్ రాశారు.

### 2.2.1.13. భాషా, జి:

కళ్యాణదుర్గంలో 1961 నవంబర్ 21వ తేదీనా జన్మించిన బాషా, జి మొదటి కథ 'శూన్యంలో నుంచి శూన్యంలోకి' రచన మాసపత్రిక సెప్టెంబర్ 2003 సంచికలో వెలువడింది. వీరు ఇప్పటివరకు ఐదు కథలు రాశారు. బైపాస్ రైడర్స్, మా నాయన, చేటపయ్య, ఒడిబియ్యం కథల శీర్షికలు.

### 2.2.1.14. మహర్షి, జి.ఆర్.:

అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని వెంకటాద్రిపల్లెలో 1 అక్టోబర్, 1963లో జన్మించిన జి. రామాంజనేయులు కథకుడిగా గుర్తింపు పొందారు. మా వూరి మహావైద్యగాడు, దెయ్యం, అనగనగా ఒక పులి, విధ్వంస దృశ్యం, దుగ్గిలమ్మ, జలపాత సంగీతం, పెద్ద చెవుల సుబ్బూ, శంకరం అనే ఆర్.ఎస్. కథ, పదిసేర్ల జొన్నలు, పురాగానం, మరో బేతాళుడు, సామెత చెప్పినట్టు, నన్ను క్షమించు కన్నా, నేను బతకలేను సిన్నమ్మా, సుందరం బావ, ఇల్లు, నల్లబానిస కథలు వీరు రాశారు. నూటా పదిహేరు చిన్న కథలతో 'నెమలికన్ను' సంపటాన్ని తీసుకొచ్చారు. 'ఆంధ్రా నెపోలియన్' అనే వ్యంగ్య నవలిక ప్రచురించారు.

మార్చి 2006లో విడుదలైన 'మా వూరి మహావైద్యగాడు' కథాసంకలనంలో – మావూరి మహావైద్యగాడు (1991, ఆంధ్రజ్యోతి దీపావళి సంచిక), దెయ్యం (21.03.2004, నవ్య వారపత్రిక), విధ్వంస దృశ్యం (1992, ఆంధ్రప్రభ వారపత్రిక), జలపాత సంగీతం (14.05.1995, ఆదివారం ఆంధ్రజ్యోతి), శంకరం అనే ఆర్.ఎస్.కథ (31.03.1989, ఆంధ్రజ్యోతి వారపత్రిక), పురాగానం (29.12.2002, ఆదివారం ఆంధ్రజ్యోతి), సామెత చెప్పినట్టు (మార్చి 2004, స్వాతి వారపత్రిక), నేను బతకలేను సిన్నమ్మా (1993, ఇండియా టుడే పక్షపత్రిక), సుందరం బావ ఇల్లు (01.02.2002, ఆదివారం ఆంధ్రభూమి), నన్ను క్షమించు కన్నా (1993, ఆహ్వానం మాసపత్రిక), మరో బేతాళుడు (1987, విపుల మాసపత్రిక), పదిసేర్ల జొన్నలు (11.04.2004, ఆదివారం ఈనాడు), పెద్దచెవుల సుబ్బా (2005, నవ్య దీపావళి సంచిక), దుగ్గిలమ్మా (28.12.2003, ఆదివారం ఆంధ్రజ్యోతి), అనగనగా ఒక పులి (16.03.1988, ఆంధ్రప్రభ వారపత్రిక), నల్లబానిస కథ (సెప్టెంబర్ 2004, స్వాతి వారపత్రిక) కథలున్నాయి.

బతకటానికి నగరాలకు వచ్చినా సొంతవూరు మీద మమకారం తెంచుకోలేకపోతున్న మనుషుల గురించి చెబుతాయి. దీన్నంతటినీ ఉత్తి చాదస్తపు సెంటిమెంటుగా తయారు చెయ్యకుండా మనం బతుకుతున్న వ్యవస్థ కన్నా నిన్నటి రోజులు ఎందుకు మెరుగూ చెప్పి మనలని ఒప్పించటం మహర్షి ప్రత్యేకత. ఈ కథలన్నింటిలోనూ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో గ్రామీణ వ్యవస్థ కనపడుతూనే ఉంటుంది.

### 2.2.1.15. రఘుబాబు:

రఘుబాబు 1978–79 సంవత్సరాల్లో రాసిన కథల్లో అస్తిత్వవాదం, తాత్వికత నేపథ్యంగా కనిపిస్తాయి. అనంతపురం లిటరరీ మీట్ ప్రచురించిన 'వాలిన మబ్బులు' (1988) కథానికా సంపుటంలో ఈయన రాసిన 'ఆర్టిస్ట్' కథానిక చోటు చేసుకుంది. రఘుబాబు బాలసాహిత్యాన్ని విశేషంగా రాశాడు. పిల్లల పాటలు, కథానికలు, వాచకాలు అనేకం రచించాడు. 'చావుపాట' అనే దీర్ఘవచన కవితను ఇంకా అనేక వచన కవితల్నీ రఘుబాబు రచించాడు.

### 2.2.1.16. రమణ జీవి:

అనంతపురం జిల్లాకు చెందిన రమణజీవి కథా రచయితగా, కవిగా గుర్తింపు పొందారు. 'వొత్తు థ' కథా సంకలనాన్ని వీరు వెలువరించారు. వీరి కథల వివరాలు పరిశీలిస్తే – వొత్త థ (డిసెంబర్ 1999, వార్త ఆదివారం), టైమ్ సర్జరీ (జూలై 1989, ఉదయం వీక్లీ), నేను (ఉదయం వీక్లీ), నగ్నవృక్షం (జూలై 1989, మయూరి వారపత్రిక), వెంటాడిన ఏనుగు (డిసెంబర్ 1999, ఈనాడు ఆదివారం), మజిలీ (ఉదయం వీక్లీ), టెడ్డీ (డిసెంబర్, 1999), శిలాపుష్పం (డిసెంబర్ 1986, ఉదయం వీక్లీ), గోడమీద బొమ్మలు (ఆగస్టు 1989, మయూరి వారపత్రిక), వన్ మేన్ ఆర్కెస్ట్రా (ఏప్రిల 1990, ఉదయం వీక్లీ), బల్లి హృదయం (డిసెంబర్ 1999), మేధావిని కరిచిన కుక్క (జూన్ 1986, పల్లకి వారపత్రిక), మనీ ప్లాంట్, పరావర్తనం (అక్టోబర్ 1987, ఆంధ్రప్రభ వారపత్రిక), హైవే (డిసెంబర్ 1999), రేయ్ సుంకన్న, ఆకుపచ్చ ఇల్లు మొదలైన కథలు వీరు రాశారు.

### 2.2.1.17. రమేశ్, బద్వేలి:

హాస్యం, వ్యంగ్యం కలబోసి కథలను రచించిన బద్వేలి రమేశ్ మరో మంచి రచయిత. బద్వేలి రమేశ్ హృదయమున్న కథకుడు, భారతీయ సాంస్కృతిక జీవనాన్నీ, తత్వాన్నీ ప్రేమించి ఆరాధించే స్వభావం వున్న రమేశ్ 'మతం' మనుషుల్ని విడదీసి రక్తపాతాన్ని సృష్టించి రాజకీయాధికారాన్ని చేజిక్కుంచుకునే సాధనం కాకూడదనే ఉదాత్తమైన ఆశయంతో 'అగ్నిసర్పం' కథానికను రాశాడు. మతాన్ని రాజకీయం చేస్తున్న రాజకీయ పార్టీల రథయాత్రల వెనుక వున్న క్రూర కపటత్వాన్ని ప్రశ్నించాడు. 'ఆ కళ్లలో వాన' కథానిక రాయలసీమ రైతు అప్పుల్లో కూరుకుపోవటాన్ని చిత్రిస్తుంది. ఆంగ్ల విద్యా వ్యామోహంలో తల్లిదండ్రులు కాన్వెంటు చదువుల కోసం ఎగబడటాన్నీ, వ్యామోహాన్నీ సున్నితంగా ఎత్తిచూపే, హాస్య, వ్యంగ్య కథానిక 'ప్రెగ్నెంట్స్ కాన్వెంట్'. నేటి కృత్రిమ విద్యా విధానం మీద సంబంధించిన ఉత్తమ కథానిక 'కసి మొగ్గలు', రోలు–మద్దెల, ఏటిసడి, ఇరుకులాంటి మంచి కథలను రచించిన బద్వేలి రమేశ్ చక్కని బాలసాహిత్యాన్ని కూడా రాశాడు. పిల్లల పాటలను, కథలను రాశాడు. 'గుప్తనిధి' అన్న పిల్లల నవలను ఆంధ్రప్రభ వారపత్రిక 'బాలప్రభ' శీర్షికలో ధారావాహికంగా ప్రచురించారు. బద్వేలి రమేశ్ కథకుడుగానే కాక కవిగా కూడా సుప్రసిద్ధుడు. నిత్య సత్యాన్వేషణకై సాహిత్యోపాసననూ ఓ మార్గంగా ఎంచుకున్నాడు. ప్రవృత్తిరీత్యా రచయిత, వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు రమేశ్.

**2.2.1.18. రాఘవేంద్రరావు, కల్లూరి**:

హిందూపురం తాలూకా కల్లూరులో జన్మించిన రాఘవేంద్రరావు ఉపాధ్యాయ వృత్తిలో 1969లో చేరి పదవీ విరమణ చేశారు. ఇప్పటివరకు దాదాపు పదహైదు కథలు ప్రచురణ పొందాయి. మొదటి కథ 'ముది మనస్సు' 1976 నాటి ఆంధ్రప్రభలో ప్రచురితమైంది. కరువుపైన వీరి కథ 'దెయ్యపు నీడ' వీరికి పేరు తెచ్చి పెట్టింది. కొత్తగాలి, బ్యాటాడుకుందామా, మా ఇంటికి రండి, భారతంలో మార్జాలపర్వం వంటి కథలు వీరు రాశారు. బాల సాహిత్యంలో కృషి చేసిన నవ్య వారపత్రికలో పాలపిట్ట శీర్షిక నడిపారు. బాల గీతాలు కూడా రాశారు.

**2.2.1.19. రామకృష్ణ, జి**:

1915 జూలై 13న అనంతపురంలోని పాత ఊరులో వీరు జన్మించారు. తల్లి నారాయణమ్మ, తండ్రి వెంకటప్ప. ఎం.ఏ. వరకు బందర్ నేషనల్ కాలేజిలో చదువుకున్నారు. అడివి బాపిరాజు గారి ప్రభావం చేత కథాసాహిత్యంలోకి ప్రవేశించారు. వీరు రచయితగానే కాక పత్రికా విలేఖరిగా కూడా గుర్తింపు పొందారు. వీరి మొదటి కథ 'చిరంజీవి', 'విజయవాణి' అనే పత్రికలో 26.3.1941 సంచికలో ఈ కథ ప్రచురింపబడింది. చింతా దీక్షితులు తర్వాత రాయలసీమ రచయిత రాసిన రాయలసీమ జీవిత కథ కోసం 20 సం॥లు గడిచిపోయాక తిరిగి రామకృష్ణ కథతో ప్రారంభమైంది. వల్లంపాటిగారికి రాసిన లేఖలో తాను 10 కథలు రాసినట్లు చెప్పారు. ఈ కథలన్నీ 1950–55 సం॥ల మధ్య వచ్చినవే. ఈ కథలో ఆయన రాసిన 'గంజికోసరం' అనే కథ కరువుకు సంబంధించిన ప్రముఖ కథ. 1948–52 సం॥ల మధ్య రాయలసీమలో భయంకరమైన కరువు పరిస్థితి ఏర్పడింది. దీన్ని ఆ సంవత్సరం పేర 'ధాతు' కరవు అన్నారు. ధాతు కరువు సమయంలో ప్రభుత్వం, రామకృష్ణ మిషన్ వంటి ధార్మిక సంస్థలూ నడిపిన 'గంజి కేంద్రాలు' కొన్ని వేల ప్రాణాలను రక్షించాయి. అందువల్లనే ఆ కరువుకు 'గంజి కరువు' అన్న పేరొచ్చింది. దీని ఫలితంగా వచ్చిన కదే 'గంజి కోసరం'. ఈ కథలో రామకృష్ణ రాయలసీమ జీవితంలోని కరువు, ఫ్యూడలిజం అనే రెండు అంశాలను చిత్రించారు[1].

ఆ రోజుల్లో భూస్వామికి తనింట్లో ఉన్న జీతగాడు పశువులు కాసే వెంకట్రాముడు కూడా ఒక పశువులాగానే కనిపిస్తాడు. వాడిని గొడ్డును బాదినట్లు భూస్వామి కొడితే, భూస్వామి భార్య ఇచ్చిన సంగటిని తన తల్లి కోసం వెంకట్రాముడు తీసుకెళ్తాడు. ఈలోగా వాడి తల్లి చనిపోయి ఉంటుందనే కథాంశంతో 'చిరంజీవి' అనే కథ వీరు రాశారు. కథ అనంతపురం మాండలికంలో సాగుతుంది. 'చిరంజీవి' (1941), 'గంజి కోసరం' (1953), 'వడ్లగింజలు' (1953), 'జొన్న

చేను' (1954) కథలు వీరు రాశారు. బందరు కళాశాలలో అడివి బాపిరాజు ప్రిన్సిపాల్‌గా ఉండేవారు. కాటూరి, ముట్నూరిలాంటి సాహితీవేత్తలు రామకృష్ణగారి గురువులు.

అనంతపురం జిల్లాలో ఐదుకల్లు సదాశివం, తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖరరెడ్డి, విద్వాన్ విశ్వంతో కలిసి కమ్యూనిస్టు పార్టీ శాఖను స్థాపించారు. విద్వాన్ విశ్వం 'ఆంధ్రప్రభ' ఎడిటర్‌గా ఉన్న రోజుల్లో వీరి కథలు, వ్యాసాలు ప్రచురితమైనాయి. 1940 ప్రాంతంలో నీలం సంజీవరెడ్డి జాతీయోద్యమ ప్రభావంతో 'ఆకాశవాణి' పత్రికను రహస్యంగా నడిపేవారు. వీరి అరెస్ట్ తరువాత ఆ బాధ్యత చేపట్టిన జి. రామకృష్ణను కూడా అరెస్ట్ చేసి అల్లీపూర్ జైలులో ఉంచారు. స్వాతంత్ర్య సమరయోధుడుగా గుర్తింపు పొందారు. స్వాంతంత్ర్యానంతరం 1948 ప్రాంతంలో కడలూరు జైలులో డిటెన్యూగా ఉన్నప్పుడు జరిగిన ఆందోళనలో పోలీసులు జరిపిన కాల్పులలో ఒక కన్ను పోగొట్టుకున్నారు. 1944లో పెనుగొండకు చెందిన నాగలక్ష్మమ్మతో వీరికి వివాహం జరిగింది. అనంతపురం జిల్లాలో 1950–55 మధ్య జిల్లా జర్నలిస్టుల సంఘాన్ని ఏర్పాటు చేశారు. 1964లో అనంతపురంలో జరిగిన కథాసమ్మేళనంలో 'గంజికోసరం' కథ చదివి ప్రశంసలందుకున్నారు. 1960కి పూర్వం 1956–57 ప్రాంతాల్లో జిల్లా మొదటి తరం రచయితగా 'విశాలాంధ్ర' జర్నలిస్టుగా జి. రామకృష్ణ పనిచేశారు. ఈయన రచనలు డాక్యుమెంటరీ రచనలు పోలి వున్నా ఇతివృత్తం కరువు కాగా జీవద్భాష అనంతపురం మాండలికం. సుమారు 70 సంవత్సరాల పాటు రచనలు చేశారు.

### 2.2.1.20. రాయుడు, కె.యం.:

'హైనా' కథ ద్వారా వెలుగులోకి వచ్చిన కొండమీది రాయుడు మంచి కథారచయితగా గుర్తింపు పొందారు. వీరి కథ 'హైనా' సీమ కథాసంకలనంలో చోటు చేసుకుంది. రూట్స్ (వేర్లు) అదిగమనం అనే మరో రెండు కథలు వీరు రాశారు.

### 2.2.1.21. విద్వాన్ విశ్వం

విద్వాన్ విశ్వం అనగానే మనకు గుర్తొచ్చే అంశం పెన్నేటి పాట. కానీ ఈయన కథలుకూడా రాశారు. అవి నా పెండ్లి సంబరం, మొగమహోరాజు, ఎందుకు, నీతులు, ఎక్కడికి, ప్రాణ స్నేహితం, భవతీ భిక్షాందేహీ, ప్రళయ దీపావళి, చిలక గోరింకా. ఈ కథలన్నీ సాధన పత్రికలో (1939- 40) అచ్చు అయినాయి.

**2.2.1.22. శాంతి నారాయణ**:

శాంతి నారాయణ శ్రామిక వర్గం నుంచి వచ్చిన రచయిత. 01.07.1946లో సిం.బండమీద పల్లె గ్రామంలో వీరు జన్మించారు. తల్లి కేశవమ్మ, తండ్రి వెంకటస్వామి. 1970లో తొలి కథా సంకలనం 'రక్తపు ముద్ద పిలిచింది' వెలువడింది. తరువాత మూడు కథలతో 'రస్తా', 'పల్లేరు ముళ్లు', 'నమ్ముకున్న రాజ్యం' కథా సంపుటాలు వెలువడ్డాయి.

'పల్లేరు ముళ్ళ' కథా సంకలనం – ప్రచురణ: జిల్లా రచయితల సంఘం, అనంతపురం, నవంబర్, 1998. ఇందులోని కథలు – దళారి (10.05.1989, ఆంధ్రప్రభ వారపత్రిక), మట్టిమరకలు (1990, ఆంధ్రభూమి), జీవనాడులు (02.07.1991, ఉదయం), కల్లమయిపాయ (1991, ఆంధ్రజ్యోతి దీపావళి సంచిక), విజయవిహారం (జూలై 1993, ఆహ్వానం), పల్లేరు ముళ్లు (1993, ఆంధ్రజ్యోతి దీపావళి సంచిక), తాలుగింజలు (ఆగస్టు 1993, ప్రజాసాహితి), గర్భస్రావం (1994, ఆంధ్రజ్యోతి దీపావళి సంచిక), మనిషయినందుకు (ఫిబ్రవరి 1974, రచన మాసపత్రిక), ఎటు చూస్తే అటు (మే 1995, ఆహ్వానం), బొమ్మా బొరుసూ (1995, విపుల), నిర్ణయం (మే 1996, ఆహ్వానం), రొంపి (జూన్ 1996, సాహిత్యనేత్రం), ఉక్కుపాదం, మట్టి మనుషులు (ఆగస్టు 1996, సీమ సాహితి).

'నమ్ముకున్న రాజ్యం' (జూలై 2004) కథాసంకలనంలో – ఎండమావి (ఏప్రిల్ 2007, ఆహ్వానం), స్వాములు (డిసెంబర్ 1998, ప్రజాసాహితి), శాలిని (19.02.1999, మాభూమి వారపత్రిక), బలి పశువులు (25.06.2000, ఆదివారం వార్త), తేడా (11.07.2000, ఇండియా టుడే), అద్దె తల్లి (ఏప్రిల్ 2001, రచన మాసపత్రిక), రత్నాల సీమలో (2007, ప్రస్థానం సాహిత్య సంచిక), తులసివనంలో తుమ్మచెట్లు (18.08.2002, ఆదివారం వార్త), ఈ పయనం ఎక్కడికి? (2002, ఇండియా టుడే సాహిత్య సంచిక), నమ్ముకున్న రాజ్యం (05.05.2004, నవ్య వారపత్రిక), 'రస్తా' కథాసంకలనంలోని కథలు – రస్తా, బాటసారి కోసం, అమృతమూర్తులు, అదే వారి పర్యవసానం, పరాజితులు, శుష్త భజంగాలు.

శ్రామిక వర్గం కష్టసుఖాలు, ఈతిబాధలు తెలిసి కలం చేతబూనిన రచయిత. ఈ వేయిపడగల వ్యవస్థలో సామాన్యుడు సర్వదా బాధాసర్పదష్టుడేనని విశ్వసిస్తాడు. ఈ విశ్వాసం ఆయన కథల్లో స్పష్టమౌతుంది. జన జీవితాన్ని విభిన్న ముఖాల్లో, సజీవ మాండలికంలో పాఠకుల ముందు ప్రదర్శించగలిగిన సామర్థ్యం, ముడిసరుకూ పుష్కలంగా వున్న రచయిత. గిట్టుబాటు ధర రైతు జీవితంలో ఒక ఎండమావి అన్న విషయాన్ని 'దళారి' కథలో చూపించాడు. 'కూరగాయలు

పండించినా, ఉల్లిగడ్డలు పండించినా మార్కెట్టు వ్యాపారులు, లారీ బ్రోకరాఫీసువాళ్లు అంతా ఒక పద్ధతి ప్రకారం మోసం చేసే పద్ధతిని, దోపిడీ విధానాన్నీ 'దళారి' కథ చిత్రిస్తుంది. రైతు సాంస్కృతిక దైనందిన జీవితంలోని సంఘర్షణ యావత్తూ జీవకళతో 'కల్లమయి – పాయ' కథలో తొణికిసలాడింది. నమ్ముకున్న ఊరినీ, భూమినీ, వ్యవసాయాన్నీ విడిచి శాశ్వతంగా సమీప పట్టణానికి వలస వెళ్లే సన్నివేశాల్ని అందుకు దారి తీసిన పరిస్థితుల్నీ అద్భుతంగా చిత్రించారు శాంతి నారాయణ.

మర్యాదస్తుల ముసుగులో మనుషులు బాలకార్మికుల్ని సహితం ఎలా మోసం చేస్తారో 'జీవన వేదం' కథానిక చూపిస్తుంది. 'తాలు గింజలు' కథానిక నిరంతరం శ్రమించిన రైతుకు చివరకు దక్కేది అత్యల్పం అన్న విషయాన్ని ధృవీకరిస్తే, 'జీవనాదులు' దళితుల జీవన వ్యధను రూపుకట్టింది. 'మట్టిమరకలు' కథానిక పురుషస్వామ్యం స్త్రీల పట్ల చూపించే వివక్షను, ద్వంద్వ నీతినీ ఎండగట్టింది. 'సాక్ష్యం' కథానిక ఈ బూటకపు ప్రజాస్వామ్యంలో న్యాయం వైపు నిలవటం, కోర్టులో సాక్ష్యం చెప్పటం ఎంత ప్రమాదమూ రుజువు చేస్తుంది. దాదాపు ఈ కథానికలన్నీ 1980 అనంతరం వివిధ పత్రికల్లో ప్రచురణ పొందాయి. అంతకు పూర్వం శాంతి నారాయణ రచించిన 'మాధురి' అన్న నవల, రక్తపు ముద్ద పిలిచింది (1972), రస్తా (1979) అన్న కథానికా సంపుటాలు ప్రచురణ పొందాయి. 'మాధురి' నవల కాల్పనిక నవలలే కానీ ఈ కథానికా సంపుటాల్లో దోపిడీ వ్యవస్థ విశ్లేషణ కన్పించినా 1980ల తర్వాతే ఆయన కలానికి ఒక నిశిత దృష్టి, స్పష్టమైన సామాజిక దృక్పథం అవగాహన కన్పిస్తుంది. ఆయన రాసిన ఇటీవలి 'పల్లేరు ముళ్లు' నవలిక గ్రామీణ జీవన చిత్రణను కళాత్మకంగా చిత్రించింది. చీనీపండ్ల రైతుల కష్టనష్టాలు, వారు ఎదుర్కొనే సమస్యలు, దోపిడీ విధానం యదార్థ సన్నివేశాల్తో, సంఘటనల్తో సజీవ మాండలికంలో పాఠకుడ్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుంది.

### 2.2.1.23. శ్రీనివాస్, అంకె:

రాప్తాడు మండలం బొమ్మేపల్లి గ్రామంలో జూన్ 13, 1977వ సంవత్సరంలో జన్మించిన శ్రీనివాస్ మొదటి కథ 'ముసలి ముండాకొడుకు' అనంతపురం ఆకాశవాణి కేంద్రం నుంచి ప్రసారమైంది. అనంతరం అదే కథ యూనివర్సిటీ మ్యాగజైన్‌లోనూ ముద్రితమైంది. 'పడగలు' కథ ఆటా బహుమతికి ఎంపికైంది. మావూరి మల్లిగాడు, ఆదివారం మే 18 అనే కథలను శ్రీనివాస్ రాశాడు. ఉపాధ్యాయ వృత్తిలో వీరు కొనసాగుతున్నారు.

**2.2.1.24. షరీఫ్, జూటూరు**:

నార్పలలో 01.06.1963లో జన్మించిన షరీఫ్ తల్లిదండ్రులు చిన్న ఫకృద్దీన్, కమాల్‌బీ, వీరి కథ 'మళ్లీ బడికి' 2003, ఉపాధ్యాయ పత్రికలో ప్రచురితమైంది. చదువుకోవలసిన చిన్నారుల చదువు కరువు కారణంగా ఆగిపోయే ఇతివృత్తంతో వీరు 'శ్రీధర్' కథ రాశారు. ఇది 'ఇనుపగజ్జెల తల్లి' కథా సంకలనంలో చోటు చేసుకుంది.

**2.2.1.25. హిదయతుల్లా, దాముగుట్ల**:

రామగిరి మండలం ఆర్. కొత్తపల్లెలో 25.04.1978లో వీరు జన్మించారు. వీరి తల్లిదండ్రులు బుడెన్‌సాబ్, బాబమ్మ. కరువు వల్ల రైతులు పశువుల్ని కబేళాలకు అమ్ముకునే దృశ్యాలను 'వలసెల్లిపోతాండా!' కథలో చిత్రించారు. 'ఇనుప గజ్జెల తల్లి' కథా సంకలనంలో వీరి కథ చోటు చేసుకుంది.

**2.2.2. అనంతపురం జిల్లా కథా రచయిత్రులు**

అనంతపురం జిల్లాకు చెందిన కథా రచయిత్రుల పరిచయం – రచనలు.

**2.2.2.1. కస్తూరి వేంకట సుబ్బమ్మ**

ఈమె అనంతపురానికి చెందిన మొదటి కథకురాలిగా చెప్పవచ్చు. ఈమె 1926లో కథా మంజరి పేరుతో కథాసంపుటి రాశారు. అందులో బలి చక్రవర్తి చరిత్రం, భీష్మోధయం, గరుడచరిత్రం వంటి కథలు ఉన్నాయి.

**2.2.2.2. జయలక్ష్మిరాజు, ఎ**:

అనంతపురం జిల్లాలో కరువు దెబ్బకు రైతులు సాగించే జీవన పోరాటాన్ని కథాంశంగా ఎంచుకొని వీరు కథలు రాశారు. 'ఇది కథ కాదు!' కథ రైతు కుటుంబాల పరిస్థితిని ఆవిష్కరిస్తుంది. అనంతపురం మాండలిక భాషలోని వీరి కథలు పాఠకులను ఆకట్టుకొని ప్రశంసలందుకున్నాయి. 'ఇనుప గజ్జెల తల్లి' కథా సంకలనంలో వీరి కథ చోటు చేసుకుంది.

**2.2.2.3. దీవెన, చిలుకూరి**:

కథకురాలిగా గుర్తింపు పొందిన దీవెన 1986 మే 8న జన్మించారు. తండ్రి చిలుకూరి దేవపుత్ర, తల్లి లక్ష్మిదేవి. వీరి మొదటి కథ 'ఆటపట్టు' వార్త, ఆదివారం అనుబంధం 25, ఆగస్టు 2002లో ప్రచురితమైంది. రేపటి కిరణం (6 జూన్, 2005 ఈనాడు ఆదివారం), అమ్మఒడి (25 ఆగస్టు, 2004 నవ్య వారపత్రిక), విషమసంధ్య (మే 2004, ఇనుప గజ్జెల తల్లి కథా సంకలనం), వామన వృక్షం (2005, నవ్య దీపావళి సంచిక), అదిగో అల్లదివో అమెరికా (2006 నవ్య

దీపావళి సంచిక), రెండు రూపాయలు (ఫిబ్రవరి 2005, ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక), వాంగ్మూలం (డిసెంబర్ 2005, భూమిక పత్రిక), చేదు మాత్ర (ఏప్రిల్ 2008, నడుస్తున్న చరిత్ర పత్రిక), మాలతి (2006–2007, శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ సావనీర్) కథలు ప్రచురితమైనాయి.

### 2.2.2.4. దేవకి:

వరిగపల్లి గ్రామంలో 01.07.1951లో వీరు జన్మించారు. తల్లిదండ్రులు ఎం. కోదండరెడ్డి, కమలమ్మ. స్త్రీల కోణం నుంచి సమకాలీన సమస్యలపై అనేక విభిన్న ఇతివృత్తాలతో ఎన్నో కథలను శ్రీమతి దేవకి రాశారు. వీరి కథాసంపుటాలు 'ముళ్ల దోవ', 'మంటల ఒడిలో' పలువురి ప్రశంసలందుకున్నాయి. టెన్షన్, సారా వీరంగం, ఆకలి, అంగడి సరుకు, సంకెళ్ళు, గూటిలో గువ్వ, ముళ్ళ కంప, మాసిపోయే మచ్చ, వ్రతం చెడినా, గంగిరెద్దు, బోగిమంట, కండ కావరం, చీడపురుగు, రాబందు, గుడ్డికన్ను వంటి కథలు వెలువరించారు.

### 2.2.2.5. నిర్మలారాణి, జి:

శ్రీమతి జి. నిర్మలారాణి స్త్రీ, పురుష సమస్యల్ని, భార్యాభర్తల మధ్య ఏర్పడుతున్న నూతన సంబంధాల్నీ, సంఘర్షణల్నీ మారుతున్న సామాజిక విలువల మధ్య తలెత్తుతున్న వైరుధ్యాల్ని, వైవిధ్యాల్ని తారుమారవుతున్న బాధ్యతల్నీ, వివాదాల్నీ నేపథ్యంగా నిర్మలారాణి ఆకాశంలో సగం, వికసించిన అంతరంగం, మనసు, బొమ్మలపెళ్లి, మీరే చెప్పండి, రిగ్రెట్టు, అమ్మ అన్నది, చాపకింద నీరు, కాటేసిన కరువు లాంటి మంచి కథానికల్ని ప్రకటించారు. 'గాజుకళ్ళు' కథాసంకలనం వెలువడింది.

### 2.2.2.6. లక్ష్మీదేవి, కుడాల:

అనంతపురం జిల్లాలో 27 జూన్, 1959 నాడు వీరు జన్మించారు. తండ్రి మర్రిస్వామి, తల్లి చిన్న అంజమ్మ. ఈమె మొదటి కథ 'నిర్ణయం' ఆహ్వానం పత్రికలో డిసెంబర్, 1995 సంచికలో ప్రచురితమైంది. 'నిరీక్షణ' కథ 17 ఏప్రిల్, 2004 ఆంధ్రభూమి దినపత్రికలో, 'అపరాధం' కథ మే, 2008 నడుస్తున్న చరిత్ర పత్రికలో, 'అద్దం' కథ అనంతపురం జిల్లా రెవిన్యూ సావనీర్ 2007లో ప్రచురితమైనాయి.

### 2.2.2.7. శశికళ, ఆర్:

ఉపాధ్యాయ వృత్తిలో వున్న శశికళ స్త్రీల జీవన చిత్రణకు అద్దంపడుతూ పలు విభిన్న కథలు రాశారు. ఈమె రాసిన 'వర్తమానం హోరులో' కథ జనవరి, 1998 ఉపాధ్యాయ పత్రికలో ప్రచురితమైంది. కరువు పరిస్థితుల్లో కుటుంబ యజమాని చనిపోతే ఆ ఇంటి ఇల్లాలు పడే

దీనావస్థను 'డ్రాపవుట్' కథను జనవరి, 2003లో రాసి ప్రశంసలందుకున్నారు. 'ఇనుప గజ్జెల తల్లి' కథాసంకలనంలో వీరి కథ చోటు చేసుకుంది.

**2.2.2.8. షహనాజ్**:

అనంతపురం జిల్లాలో 1953వ సంవత్సరం జూలై 2వ తేదీన ఈమె జన్మించింది. తండ్రి ఎం.ఎ. అజీజ్‌ఖాన్, తల్లి ఖుర్షీద్‌ఖాన్. షెహనాజ్ రాసిన 'శేషప్రశ్న' కథ, 'ఇనుప గజ్జెల తల్లి' కథాసంకలనంలో ప్రచురితమైంది. శ్రీమతి షహనాజ్ బేగం 'మౌనపోరాటం' అన్న కథానికా సంపుటిని ప్రచురించింది. యువ క్రియేషన్స్ భాష కె.కె. రాసిన 'కళాకారుడు' అన్న కథానిక రాజస్థానీ సాహిత్య అకాడమీ ప్రచురించిన 'మధుమతి' పుస్తకంలోను, 'పురస్కార్' హిందీలోనూ చోటు చేసుకుంది. అదే కథానిక గుజరాతి, మరాఠీల్లోకి అనువాదమయ్యింది.

## 2.3. చిత్తూరు జిల్లా కథా సాహిత్య పరిచయం:

చిత్తూరు జిల్లాలో కె సభా కన్నా ముందే కథలు ఉన్నాయని ఇటీవల పరిశోధనల వల్ల తెలుస్తుంది. వారిలో పాపన్న గుప్త, చింతా నరసింహా రెడ్డి, సి.యస్. నీలకంఠయ్యర్, పూతలపట్టు శ్రీరాములరెడ్డి, ఆరోగ్యం పిళ్ళై మొదలగువారు ముఖ్యులు. ఆ తర్వాత చిత్తూరు జిల్లాకు చెందిన కథా రచయితలలో కె. సభా, పులికంటి కృష్ణారెడ్డి, మధురాంతకం రాజారాం, ఆర్.యస్. సుదర్శనం, రాజగోపాల నాయుడు, నామిని సుబ్రమణ్యం, ముంగర శంకరరాజు, కలువకొలను సదానంద, ఆర్. వసుంధరాదేవి లాంటి సుప్రసిద్ధ కథానికా రచయితలు తెలుగు కథలకు ఒక ఒరవడిని సృష్టించారని అనడంలో అతిశయోక్తి లేదు.

చిత్తూరు జిల్లా నుండి వెలువడిన కథానికల్లో కె. సభా 'నీటి దీపాలు', 'పాతాళగంగ', 'ఆకాశగంగ' అనే కథాసంపుటాలు, మధురాంతకం రాజారాం 'తాను వెలిగించిన దీపాలు', 'జీవితానికి నిర్వచనం', 'పాఠశాల', 'ఎడారి కోయిల' అనే కథా సంపుటాలు, ముంగర శంకరరాజు 'రాజహంస చెప్పిన రమణీయ గాథలు', 'రహీం కూతురు' అనే కథా సంపుటాలు, పి. రాజగోపాలనాయుడు వ్రాసిన 'ఈ గుండెకు తడిలేదు', 'త్యాగభూమి' అనే కథా సంపుటాలు, సి. వేణు వ్రాసిన 'నవ్విన ధాన్యరాశి' అనే కథాసంపుటి, ఆర్.ఎస్. సుదర్శనం వ్రాసిన 'మధుర మీనాక్షి' అనే కథాసంపుటి, ఆర్. వసుంధరాదేవి వ్రాసిన 'గాలిరథం', 'నీడలు' అనే కథాసంపుటాలు, కలువకొలను సదానంద వ్రాసిన 'పైరుగాలి', 'రక్తయజ్ఞం', 'ఓండ్రింతలు', 'వ్యంగ్య కథలు' అనే

కథాసంపుటాలు, పులికంటి కృష్ణారెడ్డి వ్రాసిన 'గూడు చేరిన గువ్వలు' అనే కథాసంపుటి, నామిని సుబ్రమణ్యం రాసిన 'పచ్చనాకు సాక్షిగా' అనే కథా సంపుటాలు పేర్కొనదగినవి.

ఇలాగే లంకెపల్లి కన్నయ్యనాయుడు వ్రాసిన 'జీవనం' అనే కథల సంపుటి, ఆచంట శారదాదేవి వ్రాసిన 'పారిపోయిన చిలుక', 'ఒక్కనాటి అతిథి', 'మరీచిక', 'పగడాలు' అనే కథాసంపుటాలు, సి.ఎన్. చంద్రశేఖర్ వ్రాసిన 'నీ కోసమే', 'కనులు మాటలాడునని' అనే కథాసంపుటాలు, టేకుమళ్ల కామేశ్వరరావు వ్రాసిన 'రోజా జానకీ ప్రేమ' అనే కథాసంపుటి, ఆచార్య పెన్నా లీలావతి వ్రాసిన 'లీలా కథామాలిక' అనే కథాసంపుటి, మధురాంతకం మహేంద్ర వ్రాసిన 'కనిపించని కోయిల' అనే కథా సంపుటి, డా॥ రాసాని వెంకట్రామయ్య 'మావూరి కథలు', 'మెరవణి' అనే కథాసంపుటం వ్రాశారు.  మధురాంతకం నరేంద్ర వ్రాసిన 'కుంభమేళ', 'అస్తిత్వానికి అటూ ఇటూ' అనే కథాసంపుటాలు, ఎ.ఆర్. అరుణ సహదేవ్ వ్రాసిన 'వెలుగు రెక్క' అనే కథాసంపుటి, కె.ఎస్.వి. నరసింహం వ్రాసిన 'ఐరావతి' అనే కథాసంపుటి, గల్లా అరుణకుమారి వ్రాసిన 'అరగొండ నుంచీ అమెరికా వరకు', సుంకోజి దేవేంద్రాచారి 'అన్నం గుడ్డ' అనే కథాసంపుటి పేర్కొనదగినవి.

వీటితో పాటే వేంపల్లి అబ్దుల్ ఖాదర్ వ్రాసిన 'పొగమంచులో సూర్యోదయం' అనే కథాసంపుటి, కాణిపాకం లింగన్న వ్రాసిన 'రేపటి పౌరులు' అనే కథాసంపుటి, టి.ఎస్.వి. కృష్ణమూర్తి వ్రాసిన 'టి.ఎస్.వి.కథలు' అనే కథాసంపుటి డా॥ కొలకలూరి మధుజ్యోతి వ్రాసిన 'గడుగ్గాయి', 'వెలుగు పోరాటం' అనే కథాసంపుటాలు, డా॥ మన్నన భాస్కరనాయుడు 'పరివర్తన', 'ఈరేడు లోకాలు' అనే కథానికలు, డా॥ ఎలవర్తి చంద్రమౌళి 'రూపం చేసిన పాపం' అనే కథ, కె. రామకృష్ణ వ్రాసిన 'కథాగుచ్ఛము' అనే కథాసంకలనం, డా॥ దండాల ప్రేమావతి 'ఒంటరిగా లేం మనం' అనే కథ, డా॥ మేడసాని మోహన్ వ్రాసిన 'తాళ్లపాక భాగవతం', 'ముద్దుపలుకు' అనే కథాసంపుటాలు పేర్కొనదగినవి.

చిత్తూరు జిల్లా కథానిక రచయితలు రాసిన  పైన పేర్కొన్న కథాసంపుటాలతో పాటే ఇటీవలి కాలంలో వ్రాసిన సుప్రసిద్ధ కథలు చాలానే ఉన్నాయి. చిత్తూరు జిల్లాలో ఇటీవల కథలు వ్రాసిన వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. వారిలో నూతలపాటి గంగాధరం వ్రాసిన 'కొత్తచీర' అనే కథ, కాశీనాథ్ విశ్వం 'తాకితే బంగారం', 'పార్థసారధి' అనే కథలు, మునిపల్లె సుబ్రమణ్యం వ్రాసిన 'అధ్యాత్మ రామాయణం' అనే కథ, శ్రీనివాసపురం రామాచార్యులు 'కుమారరాయుడు', 'తాళవేశ్వరుడు', జ్ఞాతి కలహము" అనే కథలు, అవిలేలి వెంకటరామారెడ్డి 'ముసలి గ్రద్ద', 'మృత్యువు', 'బాటసారి',

‘గొల్లని కథ’ అనే కథలు, డా॥ కాంటూరి శారద వ్రాసిన ‘సన్యాసమ్మ కథ’, చిత్తూరి శైలకుమార్ వ్రాసిన ‘కాలం లేనిది’, ‘ప్రేమ’, ‘సాధుజీవి’ అనే కథలు, వల్లంపాటి వెంకటసుబ్బయ్య రాసిన ‘అన్యథా శరణం నాస్తి’, ‘దూరతీరాలు’ అనే కథలు, సయ్యద్ మోహిద్దీన్ ‘తొలి వెలుగు’ కథ, టేకుమళ్ల కామేశ్వరరావు ‘రోజా’, ‘జానకి ప్రేమ’ అనే కథలు పేర్కొనదగినవి.

ఈ కోవలోనే ఇటీవల కథలు రాసిన వారిలో గోపినీ కరుణాకర్ ‘దుత్తలో చందమామ’, ‘మొగలాయి మా ముత్తవ్వ’ అనే కథలు, కె.యం. బాలరాజు వ్రాసిన ‘పూదండ’, ‘నందీశ్వరం’ అనే కథలు, సయ్యద్ జాఫర్ రాసిన ‘ముసలెద్దు’, ‘మెమొరాండం’ అనే కథలు, కంపెల్ల రవిచంద్రన్ వ్రాసిన ‘సారా కావాలి’, ‘కాలం కార్చిన కన్నీరు’ అనే కథలు, వుజ్జని రవినాయుడు వ్రాసిన ‘ఆడది’, ‘ఆసుపత్రి’ అనే కథలు, మేర్లపాక మురళి వ్రాసిన ‘శ్రీకాంత్’, ‘కలువకొలను హిందుమౌళి’ అనే కథలు, సుంకోజు దేవేంద్రాచారి వ్రాసిన ‘సికిందర్’, ‘మురళీకృష్ణ’ అనే కథలు, డా॥ బిరుదవోలు మైథిలి వ్రాసిన ‘పాకుడురాళ్లు’, ‘మంజరి పాత్ర’ అనే కథలు, కట్టమంచి బాలకృష్ణారెడ్డి వ్రాసిన ‘చిత్తూరు చిన్నోడు’, ‘మల్లేసు’ అనే కథలు, మధురాంతకం నరేంద్ర వ్రాసిన ‘అత్యాచారం’, ‘నాలుగు కాళ్ల మంటపం’, ‘నిత్యమూ – నిరంతరము’ అనే కథలు పేర్కొనదగినవి. చిత్తూరు జిల్లాలో వెలువడిన కథాసంపుటాల్లోనూ కథల్లోనూ పౌరాణికాంశాలు, చారిత్రకాంశాలు, సాంఘికాంశాలు విశేషంగా చోటు చేసుకొని చిత్తూరు జిల్లాలోని ఆచార వ్యవహారాల్ని, భక్తి భావాల్ని, అభ్యుదయ దృక్పథాల్ని ప్రేమ, ప్రణయతత్త్వాల్ని, ఆధ్యాత్మిక భావాల్ని ప్రతిబింబించేవిగా వుంటున్నాయి.

### 2.3.1. రచయితలు:

చిత్తూరు జిల్లాకు చెందిన కథారచయితల పరిచయం – రచనలు.

### 2.3.1.1. అబ్దుల్‌ఖాదర్, వేంపల్లి:

వేంపల్లి అబ్దుల్‌ఖాదర్ చిత్తూరు జిల్లా కలికిరిలో 01.07.1945న జన్మించాడు. ఈయన తల్లిదండ్రులు వి.హుసేన్ బీబీ, వి. హుసేన్‌లు. ఈయన ప్రాథమిక విద్యాభ్యాసం నుంచి ఉన్నతవిద్య వరకు కలికిరిలోనే కొనసాగింది. ఈయన ఆంధ్ర భాషోపాధ్యాయులుగా ఉద్యోగ జీవితం గడిపారు. వేంపల్లి అబ్దుల్ ఖాదర్ చిన్నతనంలో ముందు ఉర్దూ, అరబ్బీ చదివాడు. ఈయనకు తెలుగు పట్ల, తెలుగు సాహిత్యం పట్ల మక్కువ ఎక్కువ. ఈయన ఉగాది, సంక్రాంతి పండుగల సందర్భాల్లో చిన్న చిన్న కవితలు, కథలు వ్రాయడంతో తన రచనా వ్యాసంగాన్ని ప్రారంభించాడు. ఈయన రచనల్లో సంప్రదాయ కవిత, వచన కవిత, కథలు, సమీక్షలు పేర్కొనదగినవి. ఈయన వ్రాసిన ‘చినుకు’ అనే కవిత సంకలనం చిత్తూరు జిల్లాలోనే ఈయనికి మంచి పేరు సంపాదించింది. ఈయన రచనల్లో

'పొగమంచులో సూర్యోదయం' అనే కథాసంపుటి, వ్యాసాలలో 'నేత్రం', శతకాలలో 'పలుకు', కథలలో 'కొత్త చిగుళ్లు', వచన కవితలో 'జలపాతం' పేర్కొనదగినవి. ఈయన రచించిన నాటకాలలో 'అరుపులు కాదు – ఆచరణ కావాలి' అనేది పేర్కొనదగింది. ఈయనకు ఉత్తమ రాష్ట్ర ఉపాధ్యాయ పురస్కారం లభించింది. ఎక్స్‌రే సాహితీ పురస్కారం, జాతీయ సాహితీ కుందుర్తి పురస్కారాలు లభించాయి. ఈయన 'కలికి' సాహిత్య సంస్థ ద్వారా వివిధ సాహిత్య ప్రక్రియలలో సాహిత్య, సాంస్కృతిక వికాసానికి విశేష కృషి చేస్తున్నారు.

**2.3.1.2. అర్జున, గార్ల**:

మదనపల్లెకు చెందిన కథకులు వీరు. వీరి కథ 'సరికొత్త వైద్యం' మదనపల్లె రచయితల సంఘం 'కథాగుచ్ఛం'లో ప్రచురితమైంది.

**2.3.1.3. కామేశ్వరరావు, టేకుమళ్ళ**:

టేకుమళ్ళ కామేశ్వరరావు 22.03.1907న జన్మించారు. ఈయన తల్లి శ్రీమతి విశాలాక్ష్మి తండ్రి టేకుమళ్ళ అచ్యుతరావు. 1933 నాటికి ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడ్డారు. ఈయన రచించిన మొదటి ఖండకావ్యం 'కలువలు' (1933) అనేది. ఈయన 'కోపదారి మొగుడు' (1937) అనే పేరుతో నాటకాలను రచించారు. కామేశ్వరరావు ఆధ్యాత్మిక శక్తిని గూర్చి పరిశోధించి వ్రాసిన ఆంగ్ల పుస్తకం 'Further life of the soul'. ఈయన 'వాడుక భాషా రచన – కొన్ని నియమాలు' అనే గ్రంథాన్ని కూడా వ్రాశారు.  ఈయన రాసిన కథలలో 'రోజా', 'జానకి ప్రేమ' పేర్కొనదగినవి.  ఈయన కథలు వివిధ తెలుగు పత్రికలలో ప్రచురించబడ్డాయి. ఈయన పిల్లల కోసం వ్రాసిన పుస్తకాలు 'మిణుగురు పురుగు', 'పాలపిట్ట' అనేవి పేర్కొనదగినవి.

**2.3.1.4. కాశీనాథ విశ్వం**:

విశ్వం కాశీనాథ చిత్తూరు జిల్లా బొమ్మసముద్రం సమీపంలోని ముత్తురాశి కుప్పం గ్రామంలో 11.05.1938న జన్మించారు.  ఈయన తల్లి మంగతాయారు, తండ్రి మునుస్వామి పిళ్ళై.  కాశీనాథ విశ్వం రచనా వ్యాసంగం 1958లో ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురితమైన 'తాకితే బంగారం' అనే ఆంగ్ల అనుసరణ కథతో ప్రారంభమైంది. అప్పటి నుండి ఇప్పటివరకు సుమారు ముప్పై స్వతంత్ర కథలు, దాదాపు పదిహేను అనువాద కథలు రాశారు.  ఈ అనువాద కథల్లో కొన్ని ఆంగ్ల అనువాదాలు, కొన్ని తమిళ అనువాదాలు చేశారు. ఈయన 'కల్పవృక్షంలో కార్చిచ్చు' అనే నవలను కూడా వ్రాశారు. ఈ నవల ఆయనకు మంచి పేరు సంపాదించి పెట్టింది. ఈయన కరుణరసాత్మకమైన కవిత 'పెన్నేటి పాటలు' అనే కవిత సంకలనం వెలువడింది.

### 2.3.1.5. కృష్ణమూర్తి, టి.ఎస్.ఎ.:

టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి చిత్తూరు జిల్లా మదనపల్లిలో 22.01.1950న జన్మించారు. ఈయన తల్లిదండ్రులు కమలమ్మ, ఆంజనేయులు. ఈయన రచనా వ్యాసంగం 1974లో 'ఐ కెనాట్ ఫర్గెట్ హర్' అనే పెద్ద కథతో ప్రారంభమైంది. తరువాత ఈయన రాసిన కథలు 'టి.ఎస్.వి. కృష్ణమూర్తి కథలు' కథా సంపుటిగా వెలువడింది. ఈయన రచించిన ఆధ్యాత్మిక వ్యాసాలు 'సప్తగిరి'లో ప్రచురితమైనాయి. ఈయన రాసిన నవలలో 'అద్దదారులు', 'కలువ విరిసింది', 'పెన్ ఫ్రెండ్' అనేవి ఆంధ్రపత్రిక, స్వాతి మాసపత్రికలలో ప్రచురింపబడినవి.

ఈయన వ్రాసిన 'కలువ విరిసింది' నవలకు కుప్పం రెడ్డెమ్మ సాహితీ సమితి వారి 'ప్రోత్సాహక అవార్డు' లభించింది. ఈయన కథల సంపుటికి 'భరతముని ఆర్ట్స్ అకాడమీ' వారి 'రచన కథాపీఠం' పురస్కారం లభించింది.

### 2.3.1.6. నాయుని కృష్ణమూర్తి

**నాయుని కృష్ణమూర్తి** (1951–2018) ప్రముఖ రచయిత, ప్రచురణకర్త. ఈయన వెలువరించిన విద్యాసంబంధమైన మాసపత్రికలు పాఠశాల, మాబడి ప్రజాదరణకు నోచుకున్నాయి.

ఈయన చిత్తూరు జిల్లా నడిమిచెర్లలో 1951లో నాయుని రామయ్య, నాయుని నరసమ్మ దంపతులకు జన్మించాడు. హైస్కూలు చదువు నుంచి, సాహిత్యం, రచనల పట్ల ఆసక్తి చూపాడు. ఈయన 23 ఏళ్ల వయసులో రాసిన మొదటి నవల *యామినీకుంతలాలు*కు ఆంధ్రప్రభ సచిత్రవార పత్రిక నిర్వహించిన ఉగాది నవలల పోటీలో బహుమతి లభించింది. తర్వాత నాయుని కృష్ణమూర్తి పత్రికారంగంలోకి అడుగు పెట్టాడు. కొంత కాలం బొమ్మరిల్లు, విజయ, నీలిమ పత్రికలకు ఉపసంపాదకుడిగా పనిచేశాడు. ఆ తర్వాత ఒక మిత్రుడి భాగస్వామ్యంలో *స్నేహబాల* అనే పిల్లల పత్రికను కొంతకాలం నిర్వహించాడు. 1977 లో మాబడి, 1978 లో పాఠశాల పత్రికలను విద్యార్థుల కోసం విజయవాణి సంస్థ ద్వారా ప్రచురించడం ప్రారంభించాడు.

### రచనలు

ఈయన అనేక నవలలు, కథలు, ఆధ్యాత్మిక రచనలు చేశాడు. సినీగేయ రచయితగా కూడా సేవలను అందించాడు. మహర్షి సినిమాలో ఈయన వ్రాసిన "సుమం ప్రతి సుమం సుమం" అనే పాట జనాదరణను పొందింది

ఈయన వ్రాసిన కొన్ని రచనలు:

1. జయమ్ (మహాభారతం మూలకథ)
2. మహాభాగవతం (మూడు భాగాలు)
3. రామాయణం
4. ఏంలేదు (కథలు)
5. కథలు
6. మనసు గుర్రమురోరి మనిషీ (నవల)
7. యామినీ కుంతలాలు (నవల)
8. ప్రలోభం (నవల)
9. ఖేల 333
10. కాటుక కరిగిపోయింది
11. విజయవాణి తెలుగు ఇంగ్లీషు నిఘంటువు
12. తెలుగు ఇంగ్లీషు నిఘంటువు
13. పుస్తక షణ్ముఖం అభినందన సంచిక (సాకం నాగరాజతో కలిసి)
14. మన బతుకులు మారాలి[4]
15. ఈ కోతి ఈ డ్రామాకు పనికొస్తుందా? (ఏకాంకిక)
16. వియోగవిభావరి (ఏకాంకిక)

### 2.3.1.7. కృష్ణారెడ్డి, పులికంటి:

చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలం జక్కదన గ్రామంలో పులికంటి కృష్ణారెడ్డి 3.07.1931న జన్మించాడు. ఈయన తల్లి శ్రీమతి పాపమ్మ, తండ్రి పులికంటి గోవిందరెడ్డిలు. ఈయన ప్రాథమిక విద్యాభ్యాసం గంటవారిపల్లెలోని వీధిబడిలో కొనసాగింది. హైస్కూలు విద్య నక్కలపెంట గ్రామంలో ఎయిడెడ్ స్కూల్లో కొనసాగింది. చంద్రగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎం.పి.సి. గ్రూప్, ఆ మొదటి సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంలో ఈయనకు రైల్వేలో ఉద్యోగం లభించింది. దాంతో ఈయన చదువు అర్ధాంతరంగా ఆగిపోయింది. ఆ తరువాత 1951వ సంవత్సరంలో రైల్వేలో బుకింగ్ క్లర్క్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించాడు. కొంతకాలం తర్వాత కొన్ని కారణాల వల్ల ఆ ఉద్యోగానికి రాజీనామా చేశాడు.

కృష్ణారెడ్డికి చిన్నతనం నుండి పాటలు పాడటం, కథలు, నాటకాలపైన ఆసక్తిని పెంచుకొని అక్కడి నటులతో పరిచయం ఏర్పరచుకొని బెల్లంకొండ రాందాసు రచించిన 'పునర్జన్మ' నాటకంలో వృద్ధుని పాత్ర ధరించడంతో ఈయన నట జీవితం ప్రారంభమైంది. 1962 నుండి ఆంధ్రపత్రికలో ప్రచురితమైన వాటిలో 'చరిత్రను తారుమారు చేసిన చంద్రగిరి దుర్గం', 'కార్వేటి నగరం' వ్యాసాలు, 'గూడు కోసం గువ్వలు' ఈయన మొదటి కథ. ఆ తరువాత 'కోటిగాడు స్వతంత్రుడు', 'పులికంటి కథావాహిని', 'పులికంటి దళిత కథలు', 'ఆటవెలదుల తోట', 'గోయిందా – గోయిందా' అనేవి పేర్కొనదగినవి.

ఈయన రచన 'నాలుగ్గాళ్ల మండపం' శీర్షికన ఆంధ్రప్రభ దినపత్రికలో 57 వారాలపాటు ధారావాహికంగా రాయలసీమ మాండలికంలో గ్రామీణ జీవితాన్ని, బడుగు రైతుల గుండె చప్పుళ్లని ప్రతిబింబింపజేసింది. సుమారు 200 కథలు రచించాడు.

గూడు కోసం గువ్వలు (12.03.1962, ఆంధ్రపత్రిక), లోకం నవ్వింది! (01.04.1963, భారతి మాసపత్రిక), కర్త–కర్మ–క్రియ (01.09.1965, భారతి మాసపత్రిక), రైట్స్ ఆఫ్ అడ్మిషన్ (15.05.1973, ఆంధ్రపత్రిక), శివపూజ (01.10.1977, భారతి మాసపుత్రిక), మరపురాని మా ఊరు (01.03.1974, భారతి మాసపత్రిక), ఆరిక కూడు (01.09.1974, భారతి మాసపత్రిక), అరచేతిలో గీత (1976, చిత్తూరు జిల్లా రచయితల సంఘ కథాసంపుటి), సృష్టికే అందం (07.07.1977, ఆంధ్రప్రభ), ఇత్తడి–పుత్తడి (08.06.1978, ఆంధ్రభూమి), పిచ్చి మనుషులు (15.09.1978, ఆంధ్రపత్రిక), కవిత–కన్య (15.02.1979, ఆంధ్రభూమి మాసపత్రిక), ఊహకందని లోతులు (22.11.1970, ఆంధ్రభూమి మాసపత్రిక), ముల్లును ముల్లుతో (01.09.1980, ఆంధ్రభూమి మాసపత్రిక), గోరంత దీపాలు (24.04.1980, ఆంధ్రభూమి మాసపత్రిక), వెలగని దీపాలు (1980, ఆంధ్రపత్రిక ఉగాది ప్రత్యేక సంచిక), కుక్కపిల్ల (01.04.1981, జ్యోతి మాసపత్రిక), సిన్నోడినమ్మా సిన్నోణ్ణి (15.08.1981, ఆంధ్రభూమి జన్మదిన ప్రత్యేక సంచిక), దొంగ గొడ్డు (01.11.1981, స్వాతి మాసపత్రిక), శివుడు బతికే ఉన్నాడు! (03.02.1982, ఆంధ్రప్రభ), రాళ్లకు షెల్టర్లు (13.05.1982, ఆంధ్రభూమి), గుడ్లు (14.07.1982, ఆంధ్రప్రభ), కడుపు సొద (24.11.1982, ఆంధ్రపత్రిక), వ్రాత (11.05.1983, ఆంధ్రప్రభ), కొండంత గుండె (20.07.1983, ఆంధ్రప్రభ), మీ మీదొట్టు (01.07.1983, స్వాతి మాసపత్రిక), మేడిన్ ఇండియా (05.01.1984, ఆంధ్రపత్రిక), ఊహల ఉయ్యాల (13.04.1984, ఆంధ్రపత్రిక), అందరూ మనుషులే (01.08.1984, స్వాతి

మాసపత్రిక), మల్లమ్మ ఉసురు (24.10.1984, ఆంధ్రప్రభ), తెల్లకాకి (02.11.1984, ఆంధ్రపత్రిక), తల్లీ! వీళ్ళమ్మా నీ బిడ్డలు (15.11.1984, పల్లకి వారపత్రిక).

ఈ కథలతో పాటు: పుత్రుడు కదా? (01.07.1985, భారతి మాసపత్రిక), ఇదీ ఈనాటి కథ (01.08.1985, స్వాతి మాసపత్రిక), కొత్త రిక్షా (నవంబర్ 1985, ఆంధ్రజ్యోతి దీపావళి సంచిక), ఖాండవ దహనం (08.11.1985, ఆంధ్రపత్రిక), మేడిపిడి (14.01.1987, ఆంధ్రప్రభ), ఈ ఘోషకు అంతమెప్పుడో? (10.06.1987, ఆంధ్రప్రభ), జిడ్డు (21.10.1987, ఆంధ్రప్రభ), సర్టిఫికెట్ (04.08.1988, ఆంధ్రభూమి), అరణ్య రోదనం (03.08.1988, ఆంధ్రప్రభ), మా ఊరి తత్త్వం (17.02.1989, ఆంధ్రజ్యోతి), గుడ్డివాడు (01.10.1989, ఆంధ్రజ్యోతి దీపావళి సంచిక), 'ఏ' క్లాస్ ఖైదీ (28.02.1990, ఆంధ్రప్రభ), నడుస్తున్న చరిత్ర (01.09.1990, విపుల మాసపత్రిక), రాజకీయ హింస (11.10.1990, ఆంధ్రభూమి), బంగారు సంకెళ్ళు (21.04.1991, ఇండియా టుడే), మునగచెట్టు (22.02.1991, ఉదయం), అలసంద పువ్వు (12.11.1992, ఆంధ్రప్రభ), కుక్క ఆశ (26.11.1992, ఆంధ్రభూమి), కాలుష్యం కోరల్లో! (01.01.1993, స్వాతి మాసపత్రిక), దేవుడు (13.01.1993, ఆంధ్రభూమి), స్వయంవరం (01.05.1993, విపుల మాసపత్రిక), అక్షర లక్షలు (01.12.1993, స్వాతి మాసపత్రిక), త్యాగానికి చివరి అంచున (01.07.1994, స్వాతి మాసపత్రిక), కాకిగోల (01.1.1994, ఆహ్వానం మాసపత్రిక), మండుతున్న మా ఊరు (20.03.1996, ఆంధ్రప్రభ), నేత్రం (07.04.1996, ఆదివారం వార్త), పరమగురువు (01.09.1996, విపుల మాసపత్రిక), ఊతకర్ర (23.03.1997, ఈనాడు ఆదివారం), భారతం మిట్ట (06.04.1999, ఇండియా టుడే), కుంటి నడకలు (25.04.1997, ఆంధ్రజ్యోతి), రాలే కడుపుకు గంపెడు మల్లెలు (01.05.1999, ఆహ్వానం మాసపత్రిక), చలువరాతి సమాధి (30.06.1997, ఆంధ్రప్రభ), చెంగటనే దేవుడు (20.03.1998, ఆంధ్రజ్యోతి), మోసులు ఎండిపోతున్నాయ్ (నవంబరు 1998, విపుల మాసపత్రిక), తలకొరివి (01.07.1998, స్వాతి మాసపత్రిక), బోడెద్దు (01.05.1999, స్వాతి మాసపత్రిక), సిరలు – ధమనులు (04.09.2000, ఆంధ్రప్రభ), పట్టు పురుగు (24.02.2002, ఈనాడు ఆదివారం), అడవి చెట్టు (ఏప్రిల్ 2003, విపుల మాసపత్రిక), ఇదీ హైటెక్ యుగం (ఆగస్ట్ 2003, రచన మాసపత్రిక) మొదలైన కథలు రాశాడు.

14 కథలకు ప్రథమ బహుమతులు అందుకున్నాడు. కృష్ణారెడ్డి జర్నలిజం పట్ల కూడా ఆసక్తిని పెంచుకొని 1971లో 'కామధేను' అనే పక్షపత్రికను నడిపాడు. ఈయన జానపద గేయ

రచయితగా నండూరి సుబ్బారావు 'ఎంకిపాటల' వొరవడిలో 'అమ్మి'ని సీమ ప్రతినిధిగా ఎంచుకొని 'అమ్మి పాటల'ను రచించాడు. కృష్ణారెడ్డికి 1972లో ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ద్వారా 'నటశేఖర' బిరుదును ప్రధానం చేశారు. 1979లో రాయలసీమ జానపద కళాభారతి జిల్లా రచయిత సంఘం, లలిత కళా పరిషత్తు సంయుక్త ఆధ్వర్యంలో 'జానపద కవి కోకిల' అనే బిరుదును ప్రధానం చేశారు. 1984లో విజయవాడ ఉపాధ్యాయ పండిత పరిషత్తువారు 'పండితమిత్ర' అనే బిరుదును ప్రధానం చేశారు.

ఈయన 1992 నుంచి 1995 వరకు ఆకాశవాణి దూరదర్శన్‌లకు అడ్వయిజరీ ఎమిరిటస్‌గాను, 1994 నుంచి 1999 వరకు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లోని పెర్‌ఫార్మెన్స్ ఆర్ట్స్ విభాగంలో సభ్యునిగాను వ్యవహరించాడు. ఈయన 2001 సంవత్సరానికి కథా ప్రక్రియలో తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారాన్ని, 2003లో గోపిచంద్ అవార్డును అందుకున్నాడు. 2005లో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా తన కలం, గళంతోనే బ్రతుకుతున్న పులికంటి 70వ సంవత్సరంలో అడుగు పెట్టినప్పుడు 'పులికంటి సాహితీ సంస్కృతి'ని 2000లో స్థాపించాడు.

**2.3.1.8. కేశవరెడ్డి, పెనుమూరు**:

పూతలపట్టు మండలం, తలపులపల్లి గ్రామంలో 10 మార్చి, 1946లో జన్మించారు. పెనుమూరు రంగారెడ్డి, అమ్మణమ్మ వీరి తల్లిదండ్రులు. కేశవరెడ్డి విద్యాభ్యాసం తమిళనాడులోని పాండిచ్చేరి, వేలూరులో జరిగింది. వీరి మొదటి కథ 'సమాంతర రేఖలు' విశాలాంధ్ర ఆదివారం అనుబంధంలో వీరు 9వ తరగతి చదువుతుండగా రాశారు. తర్వాత ప్రజామత, కథాంజలి, జయశ్రీ పత్రికల్లో వీరి కథలు మరికొన్ని ప్రచురితమయ్యాయి. సీమ కరువు నేపథ్యంలో 'వక్ర ప్రకృతి' కథ రాశారు. వీరి కథలు 'ది రోడ్', 'భగవాన్ వాచ' పలువురి ప్రశంసలందుకున్నాయి. 'మధురాంతకం రాజారాంగారి ఏకలవ్య శిష్యరికం చేసి సాహిత్యరంగంలోకి ప్రవేశించానని' వీరు గర్వంగా చెప్పుకుంటారు. వీరి మొదటి నవల 'ఇన్‌క్రెడిబుల్ గాడెస్' 1977లో విడుదలైంది. 1993లో 'మూగవాని పిల్లనగ్రోవి' రాశాక పద్నాలుగు సంవత్సరాల తర్వాత 'మునెమ్మ' నవల రాశారు.

**2.3.1.9. కొండమాచార్యులు, ముదిపర్తి**:

ముదివర్తి కొండమాచార్యులు కృష్ణాజిల్లా మైలవరం మండలం కుంటముక్కల గ్రామంలో 02.09.1922న జన్మించాడు. నాట్యం చేయడం వంటి వాటిపై అభిరుచి. ఆ తరువాత విమర్శనాత్మక విజ్ఞానగ్రంథాలు చదవడం, పద్యాలు, కథలు, గేయాలు వ్రాయడం ప్రారంభించాడు.

ఈయన పద్య రచనలో 'తెలుగు వెలుగు', 'మోహనరాగం' అనేవి పేర్కొనదగినవి. ఈయన రాసిన గేయ సంపుటాల్లో 'భక్తి గీతాంజలి', 'లలిత గీతాంజలి', 'దేశభక్తి గీతాంజలి', 'ప్రణయ గీతాంజలి', 'దళిత గీతాంజలి' అనే గేయ కవిత సంపుటాలు ప్రచురింపబడినాయి. ఈయన ప్రచురించిన గ్రంథాలలో 'కవితా సౌధం', 'హరిగంగ' అనేవి పేర్కొనదగినవి. ఈయనకు 1992వ సంవత్సరంలో అంబేద్కర్ వెల్‌ఫేర్ అసోసియేషన్ తిరుపతి వారి సౌజన్యంతో 'అంబేద్కర్ రత్న' అనే బిరుదు శ్రీమాన్ ఆర్. చెంగారెడ్డి (మాజీ జౌళి శాఖా మంత్రి) గారిచే ప్రదానం చేశారు. 1999లో చిత్తూరు జిల్లా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ద్వారా లభించింది. ఈయన తిరుపతి సమీపంలోని రామచంద్రాపురంలో 20.04.2005న చనిపోయాడు.

### 2.3.1.10. గంగాధరం, నూతలపాటి:

నూతలపాటి గంగాధరం చిత్తూరు జిల్లా సత్యవేడు మండలంలోని రామగిరి గ్రామంలో 15.12.1939న జన్మించాడు. ఈయన తల్లిదండ్రులు శ్రీమతి కుప్పమ్మ, శ్రీ నూతలపాటి మునస్వామినాయుడు. ఈయన ప్రాథమిక విద్యాభ్యాసం రామగిరి గ్రామంలో వీధి బడిలో కొనసాగింది. ఆ తరువాత పుత్తూరు సమీపంలోని చిన్నరాజకుప్పంలో తన సోదరి ఆదరణలో పుత్తూరు ఉన్నత పాఠశాలలో ఎస్.ఎస్.ఎల్.సి. పూర్తి చేశాడు. ఆ తరువాత తెలుగు సాహిత్యం మీద మక్కువతో తిరుపతి ప్రాచ్య కళాశాలలో విద్వాన్ కోర్సును పూర్తి చేశాడు. ఆ తరువాత కర్నూలులో ఉపాధ్యాయ శిక్షణ పొంది సత్యవేడు ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడుగా ఉద్యోగ జీవితం ప్రారంభించాడు.

గంగాధరం చిన్నతనంలోనే రచనా వ్యాసంగం పట్ల ఆసక్తిని పెంచుకున్నాడు. ఈయన ఆంధ్రవైయాకరణ కేసరి, చేబ్రోలు సుబ్రమణ్యశర్మ, ఆకెళ్ల పిచ్చయ్యశాస్త్రి, సింగరాజు సచ్చిదానంద మూర్తిల వద్ద శిష్యరికం చేసి వ్యాకరణ, అలంకార శాస్త్రాలకు సంబంధించిన అనేక గ్రంథాల్ని, అనేక సంస్కృత కావ్యాల్ని అధ్యయనం చేశాడు. ఈయన రచనా వ్యాసంగం కథలు, కవితల్ని, విమర్శనాత్మక వ్యాసాల్ని వ్రాసేవాడు. ఈయన మొట్టమొదటి వ్యాసం 'గురజాడకు మార్గదర్శి వేమన'. ఇది భారతిలో 1965వ సంవత్సరం జనవరి నెలలో ముద్రితమైంది ఈయన వ్రాసిన 'సాహిత్య గంగాలహరి'లో వేమన, గురజాడ, శ్రీశ్రీ, కుందుర్తి మొదలగు కవుల రచనపై విమర్శనాత్మక వ్యాసాలతో పాటు సాహిత్యోద్యమాల్ని గురించి, దిగంబర కవితోద్యమం గురించి,

వచన కవిత్వం గురించిన వ్యాసాలు ఉన్నాయి. ఇవి అంతకుముందు భారతి లాంటి వివిధ పత్రికల్లో ప్రచురితమైన వ్యాసాలు.

ఈయన రచించిన 'తివాచీ', 'కల', 'కొత్తచీర' లాంటి కథలు పేర్కొనదగినవి. ఇంకా ఈయన వ్రాసిన నవలల్లో 'కాగితం పులి' బాగా పేర్కొనదగింది. ఈయన వ్రాసిన వచన కవితలు 'చీకటి నుంచి వెలుగులోకి' కవితా సంకలనాలుగా వెలువడ్డాయి. నూతలపాటి గంగాధరం అనేక సాహిత్య సభలకు అధ్యక్షత వహించాడు. ఈయన కొంతకాలం పాటు ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం కార్యవర్గ సభ్యుడిగా కొనసాగాడు. చిత్తూరు జిల్లా రచయితల సంఘం ఏర్పాటులో ప్రముఖ పాత్ర వహించాడు. ఈయన తన స్వగ్రామంలోని ఇంటి ముంగిట్లో పడుకొని వున్నప్పుడు పాముకాటుకు గురై 29.05.1975న చనిపోయాడు. ఈయన అకాల మృత్యువుతో అవాక్కైపోయిన తోటి జిల్లా రచయితలు ఈయన స్మృత్యర్థం ఏర్పాటు చేసిన 'గంగాధరం సాహితీ కుటుంబం' అనే సాహితీ పురస్కార సంస్థ గత 26 ఏళ్లుగా రచయితలను సత్కరిస్తూ, నగదు బహుమతినిస్తూ ఈయనకు అశ్రు నీరాజనాన్ని అర్పించుకుంటూ ఉంది.

**2.3.1.11. గురవయ్య, మల్లెల**:

మదనపల్లెకు చెందిన కథకులు వీరు. వీరి కథ 'విధి తీర్పు' మదనపల్లె రచయితల సంఘం 'కథాగుచ్ఛం'లో ప్రచురితమైంది.

**2.3.1.12. గురునాథ పిళ్ళై, కలువకుంట్ల**:

మదనపల్లెలో 01.07.1940లో జన్మించారు. రత్నం పిళ్ళై, స్వర్ణమ్మ వీరి తల్లిదండ్రులు. అమ్మ మనసు, మనసున మల్లెలు, తొలిచూపు, ఓ ప్రేమ కథ, పీడా వదిలింది, కొత్తదారి, లక్ష్యం, ప్రేమ అమరం, దేవుడు చేసిన పెళ్ళి శీర్షికలతో కథలు రాశారు. వీరి కథ 'అమ్మో ఇదో పరమ రహస్యం' మదనపల్లె రచయితల సంఘం 'కథాగుచ్ఛం'లో ప్రచురితమైంది.

**2.3.1.13. గోపిని కరుణాకర్**:

తిరుమలకొండలో 26.04.1969లో వీరు జన్మించారు. వీరి తల్లిదండ్రులు గోపిని హనుమంతునాయుడు, కళ్యాణమ్మ. వీరి మొదటి కథ 'వంగిన మొక్క' 1991 మే ఆంధ్రప్రభ వారపత్రికలో ప్రచురితమైంది. రెండవ కథ 'తెగిన గాలిపటం' కథ 1992లో ప్రజాపక్షం పత్రికలో వచ్చింది. దేవరెద్దు, మా బొజ్జత్త మొగలాయితనం, చెరువుకోళ్లు, దుత్తలో చందమామ, భారతం బొమ్మలు, కానుగపూలవాన, నీటి గాజుల కథలు 'భారతం బొమ్మలు' కథా సంపుటిగా వెలువడ్డాయి. నవ్య వారపత్రికలో 19 మే 2004 నుండి 22 నవంబర్ 2004 వరకు వీరి 'దీపం

చెప్పిన కతలు' ప్రచురితమైనాయి. అవి: గోపినింటి దీపం, కొండెక్కిన దీపాల కొలువు, ఉత్తీత పాట, మూలస్తానమ్మ, గోమాత, కొండ్రేసిన మొగలాయి, పూలరతంలో వచ్చిన పార్వతీ పరమేశ్వరులు, పొద్దున్నే వచ్చిన వాన, గొర్రెల తాత, పీరు పుట్టింది, మేడిపట్టిన చేదతులు, పీలేరు తల్లి, పొద్దు చాలని మనిషి, నెమలి దేవుడు, గోపినోళ్ళ చెరువు, దీపం పెట్టిన చేతులు, కుమ్మరి చెక్రం, కంగుమంది కుప్పమోళ్ళ ఆటపాట, కట్టమింద దేవర, కొండెక్కిన దీపం. సాక్షి ఆదివారం అనుబంధంలో 'తిరుపతి కొండ కతలు' ధారావాహికంగా వచ్చాయి.

2.3.1.14. **గోవింద్, మూరిశెట్టి.**

పాకాలకు చెందిన కథకులు. వీరు మావూరి మంగలి కథలు, చాకిరేవు కథలు అనే రెండు కథా సంపుటాలు తీసుకొని వచ్చారు.

**2.3.1.15. చంద్ర, ఎం.ఆర్.**:

ఎం.ఆర్. చంద్ర చిత్తూరులో 11.09.1928న జన్మించాడు. ఈయన తల్లిదండ్రులు లక్ష్మీదేవి, మునస్వామిలు. ఈయన ప్రాథమిక, హైస్కూలు చదువులకు స్వస్తి చెప్పి వ్యవసాయం చేస్తూ గడిపేవాడు. ఈయనకు ఊహ తెలిసిన వయస్సులో కార్మికునిగా జీవితం ప్రారంభించాడు. తరువాత 1960లో చిత్తూరు నుంచి 'పల్లెసీమ' వారపత్రికను ప్రారంభించి, కొన్నేళ్లపాటు దాన్ని దిగ్విజయంగా నిర్వహించాడు. ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన చంద్ర పెద్దగా చదువుకోకపోయినా చిన్నతనం నుంచే సాహిత్యాభిలాషను పెంచుకున్నాడు. గురువులెవరూ లేకపోయినా స్వయంకృషితో సాహిత్య అధ్యయనానికి పూనుకొని, అభ్యుదయ కవిత్వం పట్ల మక్కువను పెంచుకొని 1950లో తన రచనా జీవితాన్ని ప్రారంభించాడు. ఈయన రెండు నవలలు, మూడు నాటకాలు, రెండు నాటికలు, ఒక పద్య కావ్యం, మూడు గేయ సంపుటాలు వెలువరించాడు. ఈయన వ్రాసిన నవలల్లో 'బలి', 'అమర దంపతులు' పేర్కొనదగినవి. చంద్ర రచనలలో 'రాతిగుండెలు' (నాటకం), రాజనర్తకి (చారిత్రక నాటకం), విధి, రుధిర ధారలు (నాటిక), చీకటి వెలుగులు (పద్య కావ్యం), ఎండమావులు, పిచ్చిగీతలు – పచ్చి నిజాలు, ఓ నీతీ ఉరేసుకో గేయ సంపుటాలు పేర్కొనదగిన రచనా విశేషాలు. ఈయన బంగారు పాళ్యం ప్రభుత్వ జూనియర్ కళాశాల వ్యవస్థాపక కార్యదర్శిగాను, చిత్తూరు జిల్లా చిన్న వార్తాపత్రికల సంఘం వ్యవస్థాపక అధ్యక్షునిగాను పత్రికా రంగానికి సేవలందించాడు. చిత్తూరులో ఏ సాహిత్య కార్యక్రమం జరిగినా, ఏ కవి సమ్మేళనం జరిగినా ఈయన వాణి వాడిగా, వేడిగా వినిపించేది. చంద్ర మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డిచే 'ఆంధ్రబ్లిడ్జ్' అని ప్రశంసలను అందుకున్నాడు.

**2.3.1.16. చంద్రశేఖర్, సి.ఎన్.**:

సి.ఎన్. చంద్రశేఖర్ నెల్లూరులో 02.09.1958న జన్మించారు. ఈయన తల్లిదండ్రులు కామాక్షిబాయి, నారాయణరావులు. ఈయనకు చిన్నతనం నుంచి పాటలు పాడటం, సంగీతం, సాహిత్యం పట్ల అభిరుచి. ఈయన చిన్న చిన్న కథలు రాసి వివిధ పత్రికలకు పంపేవారు. ఈ కథలన్నీ కలిపి ఒక కథాసంపుటిగా వెలువరించారు. 'నీకోసమే' అనేది, ఆ తరువాత 'కనులు మాటలాడునని' అనే కథాసంపుటాన్ని కూడా ఈయన వెలువరించారు. ఈయన రచించిన నవలల్లో 'జీవన స్రవంతి' అనేది పేర్కొనదగింది.

**2.3.1.17. జాఫర్, సయ్యద్**:

సయ్యద్ జాఫర్ చిత్తూరు జిల్లా పుంగనూరులో 24.07.1953న జన్మించారు. ఈయన తల్లిదండ్రులు ఇమామ్‌బీ, సయ్యద్ హుసేన్‌లు. ఈయన రాసిన కథలలో 'నన్ను చంపేయండి', 'ముసలెద్దు', 'మెమొరాండం', 'చర్విత చర్వణం', 'భూమి గుండ్రంగా ఉంది', 'మా అమ్మ మళ్ళీ పుట్టింది' అనే కథలు, 'జాతర', 'రాయచోటికి చేటు' అనే కవితలు పేర్కొనదగినవి. దాదాపు 20 కథలు వివిధ పత్రికలలో 'విమల మానస' అనే కలం పేరుతో ప్రచురించడం జరిగింది.

**2.3.1.18. టి. ఆరోగ్యం పిళ్ళై**

ఈయన చిత్తూరు జిల్లా తాటినూకల పల్లిలో జన్మించాడు. ఈయన రాఘవేంద్రరావుగారి రాజీనామా, బిక్కిరింత పిదప వెక్కిరింత, పాపిచావు అనే కథలు రాసినట్లు తెనుగుతల్లి పత్రిక (1937) ద్వారా తెలుస్తుంది.

అయితే టి.కె. రంగస్వామి అయ్యంగార్, చింతా నరసింహా రెడ్డి, సి.యస్. నీలకంఠయ్యర్, రావూరు చంగనార్యుల పూర్తి వివరాలు తెలియనప్పటికీ వీరు రాసిన నా చిట్టితల్లి, ప్రేమానుబంధం, భోగపుమేళములు, చంద్రికామోహనములు వంటి కథలను బట్టి చిత్తూరు జిల్లాకు చెందినవారుగా గుర్తించవచ్చు. ఈ కథలు భారత కథానిధి పత్రిక (1927–29)లో ప్రచురించారు.

**2.3.1.19. డా॥ కన్నయ్య నాయుడు, లంకిపల్లె**:

చిత్తూరు జిల్లా తోటవారిపల్లె గ్రామంలో 04.04.1940లో వీరు జన్మించారు. 35 కథలు వీరు రాశారు. 1989లో వీరి కథా సంకలనం 'జీవనం' వెలువడింది. 'బతుకు బాట' కథ వీరికి పేరు తెచ్చింది. పటం కళం – పసిడి నవ్వు, భూదేవి వధువు – ఆకాశరాజు వరుడు, కడియాలు, డివైన్ గార్డెన్... వంటి వీరు రాశారు.

లంకిపల్లె కథలు గుడిసెపాలెం, ఇరికిపెంట, తుమ్మలగుట్ట, కమ్మరపల్లే, తోటలపల్లె వంటి గ్రామాల్లో జరుగుతాయి. ఇవన్నీ చిత్తూరు జిల్లా వాయువ్య ప్రాంత గ్రామాలు. ఈ గ్రామాల్లో చెరకు తోటలు, తమలపాకు తోటలు విరివిగా పెంచుతారు రైతులు. ధర్మయ్య, మణి, వల్లి గురవయ్య, వీరముని, చిన్నోడు, మంగమ్మ వంటి పాత్రల పేర్లు కూడా స్థానికతకు ప్రతిరూపాలు. పొట్టకర్ర, చెరుకాకు, సద్ది చెంబు, గుల్లమడి, సట్టి, సప్పారు, వాడె, కక్కు, సంగటి తట్ట, సంగటి ముద్ద, సేద్యగాడు వంటి స్థానిక పద ప్రయోగాలు ఈ కథల నేపథ్యానికి వాస్తవికతను సాధించి పెట్టాయి. 'జీవనం' కథలో రైతుకు క్రిములు కీటకాలు శత్రువులు కావని, రైతుకు నిజమైన శత్రువు మనిషేనని ప్రతిపాదించారు.

ఈ కథల్లో జీవయ్య రైతు. కరెంటు కోతతో వరి పైరు ఎండిపోయి కూతురికి పెళ్ళి చేయలేని రైతు కథగా దీన్ని వీరు ఆవిష్కరించారు. 'పటం కళ్ళం – పసిడి నవ్వు' కథలో పంటను పండించడంలో కొడుకూ, కూతుళ్ళ శ్రమ ఏమి లేకపోయినా పంటను అమ్మి డబ్బు లాక్కుపోవడాన్ని రచయిత కథాంశం చేశారు. 'భూదేవి వధువు – ఆకాశరాజు వరుడు' కథలో ప్రభుత్వ వ్యవసాయ విధానంపై విమర్శలు చేశారు. 'కడియాలు' కథలో భూమయ్య అనే రైతు జీవితం చిత్రించారు. 'తేరు' కథలో దళితుడై వీరముని సమాజం చేత మోసగించబడి రాత్రికి రాత్రి టౌనుకు చేరుకోవడం కథాంశం. వీరి కథలన్నీ సామాజిక పరిస్థితుల నుంచి పుట్టుకొచ్చినట్లు స్పష్టంగా గమనించవచ్చు.

**2.3.1.20. డా॥ రాసాని:**

డా॥ రాసాని వెంకట్రామయ్య చిత్తూరు జిల్లా పులిచెర్ల సమీపంలోని 'కురవపల్లె'లో 19.04.1957న జన్మించాడు. వి.ఆర్.రాసాని వందకుపైగా కథలు, నాలుగు నవలలు రాశారు. నాటికలు, నాటకాలు తొమ్మిది ప్రచురించారు.

మెరవణి కథాసంకలనం ముద్రించారు. చింతచెట్టు కథ (13 మార్చి 1994, విశాలాంధ్ర దినపత్రిక), నల్లపూసలు కథ (4 జనవరి 1998, విశాలాంధ్ర దినపత్రిక), హోమం (28 మే 1993, ఆంధ్రప్రభ వారపత్రిక), మెరవణి (18 జూలై 1990, ఆంధ్రప్రభ వారపత్రిక), మిన్నేరు (16–31 జూలై 2000, కళాదీపిక పక్షపత్రిక), అన్నేకారిజల (22 డిసెంబర్ 2002, ఆంధ్రజ్యోతి వారపత్రిక), చీకటి (1995 ఇండియా టుడే వార్షిక సాహిత్య సంచిక), చావుకూడు (24 మే 1993, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక), నేలరాలిన వసంతం (14 డిసెంబర్ 1988, ఆంధ్రప్రభ వారపత్రిక), వీరజాటి (12–18 జూలై 1995, ఆంధ్రప్రభ వారపత్రిక), శనీస్వరుడు (ఆంధ్రజ్యోతి

వారపత్రిక), తపస్సు (16 మే 2004, ఆదివారం ఆంధ్రజ్యోతి), మహన్నభావుడు మా నామాల సాయిబు (7 సెప్టెంబరు 1998, ఆంధ్రప్రభ వారపత్రిక), గాలిచెట్టు (5 మే 1998, ఇండియా టుడే), పగటి తారలు (నవంబర్ 30, 2003, ఆదివారం ఆంధ్రప్రభ) కథలు వీరి కలం నుంచి వెలువడ్డాయి.

వీరి 'పయనం' కథాసంకలనంలో, వేట (13.08.2006, ఆదివారం ఆంధ్రజ్యోతి), ఇరసాల మిట్ట (10.11.2004, నవ్య వారపత్రిక), తాలుగింజలు (08.02.2000, ఇండియా టుడే), పయనం (ఫిబ్రవరి 2007, విపుల), కొలిమి (13.03.2000, ఆంధ్రప్రభ వారపత్రిక), నేరం (07.05.2006, ఆంధ్రభూమి దినపత్రిక), తీర్పు (డిసెంబర్ 2003, ప్రస్థానం), రంగుల కల (09.08.1998, విశాలాంధ్ర), చెప్పు తినెడి కుక్క (అక్టోబర్ 1996, ఆహ్వానం మాసపత్రిక), పాలగొడ్డు (సెప్టెంబర్ 2005, మన భూమి పత్రిక), భిక్షువర్షీయసీ (26.05.1993,స అంజలి వారపత్రిక), ఎన్‌కౌంటర్ (03.08.2000), సాలెగూడు (18.12.1994, విశాలాంధ్ర), రెక్కల గుర్రం (20.01.2001, ఆంధ్రప్రభ వారపత్రిక), కుబుసాలు (31.05.2006, నవ్య వారపత్రిక), దయ్యం చెట్టు (19.04.1989, ఆంధ్రప్రభ వారపత్రిక), రోడ్డు ఖాళీ అయింది (డిసెంబర్ 2006, స్రవంతం మాసపత్రిక).

### 2.3.1.21. త్యాగమూర్తి శర్మ, పురాణం:

మదనపల్లెకు చెందిన కథకులు వీరు. వీరు రాసిన 'అవ్వ' కథ ఈ సంఘం పక్ష పత్రికలో 15.09.2008లో ప్రచురితమైంది. ఇదే కథ మదనపల్లె రచయితల సంఘం 'కథాగుచ్ఛం'లో ప్రచురితమైంది.

### 2.3.1.22. దామోదరనాయుడు, గార్లపాటి:

డా॥ జి. దామోదరనాయుడు చిత్తూరు జిల్లా యర్రావారిపాళెం మండలం ఉదయ మాణిక్యం గ్రామంలో 12.10.1951న జన్మించారు. ఈయన తల్లిదండ్రులు శ్రీమతి నారాయణమ్మ, శ్రీ మునస్వామి నాయుడు. ఈయన రచనలుగా 1989లో 'భారత సూక్తి నిధి', 1998లో 'గురు విజయము', 1991లో 'అన్నమయ్య శ్రీ వేంకటేశ్వర శతక పరిశీలన', 1993లో 'జానపదులు – భక్తి పూజలు', 1994లో 'దశావతార తత్త్వ విశ్లేషణ', 1995లో 'అన్వేషణ', 'ఆ వెనుక' కవితా సంపుటాలు, 1996లో 'జయ సాహిత్య వ్యాసాలు', 'నన్నయ భారత సూక్తి నిధి' పేర్కొనదగినవి. ఈయన రాసిన కథలలో 'మన కులం – మన గోత్రం' పేర్కొనదగినవి. ఈయన రచించిన నాటకాలలో 'గురు విజయము' పేర్కొనదగినవి.

**2.3.1.23. దేవేంద్రాచారి, సుంకోజి**:

కె.వి. పల్లి మండలం గుడ్రెడ్డిగారిపల్లెలో వీరు జన్మించారు. తల్లిదండ్రులు ఎస్. రెడ్డెప్పాచారి, ఈశ్వరమ్మ. వీరి 'అన్నంగుడ్డ' కథాసంకలనంలో – నీడ (ఆగస్టు 2001, విపుల మాసపత్రిక), గొంగళిపురుగు (ఏప్రిల్ 2002, అమెరికా భారతి), అన్నంగుడ్డ (27.10.2002, ఆదివారం ఆంధ్రజ్యోతి), సానరాయి (17.10.2003, ఆంధ్రప్రభ వీక్లీ), రాబందులు (30.01.2004, ఆంధ్రప్రభ వారపత్రిక), గాలి (15.09.2004, నవ్య వీక్లీ), అన్నదాత (29.12.2004, నవ్య వీక్లీ), అభివృద్ధి (డిసెంబర్ 2004, అరుణతార), కొమ్మిపూలు (13.03.2005, ఆదివారం ఆంధ్రజ్యోతి), ఎంతెంత దూరం (డిసెంబర్ 2005, మన భూమి), కడగొట్టోళ్లు (జనవరి 2006, అరుణతార), వెలుగు దారి (ఫిబ్రవరి 2006, సమరం కథాసంకలనం), బాకీ వంటి కథలు రాశారు. 'ఈ వారం' నిర్వహించిన కథల పోటీలో వీరి కథ 'సొర్గం... నరకం' ప్రథమ బహుమతి గెలుపొందింది. వీరి 'కొత్తకథ' (25.03.2007, ఆదివారం ఆంధ్రజ్యోతి) కూడా ప్రశంసలందుకొంది.

**2.3.1.24. నరసింహం, కె.ఎస్.వి.**:

కె.ఎస్.వి. నరసింహారావు చిత్తూరు జిల్లా కురబలకోట గ్రామంలో 29.07.1952న జన్మించారు. ఈయన తల్లిదండ్రులు వెంకటసుబ్బయ్య, వెంకటస్వామి. కె.ఎస్వీ రచనా వ్యాసంగంలో కవితలు, కథలు, శతకాలు, నవలలు పేర్కొనదగినవి. ఈయన రచించిన కవితలలో 'రాత్రి', 'దీర్ఘకవిత' అనేవి పేర్కొనదగినవి. కె.యస్.వి. నరసింహం రచనలలో 'ఐరావతి' కథల సంపుటి ఉత్తమ కథల సంపుటి. ఈయన రాసిన నవల 'పంచపాత్ర' భారతిలో సీరియల్‌గా ముద్రింపబడింది. స్ట్రీమ్ ఆఫ్ కాన్షియస్ పద్ధతిలో రాసిన 'రెండూ ఒక్కటే', 'కీ', 'గన్‌పాయింట్', 'టార్గెట్', 'దాదా' వీరి రచనలు.

**2.3.1.25. నరసింహులు గుప్త, ఓలేటి**:

మదనపల్లెకు చెందిన కథకులు వీరు. వీరి 'పొదుపు కథ' కథ 06.07.1960 నాటి ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురితమైంది. ఇదే కథ మదనపల్లె రచయితల సంఘం 'కథా గుచ్ఛం'లోనూ ప్రచురితమైంది.

### 2.3.1.26. నరేంద్ర, మధురాంతకం:

డా॥ మధురాంతకం నరేంద్ర చిత్తూరు జిల్లా, చంద్రగిరి తాలూకా, పాకాల మండలంలోని దామల్ చెరువులో 16.07.1957న జన్మించారు. ఈయన తల్లి శ్రీమతి నాగభూషణమ్మ, తండ్రి శ్రీ మధురాంతకం రాజారాం. ఈయన రచించిన కథా సంపుటాల్లో 'కుంభమేళా', 'అస్తిత్వానికి అటు ఇటు', 'ప్రహేళిక', 'వెదురుపువ్వు' పేర్కొనదగినవి. నవలల్లో 'ఇరుకు గదులు', 'సహగమనం' అనేవి ఉన్నాయి.

'కుంభమేళా' (జూన్, 1999) కథాసంపుటిలో – మిత్ర (అముద్రితం), కాకులు–గ్రద్దలు (1998, విపుల మాసపత్రిక), మృగతృష్ణ (నవంబరు 1988, స్వాతి మాసపత్రిక), అత్యాచారం (26.07.1991, ఆంధ్రజ్యోతి వారపత్రిక), నాలుగు కాళ్ల మండపం (6–20 ఏప్రిల్ 1993, ఇండియా టుడే), నిత్యమూ... నిరంతరమూ (3-9 నవంబర్ 1993, ఆంధ్రప్రభ వారపత్రిక), జాతరలో వేషధారి (సెప్టెంబర్ 1993, ఆహ్వానం మాసపత్రిక), గమనం (6–21 డిసెంబర్, 1994), నిరంతర ద్వయం (డిసెంబర్ 1994, రచన మాసపత్రిక), కుంభమేళా (మే 1996, వినూత్న కథ), చోటు (ఆగస్టు 1996, ఆంధ్రజ్యోతి వారపత్రిక), గమ్యం (1–8 సెప్టెంబర్ 1997, ఆంధ్రప్రభ వారపత్రిక), యుగసంధి (22–30 జనవరి 1998, ఆంధ్రజ్యోతి వారపత్రిక) కథలున్నాయి.

'అస్తిత్వానికి అటూ యిటూ' (జనవరి 2005) – 1947 సంతోషాబాద్ పాసింజెరు (నవంబర్ 1998, రచన మాసపత్రిక), పురోహిత పరిషత్ (13.09.1999, ఆంధ్రప్రభ వారపత్రిక), ముక్కుపుల్ల (2000 ఇండియా టుడే వార్షిక సంచిక), వొక యింద్రధనస్సు విరిసే ముందు (19.06.2001, ఇండియా టుడే), అస్తిత్వానికి అటూ యిటూ (సెప్టెంబర్ 2001, విపుల మాసపత్రిక), మూగబోయిన పాట (31.12.2002, ఇండియా టుడే), మహిమ (2002, ఇండియా టుడే వార్షిక సంచిక), డోలనం (నవబంరు 2002, పత్రిక మాసపత్రిక దీపావళి సంచిక), నిన్నటికీ రేపటికీ మధ్య (24.06.2003, ఇండియా టుడే) కథలున్నాయి.

'ప్రహేళిక' కథాసంకలనంలో – నమ్మకం (12.03.2008, నవ్య వీక్లీ), ప్రత్యర్థి (జనవరి 2010, విపుల), ప్రహేళిక (26.12.2006, నవ్య వీక్లీ), అబద్ధం (ఏప్రిల్ 2009, చినుకు మాసపత్రిక), నిషా (జనవరి 2006, అరుణతార), మూలకారణం (10.06.2009, నవ్య వారపత్రిక), మేరా గావ్ కో జానా (జూలై 2009, చినుకు మాసపత్రిక), న్యాయం (2009, నవ్య దీపావళి సంచిక), చిత్రలేఖ (మార్చి 2010, పాలపిట్ట మాసపత్రిక), హింసరచన (డిసెంబర్

2005, సాహిత్యనేత్రం), ప్రార్థన (31.01.2010, ఆదివారం వార్త), దొంగతనం (05.07.2009, ఆదివారం ఆంధ్రజ్యోతి) కథలున్నాయి.

'వెదురు పువ్వు' కథాసంకలనంలో – రేపటి చరిత్ర, యుద్ధకాండ, గాలిపాట, ఒకపాట రెండు రాగాలు, చతురస్రం, మళ్ళీ ఎప్పుడో – మళ్ళీ ఎక్కడో, పరమపద సోపానం, అమ్మ! అంటే ఏమిటి మమ్మీ, వెదురుపువ్వు కథలు ఉన్నాయి.

2.3.1.27. **పాపన్న గుప్త**

ఈయన రామలక్ష్మమ్మ, శ్రీ కృష్ణయ్య దంపతలకు 1905 లో మదనపల్లిలో జన్మించాడు. చిన్నతనం నుండే విద్యపట్ల శ్రద్ధ వహించేవాడు. ఈయన 1927 సాధన పత్రికకు శారద, హైమావతి అనే కథలు రాశారు. భానుమతి అనే పేరుతో నవలకూడా రాశారు.

2.3.1.28. **పూతలపట్టు శ్రీరాముల రెడ్డి**

ఈయన 1892 లో పూతలపట్టులో జన్మించాడు. తండ్రి ద్వారా హరికథ నేర్చుకున్నాడు. ఆ తర్వాత తమిళంలోని కావ్యాలను తెలుగులోకి అనువాదం చేశాడు. అలాగే ఒక ఆదిమాంధ్ర భక్తుని జీవిత చరిత్ర(1928) అనే కథను రాసినట్లు భారత కథానిధి ద్వారా తెలుస్తుంది.

**2.3.1.29. ప్రభాకరరెడ్డి, నక్కల**:

చిత్తూరు జిల్లా వెంగంపల్లిలో జన్మించిన వీరు జిల్లా రచయితల సంఘం కార్యదర్శిగా కూడా పనిచేశారు. విద్యార్థి నాయకునిగా నిరుద్యోగంపై ఉద్యమాలు నిర్వహించారు. వివిధ సామాజిక సమస్యలపై పలు వ్యాసాలు, కథలు రాశారు. తెలుగు భాష పరిరక్షణ కోసం నిరాహార దీక్షలు, పాదయాత్రలు చేశారు. చైతన్యం, స్ఫూర్తి, నాయకుడి కథ వంటి కథలు రాశారు. 'రాలని పూవు' నవల వీరికి పేరు తెచ్చింది.

**2.3.1.30. బాలకృష్ణారెడ్డి, కట్టమంచి**:

కట్టమంచి బాలకృష్ణారెడ్డి చిత్తూరులో 07.08.1939న జన్మించారు. ఈయన తల్లిదండ్రులు పున్నమ్మ, మునస్వామిరెడ్డిలు. ఈయనకు తెలుగు పట్ల, తెలుగు సాహిత్యం పట్ల ఉన్న అభిమానంతో అముద్రిత వ్యాసాలు, కథలు రాశారు. వాటిలో 'యూరప్ జ్ఞాపకకాలు', 'మధురమైన మామిడి' లాంటి వ్యాసాలు పేర్కొనదగినవి. ఈయన రాసిన కథలలో 'చిత్తూరు చిన్నోడు', 'మల్లేసు' అనే కథలు పేర్కొనదగినవి.

**2.3.1.31. బాలరాజు, కె.యం.**:

కె.యం. బాలరాజు చిత్తూరు జిల్లా, కుప్పం తాలూకా రాళ్ళబూదుగూరు గ్రామంలో 01.10.1958న జన్మించారు. ఈయన తల్లిదండ్రులు రుక్మిణమ్మ, మునెప్పలు. ఈయన రచించిన కవితలలో 'స్వేచ్ఛ', 'అఆఇఈ', 'కార్గిల్', 'ఎకె 47' అనేవి పేర్కొనదగినవి. ఈయన రాసిన కథల్లో 'పూదండ', 'నందీశ్వరం' అనేవి పేర్కొనదగినవి. ఈయన రచించిన వ్యాసాలలో 'శ్రీనివాస రామానుజం', 'సంపంగి', 'తెలుగుగంగ', 'మారింది యువతరం' అనేవి పేర్కొనదగినవి. ఈయన రాసిన శతకాలలో 'కాణిపాకం', 'అర్ధగిరి సంజీవరాయుడు', 'శివగంగ' అనేవి పేర్కొనదగినవి. ఈయన రచించిన నాటికల్లో 'కార్టూన్ నాటిక', 'ఎయిడ్స్ నాటిక' అనేక రేడియో నాటికలు పేర్కొనదగినవి.

**2.3.1.32. బాలసుబ్రహ్మణ్యం పిళ్ళై, కరణం**:

పూతలపట్టు మండలం, తలుపుల పల్లె గ్రామంలో 01.02.1936లో వీరు జన్మించారు. వీరి తల్లిదండ్రులు కుమారస్వామి పిళ్ళై, కృష్ణవేణి. వీరు మూడు కథలు రాశారు. 'గుండె ఊసులాడింది' కథ విపుల మాసపత్రికలో, 'ఆ నవ్వే' కథ స్వాతి పత్రికలో ప్రచురితమైంది. 2006 'ఆటా' కథల పోటీలో వీరు రచించిన 'జింకపిల్ల' కథ బహుమతి సాధించింది. ఈ కథ మదనపల్లె రచయితల సంఘం 'కథాగుచ్ఛం'లో చోటు చేసుకుంది. వీరి పౌరాణిక నవల 'చంఢాలుడు' పేరు తెచ్చింది.

**2.3.1.33. బాలాజీ, జిల్లెల:**

పాతికేళ్ల సాహితీ ప్రస్థానంలో వందకు పైగా కథలు, యాభైకి పైగా కవితలు, అయిదు అనువాద నవలలు రాశారు. కొన్ని కథలు తిరుపతి ప్రసార భారతి నుండి ప్రసారమయ్యాయి. ఆధారం, శత్రుసంహారం, నలుగురిలో ఒకడు, అమ్మ డైరీ, సజీవం, కొలువు, సిక్కెంటిక తదితర కథలకు వివిధ సంస్థలు, వారపత్రికల నుండి బహుమతులు అందుకున్నారు. తమిళ భాషపై పట్టు ఉన్నందున అనువాదాలు చేస్తున్నారు. జ్ఞానపీఠ పురస్కార గ్రహీత జయకాంతన్‌గారి రెండు నవలలను తెలుగువారికి 'కల్యాణి వెడ్స్ దివాకర్', 'అనుబంధాలు' పేరిట అందించాడు.

**2.3.1.34. బాలాజీ, పలమనేరు**:

కథ, కవిత, వ్యాసం, నవల ఇలా అన్ని సాహిత్య ప్రక్రియల్లోనూ అభినివేశం ఉన్న సాహిత్యకారుడు బాలాజీ. యాభై కథలు, వంద కవితలు, ఇరవై అయిదు వ్యాసాలు, మూడు నవలలు రాశారు. ఏనుగుల రాజ్యం, శూన్య స్వరాలు, నేల నవ్వింది వీరి నవలలు. విపుల కథల పోటీలో వీరి 'జాడ' కథకు బహుమతి లభించింది.

### 2.3.1.35. భాస్కరనాయుడు మన్నవ:

డాక్టర్ మన్నవ భాస్కరనాయుడు చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలంలోని బందార్లపల్లి గ్రామంలో 10.09.1936న జన్మించారు. ఈయన తల్లిదండ్రులు మంగమ్మ, సీతారామనాయుడు. ఈయన రచించిన కథలలో 'అరిటాకు', 'అమ్మ', 'న్యాయం', 'పరివర్తన', 'ఈరేడు లోకాలు', అనేవి పేర్కొనదగినవి. ఈయన శతకాలలో 'ముత్యాల సరం' అనేది పేర్కొనదగినవి. ఈయన రచించిన నవలల్లో 'జ్ఞాన నేత్రాలు', 'తరాలు–అంతరాలు', 'చెక్‌పోస్ట్' అనేవి పేర్కొనదగినవి.

### 2.3.1.36. మహేంద్ర, మధురాంతకం:

చిత్తూరు జిల్లా పాకాల మండలంలోని దామల్ చెరువు గ్రామంలో మధురాంతకం మహేంద్ర 16.07.1959న జన్మించాడు. ఈయన తల్లిదండ్రులు శ్రీమతి నాగభూషణమ్మ, శ్రీ మధురాంతకం రాజారాంలు. ఈయన ప్రాథమిక, హైస్కూల్ విద్యాభ్యాసం దామల్‌చెరువు ప్రభుత్వ పాఠశాలలో కొనసాగింది. ఉన్నత విద్య కోసం తిరుపతి యస్.వి. జూనియర్ కళాశాలలో బై.పి.సి. ఆర్ట్స్ కళాశాలలో బి.యస్సీ పూర్తి చేశాడు. ఆ తరువాత ఎమ్మెస్సీ ఫిజిక్స్ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పూర్తి చేశాడు. ఈయన శ్రీ వేంకటేశ్వర గ్రామీణ బ్యాంకులో ఉద్యోగరీత్యా మేనేజర్‌గా స్థిరపడినాడు.

### 2.3.1.37. మురళి, మేర్లపాక:

రేణిగుంట మండలం వెదుళ్ళ చెరువు గ్రామంలో 2 జూలై, 1957లో జన్మించారు మేర్లపాక మురళి. వీరి తండ్రి నారాయణస్వామి, తల్లి రామలక్ష్మమ్మ. మురళి మొదటి కథ 'తెల్ల కిరణం' ఆంధ్రజ్యోతి వీక్లీ ప్రచురితమైంది. ఇప్పటివరకు పది కథలు, 13 నవలలు వీరు రాశారు. వీరి నవల 'రెప్పల్లేని రాత్రి' జ్యోతి మాసపత్రికలో నవలా అనుబంధంగా వచ్చింది. రారా మా ఇంటిదాకా, శృంగారపురం ఒక కిలోమీటరు, చెక్, నీ మీద మనసాయరా, కలగంటినే చెలి, అనాథ మహిళా సదన్, పగలే వెన్నెల, వేళకాని వేళ, చీకటికి అవతల, అతడు ఆమెను జయించాడు, మా వూరి అమ్మాయి ప్రేమ కథ, క్యాంపస్ వంటి రచనలు వెలువడ్డాయి.

ఈయనకు చిన్నప్పటి నుండి కథలు చదవడం, బొమ్మలు వేయడం అలవాటు. వీరి కథాసంపుటి 'కనిపించని కోయిల'. ఇందులో – కనిపించని కోయిల (డిసెంబర్ 1979, భారతి మాసపత్రిక), జర్రె (21.01.1982, ఆంధ్రజ్యోతి వారపత్రిక), అతడి పేరు మనిషి (14.01.1983, ఆంధ్రపత్రిక వారపత్రిక), ఒక పగటి వేళ యిరానీ హోటల్లో (25.11.1983, ఆంధ్రజ్యోతి వారపత్రిక), గౌళి (విజయ మాసపత్రిక), హోగినేకల్ (18.03.1987, ఆంధ్రప్రభ వారపత్రిక),

పాడి ఆవు (08.04.1987, ఆంధ్రప్రభ వారపత్రిక), ప్రతిజ్ఞ (1987, ఉదయం వీక్లీ), కుక్క చావు (17.08.1988, ఆంధ్రప్రభ వారపత్రిక), ఈత (27.09.1991, ఆంధ్రజ్యోతి వారపత్రిక), ముసలమ్మ మరణం (25.07.1993, ఆంధ్రప్రభ వారపత్రిక), ఇంధనం (18–24 ఆగస్టు, 1993 ఆంధ్రప్రభ వారపత్రిక), వ్రతం (21 మే – జూన్ 1995, ఇండియా టుడే) కథలు రాశారు. ఈయన రాసిన నవల నేషనల్ బుక్ ట్రస్ట్ వారిచే అన్ని భారతీయ భాషల్లోకి అనువాదం చేయబడుతోంది.

మహేంద్ర కవి, చిత్రకారుడు, నవలాకారుడు, అంతకు మించి మంచి కథకుడు. అతను రాసిన 'స్వర్ణసీమకు స్వాగతం' నవల నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా వారిచే అన్ని భారతీయ భాషల్లోకి అనువాదం చేయబడుతోంది. వారి కథలకు వాళ్లే చిత్రాలు వేసుకుని ప్రచురించేవాళ్లు అరుదుగా ఉంటారు. అలాంటివారిలో మహేంద్ర కూడా ఒకడు. తనదయిన సొంత గొంతుకతో దేన్నయినా సరే, హృద్యంగా చెప్పగల నేర్పు, కూర్పు, ఎన్ని తెలిసినా రచనకు తగినంతగానే విషయ పరిజ్ఞానాన్ని వాడుకునే ఓర్పు కలిగిన మహేంద్ర రాసిన కథలు కేవలం పదునాల్గే. అవిశ్రాంత కృషీవలుడై, సడలని చిరదీక్షా తపస్సమీక్షణలో ఎట్టకేలకు తాననుకున్న స్వప్నాన్ని సాకారం చేసుకుని జూన్ 11–1998లో ఈ లోకం వదిలి వెళ్లిపోయాడు. నిర్భాగ్యులయిన రైతులు, రైతు కూలీలు, జీతగాళ్లు ఆధునిక యుగంలో రోజురోజుకీ దిగజారిపోతున్న జీవన ప్రమాణాలకు గురై విగత జీవులుగా మిగిలిపోతున్న దృశ్యాలు మహేంద్ర కథలు.

**2.3.1.38. మోహన్, మేడసాని**:

డాక్టర్ మేడసాని మోహన్ చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలంలోని నడింపల్లె గ్రామంలో 19.04.1955న జన్మించారు. ఈయన తల్లిదండ్రులు లక్ష్మమ్మ, అయ్యన్న నాయుడు. ఈయన రచనలలో 'అన్నమయ్య భావుకత', పెద్ద తిరుమలాచార్యుని 'శృంగార దండకం' అనేవి పేర్కొనదగినవి. ఇవి అన్నమాచార్య ప్రాజెక్ట్ పబ్లికేషన్స్‌లో, తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆర్థిక సహాయంతో వెలువడ్డాయి. ఈయన పద్య రచనలలో 'గీత పద్మము', 'శ్రీ వేంకటాచల మహాత్మ్యం', 'పురుషోత్తమ చక్రవర్తి' అనేవి పేర్కొనదగినవి. ఈయన రాసిన కథలలో 'తాళ్లపాక భాగవతం', 'ముద్దు పలుకు' అనేవి పేర్కొనదగినవి.

**2.3.1.39. రమణ, కె.ఎస్.**:

కె.యస్. రమణ (చిత్తూరు) కొండరాజు కాల్వ గ్రామంలో 07.10.1956న జన్మించారు. తల్లి శ్రీవల్లీదేవి, తండ్రి కె. సభా. 1980లో తొలి కథానిక 'మచ్చ' రాశారు. వీరి కథలు –

మలుపులు, నథింగ్, చివరి పేజీ, ది రేప్, బతుకు నీడలు, ఆకులు రాలిన కొమ్మలు, జీవితాంతం, మచ్చ, వో గులాబీ ముళ్ల రోజు, బోధి వృక్షం, చీకటి వల, త్రిశంకు స్వర్గం, నైజం, ఫీనిక్స్, ప్లాటిపస్, బంధం మొదలైన కథలు రాశారు.

**2.3.1.40. రవిచంద్రన్, కంపల్లె:**

కంపల్లె రవిచంద్రన్ చిత్తూరు జిల్లా పుంగనూరులో 19.03.1979న జన్మించారు. ఈయన తల్లిదండ్రులు గిరిజమ్మ, శివరామయ్యలు. ఈయన రాసిన తొలి కథ 'సారా కావాలి'. ఇది 1993 ఆంధ్రజ్యోతిలో అచ్చయ్యింది. ఆ తరువాత రాసిన కథల్లో 'కాలం కార్చిన కన్నీరు', 'ముగ్ధ', 'చీకటి వెలుగు' వంటి కథలు పేర్కొనదగినవి.

**2.3.1.41. రవినాయుడు, వుజ్జని:**

రవినాయుడు చిత్తూరు జిల్లా తిరుపతిలో 01.12.1967న జన్మించారు. ఈయన తల్లిదండ్రులు యశోద, దొరస్వామి నాయుడులు. ఈయన రచించిన కథలలో 'ఆడది', 'ఆసుపత్రి', 'ఎయిడ్స్', 'అక్షర తపస్మాన్' అనే కథలు పేర్కొనదగినవి. ఈయన రాసిన వ్యాసాలలో 'కలలపై నేటి పరిస్థితి', 'కళాకారుడు–జీవనగతి' (నాడు–నేడు) వివిధ పత్రికలలో ప్రచురితమైనాయి. ఈయన రాసిన నాటికలలో 'ఒక గీతం', 'ఓ అమ్మాయి కథ', 'ఓ మహిళా మేలుకో', 'ఆశ్చర్యం', 'కలలు' అనే నాటికలు అనేక చోట్ల ప్రదర్శింపబడినవి.

**2.3.1.42. రాజగోపాలనాయుడు, పాటూరి:**

పాటూరి రాజగోపాలనాయుడు చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం, దిగువమాఘం గ్రామంలో 05.04.1920న జన్మించాడు. ఈయన తల్లిదండ్రులు పాటూరి లక్ష్మమ్మ, శ్రీనివాసులు నాయుడులు. ఈయన విద్యాభ్యాసం దిగువమాఘం ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో జరిగింది. 1935లో సెకండరీ విద్య జిల్లా బోర్డ్ హైస్కూల్ చిత్తూరులో జరిగింది. 1940లో ఉన్నత విద్య ప్రభుత్వ కళాశాల అనంతపురంలో బి.ఏ. డిగ్రీ పొందాడు.

ఈయనకు 1942లో కొండ్రాజు కాల్వ శీనయ్య నాయుడుగారి కుమార్తె అమరావతమ్మతో వివాహం జరిగింది. వివాహానంతరం షోలింగరులో ఎలిమెంటరీ స్కూల్ టీచర్‌గా ఉద్యోగం, తర్వాత ఉత్తర బ్రాహ్మణపల్లెలోనూ, దిగువమాఘం ఎలిమెంటరీ స్కూల్ ప్రారంభం నుండి పనిచేశాడు. ఈయన టీచరుగా పనిచేస్తూ సమాజంలోని ప్రజల కోసం, రైతాంగ శ్రేయస్సు కోసం తీరుబడి లేకుండా విద్య, సంఘసేవా కార్యక్రమాల్లో పాల్గొన్నాడు. సాహితీ సమితుల స్థాపన,

నాటకాల ప్రదర్శన, రాజకీయ ప్రవేశాలు (కాంగ్రెసు పార్టీ తరపున) లాంటివి కూడా ఈయన చేశాడు.

ఈయన రచనల్లో గేయాలు, కథలు, నవలలు, నాటకాలు, వ్యాసాలు ఉన్నాయి. అంతేగాక ఈయన అనువాదం, పరిశోధనలాంటి సాహిత్య ప్రక్రియల్లోను రచనలు చేశాడు. ఈయన రచనల్లో 'సారా సీసా', 'భగ్న హృదయం', 'పొరబాటు', 'రాణాప్రతాప్', 'కలశజలాలు' పేర్కొనదగిన నాటకాలు, నాటికలు; పిల్లల కోసం 'త్యాగభూమి', 'భారత విజయం', 'వెన్నెల వెలుగులు' లాంటి కథల పుస్తకాలు వ్రాశాడు. వీరు వ్రాసిన 'రాధేయుడు', 'భాగ్యనగరం' పాటలు, గేయ రచనలు లాంటివి పేర్కొనదగినవి. ఈయన వ్రాసిన నవలల్లో 'చంద్రగిరి దుర్గం', 'ఛత్రపతి శివాజి', 'దైవోపహతుడు దారా', 'బేజవ్వ', 'రామానుజుని ప్రతిజ్ఞ, 'గండికోట', 'మాతృమందిరం' లాంటి నవలలు పేర్కొనదగినవి. ఈయన రచనల్లో 'కృష్ణావతారం', 'మాతృమందిరం' లాంటి నవలలు పేర్కొనదగినవి. ఈయన రచనల్లో 'కృష్ణావతారం', భగవాన్ పరశురామ్', 'పృథ్వీ వల్లభుడు' అనేవి అనువాద రచనలు 1977లో 'నేతాజీ', 'తథాగతుడు', బుద్ధం శరణం గచ్ఛామి' నవలలు ఆంధ్రప్రదేశ్ అనే మాసపత్రికలో సీరియల్‌గా ప్రచురింపబడ్డాయి. ఈయన ఆంగ్లంలో The Trial, The Triumph అనే పేర్లతో మహాభారతం రచించాడు. ఈయన 1955లో రాజకీయాలలో ప్రవేశించి తవకాంపల్లి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచాడు. ఆ తరువాత కాంగ్రెస్‌లో చేరి 1977 నుంచి 1984 వరకు పార్లమెంటు సభ్యుడుగా ఉన్నాడు. 1980లో 'రాయలసీమ సేవా సమితి'ని స్థాపించాడు. 1984లో చిత్తూరు జిల్లా రచయితల సహకార ప్రచురణ సంఘాన్ని ఏర్పాటు చేసి దాదాపు 16 గ్రంథాలు ప్రచురించాడు. అందులో విడుదల చేసిన పుస్తకాలలో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు పొందిన గ్రంథం ఆర్.యస్. సుదర్శనంగారి సాహిత్య వ్యాసాల సంపుటి 'సాహిత్యము–సమాజము'. ఈయన దాదాపు 60 యేళ్ళు సాహిత్య, రాజకీయ, సాంస్కృతిక, వైజ్ఞానిక కృషి చేశాడు. ఈయన 21.10.1997న చనిపోయాడు.

### 2.3.1.43. రాజారాం, మధురాంతకం:

డా॥ మధురాంతకం రాజారాం చిత్తూరు జిల్లా, చంద్రగిరి తాలూకా, పాకాల మండలంలోని దామల చెరువుకు దగ్గరలో, మొగరాల సమీపంలో ఉన్న రమణయ్యగారిపల్లెలో 05.10.1930న జన్మించాడు. ఈయన తల్లిదండ్రులు శ్రీమతి ఆదిలక్ష్మమ్మ, శ్రీ విజయరంగ పిళ్ళైలు. ఈయన ప్రాథమిక విద్య స్వగ్రామమైన రమణయ్యగారిపల్లెలో జరిగింది. ఆ తరువాత హైస్కూల్ చదువులకు చిత్తూరులో 1946లో ఎస్.ఎస్.ఎల్.సి. పూర్తి చేశాడు. 1950లో సెకండరీ గ్రేడ్ టీచర్ ట్రైనింగ్

పూర్తిచేసి 1952లో ప్రధాన ఉపాధ్యాయుడుగా మొగరాలలో ఉద్యోగ జీవితం ప్రారంభమయింది. తరువాత 1988లో ఉపాధ్యాయ వృత్తి నుంచి పదవీ విరమణ పొందాడు. రాజారాం రచనలకు వాళ్ళ నాన్న ప్రేరణే ముఖ్యకారణం. ఈయన తండ్రిగారి ప్రోత్సాహంతోనే చిన్ననాటి నుండి నవలలు, పత్రికలు చదివి తాను కూడా ఎందుకు రాయకూడదు అని ప్రశ్నించుకునేవాడు. ఈయన 1949లో కార్డు కథలో రచన ప్రారంభమయింది.

ఈయన 20 ఏళ్ల వయస్సులోనే 'వీరోచిత వర్తకం' అనే కథను రాశాడు. ఆ కథ ఆంధ్రపత్రికలో అచ్చయింది. ఈయన తన ఉపాధ్యాయ వృత్తిలో ఎదురైన అనుభవాలు, ఏదైన ఒక ప్రత్యేకతతో ఆకర్షించిన ప్రతి వ్యక్తిని రచనల్లో పాత్రలుగా తీసికొని రచనలు చేయడం వీరి అభిరుచి. ఈయన గేయాలు, నాటకాలు, కథలు, నవలలు, వ్యాసాలు, పీఠికలు, విమర్శలు, అనువాదాలు పేర్కొనదగిన రచనలు.

ఈయన తొలి కథాసంపుటం వర్షించిన మేఘం (1961), ప్రాణదాత (1962), తాను వెలిగించిన దీపాలు (1963), పునర్నవం (1968), కల్యాణికింకణి (1968), కమ్మ తెమ్మెర (1968), వక్రగతులు (1968), వగపేటికి (1977), వినోద ప్రదర్శనం (1978), రేపటి ప్రపంచం (1975), వనభోజనం, గోదా గ్రంథమాల వారు ప్రచురించిన మధురాంతంకం కథలు (1969) కథాసంపుటాలుగా వెలువడ్డాయి. 1989 తర్వాత జీవితానికి నిర్వచనం (1995), పాఠశాల (1993), హాలికులు కుశలమా (1994), కూనలమ్మ కోన (1995), విశాలాంధ్ర వారు ప్రచురించిన 'మధురాంతకం రాజారం కథలు' రెండు సంపుటాలు మొదటి సంపుటం 1991లో, రెండవ సంపుటం 1994లో వెలువడ్డాయి. దాదాపుగా మూడు వందల కథలు రచించారు.

సంఘజీవి (జూన్ 1958, ఆంధ్రపత్రిక), అక్కయ్య అంతరంగం (20.01.1961, ఆంధ్రపత్రిక), సుడిగుండం (ఫిబ్రవరి 1960, జయంతి), ఉన్నదీ... కోరుకున్నది (1961, నవ కథావళి), వైరాగ్యంతో సరాగం (13.09.1961, ఆంధ్రపత్రిక), సబల (29.12.1961, ఆంధ్రపత్రిక), ప్రజాపతి (జూలై 1964, భారతి), దివ్యౌషధం (డిసెంబర్ 1964, భారతి), అంగరక్షకుడు (డిసెంబర్ 1968, ఆంధ్రపత్రిక), కృతజ్ఞుణ్ణి (1970, అనామిక), అనామకుడు (ఫిబ్రవరి 1971, భారతి), బంగారు పొయ్యి (జూన్ 1973, ఆంధ్రపత్రిక), అంతరాలు – ఆంతర్యాలు (28.07.1974, ఆంధ్రజ్యోతి వారపత్రిక), కామదహనం (సెప్టెంబర్ 1975, వాణి), ఎక్కవలసిన రైలు (సెప్టెంబర్ 1975, వాణి), మసి మరక (నవంబర్ 1975, ఆంధ్రజ్యోతి వీక్లీ), కాలం తెచ్చే మార్పు (నవంబర్ 1978, ప్రభ), భగవంతుడి వారసులు (నవంబర్ 1979, జ్యోతి),

పులిపైన స్వారీ (1985, ఆంధ్రభూమి మాసపత్రిక), ఆకస్మిక తనిఖీ (1989, ఆదివారం ఆంధ్రజ్యోతి), ఆగని వేగం (21.07.1996, ఆదివారం ఆంధ్రజ్యోతి), మా బొంబాయి ప్రయాణం (27.06.1997, ఆంధ్రజ్యోతి వీక్లీ), అరచేతిలో గ్లోబు (30.06.1998, ఇండియా టుడే), నిరంతర ప్రయాణీకుడు (14.08.1998, ఆంధ్రజ్యోతి వీక్లీ), అడిగి వచ్చిన వరం (1990, ఇండియా టుడే), అనాది బాధ (సాహిత్యనేత్రం), అర్హత (09.07.1989 ఆదివారం, ఈనాడు), ఆత్మజ్ఞానం (1990 ఆంధ్రజ్యోతి వీక్లీ), ఇంతే సంగతులు (27.01.1993, ఆదర్శిని), ఉత్తర్వు (ఆగస్టు 1993, ఆహ్వానం), ఓటు కథ (1993, అంజలి వీక్లి), కఠోర సత్యం (1990, ఆంధ్రజ్యోతి దీపావళి సంచిక), కథలు – కాకరకాయలు (1995, ఇండియా టుడే సాహిత్య సంచిక), కనిపించని కోయిల (01.07.1997), కూతురు కాపురం (19.04.1999, ఆంధ్రప్రభ వీక్లి), గణనీయులు (1991, ఆంధ్రప్రభ వీక్లీ), గాలివీడు నుంచి న్యూయార్క్ దాకా (జనవరి 1998, ఆంధ్రప్రభ), గిత్తల బేరం (1997, ఆంధ్రజ్యోతి), చేసిన ధర్మం (1990, ఆంధ్రజ్యోతి), జగమేలే పరమాత్మా ఎవరితో మొరలిడుదు (1992, ఇండియా టుడే), జీవన శిల్పం (1992, ఆంధ్రప్రభ వీక్లీ), త్రైలోకం మంగళం కురు (1998, స్వాతి), దోహదం (01.11.1998, ఆదివారం ఈనాడు).

ఈ కథలతో పాటూ: ధర్మయ్య కల (1990, సోవియట్ భూమి), నేను కోరుకునే మరుజన్మ (ఆగస్టు 1998, ఆంధ్రప్రభ మాసపత్రిక), పంజాబు ఆంధ్ర గుజరాత మరాఠా ద్రావిడ ఉత్కళ వంగ (1993 ఆంధ్రజ్యోతి దీపావళి సంచిక), పుత్రోత్సాహం (1994, చదువు కథలు), పేదరాశి పెద్దమ్మ (1995, ఆంధ్రప్రభ), మగవాడి ట్రంపు చీటీ (09.05.1993, ఆదివారం ఈనాడు), మాయ లేడి (1991, రచన), మిస్ ఎమరాల్డ్ ఫ్రమ్ ఫ్రాన్స్ (06.01.1996, ఇండియా టుడే), ముసుగు నాగమ్మ మహిడీ (1991, రచన), మెలిక (1994, స్వాతి), యక్షప్రశ్న (1991, ఉదయం), యాత్రానందం (1991, ఆంధ్రప్రభ వీక్లీ), యుగారంభం (1996, ఆంధ్రప్రభ), రాతిలో తేమ (1993, ఆంధ్ర వారపత్రిక), రాయలసీమ గబ్బిలం (ఏప్రిల్ 1996, సీమ సాహితి), వింత ప్రపంచం (1992, ఈనాడు), వాఘిరా (1996, ఇండియా టుడే), శబ్ద సందేశం (1994, ఆంధ్రప్రభ వీక్లీ), సర్వమంగళ (ఆంధ్రజ్యోతి వీక్లీ), స్వేచ్ఛ కోసం (1994, ఇండియా టుడే), స్నేహముద్ర (1991, ఆంధ్రప్రభ వీక్లీ), అవశేషం, కారణభూతుడు, మరీచిక, మయసభ, కుంపటిలో కుసుమం, నాదైన అనుభూతి నాదిగాన, వక్రగతులు, వగపేటికి చల్ల చిందినన్, దుష్టసమాసం, జారుడు మెట్లు, జీవన్ముక్తుడు, శబ్దసందేశం, సన్మాగం, భాగ్యవిధాతలు, నిరంతర

ద్వయం, దారి తోడు, ఇక్కడ మేమంతా క్షామం, ఉత్తర్వు, మెత్తని పులి, బ్రతక నేర్చిన మనిషి, జీవితానికి నిర్వచనం, జగన్నాటకం, స్వేచ్ఛ కోసం, సంక్రాంతి శంఖం, పేదరాసి పెద్దమ్మ, గాలితో పోరాటం, మిస్ మరీచిక, ఆత్మజ్ఞానం, నాకు నేనే – నీకు నీవే, ఇంటా బయటా, సద్గతి, చీమలు పెట్టిన పుట్టలు, చరమాంకం, మమకారం, ప్రాప్తి, బంగారు పంజరం, శ్రీపాద రేణువు, వెలుగు సముద్రంలో చీకటి దీవి, ఆడవాళ్ల అంతరంగం, రోడ్డు మీది మనిషి, ఆశ్రయం, రాణి సాహేబా రంగయ్యమ్మారావు, నేలా నింగి, పిచ్చి వెంకట్రావు, మిథ్య, మూడో వ్యక్తి, అద్వైతం, ఆశయసిద్ధి, వ్యాపకం, బందీ, పతిదేవుళ్లు – ఆడకూతుళ్లు, అర్హత, టీ కప్పులో కల్లోలం, భూమార్గం, ఉద్యోగం, భగవంతుడి జాబితా మొదలైన కథలు వీరు రాశారు. రాజారాం పిల్లల కోసం 'వనభోజనం', 'రేపటి ప్రపంచం', 'వినోద ప్రదర్శనం' కథలు రాశారు. ఈయన పాటలలో అందాల పాప గేయాలు, పిల్లల పాటలు పేర్కొనదగినవి.

ఈయన వ్రాసిన కవితలలో 'హేమంత సంక్రాంతి', 'మాఊరి మేరు', 'ఉగాది' మొదలైన కవితలు ఆంధ్రపత్రిక, భారతి వంటి పత్రికల్లో ప్రచురితమయ్యాయి. మధురాంతకం రాజారాం కథల్నే కాకుండా, కవితల్నే కాకుండా నవలలు కూడా వ్రాశాడు. ఆయన వ్రాసిన నవలల్లో 'చిన్న ప్రపంచం సిరివాడ', 'వర్షమివ్వని వేలుపు', 'కారణభూతుడు', 'త్రిశంకుడి స్వర్గం', 'అవశేషం' అనేవి పేర్కొనదగినవి. ఈయన హైస్కూల్ చదువులకు చిత్తూరులో ఉండిన రోజుల్లో తమిళభాష కూడా నేర్చుకున్నాడు. ఈయన తమిళం నుంచి తెలుగులోకి కథలు, నవలలు అనువదించాడు. తమిళంలోని 'చిత్తరప్పావై' నవలను 'చిత్రసుందరి' అన్న పేరుతో నవలగా అనువదించాడు. ఈ నవలకు 1984లో తంజావూరు విశ్వవిద్యాలయం ఇచ్చే నవలా అవార్డు ఈయనకు దక్కింది.

ఈయన వ్రాసిన నాటకాలలో 'ఆనాటి రాత్రి', 'ధర్మదీక్ష', 'జగన్నాటకం', 'మిస్ మనోరమ', 'హౌస్‌ఫుల్' మొదలైన నాటకాలు పేర్కొనదగినవి. ఇవి చాలా చోట్ల ప్రదర్శించబడ్డాయి. ఈయన వ్రాసిన వ్యాసాలలో మొట్టమొదటి వ్యాసం 'కథన రంగం', 'కథానిక తెలుగుదనం', 'తెలుగు కథ – పాత్ర చిత్రణ', 'తెలుగు కథా పరిణామం', 'తెలుగు కథ – వాస్తవికత', 'ఇతిహాసపు చీకటి కోణంలో తెలుగు కథ', 'తొలినాటి తెలుగు కథలు', 'కథాసాహిత్యంలో పోటీలు', 'కథకుడి అనుభవాలు', 'దేశీయత – వాస్తవికత' మొదలైన వ్యాసాలు పేర్కొనదగినవి. ఈయన చిత్తూరు జిల్లా రచయితల సంఘానికి అధ్యక్షుడుగా ఉన్నాడు. చిత్తూరు జిల్లా కళాపరిషత్తుకు కార్యదర్శిగాను, గంగాధరం సాహితీ కుటుంబానికి అధ్యక్షులుగాను, అధికార భాషా సంఘంలో సభ్యులుగా ఉండేవాడు. 'చిన్న ప్రపంచం – సిరివాడ' నవల రష్యన్ భాషలోకి తర్జుమా చేయబడింది. వీరు 1968లో ఆంధ్రప్రదేశ్

సాహిత్య అకాడమీ అవార్డు, తంజావూరు తమిళ విశ్వవిద్యాలయం అవార్డు, 1993లో కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి, 1994లో శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ గౌరవ డాక్టరేట్, 1996లో అప్పాజోస్యుల – విష్ణుభొట్ల ఫౌండేషన్ (అమెరికా) వారి ప్రతిభామూర్తి పురస్కారం అందుకున్నారు.

మధురాంతకం రాజారాం రచనలపైన వివిధ విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు కొనసాగాయి. ఈయన రచనలపైన వెలువడిన పి.హెచ్.డి. సిద్ధాంత గ్రంథం 'శ్రీ మధురాంతకం రాజారాం కథ పరిశీలన', 'మధురాంతకం కథల్లో జాతీయాలు – విశ్లేషణ' అనే ఎమ్.ఫిల్. సిద్ధాంత వ్యాసం లాంటివి వెలువడ్డాయి. ఈయనకు ఎస్.కె. యూనివర్శిటీ నుండి గౌరవ డాక్టరేట్ లభించింది. ఈయనకు 1967లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారి అవార్డు 'తాను వెలిగించిన దీపాలు' కథాసంపుటికి లభించింది. తరువాత 1990లో ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం వారు ఉత్తమ సాహితీ అవార్డును ప్రధానం చేశారు. ఈయన దామల చెరువులో 31.03.1999న పరమపదించారు.

### 2.3.1.44. రామకృష్ణ నాయుడు, కె:

కుంటముక్కల రామకృష్ణనాయుడు చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం, దిగువమాఘం గ్రామంలో 15.06.1935న జన్మించారు. ఈయన తల్లిదండ్రులు లక్ష్మమ్మ, వరదపిళ్లైలు. ఈయన ప్రాథమిక విద్యాభ్యాసం, హైస్కూల్ చదువులు అరగొండ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో పూర్తి చేశాడు. తరువాత ఇంటర్, డిగ్రీలు చిత్తూరు పి.వి.కె.యస్. డిగ్రీ కళాశాలలో పూర్తి చేశాడు. ఆ తరువాత ఎం.ఏ. తెలుగు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో తెలుగు అధ్యయన శాఖలో పూర్తి చేశాడు. ఈయన హిందీ ప్రవీణ పూర్తి చేసి హిందీ పండిట్‌గా పనిచేసి పదవీ విరమణ చేశాడు. కాణిపాకం లింగన్నకు చిన్నతనం నుంచి తెలుగు పద్యం పట్ల మక్కువ ఎక్కువ. ఈయనకు తెలుగులో అన్ని సాహిత్య ప్రక్రియల్లోనూ ప్రవేశం ఉంది. ఈయన రచనల్లో 'వెలుగు', 'పిలుపు', స్వేచ్ఛా గానం', 'నేను సూర్యుడైన వేళ', 'నీవు – నేను', 'నింగి నేల' లాంటి కవితా సంపుటాలు పేర్కొనదగినవి.

ఈయన వ్రాసిన కథలు 'రేపటి పౌరులు' అనే కథాసంపుటిగా వెలువడింది. ఈయన వ్రాసిన వ్యాసాలన్నీ 'వ్యాసదీపిక' అనే వ్యాస సంపుటిగా వెలువడింది. ఈయన వ్రాసిన శతకాలలో 'గాంధీ శతకము' కూడ పేర్కొనదగినదే. ఈయన బాలల కోసం ఐదు కథా సంపుటాలు వెలువరించాడు. ఈయన రచించిన నవలల్లో 'చిత్ర', 'చినబాబు', 'కొత్తమలుపు', 'అతడు గాంధీ', 'శాంతి చక్రం',

‘నా చెల్లెలు’, ‘కోటినదులు’ అనే నవలలు పేర్కొనదగినవి. ఈయన రాసిన ‘భారత్‌కి జై’ అనే నాటకం పేర్కొనదగింది. ఈయన సాహితీ కృషికి ప్రతిఫలంగా మెక్సా, ఎక్సరే, కుప్పం రెడ్డెమ్మ వంటి సాహితీ సంస్థలు ఈయన్ను ఘనంగా సన్మానించాయి. ఈయన చిత్తూరు జిల్లా రచయితల సంఘంలో సభ్యులుగా కొనసాగుతున్నారు. ఈయన ‘సాహితీక్షేత్రం’ అనే సాహిత్య సంస్థను స్థాపించారు.

**2.3.1.45. రామకృష్ణ, తుమ్మల**:

చిత్తూరు జిల్లా ఆవులపల్లెలో 12.10.1957లో జన్మించాడు. కర్నూలులో కథ సాహిత్యవికాసానికి పునాదులు వేసిన ఆదర్శ కథకులు తుమ్మల రామకృష్ణ. తన క్రమశిక్షణ, సమయ పాలన వల్ల ప్రస్తుతం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హైదరాబాదు విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా కొనసాగుతున్నారు. వీరి మొదటి కథ ‘ఓ సాయంత్రం’ మార్చి 1994, ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైంది. ‘మట్టిపొయ్యి’ అనే కథల సంపుటి, ‘పరిచయం’ అభిచందనం, అవగాహన, బహుముఖం అనే వ్యాససంపుటాలు వెలువరించారు. ‘మట్టిపొయ్యి’ కథాసంకలనంలో – ఓ సాయంత్రం (27.03.1994, ఆదివారం ఆంధ్రజ్యోతి), ఊరి మద్దిస్తం (03.07.1994, ఆదివారం ఆంధ్రప్రభ), అడపం (15.03.1995, ఆంధ్రప్రభ వీక్లీ), ఊబి (22.11.1995, ఆంధ్రప్రభ వీక్లీ), స్పెషల్ స్క్వాడ్ (సాహిత్య నేత్రం 9వ సంచిక, తెలుగుకథ, 1998), డాక్టర్ గుర్నాథం (జనవరి 1997, సీమసాహితి), రాలిన చింత (26.01.1997, ఆదివారం ఆంధ్రజ్యోతి), పరాభవం (20.07.1998, ఆదివారం ఆంధ్రప్రభ), రేగడిమిట్ట (24.03.2002, ఆదివారం ఆంధ్రభూమి), మహావిద్వాంసుడు (16.06.2002), మట్టిపొయ్యి (డిసెంబర్ 2003, హంద్రీ కథలు సంకలనం), తాజ్‌మహల్ కన్నీళ్లు (13.04.2004, ఆకాశవాణి, కర్నూలు). వీరి ‘పల్లె మంగలి కతలు’ కథాసంపుటిలో అడపం, అతడు బయలుదేరాడు (రాప్తాడు గోపాలకృష్ణ ), అడివోడు (శ్రీనివాసమూర్తి)అనే మూడు కథలున్నాయి. అలాగే తెల్లకాకులు, నల్లకోతులు అనే మరో మంచి కథలను రాశారు.

**2.3.1.46. రామాచార్యులు, శ్రీనివాసపురం**:

శ్రీనివాసపురం సోదరుల్లో ఒకరైన శ్రీనివాసపురం రామాచార్యులు చిత్తూరు జిల్లా పలమనేరు తాలూకా పెంగరకుంట గ్రామంలో 1935న జన్మించారు. ఈయన తల్లి శ్రీమతి ఆదిలక్ష్మమ్మ, తండ్రి శ్రీకృష్ణమాచార్యులు. రామాచార్యులు తన 15వ ఏటనే కథారచనలు ప్రారంభించారు. ఈయన రచనలు కొన్ని ‘రమ్యశ్రీ’ కలం పేరుతో సాగాయి. ఈయన రచనలు

ఆవేశపూరితమైనవిగా ఉంటాయి. ఈయన వందకు పైగా కథలు రాశారు. అవి భారతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభలలో ప్రచురించబడినాయి.

ఈయన రచనలలో 'కుమార రాముడు', 'తౌళవేశ్వరుడు', 'అమాత్యరత్నము', 'జ్ఞాతి కలహము' అనేవి పేర్కొనదగినవి. ఈయన రాసిన నవలల్లో 'ప్రణయ బంధము', 'మీరాబాయి', 'కన్నీటి కడలి' లాంటివి పేర్కొనదగినవి. రామాచార్యులు శ్రీనివాసపురం సోదరులలో ఐదవవాడు. ఈయన సోదరులతో తలపెట్టిన 'విజయనగర నహూమాలిక'లో 'జగన్మోహిని' వీరి మొదటి నవలగా పేర్కొనదగినది.

### 2.3.1.47. వీణావాణి, వీరపల్లె:

చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం, తలపులపల్లె గ్రామంలో జన్మించిన వి. ఆంజనేయులు నాయుడు కలం పేరు వీరపల్లె వీణావాణి. చిన్నతనంలోనే చనిపోయిన తన చెల్లెలు పేరునే తన కలం పేరుగా మార్చుకొని సాహిత్య రచన కొనసాగించాడు. కవిగా, కథకుడిగా, నాటకకర్తగా, కళాకారుడిగా పేరు తెచ్చుకున్నాడు. శ్రీ వేంకటేశ్వర విస్వవిద్యాలయం నుంచి పురాణం సీత 'ఇల్లాలి ముచ్చట్ల'పై ఎం.ఫిల్., కేశవరెడ్డి నవలలపై పిహెచ్.డి. చేసాడు. వీరి రచన 'అపరాజితుడు' నవల చతురలో ప్రచురితమైంది. 'రాకాసి కోన' విశాలాంధ్ర నవలల పోటీలో బహుమతి పొందింది. 1982లో 'అశ్రువు నా పేరు' కవితా సంపుటి ప్రకటించారు. యూనివర్శిటీ విద్యావిధానంపై 'దండకారుణ్యం' నవల, యానాదుల జీవన విధానంపై 'సర్పయాగం' నవల, 'పొలి' నవల, నంది అవార్డు అందుకున్న 'పృధ్వీ సూక్తం' నాటకం రాసి విమర్శకుల ప్రశంసలందుకున్నాడు. మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక స్థితిగతులపై 'మూలధారాసూత్రం' కథ వెలువరించారు. దీనికి సాహిత్యనేత్రం కథల పోటీలో బహుమతి కూడా లభించింది.

### 2.3.1.48. వెంకటరత్నం, సి.హెచ్ (ద్వారకా):

సి.హెచ్. వెంకటరత్నం గుంటూరు జిల్లా గర్నెపూడి గ్రామంలో 14.04.1931న జన్మించాడు. ఈయన తల్లి శ్రీమతి రాఘవమ్మ, తండ్రి వెంకటప్పయ్యలు. ఈయన ప్రాథమిక విద్యాభ్యాసం గర్నెపూడి గ్రామం వీధి బడిలో కొనసాగింది. ఆ తరువాత హైస్కూల్, ఉన్నత విద్య కోసం గుంటూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగంది. ఈయన ఉద్యోగరీత్యా చిత్తూరు జిల్లా అరగొండలో గ్రాడ్యుయేట్ టీచర్‌గా స్థిరపడ్డాడు. అప్పటి నుంచి చిత్తూరు జిల్లా వాసులలో పి. రాజగోపాలనాయుడు, కె. సభా, పూతలపట్టు శ్రీరాములు రెడ్డిలతో అవినాభావ సంబంధాన్ని పెంచుకొని తనలోని సృజనాత్మకతను పెంపొందించుకున్నాడు.

ఈయన 1955లో బి.ఇడి. ప్రైవేటుగా పూర్తి చేసి హైస్కూల్ హెడ్‌మాస్టర్‌గా కలగడ, కులబలకోట, అనేక స్కూళ్లలో పనిచేసి ఉత్తమ ప్రధానోపాధ్యాయునిగా సన్మానాలను అందుకుని రిటైర్ అయినాడు. ఈయన 'ద్వారక' అనే కలం పేరుతో రచనా వ్యాసంగాన్ని సాగించాడు. ఈయన రచించిన కథలలో 'సుఖాలతీరం', 'ఆకాశం గుండ్రంగా వుంది', 'భవబంధాలు', 'మేడిపండు' అనే కథలు పేర్కొనదగినవి.

ఈయనకు 1989లో ఆంధ్రప్రభ వారపత్రిక నిర్వహించిన దీపావళి నవలల పోటీలలో 'పల్లె పిలిచింది' అనే నవలకు బహుమతి లభించింది. ఈయన 'భవబంధాలు' కథకు పులికంటి సాహితీ అవార్డు లభించింది.

**2.3.1.49. వెంకటరామారెడ్డి, అవిలేలి**:

అవిలేవి వెంకటరామిరెడ్డి చిత్తూరు జిల్లా రేణిగుంట మండలం గాజులమండ్యం (నడవలూరు)లో 30.11.1927న జన్మించాడు. ఈయన తల్లి సిద్ధమాంబ, తండ్రి ఎల్లపరెడ్డి. ఈయన ప్రాథమిక విద్య నడవలూరు ప్రాథమిక పాఠశాలలో జరిగింది. హైస్కూల్ విద్య గాజులమండ్యంలో జరిగింది. ఉన్నత విద్య 1944 నుండి తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య కళాశాలలో కొనసాగింది. అక్కడ ఈయన విద్వాన్ పూర్తి చేశాడు. 1950లో దక్షిణ భారత హిందీ ప్రచార సభ (మద్రాసు)లో రాష్ట్ర భాష హిందీ పండిట్ శిక్షణ పూర్తి చేశాడు.

1955లో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో పండిత శిక్షణ పూర్తి చేశాడు. 1959లో ఆంధ్రా యూనివర్శిటీ నుంచి హిందీ ఉపన్యాస్ సర్టిఫికెట్ కోర్స్ పూర్తి చేశాడు. వెంకటరామారెడ్డి 1946లో కమ్మనపల్లి మేనేజ్‌మెంట్ స్కూల్లో మొట్టమొదట ఉపాధ్యాయ వృత్తి చేపట్టాడు. రేణిగుంట ప్రైమరీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడుగా వృత్తిని ప్రారంభించాడు. ఈయన రచనా వ్యాసంగాల్లో కావ్యాలు, అనువాదాలు, రేడియో ప్రసంగాలు పేర్కొనదగినవి. ఈయన వ్రాసిన కావ్యాలు 'పూలవాన', 'హారతి', 'హాలికోదాహరణం', 'బడిపంతులు' పేర్కొనదగినవి. ఈయన రచించిన అనువాద కావ్యాలలో 'శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం' (పద్య కావ్యం), 'గీత గౌతమి' అనేవి ఏ.వి. రెడ్డి త్రిశతి (శతక సాహిత్యం) పేర్కొనదగినవి. ఈయన సంకలన గ్రంథాలలో నామౌచిత్యం, కవుల చరిత్ర, జాతీయాలు, ధ్వన్యనుకరణాలు పేర్కొనదగినవి. ఈయన వ్రాసిన కథల్లో ముసలి గ్రద్ద కథ, మృత్యువు కథ, బాటసారి కథ, గొల్లని కథ, చీమ కృతజ్ఞత పేర్కొనదగినవి.

ఈయన రచించిన గ్రంథాలలో అముద్రితాలు సుడిగుండాలు, వ్యాసార్ణవం – సాహితీ సమీక్ష, రాగతరంగాలు, బాటసారి, నీతిసుధ, అక్షర తరంగాలు పేర్కొనదగినవి. ఈయన చిత్తూరు జిల్లా పండిత సంఘం అధ్యక్షులుగాను, రాష్ట్ర స్థాయి ఛాంబర్ ఆఫ్ పంచాయితీరాజ్ డైరెక్టర్ పదవులు అలంకరించారు. ఈయన జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందాడు. 1983లో తెలుగు విశ్వవిద్యాలయంవారి 'ఉగాది సమ్మేళనం'లో ఉత్తమ కవిగా సన్మానం పొందాడు. 1987వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారకరామారావు గారిచే 'ఉత్తమ రచయిత' సన్మానాన్ని అందుకున్నాడు. 1992లో ధూర్జటి కవిపీఠం వారిచే ఉత్తమ కవి ప్రశంసా పత్ర సన్మానం లభించింది.

### 2.3.1.50. వెంకటసుబ్బయ్య, వల్లంపాటి:

వల్లంపాటి వెంకటసుబ్బయ్య చిత్తూరు జిల్లా, వాల్మీకిపురం (వాయల్పాడు) తాలూకా రొంపిచెర్ల గ్రామంలో 13.12.1927న జన్మించారు. ఈయన తల్లిదండ్రులు లక్ష్మీదేవమ్మ, అశ్వర్థామలు. ఈయన ప్రాథమిక విద్య హైస్కూల్ విద్యలు రొంపిచెర్ల ప్రభుత్వ పాఠశాలలో కొనసాగాయి. ఆ తరువాత మదనపల్లెలో ఇంటర్, డిగ్రీలు పూర్తిచేసి, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. ఇంగ్లీషు పూర్తి చేశాడు. ఆ తరువాత సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజస్ హైదరాబాదు నుంచి పి.జి.డి.టి.ఇ. పూర్తి చేశాడు.

ఈయన చిత్తూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా ఉద్యోగ జీవితం ప్రారంభించాడు. ఆ తరువాత 1969 నుండి 1995 వరకు మదనపల్లె బి.టి. కళాశాలలో ఇంగ్లీషు అధ్యాపకునిగా పనిచేసి రిటైరయ్యాడు. వల్లంపాటి వెంకటసుబ్బయ్య చిత్తూరులో ఉపాధ్యాయునిగా పనిచేసే సమయంలో అక్కడి సాహిత్య వాతావరణం, మిత్రుల ప్రోత్సాహం ఆయన రచనా వ్యాసంగానికి ఊతమిచ్చాయి. ఆంగ్ల సాహిత్యంలో బాగా ప్రవేశమున్నందువల్ల పాశ్చాత్య సాహిత్య ప్రక్రియల రీతుల్ని, లక్షణాల్ని క్షుణ్ణంగా పరిశీలించాడు. వల్లంపాటి వెంకటసుబ్బయ్య 1962లో ఆంధ్రప్రభలో ప్రచురితమైన 'అన్యధా శరణం నాస్తి' అనే కథతో ఈయన రచనా వ్యాసంగం ప్రారంభమైంది. ఈయన రచించిన రచనల్లో 'దూరతీరాలు', 'ఇంద్రధనుస్సు', 'మంచుపల్లకి', 'మమతలు–మంచుతెరలు' అనే నవలలు పేర్కొనదగినవి. ఈయన వ్రాసిన వాటిలో 'అనుశీలన', 'నవలాశిల్పం', 'కథాశిల్పం', 'వల్లంపాటి సాహితీవ్యాసాలు' అనేవి విమర్శనాత్మక గ్రంథాలు పేర్కొనదగినవి.

ఈయన అనువాద గ్రంథాలలో 'చరిత్ర అంటే ఏమిటి?', చరిత్రలో ఏం జరిగింది?', 'నవల–ప్రజలు', 'ప్రపంచ చరిత్ర', 'ప్రాచీన భారతదేశంలో ప్రగతి సంప్రదాయవాదం', 'ప్రాచీన భారతదేశ చరిత్ర' అనేవి పేర్కొనదగినవి. వల్లంపాటి వెంకటసుబ్బయ్య 1962లో ఆంధ్రప్రభ నవల పోటీల్లో 'ఇంద్రధనుస్సు' అనే నవలకు ద్వితీయ బహుమతి పొందాడు. 1965 నుంచి ఈయన సాహిత్య విమర్శను, అందులోనూ, కల్పనా సాహిత్య విమర్శను తన అభిమాన విషయంగా చేసుకున్నారు. ఈయన చిత్తూరు జిల్లా రచయితల సంఘంలో సభ్యుడుగాను, మదనపల్లి రచయితల సంఘం సభ్యుడుగాను కొనసాగారు.

**2.3.1.51. వెంకటసుబ్బారెడ్డి, టి:**

నిమ్మనపల్లె మండలం, రెడ్డివారిపల్లె గ్రామంలో వీరు జన్మించారు. వెంకటరమణారెడ్డి. సరోజమ్మ తల్లిదండ్రులు. వీరి 'నిర్ణయం' కథ ఆగస్టు, 2003 ఆంధ్రభూమి మాసపత్రికలో ప్రచురితమైంది. ఇదే కథ మదనపల్లె రచయితల సంఘం 'కథాగుచ్ఛం'లోనూ ప్రచురితమైంది.

**2.3.1.52. శైలకుమార్, చిత్తారి:**

చిత్తారి శైలకుమార్ చిత్తూరు జిల్లా కొంపెచెర్ల గ్రామంలో 19.12.1956న జన్మించారు. ఈయన తల్లిదండ్రులు రత్నమ్మ శ్రీనివాసవర్మలు. ఈయన రాసిన కథల్లో 'కాలం లేనిది', 'ప్రేమ', 'సాధుజీవి' అనేవి పేర్కొనదగినవి. ఈయన రచించిన నవలల్లో 'ఏకాంత', 'వరుడు కావలెను', 'అరణ్యగర్భం' అనేవి పేర్కొనదగినవి. ఈయన రాసిన 'శ్రీనివాస కళ్యాణం' నాటకం చిత్తూరు జిల్లాలో బహుళ ప్రచారం పొందింది.

**2.3.1.53. శ్రీనివాసులురెడ్డి, పేటశ్రీ:**

డా॥ పేట శ్రీనివాసులురెడ్డి చిత్తూరు జిల్లా తిరుపతి బండ్ల వీధిలో 10.01.1959న జన్మించారు. ఈయన తల్లిదండ్రులు పేట చెంగమ్మ, పేట నారాయణరెడ్డి. శ్రీనివాసులురెడ్డి రచనలుగా వివిధ పత్రికల్లో సాహిత్య వ్యాసాలు, కార్టూనులు, బొమ్మలు పేర్కొనదగినవి. ఈయన రచనల్లో 'జానపద శృంగార గేయాలు', 'జానపద గేయాల్లో శ్రీ వేంకటేశ్వరుడు', 'చిత్తూరు జిల్లా పల్లె పదాలు', 'చిత్తూరు జిల్లా కోలాటం పాటలు', 'తిరుపతి గంగ జాతర', 'తిరుమల తిరుపతి గ్రామదేవతలు', 'కొండ కతలు' – పేర్కొనదగినవి. ఈయన వ్రాసిన కథల్లో బోరుబావి, చినుకులు, అద్దెబిడ్డ, మబ్బులు మూసిన జాబిలి, తిరుపతి స్మశానంలో ఒక రాత్రి, వరుణదేవ–రాజపుత్ర, దేవుడు వరమందిస్తే, ఇంటర్నెట్ పెళ్లి, వాలెంటైన్స్ డే, జూ పార్క్, సొగసు చిత్రం పేర్కొనదగినవి.

### 2.3.1.54. శ్రీరామచంద్రమూర్తి, జొన్నవిత్తుల:

'భీమవరం బిడ్డకు చిత్తూరు జిల్లా మట్టి వాసన పట్టుకోవడమన్నది అంత సులభంగా సాధ్యమయ్యే విషయం కాదు. అయితే శ్రీరామచంద్రమూర్తి అందులో విజయం సాధించారు. వీరి కథలన్ని చిత్తూరు జిల్లా ముష్టూరులోనే జీవిస్తాయి. పాపిరెడ్డిగారిపల్లె, పుంగనూరు, కలగడ, మదనపల్లె, పలమనేరు, వాయిల్పాడు, తిరుపతి మొదలైన వూర్లలోంచే పుట్టుకొచ్చాయి' అని అంటారు మధురాంతకం నరేంద్ర 'ది డెత్ ఆఫ్ లాస్ట్ ఇండియన్' కథలకు ముందు మాటలో జొన్నవిత్తుల 'వంజె' కథకి అప్పాజోస్యుల – విష్ణుభొట్ల ఫౌండేషన్ వారి బహుమతి దక్కింది. ఆటా 1998 నవలల పోటీలో వీరి నవల 'వలస దేవర' మొదటి బహుమతి గెలుపొందింది.

వంజె (27 నవంబర్ 1996, ఆంధ్రప్రభ వారపత్రిక), పంచన్ లామా (ఆగస్ట్ 1998, రచన మాసపత్రిక), ది డెత్ ఆఫ్ లాస్ట్ ఇండియన్ (17 డిసెంబర్ 2006, ఆదివారం ఆంధ్రప్రభ), బిత్తల బోకి (ఫిబ్రవరి 2002, అమెరికా భారతి), ఉత్తయ్య సింహాసనం (డిసెంబర్ 2004, ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక), లెక్కలు (నవంబర్ 2007, విపుల మాసపత్రిక), తక్కాళి (సెప్టెంబర్ 1999, రచన మాసపత్రిక), తెలుగు పతాకం (జూలై 2007, సాహిత్య నేత్రం మాసపత్రిక), మోకాలే మంచాలు (21 సెప్టెంబర్ 2005, నవ్య వారపత్రిక), పావు (జనవరి 1999, సహకార సమాచారమ్ మాసపత్రిక), తునకలు (ఫిబ్రవరి 2001, అమెరికా భారతి పత్రిక), వై. తరణి (ఎదురుచూపులు కథాసంపుటిలో), బ్లేడు ముక్క (మే 2006, రచన మాసపత్రిక), ఆడపం (2 నవంబర్ 1998, జాగృతి వారపత్రిక), సిద్ధులమర్రి (2 జనవరి 2005, ఆదివారం ఆంధ్రభూమి), చిళ్లపెంకులు (డిసెంబర్ 1999, అమెరికా భారతి), సురగంగ (2 ఫిబ్రవరి 2001, స్వాతి వారపత్రిక), తరి (12 మార్చి 2003, ఆదివారం ఆంధ్రజ్యోతి), గుండెలో నెలకొన్న (18 డిసెంబర్ 1997, ఆంధ్రభూమి వారపత్రిక), సగరళం (సెప్టెంబర్ 2007, రచన మాసపత్రిక) ఆటవెలది (అక్టోబర్ 2004, రచన మాసపత్రిక), వలస దేవర (5 ఫిబ్రవరి 1995, ఆంధ్రప్రభ ఆదివారం), బొమ్మ కొయ్య (1998, ఆంధ్రభూమి వారపత్రిక), భూమి గుండ్రంగానే వుండును (10 డిసెంబర్ 1994, ఆదివారం ఉదయం అనుబంధం) కథలు వీరివి ముద్రితమయ్యాయి.

### 2.3.1.55. సత్యనారాయణరావు, వక్కంతం:

చిత్తూరు జిల్లా పుంగనూరు తాలూకా రామసముద్రం మండలంలోని అరికెల గ్రామంలో 30.12.1942న వి.ఎస్. రావు జన్మించారు. ఈయన తల్లిదండ్రులు వక్కంతం సుబ్బలక్ష్మమ్మ, వరదయ్యలు. వీరు రాసిన 'యవ్వనం' అనే కథ పేర్కొనదగినది. ఈ కథలు 1968 మాసపత్రికలో

ప్రచురించబడినాయి. ఆ తరువాత గేయ రచనలలో 'చితి' 'అద్వైతం', 'మధు సమాగమం' గేయ సంపుటాలు పేర్కొనదగినవి. ఈయన 1966లో 'అబల ఆంతర్యం', ఆ తరువాత ఈయనకు మంచి పేరు తెచ్చిన నవలల్లో 'అన్వేషణ', 'న్యాయదుందుభి' పేర్కొనదగినవి. ఈయనకు 1986లో 'విపుల' మాసపత్రికలో ప్రచురించబడిన 'మోడల్' అనే కథకు మంచిపేరు వచ్చింది. ఈయన 'మోడల్' కథ ఆధారంగా ఎన్.ఎఫ్.డి.సి. వాళ్లు తీస్తున్న 'సృష్టి' చిత్ర నిర్మాణానికి ఈయన మాటలు, పాటలు రాశారు. తరువాత 'చిటికెల పందిరి' వంటి చలన చిత్రాలకు మాటలు, పాటలు సమకూర్చినారు.

**2.3.1.56. సదానంద, కలువకొలను:**

కలువకొలను సదానంద చిత్తూరు జిల్లా చంద్రగిరి తాలూకా పాకాల గ్రామంలో 22.02.1939న జన్మించాడు. ఈయన తల్లిదండ్రులు నాగమ్మ, కృష్ణపిళ్లెలు. ఈయన ప్రాథమిక విద్య ప్రాథమికోన్నత విద్యలు పాకాలలోనే జరిగాయి. ఆ తరువాత ఉన్నత విద్య అభ్యసించకుండా టి.యన్.యల్.సి. (Teacher's School Leaving Certificate) మంగాపురంలో (తిరుపతి సమీపంలో) పూర్తి చేశాడు. ఆ తరువాత చంద్రగిరి తాలూకా గానుగపెంటలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించాడు. ఆ తరువాత అనేక ప్రాంతాల్లో పనిచేసి పాకాలలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా 1997న పదవీ విరమణ చేశాడు. సదానంద చిన్నప్పటి నుండి కథలు చదవడం, ఇతర పుస్తక పఠనంలో ప్రీతి వల్లనే సాహిత్యంపై అభిరుచి, ఏమైనా రాయాలనే తపన సదానందంలో ప్రారంభమైంది. ఈయన రచనలలో బాలగేయం, కథలు, నవలలు, పిల్లల నవలలు, వ్యాసాలు మొదలైన రచనలు దాదాపు వందదాకా ఉన్నాయి. సదానందంగారి తొలి రచన ఒక 'బాల గేయం' ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురింప బడింది. ఈయన వ్రాసిన బాలగేయాల్లో 'బాబుగోల', 'పసిమనస్సు', 'అబ్బాయిగారడీ' అనేవి పేర్కొనదగినవి.

పిల్లల కథల సంపుటాల్లో 'సాంబయ్య గుర్రం', 'చల్లని తల్లి', 'పిట్ట కథ', 'విందు భోజన' పేర్కొనదగినవి. ఈయన రచనలలో కథల సంపుటిలో 'నవ్వే పెదవులు – ఏడ్చే కళ్లు', 'రక్తయజ్ఞం', 'పైరుగాలి' పేర్కొనదగినవి ఈయన కథలేగాక కవితలు కూడా వ్రాశాడు అందులో 'బొమ్మరిల్లు', 'నవకృష్ణకుచేల', 'వెల్లువ' పేర్కొనదగినవి. ఈయన వ్రాసిన నవలల్లో మొదటి నవల 'గాడిద బ్రతుకులు', రెండవది 'గందరగోళం'. ఆయన వ్రాసిన అముద్రిత నవలల్లో 'రాగజ్వాల', 'వట్టి చేతులు', 'బంగారు మామ' పేర్కొనదగినవి. ఈయన వ్రాసిన ముద్రితమైన పిల్లల నవలల్లో 'బంగారు నడిచిన బాట', 'అడవి తల్లి' పేర్కొనదగినవి.

సదానంద అనేక విషయాలపై వ్యాసాలు వ్రాశాడు. అందులో 'కథానికా రచన' అనే వ్యాసం ఆంధ్రప్రభ దినపత్రికలో ప్రచురింపబడింది. ఈయన ఇంకా 'అక్షరసత్యాలు', 'ఆదర్శం', 'ఉన్నమాట', 'గాంధీ దర్శన్', 'గాలిలో దీపం', 'చక్రం', 'దేవరహస్యం', 'పరిస్థితులు—పరిణామాలు', 'పవిత్రయుద్ధం', 'పండుగ', 'రక్తయజ్ఞం', 'వింతరైలు', 'స్థాయి—స్థితి' వ్యాసాల్ని కూడా వ్రాశాడు. ఇవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురింపబడినాయి. సదానంద 'శివానందలహరి' అనే పేరుతో రాసిన పురాణ కథల సంపుటిని విశ్వప్రభ పబ్లికేషన్స్ వారు 1985లో ప్రచురించారు. సదానందకు వ్యంగ్యంపై మక్కువ ఎక్కువ. 'ఓండ్రింతలు' అనే పేరుతో ఒక వ్యంగ్య రచన చేశాడు. సదానంద మధ్య తరగతికి చెందిన వ్యక్తి కావడం వల్ల మధ్యతరగతి కుటుంబాల్లోని సమస్యల్ని ఎక్కువగా కథలకు, నవలలకు ఇతివృత్తాలుగా స్వీకరించి, వాస్తవికతను తన రచనల్లో చక్కగా ప్రతిబింబించేట్లు చేశాడు.

వస్తువులో నూతనత్వం, శిల్పంలో వైవిధ్యం, సుకుమారమైన మనస్సూ, పదునైన బుద్ధీ ఉన్న అరుదైన రచయిత కలువకొలను సదానంద. అతడు నవలలూ, కవితా సంపుటాలూ, పిల్లల పుస్తకాలూ కాకుండా 'రక్తయజ్ఞం' (1965), 'పైరుగాలీ' (1967), 'ఓండ్రింతలు' (1975), 'నవ్వే పెదవులు – ఏడ్చే కళ్లు' (1975), 'రంగురంగుల చీకటి' (1995) అన్న ఐదు కథా సంపుటాలు ప్రచురించాడు. కలువకొలను సదానంద 1939లో చిత్తూరు జిల్లా పాకాలలో పుట్టాడు. పాకాలలోనే ఎస్.ఎస్.ఎల్.సి. కూడా చదువుకొని, సెకండరీ గ్రేడ్ ట్రైనింగ్ పూర్తి చేసి, ఉపాధ్యాయుడుగా పనిచేసి 1997లో పదవీ విరమణ చేశాడు. 'రాయలసీమకు ప్రత్యేకం అని నేటి సాహిత్యకారులు చెప్పుకునే ప్రత్యేక సమస్యలు బొత్తిగా లేని ప్రాంతంలో ఉన్నాను నేను. వాటికంటే నా అనుభవంలోని, అనుభవానికి దగ్గరలోని సగటు భారతీయుని జీవన్మరణ సమస్యలే నాకు స్ఫూర్తిదాయకాలు. రాయలసీమలో అగ్ర కథా రచయితల్లో ఒకడ్ని అనిపించుకోవటం కంటే, మంచి తెలుగు కథారచయితల్లో ఒకణ్ణనిపించుకోవటమే నాక్కావలసింది' ('పరిణామ క్రమంలో నేనూ – నా కథలు', సదానంద వ్యాసం, ఆంధ్రజ్యోతి దినపత్రిక, 07.12.1998). దాదాపు 20 సంవత్సరాల వయస్సులో సదానంద రచన ప్రారంభించాడు. 'రక్త యజ్ఞం', 'పైరుగాలి' సంపుటాలు వెలువడ్డాయి. 'ఛత్రపతి', 'దయ్యాలకనుమ' లాంటి చమత్కార కథలూ; 'సంకల్పసిద్ధి' లాంటి ప్రేమకథలూ రాశాడు. సదానంద కథాసాహిత్యాన్ని కాలక్షేపం కథలూ, వాస్తవిక సామాజిక కథలూ, వ్యంగ్య ఊహాకల్పనలూ అన్న మూడు తెగలుగా విభజించవచ్చు. 1957లో బాల సాహిత్యంతో ప్రారంభించి 1959కే కథారచయితగా స్థిరపడ్డ సదానంద. 'అన్నదాత' (1960), 'చక్రం'

(1960), 'సూత్రధారి' (1961), 'మాలా–మనిషి' (1962), 'దానవులు' (1963), 'ఆదర్శం' (1964), వికృతవాణి. నచ్చినపిల్ల, వింత రైలు అన్న కథలు రాశాడు.

'నవ్వే పెదువులు – ఏడ్చే కళ్లు' (1969), 'ఇసీ ఝుండేకే నీచే' (1970), 'అభయం' (1970), 'తాత దిగిపోయిన బండి' 91970), 'పువ్వులు నలగని రాత్రి' (1971), 'రామదాసు చెర' (1971), 'ఇరుకు ప్రపంచం' (1975) అన్న కథలు సామాజిక వ్యవస్థల దృక్పథం నుంచి వ్యక్తుల జీవితాలను చిత్రించిన కథలు. 1970లోనే సదానంద రాసిన రెండు మంచి రాజకీయ కథలు 'ఇసీ ఝుండేకే నీచే', 'తాత దిగిపోయిన బండి'.

సరళీకృత ఆర్థిక విధానాల ఫలితంగా ప్రపంచ బ్యాంకు చేతిలో, అంతర్జాతీయ ద్రవ్యనిధి చేతిలో మన దేశం అప్పుల పాలైపోయిన ఈనాటి సందర్భంలో 'ఇసీ ఝుండేకే నీచే'కు చాలా గొప్ప ప్రాధాన్యత ఉంది. 'తాత దిగిపోయిన బండి' గాంధీజీ శత జయంతిని పురస్కరించుకొని రాసిన గొప్ప కథ – హృదయ విదారకమైన వ్యంగ్య రచన. 'నూరేళ్లు నిండిన' గాంధీజీకి, గాంధీ తత్వానికీ పట్టిన అధోగతిని ఈ కథ ఒక పంచాయతీ గ్రామ నేపథ్యంలో చిత్రిస్తుంది.

'పువ్వులు నలగని రాత్రి' (1971) అనేక స్థాయిలలో అర్థ స్ఫురణ కలిగిన ఈ కథలో వస్తువూ, శిల్పమూ ఒకదానితో మరొకటి చాలా పొందికగా కుదిరాయి. ఇదే స్థాయికి చెందిన మరొక కథ 'రామదాసు చెర' (1971). ఇది ఒక చిరుద్యోగి అంతరంగ కథనం. పేదరికం, దైన్యం ఓడుతున్న జీవితం, సాధింపులే సెల్ఫ్ ఎక్స్‌ప్రెషన్‌గా కలిగి ఉన్న భార్య, వ్యాపారీకరణ పొందిన సమాజంలో జీవిక, మన సాంస్కృతిక జీవితంలో వచ్చిన పతనం – వీటన్నిటి మధ్య తిరుగాడే రామదాసు అంతరంగాన్ని ఈ కథ చైతన్య స్రవంతి పద్ధతిలో చిత్రిస్తుంది. 'ఓంప్రింతలు'లో వ్యంగ్యమైన సదానంద సామాజిక దృక్పథం ఆ తరువాత రాసిన 'అద్భుత దీపం' (176), 'బంగారు పిడకలు' (1977), 'స్థితి' (1979), 'రంగురంగుల చీకటి' (1980), 'ఉప్పు లేని గూడు' (1982) మొదలైన చాలా కథల్లో విమర్శనాత్మక వాస్తవికతగా పరిణామం చెందింది.

సదానంద రాసిన 'నవ్వే పెదవులు – ఏడ్చే కళ్లు' కథల సంపుటికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు 1976లో లభించింది. ఆ తరువాత 1997లో 'వెల్లువలో మనం' అనే కావ్యానికి కుప్పం రెడ్డెమ్మ సాహితీ అవార్డు లభించింది. 1995లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి యన్.టి. రామారావు జన్మదినోత్సవ సందర్భంగా చిత్తూరు సాంస్కృతిక మండలిచే 'కళానీరాజన' సత్కార్యాన్ని పొందాడు. 1996లో ఉగాదినాడు ఈయనకు హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయం వారిచే సృజనాత్మక సాహిత్యంలో ధర్మనిధి పురస్కారం లభించింది. ఈయన ఆలిండియా రేడియో

కడప కేంద్రంలో సలహా సభ్యులుగా ఏడేళ్ళపాటు కొనసాగాడు. "మనిషిలో మంచితనాన్ని మానవత్వాన్ని పెంచడమే రచనకు పరమార్థం కావాలి" అనేది కలువకొలను సదానంద సదుద్దేశం.

### 2.3.1.57. సభా, కె (కనక సభాపతి పిళ్ళై):

రాయలసీమ కథాసాహిత్యంలో విశిష్టమైన స్థానాన్ని కె.సభా పొందారు. 1940 ప్రాంతాల నుంచి కథారచన ప్రారంభించిన కె. సభా, 1980 వరకు కథారచన చేస్తూనే ఉన్నారు. నాలుగు దశాబ్దాలుగా ఆయన రాసిన సాహిత్యంలో సామాజిక సాంస్కృతికాంశాలు చాలా ప్రభావవంతంగా చిత్రించడం గమనించవచ్చు. అన్నింటికి మించి ఆయన కథల్లో స్థానికత, ప్రాంతీయత చాలా బలంగా కనిపిస్తున్నాయి.

కె. సభా చిత్తూరు జిల్లా కొట్రకోన గ్రామంలో 1923 జూలై 1న పుట్టారు. 8వ తరగతి తర్వాత టీచరు ట్రైయినింగ్ పూర్తి చేసి 16 సంవత్సరాల వయస్సులోనే ఉపాధ్యాయవృత్తి చేపట్టారు. బి.ఏ. వరకు ప్రయివేటుగా చదువు సాగించారు. ఉపాధ్యాయ వృత్తిని వదిలేసి, పత్రికా జీవితాన్ని ప్రారంభించి ఆంధ్రప్రభ, నాగేలు, వాహిని పత్రికలకు ఉపసంపాదకుడుగా, దేవదత్తం పత్రికకు సంపాదకుడుగా పనిచేశారు. కె. సభా, శ్రీరమణా పబ్లికేషన్స్, 'దేవదత్తం' పత్రిక – వీటి ద్వారా ఎందరో రచయితల్ని ప్రోత్సహించారు. శారదా పీఠాన్ని స్థాపించి కళాకారుల్ని ప్రోత్సహించారు. సభా చిత్రకారుడు కూడా కావడం విశేషం. సభా పిల్లల కోసమే కాక పెద్దల కోసం కూడా వివిధ రచనలు చేశారు. వీరు 300 దాకా కథలు రాశారు. వాటిలో కొన్ని 'బంగారు, పాతాళగంగ, నీటి దీపాలు' అనే కథాసంకలనాలుగా వెలువడ్డాయి. వీరి 'పాతాళగంగ' కథా సంకలనంలో అంతరంగం, కృతజ్ఞత, కొత్తకథ, పతనం, పాతాళగంగ, పిచ్చి దంపతులు, పునర్జన్మ, పుట్టగొడుగులు, మగపురుగు, వేదాంతి కథలు ఉన్నాయి.

వీరు రాసిన కథలు – గోవుల గోపన్న, ఇదీ సహగమనం, పూర్ణాహుతి, శిలలు ద్రవించి ఏడ్చినవి, కృష్ణ, కృష్ణా, జోమాలదండ, అతిరహస్యం, జీవితంలో ఒక సంఘటన, వ్యర్థ ప్రతీక్ష, వెండి కంచం, మారాజులు, అభ్యాగతి, చేతనా చేతనాలు, రూపాంతరాలు, స్వరాజ్యం వచ్చిందా ఎవరికి? మోసం, గడగండ్లు, దౌర్జన్యం, బంగారుగాజు, సమారాధన, వివేకోదయం, మహాభాగ్యం, వర్గభేదం, బీదలోకం, రంగనాథుడే సాక్షి, అపూర్వం, మదన దొంగ కాదు దొరే, ఒకనాడు, కైంకర్యం, పాతాళగంగ, అంబ, స్టే కథ, చెరకుతో నా కొంప మునిగింది, కొడాల బుడగయ్య, భగీరథులు, మిలటరీ రంగడు, మిలటరీ రామయ్యా, మిలటరీ తోట, అతిథులు, నా ఛాన్సు, ఆమె కోసం, లంజగుండు, మాంగల్యం నెత్తురు సంబంధం, మాలపెళ్ళి, వంచకులు, కొండమీద పెళ్ళి,

పరిణామం, విప్లవాంగన, సంధి, మోడ, బకాసురవధ, పాండవుల పెళ్ళి, మూడు లేఖలు, మాట, అబల, మూడు ముళ్ళు, మూలానక్షత్రం, సూర్యప్రభ, మూగభావాలు, నాగులు, పక్షపాతం, బడి పంతులు, నవనీతం, మాలాడిగతి, మాస్టర్ రంగనాథం, పతనం, పిచ్చి కథ, చుక్కల వరహాలు, ధర్మసత్రం. బ్రతుకుబాట, పళ్ళికొట్టు కొండారెడ్డి, మైదానంలో మనిషి, అదో బూచి, గురుశిష్యులు, సుందరం ఆస్తికత, మహాకవి నిరంజనం, ఎడారిపువ్వు, మొదటి బహుమతి, సశేషం. గుణపాఠం, పురిటినొప్పులు, మృత్యుంజయులు, సభా సారంగధర, నాటకం, బంగారు, అత్తాకోడళ్ళు, ఉపాయం, సమాధి, అమూల్యం, సావాసం, ప్రాణ స్నేహితులు, జాలి, ప్రేమకథ, పెద్దమనిషి, దౌర్జన్యం, సీతాపహరణం, సాధు, మత్తు మజా, దిక్కులేని శావలు, ఆలుబిడ్డల గోడు, శృంగభంగం, అతని స్థితి, ప్రాయశ్చిత్తం, అపరప్రవరుడు, నీటి బుడగ, ఓటు కోసం, బూరగ పండు, ఎండమావుల్లో తిమింగలాల వేట, పరమపద సోపానం, ఓటి కుండలు, సత్యాగ్రహి, విద్యుల్లత మొదలైన కథలు రాశారు. వీరు 'భిక్షుకి', 'మొగిలి', 'దేవాంతకుడు' అనే నవలలు రచించారు. సభా బాలసాహిత్యానికి చేసిన కృషి ఎనలేనిది. పిల్లల కోసం ఏడు నవలలు రాశారు. అవి 'మత్స్యకన్యలు', 'సూర్యం', 'కవిగాయకుడు చంద్రం', 'పసిహృదయాలు', 'బుజ్జి–బిజ్జి', 'పావురాలు' మొదలైనవి.

సభా పిల్లల కథలు అసంఖ్యాకంగా రచించారు. అవి ఆరు సంకలనాలుగా వెలువడ్డాయి. అవి 'అరగొండ కథలు', 'సీసాచరిత్ర', 'ఐకమత్యం', 'చిలకమ్మ', 'బొంగరం', 'ప్రాచీన భారత విప్లవగాథలు' మొదలైనవి. వేయికి పైగా బాలగేయాలు రచించారు. బాలల కోసం ఎన్నో నాటకాలు రచించారు. అవ ఆరు సంకలనాలుగా వెలువడ్డాయి – 'పరీక్ష ఫలితాలు', 'చిట్టి మరదలు', 'స్వతంత్రోదయం', 'పురవదినాయక', 'ఏటిగట్టున చావుబేరం' మొదలైనవి. 'రైతురాజ్యం', 'పాంచజన్యం' లాంటి బుర్రకథలు కూడా రచించారు. వీరి కవితలు 500 పైగా వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. 'దయానిధి', 'వేదభూమి', 'విశ్వరూప సందర్శనం' అనేవి, వీరి ప్రచురిత కావ్యాలు. అంతేగాక వీరు అసంఖ్యాకంగా పుస్తక సమీక్షలు, వివిధ విషయాలపైన వ్యాసాలు, రేడియో ప్రసంగాలు చేశారు. రాయలసీమ జానపద గీతాల్ని సేకరించి ప్రచురించారు. సభా 1980 నవంబరు 4వ తేదీ కన్ను మూశారు. రాయలసీమలో ప్రధానంగా చిత్తూరు జిల్లా నేపథ్యంగా సాగిన కె.సభా కథారచనల్లో జీవిత వాస్తవికతను అధ్యయనం ద్వారా, ఆనాటి సామాజిక–సాంస్కృతిక పరిణామాలను అవగాహన చేసుకోవచ్చు.

### 2.3.1.58. సుదర్శనం, ఆర్.ఎస్.:

ఆర్.ఎస్. సుదర్శనం చిత్తూరు జిల్లా మదనపల్లెలో 13.12.1927న జన్మించాడు. ఈయన తల్లిదండ్రులు రాణెమ్మ, సుబ్బయ్యలు. ఈయన ప్రాథమిక విద్యాభ్యాసం నుంచి బి.ఏ. డిగ్రీ వరకు మదనపల్లెలోనే కొనసాగింది. తరువాత మద్రాసు క్రైస్తవ కళాశాలలో ఆంగ్లంలో ఎం.ఏ. పూర్తి చేశాడు. ఈయన 1966 నుండి విడవలూరు, చిత్తూరు, అనంతపురంలో అధ్యాపకుడిగా తన ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి 1985లో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖలో జాయింట్ డైరెక్టర్‌గా నియమితులై పదవీ విరమణ చేశాడు. మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన ఈయన చిన్నతనం నుంచే సాహిత్యం పట్ల మక్కువను పెంచుకొని ప్రాచర్య, పాశ్చాత్య గ్రంథాలను విస్తృతంగా అధ్యయనం చేశాడు. ముఖ్యంగా ఆంగ్ల గ్రంథాలను తత్త్వవేత్తల సిద్ధాంతాలను ఆకళింపు చేసుకొని వాటిని సాహిత్యానికి అన్వయించుకొని ఆ దృక్పథంతో విమర్శ ప్రక్రియను చేపట్టాడు.

ఆర్.ఎస్. సుదర్శనం నవలా రచయితగా, కథా రచయితగా, విమర్శకుడిగా, కవిగా అనేక రచనలు చేశాడు. ఈయన వ్రాసిన నవలల్లో, 'అనుబంధాలు', 'మళ్లీ వసంతం', 'అసురసంధ్య', 'సంసారవృక్షం' లాంటివి పేర్కొనదగినవి. ఈయన రచించిన పద్యకవితా సంకలనాల్లో 'నిశాంతం' అనేది పేర్కొనదగింది. ఈయన వ్రాసిన కథల్లో కాలం తెచ్చిన మార్పు, మధుర మీనాక్షి లాంటివి ఉన్నాయి. ఈయన వ్రాసిన విమర్శనాత్మక గ్రంథాల్లో 'సాహిత్యంలో దృక్పథాలు', 'సమాజము – సాహిత్యము', 'సాహిత్య నేపథ్యం', 'కవి హృదయం', 'నూరు సమీక్షలు', 'చలం జీవితం – సాహిత్యం' అనేవి పేర్కొనదగినవి. వీటిల్లో 'సమాజము – సాహిత్యము' అనే విమర్శనా గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు లభించడం విశేషం. ఈయనకు 1979లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఉత్తమ అధ్యాపక పురస్కారం లభించింది. కేంద్ర సాహిత్య అకాడమీ సలహా సంఘం సభ్యుడుగా కొనసాగాడు.

### 2.3.1.59. సుబ్రమణ్యం నాయుడు, నామిని:

చిత్తూరు జిల్లా మిట్టూరులో 10.03.1960లో వీరు జన్మించారు. తల్లిదండ్రులు శ్రీమతి చిన్నక్క, నారప్ప నాయుడు. 1980లో బియస్సీ పూర్తి చేసిన నామిని మొదటి కథ 'మళ్ళీ జన్మించు మహాత్మా' ఆంధ్రప్రభలో ప్రచురితమైంది. 1985లో పచ్చనాకు సాక్షిగా కథల ద్వారా, 1986లో పాలపొదుగు కథలు, 1987లో సినబ్బ కతలు, 1988లో మునికన్నడి సేద్యం, 1990లో మిట్టూరోడి కథల ద్వారా నామిని విశిష్టమైన కీర్తిని పొందారు.

'పచ్చనాకు సాక్షిగా' (1985) కథా సంకలనంలో – ఎర్రని ఎండలో మా అమ్మ కడుపు, ఇదంతా నా కడుపుమంట, మా ఇంట్లో మాంసం కూర, మూడేళ్లా విద్యా శాఖ మంత్రినే, ఊపిరి పోయిన ఊదోడు, మా పగోళ్ళు – ఎన్ను మీది గువ్వలు, థూ ఈ బతుకు బతకాల్నా?, మా ఆవు వంటిదే మా అమ్మ, నా రెక్కలున్నంత కాలం, లబలబా నోరు కొట్టుకోనా? కష్టం బలే పుణ్యం గదా! మా అమ్మ – (మా తాత), పడిన వాడిని నాకు తెలుసు, మా నాయిన మట్టిపాదం, మా నవ్వులోడి దుఃఖం, బండేడు కష్టం చేసినా, అన్నం మాకెంతో పిరిం, ఎండలో దీనురాలు, మా గడపెక్కిన కత్తెర పల్లాయన, నీడ బలే కరువు గదా, అంగిడి బియ్యం తంగేడు కట్టె, మా పూల పూల కోడిపెట్ట, అత్తినీరా, ఇడ్నీలో, రొట్టే బిస్కే, మాకు చేతనైన వైద్యం, ఏడుపు పాట మా అమ్మది, తిరుపతి మార్కెట్టులో కూరగాయలు, నా మీద అలిగిన మా అమ్మ, పొయ్యి మంటెయ్యకుండా ఇదేమి ముదిగారం?, రాత్రిపూట మా అమ్మ గోష్ట, ఒంటికి మించిన కష్టం, కొడవటికంటి సినక్క – నామిని నారప్ప కథలున్నాయి.

సినబ్బ కతలు (1987) సంకలనంలో – రామబజిన సేయరా! ఆడపిల్లతో పని ఏమిరా!! గుడ్డి పోలియన్ ది గ్రేట్, తంతే తలకోనలో పడే కథ, గుడిమల్లమోడి బూందీ దగ్గిర నా చాతుర్రిం, మా గూనయ్యోరికి గుణపాఠం, మా యెంగట్లచ్చిం పలక దాన్ను, మా గెడ్డాం అయ్యోరి పుణ్యం, మా ఇంటి తీగూర ఇజీకోల్టు పొరుగింటి పుల్లకూర, తెల్ల కోకల కత, బూడీసుల సుబ్రమణి, మద్యపానాలకు మకరాజవదామని..., చిన్నికృష్ణా నిన్ను చేరి కొలుతు, మా సిడిజిర్లాండోడి వైభోగం, మా గరిమినాబిగోడు, సోదర సోదరీమణులారా సొరకాయ బుర్రలలా, ఇది ఏమి మాయా! శ్రీకృష్ణుని దయలేకపోయా! ఆర్య వ్యవహారంబున దృష్టంబు గ్రాహ్యంబు, శ్రీ రామజయము కలుగవలెను, మైనేమీజ్ లోభినాకొడుకు, మా నటరాజా సర్వీసులో, మా ట్రిమ్మోడి కడుపులో గలాంబులాం, మా సోసీలయ్యోరి సాంఘిక శాస్త్రం, చిత్తానురలో పెండ్లి భోజనాలు, కథలున్నాయి.

మిట్టూరోడి కతలు (1990) సంకలనంలో – బతుకుగోరే తల్లి, కుచ్చుంటే కత, లేస్తే కత, నగరి కాలవలో జుట్టుబావ, మా రామస్తానం ఎందుకు బతకతా వుండాదంటేనంట, నా పుంజున్నువ్వు – నీ పుంజున్నేను, రొయ్యాస్పత్రిలో చెంగాళత్తా డ్రామా, నో! షి ఈజ్ ద నాట్! మా కమలత్త కూర తెచ్చిందహో! పెళ్లానికి బయపడే పెరుగు సాయిబు, నాది కోతి చేష్టా, మా పొట్టవ్వది నీతి మాటా, నెత్తి బరువు నేల దిగే కత, మిట్టమింద సుబ్బీ నేనూ ఒకటి. రెయ్యి స్కూల్లో తినమరిగి, పాపాత్మ ఇది ఏమి పాటురా! సిగబట్టేవు నీకేమి చేటురా, కర్రెక్క జెప్పేది మొగోడే లేడంట!, జంటిలుమెన్ల చేత జుట్లు పట్టించిన నారద ముఖాముని, మా కన్నెబావ రామబక్తి, దేముడు మెచ్చిన

తప్పు, బాసకత బక్కమ్మకు తెలుసు, కష్టిజీవే నా బావ, రంగ రంగ నిన్ను నమ్మితి! ఏనాటికైనా రంగా నీ పాదమే గతి!!, అమ్మకి జేజే, కడుపుగాల్చిన కన్న కూతురు, అలివేలు మంగమ్మకొక దండం మొదలైన కథలు రాశారు.

"బతుకు గోరే తల్లి సరోజత్తా, నగరి కాలవలో కయ్య కోల్పోయిన జుట్టు బావా కొడుకు అప్పు తీరే దాకా తన దినాల ఖర్చు రానీయకూడదనుకునే రామస్తానం, నా పుంజున్నీవు, నీ పుంజున్నేనని శాస్త్రం మాట్లాడిన అంజిగోడూ, రొయ్యాస్పత్రిలో చెంగాళత్తా, భాష నుంచీ పరాయీకరించబడిన ఐద్యాబాదర్ ఇంద్రాణీ, బ్యాంకులో అప్పెగిరిపోయిందని అరకేజి కురాకు తెచ్చుకున్న కమలత్తా, నా పెళ్ళాం బలేమా అనే పెరుగు సాయిబూ, నీతి మాటలు చెప్పిన పొట్టవ్వా, మిట్టమింద సుబ్బి, మొగుడు దగ్గర శుద్ధం లేక కూతురిలా దగ్గరికొచ్చి కళ్ళనీళ్ళు పెట్టుకున్న శివమ్మ కూతురూ, కట్నాలడిగే అల్లుళ్ళుగా ఉండి ఏమి సుకమని అక్కసుపడే కర్రెక్కా, నువ్వు జంటిలిమేను అంటే నువ్వు జంటిలిమేను అని జుట్టు పట్టుకున్న దనలచ్చిం నీలావతీలూ, రామబక్తికి భాష్యం చెప్పిన కన్నె బావా, దేముడు మెచ్చే తప్పు చేయడానికి జంకని సుశీల, బాసకత తెలిసిన బక్కత్తా, శారదక్కోళ్ళ అమ్మ..." ఈ చెమట మనుషుల్తో కిక్కిరిసిన కథా ప్రపంచంలో నామిని కథలు విహరింప చేస్తాయి.

### 2.3.1.60. సౌదా:

'అపూర్వ పురాణకథలు'ను సౌదా రాశారు. 2000 సంవత్సరం నవంబరులో ఈ కథల సంకలనం తీసుకొచ్చారు. బర్బరీకుడు, మహాధన్వుడు, అంచల, మాతంగ, జబాల, చండాలిక, తారక, సూర్పనిక, వాలి, భిక్షుతాడిత, తిత్తిరి, వూర్మిళ, సీత, కొసరు కథలు ఇందులో ఉన్నాయి. 'నల్ల గుర్రపు నాడ' అనే పెద్ద కథను కూడా సౌదా రాశారు.

### 2.3.2. చిత్తూరు జిల్లా కథా రచయిత్రుల పరిచయం – రచనలు:

చిత్తూరు జిల్లాకు చెందిన కథారచయిత్రుల పరిచయం – రచనలు.

### 2.3.2.1. అరుణకుమారి, ఎం.ఆర్.:

ఎం.ఆర్. అరుణకుమారి చిత్తూరులో 28.05.1960న జన్మించారు. ఈమె తల్లిదండ్రులు అలివేలమ్మ, యం.ఆర్. చంద్రలు. ఈమె రచించిన కథాసంపుటాలలో 'వేగుచుక్క', 'సాగర కోయిల' పేర్కొనదగినవి. ఈమెకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు లభించింది. ఈమె చిత్తూరు జిల్లా రచయితల సంఘంలో సభ్యురాలుగా కొనసాగుతున్నారు.

### 2.3.2.2. అరుణకుమారి, గల్లా:

చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం దిగువ మాఘంలో గల్లా అరుణకుమారి 1.08.1945న జన్మించింది. ఈమె తల్లిదండ్రులు అమరావతమ్మ, రాజగోపాలనాయుడు. అరుణకుమారి చిన్నప్పటి నుండి రచనా ప్రక్రియ కొనసాగించింది. ఈమె రచనల్లో 'అరగొండ నుండి అమెరికా' వరకు అనే కథాసంపుటి పేర్కొనదగింది. ఇందులో 13 కథలున్నాయి. ఉల్లిపువ్వు, కళ్లున్న అంధులు, పరువు–ప్రతిష్ఠ, లిటిల్ రాస్కెల్స్, స్వైరిణి, ఊహల్లో నా లచ్చి, గ్రహపాటు, అత్తలేని కోడలు, పరిష్కారం, తలక్రిందులైన సంస్కృతి, లోకం తీరు, నేను పతివ్రతను కాను, అమెరికా సిటిజన్.

ఈమె అమెరికాలో నివసించే రోజులలో వెలువడుతున్న 'తెలుగు వెలుగు', 'తెలుగు అమెరికా' వంటి పత్రికల్లో చాలా వ్యాసాలు, కథలు ప్రచురింపబడ్డాయి. ఈమె రచించిన రచనలు తెలుగు పత్రికలో 'నా అమెరికా అనుభవాలు' దాదాపు సంవత్సరంపాటు ప్రచురింపబడ్డాయి. ఈమె రచించిన గేయాలు 'శాంతి సముదాయం' అనే పుస్తక రూపంలో ప్రచురింపబడ్డాయి. ఈమె 1989వ సంవత్సరం నుండి చంద్రగిరి ఎమ్మెల్యేగా, ప్రజా సేవకురాలిగా కొనసాగుతున్నారు.

### 2.3.2.3. పుష్పాంజలి, ఎ.:

మదనపల్లెకు చెందిన పుష్పాంజలి స్త్రీ అభ్యుదయం గురించి చైతన్యవంతంగా ఎన్నో కథలు రాసి బహుమతులు అందుకున్నారు. మెరుపుల్లో మరకలు (భూమిక, మార్చి 2008), ఈక్వేషన్ (నవ్య వీక్లీ), బామ్మగారు – ఇంటర్నేషనల్ స్కూల్, వైరుధ్యం, తడి, అలా–ఇలా, బాధ్యత, ఆశలపాశాలు, ఏడవకూ ఏడవకూ, అమ్యూజింగ్, తెలిసినవాళ్లు, నేనూ–మా సుబ్బీ, తారకమంత్రం, పొదుపులక్ష్మి, ఆఖరిఘట్టం, చేశాక చెప్పు, తృప్తి... కథలు వీరు రాశారు.

### 2.3.2.4. ప్రేమావతి, దండాల మునిరెడ్డి:

డా॥ డి.ఎం. ప్రేమావతి చిత్తూరు జిల్లా గుడిపాల మండలం నంగమంగళం గ్రామంలో 11.06.1942న జన్మించారు. ఈమె తల్లిదండ్రులు శ్రీమతి రాణమ్మ, శ్రీ మునిరెడ్డి. దాశరథి రంగాచార్య నవల 'జనపదం ఒక ప్రత్యేక పరిశీలన' అనే విమర్శ గ్రంథం 1987లో ప్రచురితం అయింది. ఈమె వ్రాసిన రచనలలో 'ఒంటరిగా లేము మనం' అనే కథాసంపుటి మహిళాశక్తి పత్రికలో ప్రచురితమైంది. ఈమె రచనల్లో ఆధునిక సాహిత్య ప్రయోజనం, తెలుగు సాహిత్య విమర్శ, సరోజినీ నాయుడు భారత కోకిల, స్త్రీవాద రచనలపై వ్యాసాలు పేర్కొనదగినవి.

**2.3.2.5. భాగ్యలక్ష్మి, జోలిపాళెం**:

మదనపల్లెకు చెందిన కథకురాలు. వీరి కథ 'పూలలో మధువు' మదనపల్లె రచయితల సంఘం 'కథాగుచ్ఛం'లో ప్రచురితమైంది. తెలుగు నుంచి ఆంగ్లంలోకి పలు కథలు వీరు అనువాదం చేశారు.

**2.3.2.6. మంగమ్మ, జోలిపాళెం**:

మదనపల్లెకు చెందిన కథకురాలు. వీరి కథ 'స్టేషన్‌కు రండి' మదనపల్లె రచయితల సంఘం 'కథాగుచ్ఛం'లో ప్రచురితమైంది.

**2.3.2.7. మధుజ్యోతి, కొలకలూరి**:

డా॥ కొలకలూరి మధుజ్యోతి 27.08.1967న జన్మించారు. ఈమె తల్లిదండ్రులు కొలకలూరి భాగీరథి, కొలకలూరి ఇనాక్. ఈమె రచనలలో 'గడుగ్గాయి', 'వెలుగు పోరాటం' కథానికలు పేర్కొనదగినవి. పరిశోధనా గ్రంథాలలో 'తెలుగు సాహితీ వస్తు పరిణామం' పేర్కొనదగినవి.

**2.3.2.8. మైథిలి, బిరుదవోలు**:

డా॥ మైథిలి నెల్లూరులో 05.10.1952న జన్మించారు. ఈమె తల్లిదండ్రులు వెంకటసుబ్బమ్మ, సుబ్బారెడ్డిలు. మైథిలి తెలుగు సాహిత్యం సినిమా కథావస్తు ప్రాముఖ్యతలపై వ్యాసాలు వ్రాశారు. ఈమె రాసిన 'తెలుగు నవల', 'సినీ జీవిత చిత్రణ', 'సినిమా – సమాచార కళ' అనే వ్యాస సంపుటిలు పేర్కొనదగినవి. ఈమె 'నెల్లూరు జిల్లా మాండలికాలు అర్థ విపరిణామాలు' అనే కథాసంపుటాలు రాశారు. ఈమె రాసిన పరిశోధనా గ్రంథాలలో 'నెల్లూరు జిల్లా మాండలికాలు – ఒక పరిశీలన', 'తెలుగు నవల – సినీ జీవిత చిత్రణ' పేర్కొనదగినవి. ఈమె కథలలో 'పాకుడు రాళ్ళు' (డి. భరద్వాజ)లో మంజరి పాత్ర అనేవి పేర్కొనదగినవి.

**2.3.2.9. లీలావతి, పొన్న**:

ఆచార్య పొన్న లీలావతి చిత్తూరు జిల్లా తిరుచానూరు సమీపంలోని పానకం గ్రామంలో 01.01.1957న జన్మించారు. తల్లిదండ్రులు అనసూయమ్మ, వెంకట్రామయ్య శెట్టి. తెలుగు సాహిత్యంలో 'తిరుమంగై ఆళ్వారు' అనే పరిశోధనా గ్రంథాలను, 'కరుణ కమలం', 'ప్రేమ దీపం', 'చైతన్య జ్వాల' అనే మూడు వచన కవితా సంపుటాలను, 'లీలా గీతమాల', 'లీలా రాగమాల' అనే రెండు గేయ సంపుటాలను, 'లీలా కథామాలిక' అనే కథాసంపుటిని, 'తాళ్లపాక తన్మయత్వం' అనే సంగీత రూపకాన్ని ముద్రించారు.

### 2.3.2.10. వసుంధరాదేవి, ఆర్.యస్.:

ఆర్.యస్. వసుంధరాదేవి గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకా పవాడిమర్రు గ్రామంలో 17.12.1931న జన్మించింది. ఈమె తల్లిదండ్రులు పరిపూర్ణమ్మ, పండా సత్యనారాయణ చౌదరి. ఈమె ప్రాథమిక విద్యాభ్యాసం పవాడిమర్రులోని ప్రాథమిక పాఠశాలలో జరిగింది. తరువాత వేటపాలెంలోని బండ్ల బాపయ్య మిడిల్ స్కూల్‌లో ఎనిమిదవ తరగతి వరకు చదివింది. ఆ తరువాత గుంటూరులోని సెయింట్ జోసఫ్ కాన్వెంట్ స్కూల్లో ఎస్.ఎస్.ఎల్.సి. వరకు చదివింది. ఆ తరువాత గుంటూరులోని గవర్నమెంట్ ఉమెన్స్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. తరువాత విశాఖపట్టణంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బి.యస్సీ. (హోమ్ సైన్స్), ఎం.ఎస్సీ. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పూర్తి చేసింది. ఈమెకు 26.02.1953వ సంవత్సరంలో ఆర్.ఎస్. సుదర్శనంతో వివాహం జరిగింది. ఆర్.యస్. సుదర్శనం గొప్ప రచయిత, విమర్శకులు. ఈయన రచనల్ని చదివే వసుంధరాదేవికి తాను కూడా రచనలు చేయాలన్న జిజ్ఞాస పెరిగింది. వసుంధరాదేవి తన 13వ ఏటే తన రచనా వ్యాసంగానికి శ్రీకారం చుట్టింది. తన చెల్లెళ్లు నాటకం వేయాలని పేచీ పెడేతే తానే ఒక నాటకాన్ని వ్రాసింది. ఆ తరువాత ఆర్.యస్. సుదర్శనం రచనలు ఆమెకు కొంత ప్రేరణనిచ్చాయి. 1966వ సంవత్సరంలో వసుంధరాదేవి తండ్రి హఠాత్తుగా మరణించాడు. ఈమెకు వాళ్ళ నాన్నగారి పట్ల ప్రేమ ఎక్కువ. ఈయన మరణం ఆమెను బాగా కృంగదీసింది. "అసలు జీవితమంటే ఏమిటి?" ఇలాంటి సందేహాలకు సమాధానాల్ని వెతుకుతూ రాసిందే 'నా సాహిత్యం' అనే రచన. ఈమె వ్రాసిన రచనలలో 'వేషం', 'గాలిరథం', 'మచ్చలు' లాంటి కథాసంపుటాలు పేర్కొనదగినవి.

ఆర్.యస్. వసుంధరాదేవి రాసిన 31 కథలు భారతి మాసపత్రికలోనూ, 6 కథలు ఆంధ్రప్రభ వారపత్రికలోనూ, 2 కథలు జాగృతి పత్రికలో, 2 కథలు సృజన పత్రికలో ప్రచురితమయ్యాయి. చెరువు దగ్గర, పిచ్చి గీతలు, గాలిరథం, ఇంతేలే పేదల ఆశలు (యువ మాసపత్రిక), బదిలీ, పెంజీకటి కవ్వల, బ్రిడ్జి క్రింద, పండుగ, తోలుబొమ్మలు (జమీన్ రైతు పత్రిక), మనుష్యులూ బొద్దింకలూ, మాయ, గుర్తు, నీడలు, పిచ్చి, మచ్చలు, చీకటి, శివరావు కోట, జాన్‌పాల్ చేసిన బీరువా కథ, గడియారం, అమల, సీతాకోక చిలుక, హసీనా, న్యాయం, కనిపించని నిజాలు మొదలైన కథలు వీరు రాశారు. ఈమె రచించిన 'రెడ్డెమ్మ గుండు' నవల పేర్కొనదగినది. 1969వ సంవత్సరంలో 'వేషం' అన్న కథకు అక్కినేని నాగేశ్వరరావుగారి అవార్డు

పొందారు. 1978లో 'గాలి రథం' కథల సంపుటికి నూతలపాటి గంగాధరం అవార్డు వచ్చింది.

**2.3.2.11. శారద, కాంటూరు**:

డా॥ కాంటూరు శారద నెల్లూరు జిల్లా కందమూరులో 17.09.1952న జన్మించారు. ఈమె తల్లిదండ్రులు నాగభూషణమ్మ, రాజగోపాలరెడ్డి. ఈమె రచనల్లో 'యువతుల సాంఘిక భద్రత', 'మనుషుల పేర్లు – కొన్ని విశేషాలు', 'వర్ణాంతర వివాహాలు – నేటి సమాజంపై సాహిత్య ప్రభావం', 'సామెతల్లో స్త్రీ', 'వేమన స్త్రీ సమాలోచన', 'తెలుగు పత్రికా రంగం – స్త్రీలు', 'ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన గిరిజనేతర భాషలు' అనే వ్యాసాలు పేర్కొనదగినవి. ఈమె పరిశోధన గ్రంథం 'చంద్రగిరి పౌరుల ఇంటిపేర్లు భాషా సామాజిక పరిశీలన' అనేది ప్రచురితమైంది. ఈమె రచనల్లో 'తెలుగు పరిపాలనా భాష – మధ్యయుగం', 'సన్యాసమ్మ కథ' పేర్కొనదగినవి.

**2.3.2.12. శారదాదేవి, ఆచంట**:

ఆచంట శారదాదేవి 02.02.1922న జన్మించింది. ఆమె తల్లిదండ్రులు ఎల్లేపెద్ది లక్ష్మమ్మ, జానకిరామయ్యలు. శారదాదేవి మొదటి రచన 'అపశ్రుతి'. ఇది 1946 మే 'చిత్రాంగి' మాసపత్రికలో ప్రచురింపబడింది. వీరి రెండో స్కెచ్ 'రైలు'. ఇది కూడా చిత్రాంగిలోనే ముద్రింపబడింది. ఇవికాకుండా వక్రతనువు, ఉన్మాది, మనస్సినీవాలి, తీరని తపన అనేవి. 'మరీచిక' కథానిక సంపుటంలో కనిపిస్తాయి. శారదాదేవి కళాశాలలో ఆంధ్ర అధ్యాపక వృత్తిని చేపట్టిన వారికి ప్రాచీనాంధ్ర సారస్వతంపై ఎంతో మక్కువ ఉన్నా ఆధునిక ఆంధ్ర ప్రక్రియలలో ఒకటైన 'కథానిక'ను అభిమానించారు. శారదాదేవి సుమారు 84 కథానికలు రాశారు. వీరి కథలు నాలుగు సంపుటాలుగా వెలువడ్డాయి. వీరి కథలు మహిళ, వనిత, ఆంధ్రజ్యోతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ఆంధ్రభూమి చతుర, కల్పన, వనితాజ్యోతి మొదలగు పత్రికలలో ప్రచురింపబడ్డాయి.

ఆదర్శ విద్యామండలి విజయవాడ సంస్థవారు 'పగడాలు' మరి 17 కథలు కలిపి ఒక సంపుటిగా 1960లో ప్రచురించారు. ఈ 'పగడాలు' కథాసంకలనానికి రాజమన్నారు, శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ, బుచ్చిబాబు పరిచయవాక్యాలు రాశారు. శారదాదేవి రచనలలో 'పారిపోయిన చిలుక', 'ఒక్కనాటి అతిథి', 'మరీచిక' సంపుటాలు పేర్కొనదగినవి. విజయవాడ ఆదర్శ మండలివారు 1963లో శారదాదేవి రచించిన 'పారిపోయిన చిలుక' మరి పది కథలను కలిపి ఒక పుస్తకంగా ప్రచురించారు. ఈ సంకలనానికి పవని నిర్మల ప్రభావతి పరిచయ వాక్యాలు రాశారు. ఆదర్శ విద్యామండలి సంస్థవారే 'ఒక్కనాటి అతిథి' శీర్షికతో పది కథలను కలిపి 1965లో ఒక సంపుటిగా ప్రచురించారు. డా॥ సి. నారాయణరెడ్డి ఈ సంకలనానికి పరిచయ వాక్యాలు రాశారు.

## 2.4. కడప జిల్లా కథా సాహిత్య పరిచయం:

కడప జిల్లాలో కథా సాహిత్యం అయ్యగారి నరసింహ మూర్తి గారి మతభేదం కథతో ప్రారంభమైంది. ఆతర్వాత దోమావేంకట స్వామి గుప్త, ఎచ్. మహబూబ్ మియ్యా సాహెబ్ మొదలగువారు కడప కథకు బీజాలు వేశారు. కానీ నాదమునిరాజు కడప కథకు మూలస్తంభంలాంటి వాడు.

అరవయ్యో దశకంలో సజీవమైన ఏకత్వం లక్ష్యంగా అభ్యుదయ దృక్పథంలో రా.రా. కథలు రాశారు. 1960 ప్రాంతాల తర్వాత కడప పట్టణం కేంద్రంగా ఒకవైపు యుగ సాహితి, అభ్యుదయ సాహిత్యోద్యమమూ, మరొకవైపు కడప జిల్లా రచయితల సంఘం, ఒకవైపు ఉపాధ్యాయ, సవ్యసాచి, సంవేదన రచయితలూ, మరొకవైపు మాసీమ రచయితలు, ఇంకొకవైపు ఆకాశవాణి, వీటికి తోడుగా గతంలో కంటే ఇతర ప్రాంతాల పత్రికలతో, రచయితలతో, సాహిత్యంతో ఏర్పడిన ఇతోధిక సాన్నిహిత్యమూ, సాంస్కృతిక వినిమయమూ కడప జిల్లాలోని కథానికా రచయితలను ప్రభావితం చేశాయి.

కడప జిల్లాలో కథా రచయితలు సొదుం జయరాం, కేతు విశ్వనాథరెడ్డి, తులసీకృష్ణ (పి. రామకృష్ణారెడ్డి), కుప్పిరెడ్డి పద్మనాభరెడ్డి, కేతు బుచ్చిరెడ్డి, మల్లెమాల వేణుగోపాలరెడ్డి, జానకిరాం, కేశవగోపాల్, సత్యాగ్ని, వీణా రమాపతిరాజు, వీణా రాధాకృష్ణరాజు, ఎన్.సి. రామసుబ్బారెడ్డి... వంటివారు కనిపిస్తారు. కడప జిల్లాలోని కథానికా వికాసాన్ని మనం పరిశీలించినప్పుడు క్రింది అంశాలు తెలుస్తాయి.

కడప జిల్లా కథానికా రచయితలు సమకాలిక సమాజ ధర్మాలను అర్థం చేసుకొని రచనలు చేశారు. వామపక్షాలు, అవి నడిపిన పత్రికలు, అభ్యుదయ సాహిత్యోద్యమమూ, యుగ సాహితీ, జిల్లా రచయితల సంఘమూ రచనా స్ఫూర్తినిచ్చాయి. మొదటి రెండు తరాల రచయితల్లో మార్క్సిస్టు తత్త్వ అవగాహన ఒక అంతస్సూత్రంగా కన్పిస్తుంది. మూడవ తరం బాధనూ, మాయనూ విశ్లేషించటానికి తపన పడుతున్న తరం.

రచయితలు చాలామటుకు గ్రామీణ రైతుల కుటుంబాల నుంచి వచ్చినవాళ్లు భూమితో సంబంధం ఉన్నవాళ్లు కొందరు, పోయినవాళ్లు కొందరు, వృత్తుల్లో స్థిరపడినవాళ్లు మరికొందరు. ఎకడమిక్ డిగ్రీలు ఉన్నవాళ్లే వీరిలో ఎక్కువ. కడప జిల్లా ప్రాంతీయ మాండలిక జీవిత వాస్తవికతకూ, భాష శైలులకూ, నుడికారానికి ప్రాధాన్యమిస్తున్న రచయితలు రెండో తరంలో, మూడో తరంలో ఉన్నారు. తెలుగు కథా సాహిత్య చరిత్రలో కడప జిల్లా ప్రాంతీయ కథా సాహిత్య

చరిత్ర ఒక అంతర్భాగమైనా, దాని ప్రత్యేక లక్షణాలు దానికున్నాయి. వాటి పరిశీలనే సాహిత్యగతికి దోహదం చేస్తుంది; సాహిత్య సమాజ సంబంధాల అవగాహనకు తోడ్పడుతుంది. సాహిత్యాన్ని ఆధునిక సంస్కార వాహికగా సమగ్రంగా రూపొందించడానికి ఒక కారకమవుతుంది[2].

### 2.4.1. రచయితలు:

కడప జిల్లాకు చెందిన కథారచయితల పరిచయం – రచనలు.

#### 2.4.1.1. అనంతకృష్ణశర్మ, చెరువు:

1970 జూన్ 20న చిన్నమండెం మండలం మల్లూరు గ్రామంలో జన్మించిన చెరువు అనంతకృష్ణశర్మ తొలి కథ 'క్యూ' 1996లో స్వాతి మాసపత్రికలో ప్రచురితం. ప్రస్తుతం కొండపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. కన్యాశుల్కం నాటకమంటే ప్రాణమని చెప్పే శర్మకు కొ.కు., విశ్వనాథ, కేతు, సన్నప్పురెడ్డి ఇష్టమైన రచయితలు.

#### 2.4.1.2. అయ్యగారి నరసింహ మూర్తి

ఈయన కడపజిల్లా కథకు బీజం వేసిన వ్యక్తి. భారత కథానిధి పత్రిక ఆధారంగా మతబేధం(1926), అత్తపోరు(1927) అనే కథలు రాసినట్లు తెలుస్తుంది.

#### 2.4.1.3. ఇబ్రహీం:

కడప కథా సాహిత్యంలో కొత్త కెరటం అక్కంపేట ఇబ్రహీం. 1975 జూన్ 1న జన్మించారు. వీరి మొదటి కథ 'చిన్ని' 1988లో ఆంధ్రజ్యోతి వీక్లీలో అచ్చయింది. వీరి "కాలానికి ఎదురీదుతున్నవాడు" కథ విమర్శకుల ప్రశంసలను అందుకుంది. వృత్తిరీత్యా ఉపాధ్యాయులు.

వీరి 'నాగమణి నవ్వింది' కథాసంకలనంలో : పవరు (29.03.1995, ఆంధ్రజ్యోతి వీక్లీ), ది వెయిట్ (08.05.1998, ఆంధ్రజ్యోతి వీక్లీ), కన్నీటి వాసన (సెప్టెంబర్ 1996, ఆహ్వానం), ఇదిగో ఇక్కడి దాకా! (17.11.1991, ఆదివారం ఈనాడు), ఏటి దరిమాను (17.01.1997, ఆంధ్రజ్యోతి వీక్లీ), గుండె చప్పుళ్ళు (సెప్టెంబర్ 1995, సాహిత్యనేత్రం), చీకటి సవ్వడి (26.05.2004, నవ్య వీక్లీ), చెమట చిత్తరువు (జూన్ 1996, సాహిత్యనేత్రం), తృప్తి (20.05.1990, ఆదివారం ఆంధ్రజ్యోతి), నాగమణి నవ్వింది (ఏప్రిల్ 1995, రచన) కథలున్నాయి.

### 2.4.1.4. ఎచ్. మహబూబ్ మియ్యా సాహెబ్

ఈయన కడప జిల్లాకు చెందిన కథకుడు. ఈయన సత్యమాంబ (1927 సెప్టంబర్), చంద్రశేఖరుడు(1927 అక్టోబర్), మీనాక్షి (1927 డిశెంబర్) అనే కథలు రాశారు. ఈ కథలు భారత కథానిధి అనే పత్రికలో ప్రచురణ పొందాయి.

### 2.4.1.5. ఓబుల్ రెడ్డి, తవ్వా:

1967వ సంవత్సరంలో ఖాజీపేట మండలం బక్కాయపల్లెలో జన్మించారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటున్నారు. సాహిత్యం, జర్నలిజం ప్రవృత్తులు. 20 కథలు, 10 కవితలు రాశారు. తొలికథ 'స్మృతిపథం' 1999లో ఆదివారం వార్తలో ప్రచురితం అయ్యింది. <www.kadapa.info> వెబ్‌సైట్‌కు ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.

### 2.4.1.6. కేశవగోపాల్:

రాయచోటిలో 14 జూలై, 1941లో జన్మించిన కేశవగోపాల్ కడప జిల్లా తొలితరం రచయితల్లో పేరెన్నిక గలవారు. 1959 నుంచి 1990 వరకు వివిధ ప్రముఖ పత్రికల్లో 100కు పైగా కథలు, కవితలు రచించారు. చిత్రకళ, నాటక రచనల్లో ప్రవేశం ఉన్న కేశవగోపాల్ నటుడు, నాటక దర్శకుడు, ఫోటోగ్రాఫర్ కూడా!

"సోవియట్ భూమి" సంపాదకవర్గంలో పనిచేశారు. రష్యన్ భాష నుంచి తెలుగులోకి అనువాదాలు చేశారు. పూర్వాశ్రమంలో ట్రెజరీ శాఖ సీనియర్ అక్కౌంటెంట్‌గా పనిచేశారు. వీరి కథలు రష్యన్ భాషలో ప్రచురితం అయ్యాయి.

### 2.4.1.7. ఖలందర్, ఎన్.ఎస్.:

1970 నవంబర్ 14న జన్మించారు. వీరి మొదటి కథ మున్నీబేగం 13 మే 2001 ఆదివారం 'వార్త'లో ప్రచురితమైంది. కొన్ని వ్యాసాలు, అనువాద కథలు, కవితలు రాశారు. "నా జీవితమ్మీద మా అమ్మ ప్రభావం చాలా ఉంది" అని ఖలందర్ చెబుతున్నారు. ప్రస్తుతం ప్రొద్దుటూరులో పాఠశాలను నిర్వహిస్తున్నారు.

### 2.4.1.8. గంగాధర్, వేంపల్లి:

కడప జిల్లా వేంపల్లికి చెందిన కథకుడు వేంపల్లి గంగాధర్, మొలకల పున్నమి, దేవరశిల కథాసంకలనాల ద్వారా గుర్తింపు పొందారు.

'మొలకలపున్నమి' కథాసంకలనంలో యామయ్య సామి గుర్రం (06.07.1997, ఆదివారం ఆంధ్రజ్యోతి), శిలబండి (16.10.2003, ఆదివారం ఆంధ్రజ్యోతి), మూడు పదున్ల వాన

(2005, నవ్య దీపావళి సంచిక), మొలకల పున్నమి (28.07.2004, నవ్య వారపత్రిక), మాండవ్యం (16.01.2005, ఆదివారం వార్త), దేగల రాజ్యం (మొలకల పున్నమి కథాసంకలనం), ఏడు లాంతర్ల సెంటరు (04.12.2005, ఆదివారం ఆంధ్రభూమి), దీపమాను (14.08.2005, ఆదివారం ఆంధ్రజ్యోతి), పూల చేతులు (మార్చి 2006, సాహిత్యనేత్రం పత్రిక), దింపుడు కల్లం ఆశ (జనవరి 2006, పత్రిక మాసపత్రిక), మైనం బొమ్మలు (2004, ఆంధ్రభూమి), శ్రీమాన్ దొరవారికి (09.06.2002, ఆదివారం ఈనాడు), మంత్రసాని వైద్యం (02.04.2006, ఆదివారం ఆంధ్రజ్యోతి) కథలున్నాయి.

'దేవరశిల' కథాసంకలనంలో: తూరుపు కొమ్మలు (జూలై–సెప్టెంబర్ 2007, సాహిత్య నేత్రం), నేల దిగని ఊడ (15.04.2007, ఆదివారం ఆంధ్రజ్యోతి), నెత్తుటి మాన్యం (మార్చి 2007, విపుల మాసపత్రిక), వానరాయుడి పాట (2008, ఈవారం ప్రత్యేక సంచిక), కొయ్య బొమ్మలు (15.05.2008, ఆంధ్రభూమి వారపత్రిక), అంజన సిద్ధుడు (15.06.2008, ఆదివారం ఆంధ్రప్రభ), ముడుపు కొయ్య, కొలిమ్మాను (21.12.2007, తేజ వారపత్రిక), వెనుకటి కాలం కాదు! (నవంబరు 2007, చినుకు మాసపత్రిక), నీడలు (జనవరి–మార్చి 2008, సాహిత్యనేత్రం), వూరిని మర్సిపోగాకురబ్బీ (10.02.2008, ఆదివారం ఆంధ్రభూమి), పొద్దు పుట్టింది (06.06.2008, తేజ వారపత్రిక) కథలున్నాయి.

శరణాగతుడు, ఏడు తలల నాగు, ఉరుసు, వాడొక్కడు, ఎడారి ఓడ, ఊర్ధ్వపీడనం, హంసనత్తు మొదలైన కథలు రాశాడు. రాయలసీమ కరువు నేపథ్యంలో వీరు రాసిన నవల 'నేల దిగిన వాన' గుర్తింపు పొందింది.

**2.4.1.9. గోవిందరెడ్డి, సొదుం**:

వీరపునాయునిపల్లె మండలం ఉరుటూరులో జన్మించిన సొదుం గోవిందరెడ్డి మంచి సాహితీ అధ్యయనశీలి. తెలుగు సాహిత్యంతో పాటు, ప్రపంచ సాహిత్యాన్ని బాగా చదువుకున్న నిరంతర అధ్యయనశీలి. తక్కువ కథలే రాసినప్పటికీ, కథల లోతుపాతులను, సాహిత్య మర్మాలను వివరించడంలో గోవిందరెడ్డిది అందె వేసిన చేయి. సాహిత్య అధ్యయనం తప్ప ఇతర వ్యాపకం లేని విశిష్ట వ్యక్తిత్వం వీరిది.

**2.4.1.10. చక్రవేణు**:

1960లో రైల్వేకోడూరు మండల లక్ష్మీగారిపల్లెలో జన్మించారు. ప్రైవేటు ఉపాధ్యాయునిగా, జర్నలిస్ట్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. కువైట్ సావిత్రమ్మ వీరు సృష్టించిన మాస్టర్ పీస్. కొత్త

చదువు కథాసంపుటి వెలువరించారు. పీడిత ప్రజల పక్షాన నిలబడి కళ్లముందు కనిపించే యదార్థ జీవితాల్ని తన కథల్లో చిత్రించారు. నాలుగుపదులైనా నిండకముందే రోడ్డు ప్రమాదం వీరిని కబళించడం విషాదం. కొత్త చదువు (సృజన, జూన్ 1985), కసాయి కరువు (ఆంధ్రప్రభ, 1986), కువైట్ సావిత్రమ్మ (ఆంధ్రజ్యోతి వారపత్రిక, 20.07.1990), మృత్యు హక్కు (ఆంధ్రజ్యోతి దీపావళి ప్రత్యేక సంచిక, 1990), తెగిన పేగు (అరుణతార, సెప్టెంబర్, 1991), విముక్తి దారిలో... (నలుపు, ఫిబ్రవరి 1, 1993), కన్నీటిధార (ఆహ్వానం, నవంబర్ 1993) కథలు ప్రచురితమయ్యాయి.

### 2.4.1.11. చదువులబాబు, డి.కె.:

వీరు కడప జిల్లా పెద్దపసుపులలో జన్మించారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారు. వివిధ బాలల పత్రికల్లో 250 పైగా కథలు, రెండు బాలల నవలలు ముద్రితాలు. ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి, స్వాతి, మయూరి, పల్లకి, స్రవంతి మొదలైన వార, మాసపత్రికల్లో 50 పైగా కథలు, 32 వ్యాసాలు, 17 కవితలు ముద్రితాలు. 1992లో శ్రీ వెంకటేశ్వర నాటక కళామండలి స్థాపించి, మర్మలోకం, నవలోకం నాటకాల రచన, దర్శకత్వం వహించారు.

### 2.4.1.12. చెన్నారామమూర్తి:

కడప జిల్లా దత్తాపురం గ్రామంలో జన్మించిన చెన్నారామమూర్తి కథలు, కవితలు రాశారు. ఆకాశవాణి కేంద్రం ద్వారా అనేక ప్రసంగాలు ఇచ్చారు. వీరి కథ 'పడమటి కొమ్మల్లో సంధ్యారాగం' వార్త ఆదివారం అనుబంధంలో ప్రచురితమై ప్రశంసలందుకుంది. వీరు తెలుగు నుంచి ఇంగ్లీష్‌లోకి కొన్ని రచనలను అనువదించారు.

### 2.4.1.13. జయరాం, సొదుం:

కడప జిల్లా వీరపునాయునిపల్లె మండలం ఉరుటూరు గ్రామంలో 1936లో జన్మించారు. మధ్య తరగతి రైతు కుటుంబం, బి.ఎ., బి.యిడి. చదువుకున్నప్పటికీ ఉపాధ్యాయుడుగా ఎక్కువకాలం పనిచేయలేదు. సొదుం కథ సౌష్టవ సొబగుల్ని సంతరించుకుంది. 'వాడిన మల్లెలు', 'సింహాద్రి స్వీట్‌హోం', 'సొదుం జయరాం కథలు' అనే మూడు కథాసంపుటాల్ని, 'అగమ్యం' అనే నవల్ని వెలువరించారు. 12 కథలు రష్యన్ భాషలోకి అనువాదమయ్యాయి. 2004లో "రాచకొండ" రచనా పురస్కారాన్ని అందుకున్నారు.

కొడవగంటి కుటుంబరావు, రాచమల్లు రామచంద్రారెడ్డి, పెద్దిబొట్ల సుబ్బరామయ్య వంటి సీరియస్ కథకులు మెచ్చుకున్న కథా రచయిత సొదుం జయరాం. కొడవటిగంటి కుటుంబరావు

(1968)లో తమ ముందు మాటలో అన్నట్లు జయరాం కథలు "జీవితానికి అత్యంత సన్నిహితమైనవి. ఈ రచయిత రెక్కలు కట్టుకుని గాలిలో ఎగరటానికిగానీ, మనుషుల్ని పాకే పురుగుల్లా చూడటానికిగానీ ఎలాంటి ప్రయత్నమూ చేయలేదు... చాలా నిరాడంబరమైన కథలు. నిరాడంబరుడు రాసినవి, పదునైనవి. ప్రతి కథా సంఘం మీద బలమైన గాటు పెట్టినవి. మధ్యతరగతి వాస్తవ జీవిత చిత్రణలో, కథానికా లక్షణాల విషయంలో పాటించే ఆత్మ నిగ్రహంలో, పొదుపరి తనంలో, నిరలంకారమైన శైలిలో జయరాం విస్మరించలేని కథారచయిత, అరుదైన జీవితానుభవాలున్నా, వాటికి మరిన్ని కథారూపాలు ఇవ్వవలసిన, ఇవ్వగలిగిన రచయిత జయరాం. 1968, 1972లో ప్రచురించిన వాడిన మల్లెలు, సింహాద్రి స్వీట్ హోం కథలు సంపుటాలలోని కథలు 1991లో సొదుం జయరాం కథలు పేరున వెలువడ్డాయి. జయరాం 12 కథలు రష్యన్ భాషలోకి, కొన్ని హిందీ, కన్నడాల్లోకి అనువాదమైనాయి. 'ఉపాధ్యాయ', 'సవ్యసాచి', 'సంవేదన' పత్రికలతో సంబంధం గల కథలు వాటిలో ప్రచురించారు. విశాలాంధ్ర దినపత్రికలో కూడా కొంత కాలం పనిచేశారు.

1968లో నవసాహితి తరుపున 'వాడిన మల్లెలు' కథాసంపుటి వెలువడింది. ఈ సంపుటి మళ్ళీ యుగసాహితి వారు కూడా అచ్చు వేశారు. 'సింహాద్రి స్వీట్ హోం' వీరి మరో కథా సంకలనం. ఇటీవల 1991 అక్టోబర్‌లో 'సొదుం జయరాం కథలు' పేరుతో పాత కథలే కొన్ని మరికొన్ని కలిపి మరో సంకలనం అచ్చయింది. ఇందులో: క్లైమాక్స్ లేని కథ (జనవరి 1970, విశాలాంధ్ర వారపత్రిక), అంతరాత్మ (19.02.1970, విశాలాంధ్ర వారపత్రిక), గూటిలో చిలుక (జూలై – అక్టోబర్ 1969, సంవేదన త్రైమాసిక పత్రిక), మర్యాదస్తులు (06.11.1970, ప్రగతి వారపత్రిక), పుణ్యకాలం మించిపోయింది (1973, సుడి సంకలనం), అడవి (22.01.1971, ప్రగతి వారపత్రిక), సింహాద్రి స్వీట్ హోం, తిరుగుబాటు (1970, ప్రగతి వారపత్రిక), తప్పుడు మనిషి (జనవరి 1979, సౌమ్య మాసపత్రిక), సినిక్ (ఏప్రిల్ 1979, ప్రభవ మాసపత్రిక).

ఈ కథలతో పాటు: ఓడిపోలేదు (02.02.1970, విశాలాంధ్ర వారపత్రిక), లౌక్యుడు – ఆదర్శవాది (జనవరి 1969, విశాలాంధ్ర దినపత్రిక), తలరాత (ఆకాశవాణిలో ప్రసారం), రాజీ (ఫిబ్రవరి 1970, ఉపాధ్యాయ), పెళ్ళి (జనవరి 1970, ప్రగతి వారపత్రిక), యువకిశోరం (నవంబరు 1971, ఆంధ్రపత్రిక), మనసూ–మదింపు, మరుగుజ్జులు (1970, విశాలాంధ్ర), చెదపురుగు (1967), వాడిన మల్లెలు (1968, సంవేదన), గానుగెద్దు జీవితాలు (1967, సృజన), అనుబంధాలూ – అవరోధాలూ (1968, విశాలాంధ్ర), హంసి అనుభవం (1967,

విశాలాంధ్ర), కథకుడి కథ (మార్చి 1971, ప్రగతి వీక్లీ), ప్రణయమూ – పరిధి (1968, సంవేదన), బ్రహ్మరాక్షసి (సవ్యసాచి పత్రిక), త్రిశంకు స్వర్గం (1966, ఆంధ్రపత్రిక వీక్లీ), నీటి మీద తేట (మార్చి 1966, జ్యోతి మాసపత్రిక), వ్యక్తావ్యక్తాలు (1962, ఆగస్టు సవ్యసాచి), ఆచరణ, ఆపదమొక్కు, తాకట్టు (1995, ఇండియా టుడే), ముడి (1995, సాహిత్యనేత్రం), చీట్ (1995, ఆంధ్రజ్యోతి వారపత్రిక), ఉద్యోగాన్వేషణ, పశువు (1995, ఆంధ్రజ్యోతి వీక్లీ), ఉడుకురక్తం (1997, ఆహ్వానం పత్రిక), శని (1996, ఆహ్వానం పత్రిక), పాడె (1997, సాహిత్యనేత్రం), కళంకం (1996, వార్త), మనువు (1996, ఇండియా టుడే), కెరీయరిస్ట్ (2000, ఇండియా టుడే), పీడకల (మార్చి 2001, వార్త ఆదివారం అనుబంధం).

వీరి కథలు రష్యన్ భాషలోకి అనువాదం అయి ప్రచురణ పొందాయి. 'వాడిన మల్లెలు' శీర్షికతోనే జయరాంగారితో పాటు రా.రా.గారు, ఆర్. వెంకటేశ్వరరావుగారు కూడ సంవేదన పత్రికలోనే వేరువేరు దృక్కోణాలతో కథ రాసి ప్రయోగం చేశారు. 24 అక్టోబర్, 2004న తుదిశ్వాస వదిలారు. సొదుం జయరాం సామాజిక బాధ్యత గుర్తెరిగిన రచయిత.

### 2.4.1.14. జానకిరాం, మలిశెట్టి:

వీరు 1938లో కడపలో జన్మించారు. పరిష్కారం కథల సంపుటి, బుద్ధం శరణం గచ్ఛామి, రాజసూయమ్, మారిన తరం అనే నాటికలు రచించారు. బ్రౌన్, వేమన విశేష సంచికల సంపాదక మండలిలో పనిచేశారు. కడప జిల్లా రచయితల సంఘం, యువ సాహితీ సంస్థలలో బాధ్యులుగా పనిచేశారు. ఉపాధ్యాయునిగా, తెలుగు లెక్చరర్‌గా వృత్తి బాధ్యతలు నిర్వహించారు.

### 2.4.1.15. డాక్టర్ రామచంద్ర, ఎన్:

1939 నవంబర్ 12న పులివెందుల తాలూకా రామిరెడ్డి పల్లెలో జన్మించారు. 1997లో రీడర్‌గా పదవీ విరమణ చేశారు. వీరి 'నూర్జహాన్' చారిత్రక నవల, భారతీయ వారసత్వం – సంస్కృతి గ్రంథం డిగ్రీ విద్యార్థులకు పాఠ్య గ్రంథంగా స్వీకరించారు. చలం సాహిత్యంపై పరిశోధన చేశారు. 'పగటి చుక్కలు', 'కథానికా ప్రస్థానం' కథాసంపుటాలు, రక్తం చెమర్చిన కళ్ళు కవితా సంపుటి వెలువరించారు. 'సాహితీ సౌరభం' కవితా సంకలనం, శ్రీకృష్ణమాయ పౌరాణిక నాటకం కూడా వెలువరించారు. వేమనపై పరిశోధక గ్రంథం, ఎయిడ్స్‌పై టెలిఫిల్మ్ వీరి కృషి.

### 2.4.1.16. దాదాహయత్:

1960 అక్టోబర్ 10న ప్రొద్దుటూరులో జన్మించారు. ప్రొద్దుటూరులో న్యాయవాద వృత్తిలో ఉంటున్నారు. 1983లో 'అహింస' కథతో రచనా వ్యాసంగం ప్రారంభించారు. చాలా కథలు

విమర్శకుల ప్రశంసలను అందుకున్నాయి. ఇప్పటిదాకా 60 కథలు రాశారు. 20 కథలను అనువాదం చేశారు. 10 కవితలు కూడా రాశారు. రాయలసీమలోని ఈ తరం కథారచయితల్లో దాదాహయత్‌ది విశిష్ట స్థానం. కథారచనలో ఆయనది విలక్షణ శైలి. ఇతివృత్తానికి తగిన శిల్పాన్ని ఎంచుకుని కథ చెప్పడంలో మంచి నేర్పు ఉన్న రచయిత.

1983లో తొలిసారి రాసిన 'అహింస' అనే కథతోనే ఆయన మంచి కథా రచయితగా స్థిరపడ్డారు. వీరి కథలు: అహింస (1983), మురళి వూదే పాపడు (1995), మసీదు పావురం (1991), గుక్కెడు నీళ్ళు (1985), ఎల్లువ, సెగమంటలు (ప్రజా సాహితి), ఏటి ఒడ్డు చేపలు, వారసత్వం (సీమ సాహితి), ప్రసూతి వార్డు (ఆహ్వానం), రెండణాల గుగ్గిళ్ళు (1990), ఆశీర్వాదం (1990), కోరిక (1984), ప్రదర్శన, ప్రేమలేఖ (1984, విపుల), చిల్లర (1985, విపుల), జడ్జిమెంట్ (1991, మయూరి), మాజీలు (సరికొత్త కథ), దోబూచి (1990, ఆదివారం వార్త), మర్చిపోలేని కళ్ళు (ఆకాశవాణి), మా తెలుగు తల్లికి (ఆకాశవాణి), ప్రియం (ఆకాశవాణి), పంజరం (ఆకాశవాణి) కథలు రాశారు. ఓవర్‌కోట్, పియానో పాట, బెర్లిన్‌లో మొదలైన అనువాద కథలు చేశారు.

వస్తు శిల్పాల్లో వైవిధ్యం ఈ కథలన్నిటా కనిపిస్తుంది. రాయలసీమ ప్రాంతానికి చెందినవాడైనా కేవలం ఆ ప్రాంత జీవిత చిత్రణకే ఆయన పరిమితం కాలేదు. ఆయన రాసిన కథల్లో వర్తమాన సామాజిక జీవితంలోని విభిన్న పార్శ్వాలున్నాయి. దాదాహయత్ రాసిన తొలి కథనే ఒక సంచలనం. ఈ కథలో ఇతివృత్తం అతి సామాన్యమైన అంశం. బడికి వెళ్లనని తల్లికి చెప్పి ఒక రోజు ఇంట్లోనే ఆటపాటలతో గడిపిన అయిదేళ్ల పిల్లవాడి మనస్తత్వాన్ని, ప్రవర్తనని, ఆలోచనల తీరుని ఈ కథలో చిత్రించారు. పైకి మామూలు కథగానే అనిపిస్తుంటుంది. కాని స్వేచ్ఛాపూరిత వాతావరణం పిల్లల మానసిక వికాసానికి, వారిలోని సృజనకి ఎలా తోడ్పడుతుందో ఈ కథలో అంతర్లీనంగా ఇమిడి ఉంటుంది. సున్నితమైన ఈ అంశాన్ని అసాధారణమైన కథన రీతిలో వ్యక్తం చేశారు. ఒక సాదాసీదా అంశాన్ని ఇంత సున్నితంగా చెప్పిన ఈ రచయిత అసాధారణమైన అంశాన్ని తీసుకొని కూడా ఇదే రీతిలో హృదయాలను హత్తుకునేలా కథ చెప్పగలరనడానికి ఆయన రాసిన మరో కథ 'మురళి వూదే పాపడు' తార్కాణం.

పర్యావరణ విధ్వంసం మానవాళికి తెచ్చిపెట్టే విపత్తును, ప్రకృతిని ప్రేమించలేని మనుషుల మధ్య రాతిగోడలు మొలవడాన్ని ఈ కథలో చూస్తాం. ఆస్తులు, అంతస్తులు పెంచుకోడానికి పోటీపడే క్రమంలో పర్యావరణానికి జరుగుతున్న నష్టం పట్ల స్పృహను కలిగించే ఈ కథను ఆయన

అద్భుతమైన శిల్పంతో మలిచారు. ఈ కథలోనూ ఇద్దరు పిల్లలే. జానపద కథన రీతిని అనుసరించి ఆయన ఈ కథను రాశారు.

ఈ విధంగా ఎంతో బరువైన ఇతివృత్తాన్ని తీసుకొని మనస్సును కదిలించే విధంగా కథ చెప్పడంలో చూపిన నైపుణ్యమే ఆయన శిల్పంలోని విశిష్టత. ఇదే రీతిన శిల్పపరమైన నైపుణ్యం 'మసీదు పావురం' కథలోనూ చూడవచ్చు. మతఘర్షణల నేపథ్యంలో వచ్చిన కథ యిది. మత ఘర్షణలు, కర్ఫ్యూల మధ్య బీభత్సపూరిత జీవనదృశ్యాన్ని రూపుగట్టించడంలో రచయిత ఎంచుకున్న శిల్పం ప్రత్యేక తరహాలో ఉంది. రాయలసీమ ప్రాంతానికి చెందిన దాదాహయత్ ఆ ప్రాంత జీవనాన్ని అక్కడి ఘర్షణలను కూడా చాలా కథల్లో చిత్రించారు.

**2.4.1.17. నరసింహారెడ్డి, పి:**

రాయచోటి తాలూకా పెదకాల్వపల్లెలో 1 జూన్ 1947న జన్మించిన నరసింహారెడ్డి, వివిధ పత్రికల్లో పది కథలు రాశారు. 'తెలుగు సామెతలు – జనజీవనం' అనే వీరి గ్రంథం ప్రజాదరణ పొందింది. అకడమిక్, సాహిత్యాంశాలపై మరో 20 గ్రంథాలను, మూడు కవితాసంపుటాలను వెలువరించారు. శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీలో తెలుగు ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. రెండుసార్లు సాహిత్య అకాడమీ అవార్డులను అందుకున్నారు.

**2.4.1.18. నాగరాజు, రెడ్డి:**

రాయచోటి సమీపంలోని సంబేపల్లె గ్రామంలో 5 జూన్, 1971న రెడ్డి నాగరాజు జన్మించారు. వివిధ పత్రికల్లో కథలు రాశారు. ఆకాశవాణి ద్వారా కథానికలు, కవితలు ప్రసారం అయ్యాయి. 'మట్టివాసన' అనే శీర్షికన ఒకటి, అక్షరాస్యత అంశంగా మరొకటి కవిత సంకలనాలను వెలువరించారు. వీరి కథ 'అడ్డరోడ్డు' 05.10.2005 ఆంధ్రజ్యోతి 'నవ్య' వారపత్రికలో ప్రచురితమైంది.

**2.4.1.19. నాదమునిరాజు, భారతం:**

వేంపల్లి వీరి జన్మస్థలం. 1930లో జన్మించారు. తల్లిదండ్రులు సీతమ్మ, సుబ్బరాజు. వీరు 12 కథలతో 'నీలవేణి' కథా సంపుటిని వెలువరించారు. 'నదీనదాలు' అనే నవల కూడా రాశారు. క్రింది, మధ్య తరగతి జీవితాల్లోని విషాదాలే నాదమునిరాజు కథల్లోని ఇతివృత్తాలు. భారతి, స్రవంతి, అభ్యుదయ, ప్రజాశక్తి మొదలైన పత్రికల్లో వ్యాసాలు, కథలు ప్రచురింపబడ్డాయి. ఉపాధ్యాయ పత్రికలో 'నవ్యాంధ్ర సారస్వత స్రవంతి' అనే శీర్షిక ద్వారా ఆధునిక కవులను

పరిచయం చేశారు. శ్రీకాళహస్తి, తిరుపతి ప్రాంతాల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించారు. 1966 ఫిబ్రవరి శివరాత్రి నాడు శ్రీకాళహస్తిలో పరమపదించారు.

### 2.4.1.20. పద్మనాభరెడ్డి, కుప్పిరెడ్డి:

1940 డిసెంబర్ 14న జీరెడ్డి కొత్తపల్లె గ్రామంలో జన్మించారు. 1983లో 'కుట్ర కథాసంపుటిని వెలువరించారు. 'ఓబిగాడు' కథ విమర్శకుల ప్రశంసలను అందుకుంది. ఇతర భాషల కథలను తెలుగులోకి అనువదించారు. ప్రభుత్వ కళాశాలలో ఆంగ్లోపన్యాసకునిగా ఉద్యోగ విరమణ చేశారు. కుప్పిరెడ్డి పద్మనాభరెడ్డి 'కుట్ర' (1982) కథల రచయితగా ప్రసిద్ధుడు. ఈ కథాసంకలనంలో పసిహృదయం, అతడు చూసిన రాధ, అంతర్వేదన, పెట్టుబడి–గిట్టుబాటు, శిక్ష పడిన సిన్సియారిటీ, మాయ, వోబిగాడు, కుట్ర, నేతిబీరకాయ, మేధావి, కథలున్నాయి. వోబిగాడు కథా రచయితగా కథా రచయితలు, అభిమానులు, విమర్శకులు వీరి లోకంలో చిరస్మరణీయుడైనవాడు. పద్మనాభుని కథనంలో ఒక నిగూఢత ఉంటుంది. శైలిలో హాస్య దృష్టి, టోన్‌లో పరిహాస, వ్యంగ్య ధోరణులూ ఉంటాయి. కథల నిండా హాస్య, విషాద, బీభత్స వాతావరణం కమ్ముకొని ఉంటుంది.

### 2.4.1.21. ప్రసాద్, బత్తుల:

బత్తుల ప్రసాద్ అసలు పేరు బిజెవి ప్రసాదరావు. కడపజిల్లా కలసపాడులో జన్మించారు. వీరి తొలికథ 'సిన్నిగాడి సికారి' (08.05.2000, ఆంధ్రప్రభ వీక్లీ). 'సగిలేటి కథలు' పేరుతో కథాసంపుటిని వెలువరించారు. రాయలసీమ గ్రామీణ ప్రజల పలుకుబడుల్ని తన కథల్లో ఆవిష్కరించారు. యాపశెట్టు, మనసుకు మాటిచ్చుకుంటి (24.07.2005, ఆదివారం ఆంధ్రజ్యోతి), కుందేలు కూరాకు (01.08.2004, ఆదివారం ఆంధ్రజ్యోతి), కోడిబాయ బండి మామది (15.02.2003, ఆంధ్రప్రభ వీక్లీ), ఎట్టబాయనో మాయమ్మ (12.10.2002, సుప్రభాతం వారపత్రిక), నెత్తర మరకలు (25.03.2001, ప్రజాతంత్ర సంచిక), కొక్కరోకో (10.02.2001, ఆంధ్రప్రభ వీక్లీ), బతకలేక బాయిలో పడ్తే (24.12.2000, విశాలాంధ్ర ఆదివారం అనుబంధం), రాగిపిండి (08.12.2000, ఆంధ్రజ్యోతి వీక్లీ), ఇంకుడు బతుకులు (30.09.2000, ఆంధ్రప్రభ వారపత్రిక), ఎంటిక (22.12.2000, ఆంధ్రజ్యోతి వీక్లీ), కూరాక్కు సచ్చేటోన్నా (09.06.2000, ఆంధ్రజ్యోతి వీక్లీ), సిన్నిగాడి కథలతో 'సగిలేటి కథలు' 2005 సెప్టెంబర్‌లో ఆవిష్కరించబడ్డాయి.

**2.4.1.22. బుచ్చిరెడ్డి, కేతు**:

కేతు బుచ్చిరెడ్డి వృత్తిరీత్యా డాక్టరు. ముత్యాలు – రత్నాలు (మే, 1986), ఇదిగో సూర్యుడు (జూన్, 1989) అనే రెండు కథాసంపుటాలను వెలువరించారు. నిజాయితీగల కథకుడు. వివిధ సామాజిక అంతరువులు, వాటి నేపథ్యాల్లోని వ్యక్తుల బాహ్య అంతరంగ జీవితాల మధ్య ఘర్షణను కవితాత్మతో విశ్లేషించగల నైపుణ్యమున్న రచయిత బుచ్చిరెడ్డి. కరుణ, సానుభూతి, ఆర్తి, నిరసన – వీటి వ్యక్తీకరణ ప్రధానంగా బుచ్చిరెడ్డి కథలు సాగుతాయి. ఒక నిర్దిష్ట తాత్విక దృక్పథాన్ని తాను నమ్మకపోయినా, అమిత స్పందనాశీలి, మానవ క్షేమ దృష్టి ఉన్న రచయిత.

**2.4.1.23. బ్రహ్మం, టి.వి.**:

వీరి అసలు పేరు తుమ్మల వీరబ్రహ్మంరెడ్డి. 28 మే 1958న దువ్వూరు మండలం గుడిపాడు గ్రామంలో జన్మించారు. వీరు రెండు కథలు మాత్రమే రాశారు. ప్రస్తుతం ప్రొద్దుటూరులో 'టైల్స్' వ్యాపారంలో స్థిరపడ్డారు.

**2.4.1.24. మహమూద్, ఎస్.పి.**:

1971 ఏప్రిల్ 1న ప్రొద్దుటూరులో జన్మించారు. మొదటి కథ "హజరా" విజయవిహారంలో అచ్చయింది. కవితలు కూడా రాస్తారు. ముస్లింల జీవితాల్ని తన కథల్లో ఆవిష్కరించడం మహమూద్ లక్ష్యం.

**2.4.1.25. మోహన్, కొమ్మిశెట్టి**:

అనువాద రచయితగా పేరు గాంచిన కొమ్మిశెట్టి మోహన్, 1948 జూలై 10న ప్రొద్దుటూరులో జన్మించారు. 70కి పైగా కథలను, భారతీయ భాషల నుంచి తెలుగులోకి అనువదించారు. అలాగే తెలుగు కథలను హిందీలోకి విస్తృతంగా పరిచయం చేశారు. 'ఏడు రోజులు' నవల, 'పాచి' (డిసెంబర్, 2001) – 20 అనువాద కథలతో సంపుటాలను వెలువరించారు. హిందీ పండితునిగా రిటైరయ్యారు.

**2.4.1.26. మోహ్నా**:

వీరు యెద్దులయ్యగారి కొత్తపల్లి, పులివెందుల తాలూకాలో 20, జూన్, 1948న జన్మించారు. వీరి పూర్తి పేరు ఎల్. విజయమోహన్ రెడ్డి. వృత్తిరీత్యా డాక్టర్. చాలా కాలం కిందట నాలుగు మంచి కథలు రాశారు. సాహిత్యం, చిత్రలేఖనం వీరి అభిరుచులు. బాపు, రమణలంటే వీరికి ఆరాధనా భావం.

**2.4.1.27. రమణ, సొదుం**:

1977 సెప్టెంబర్ 17న జన్మించిన సొదుం రమణ. వీరి పూర్తి పేరు సొదుం రమణారెడ్డి. తొలికథ 'తుఫాను' 2000 సంవత్సరం ఏప్రిల్ 23 వార్త ఆదివారం అనుబంధంలో ప్రచురితం. ఆంధ్రజ్యోతి పత్రికలో సబ్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.

**2.4.1.28. రమణారెడ్డి, ఎం.వి.**:

1944 ఏప్రిల్ 4న ప్రొద్దుటూరులో జన్మించారు. పరిష్కారం కథల సంపుటిని, రెక్కలు చాచిన పంజరం అనువాద నవలను వెలువరించారు. రాయలసీమ కన్నీటిగాధ, బాణామతి వీరి ఇతర రచనలు.  తెలుగు సినిమా స్వర్ణయుగానికి దర్పణం పడుతూ వ్యాస సంపుటి వెలువరించారు. 1983లో ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వీరి 'పరిష్కారం' కథాసంపుటిలోని కథలు: పరిష్కారం (ఫిబ్రవరి 1999, రచన మాసపత్రిక), ఇరుకు సందు (ఏప్రిల్ 1989, జ్యోతి ఉగాది సంచిక), సాధ్వి (ఆదివారం ఉదయం), గురువింద గింజ (ఆదివారం ఆంధ్రప్రభ), తులామానం (21.05.1993, ఇండియా టుడే), చెదలుబట్టిన రాయి (22.09.1993, ఆదివారం ఈనాడు), ఔదార్యం (08.08.1993, ఆదివారం ఆంధ్రప్రభ), గమ్యం (08.03.1994, ఆంధ్రప్రభ వారపత్రిక, రెక్కమాను (06.09.1994, ఇండియా టుడే), జుట్టుమామ (ఆదివారం ఆంధ్రజ్యోతి) కథలున్నాయి.

**2.4.1.29. రమణారెడ్డి, బిజివేముల**:

ముప్పై నాలుగేళ్ల బిజివేముల రమణారెడ్డి కాశినాయన మండలం పాపిరెడ్డిపల్లెలో జన్మించారు. వీరి తొలికథ 'డిశ్చార్జి' ఆదివారం ఆంధ్రజ్యోతిలో 3 అక్టోబర్ 2004లో ప్రచురితమైంది. తొలికథతోనే పలువురి దృష్టిని ఆకర్షించిన రమణారెడ్డి రాయలసీమ కథా సాహిత్యంలో కొత్త గొంతుక, వృత్తి వ్యవసాయం, ప్రవృత్తి జర్నలిజం.

**2.3.1.30. రమేశ్, రాచపూటి**:

కడప జిల్లా బుడుగుంట పల్లెకు చెందిన వీరు 30 కథలు రాశారు. 'చేదు నిజం' కథ తమిళంలోకి, ఆంగ్లంలోకి అనువదింపబడింది. అద్వైతం (జూన్ 2006, విపుల మాసపత్రిక), అసమగ్ర చిత్రం (14.09.2005, నవ్య వీక్లీ), చేదు నిజం (2006, నవ్య దీపావళి సంచిక), మానవుడు–దానవుడు (05.05.2001, ఆంధ్రప్రభ వారపత్రిక), ఆరోపణ (జూన్ 2007, స్వాతి మాసపత్రిక), జిజ్ఞాస (13.12.1999, ఆంధ్రప్రభ వారపత్రిక), దివ్యదర్శనం (16.11.2005, నవ్య వీక్లీ), దెబ్బకు దెబ్బ (29.06.2006, ఆంధ్రభూమి వీక్లీ), ఆపధర్మం (25.11.2000,

ఆంధ్రప్రభ వీక్లీ), ఆర్.టి.సి. (08.12.2002, ఆదివారం ఈనాడు), పిడకల వేట (25.11.2002, ఆంధ్రప్రభ వీక్లీ), అంతరాలు (జూన్ 2005, ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక), చీకటి తెరలు (13.10.2001, ఆంధ్రప్రభ వారపత్రిక) కథలు వీరు రాశారు.

**2.4.1.31. రాధేయ**:

ముద్దనూరు మండలం యామవరం గ్రామంలో 1 మే, 1955న జన్మించిన రాధేయ 20 కథలు రచించారు. ఏడు కవిత సంపుటాలు, 30 విమర్శనా వ్యాసాలు వెలువరించారు. కవిత సంపుటాలకు, విడి కవితలకు 15 సంస్థల నుంచి అవార్డులు పొందారు. ఆకాశవాణి జాతీయ కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. ఉమ్మడిశెట్టి సాహితీ అవార్డును నెలకొల్పి 1988 నుంచి 18 సార్లు కవులకు ప్రధానం చేశారు. వీరి కథ 'గాయం' నవంబర్, 2005 'పత్రిక' దీపావళి సంచికలో చోటు చేసుకుంది.

**2.4.1.32. రామకృష్ణారెడ్డి, పి**:

అరవై ఐదేళ్ల కిందట కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం హనుమనదుర్తి గ్రామంలో జన్మించారు. 'పెన్నేటికతలు' కథాసంపుటి బహుళ ప్రచారం పొందింది. 'మనిషీ – పశువూ' కథాసంపుటిలోనూ, 'రుతుపవనాలు', 'నత్తగుల్లలు' నవలల్లోనూ రాయలసీమ జీవితాన్ని అద్భుతంగా చిత్రీకరించారు. సాహిత్య విమర్శలో తనదైన ముద్రను సాధించారు. ఆంధ్రజ్యోతి ప్రచురణ సంస్థలో జర్నలిస్టుగా పనిచేసి రిటైరయ్యారు.

తులసీకృష్ణ (పి.రామకృష్ణారెడ్డి) నవలా రచయితగా ముందు పరిచయమైనవాడు. రుతుపవనాలు నవలలోని కాల్పనిక ధోరణిని విడనాడి నత్తగుల్లలు రచనలో మధ్యతరగతి వాస్తవ జీవిత దృశ్యాలను పరిచయం చేసి తర్వాత పత్రికా రచయితగా, విమర్శకుడు, కథా రచయితగా తెలుగు సాహిత్యంతో పరిచయమున్న వారందరికీ పరిచయం ఉన్నవాడు. సునిశితమైన మేధా, భావుకత్వమూ, నిజాయితీ ఉన్న రచయిత. 'కర్రోడి చావు' (1986) కథారచనతో విమర్శకుల దృష్టిని ఆకర్షించి, పెన్నేటి కథలు (1990) సంపుటంలో కథా రచయితగా పేరు పొందినవాడు. 'పెన్నేటి కతలు' – 25 కథలూ 02.05.1989 నుంచి 29.09.1989 వరకు వారం వారం ఆంధ్రజ్యోతి వారపత్రికలో ప్రచురితమయ్యాయి.

ఈ సంకలనంలో : ఎర్రిపెన్నేరు, బట్టకోడె, ఏటుకాడు, సేద్యం కంటే పద్యం గొప్పదా? ఈ పక్క పారే ఏరు, ఆ పక్క ఎండే పైరు, సిత్తాట, తూరుపునాటి కూలోళ్లు, ఊరి పిల్లోడు, వానొచ్చె..., అడివి పావురేను, జీరంగి, పసులగాసే పిల్లగాడా!, సేనుగల్లోడు, కాపోడూ–కూలోడూ,

కరెనాగయ్య, నంగులమ్మ దున్నపోతు, సుంకమ్మ ఎనుము, ఆకలి గురువులు, అయ్యవారంటే ఆయినే, కరుబుజ్జ తోట, పీర్లు, ఆంకట్ట, పిచ్చికుంట్ల సుబ్బడు, సిన్న సిన్న ఆశలు, ఏరా... ఏరా... ఏమైపోతివే! కథలున్నాయి. రాయలసీమలో మనుషులకూ పశువులకూ ఉండే ఈ అనుబంధాన్ని, సహజీవనాన్ని 'మనిషీ–పశువు' అనే కథలో విశ్లేషించాడు రచయిత. ఊరిపిల్లోడు, బిచ్చగాళ్లు– మధ్యతరగతి గృహిణి, ముగ్గు, ఆస్తి అనే కథలు కూడా వీరు రాశారు. ఈ కథలు తన స్వగ్రామం హనుమనగుత్తి – పెన్న పరిసరాల జీవనంతో ముడివడినవి. రైతులే కాదు రైతులతో సంబంధమున్న పశువులూ, నేలా, నింగీ, రైతు సమాజంలోని ఇతర సామాజిక అంతురుపులు – వీటిని కడప మాండలికంలో చిత్రించినవాడు. కడప మాండలికంలోని యాస, పదును, వేగమూ, టోనూ పట్టుకొని, విద్వాన్ విశ్వం 'పెన్నేటి గాథ'లోని కారుణ్యాన్ని, కాల్పనికతను మించిన వాస్తవికత దృక్పథంతో రామకృష్ణ ఈ కథలు రాశారు.

**2.4.1.33. రామచంద్రయ్య, ఎ:**

డాక్టర్ వృత్తిలో ఉంటూ చక్కటి కథలు రాసిన గుర్తింపును వీరు పొందారు. వీరు 'ఆసుపత్రి కథలు' కథాసంకలనం వెలువరించారు. ఇందులో: మట్టిలోపూలు, రక్తసంబంధం, వైద్యుడు?, జాణ!, నాటకం, మగతనం, ఎవరు కారణం? అఘాయిత్యం, అందని ద్రాక్ష వైధవ్యం, డాక్టర్లూ! జిందాబాద్!!, శ్రావణ మేఘాలు, రాక్షసత్వం, డాక్టర్ ట్రాన్స్‌ఫర్, ఎవరి బిడ్డ, ప్రేమ కథ – అందామా!, దేవుడి శిక్ష, భార్య డాక్టరైతే!, డాక్టర్ల సంసారం, డాక్టరు – సుఖపురుషుడు! కథలున్నాయి.

**2.4.1.34. రామచంద్రారెడ్డి, గుండం:**

కమలాపురం తాలూకా కె. కొత్తపల్లెలో 1973 మే 5న జన్మించారు. మొదటి కథ 'అయ్యిందమ్మా పెళ్ళి' నవ్య వీక్లీలో 2003లో ప్రచురితం. గ్రామీణ వాతావరణం, మట్టి వాసనలున్న కథలు రాయాలన్నా, చదవాలన్నా వీరికిష్టం. ఇప్పటిదాకా 9 కథలు రాశారు.

**2.4.1.35. రామచంద్రారెడ్డి, రాచమల్లు:**

ఉత్తమ సృజనాత్మక రచయితగా, విమర్శకుడిగా, అనువాదకుడిగా, పత్రికా సంపాదకునిగా బహుముఖ ప్రజ్ఞావంతుడైన రాచమల్లు రామచంద్రారెడ్డి, రా.రా. గా సాహితీలోకానికి చిరపరిచితులు. కడప జిల్లా పులివెందుల తాలూకా పైడిపాలెంలో 1922లో జననం. 1940–41లో మద్రాసులో ఇంజనీరింగు కోర్సు చదివే కాలంలో మార్క్సిజంతో పరిచయం. 1957 నుండి 1978 వరకు కమ్యూనిస్టు పార్టీ సభ్యులు. 1960–63 వరకు కడప జిల్లా రాజకీయ పక్షపత్రిక

'సవ్యసాచి'కి సంపాదకత్వం వహించారు. కడప యుగసాహితి సంస్థ తరఫున 1968 ఏప్రిల్ నుండి 1969 అక్టోబర్ వరకు 'సంవేదన' సాహిత్య త్రైమాసిక పత్రికకు సంపాదకులుగా పత్రిక నడిపారు. 1969 నుండి 1975 వరకు మాస్కోలో ప్రగతి ప్రచురణాలయంలో అనువాదకులుగా పనిచేశారు. మార్క్సిస్టు సిద్ధాంత గ్రంథాలు అనేకం అనువదించారు. గోర్కీ కథలు, పిల్లల సాహిత్యం కూడా అనువదించారు.

'సంవేదన', 'సవ్యసాచి' పత్రికలను నడిపారు. వీరి 'అనువాద సమస్యలు' గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. మాస్కో ప్రగతి ప్రచురణాలయంలో అనువాదకుడిగా పనిచేశారు. 1958–60 మధ్య రాసిన 'అలసిన గుండెలు' కథాసంపుటిలో 12 కథలున్నాయి. అవి: ఉదర నిమిత్తం (ఫిబ్రవరి 1960), చుక్కలూ చీకటి (ఏప్రిల్ 1958), ఆత్మహత్య (ఆగస్టు 1958), అలసిన గుండెలు, దేశంలో దేవకన్యలు, నీతి గానుగ, ఓడిపోయిన సంస్కారం, ఎదురు తిరిగిన కథానాయకుడు, మన జీవిత కథలు, సంసార చక్రం, హృదయంలో హద్దులు, మారే లోకం, వాడిన మల్లెలు (సంవేదన పత్రిక), కావ్య చిత్ర (సాహిత్యనేత్రం), 1958లో 'చంద్రమండలం – శశిరేఖ', 1960లో 'విక్రమార్కుని విడ్డూరం', 1958లో 'అన్నం పెట్టని చదువు' వంటి కథలతో బాల సాహిత్యం కూడా రాశారు.

మాస్కో నుంచి తిరిగి వచ్చాక ఆంధ్రప్రదేశ్‌లో పునరుజ్జీవనం చెందిన అభ్యుదయ సాహిత్యోద్యమానికి తోడ్పాటు నిచ్చారు. 1964లో కొద్దికాలం విశాలాంధ్ర దినపత్రికలో పనిచేశారు. 1977 నుండి 79 వరకు 'ఈనాడు' దినపత్రికలో చేశారు. తర్వాత విశాలాంధ్ర విజ్ఞాన సమితికి, హైదరాబాద్ బుక్ ట్రస్టు వారికి కొన్ని గ్రంథాలు అనువాదం చేసి పెట్టారు. అనువాద ప్రక్రియలో వారికి ఉన్న అపారమైన అనుభవంతో అనువాద విజ్ఞానాన్ని అందించే 'అనువాద సమస్యలు' అనే పుస్తకాన్ని రాశారు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి ప్రచురించింది. ఇది వారి జీవితంలో ఆఖరి రచన. 1987లో వచ్చింది. 1988 నవంబరు 25వ తేదీన హైదరాబాదులో రా.రా. గారు శాశ్వతంగా కన్నుమూశారు. 'అలసిన గుండెలు' కథానికా సంకలనం 1960లో వచ్చింది. కడప జిల్లా అభ్యుదయ కథా రచయితలకు మార్గదర్శకంగా నిలిచిన గ్రంథం. ఈ సంకలనం పునర్ముద్రణలో 'కథానికా శిల్పం' గురించి రా.రా. రాసిన సుదీర్ఘమైన వ్యాసం ఉంది. 'సారస్వత వివేచన' సాహిత్య విమర్శ వ్యాసాల సంకలనం 1976లో వచ్చింది 'సంవేదన' సాహిత్య పత్రికలో వెలువరించిన వ్యాసాలు ఇందులో ప్రధానంగా చోటు చేసుకున్నాయి. ఈ పుస్తకానికి ఉత్తమ విమర్శ గ్రంథంగా రాష్ట్ర సాహిత్య అకాడమీ బహుమానం లభించింది. 'అనువాద

సమస్యలు' 1987లో ప్రచురించారు. తెలుగులో అపూర్వమైన రచన. అనువాద విజ్ఞానాన్ని అందించటంతో పాటు అనువాద సమస్యల్ని క్షుణ్ణంగా చర్చించిన గ్రంథం. 1988 సంవత్సరానికి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి పొందిన గ్రంథం.

వారి మరణానంతరం 'రా.రా. స్మారక సమితి' ప్రొద్దుటూరు నుంచి మరి రెండు గ్రంథాలు ప్రచురించింది. 'రా.రా. లేఖలు' (ముఖ్యంగా సాహిత్యానికి సంబంధించి మిత్రులకు రాసిన లేఖలు) 1990లో ముద్రణ జరిగింది. 'వ్యక్తి స్వాతంత్ర్యం – సమాజ శ్రేయస్సు' 1991లో ప్రచురణ. రా.రా. అప్పుడప్పుడు రాసిన వ్యాసాలు, సమీక్షలు, రేడియో ప్రసంగాలు మొదలైనవి కలిపి వేసిన గ్రంథం. రా.రా. గారికి పిల్లల సాహిత్యం మీద శ్రద్ధ ఎక్కువ. చిన్నతనంలోనే వైజ్ఞానిక దృష్టి, మంచి భావాలు అలవాటు చేయాలనేది వారి దృష్టి. అందుకనుగుణంగా ఆయన రచనా వ్యాసంగం తొలినాళ్లలోనే 'చంద్రమండలం – శశిరేఖ', 'విక్రమార్కుడి విడ్డూరం', అన్నం పెట్టని చదువు' మొదలైన చిన్న పుస్తకాలు, నాటకాలు పిల్లల కోసం రాశారు కూడా. రాష్ట్ర అరసం కార్యవర్గంలో అధ్యక్ష వర్గంలో సభ్యులుగా వున్నారు. 1988 నవంబర్ 25న తుదిశ్వాస వదిలారు.

కథారచనలో నిశితమైన మేధాశక్తికి, సాంద్రమైన భావుకత్వమూ, ఖచ్చితమైన అభ్యుదయ దృష్టి తనదైన శైలీ వున్న రా.రా. మార్గం ఒకరకంగా అనితర సాధ్యమైంది. కథా శిల్పంలోని ఆయన పట్టు ప్రపంచ ఉత్తమ కథానికా రచయితల కోవకు చెందింది. ఆయన 'అలసిన గుండెలు' సంపుటిలోని ప్రతి కథా ఇందుకు సాక్ష్యంగా నిలుస్తుంది. ఆర్థిక వ్యవస్థలోని దుర్లక్షణాలే మధ్య తరగతి ఘర్షణకూ, వేదనకూ, ఆలోచనలు నిశితం కావటానికి కారణమనే స్పృహనూ, విశాల పరచుకోవలసిన సంస్కారావశ్యకతనూ రా.రా. కథలు కల్పిస్తాయి. ఆయన తెలుగు మధ్యతరగతి జీవితంలో వచ్చిన, వస్తున్న మార్పులు కేంద్రంగా కథలు రాశారు. కడప జిల్లా అచ్చమైన జీవితానుభవాలు మధ్య ఆయన నలిగినా, వాటిని గురించి, ముఖ్యంగా గ్రామీణ జీవితంలో వస్తున్న వివిధ పరిణామాల గురించి కథలు రాయలేదు. తర్వాత తర్వాత పత్రికా రచన, సాహిత్య విమర్శ, అనువాదాలు ఈ రంగాలలోనికి రా.రా. వెళ్లటం ఇందుకు ఒక కారణం. తన కథల గురించి తానే రాసుకున్న ఒక పెద్ద వ్యాసంలో కథ పట్ల ఆయనకున్న విశ్వాసాలు మనకు స్పష్టంగా తెలుస్తాయి. "కథ పాఠకుడి హృదయం మీద గాఢమైన అనుభూతి ముద్ర వేయగలగాలి". అనుభూతి అనేది కథకు తగినంతగా లేదా కథలోని ఇతివృత్తానికి తగినంతగా మాత్రమే ఉండాలి". "కథానికకు ఒక లక్ష్యం ఉంటూ, దాన్ని సాధించటానికే పాత్రలూ, సన్నివేశాలూ మొదలైన అంగాలన్నీ వినియోగపడాలి". "కథలోని ఘటనలు యాదృచ్ఛిక ఘటనలుగా కనిపించకూడదు. వాటి మధ్య

కార్యకారణ సంబంధం ఉండి". "కథలో ఆశ్చర్యకరమైన అంతాన్ని మెచ్చుకోవటం మంచి అభిరుచి కాదు. అలాంటి అంతరంగాల కథలు తరచుగా చౌకబారుగా ఉంటాయి". పాత్రలు, ఘటనలూ ఎన్ని ఉన్నా కథానిక పొడవు యెన్ని పుటలున్నా అది సృష్టించే అనుభూతిలో మాత్రం ఏకత్వం ఉండాలి" అని రా.రా. వ్యక్తం చేశారు.

కథానికా శిల్పం గురించి ఇంత కచ్చితమైన సూత్రాలు తెలిసి రాయటం వల్లనే రా.రా. కథలు ఒక లక్షణ గ్రంథంలా, కథకులకు కరదీపికగా ఉపయోగ పడగలుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం గర్వించతగిన సాహితీవేత్త రా.రా. వీరి సంపాదకత్వంలో వెలువడిన సాహిత్య పత్రిక 'సంవేదన' ఆంధ్ర సాహిత్య విమర్శ రంగంలో ఆణిముత్యం రా.రా. గారికి, కడప జిల్లా అభ్యుదయ రచయితలకు పేరు తెచ్చిన పత్రిక త్రైమాసిక పత్రికగా రెండు సంవత్సరాల్లో 7 సంచికలు మాత్రమే వెలువడినప్పటికీ ఆ పత్రిక ప్రమాణాలు తెలుగు సాహిత్య రంగంలో దాన్ని ప్రథమ స్థానంలో నిలిపాయి.

**2.4.1.36. రామసుబ్బారెడ్డి, యస్.పి.:**

మైదుకూరు మండలం శెట్టివారిపల్లెలో 1 జూలై 1939న జన్మించారు. జిల్లా పరిషత్‌లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి రిటైరయ్యారు. అలకపాన్పు, కథాసంపుటిని వెలువరించారు. గడియారం వెంకటశాస్త్రి పురస్కారాన్ని నెలకొల్పారు. రచన సాహిత్య వేదికను ఏర్పాటు చేశారు. 1988 రాష్ట్ర నాటక ఉత్సవాలను నిర్వహించి విశేష సంచికకు సంపాదకత్వం వహించారు.

**2.4.1.37. రెడ్డి, వై.సి.వి.:**

పులివెందుల తాలూకా 'బోనాల' గ్రామంలో 1926 మార్చి 26న జన్మించారు. పూర్తి పేరు ఎమ్మనూరు చిన్నవెంకటరెడ్డి. పల్లె ప్రజల పాత్రలను, ఆ పాత్రల వెతలనూ కథలుగా మలిచారు. "గట్టిగింజలు" కథాసంపుటిని వెలువరించారు. అరసం బాధ్యుడిగా పనిచేశారు. తొలకరి చినుకులు, మేనక, రంభ, సింధూరరేఖ, దక్షిణానిలయ, పారిజాతం లాంటి తొమ్మిది కావ్యాలను కూడా ఆయన రాశారు. వై.సి.వి. కవిత్వ రచన దాదాపు మానాక, అభ్యుదయ సాహిత్యోద్యమం, భారతీయ కమ్యూనిస్టు పార్టీతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉంటూ, సరళమైన గ్రామీణ జీవితానుభవాలను నెమరువేసుకుంటూ, రైతుగా, కార్యకర్తగా గట్టిగింజలు (1982) కథలు రాశారు. కడప జిల్లా గ్రామీణ భూస్వామ్య వ్యావసాయిక జీవితంలో వస్తున్న మార్పులకు చలించి స్పందించి రాశాడు. రాయలసీమ కథకుడు తప్ప వేరే రచయిత ఎవరూ రాయలేని ప్రాంతీయ వర్గ మాండలికాల శైలుల్లో బతికి చెడ్డవాళ్లనూ, పీడితులైన వివిధ కింది కులాల బడుగు జీవులనూ

వై.సి.వి. తమ కథల్లో చిత్రించారు. కథా రచనలో వై.సి.వి.ది జానపద కథకుడి మార్గం. ఆధునిక కథానికా రూపంలోని సంక్లిష్ట మార్గం  కాదు. దీనికి తోడు వై.సి.వి. తన కథల్లో కాల్పనికాంశ ఉన్న కవిగా కూడా దర్శనమిస్తాడు. ప్రాంతీయ జీవితాన్ని చిత్రించాలనుకునే రచయితలెవ్వరూ వై.సి.వి. కథలను చదవటం మరచిపోరు.

మధ్యతరగతి రైతు కుటుంబంలో పెద్దగా డిగ్రీ చదువులేవీ చదవలేదు. కానీ ప్రాచీన సంప్రదాయ కవిత్వం, ప్రబంధాలు, భావకవిత్వం చదువుకున్నారు. ఆ ప్రభావంతో ఆయన పద్య గేయ కావ్యాలు రాశారు. ముందు కడప జిల్లా సంప్రదాయ కవులు గడియారం వేంకటశేషశాస్త్రి, దుర్భాక రాజశేఖర శతావధాని, పుట్టపర్తి నారాయణాచార్యులు, నారు నాగనార్య మొదలైన కవులతో వీరికి గాఢమైన పరిచయం. పుట్టపర్తి, నాగనార్య కవులతో గురుశిష్య సంబంధం ఉంది. వీరి ప్రభావం కూడా వై.సి.వి. మీద ఉంది.  కడప నుంచి వెలువడిన 'ఉపాధ్యాయ', 'సవ్యసాచి' పత్రికలలో వీరి పద్యాలు, గేయాలు ప్రచురించారు. 1968లో వెలువడిన సాహిత్య పత్రిక 'సంవేదన'ను యుగసాహితీ తరపున ప్రచురించారు.  దీనికి సంపాదకులు రా.రా. గారు.

వై.సి.వి. రచనలు: 'తొలకరి చినుకులు' 1950లో ఖండ కావ్యంగా వెలువడింది. అంతకు మునుపే 1948లో కడప నుండి వెలువడిన 'అజాద్ హింద్' అనే పత్రికలో ఈ కావ్యంలోని కొన్ని ఖండికలు ప్రచురించారు.  1954లో 'మేనక' అనే చిన్న కావ్యం, సంప్రదాయ కవితా ప్రభావం కల 'రంభ' 1957లో ప్రచురించారు. 1960లో 'దక్షిణానిలము', 'రాయబారం' అదే సంవత్సరం ప్రచురించారు. 1972లో 'నెలకన్నె', 1997లో 'వైజయంతి', 1978లో 'పారిజాతం' ప్రచురించారు. ఇవన్నీ గేయ కావ్యాలు 1982లో 'సింధూరరేశ' అనే మరో పద్య కావ్యం కూడా రాశారు. ఇది అముద్రితం.

'గట్టిగింజలు' అనే కథానికా సంకలనం 1982లో ప్రచురించారు. ఇందులో: మంచివాళ్ళు, నగుమోము గనలేని, చావకూడని అందం, లోకం ఓడిపోయింది, మంచితనం, దిక్కులేని బ్రతుకులు, ఆస్తి విలువ, పరువూ ప్రతిష్టలు, గుడిసె దక్కింది, దొంగ బర్రెగొడ్లు, కుట్రల్లో కూలోడు, ఎంత మంచిదైతే ఏం?, దీనికంతెక్కడా? ఇంకానా, ఇంటి మాదిగోడు, పనికిరానోళ్ళు, గట్టి గింజలు, కాటిగాడు, రెడ్డొచ్చె మొదలెత్తుకో, ఐదు రూపాయలు, బంగారు సొమ్ములు కథలున్నాయి.

'దక్షిణానిలము', 'రాయబారము', 'గట్టిగింజలు' ఈ రచనలు స్పష్టంగా అభ్యుదయ భావజాల ప్రభావం కలవి.  వారి ఇతర కావ్యాలు కూడా నూత్నమైన ఆలోచనలతో భావాత్మకంగా సాగిన రచనలే. 'దక్షిణానిలము' గేయ కావ్యం 1957లో కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం

ఏర్పడినప్పుడు ఆ స్ఫూర్తితో ఆంధ్రదేశానికి కూడా ఆ దక్షిణపు గాలి వీచాలని ప్రతీకాత్మకంగా వై.సి.వి.గారు రచించారు. 'రాయబారం' గేయ కావ్యం రాయలసీమలో పెద్ద రైతుల దగ్గర పనిచేసి గాసగాళ్ల జీవిత చిత్రణం. కరుణ రసాత్మకంగా సాగి పాఠకుల్ని నెమ్మదిగానే ఉత్తేజితుల్ని చేసే కవిత్వం. 'గట్టిగింజలు' కథలు అచ్చంగా రాయలసీమ రైతుల, రైతు కూలీల, మధ్య తరగతి జనాల జీవిత ప్రతిబింబాలే. వారి కష్టాలు కడగండ్లు అన్నీ రచయితకు సానుభూతమైనట్టివే కాబట్టి, వాస్తవికతగా సాగిన కథలవి. పాఠకుల మనసుల్ని ఆవేదనా భరితం చేస్తాయి.

ఈ కథల్లో స్త్రీ పాత్రలు ప్రత్యేకమైన వ్యక్తిత్వంగల పాత్రలు. జీవితంలో – కష్టాల్లో రాటుదేలిన మనుషులు వాళ్లు, సజీవ పాత్రలు. 1973 నుంచి కడప జిల్లా అరసం అధ్యక్షులుగా రచయితలందరి మన్ననలు పొందారు వై.సి.వి. రాష్ట్ర అరసం కార్యవర్గంలో సభ్యులు, కమ్యూనిస్టు పార్టీ సభ్యులు. 1989 అక్టోబర్ 7, 8 తేదీల్లో జిల్లా అరసం మహాసభలు నిర్వహిస్తూ 8వ తేదీ మధ్యాహ్నం గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు.

### 2.4.1.38. లక్ష్మీకరరాజు, డి:

డెబ్బై వసంతాల డి. లక్ష్మీకరరాజు రైల్వేకోడూరు మండలం పి.ఆర్. కండ్రికలో జన్మించారు. 1958లో ఆంధ్రప్రభ వీక్లీలో వీరి మొదటి కథ 'కడుపు కోసం' ప్రచురితమైంది. ఇప్పటివరకు రాసింది 20లోపు కథలే అయినప్పటికీ, విలక్షణ కథకునిగా గుర్తింపు పొందారు. ఈయన చాలాకాలం జర్నలిస్టుగా పనిచేశారు.

### 2.4.1.39. విజయసారథి, నాగులారపు:

1963 అక్టోబర్ 12న ప్రొద్దుటూరులో జన్మించారు. "చంద్రగ్రహణం" తొలికథ. హైదరాబాదు ఆకాశవాణిలో ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నారు. జనరంజకమైన రేడియో రూపకాలను, కార్యక్రమాలను నిర్వహించడంలో పేరు గడించారు.

### 2.4.1.40. విశ్వనాథరెడ్డి, కేతు:

జూలై 10, 1939న కమలాపురం తాలూకా రంగసాయిపురంలో జన్మించారు. వీరి తొలికథ అనాదివాళ్లు 1963 సవ్యసాచిలో ప్రచురితమైంది. కడప జిల్లా గ్రామనామాల చరిత్ర అనే అంశంపై పరిశోధనకుగాను డాక్టరేట్ పొందారు. జప్తు, కేతు విశ్వనాథరెడ్డి కథలు, ఇచ్ఛాగ్ని కథాసంపుటాలు, వేర్లు, బోధి నవలలు, దృష్టి, దీపదారులు వ్యాస సంపుటాలు వెలువరించారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, రితంబరీ పురస్కారం అందుకున్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డైరెక్టర్‌గా ఉద్యోగ విరమణ చేశారు. కడప జిల్లా తొలితరం రచయితలలో వీరు

అగ్రగణ్యులు. అభ్యుదయ రచయితల సంఘానికి కీలక బాధ్యునిగా ఉంటూ, రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది రచయితలకు స్ఫూర్తినిస్తున్నారు. తన వ్యక్తిత్వపు మూలాలను, తన కథల మూలాలను కడప జిల్లా పల్లెపట్టుల చరిత్రలో, తెలుగు సామాజిక పరిణామాల్లో నిరంతరం వెతుక్కుంటున్న కథకుడు కేతు విశ్వనాథరెడ్డి. స్వాతంత్ర్యానంతరం కడప జిల్లాలోను, రాయలసీమ జిల్లాలలోను వచ్చిన మంచి చెడ్డలను, సంక్షోభాన్ని, ప్రకృతి, మార్కెట్ వ్యవస్థ, కుల వ్యవస్థ, గ్రామకక్షలు, పరిశ్రమలు సృష్టించిన సంవేదనను తన కథల్లో 1962 నుండి చిత్రిస్తున్న కథకుడు కేతు విశ్వనాథరెడ్డి జప్తు (1974), కేతు విశ్వనాథరెడ్డి కథలు (1991). కథల సంపుటిలోని కథలు కొన్ని ఇంగ్లీషు, రష్యన్, హిందీ, బెంగాలీ, మరాఠీ, కన్నడ భాషల్లోకి అనువాదమయ్యాయి.

కేతు విశ్వనాథరెడ్డిగారు కడప అరసంతో చాలాకాలం గట్టి సంబంధాలు కలిగి అభ్యుదయ సాహిత్యోద్యమానికి కృషి చేశారు. 'జప్తు' కథా సంకలనం 1974లో, 'కేతు విశ్వనాథరెడ్డి కథలు' పేరుతో మరో కథాసంకలనం ఇటీవల వచ్చాయి. 'సవ్యసాచి' నడిచిన కాలం నుంచి సాహిత్య వ్యాసంగం ప్రారంభం. 'సంవేదన', 'అభ్యుదయ', 'సాహిత్య' పత్రికలకు తోడ్పాటు. కడప ప్రభుత్వ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా ఉద్యోగ జీవితం ప్రారంభం. వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఆచార్య జి.యన్. రెడ్డిగారి పర్యవేక్షణలో పరిశోధన చేశారు. పరిశోధనాంశం 'కడప జిల్లా ఊర్ల పేర్లు' ఈ సిద్ధాంత గ్రంథం కూడ ప్రచురించారు. ఈ గ్రంథం వెలుగులో ఇప్పుడు ఎందరో పరిశోధన విద్యార్థులు వివిధ జిల్లాల తాలూకాల పూర్వ పేర్ల మీద పరిశోధన చేశారు, చేస్తున్నారు వివిధ విశ్వవిద్యాలయాల్లో. ఈ రకం పరిశోధనాంశం స్వీకరించిన వారిలో విశ్వనాథరెడ్డిగారు మొదటివారు. ఎంతో శ్రమించి జిల్లా గ్రామ నామాల వెనుక దాగిన చరిత్రను సామాజికాంశాలను వెలికి తీశారు. వీరి కథలు కడప జిల్లా మధ్య తరగతి, మధ్య తరగతి రైతు జీవితాల్ని వాస్తవికంగా ప్రతిబింబిస్తాయి.

1974 నుంచి వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అధ్యాపకులుగా చేరి, అనంతరం సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రారంభించినపుడు అందులో చేరారు. ఆధునిక భారతీయ భాషల విభాగానికి అధ్యక్షులుగా పని చేశారు. వీరి సాహిత్య సేవలో చెప్పుకోవలసిన మరొక ప్రధాన అంశం ఉంది. కొడవటిగంటి కుటుంబరావుగారి మొత్తం వాఙ్మయాన్ని సేకరించి వివిధ అంశాలుగా ఆరు సంపుటాలుగా విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రకటించడం. ఎంతో శ్రమించి ఈ సాహిత్య సంపుటాలకు సంపాదకత్వం బాధ్యత వహించి రాష్ట్ర అభ్యుదయ సాహిత్యోద్యమానికి పెద్ద తోడ్పాటు నిచ్చారు. రాష్ట్ర అరసంలో కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు.

1996లో తన కథలకు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించినప్పుడు అది సీమ కథకు సీమ కథా చైతన్యానికి ఒక గుర్తింపుగా లభించినట్లు అభిప్రాయపడుతున్నానని చెప్పారు. ఆయన కథలకు తెలుగు విశ్వవిద్యాలయం వారి పురస్కారం 1993–94 సంవత్సరంలోను, భారతీయ భాషా పరిషత్తు (కలకత్తా) వారి పురస్కారం 1994వ సంవత్సరంలోను లభించాయి. తనకు జన్మనిచ్చిన నేల, తను ఎదిగిన నేల, చైతన్యం పొంది గడ్డలో రైతులు, రైతు కూలీలు, ఇతర వృత్తుల జనాలు – బతుకులు ఎలా ఈడుస్తున్నారో చిత్రిస్తూ కథలు రాశాడు. కథలు కావు అవి వ్యథలు. వ్యధార్థ జీవుల యధార్థ గాథలు. వాళ్లు నమ్ముకున్న నేల వమ్ము చేసిన బతుకుల్ని తన కథాసాహిత్యంలో పొందుపరచాడు.

1962 ప్రాంతంలో 'సవ్యసాచి'లో మొదటి కథ అచ్చయితే 1974లో పది కథలతో 'జప్తు' కథా సంకలనం అచ్చయింది. 1991లో ముప్పై కథలతో రెండవ సంకలనం వచ్చింది. ఇందులో 1975 ప్రాంతం నుండి 1991 వరకు రాసిన కథలున్నాయి. 1997లో 'ఇచ్ఛాగ్ని' మూడో సంకలనం అచ్చయింది.

'కేతు విశ్వనాథరెడ్డి కథలు' (ఆగస్ట్ 1991) కథాసంకలనంలో – మార్పు (12.12.1975, ఆంధ్రజ్యోతి వారపత్రిక), సానుభూతి (ఫిబ్రవరి 1976, యువజన మాసపత్రిక), వెనుకా ముందూ (మార్చి 1977, యువజన మాసపత్రిక), ఆత్మరక్షణ (జనవరి 1977, వీచిక మాసపత్రిక), ప్రేమరూపం (సెప్టెంబర్ 1977, వీచిక మాసపత్రిక), మన ప్రేమ కథలు (సెప్టెంబర్ 1977, జ్యోతి మాసపత్రిక), పద్ధతి (1977 ఆంధ్రజ్యోతి దీపావళి ప్రత్యేక సంచిక), అనధికారం (ఆగస్టు 1978, జనసుధ మాసపత్రిక), విశ్వరూపం (నవంబర్ 1978, స్వాతి మాసపత్రిక), ఆ రోజులే వస్తే (జనవరి 1979, నివేదిత మాసపత్రిక), దప్పిక (జనవరి 1979, అనామిక మాసపత్రిక), చీకటినాడీ – వెలుతురు నెత్తురు (19789, ప్రభవ సంక్రాంతి ప్రత్యేక సంచిక), దూరం (ఫిబ్రవరి 1979, యువ మాసపత్రిక), మీదే మీదే సమస్త దేశం (అక్టోబర్ 1979, ఆంధ్రజ్యోతి వారపత్రిక), పీర్లసావిడి (జనవరి 1980, స్వాతి మాసపత్రిక), సందా కబళం (15.02.1980, ఆంధ్రజ్యోతి వారపత్రిక), మహిమ (02.03.1988, ఆదివారం ఆంధ్రజ్యోతి), సొతంత్రం (3008.1981, విశాలాంధ్ర ఆదివారం అనుబంధం), గడ్డి (నవంబర్ 1981, ఆంధ్రజ్యోతి దీపావళి ప్రత్యేక సంచిక), నమ్ముకున్న నేల (నవంబర్ 1982, ఆంధ్రజ్యోతి దీపావళి ప్రత్యేక సంచిక), అన్నదాతలు (1983, ఆంధ్రజ్యోతి మాసపత్రిక), శ్రుతి (జనవరి 1984, జ్యోతి మాసపత్రిక), ఎవరు వీరు (మార్చి 1986, జ్యోతి మాసపత్రిక), కూలిన బురుజు (23.03.1988, ఆంధ్రప్రభ వారపత్రిక),

తలాడించే బొమ్మ (02.10.1988, ఆదివారం, ఆంధ్రజ్యోతి), తేడా (1990, ఆంధ్రజ్యోతి ప్రమోద దీపావళి ప్రత్యేక సంచిక), రెక్కలు (6–20 జనవరి 1991, ఇండియా టుడే), ఎస్2 బోగీలు (05.04.1991, ఉదయం వారపత్రిక), ఖడ్గాలు, కాటుక పిట్టలు (23.06.1991, ఆంధ్రజ్యోతి వారపత్రిక) కథలున్నాయి.

'కేతు కథలు' (1998–2003) కథాసంకలనంలో – ఒక వాల్మీకి (ఆగస్టు 1998, సహకార సమాచారం), పోలికలు (27.09.1998, ఈనాడు ఆదివారం), ముఖదర్శనం (910.1998, ఇండియా టుడే), స్వస్తి (11.10.1998, ఆదివారం ఆంధ్రజ్యోతి), మాయపొరలు (2000, ఇండియా టుడే వార్షిక సాహిత్య సంచిక), కాంక్ష (జూలై 2001, రచన మాసపత్రిక), రెండు ప్రపంచాల మధ్య (డిసెంబర్ 2002, రచన మాసపత్రిక), అమ్మవారి నవ్వు (28.01.2003, ఇండియా టుడే), దగ్గరైన దూరం – దూరమైన దగ్గర (02.03.2003, ఆదివారం ఆంధ్రజ్యోతి), సంకట విమోచని (12.04.2003, ఆదివారం ఆంధ్రప్రభ), పొడి నిజం (జూన్ 2003, ప్రస్థానం) విరూపం (2002, ప్రస్థానం ప్రత్యేక సంచికి) కథలున్నాయి.

'ఇచ్ఛాగ్ని' (మే, 1997) కథాసంకలనంలో – నిప్పూ నివురు (మే 1994, రచన సచిత్ర మాసపత్రిక), అంతరంగం (20.03.1996, రచన సచిత్ర వారపత్రిక), సతి (డిసెంబర్ 1992 రచన సచిత్ర మాసపత్రిక), ఇచ్ఛాగ్ని (1995 ఇండియా టుడే వార్షిక సాహిత్య సంచిక), నిజం కాని ఒక్క నిజం కథ (సెప్టెంబరు 1995, రచన సచిత్ర మాసపత్రిక), ఇంకా దయ్యాల కథే (06.09.1995, ఆకాశవాణిలో ప్రసారం), దయ్యాల ఉసురు (07.01.1996, ఆదివారం ఈనాడు), అంత్యాక్షరి (1996 ఇండియా టుడే సాహిత్య సంచిక), అంతర్ముఖం (21 మార్చి – 05 ఏప్రిల్ 1995, ఇండియా టుడే), దాపుడు కోక (03.03.1972, ఆంధ్రజ్యోతి వారపత్రిక), రుచి (1993, ఆంధ్రజ్యోతి వారపత్రిక), సింహాసనం (మే 1994, ఆహ్వానం మాసపత్రిక), ఆష్ట్రే – అగ్గిపుల్లా (నవబంర్ 1978, సౌమ్య మాసపత్రిక), తప్పు పుట్టిన వాళ్ళు (డిసెంబర్ 1994, రచన సచిత్ర మాసపత్రిక), తారతమ్యం (సెప్టెంబర్ 1977, యువ మాసపత్రిక), బజారు (20.11.1985, ఆంధ్రప్రభ వారపత్రిక), ద్రోహం (28.09.1975, విశాలాంధ్ర దినపత్రిక), ఒక దృశ్యం, మరొక చిత్రం (21 నవంబరు – 5 డిసెంబరు, 1992, ఇండియా టుడే), వాన కురిస్తే (29.10.1971, ఆంధ్రపత్రిక వారపత్రిక), జప్తు (07.04.1972, ఆంధ్రజ్యోతి వారపత్రిక), తాయం (30.10.1991, ఆంధ్రప్రభ వారపత్రిక), ఒక జీవుడి వేదన (16.02.1997, ఆదివారం ఆంధ్రభూమి) కథలున్నాయి.

వస్తువును బట్టి ఆయన కథల్ని అయిదు రకాలుగా విభజించి విశ్లేషించవచ్చు. ప్రధానంగా మొదటిరకం రాయలసీమ జీవితం మీద వచ్చిన కథలు. అనావృష్టి – నిత్య కరువు ఒకవైపు, రాజకీయ ముఠాల కక్షలు మరోవైపు; రైతుల, రైతు కూలీల జీవితాల్ని ఎలా బలిగొంటున్నాయో, ఎంతగా అతలాకుతలం చేస్తున్నాయో – ఆ పరిస్థితుల్ని ప్రతిబింబించే కథలు. రాయలసీమలో ఈ మధ్యకాలంలో ప్రవేశించిన పరిశ్రమలు ఫ్యాక్టరీలు గ్రామ జీవితం మీద ఎలాంటి ప్రభావాన్ని చూపుతున్నాయో, వాళ్ల ఆర్థిక పరిస్థితిలో ఎలాంటి మార్పులు వస్తున్నాయో – పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ ప్రవేశం ఒకవైపు, ఇంకా మారని భూస్వామ్య వ్యవస్థ భావజాలం మరోవైపు సామాన్య జనాన్ని స్త్రీలను ఎలా అవస్థలపాలు చేస్తున్నాయో ప్రత్యక్షం చేసే కథలు.

ప్రతి కథలోను ఒక పాయింట్ ఉంటుంది. రచయిత 'కంఠం' ఉంటుంది. ఒక తాత్విక భూమిక ఉంటుంది. జీవితాన్ని గడుసుగా వ్యాఖ్యానించటం జరుగుతుంది. ఈ కథలన్నీ చదివిన తర్వాత, పాఠకుడి ఆలోచనా పరిధి నిస్సందేహంగా విస్తృతమవుతుంది. కథలు పాఠకుడి మనసుపైన బలంగా ముద్ర వేస్తాయి. రంగుల ప్రపంచం నుంచి వాస్తవిక ప్రపంచంలోకి పాఠకుణ్ణి తీసుకెళ్తాయి. మధ్య తరగతి జీవితం – మనస్తత్వం, వారి సమస్యలు, పట్టణ జీవితం, నగర జీవితం, పెట్టుబడిదారీ వర్గ జీవితం – వారి విలాసాలు, ఈ వర్గ సమాజంలోని ప్రేమ – దాని స్వరూప స్వభావాలు, పురుషాహంకారం – వారి నీచత్వం – ఈ అన్నిటికిందా నలిగే ఆడవాళ్ల జీవిత చిత్రణ మొదలైనవన్ని ఆయన కథల్లో స్పష్టంగా కనిపిస్తాయి.

### 2.4.1.41. విశ్వప్రసాద్, పాలగిరి:

1963లో ఎర్రగుంట్ల మండలం హనుమనదుర్తిలో జన్మించారు. 1992 రచన మాసపత్రికలో 'బోలు మనుషులు' వీరి తొలి కథ. 'చుక్క పొడిచింది' కథాసంపుటాన్ని ప్రచురించారు. వీరి 'బతుకుబండి' కథ, 'కథాపీఠం' పురస్కారానికి ఎంపికైంది. రాసిన కథలన్నీ విశేష ప్రాచుర్యం పొందాయి. 'చుక్క పొడిచింది' కథాసంకలనంలో మనిషి (04.08.1995, ఆంధ్రజ్యోతి వారపత్రిక), కరివేపాకు (అక్టోబర్ 1992, రచన మాసపత్రిక), ముసురు (08.02.1998, ఆదివారం వార్త), చెదిరిన చిత్రం (డిసెంబర్ 1995, సాహిత్యనేత్రం), బతుకు బండి (జూన్ 1998, రచన మాసపత్రిక), పాములు (నవంబర్ 1996, రచన మాసపత్రిక), తోలుబొమ్మలు (జూన్ 1996, సాహిత్యనేత్రం), కరువొచ్చె... కక్షలూ వచ్చె (జూన్ 1995, సాహిత్యనేత్రం), చెప్పు కింద పూలు (ఫిబ్రవరి 1996, ఆహ్వానం), చుక్క పొడిచింది (1998, సాహిత్యనేత్రం) కథలున్నాయి. వీరు వృత్తిరీత్యా జర్నలిస్టు.

**2.4.1.42. వెంకటరామిరెడ్డి, సన్నపురెడ్డి**:

కాశినాయన మండలం బాలరాజుపల్లెలో 1963లో జన్మించారు. గ్రామీణ జనజీవన సవ్వడుల్ని కథలుగా మలిచి కథలు, నవలలు రాయడంలో సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డిది విలక్షణమైన శైలి. కథలకు పలుసార్లు ఎన్నో బహుమతులను గెలుచుకున్నారు. 'కాడి', 'తోలుబొమ్మలాట' నవలలకు రెండుసార్లు 'ఆటా' బహుమతులను పొందారు. ఇప్పటిదాకా 50కి పైగా కథలు, 4 నవలలు అనేక కవితలు రచించారు.

కడప జిల్లా బద్వేలు తాలూకాలోని బాలరాజుపల్లెకు చెందిన సన్నపరెడ్డి తన 30 కథలతో 'కొత్త దుప్పటి', 'బతుకు సేద్యం' కథాసంకలనాలు తీసుకొచ్చారు. వీర మరణం, ఊరిమిండి, భయం నీడ, పేడ దెయ్యం, గంపెడు గడ్డి, వీరనారి, తమ్ముడి ఉత్తరం, ఆమె చూపు, ఎంతెంత దూరం, దెబ్బ, కొమ్ములు, పాటలబండి, నేను—తను, వసంతం, ప్రతిమల మంచం, బొగ్గుల బట్టి, కన్నీటి కత్తి, పునాది, దిగంబరం, అంటు, కొక్కొరొకో, చనుబాలు, వాళ్లు మా పార్టీ కాదు, కొడుకు—కూతురు, తడి, రాలిన చింతపండు, ఒక్క వాన చాలు, గిరి గీయొద్దు, నేర్చుకో, సారీ సారీ లిటిల్ స్టార్ వంటి కథలు రచించారు. 'బతుకుసేద్యం' కథాసంకలనంలో కడితి వేట, మువ్వలు రాలిన పాట, ఆకుపచ్చని మాయ, అరలు అరలుగా... సారీ సారీ లిటిల్‌స్టార్, సెగ లోగిలి, రాంభజన, బురద మొదలైన కథలున్నాయి.

**2.4.1.43. వెంకటరెడ్డి, దేవిరెడ్డి**:

1946 ఫిబ్రవరి 8న పులివెందుల తాలూకా కోవరంగుట్టపల్లెలో జన్మించారు. 2004లో తెలుగు పండితునిగా రిటైరయ్యారు. వీరి మొదటి కథ 'జీవసమాధి' 1983లో ఆంధ్రజ్యోతి వీక్లీలో ప్రచురితమైంది. ఇప్పటిదాకా 6 కథలు రాశారు. రాయలసీమ మాండలికంలో వీరి కథలు పాఠకులను ఆకట్టుకుంటాయి. సాహిత్య పఠనం వీరి అభిరుచి.

**2.4.1.44. వేణుగోపాలరెడ్డి, మల్లెమాల**:

1937 ఆగస్టు 4న జన్మించారు. 1970 నుంచి కడపలో వైద్య వృత్తిని నిర్వహిస్తున్నారు. పదేళ్ళపాటు కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులుగా, రాష్ట్ర సాహిత్య అకాడమీ, రాష్ట్ర అధికార భాషా సంఘంలలో సభ్యులుగా సేవలిందించారు. 40 కథలు రాశారు. స్వాతి నిర్వహించిన ఉగాది నవలల పోటీలో 'ఆవలిగట్టు' నవలకు బహుమతి అందుకున్నారు. మలేషియాలో నిర్వహించిన రెండవ ప్రపంచ తెలుగు మహాసభలలో కవి సమ్మేళనంలో స్వర్ణపతకం పొందారు. శిరీష అనే కలం పేరుతో కొన్ని కథలు రాసి, ఉ(దా)త్తపురుషుడు (నవంబరు, 1977) అనే కథల

సంపుటిని అందించిన మల్లెమాల వేణుగోపాలరెడ్డి నెల్లూరు జిల్లాలో జన్మించినా, గత ముప్పై ఏళ్లుగా కడప జీవితంలో కలిసిపోయిన సర్జన్. ఆయన కథల్లో ఆహ్లాదకరమైన కథన కౌశలం ఉంటుంది. సూచీ కథనం ఉంటుంది. జనరంజకమైన హాస్య దృష్టి ఉంటుంది.

'మల్లెమాల కథలు' (జనవరి, 2008) కథాసంకలనంలో – మానవతా కోణం (ఆకాశవాణి), ప్రేమవారధి (ఆకాశవాణి), స్పందన (ఆకాశవాణి), జీవన మధనం (ఆకాశవాణి), డాలరు లోకం (ఆకాశవాణి), మరణ మృదంగం (ఆకాశవాణి), స్ఫూర్తి (ఆకాశవాణి), బ్రోకరేజి (ఆకాశవాణి), గర్భకోశం (విజయ), డాక్టరు రచయిత అయితే (ఆకాశవాణి), పాపం... శ్రమించింది (ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక), ఇది కథ కాదు (ఆకాశవాణి), ప్రగతి (ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక), విముక్తం (విపుల), నిజాయితీ... నీ విలువెంత (విజయ), అమృతహస్తాలు (ఆకాశవాణి), న్యాయం ఖరీదు (కథా రచయితల సమ్మేళనం), చేయూత (ఆకాశవాణి), (వ్యా)కులవృత్తి (యువ), మతాతీతం (ఆంధ్రజ్యోతి ఆదివారం), కీర్తిశేషం (ఆకాశవాణి), అదే మొదలు (ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక), శయనేషు రంభా (స్వాతి), పతీ పత్నీ పరస్పరం (ఆంధ్రజ్యోతి ఆదివారం), సగం సచ్చినోడు (ఆంధ్రజ్యోతి ఆదివారం), ఊహ (విపుల), బక్కయ్య బ్రతుకు (ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక), కథకు కాళ్లొచ్చాయ్... (యువ), ఋతుక్రమం (ఆంధ్రపత్రిక), చచ్చి... స్వర్గానికి (ఆంధ్రపత్రిక) కథలున్నాయి.

'విరిసిన మల్లెలు' (2010) కథాసంకలనంలో – అప్రమేయుడు (కొ.కు జాతీయ కథల పోటీ ప్రథమ బహుమతి), కాల(వ) ప్రవాహంలో (కథాకేళి), జీవన దుందుభి (ఆకాశవాణి), క్రాస్‌రోడ్స్ (జనబలం), ఔట్‌సోర్సింగ్ (ఆంధ్రభూమి వారపత్రిక), కిట్టీ... పార్... టీ.వీ. క్షణం (ఆగలేరు) (హాస్యవనం), గ్రహణం వీడింది (మినీ కథానికా సౌరభం), నమ్మకం మీద... దుమ్ము (ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక), కొత్త బంగారులోకం (నమో వేంకటేశా మాసపత్రిక), ప్రవృత్తి మైత్రి, ప్రేమకు పర్మిషన్, దూకుడు గళ్లు... జంపింగ్, పాపం... ఫాతిమా, సెల్... హల్‌చెల్, అర్జెంట్, ప్రజాహరితం కథలున్నాయి.

### 2.4.1.45. శంకరరాజు, ముంగర:

ముంగర శంకరరాజు కడప జిల్లా సంబేపల్లి గ్రామంలో 1924న జన్మించాడు. ఈయన తల్లిదండ్రులు ముంగర చాకమ్మ, ముంగర సుబ్బరాజులు. బాల్యంలో ప్రాథమిక పాఠశాల వరకు విద్యాభ్యాసాన్ని కొనసాగించి, ఆ తరువాత హిందీ భాషను ప్రధానాంశంగా స్వీకరించి, 1942లో అనంతపురంలోని ఆంధ్ర, కర్నాటక హిందీ మహా విద్యాలయంలో రెండేళ్ల కోర్సులో చేరాడు.

ఆనాటి క్విట్ ఇండియా ఉద్యమంలో ఆ పాఠశాల విద్యార్థులు కూడా పాల్గొనడం వల్ల ఆ స్కూలును ప్రభుత్వం మూసివేసింది. అనంతరం శంకరరాజు ఆ కోర్సును ప్రైవేటుగా పూర్తి చేశాడు. ఈయన సాహిత్యరత్న, ఎం.ఏ.లను అలహాబాద్‌లో చదివారు. ఈయన మద్రాసు హిందీ ప్రచార సభ సాహిత్య విభాగంలో రచయితగా చేరడంతో ముంగర శంకరరాజు ఉద్యోగ జీవితం ప్రారంభమైంది. తరువాత కొంతకాలానికి పాకాల జిల్లా పరిషత్ పాఠశాలలో హిందీ పండిట్‌గా ఐదారేళ్ళు పనిచేసి చిత్తూరు జిల్లా పరిషత్‌కు బదిలీ అయి అక్కడే స్థిరపడిపోయారు.

శంకరరాజు చిన్నతనం నుంచే ప్రాచీన సాహిత్య అధ్యయనం పట్ల, పురాణాల పఠనం పట్ల ఆసక్తిని పెంచుకొని పుట్టపర్తి నారాయణాచార్యులు, గడియారం వేంకటశేషశాస్త్రి, రాజశేఖర శతావధాని వంటి ప్రసిద్ధ కవి పండితుల స్ఫూర్తితో తనలోని సృజనాత్మకతకు మెరుగులు దిద్దుకున్నాడు. ఈయన మద్రాసు నుంచి వెలువడే 'చిత్రగుప్త' పక్ష పత్రికలో కథలు రాయడంతో ఈయన కథానికా రచనా వ్యాసంగం ప్రారంభమైంది. 1948 ప్రాంతంలో ఈయన రాసిన నవల 'విపథగామి' పేర్కొనదగింది. ఈయన వ్రాసిన కథలన్నీ 'రహీం కూతురు' అనే కథల సంపుటిగా ప్రచురించారు. శంకరరాజుకి విశేషమైన పేరు ప్రఖ్యాతుల్ని తెచ్చిపెట్టిన 'రామచరిత మానస్' అనువాద కావ్యం 1963లో ఆంధ్రసచిత్ర వారపత్రికలో ధారావాహిక సీరియల్‌గా, ఆ తరువాత పుస్తకంగాను వెలువడింది.

'హంసవింశతి' మహాకావ్యం ప్రేరణతో శంకరరాజు రచించిన 'రాజహంస చెప్పిన రమణీయ గాథలు' అనే గొలుసు కథల గ్రంథం ఈయన ప్రజ్ఞా విశేషాలను తెలియజేస్తుంది. ఈ గ్రంథమే 'అక్కా ఈ కథ వినిపో' అనే పేరుతో ఆంధ్రప్రభ వారపత్రికలో ధారావాహికంగా వెలువడింది. తెలుగు, హిందీ, సంస్కృత భాషల్లోని ప్రసిద్ధమైన వాడుకలు, నానుడులు, సామెతలు, సూక్తులను ఉటంకిస్తూ వాటికి సందర్భోచితంగా కథలు అల్లుతూ రచించిన 'కవులు చెప్పిన కథలు' ఆంధ్రభూమి మాసపత్రికలో వెలువడ్డాయి. ముంగర శంకరరాజు కథలు కొన్ని హిందీ, ఇంగ్లీషు భాషల్లోకి అనువాదాలకు నోచుకున్నాయి. 1989లో భారతీయ జ్ఞానపీఠ్ కమిటీవారు వివిధ భారతీయ భాషల్లోని కథలను క్రోడీకరించి ప్రచురించిన 'భారతీయ కహానియా' గ్రంథంలో కూడా శంకరరాజు కథ చోటు చేసుకుంది.

**2.4.1.46. శశిశ్రీ:**

సిద్ధవటంలో జన్మించిన శశిశ్రీ ప్రముఖ సాహిత్యపత్రిక "సాహిత్యనేత్రం" త్రైమాసిక పత్రికకు సంపాదకత్వం వహిస్తున్నారు. "రాతిపూలు" కథాసంకలనానికి సంపాదకునిగా వ్యవహరించారు. పల్లవి, శబ్దానికి స్వాగతం వీరి కవిత సంపుటాలు. సీమగీతం వీరి అముద్రిత కావ్యం. వీరు దాదాపు 60 కథలు రాశారు. 'దహేజ్' కథాసంపుటిలో – షేక్‌హ్యాండ్ (02.05.2007, నవ్య వీక్లీ), దహేజ్ (27.12.2006, నవ్య వీక్లీ), స్టేటస్ (2005), ఆత్మబంధువు (16.08.2006, నవ్య వీక్లీ), అలికిడి (అక్టోబర్ 1998, ప్రజాసాహితి), నదీకెపాల్ (మార్చి 2007, సాహిత్యనేత్రం), కంకర్ (08.03.2006, నవ్య వీక్లీ), గోదా (ఫిబ్రవరి 2006, స్వాతి మాసపత్రిక), ఇజ్జత్ (06.11.2005, ఆదివారం ఆంధ్రజ్యోతి), వలీమా (14.04.2004, నవ్య వీక్లీ) కథలున్నాయి. వీరు కడప ఆకాశవాణి జర్నలిస్టుగా పనిచేస్తున్నారు.

**2.4.1.47. శ్రీనివాసులు, ఆరవేటి:**

పులివెందుల సమీపంలోని చిన్నరంగాపురంలో 1947లో జన్మించారు. 1972లో ఆంధ్రజ్యోతి వీక్లీలో 'చెల్లనిబాకీ' మొదటికథగా ప్రచురితం. ఆకాశవాణిలో ఉద్యోగం చేస్తూ అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందారు. జానపద సంగీత వికాసానికి కృషి చేశారు. జానపద గాయకులు కూడా నాటక రచయితగా ప్రశంసలు అందుకున్నారు. 'అరవేటి శ్రీనివాసులు కథ' కథాసంపుటి వెలువరించారు.

**2.4.1.48. షరీఫ్, వేంపల్లె:**

కడప జిల్లాలో కథా సాహిత్యంలో విలక్షణ గొంతుక వేంపల్లె షరీఫ్. వేంపల్లి స్వగ్రామం. తొలి కథ 'జీపొచ్చింది' 18 మే 2003 ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితం. 60కి పైగా చిన్నపిల్లల కథలు రాశారు. జూమ్మా, పర్దా కథలు వీరు రాశారు.

**2.4.1.49. సత్యాగ్ని (షేక్‌హుస్సేన్):**

సత్యాగ్ని అసలు పేరు షేక్‌హుస్సేన్. రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అగ్నిసరస్సు, పాచికలు వీరి కథాసంపుటాలు. ముస్లీం ప్రజల జీవన శకలాల్ని కథలుగా మలచడంలో వీరు అగ్రగణ్యులు. మంచి ఉపన్యాసకులు కూడా. చాలాకాలం కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులుగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. 1989లోనే ముస్లిం స్త్రీల గురించిన కథలు రాసి కథకుడిగా వీరు గుర్తింపు పొందారు. వీరి 'పాచికలు' కథాసంకలనంలో

ముళ్లపొదలపై మల్లెతీగలు, బంగారుకత్తి, ముతా, యంత్రం, మట్టిబొమ్మలు, ఖబరా (ఖోదువ్ కథలు చోటు చేసుకున్నాయ్.

### 2.4.2. కడప జిల్లా కథా రచయిత్రులు:

కడప జిల్లాకు చెందిన కథారచయిత్రుల పరిచయం – రచనలు

#### 2.4.2.1. అరుణారమణ, కొమ్మద్ది:

1965 జూన్ 4న కొమ్మద్ది అరుణారమణ జన్మించారు. వృత్తిరీత్యా టీచర్. వివిధ పత్రికల్లో, కడప ఆకాశవాణి ద్వారా పలు కథలు, వ్యాసాలు ప్రచురితం, ప్రసారం అయ్యాయి. ఈమె రాసిన 'మచ్చ' కథ ఆంధ్రప్రభ వారపత్రిక 28 ఏప్రిల్, 2001లో ప్రచురితమైంది.

#### 2.4.2.2. డి. పాపమ్మ

ఈమె అత్తగారు రేడియో తెలుసుకుంటిరా (1927) అనే కథ రాశారు. ఈ కథ భారతకథానిధిలో ప్రచురణ పొందింది.

#### 2.4.2.3. పూండి చెల్లమ్మ

ఈమె సీతాబాయి(1927) అనే కథను రాసినట్లు భారత కథానిధి పత్రిక ద్వారా తెలుస్తుంది.

#### 2.4.2.4. రాణీ పులోమజాదేవి:

జమ్మలమడుగులో 11 జూలైన 1967లో జన్మించిన రాణీ పులోమజాదేవి, బహుముఖ ప్రజ్ఞావంతురాలు. వీరు 50 కథలు రాశారు. కథారచనతో పాటు కవిత్వం, చిత్రలేఖనం, సంగీతం, శిల్పం లాంటి లలిత కళల్లో వీరికి ప్రావీణ్యం ఉంది. కరాటే విద్యలో కూడా బహుమతి పొందారు. ఈమె పలు సినిమాలకు పాటలు రాశారు. ఆల్బమ్‌లు కూడా వెలువరించారు. విశిష్ట మహిళా పురస్కారంతో పాటు పలు సత్కారాలు పొందారు. 'కుక్కకు కోపం వచ్చింది' అనే కథ 'కడప కథ' సంకలనంలో ప్రచురితమైంది.

#### 2.4.2.5. శ్రావణి, సన్నపురెడ్డి:

కడప జిల్లాకు చెందిన కథకుడు సన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డి కుమార్తె అయిన శ్రావణి మొదటి కథతోనే గుర్తింపు పొందింది. నవ్య వీక్లీ – పసుపులేటి లక్ష్మి నారాయణ స్మృతి సాహితీ కథల పోటీలో ఈమె రచించిన 'నాన్న కావాలి!' కథ రెండు వేల రూపాయల ప్రోత్సాహక బహుమతికి ఎంపికైంది. నవంబర్ 11, 2009 నాటి నవ్య వారపత్రికలో ఈ కథ ప్రచురితమైంది.

## 2.5. కర్నూలు జిల్లా కథా సాహిత్య పరిచయం:

కర్నూలు జిల్లాలో కథా సాహిత్యం, 1913–1918లో లభిస్తున్న కథలను బట్టి అప్పటి నుండే కర్నూలులో మొదలైందని చెప్పవచ్చు కానీ ఏ సాహిత్యానికైనా ఆ కాల, సామాజిక, సాంఘిక పరిస్థితులను బట్టి అక్కడి సాహిత్యం రావడం జరుగుతుంది. రాయలసీమ కథా సాహిత్యానికి పుట్టినిల్లైన కర్నూలులో 1913లోనే కథ ఆవిర్భవించినప్పటికీ 1918 తర్వాత ఒక కథ లభిస్తున్నప్పటికీ ఆ తర్వాత 1950 వరకు కథలు లభించడం లేదు. వీటి మీద దృష్టి పెడితే దొరకవచ్చు. సాంప్రదాయిక వ్యవసాయ జీవితం కావడం, వ్యవసాయం సుభిక్షం కాకపోవడం, సామాన్య జీవితం భూస్వామ్యంపై ఆధారపడవలసి ఉండడం వంటి కారణాల చేత కర్నూలు జిల్లాలో కథాసాహిత్యం సుసంపన్నం కాలేకపోయిందని చెప్పవచ్చు. 'ఇక్కడి వాతావరణం అటు జాతీయోద్యమ రాజకీయాలకు గాని, ఇటు వామపక్ష రాజకీయాలకుగాని అనువుగా ఉండకపోవడం కూడా సాహితీపరమైన నిర్లక్ష్యానికి కారణం' – డా॥ ఎం. హరికిషన్, కర్నూలు కథ ఆగస్టు 2005 ముందుమాటలో. చీమకుర్తి శ్రీనివాసారావు, సర్దేశాయి తిరుమలరావు, సముద్రపు శ్రీ మహావిష్ణులాంటి రచయితలు తొలినాళ్లలో కథలు రాశారు. కర్నూలు జిల్లాలో వైవిధ్యమైన జీవితం ఉంది. అది బయటి వారిని సైతం ప్రభావితం చేసింది. కథకులలో సుమారు ఇరవై మంది బయటి నుండి ఇక్కడికి వచ్చినా ఇక్కడి జీవితానికి ప్రభావితమయ్యారు. కర్నూలు కథా విస్తృతిలో వీరికి ఎంతో ప్రాధాన్యత ఉంది.

తొలినాళ్లలో కర్నూలు కథ సాహిత్య ప్రామాణికతకు నోచుకోలేదు. తర్వాత స్థానిక సమస్యల్ని, స్థానిక సామాజిక వాతావరణాన్ని తడిమింది కాని ఇది కూడా గుర్తింపుకు నోచుకోలేదు. తొంభైలో మొదలైన వొరవడి సాధారణ జీవిత వాస్తవాలనూ, వైరుధ్యాలనూ ప్రతిబింబించింది. కొంతవరకు బయటి సాహిత్య వాతావరణంతో సంబంధాలను ఏర్పరచుకోగలిగింది. 'ఎనభైల తర్వాత ఇక్కడ ప్రారంభమైన ఆర్థిక మధనం సారాయి నుండి, కాంట్రాక్టుల నుంచి, భూగర్భ వనరుల నుంచి, 'గుడ్‌విల్' నుంచి, రాజకీయాల నుంచి, రియల్ ఎస్టేట్ నుంచి, సినిమాల వైపుకి ఇక్కడి పెట్టుబడులను పరుగులు తీయిస్తుంటే ఆ పరుగుల పదఘట్టనల కిందపడి నలుగుతున్న సామాన్యుడి జీవితం రచయితలకొక సవాల్ విసురుతోంది[3]'.

కర్నూలు జిల్లాలో ఆధునిక సాహిత్య వాతావరణానికి కృషి చేసిన వాటిలో యువజ్వాల, జ్వాల, ఉజ్వల, కర్నూలు జిల్లా రచయితల సహకార సంఘం, కథా సమయం, సీమ సాహితిలాంటివి ఉన్నాయి. రాప్తాడు గోపాలకృష్ణ 'అతడు బయలుదేరాడు', నాగప్పగారి

సుందర్రాజు రాసిన 'మాదిగోడి కథలు', ఎస్.డి.వి. అజీజ్ 'అనైతికం', తెలకపల్లి రవి 'అభద్ర', పాణి 'కొత్తదారి', హెచ్చార్కె 'దెయ్యం', జి. వెంకటకృష్ణ 'గరుడస్తంభం' కథాసంపుటి, హరికిషన్ 'పచ్చికరువు', కాశీబొట్ల వేణుగోపాల్ 'ఘోష' కథాసంకలనాలు. ఎస్. జయ 'రెక్కలున్న పిల్ల' కథలు కర్నూలు నుంచి వెలువడి విశిష్టమైన స్థానాన్ని పొందాయి.

### 2.5.1. రచయితలు:

కర్నూలు జిల్లాకు చెందిన కథారచయితల పరిచయం – రచనలు.

#### 2.5.1.1. అజీజ్, ఎస్.డి.వి.:

కర్నూలులో 11.08.1964లో వీరు జన్మించారు. 1980 కోల్స్ కాలేజీ మ్యాగజైన్‌లో 'ఎర్ర కాగితాలు' మొదటి కథ ఎస్.డి.వి. అజీజ్ వెలుగులోకి వచ్చాడు. పాలెగాడు, మహాదాత, బుడ్డా వెంగళరెడ్డి, తెరిణికంటి ముట్టడి అనే చారిత్రక నవలలు, ప్రేమ వాహిని అలల వాలున, వనజ, శిథిల శిల్పం వంటి సాంఘిక నవలలు రాశారు. వీరు రచించిన 'సామ' అనే రేడియో నాటకం పేరుగాంచింది. 'అనైతికం' అనే కథ మార్చి 2004 స్వాతిలో ప్రచురితమైంది.

#### 2.5.1.2. ఆనందరాజు, సంగిపాణి:

ఆదోనిలో 1969లో వీరు జన్మించారు. 4 ఏప్రిల్ 2003, ఆంధ్రప్రభ వారపత్రికలో ప్రచురితమైన 'కొత్త వెలుగు' కథ ఆనందరాజు మొదటిసారిగా రాశారు.

#### 2.5.1.3. ఇనాయతుల్లా:

బేతంచర్లలో 16.02.1963లో జన్మించిన ఇనాయతుల్లా మొదటి 'వలస' కథా సమయం సంకలనంలో జూలై 2001న అచ్చయింది. వీరి 'చట్రం' కథ ప్రశంసలందుకుంది.

#### 2.5.1.4. ఈరన్న సవ్వప్పగారి:

ఆలూరు మండలంలోని మొగలవల్లి కొట్టాలలో 15.04.1950లో వీరు జన్మించారు. 1978 నుంచి వీరు రచనలు చేస్తున్నారు. 1986లో జయశ్రీ మాసపత్రికలో 'మనసు వయసు' నవల ప్రచురితమైంది. 'అమ్మ మనసు' కథ కర్నూలు కథాసంపుటిలో స్థానం పొందింది.

#### 2.5.1.5. ఉమామహేశ్వర్. జి:

పాణ్యంలో 07.04.1969లో జన్మించిన జి. ఉమామహేశ్వర్ మొదటి కథ 'గొర్రె చచ్చింది', ఆదివారం ఆంధ్రజ్యోతిలో 1998 జూలై 12న అచ్చయింది. వీరి కథ 'పరాయోళ్లు' ఏప్రిల్ 23 1999, మా భూమి వారపత్రికలో ప్రచురితమైంది.

**2.5.1.6. కపిల**:

కపిల కలం పేరుతో కథల రాసే చంద్రశేఖర్ రాసిన 'అప్రతిహతం' కథ గుర్తింపును పొందింది.

**2.5.1.7. కుమార్, కె.బి.యస్.**:

కర్నూలులో 01.08.1951లో వీరు జన్మించారు. కె.బి.యస్. కుమార్ మొదటి కథ 'బంగారు పిచిక' అపరాధ మాసపత్రికలో 1977 ఆగస్టులో ప్రచురింపబడింది. వంద కథలకు పైగా రాశారు 'అస్పష్ట దృశ్యాలు' కథ ఐంద్రావతి కథలు ఏప్రిల్ 1989 సంచికలో జత చేయబడింది.

**2.5.1.8. కృష్ణగోపాల్, బి**:

బనగానపల్లె మండలం నందవరంలో 01.06.1965లో వీరు జన్మించారు. 'మా వూరి కత' మొదటి కథ జనవరి 1999 ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక ద్వారా వెలుగులోకి వచ్చిన బి. కృష్ణగోపాల్ సాక్షిమతా శ్రీ చౌడేశ్వరి నవలా ప్రబంధాన్ని కూడా రాశారు.

**2.5.1.9. కృష్ణమూర్తి, శిష్టు**:

శిరువెళ్ల మండలంలోని గుంపరమానుదిన్నెలో 01.07.1935లో జన్మించిన శిష్టు కృష్ణమూర్తి మొదటి కథ 'వైధవ్యం' యువజ్యోల పక్షపత్రికలో 1964లో ప్రచురితమైంది. వీరు శ్యామల, జీవన ఘోష, మనసు గతి అనే నవలలు, లచ్చి పాటలు, మహదాశయం అనే కవితాసంపుటాలు ప్రచురించారు. 'అసూయ' అనే వీరి కథ 1972 వైకుంఠ వాకిలి కథాసంకలనంలో చోటు చేసుకుంది.

2.5.1.10. **గాడిచర్ల హరిసర్వోత్తమ రావు**

ఆంధ్రులలో మొట్టమొదటి రాజకీయ ఖైదీగా పేరుపొందిన **గాడిచర్ల హరిసర్వోత్తమ రావు** (సెప్టెంబర్ 14, 1883 – ఫిబ్రవరి 29, 1960) స్వాతంత్ర్య సమర యోధుడిగా, పత్రికా రచయితగా, సాహితీకారుడిగా, గ్రంథాలయోద్యమ నాయకుడిగా ఆయన తెలుగు జాతికి బహుముఖ సేవలు అందించాడు. తెలుగుతో పాటు ఇంగ్లీషు, తమిళం, మరాఠీ మొదలైన భాషలు కూడా ఆయనకు వచ్చేవి. ఎం.ఏ చదివే రోజుల్లోనే మొదలైన ఆయన సాహితీ వ్యాసంగం, జీవితాంతం కొనసాగింది. ఎన్నో కొత్త పదాలు సృష్టించాడు. ఆయన సాహిత్య కృషిలో కొన్ని విశేషాలు:

- ప్రముఖ దినపత్రిక ఆంధ్ర పత్రికకు ఆయన తొలి సంపాదకుడు. 1916 నుండి 1918 వరకు ఆయన సంపాదకుడుగా ఉన్నాడు.

- మహిళల సమస్యలు పరిష్కరం కోసం " సౌందర్యవల్లి " అనే పత్రిక నడిపాడు.
- మద్రాసు గ్రామ పంచాయితీ అనే పత్రిక యొక్క తెలుగు, తమిళ, ఆంగ్ల ప్రతులకు సంపాదకుడిగా ఉన్నాడు.
- ఆయన రచించిన *పౌరవిద్య* అనే పుస్తకాన్ని మద్రాసు ప్రభుత్వం 1 నుండి 6 తరగతుల వరకు పాఠ్యపుస్తకంగా నిర్ణయించింది.
- ఆయన రోజాంబ– శ్వేతాంబ అనే కథను రాశాడు.

## 2.5.1.11. గోపాలకృష్ణ, రాప్తాడు:

అనంతపురం జిల్లాలోని రాప్తాడులో 19689లో జన్మించిన రాప్తాడు గోపాలకృష్ణ మొదటి కథ 'కన్నీళ్లు'. 1991 జూలై 24 ఆంధ్రప్రభ వారపత్రికలో అచ్చయింది. 'ఏదీ యేకవచనం కాదు' అనే కవితా సంపుటి, 'అతడు బయలుదేరాడు' కథాసంపుటి వెలువడ్డాయి. ఇందులో నాన్నా కత చెప్పవూ (ఫిబ్రవరి 1999, అరుణతార మాసపత్రిక), కన్నీళ్ళు (24.07.1991, ఆంధ్రప్రభ వారపత్రిక), రౌడీ (18.05.1997, ఆదివారం ఆంధ్రజ్యోతి), రాళ్ళవాన (29.10.1995, ఆదివారం ఆంధ్రజ్యోతి), ప్రేయసీ వొక కత చెప్పనా!, అతడు బయలుదేరాడు (జూన్, 2000), మర్రినీడ (15.09.1996, ఆదివారం ఆంధ్రజ్యోతి), లిల్లీపూవూ – గొంగళి పురుగు (07.02.1999, ఆదివారం ఆంధ్రజ్యోతి), అలవాటు (13.10.1999, ఆదివారం ఆంధ్రజ్యోతి), అనగనగా మా ఊరు (జనవరి, 1998) కథలున్నాయి. వస్తువు రీత్యానూ, శిల్పం రీత్యానూ కూడా ఈ కథకుడి కథలు విశిష్టమైనవిగా గుర్తింపు పొందాయి. కుల వివక్ష, స్త్రీల అణచివేత, విద్య ద్వారా, సంస్కృత సాధనాల ద్వారా మన మనసుల్లోకి ప్రవేశించే ఇతివృత్తాలు. వస్తువులో ఎంత వైవిధ్యాన్ని ఎంచుకున్నాడో, ఆ వస్తువును చెప్పడంలో అంత విస్తృతి కోసం ప్రయత్నించడం వీరి కథల్లో కనిపిస్తుంది.

ముఠా కక్షలకు ఉన్న రాజకీయార్థిక సాంఘిక పునాదుల్ని, కులం కోణాన్ని, సంస్కృతిలో ఈ హింసా దౌర్జన్యాలు విస్తరించిన తీరును, ముఠాల హింస పట్ల మధ్య తరగతి స్పందనల్ని తన కథల్లో చిత్రించారు. పిల్లల మనస్తత్వం, విద్య విధానం, పిల్లల పెంపకం, తల్లిదండ్రుల ఇష్టాయిష్టాలు, సామాజిక ప్రభావాలు, పిల్లల ఊహాశక్తి వంటి ఎన్నో అంశాలు కలగలిపి కథలను వీరు అందించారు. వీరు 1998లో దివంగతులయ్యారు.

**2.5.1.12. చందన్:**

నంద్యాలలో 14.08.1963లో వీరు జన్మించారు. 1982 జనవరి జయశ్రీ పత్రికలో 'సూర్యుడు తూర్పున అస్తమించాడు' మొదటి కథ ద్వారా కథా సాహిత్యంలోకి ప్రవేశించిన 'చందన్' అసలు పేరు కరీముద్దీన్. ఇదే కథ స్త్రీ స్ఫూర్తి పత్రికలో 2004లో పునర్ముద్రితమైంది.

**2.5.1.13. జహీర్ అహ్మద్, సయ్యద్:**

వీరి జననం 14.04.1958. 1992 సెప్టెంబర్‌లో ఆంధ్రభూమి మాసపత్రికలో ప్రచురితమైన 'మాతృభాష' కథ ద్వారా సయ్యద్ జహీర్ అహ్మద్ పరిచయమయ్యారు. 21 అక్టోబర్ 2000 ఆంధ్రప్రభ వారపత్రికలో వీరి కథ 'సగం మనుషులు' ప్రచురితమై ఆకట్టుకుంది.

**2.5.1.14. జానకీరామ్, వాసికోటి:**

వీరు 1937లో జన్మించారు. మొదటి కథ 'ఘరానా దొంగ' ద్వారా కథారంగంలోకి అడుగుపెట్టిన వాసికోటి జానకీరామ్ 1995 నుంచి రాస్తున్నారు. వీరు Miscarriage, Cops and Criminals, Taming the Wild అనే రచనలు ప్రచురించారు. వీరి కథ 'పతనం' 2003 మార్చి రచన మాసపత్రికలో ప్రచురితమైంది.

**2.5.1.15. డా॥ రవికృష్ణ, గుర్రాల:**

వీరి జననం 03.08.1963. 1996 జనవరి స్వాతి మాసపత్రికలో 'మనిషి–మనీషి' కథ ద్వారా పరిచయమైన డాక్టర్ గుర్రాల రవికృష్ణ, 'శకలాలు' అనే కథాసంకలనం ప్రచురించారు. వీరి 'మనసున్న మనుషులవుదాం' కథ 18 జూన్ 1999, స్వాతి వారపత్రికలో ప్రచురితమైంది.

**2.5.1.16. డా॥ హరికిషన్, యం:**

కర్నూలు జిల్లా పాణ్యంలో 19.05.1972లో జన్మించిన డా॥ యం. హరికిషన్ మొదటి కథ 'పడగనీడ' ఆదివారం ఆంధ్రజ్యోతి, 1997 డిసెంబర్ సంచికలో ప్రచురితమైంది. 'మాయమ్మ రాచ్చసి', 'నయాఫత్వా', 'మూడు అబద్ధాలు', 'నేనూ మా అమ్మ' వీరి కథాసంపుటాలు. 'కర్నూలు కథ' సంకలనానికి సంపాదకత్వం వహించారు. కర్నూలు జిల్లాలోని బాలల జానపద కథలను పుస్తకాలుగా వెలువరిస్తున్నారు. వీరి 'పచ్చి కరవు' కథ 22 ఆగస్టు 2004, ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైంది.

2008 కర్నూలు బుక్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో వెలువడిన 'ఒక చల్లని మేఘం' కథాసంపుటిలో సదవకురా చెడేవు, తెగిన గులాబి, ఫారం కోళ్ళు, పాలైనకారవే బంగారు కండ్ల, యుద్ధం, ఒక జ్ఞాపకం, ముండ్ల పొదల్లో పూల మొగ్గలు కథలున్నాయి. జూలై 2005లో వెలువడిన '3 అబద్ధాలు'

కథాసంపుటిలో హిందూ ముస్లిం – భాయ్ భాయ్, ఒక మైనార్టీ కాలేజీ కథ, కర్రావు – ఎర్రావు కథలున్నాయి. మాయమ్మ రాక్షసి, నయా ఫత్వా, పిల్లలు చెప్పిన కథలు, కిర్రు కిర్రు లొడ్డప్పా, నల్లకుక్క, ఒకటి తిందునా... రెండు తిందునా... కథలు రాశారు.

'నేనూ, మా అమ్మ' కథాసంకలనం 2005లో వెలువడింది. 'చూపు' (09.12.2007) కథ ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైంది.

**2.5.1.17. దినకర్**:

వీరు నంద్యాలలో 20.09.1944లో జన్మించారు. దినకర్ అనే కలం పేరుతో కథలు రాసే సుబ్రహ్మణ్యశాస్త్రి మొదటి కథ 'పాటున కింతులోర్తురే' కృష్ణా పత్రికలో 1968న ప్రచురితమైంది. ఏడు నవలలు, 'అష్టదిగ్గజ గాథావళి' పేరుతో కథాసంకలనం రచించారు. మహామంత్రి మాదన్న నాటకం, అడవితల్లి సంగీత రూపకం ఆకాశవాణిలో ప్రసారితమయ్యాయి. వీరి 'స్వామి' కథ ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక 2 ఫిబ్రవరి 1998 నాడు ప్రచురితమైంది.

**2.5.1.18. నాగరాజు, ఎస్**:

పూర్వకల్ మండలం, ఉయ్యాలవాడలో 01.07.1972లో వీరు జన్మించారు. 'పొలికేక' మొదటి కథ 22 జూలై 2001, ఆంధ్రభూమి ఆదివారంలో ప్రచురితమైంది. ఎస్. నాగరాజు కథారచయితగా 'భూమేనయ్య... మనిల్లు!' కథను రాశాడు. నవంబర్–డిసెంబర్ 2001 అరుణతారలో ప్రచురితమైంది. 'ఏట కొడవల్లాట' అనే వీరి మరో కథ కూడా ప్రశంసలందుకుంది.

**2.5.1.19. పాణి**:

1989 నుండి కథలు రాస్తున్న పాణి నిప్పుల వాగు అనే నవల కూడా రాశారు. వీరి 'కొత్తదారి' కథ జూలై – ఆగస్టు 1994, అరుణతారలో ప్రచురితమైంది.

**2.5.1.20. ప్రభాకరశర్మ, వి.ఎస్.**:

వెలుగోడు గ్రామంలో 06.07.1955లో వీరు జన్మించారు. 'నా కథలు' అనే కథాసంపుటిని ప్రచురించిన వి.ఎస్. ప్రభాకరశర్మ మొదటి కథ 'నిర్ణయం' 1 మార్చి 1993న కర్నూలు ఆకాశవాణి నుంచి ప్రసారమైంది.

**2.5.1.21. మధుసూదన్, బేరి**:

గడివేములలో 05.11.1974లో వీరు జన్మించారు. బేరి మధుసూదన్ మొదటి కథ 'క్రిస్మస్ గిఫ్ట్' గీతాంజలి పక్ష పత్రికలో డిసెంబర్ 1955న ప్రచురితమైంది.

**2.5.1.22. మనోహరరావు, దాసరి**:

నంద్యాలలో 08.12.1937లో వీరు జన్మించారు. 1995లో రచనలు చేయడం ప్రారంభించిన దాసరి మనోహరరావు గాలిలో దీపాలు, సంధ్య చీకటి నవ్వింది, రసిక ప్రియ, ప్రాణేశ్వరి, మూడు పువ్వులు అనే నవలలు రచించారు. 'కోరుకున్న వరం' కథల సంపుటి తీసుకొచ్చారు. వీరి కథ 'నిరీక్షణ' ప్రశంసలు అందుకున్నది.

**2.5.1.23. రవి, తెలకపల్లి**:

కర్నూలులో 24.10.1956లో జన్మించిన తెలకపల్లి రవి 1986 నుండి కథలు రాస్తున్నారు. 14 వరకు రాజకీయ సిద్ధాంత గ్రంథాలు, 'అభద్ర' అనే కథాసంపుటిని తీసుకొచ్చారు.

**2.5.1.24. రాఘవేంద్రరావు, టి**:

తిమ్మనచర్ల రాఘవేంద్రరావుగారు 5 మార్చి 1933వ తేదీన గుంతకల్లులో జన్మించారు. వీరి మొదటి కథ 'మధుర మీనాక్షి' ఆంధ్ర వారపత్రికలో 1962లో ప్రచురితమైంది. మధుర మీనాక్షి, భారతి కథాసంపుటాలు ప్రచురించారు.

**2.5.1.25. రాజు, కె.ఎన్.ఎస్.**:

ఆత్మకూరు మండలంలోని 'వడ్లరామాపురం'లో 28.06.1939లో జన్మించిన కె.ఎన్.ఎస్. రాజు మొదటి కథ 'నేను – సుశీల' అక్టోబర్ 1972న 'వైకుంఠవాకిలి' కథాసంకలనంలో ప్రచురింపబడింది. వీరు కర్నూలు జిల్లా రచయితల చరిత్ర, కె.న్.ఎస్. రాజు కథలు, వందేమాతరం, మాకొద్దీ తెల్లదొరతనం అనే నవలలు, XYZ అనే నాటకం రాశారు. వీరి కథ 'ప్రాజెక్ట్–1960' ప్రశంసలందుకుంది.

**2.5.1.26. రామకృష్ణ ప్రసాద్, ఈమని**:

వీరి జననం 01.03.1951. ఈమని రామకృష్ణ ప్రసాద్ మొదటి కథ 'ప్రేమస్వరాలు' ఆకాశవాణి విజయవాడ నుంచి 1978లో ప్రసారమైంది. వీరి కథ 'అశృ దీవెన' 1989 ఏప్రిల్ ఐంద్రావతి కథాసంకలనంలో చోటు చేసుకుంది.

**2.5.1.27. రామచంద్, జి.పి.**:

'రేపు కూడా అంటావా నాన్నా!' కథ అందించిన జి.పి. రామచంద్ చిత్రకారుడు, కార్టూనిస్ట్‌గా కూడా గుర్తింపు పొందారు. వీరి కథ 'మహర్షి వాల్మీకి' పత్రిక జూన్ 2000 సంచికలో ప్రచురితమైంది.

**2.5.1.28. రామచంద్రరావు, రంగనాథ**:

వీరు ఆదోనిలో 26.04.1953లో జన్మించారు. సూర్యనేత్ర, స్వరూప, స్వప్నమిత్ర, రాంబో కలం పేర్లతో రచనలు చేసే రంగనాథ రామచంద్రరావు మొదటి కథ 'సందు చివరి ఇల్లు' ప్రగతి వారపత్రికలో 1974లో ప్రచురితమైంది. వీరి 'దింపుడు కళ్లెం' కథ ఏప్రిల్ 2000 విపుల మాసపత్రికలో వచ్చింది.

**2.5.1.29. విజేంద్రనాథ్ ప్రసాద్**:

ఆదోనిలో 10.08.1960లో వీరు జన్మించారు. ఉత్తరాల రచయితగా గుర్తింపు పొందిన విజేంద్రనాథ్ ప్రసాద్ మొదటి కథ 'అనుకున్నదొకటి – జరిగిందొకటి' 1978న అచ్చయింది. వీరి 'డామిట్ కథ అడ్డం తిరిగింది' కథ ప్రశంసలందుకున్నది.

**2.5.1.30. విద్వాన్ రమణశాస్త్రి, వెంకట**:

వీరు ఇరువురు జంట కథకులు. ఉపాధ్యాయులుగా పనిచేశారు. వీరు పద్య సాహిత్యంలో కృషి చేశారు. ఇద్దరూ కలిసి 1954లో కథావళి అనే పుస్తకాన్ని ప్రచురించారు. వీరి కథ 'పరాజిత' పలువురి ప్రశంసలందుకుంది.

**2.5.1.31. వియోగి**:

వీరు 28.07.1952లో జన్మించారు. వియోగి అనే కలం పేరుతో రచనలు చేసే కోపల్లె విజయప్రసాద్. మొదటి కథ 'యాక్సిడెంట్' ఆదివారం ఆంధ్రపత్రికలో 1971లో ప్రచురింపబడింది. 'విలువలు' అనే కథాసంపుటి, ప్రియ ఓ ప్రియ, విరహవీణలు అనే నవలలు ప్రచురించారు. నూరుకి పైగా కథలు వివిధ పత్రికల్లో ప్రచురితమైనాయి. వీరి 'విలువలు' కథాసంకలనంలో – ఒక కూతురు ఉంటే, వరద, విజేత, సమీర, వినరా, స్వయంకృతం, కరివేపాకు, శృతి మించిన రాగం, ఓటమిలో గెలుపు, విలయం, స్పందన, విలువ, కవి కేక, విముక్తి, సమిధ, వాచాలుడు, ప్రవృత్తి, ఒంటి కాకి, సొంత లాభం, బాధ్యత బేరగాడు, విచికిత్స, తప్పులెన్నువారు, నేరమూ–శిక్ష, సాయం, జీవిత మకరందం, అరవింద, యాక్సిడెంట్, సద్యోగం, పోలికలు, దోపిడి, వలపు వేట, చిరుదీపం, దూరపు కొండలు, వసంతం ఎప్పుడు, అంతర తరంగాలు, సంతకం, మేడిపండు వంటి కతలున్నాయి.

వీరి 'బాసుగారి కుక్క' (ఫిబ్రవరి 2008) కథాసంకలనంలో – ఏజెంట్ సుబ్బారావు, సంతకం చేసి చూడు, సెలక్షన్, తలలో తేలు, సుబ్బారావు కారు, స్కీములో చేరి చూడు, తథాస్తు దేవతలు, అందం, తికమక, విజయానికి దారి, సన్మానం, విచిత్ర విలాపం, సంజాయిషీ, సెల్

బాబోయ్ హెల్, సదభిప్రాయం కథలున్నాయి. 'వరద' కథ 1999 నవంబర్ రచన మాసపత్రికలో వచ్చింది.

**2.5.1.32. వెంకటకృష్ణ, జి.**:

బూడిదగడ్డపల్లిలో 10.02.1965లో వీరు జన్మించారు. 'పామును మింగిన కప్ప' మొదటి కథ ఆంధ్రప్రభ వారపత్రిక 1994 నవంబర్‌లో ప్రచురితమైంది. వీరు 'లోగొంతుక' అనే కవితా సంపుటి వెలువరించారు. 'గరుడస్తంభం' (సెప్టెంబర్ 2005, స్ఫూర్తి ప్రచురణలు, కర్నూలు) కథాసంకలనంలో – సంచారి (జనవరి 2002, పత్రిక మాసపత్రిక), గరుడస్తంభం (02.05.2004, ఆదివారం ఆంధ్రజ్యోతి), రాజకీయ దేవుడు (ఏప్రిల్ 2004, అరుణతార), హృదయస్పర్శ (జూలై 2001, కథాసమయం), సొంటేర్లు (01.02.2004, ఆదివారం ఆంధ్రప్రభ) ఉట్లుమాను (అక్టోబర్ 2002, రచన మాసపత్రిక), నిద్ర రాని తల్లి (30.01.2005, ఆదివారం వార్త), ఈ ఆకలికి అంతం లేదు (12.08.2001, ఆదివారం ఆంధ్రభూమి), పశువుల సంత (జూన్ 2003, అరుణతార), పడగ నీడ (ఫిబ్రవరి 2002, అరుణతార), పడి లేచే కెరటం (ఏప్రిల్ – జూన్ 2004, సాహిత్య ప్రస్థానం), కన్నీటి స్పర్శ (మార్చి 2005, రచన మాసపత్రిక), రెండు ఆత్మల వ్యథ (ఫిబ్రవరి 2005, అరుణతార), పునరుత్థానం (డిసెంబర్ 2003, హంద్రీ కథలు), ఒక వేకువలోకి (17.06.2001, ఆదివారం ఆంధ్రభూమి), ఆదిలక్ష్మి కేరాఫ్ ఆర్.ఎస్. రోడ్ (20.05.2007, ఆదివారం ఆంధ్రజ్యోతి), చావు నీళ్ళు (04.06.2006, ఆదివారం ఆంధ్రజ్యోతి), అడుగుజాడలు (24.04.2008, ఆదివారం వార్త), వేపకాయంత నిజం (02.03.2008, ఆదివారం ఆంధ్రజ్యోతి), గాలింపు ఖర్చులు (17.05.2006. నవ్య వీక్లీ), కథ మళ్ళీ మొదలైంది (13.07.2007, నవ్య వీక్లీ), మూడు దృశ్యాలు (డిసెంబర్ 2006, ప్రజాసాహితి), దృశ్యాదృశ్యం (డిసెంబర్ 2005, తెలుగు పలుకు తానా విశేష సంచిక), వేకువ ప్రశ్న (2009, నవ్య దీపావళి సంచిక) కథలున్నాయి.

**2.5.1.33. వెంకటేశ్వర్లు, గుంపుల**:

పగిడ్యాల మండలంలోని బీరవోలులో 01.06.1963లో జన్మించిన గుంపుల వెంకటేశ్వర్లు మొదటి కథ 'ప్రతీకార జ్వాలలు' సురక్ష పత్రికలో ఏప్రిల్ 1990న అచ్చయింది. 'బ్యాగరోళ్లు' కథ వీరికి పేరు తెచ్చింది.

**2.5.1.34. వెంకటేష్, టి**:

కర్నూలులో 12.06.1972లో జన్మించారు. మొదటి కథ 'మూడు రాత్రులు' ఆంధ్రభూమి వీక్లీలో 25 జూలై 1993న ప్రచురించబడిన టి. వెంకటేష్ 'ఒక తడి అనే సందర్భాలు' అనే కవిత సంపుటి వెలువరించారు. వీరి కథ 'ఏంటికేడ్సాల' డిసెంబరు 2003 హంద్రీ కథల సంకలనంలో చోటు చేసుకుంది.

**2.5.1.35. వేణుగోపాలరావు, నారపరాజు**:

ఆత్మకూరు మండలం వడ్లరామాపురంలో 16.11.1942లో జన్మించి నారపరాజు వేణుగోపాలరావు మొదటి కథ 'పరిమళ' 1978 నాటి తుంగభద్ర తరంగాలు సంకలనంలో అచ్చయింది. వీరి కథ 'కుందూతీరం' 2001 ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైంది.

**2.5.1.36. వేణుగోపాల్, కాశీభట్ల**:

వీరు 1954లో జన్మించారు. 'ఒక వికృతిలోంచి' మొదటి కథ 5 జనవరి, 1998లో ప్రచురితం కావడం ద్వారా కథా సాహిత్యంలోకి అడుగుపెట్టిన కాశీభట్ల వేణుగోపాల్, నేనూ చీకటి, తపన, దిగంతం, మంచుపువ్వు, తెరవని తలుపులు అనే నవలలు, అనాదీ–అనంతం అనే దీర్ఘ కవిత, 'ఘోష' కథాసంకలనం వెలువరించారు. వీరి 'బొమ్మ జెముళ్లు' కథ డిసెంబరు 2000 రచన మాసపత్రికలో ప్రచురితమైంది.

ఒక పాట మరణం (14 నవంబర్ 2004, ఆదివారం వార్త అనుబంధం), ఘోష (14 సెప్టెంబర్ 2003, ఆదివారం వార్త అనుబంధం), బృంద (18 సెప్టెంబర్ 2005, ఆదివారం వార్త), అరణ్య జ్వాల (6 ఆగస్టు 2006, ఆదివారం వార్త), దిగంతగానం (28 మార్చి 2000, ఇండియా టుడే), మసి తుడిసిన మానవత్వం (4 జూలై 2000, ఇండియా టుడే), విడుదల – శిక్ష (ఏప్రిల్ 2001, రచన మాసపత్రిక) కథలు పాఠకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) స్వాతి నవలల పోటీలో లక్ష రూపాయల బహుమతిని వీరి 'తపన' నవల అందుకుంది. తెలుగులో చైతన్య స్రవంతి శైలిలో వచ్చిన బహుకొద్ది నవలల్లో తపన ఒకటి.

వీరి మొదటి నవల 'నేనూ–చీకటి'. వేణుగోపాల కథా వస్తువు, పాత్ర చిత్రణ, కథనాశైలి, భాషా ప్రయోగం ప్రత్యేకమైనది. 'రెండు దశాబ్దాల క్రితం హిమజ్వాల రాసిన వడ్డెర చండీదాసు తర్వాత వచన రచనలో భాషను తనకిష్టమైన రీతిలో మైనంలా మలచుకోవడం మళ్లీ ఈ రచయితలో కనిపిస్తుంది. చాలాకాలంగా స్తబ్దంగా ఉన్న తెలుగు నవలాకాసారంలో ఉన్నట్లుండి

విరుచుకుపడుతున్న ఉత్తుంగ తరంగాలు ఇతని నవలలు' అని తపన నవలకు రాసిన ముందుమాటలో అమెరికన్ తెలుగు అసోషియేషన్ (ఆటా) సంస్థకు చెందిన జంపాల చౌదరి అభిప్రాయపడ్డారు.

వేణుగోపాల్ ఊహల్ని పరిచయం చేయడానికి అలవాటులో ఉన్న మాటలు చాలవు. ఎందుకంటే ఆయన కల్పన పఠితల మనసుల్లో కల్గించగల అనుభవమే వేరుగా ఉంటుంది. కాసేపు సుడిగుండంలో మునిగి గిలగిలా కొట్టుకోవడం, కాసేపు శూన్యంలో తలకిందులుగా గిరికీలు కొట్టడం, కాసేపు మృదువుగా పూలని చెంపకు తాకించుకోవడం, కాసేపు చికిలీ చేసిన చంద్రహాసాన్ని వర లేకుండా నడుముకి చుట్టి శయనించడం, నిజమే అంత సుఖమేమీ కాదు. నాకు తెలుసు. ఆశ, అశాంతి, అలజడి, బీభత్సం వీటిని పులుముకొని, అంతరాంతళంలోని అదివాస్తవికతా దృశ్యాలలో ఆవిష్కారమయ్యే అక్షరాలు వేణుగోపాల్‌వి. రచనా శైలి శక్తివంతమైంది. అన్ని పొరలూ చీల్చుకొని, మాయ నించి విడివడిన బిడ్డలాగా పచ్చిగా వెచ్చగా మనిషి మనసు బయటపడడం వేణుగోపాల్ రచనల్లోని ముఖ్య లక్షణం'[4]

## 2.5.1.37. శర్మ, జె.ఎస్.ఆర్.కె.:

తుర్లపాడులో 25.08.1944లో వీరు జన్మించారు. వీరి మొదటి కథ 'నరసర్పం' నంద్యాల నుండి వెలువడిన 'మంజుల' మాసపత్రికలో 1983 నవంబరులో ప్రచురితమైంది. 'సత్యం, శివం, సుందరం' కథ కర్నూలు కథలో చోటు చేసుకుంది.

## 2.5.1.38. శ్రీ మహావిష్ణు, సముద్రపు:

దాదాపు నలభై సంవత్సరాలకు పైగా కర్నూలులోనే నివాసం ఉన్న సముద్రపు శ్రీ మహావిష్ణు 1946–47 మధ్య కాలంలో కథలు రాశారు. నిజానికి వీరి స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లాలోని ధర్మాజి గూడెం. వీరి జననం 15.06.1923. వీరు కర్నూలులోనే స్థిరపడ్డారు. వీరి తల్లిదండ్రులు రంగమ్మ, నరసింహదాసు. హృదయవీణ, వెలుగురేఖలు, కాంతి కిరణాలు అనే కవిత సంపుటాలు, నవశకానికి నాంది అనే దీర్ఘ గేయం, రామకథ, బాలకాండ కథాగానము వీరి రచనలుగా చెప్పుకోవచ్చు. వీరి కథ 'పరిష్కారం' గుర్తింపు పొందింది. భరతమాత, బంగ్లాదేశ్, తెలుగు కవిత్వం, బాధ, సౌహార్దం, ఇంద్రధనస్సు, వెన్నెల, స్వాతంత్ర్య జ్యోతి, మంగళం, వర్షం, అదేరోజు, వలపు, విరహం, విషాదం, ఆంధ్రకేసరి, నెహ్రూ, అంబేద్కర్, విప్లవం, స్వప్నకథ వంటి రచనలు చేశారు. వీరు 30.10.2004లో స్వర్గస్తులయ్యారు.

**2.5.1.39. శ్రీనివాసమూర్తి**:

ప్యాపిలిలో 1964 జూలై 6న వీరు జన్మించారు. శ్రీనివాసమూర్తి రాసిన మొదటి కథ 'సేద్యం' 1991 సృజన పత్రికలో ప్రచురితమైంది. 'మెడ మీద వేలాడే కత్తి' కథ 26 అక్టోబర్, 1997 ఆదివారం ఆంధ్రజ్యోతిలో ముద్రితమైంది.

**2.5.1.40. శ్రీరాగి**:

వీరి జననం 02.03.1927. రాగశ్రీ, శ్రీరాగి అనే కలం పేర్లతో రచనలు చేస్తున్న కోపల్లి పూర్ణచందర్ సదాశివ సుబ్రహ్మణ్యేశ్వర రావుగారి మొదటి కథ 'గుమాస్తా'. ఇది 13 జూన్ 1951 ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రచురితమైంది. బదిలీ, అధికారం – అధ్వత్వం అనే నవలలు, బ్రతుకు వరం అనే కవితాసంపుటి, విభిన్న స్వరాలు అనే కథల సంపుటి, శ్రీరామశతకం వీరు రచించారు. ఓ హెన్రీ కథలను కూడా తెలుగులోకి అనువదించారు. 'అమ్మ' కథ వీరికి పేరు తెచ్చింది. ఈ కథ 1 సెప్టెంబర్, 1995న ఆకాశవాణి, కర్నూలు నుంచి ప్రసారమైంది.

**2.5.1.41. సరస్వతి, యామినీ**:

గోస్పాడు మండలంలోని జిల్లెళ్ళ గ్రామంలో 03.08.1941లో జన్మించిన దొర్నిపాటి వెంకటసుబ్బారావుగారు 'యామినీ సరస్వతి' అనే కలం పేరుతో సుపరిచితులు. వీరి మొదటి కథ 'ఆ క్షణం' ఆంధ్రప్రభ వారపత్రికలో జన్ 1963న ప్రచురితమైంది. నూరుకి పైగా కథలు, 50 నవలలు వీరు రచించారు. 'మాతృవందనం' కథ 1984 జూన్ 1న ఆంధ్రజ్యోతి వారపత్రికలో ప్రచురితమైంది

**2.5.1.42. సాయిబాబా, గన్నమరాజు**:

ఏటి అవతలి తాండ్రపాడులో 01.10.1946లో జన్మించిన గన్నమరాజు సాయిబాబా మొదటి కథ 'కాలానికి లేవు సంకెళ్లు'. ఇది వైకుంఠ వాకిలి కథాసంకలనంలో అక్టోబర్ 1972లో అచ్చయ్యింది. 'నీ చూపే చుక్కానిగా' అనే కథాసంపుటి ప్రచురించారు. మేలుకోలుపు, జీవిత మార్గం, అహింసా పరమూ ధర్మః, ఒక్క క్షణం వీరి ఇతర రచనలు. వీరి 'శాంతి కుసుమాలు' కథ పలువురి మన్ననలు పొందింది.

**2.5.1.43. సుందర్రాజు, నాగప్పగారి**:

వీరి జననం 30.05.1968. తన మొదటి కథ 'అక్క చచ్చిపోయింది' ద్వారా వెలుగులోకి వచ్చిన నాగప్పగారి సుందర్రాజు 'మాదిగోడు' కథల సంపుటిని, 'ఛండాల చాటింపు' కవితాసంపుటిని, 'మా వూరి మైసమ్మ' రచనను ప్రచురించారు. "సుందర్రాజు వంటి

నిజాయితీపరుడు నిష్కళంకుడి మీద జీవితమూ, దాని నగ్న విశృంఖల స్వరూపం తప్ప, అది నేర్పని పాఠాలూ, చూపు తప్ప మరే సంకర భావజాలాల ప్రభావం లేనందువల్లే వీరి కథలో గాఢత సాధ్యమైంది. ఆధునిక భావజాల ప్రభావం, దళారి స్వభావం ఏమాత్రం సోకని రచన వీరి కథలు. ఈ కథలకు ప్రఖ్యాత ఆఫ్రికన్ రచయిత గూగి కథలు మాత్రమే సరితూగగలవు. అందుకే వీరి కథలకు అంతటి జిగి, బిగి, బలమూ చేకూరాయి. ఆధునిక భావజాలాల నీడ పడని చోట పుట్టడం వల్లే సుందర్రాజుకు అది సాధ్యమైంది”[5]. నడిమింటి బోడెక్క బసివిరాలయ్యేద' కథ వీరికి గుర్తింపునిచ్చింది.

**2.5.1.44. సుదర్శనరావు, చవాన్**:

కర్నూలు వాసి అయిన చవాన్ సుదర్శనరావు 1952–53 మధ్య కథారచనలోకి ప్రవేశించారు. వీరి జననం 31.10.1932. టిప్పుసుల్తాన్ అనే చారిత్రక నవల, ధన్యజీవులు, అజ్ఞాత ప్రేమ అనే నవలలు, సామెతల స్రవంతి అనే మరో పుస్తకం రచించారు. వీరి కథ 'శ్రీమతి గారి సారథ్యం' గుర్తింపును పొందింది.

**2.5.1.45. సురేశ్‌బాబు, టి.**:

వెల్దుర్తి మండలంలోని గోవర్ధనగిరిలో 15.06.1975లో వీరు జన్మించారు. మొదటి కథ 'నిర్ణయం' ఆంధ్రభూమి మాసపత్రికలో డిసెంబర్ 1995 ప్రచురించబడిన టి. సురేశ్‌బాబు హంపీ విరూపాక్ష శతకం, శ్రీగిరి మల్లికార్జున శతకాలు రాశారు. వీరి 'మంచుతెరలు' కథ జూన్ 2002 ఆంధ్రభూమి సచిత్ర మాసపత్రికలో ప్రచురితమైంది

**2.5.1.46. స్వరూప్ సిన్హా, బి.వి.**:

కర్నూలులో 19.09.1959లో వీరు జన్మించారు. మొదటి కథ 'కొత్త వెలుగు' ద్వారా పరిచయమైన బి.వి. స్వరూప్ సిన్హా 'కాటుక కంటి నీరు' కథా సంపుటి తీసుకొచ్చారు. వీరి కొత్త వెలుగు కథ 16 డిసెంబర్ 1983లో ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రచురితమైంది. వీరి కథ 'ముఖేముఖే సరస్వతే!' 5 నవంబరు 2003, ప్రియదత్త వారపత్రికలో వచ్చింది.

**2.5.1.47. హెచ్చార్కె**:

కర్నూలు జిల్లాలోని 'గని'లో 01.06.1951లో జన్మించిన 'హెచ్చార్కె' అనే కలం పేరుతో సుప్రసిద్ధుడైన హనుమంతరెడ్డి మొదటి కథ 'బచ్చా బ్యారక్' 1978 ఆంధ్రజ్యోతి వారపత్రికలో ప్రచురితమయ్యింది. వీరు ఆరు కవితాసంపుటాలు వెలువరించారు. వీరి 'దెయ్యం' కథ' (27

మార్చి 2001, ఇండియా టుడే)లో, 'చేతికి రాని కొడుకు' (ఆదివారం ఆంధ్రజ్యోతి)లో ప్రచురితమైనాయి.

### 2.5.2. కర్నూలు జిల్లా కథా రచయిత్రులు:

కర్నూలు జిల్లాకు చెందిన కథారచయిత్రుల పరిచయం – రచనలు.

### 2.5.2.1. కమలామణి, చెరుకూరి.

జన్మస్థలం కడప జిల్లా అయినా నందికొట్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసిన చెరుకూరి కమలామణి పారిజాతం, జీవితం, అపరిష్కృతం అనే నవలలు రచించారు. వీరి కథ 'సమ్మె' 1978 తుంగభద్ర తరంగాలు కథాసంకలనంలో చోటు చేసుకుంది. వీరి మొదటి కథ 'వైకుంఠ వాకిలి' 1972లో ప్రచురితమైంది

### 2.5.2.2. కోమలాదేవి:

ఆదోనిలో 28.03.1935న జన్మించిన కోమలాదేవి 1962 నుండి రచనా వ్యాసంగం చేస్తున్నారు. వీరు 80 పైగా కథలు, 22 నవలలు రచించారు. మొదటి నవల 'బంగారు పంజరం' 1962లో ఆంధ్రపత్రిక నవలల పోటీలో ప్రథమ బహుమతి గెలుపొందింది. వీరి కథ 'జవాబులేని ప్రశ్న' 1973 తెలుగు భాష పత్రిక అక్టోబరు సంచికలో ప్రచురితమైంది.

### 2.5.2.3. చంద్రకళ:

వీరి జననం 05.06.1969. చంద్రకళ 2003న ఆదివారం ఆంధ్రభూమిలో 'ఓ ప్రయాణం' కథ ద్వారా వెలుగులోకి వచ్చారు. 'బతుకు గంప' వీరి రెండవ కథ.

### 2.5.2.4. జయ, ఎస్.:

జూపాడు బంగ్లా మండలంలోని 'మండ్లెం'లో 16.12.1955లో జన్మించిన ఎస్. జయ మొదటి కథ 'ఖరీదు'. నూతన జూన్ 1978న ప్రచురింపబడింది. మట్టిపువ్వు కవితాసంపుట, 'దేశమంటే మార్కెట్ కాదోయ్' అనే విమర్శావ్యాసం, 'రెక్కలున్న పిల్ల', కథల సంపుటి వెలువరించారు. వీరి 'మేనత్త పోలిక' కథ 22 ఫిబ్రవరి 1998 సుప్రభాతం వారపత్రికలో ప్రచురితమైంది.

### 2.5.2.5. డాక్టర్ శ్రీదేవి, కొండూరి:

వీరి జననం 10.03.1947. మొదటి కథ 'అంపశయ్య' ద్వారా వెలుగులోకి వచ్చిన శ్రీదేవి నవలలు కూడా రాశారు. వీరి అంపశయ్య కథ 1977 ఆంధ్రప్రభ వారపత్రికలో ప్రచురితమైంది. 'కనపడని సంకెళ్లు' కథ సెప్టెంబర్ 24 1989, ఆదివారం ఉదయంలో వచ్చింది.

**2.5.2.6. నాయకి, ఎ**:

కర్నూలు జిల్లా పాములపాడులో 01.04.1962లో జన్మించిన 'ఎ. నాయకి' అనే కలం పేరుతో రచనలు చేసే డి. నాగమ్మ మొదటి కథ జాడలేని మనిషి 1999 ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైంది. 'కులగీత' కవితా సంపుటి వెలువరించారు. 'మ్యార' అనే కథ కర్నూలు కథా సంకలనంలో చోటు చేసుకుంది.

**2.5.2.7. మీరాబాయి, కె**:

గుత్తిలో 02.09.1944లో వీరు జన్మించారు. మొదటి కథ 'పసిమనుషులు' ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో 15 మార్చి 1963 ప్రచురించబడిన కె. మీరాబాయి 'ఆశల మెట్లు' అనే కథాసంపుటిని వెలువరించారు. మనిషి–మమత, చెదిరిన స్వప్నం అనే నవలలు ప్రచురితమయ్యాయి. వీరి 'నిర్ణయం' కథ 1990 డిసెంబర్ వనిత మాసపత్రికలో వచ్చింది.

**2.5.2.8. రుక్మిణి, విరూరు**:

కర్నూలులో 13.02.1941లో వీరు జన్మించారు. 'అసలైన అందం' ఆంధ్రభూమి వీక్లీలో 2000లో అచ్చయిన కథ ద్వారా కథా సాహిత్యంలోకి ప్రవేశించిన విరూరు రుక్మిణీ కథ 'రాయితీ' 3 సెప్టెంబర్ 2004 ఆంధ్రభూమి వీక్లీలో ప్రచురించబడింది.

**2.5.2.9. రెహతాజ్ బేగం, టి**:

కర్నూలుకు చెందిన కథకురాలు. వీరు రాసిన 'జీవన స్రవంతి' కథ 21 మార్చి 2010 ఆదివారం ఆంధ్రభూమిలో ప్రచురితమైంది.

**2.5.2.10. వసంత ప్రకాష్**:

కర్నూలులో 19.02.1942లో జన్మించిన వసంత ప్రకాష్ మొదటి కథ 'శిక్షార్హులెవరు?' 1977లో ప్రచురితమైంది. 'ఫోను పిలిచింది' కథ 2004 కర్నూలు ఆకాశవాణి ద్వారా ప్రసారితమైంది.

**2.5.2.11. విజయలక్ష్మి, చక్కిలం**:

కర్నూలులో 30.10.1950లో జన్మించిన చక్కిలం విజయలక్ష్మి మొదటి కథ 'పూలవనం' 1973న ది ప్రచురింపబడింది. హేమంతగానం, చిన్నారి చెల్లి, మరుభూమిలో మల్లెతీగలు, బిందు, అన్వేషి శీర్షికలతో 14 నవలలు రచించారు. వీరి 'మోడల్' కథ 30 మార్చి 1984లో ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికలో ప్రచురితమైంది

**2.5.2.12. విశాల వియోగి:**

వీరి జననం 28.04.1956. విశాల వియోగి అనే కలం పేరుతో రచనలు చేసే కోపల్లె విశాలాక్షిదేవి మొదటి కథ 'డ్యూటీ' 15 మార్చి 1990, కలువబాల పత్రికలో ప్రచురితమైంది. వీరి 'రెండు నాల్కలు' కథాసంకలనంలో – విషవలయం (03.07.1991, ఆంధ్రప్రభ), శృతిలేని రాగం (01.1.1996, అమృతకిరణ్), రచైత (01.01.1995, అమృతకిరణ్), ఉనికి (10.04.1991, ఆంధ్రప్రభ), గూడు–గోడు (01.07.1995, అమృతకిరణ్), డ్యూటీ (15.03.1990, కలువబాల). ఆదర్శం (31.03.1990, కలువబాల), జరిమాన (01.10.1995, అమృతకిరణ్), భ్రమణం (16.01.1995, అమృతకిరణ్), పొగ (15.03.1991, కలువబాల), కర్ణపిశాచి (16.12.1994, అమృతకిరణ్), పబ్లిషర్లున్నారు జాగ్రత్త (జనవరి 2001, ఆంధ్రభూమి మంత్లీ), లవ్ ఎట్ ఫస్ట్ సైట్ (ఆగస్టు 2000, ఆకాశవాణి), అనంతం (1995, ఆకాశవాణి), సింధునాదం (1996, ఆకాశవాణి), వైద్య వివాదం (11.02.1990, ఆంధ్రప్రభ), ఆంతర్యం (1996, ఆకాశవాణి), జీవితం చేజారింది (1997, ఆకాశవాణి), స్వయంకృతం (1997, ఆకాశవాణి), క్యూ (ఆంధ్రభూమి).

**2.5.2.13. వెంకటరమణ, కోవెల్ల:**

వీరు 09.09.1960లో జన్మించారు. రచయిత్రి కోవెల్ల వెంకటరమణ మొదటి కథ 'రాజ' 5 సెప్టెంబర్ 2003న కర్నూలు ఆకాశవాణి నుంచి ప్రసారమైంది.

**2.5.2.14. శమంత, రేవనూరి:**

కర్నూలు జిల్లాలోని పాణ్యంలో 06.10.1928లో జన్మించిన రేవనూరి శమంత 'తొణికిన స్వప్నం – తొలగిన స్వర్గం' రత్న సంబళం అనే నవలలు, గీతమాల గేయ సంపుటిని తెచ్చారు. 'హుస్సేన్‌సాగర్' అనే కథాసంకలనం వేశారు. వీరి 'మా బావ' కథ 1 – 7 ఫిబ్రవరి 1995, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురితమైంది.

**2.5.2.15. సుభాషిణి, కె:**

కొలిమిగుండ్ల మండలంలోని ఇటిక్యాలలో వీరు 02.02.1968లో జన్మించారు. కె. సుభాషిణి మొదటి కథ 'కరువెవరకి' అక్టోబర్ 2003న అరుణతారలో ప్రచురితమైంది.

### 2.5.2.16. స్వరూపరాణి, చల్లపల్లి:

వీరి జననం 25.05.1970. 'భద్రం తల్లీ' మొదటి కథ ఆదివారం ఆంధ్రజ్యోతి జూలై, 1977న ప్రచురితమైన చల్లపల్లి స్వరూపరాణి, 'మంకెనపూవు' అనే కథాసంకలనం వెలువరించారు. వీరి 'మా చిన్నత్త' కథ 8 సెప్టెంబర్ 2002 ఆదివారం వార్తలో ప్రచురితమైంది.

ఇది ఇప్పటివరకు ఉన్న సమాచారం భవిష్యత్తులో కొత్త కథకులు రాయలసీమ నుండి వస్తారని ఆశిస్తూ తర్వాత అధ్యాయంలోకి వెళ్దాం.

---

[1] వెంకట సుబ్బయ్య, వల్లంపాటి. రాయలసీమలో ఆధునిక సాహిత్యం – సామాజిక సాంస్కృతిక విశ్లేషణ. పుట.20

[2] విశ్వనాథ రెడ్డి, కేతు. కడప జిల్లా సమాచార దర్శిని. పుట.25

[3] హరికిషన్, ఎం. కర్నూలు కథ. పుట.3

[4] జయప్రభ; తపన నవలకు 4 సెప్టెంబర్ 1999లో రాసిన ముందు మాటనుంచి.

[5] జగన్ రెడ్డి, ఎస్. సుందర్రాజు ఆత్మహత్య వ్యాసం పుట.12

# అధ్యాయం - 3

# రాయలసీమ కథాసాహిత్యం - వృత్తిజీవితచిత్రణ

## 3.0. పరిచయం

ఈ అధ్యాయంలో  కులవృత్తుల నేపథ్యాన్ని, ప్రాచీన సాహిత్యంలోను, ఆధునిక తెలుగులోని కల్పనా సాహిత్యంలోను గల కులవృత్తుల ప్రస్తావనను తెల్పాను. అలాగే రాయలసీమలోని కథకులు వృత్తిని నమ్ముకొని బతికేవారి జీవిత స్థితిగతులను వృత్తికథలలో చిత్రాంచారు.  ఆ వృత్తిజీవిత చిత్రణను తెలియజేయడం ఇందులో ముఖ్య ఉద్దేశం.

## 3.1. కులవృత్తుల చరిత్ర :

మానవునికి కనీస అవసరాలు  కూడు, గూడు, గుడ్డ.  ప్రాచీన కాలంలో ఒక్కొక్కరు ఒక్కొక్క వస్తువును ఉత్పత్తి చేసి వాటిని ఇచ్చి పుచ్చుకునే సంఘ జీవితం ఉండేది. ఇది క్రమంగా వారసత్వ విషయంగా మారి తర్వాత రానురాను వృత్తి కులాలు ఏర్పడ్డాయి. కులం ద్వారా వృత్తి పుట్టిందా? వృత్తి ద్వారా కులం పుట్టిందా అంటే వృత్తులను ఆధారంగా చేసుకుని చెప్పు, డప్పులు సృష్టించిన మాదిగ, కర్రా, కత్తిసాముతో గ్రామరక్షణ మాల, బట్ట శుభ్రతకు చాకళ్ళు, తల బరువును వదిలించే మంగళ్ళు అని వృత్తుల ద్వారా కులవిభజన జరిగింది. భారతదేశంలో మాత్రమే వృత్తి కులంగా మారింది అందుకే కులవృత్తులు ఏర్పడ్డాయి.

“కంటికి కాయగడ్డలుగా కనిపించిన ముడి పదార్థాలను ‘ఆహారంగా’ మార్చిన ఆదివాసీల అన్వేషణ భారతదేశ సంస్కృతికి తొలిమెట్టు. చర్మాన్ని తోలుగా మార్చి ఆ పరిశ్రమలో చెప్పు డప్పులను సృష్టించిన మాదిగ పరిశ్రమ ఈ దేశ చరిత్రకు రెండో మెట్టు. ప్లేటోకు సైతం కర్రా, కత్తి సాములు తెలియని రోజుల్లోనే సభ్య సమాజంగా రూపొంది గ్రామ రక్షణకు పూనుకున్న ‘మాలత్వం’, మూడో మెట్టు. మురికిలో జీవించే సన్యాసికి బట్ట శుభ్రత నేర్పిన చాకళ్ళు, తిన్న తిండి ఒంటబట్టకుండా చేసే

తల బరువును వదిలించే మంగళ్ళు ఈ చరిత్రకు నాలుగో మెట్టు. గొడ్డు మాంసం, గొర్రె మాంసం, బర్రెపాలు, ఆవుపాలు ఆహారంలో భాగంగా మార్చిన గొల్లకురుమలు ఐదో మెట్టు. మట్టి ముద్దను నాగరికతకు గుర్తుగా (కుండగా) మార్చిన కుమ్మరి. ఇనుమును కాల్చి కత్తిగా, సుత్తిగా మలచిన కమ్మరి, కర్రను నాగలిగా మలచిన వడ్రంగి ఈ దేశపు పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రాణం పోసినవాళ్ళు. వాళ్ళు ఆరో మెట్టు"[1] అని కంచె ఐలయ్య కులవృత్తుల గురించి అన్నారు.

కులం ఎప్పుడు పుట్టింది? ఎక్కడ పుట్టింది? ఎలా విస్తరించింది మొదలైన ప్రశ్నలన్నింటికి కొంతమంది చరిత్రకారులు, సామాజిక శాస్త్రజ్ఞులు వారి అభిప్రాయాలను చెప్పారు. అందరిలో ఏకాభిప్రాయం లేనప్పటికీ వారి అభిప్రాయాలు కింది విధంగా ఉన్నాయి.

'దైవదత్త సిద్ధాంతం' కుల వ్యవస్థను దేవుడే సృష్టించాడు. భగవద్గీతలో కృష్ణుడు తానే చతుర్వర్ణాలను సృష్టించినట్టు చెబుతుంది. 'వృత్తి సిద్ధాంతం' మనిషి సంఘంలో తాను చేస్తున్న వృత్తులను బట్టి కులాలు ఏర్పడ్డాయని చెబుతుంది. 'జాతి సిద్ధాంతం' భారత సంతతిలో సంపర్కం చెందిన నీగ్రోలాయిడ్, ఆస్ట్రలాయిడ్, మంగొలాయిడ్, నార్డిక్, మెడటేరియన్ జాతుల రూపురేఖలు రంగు ముఖ కవళికలు వంటి శరీర లక్షణాల వలన ఏర్పడిందని భావించారు. 'భౌగోళిక సిద్ధాంతం' ప్రజలు నివసించే ప్రాంతాలను బట్టి కులాలేర్పడ్డాయని కొండ ప్రాంతాల్లో కొండ జాతులు, నదీ తీరాల్లో జాలర్లు, అడవుల్లో గిరిజనులు, మైదానాల్లో వ్యవసాయదారులు ఇలా వృత్తులేర్పడ్డాయని చెబుతుంది. 'సంఘర్షణ సిద్ధాంతం' ప్రాచీన కాలంలో తెగలు, గణాలపై ఆర్యుల దండయాత్రల ఫలితంగా ఓడిన తెగలు బానిసలై తద్వారా సేవక కులాలు ఏర్పడ్డాయని ఈ సిద్ధాంతం చెబుతుంది. 'సంసార సిద్ధాంతం' ప్రాచీన కాలంలో సాంఘిక వ్యవస్థ దేవుని చుట్టూ కేంద్రీకృతమై ఉంది. దేవుని విగ్రహాలు తయారుచేయటం, ఊరేగింపులు, వాద్యాలు వాయించటం, మంత్రాలు చదవటం, రథాలు లాగటానికి నారమోకులు తయారుచేయటం, దేవునికి వస్త్రాలు నేయటం వంటి పనులు కుటుంబ వారసత్వంగా చేపట్టేవారు. ఫలితంగా వడ్రంగం, శిల్పవృత్తి, నేతపని, పూజారి పని, వాద్యాలు వాయించటం వంటి

వృత్తికులవ్యవస్థ ఏర్పడినట్లు ఈ సిద్ధాంతం ప్రకటిస్తుంది. పై సిద్ధాంతాల్లో పూర్తిగా కుల వ్యవస్థను నిరూపించలేకపోయినా ఎంతో కొంత నిజం ఉన్నట్టు కన్పిస్తుంది.

మన కులాల గురించి తెలుసుకోవాలంటే ముందు దస్యులనబడే ద్రావిడులు మన దేశ మూలవాసులు. వీరి కాలంలో ఆహార సేకరణ కోసం వ్యవసాయం చేసుకొని నదీ పరివాహ ప్రాంతాల్లో స్థిరనివాసం ఏర్పాటు చేసుకొని జీవనం సాగించారు. వీరు వ్యవసాయం ఆధారంగా జీవించారు. ఇక్కడ వర్ణ వ్యవస్థ లేదు. తరువాత వచ్చినటువంటి ఆర్యులు వీరి కాలంలో రూపుదిద్దుకున్న ఋగ్వేదంలో ఆర్య, అనార్య తెగలకు మధ్య జరిగిన సంఘర్షణ వల్ల కుల విభజన ఏర్పడిందని ముందు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య ఈ మూడు వర్ణాలు మాత్రం వుండేవి. తరువాత ఉద్దేశపూర్వకంగానే నాలుగవ వర్ణం చేరినట్లు చెబుతున్నారు. అంబేద్కర్ అభిప్రాయం ప్రకారం ఆర్యులు విదేశీయులు కాదని శూద్రులు, దాసులు, దస్యులు ఆర్యుల కంటే వేరు కాదు. వేదాల్లో ఆర్యజాతి ప్రస్తావన లేదన్నారు. శూద్రులు ఒకప్పటి క్షత్రియులే బానిసలు కాదు బ్రాహ్మణ వర్గంతో తీవ్రమైన ఘర్షణల ఫలితంగా నాలుగో వర్ణంగా నెట్టబడ్డారు.

“మొదట విభజన వృత్తుల ద్వారా అయింది. ఆ వృత్తులు వారసత్వానికి బిగిస్తే వృత్తి వర్ణం అయింది వర్ణానికి అంతర్వివాహ పద్ధతి నిర్ణయిస్తే వర్ణం కులం అయింది అని బొజ్జాతారకం చెప్పారు.”[2]

వ్యవసాయం, భూమి, చేతివృత్తులు పునాదిపై స్వయంపోషక గ్రామాలుగా పరిణామం చెందుతున్న కాలంలో ఆర్థిక వ్యవస్థ వస్తు మార్పిడి రూపంలో మాత్రమే వుండటం ఈ వ్యవస్థ విశేషం. భూమి ఎవరికి సొంతం కాదు. కానీ ఉత్పత్తి పునరుత్పత్తి క్రమం మొదలైంది. పశువుల పెంపకం వృత్తి, ఇనుమును కాల్చి నాగలి చేశాక అది వృత్తి కులానికి ఆస్తి, కుండలు, చెప్పులు, కంచాలు ఇలా ఉత్పత్తి చేసే విధానం వృత్తి అయితే ఉత్పత్తి అయిన వస్తువు ఆస్తి అయింది. ఇలా పని ద్వారా వృత్తుల ద్వారా కులాలు రావడం ఈ కులానికి ఈ వృత్తి ద్వారా మాత్రమే జీవనం సాగించాలి. ఈ వృత్తి ఈ కులస్థులకు దీన్ని మాత్రమే జీవనాధారంగా చేసుకొని జీవించాలి అనే శ్రమ విభజన ఏర్పడిందని చెప్పవచ్చు.

తరువాత బౌద్ధమతంలో అసమానత్వాన్ని చూపుతున్న కాలంలో అందరూ సమానమని బుద్ధుడు వేయించిన శాసనాల్లో కూడా వృత్తుల ప్రస్తావన కన్పిస్తుంది. కానీ, కుల ప్రస్తావన వుండదు. కాబట్టి బుద్ధుడు కులాలకు సంబంధం లేకుండా అందరూ సమానంగా వుండటాన్ని గమనించవచ్చు. బౌద్ధ వ్యవస్థకు ప్రతిఘాతంగా వచ్చిన బ్రాహ్మణ ధర్మవాలంబులు, యజ్ఞవల్క్య స్మృతి, పరాశర స్మృతి, నారద స్మృతులతో వర్ణవ్యవస్థ కులవ్యవస్థను పటిష్ట పరిచి గుప్తులయుగంలో వర్ణవ్యవస్థ కులాలు బాగా వెలుగులోకి వచ్చాయి.

కొన్ని సంవత్సరాలు చరిత్రలో శూద్రులుగా వున్నటువంటి రెడ్డి, కాపు వంటివి వ్యవసాయ, వ్యాపారాది సామాజిక చైతన్యం సాధించి అగ్ర కులస్థాయిని అందుకున్నాయి. కానీ వృత్తులను మాత్రమే నమ్ముకుని జీవిస్తున్న కులాలు వెనక్కి నెట్టబడ్డాయి. నెట్టబడుతూనే వున్నాయి.

## 3. 2. తెలుగు సాహిత్యంలో వృత్తుల ప్రస్తావన:

### 3. 2.1. ప్రాచీన సాహిత్యంలో కుల వృత్తుల ప్రస్తావన:

సాహిత్యంలో రచయితలు సాధారణంగా ఆయా సమాజాల ఆధిపత్యాలు వర్గాల పునాదిపైనే కొంతవరకు రచనలు చేయడం గమనించవచ్చు. ముఖ్యంగా ప్రాచీనసాహిత్యంలో బ్రాహ్మణ భావజాలం రాజాశ్రయాలు పొందిన కవులు రచనలు చేశారు. కింది వర్గాల వారిపై, శ్రమ విభజనపై ఆధారపడి పనిచేస్తున్న వారిపై ప్రాధాన్యం లేకపోవటం మన ప్రాచీనసాహిత్యంలో బలంగా కనిపిస్తుంది.

ప్రాచీనసాహిత్యంలో నన్నయ, తిక్కన, ఎర్రన లాంటి కవులు రాజాశ్రయాల్లో వుండి రచన చేశారు. రాజరాజు కోరిక మేరకు మహాభారత రచన ప్రారంభించిన నన్నయ పెరిక కులాన్ని ప్రస్తావించాడు. ఈ పెరికలు రెండు గోనసంచుల్లో సరుకులు నింపి గాడిదకు రెండు వైపులా కట్టి మోయించేవారు. తరువాత నన్నెచోడుడు తన కుమారసంభవంలో పెరిక ఎడ్లపై ఉప్పును మోయించారని దక్షాధ్వర విధ్వంసంలో పేర్కొన్నారు. అలాగే పాల్కురికి సోమనాథుడు కాలానికి పెరిక కులవాచకంగా మారి పెరిక సెట్లుగా మారిందని బసవపురాణంలో బల్లేశు మల్లయ్య కథ ద్వారా

గమనించవచ్చు. తిక్కన మహాభారత రచనలో పెరిక కుల ప్రస్తావన చేశాడు. పాలవేకరి కదిరీపతి తన శుకసప్తశతిలో కూడా పెరికకులం ప్రస్తావన చేశాడు.

పాల్కురికి సోమన బసవపురాణంలో మడివాలు మాచయ్య పాత్ర ద్వారా రజక ప్రస్తావన చేశాడు. పాలవేకరికదిరీపతి కూడా తెల్లవారకముందే చద్దన్నం తిని బట్టలు మూట కట్టుకుని చాకిరేవు కెళ్ళేవారని కన్పిస్తుంది. పోతన భాగవతంలో "ఆ సమయంబున నగర ద్వారంబు నందు వచ్చు రాగదరుండగు నొక రజకులగాంచి హరి యిట్లనియె"[3] అని పోతన ప్రయోగం ఉంది. శ్రీనాథుడు పల్నాటి వీర చరిత్రలో బాలచంద్రుని ప్రాణ స్నేహితులైన మంగలి బిడ్డ మాధవుడికి, కుమ్మరి బాలుడికి, చాకలి బిడ్డకి, కంసాలి బిడ్డకి, కమ్మరి బిడ్డకి, వెలమ బాలుడికి, నాయుడు కొడుక్కి, బ్రాహ్మణ బాలుడికి ఐతమ్మ బొంగరాలు చేసిచ్చిందని వృత్తి కులాలను గురించి ప్రస్తావన చేశాడు. పరమయోగి విలాసంలో మేదరవారు వెదురు చాపలు, బుట్టలు, తడికెలు మొదనలైనవి చేసేవారని ప్రస్తావన చేశాడు.

ప్రాచీన కాలంలో వృత్తిదారులు తమ వృత్తిని ఆధారంగా చేసుకొని జీవించారు. అలాగే ఆనాటి కాలంలో వృత్తిదారులపైనే తమచుట్టూ వున్నవాళ్ళు ఆధారపడి జీవించారు. కవులు కూడా వాటి చుట్టూనే భూస్వామ్య దృక్పథంతో కులాల స్థిరత్వం గురించి చెప్పారు. కానీ ఆంగ్లేయులు వచ్చిన తర్వాత క్రమంగా గ్రామీణ వ్యవస్థ చిందర వందరై ప్రపంచీకరణ అనే కొత్త పదంతో మమేకమైంది.

### 3. 2. 2. కల్పనాసాహిత్యంలో వృత్తులు:

కల్పనా సాహిత్యంలో రచయితలు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సంఘటనల ఆధారంగా వస్తువు తీసుకొని రచనలు చేయడం గమనించవచ్చు. ఇందులో వృత్తులకు సంబంధించిన రచనలు కూడా చేశారు. కథా రచయితలు వృత్తికి సంబంధించిన ఎన్నో రచనలు చేశారు. మొదట వృత్తులకు సంబంధించిన రచనలు వచ్చినప్పటికీ తరువాత తరువాత వృత్తులన్నీ ప్రపంచీకరణ వచ్చినప్పటి నుండి వృత్తులకు ప్రాధాన్యం లేకపోవటం అధునాతన పరికరాల ద్వారా కులవృత్తులు నమ్ముకుని జీవిస్తున్న వారి కడుపుకొట్టడం, ఇంకా వృత్తిఆధారంగా జీవనం చేస్తున్నవారు ఈ ప్రపంచీకరణ బారిన పడి

ప్రజలందర్నీ ముఖ్యంగా వృత్తులపై ఆధారపడి పనిచేసే వాళ్ళ జీవితాలపై మన్నుకొట్టే ప్రయత్నంలా దాపురించింది. దీంతో వృత్తులు ధ్వంసమయ్యాయి, కులాలు స్థిరపడ్డాయి.

కథల్లో వృత్తులకు సంబంధించిన రచనలు 192ము నుండి వచ్చాయి. 1921వ సంవత్సరంలో చింతా దీక్షితులు రచించిన 'సుగాలి కుటుంబం'లో గిరిజనులు వ్యవసాయం నమ్ముకుని జీవించడం చిత్రించారు. 1927వ సంవత్సరంలో చింతా దీక్షితులు రాసిన 'దాసరిపాట' తెలగ దాసరి కుల వృత్తికారుల నేపథ్యంగా వచ్చిన తొలి కథ. 'దాసరిపాట'ను రచించిన చింతా దీక్షితులు గారినే తొలి 'వృత్తికథకుని'గా చెప్పుకుంటున్నాం.

ఈ కథలో తెలుగు వీరుల గాథలను పూర్వ వైభవాన్ని పాటలు పాడి పాటల రూపంలో గుర్తుకు తెస్తారు. కథకుడి భార్య గమిసి, అతడు తంబ్రాను వాయిస్తూ తాండ్ర పాపారాయుడు కథ చెబుతుండగా తన కొడుక్కి తీవ్ర జ్వరం వచ్చి చనిపోతాడు. ఆ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నందుకు కొడుకు ప్రాణాలు లెక్క చేయకుండా కథాగానం పూర్తి చేస్తాడు. ఆ కథ పూర్తి చేయకపోతే అతనికి కడుపు నిండని పరిస్థితి. తనకు తెలియకుండానే కొడుకు మరణించినట్టు ప్రపంచీకరణలో వృత్తులు కూడా చాప కింద నీరు వచ్చినట్టు తెలియకుండానే నాశనమౌతాయి అనే విషయం కూడా గమనించవచ్చు.

రాయలసీమ పలుకుబడిని, నెల్లూరు మాండలికాన్ని విరివిగా వాడుతూ రచనలు చేసిన కరుణ కుమార 1938లో రచించిన 'టార్చిలైటు' కథలో వృత్తి కులాల వారిని కేంద్రంగా చేసుకుని రచన చేసినప్పటికీ ఈ కథలో అణగారిన కులాలు వారి మధ్య ఘర్షణలు నీచ కులాలు ఈ కులం వారు తక్కువ ఈ కులం వారు ఎక్కువ అనే అసమానతలు సమాజంలో ఎలా వున్నాయో ఈ కథ ద్వారా తెలియజేశారు.

ఆ తరువాత రచనలను వృత్తి కులాల కేంద్రంగా రచిస్తూనే ప్రపంచీకరణ నేపథ్యంలో వృత్తులకు ప్రాధాన్యం లేకపోవడం అధునాతన పరికరాలు సృష్టించడం ద్వారా వృత్తులను నమ్ముకుని జీవిస్తున్న వారు ప్రపంచీకరణ అనే మహమ్మారి వృత్తిదారుల కడుపులో చిచ్చురేపి వాళ్ళ కడుపు కొట్టడం వాళ్ళకు తెలియకుండానే వృత్తులు అంతరించి పోవడం గమనించవచ్చు. ఆ వృత్తిని వదిలి కొత్త వృత్తిలోకి

వెళ్ళాలంటే అప్పటి వరకు తమ తాత ముత్తాతల నుండి వస్తున్న వారసత్వ సంపదగా పొలాలు, ఆస్తులు లేనప్పటికీ వృత్తినే తమ ఆస్తిగా భావించి జీవనం సాగిస్తున్నవారు ప్రపంచీకరణ వల్ల చిన్నాభిన్నం కావటం వంటి విషయాలను గ్రహించిన కథకులు తమ కథలను ప్రపంచీకరణ నేపథ్యంలో కనుమరగవుతున్న వృత్తి కులాలను గురించి కూడా రచనలు చేశారు.

కొన్ని సంవత్సరాలు తర్వాత వృత్తి కులాలు ఎలాంటివో వాటిని ఈ కథల ద్వారా తెలుసుకునే అవసరం కలుగుతుందనే భావన రాక మానదు. మంగలి వృత్తికి సంబంధించి బలమైన కథలు రాసిన ఆచార్య కొలకలూరి ఇనాక్, ప్రొఫెసర్ తుమ్మల రామకృష్ణ, రాప్తాడు గోపాలకృష్ణ, శ్రీనివాస మూర్తి లాంటి వారు వున్నారు. వృత్తి కులాల కథారచనలు చేసినవారిలో కాలువ మల్లయ్య, జి. రాములు, పెద్దింటి అశోక్ కుమార్, బోయ జంగయ్య, రాసాని, సుంకోజి దేవేంద్రాచారి, జిల్లెల బాలాజీ, ఖదీర్ బాబు, జాతశ్రీ, వి. రాజమోహన్ రావు, మాధవపెద్ది గోఖలే వంటి ప్రసిద్ధ రచయితలు వృత్తి ప్రధానంగా రచనలు చేశారు. ఆ రచనల్లో ఆ వృత్తిని వారు వదులుకోవటానికి కారణాలు, వారు వదులుకుంటున్న వృత్తిని గురించి ఎంత మదనపడ్డారో రచయితలు తమ కథల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా గమనించవచ్చు.

నవలలో కూడా వృత్తుల ఆధారంగా రచనలు చేశారు. 1964లో పోరంకి దక్షిణామూర్తి గారు ముత్యాల పందిరి అనే నవలలో చేనేత వృత్తుల వారికి ఎదురయ్యే సమస్యల వల్ల వారి జీవితం ఎలా ఛిద్రమవుతుందో చెప్పారు. కేశవరెడ్డి రచించిన రాముడుండాడు-రాజ్జిముండాది, చివరిగుడిసె, అతడు అడవిని జయించాడు, బి.ఎస్.రాములు బతుకుపోరు, కాలువ మల్లయ్య, గువ్వల చెన్నా, కె. వెంకటేశ్వర్లు కల్లుమండవ, ముదిగంటి సుజాత రెడ్డి, జి.ఎస్. చలం, పెద్దింటి అశోక్ కుమార్ వంటి రచయితలు వృత్తుల ఆధారంగా నవలలు రచించారు.

వృత్తులు ప్రాచీన కాలం సింధు, ఆర్య నాగరికతల నుండి వున్నాయి. వృత్తులు క్రమంగా వృత్తి కులాలుగా మారాయి. మనిషి మనుగడకు, సమాజంలో కావలసిన ఉత్పత్తి వస్తువులను ఈ వృత్తులు అభివృద్ధిపరిచేవి. అప్పటి కాలంలో వృత్తులకు ఆదరణ లభించేది. వృత్తుల ద్వారా కుటుంబానికి

కావలసిన సంపాదన కూడా వుండేది. క్రమంగా ఈ వృత్తులకు ఆధునిక కాలంలో ఆధునిక పరికరాల ద్వారా ఆదరణ లభించకపోవడం గమనించవచ్చు. ప్రాచీన కాలం నుండి వృత్తులు ఉత్పత్తి కులాలు, సేవక కులాలు వున్నాయి. చేనేత, కుమ్మరి, కమ్మరి వంటివి ఉత్పత్తి కులాలు. మంగలి, చాకలి వంటివి సేవక కులాలుగా ఆనాటి నుండి ఈనాటి వరకు వున్నాయి. మనిషి జీవనం సాగించడానికి తాను ఎన్నుకొన్న ఎటువంటి పనినైనా వృత్తిగా భావించవచ్చు. ఆధునిక సమాజంలో కులాలు అంతరించిపోవాలి, సమానత్వం రావాలి అంటున్నారు. కానీ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న మనిషిపై వృత్తులు అంతరించి పోతున్నాయి, వృత్తుల పరిస్థితి దినదిన గండంగా వుంది. వృత్తులు అంతరించిపోతున్నాయి కానీ కులాలు అంతరించి సమానత్వం కావాలి అంటూనే కులాల పేరుతో రెచ్చగొట్టడం, కులాల అస్తిత్వాన్ని కాపాడుకోవాలి అంటూ కులాల పేరిట రాజకీయాలు చేయటం ప్రస్తుత సమాజంలో చూస్తున్నాం.

## 3.3. మంగలి వృత్తి చరిత్ర :

సామాజిక శ్రమ విభజన అనేదొక్కటే భారతదేశంలో కుల వ్యవస్థకు పునాది. ఉత్పత్తి శక్తుల నెత్తురుతో, సేవక వృత్తుల శ్రమతో అగ్ర వర్ణాలవారు ఎదిగారు. మనుషుల మధ్య శుభ్రత అశుభ్రత అనే సామాజిక భేదాన్ని సృష్టించారు. ఇందులో భాగంగా కొన్ని కులాలకు నీచత్వాన్ని అంటకట్టారు. ఈ భేదం చరిత్ర పొడువునా శ్రామిక ఉత్పత్తి కులాలకు గాయాలనే మిగిల్చింది. అగ్రకులాల వారు శ్రామిక కులాల వారిని దోచుకున్నారు. కులం మతం అనే భేదాలు సృష్టించి మనుషుల మధ్య ఐక్యతను దెబ్బతీశారు. మంగలి అంటే శుభప్రదమైనదని తెలుగు నిఘంటువుల ద్వారా తెలుస్తుంది. అయితే మంగలి పదం శుభ్రతకు మాత్రమే బాగా స్థిరపడిపోయింది.

ఈ కులస్థులు సాంప్రదాయకంగా మంగలి వృత్తిలో ఉండేవారు. వారిలో అనేక మంది చారిత్రకంగా బ్రాహ్మణుల పేరు అయిన "శర్మ" ను కూడా స్వీకరించారు. ఈ కులాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెనుకబడిన కులాల జాబితా లో గ్రూపు-ఎ లో 16వ నంబరు గల కులంగా "నాయీబ్రాహ్మణ (మంగలి, మంగళ, భజంత్రీ)" గా చేర్చింది. ఇంతక ముందు నాయీబ్రాహ్మణ కులం అనగా "మంగలి" అని ఉండేది. కానీ భారతదేశ రాజపత్రం (సంఖ్య.33044/99) ప్రకారం నాయీబ్రాహ్మణ అనే కులంలో మంగలి, మంగళ మరియు భజంత్రీ కులాలవారు చేరుతారు.

నాయీబ్రాహ్మణ కులంలోని వారు క్షురక, వైద్య, సంగీత వృత్తులలో స్థిరపడ్డారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్య అభ్యసించి ఇతర వృత్తులలో కూడా రాణిస్తున్నారు. పూర్వ కాలంలో ఈ కులస్థులు గ్రామాలలో వైద్యం కూడా చేసేవారు. పురాతన కాలంలో వీరు ధన్వంతరి బ్రాహ్మణులుగా కూడా పిలువబడ్డారు. వీరు సాంప్రదాయకంగా ప్రపంచంలో మొదటి ఆయుర్వేద వైద్యులుగా ఉండేవారు. వారు దేవాలయాలలోని సంగీతకారులుగా, గాయకులుగాకూడా కొనసాగేవారు. నాయిబ్రాహ్మణ వారిలో డోలు విద్వాంసులు, నాదస్వరం విద్వాంసులు పూర్వం నుండి ప్రసిద్ధి.

వీరు శ్రీ వైష్ణవులు. ప్రఖ్యాతి చెందిన వైద్యులు "చరకుడు, సుశ్రుతుడు" ఈ కులస్తులే. అలాగే "కంబర్ – తమిళ్ రామాయణం రచయిత (తమిళ నాదస్వరం విద్వాంసుల కులానికి(ఒచన్) చెందిన వారు కంబర్)". ప్రస్తుత రోజుల్లో వీరు నాయిబ్రాహ్మణులుగా పిలవబడుతున్నారు. క్రీ.పూ. క్షవర సంప్రదాయం లేదు రోగుల ప్రాణాలు కాపాడటానికి వైద్యులే క్షవర సంప్రదాయం మొదలుపెట్టారు. ఈ ఆయుర్వేద శాస్త్రానికి సుశ్రుతుడు (క్రీ.పూ.6,శతాబ్దం) గుండెకాయ అయితే చరకుడు వెన్నెముక వంటివాడు. భారతీయ ఆయుర్వేదానికి అనితరసాధ్యమైన పరిపూర్ణత సాధించి పెట్టిన చరకుడు క్రీ.పూ.8వ శతాబ్దానికి చెందినవాడు. మన పురాణాలలో "చరకులు" అంటే సంచరిస్తూ వైద్యం చేసేవారుగా చెప్పారు. చరకుడు తన శిష్య వైద్యులతో గ్రామాలు తిరుగుతూ అక్కడి ప్రజలకు అవసరమైన వైద్యసేవలు అందించేవాడని అధ్యయనాలు చెబుతున్నాయి. చరకుడు తన శిష్యులతో సంచరిస్తూ, అంటే పల్లెపల్లె తిరుగుతూ సంపన్నులకు, అతి సామాన్యులకు సమ ప్రాధాన్యం యిస్తూ వైద్య సహాయం అందించాడు. చరకుని వల్ల ఆయుర్వేదం భారతదేశంలో వ్యాప్తి పొందింది. ఆయుర్వేద వైద్యం భారతదేశంలోని గ్రామ గ్రామాన విస్తరించి, ప్రతి ఊళ్ళోను ఒక ఆయుర్వేద వైద్యుడు ఉండేలా చేయడంలో చరకుడు – ఆయన శిష్యులు అవిరళ కృషి చేశారని చరిత్ర సాక్ష్యాలు నిరూపిస్తున్నాయి. వైద్యం అవసరం కోసం క్షవరం అవసరమైనది. ఆ తరువాత కాలంలో కొంతమంది "చరకులు" కాస్తా "క్షరకులు"గా మార్పు చెందారు. ప్రస్తుత రోజుల్లో ధన్వంతరి వంశీకులు మూడురకాల వృత్తులు చేస్తున్నారు.

1. ఆయుర్వేద వైద్యులు
2. సంగీత విద్వాంసులు
3. క్షౌర వైద్యులు

నాయీబ్రాహ్మణులను పూర్వం ధన్వంతరిలు, ధన్వంతరి బ్రాహ్మణులు, చరకులు, వైద్యుచరకులు, రాజావైద్యులు, పండితరాజులు, మంత్రులు, సంగీతవిద్వాంసులు అనేవారు.
**వైద్యులు అనగా :** ప్రతి ఊరిలో నాయీబ్రాహ్మణులు వైద్యం చేస్తూ ఊరి ఊరికి తిరుగుతు ఉండే వాళ్ళు వారిని "చరకులు" అనేవారు. ఈ చరకులు అనే పదం "ఆచర్యచరకుడు" నుండి వచ్చింది.
**రాజా వైద్యులు, పండిత రాజులు అనగా :** ప్రతి రాజ్యంలో రాజులకి ఆస్థాన వైద్యులుగా ఉండే వాళ్ళు. వాళ్ళని పండితరాజులు, వైద్యరాజులు, రాజావైద్యులు అనేవాళ్ళు.
**మంత్రులు :** మంత్రులు అనగా రాజులకి సలహాలు, సూచనలు ఇస్తూ ఉండేవాళ్ళు, నాయీబ్రాహ్మణులనే మంత్రులుగా పెట్టుకోవటానికి కారణం, వీళ్ళు అందరికి వైద్యం, క్షవరం చేస్తు ఉంటు ప్రతిమనిషి ఆలోచనలను తెలుసుకుంటారు కనుక రాజులు వీరిని మంత్రులుగా నియమించుకునేవాళ్ళు.
**విద్వాంసులు అనగా :** సంగీతం అనేది ఆయుర్వేదంలో ఒక భాగం. రోగి మనసు వైద్యం చేసెటప్పుడు ప్రశాంతంగా ఉండటానికి వైద్యులే సంగీతాన్ని వాయించేవాల్లు. ఆ తరువాత రాజుల దగ్గర ఆస్థాన విద్వాంసులుగా ఉంటూ రాజుల మన్ననలు పొందేవాళ్ళు అని ఐతిహ్యం ఉంది.

## వైద్య వంశం

ఇప్పుడు ఉన్న వైద్య శాస్త్రనికి మూలపురుషులు వీరే.

- Dr. ఎత్తి రాజులు – ఆంధ్రప్రదేశ్ మొదటి Orthopedic వైద్యుడు
- Dr. రాల్లపాటి అరవింద్ – ఆంధ్రప్రదేశ్ మొదటి gynecologist వైద్యుడు.

పూర్వం రోజులలో క్షవర సాంప్రదాయం లేదు ఆ తరువాతి కాలములో వైద్యం కోసం క్షవరం చేయవలసి వచ్చింది అంతకమునుపు ప్రపంచంలో ఎక్కడ క్షవర సాంప్రదాయం లేదు **ఉదాహరణ:** ఒక రోగికి సర్జరీ చేయాలి అంటే తనకి కచ్చితంగా శరీరం మీద ఉన్న వెంట్రుకలు తీసివేయలసిందే ఆ విధంగా క్షవర సంప్రదాయం వచ్చింది. భారతదేశంలో మొట్టమొదట క్షవర వైద్యాన్ని ప్రారంభించింది నాయిబ్రాహ్మణలు (వైద్యులు)

సంగీతం అనేది ఆయుర్వేదంలో ఒక భాగము. రోగికి వైద్యం చేసేటప్పుడు, రోగి మనస్థితి ప్రశాంతముగా ఉండటానికి వైద్యులే సంగీతాన్ని వాయించేవారు, ఈ విధంగా నాయీబ్రాహ్మణులే సంగీతం వాయించడం మొదలైనది, ఆ తరువాత కాలములో వారే ఒక సంగీత పరికరాన్ని తయారు చేసుకొని వాయించడం మొదలు పెట్టారు దానిని నాదస్వరంగా పిలిచేవారు. ఇప్పుడు ఉన్న హిందూ దేవస్థానాలలో నాయీబ్రాహ్మణులు ఆస్థాన విద్వాంసులుగా ఉంటున్నారు.

### 3.3.1. ప్రసిద్ధి పొందిన నాయి బ్రాహ్మణ సంగీత విద్వాంసులు

- కాంబర్ – తమిళ్ రామయణం రచయిత (తమిళ నాదస్వరం విద్వాంసులు)
- షట్కాల గోవింద మారర్ – కేరళకి చెందిన గొప్ప విద్వాంసులు
- పద్మశ్రీ ఉప్పలపు శ్రీనివాస్ పండితులు (మాండోలిన్ శ్రీనివాస్)
- డా. అన్నవరపు రామస్వామి పండితులు (వయొలిన్ విద్వాంసులు)
- పద్మశ్రీ కద్రి గోపాల్ నాధ్– సాక్సోఫోన్ విద్వాంసులు
- డా. దండముడి సుమతి పండితులు – మృదంగం విద్వాంసురాలు. (భారతదేశంలో మహిళ మృదంగ విద్వాంసులలో డాక్టరెట్ పొందిన మొట్టమొదటి మహిళ.)
- దాలిపర్తి పిచ్చహరి పండితులు – నాదస్వర విద్వాంసులు
- దోమాడ చిట్టబ్బాయి పండితులు– నాదస్వర విద్వాంసులు
- ఎ.కె.సి. నటరాజన్– ప్రముఖ కిలార్నెట్ విద్వాంసులు
- కారైక్కుడి అరుణాచలం– ప్రముఖ నాదస్వర విద్వాంసులు.
- పద్మశ్రీ వలయపట్టి సుబ్రమణ్యం– ప్రముఖ డోలు విద్వాంసులు
- శ్రీమతి దాలిపర్తి. ఉమామహేశ్వరి– హరికధ కళాకారిని.

### 3.3.2. ప్రసిద్ధి పొందిన నాయీబ్రాహ్మణులు

- అజయ్ మారు – లండన్ కి రెండోవసారి మేయర్ గా ఎన్నిక
- నవనిత్ ధోలకియ – బ్రిటన్ కి చెందిన మొదటి ఆసియా పొలిటిసియన్.
- కరుణానిధి – తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి.
- వీరప్ప మొయిలీ – ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి
- రామేశ్వర ఠాగూర్– ఆంధ్రప్రదేశ్ గవర్నర్ .
- కార్పూరి ఠాగూర్ – బీహార్ ముఖ్యమంత్రి.
- కరుణాకరణ్– కేరళ ముఖ్యమంత్రి
- S. శంకర్– సినిమా దర్శకుడు
- స్టాలిన్– తమిళనాడు రాజకీయవేత్త
- తుమ్మిడి బ్రదర్స్ – బిజినేస్ మెన్

### 3.3.3. విజ్ఞానశాస్త్రంపై ఆధిపత్యం

చరకుడు రోగాల కారణాలు, వాటి చికిత్స విషయంలో పరిశోధనా ఫలితాల నుండి విడివడి, పదార్థానికి సంబంధం లేని చికిత్సలను అంగీకరించడం వెనుక గల కారణాలు ఏమై ఉంటాయి? దీనికి కారణం.. మనకు స్మృతుల్లోనూ, పురాణాల్లోనూ దొరుకుతుంది. వృత్తిదారులను, పురాణ రచయితల వైద్యులకు శస్త్రచికిత్సా నిపుణులను తీవ్రంగా నిరసించడమే కాదు. వారికి సంఘ బహిష్కరణ కూడా విధించారు. ఈ సందర్భంలో కింది ప్రకటనలను పరిశీలించాలి. వృత్తిదారుల్లో అగ్రేశరులైన మనువు వైద్యుని గూర్చి ఏమంటారో చదవండి. *వైద్యునికి ఇచ్చిన ఆహారం, వైద్యుని నుండి తీసుకున్న ఆహారం చీములాగా అసహ్యమైనది. అది రక్తంలాంటిది అంటాడు మనువు (మనుస్మృతి 214 పేజీ). అంతేకాదు...*శూద్రులు, చర్మకారులు, దొంగలు, నేరస్థులు, వైద్యులు, శస్త్రచికిత్సా నిపుణులు, వ్యభిచారిణులు, శీలంలేని స్త్రీలు – వీరు అపవిత్రులు. వీరు ఏ మత కర్మల్లోనూ చివరకు అంత్యక్రియల్లోనూ పాల్గొనకూడదు (మనుస్మృతి 215వ పేజీ). అంటే వైద్యులు, శస్త్రచికిత్సా నిపుణులు ఎవరితో పోల్చదగ్గ వ్యక్తులు? దొంగలు, నేరస్తులతో సమానులని మనువు సెలవిచ్చి వారికి సంఘ బహిష్కరణ శిక్ష విధించాడు. 'మైత్రేయ ఉపనిషత్తు' పేర్కొన్న ధర్మ భ్రష్టుల జాబితాలో చేతిపనుల మీద

జీవించేవారు, తిరుగుబోతులు, శూద్రులై కూడా చదువుకున్నవారు, నటులు, వ్యాధి నయం చేసేవారు ఉన్నారు. ఇతర ఉపనిషత్తులు, మహాభారతం కూడా పై జాబితాను అంగీకరించాయి. ఇంతకీ వైద్యులపై మనుస్మృతికారులకు ఎందుకు ఇంత ద్వేషం? వ్యాధులకు గల కారణాల్ని పైన వివరించినవిధంగా పేర్కొనడమే. '*పూర్వ జన్మార్జితం పాపం.. వ్యాధిరూపేణ జాయితే*' పూర్వ జన్మలో మనం చేసిన పాపాలు ఈ జన్మలో వ్యాధులకు కారణాలవుతాయి. కానీ చరకుడు వ్యాధికి కారణం పదార్థాలలోనే ఉందని, చికిత్స కూడా పదార్థాలపైనే ఆధారపడాలని చెప్పాడు. మరి మనుస్మృతికారులకు కోపం రాదా? అందుకే వారు వైద్యులను దొంగలతో, నేరస్థులతో సమానం చేసి, వారిని సంఘ బహిష్కరణ చేశారు.

### 3.3.4. ఇతర దేశాలకు తరలిపోయిన గ్రంథాలు

సుశ్రుతుని గ్రంథ రచనలు కొన్ని టిబెట్ ప్రాంతానికి ఆ కాలంలోనే తరలివెళ్ళాయి. ఈయన వైద్య సంప్రదాయానికి చెందిన శల్య చికిత్సకులు ఉండేవారని, వారు ఉపయోగించిన శస్త్ర పరికరాలు చిత్రపటాలే కాక, ఆయా పరికరాలలో కొన్ని పురావస్తు పరిశోధకులకు లభించినట్లు తెలుస్తుంది. క్రీ.పూ. 8 వ శతాబ్దానికి చెందిన ఈయన గ్రంథం "అమృత అష్టాంగ హృదయ గుహ్యోపదేశ తంత్ర" ఇప్పుడు మన దేశంలో లభించదు. అయినప్పటికీ ఈ గ్రంథం అనువాదం టిబెట్ లో "గుష్టి" (నాలుగు వైద్య శాస్త్ర తంత్రములు) పేరుతో లభిస్తున్నవి. సుశ్రుతుడు, చరకుడు సృజించిన వైద్య విధానాలు క్రీస్తు పూర్వ కాలంలోనే ఆగ్నేయాసియా, ఉత్తరఆసియా, మధ్య ప్రాచ్య దేశాలలో బాగా వాడుకలో వున్నాయని రూఢి అయింది. మధ్య ప్రాచ్యంలో ఏడవ శతాబ్దిలోనే చరకుని గ్రంథాలు, సుశ్రుతుని వైద్య సంహితలు అరబ్బీ భాషలోకి తర్జుమా చేయడం జరిగింది. ముస్లిం ప్రముఖ చరిత్రకారుడు ఫరిస్తా రాసిన చరిత్ర రచన ఆధారంగా మరి 16 ప్రాచీన భారతీయ వైద్య శాస్త్ర గ్రంథాలు కూడా 8వ శతాబ్దం నాటికి అరబ్బులకు పరిచయం కాగలిగాయి. ఫరిస్తా రాసిన రాతల ప్రకారం మరికొన్ని ఆసక్తికర అంశాలు తెలుస్తున్నాయి. మహమ్మదీయ ప్రముఖుడు ఖలీఫాహరున్ అల్ రషీద్ కు అత్యవసర వైద్యం చేయడానికి "మనక్" అనే భారతీయ వైద్యుడిని హడావుడిగా అరేబియాకు పిలిపించుకున్నారు. ఆ తర్వాత "మనక్" బాగ్దాద్ లో స్థిరపడి అక్కడి ఆస్పత్రికి అధికారిగా నియమితులైనట్లు, మనక్ తో పాటు మరో ఆరుగురు భారతీయ వైద్యులను తమ దేశానికి ఆహ్వానించినట్లు చారిత్రాత్మక ఆధారాలను ఫరిస్తా తన గ్రంథ రచనలో పేర్కొన్నాడు.

### 3.3.5. ఉపనయన సాంప్రదాయం

నాయిబ్రాహ్మణులకు ఉపనయన సాంప్రదయం ఉండేది. ప్రస్తుత రోజులలో చాలామంది నాయిబ్రాహ్మణులు ఉపనయ సంప్రదాయాన్ని మరిచారు. కాని ఉపనయనం చేయించుకొన్న నాయిబ్రాహ్మణుడికి విలువ ఎక్కువ. పూరి జగన్నాథుని ఆలయ పూజారులు మరియు వంటవారు నాయిబ్రాహ్మణులే. ఇప్పటికి భారతదేశంలో చాలా ప్రదేశాల హిందూఆలయాలలో నాయిబ్రాహ్మణులు పూజారులుగా ఉన్నారు. తమిళనాడుకు చెందిన గొప్ప కవి "మనిక్కవర్ (9 వ శతాబ్ధం)" తమిళ నాయిబ్రాహ్మణ పండితర్ కులానికి చెందినవారే, మనిక్కవర్ తండ్రి, ఆయన పూర్వికులు పూజారి వర్గానికి చెందినవారు.

### 3.3.6. మంగలి చేసే పనులు

**మంత్రసాని:** మనిషి పుట్టక నుండి మంగళ్ళ అవసరం ఉంటుంది. స్త్రీలకు కాన్పు పునర్జన్మ లాంటిది అలాంటి క్లిష్ట పరిస్థితిలో ఎంతో నేర్పుగా మంత్రసానులు ఆ కార్యక్రమాన్ని పూర్తి చేసేవారు. అందుకే వారిని తొలివైద్యులు అని అంటారు.

**మంగళవాద్యం** : శుభకార్యాల్లో వాయించే సంగీతం. ఇందులో నాదస్వరం (సన్నాయి) తాళం, డోలు వాడతారు.

**క్షవరం.** (వెంట్రుకలు కత్తిరించడం) ప్రస్తుతం ఈ పనిలో ఎక్కువగా స్థిరపడ్డారు మంగలలు.

### 3.3.7. రాయలసీమలో ప్రసిద్ధ మంగలి వృత్తి కథలు

### 3.3.7.1. తలలేనోడు

రాయలసీమలో మంగలి వృత్తిని ఇతివృత్తంగా ఎన్నుకొని మొదటి కథ రాసిన వ్యక్తి కొలకులూరి ఇనాక్. ఈయన రాసిన కథ **తలలేనోడు**. ఈ శీర్షికను ఎన్నుకోవడంలోనే కథకుని ప్రతిభ కనిపిస్తుంది. ఈ కథ మొదట భారతి పత్రికలో 1972లో అచ్చు అయింది. ఆ తర్వాత ఊరబావి అనే కథల సంపుటిలో ముద్రణ పొందింది. ఈయన ఈ కథలో ఏమి చెప్పాలనుకున్నాడు అని మనం ప్రశ్నించుకున్నట్లు అయితే సమాజంలో పెద్దకులాలు వారు చిన్నకులాల వారితో ఎలా వ్యవహరిస్తున్నారు అనే విషయం చాలా స్పష్టంగా తెలుస్తుంది. వీరన్న లాంటి వ్యక్తులు ప్రతి గ్రామంలో ఇప్పటికి ఉన్నారు.

సూర్యోదయ వర్ణనతో కథ ప్రారంభమవుతుంది. ఈ వర్ణన కూడా చాలా సహజంగా 'రాత్రంతా నిద్రపట్టక తలనొప్పితో కళ్ళనొప్పితో చలికి వణుకుతూ నిద్రలేచిన ముసలివాళ్ళా కళ్ళు మూస్తూ, తెరుస్తూ కంది చేలోంచి కప్పుకున్న మంచు దుప్పటి దులుపుకుంటూ కోటి కిరణాలతో వస్తున్నాడు సూర్యుడు'[4]. పల్లెలలో రోజు ఎదురయ్యే సన్నివేశంతో ప్రారంభం అవుతుంది. ఈ కథలో కథా నాయకుడు కోటి. అందుకే కోటిని సూర్యుడితో పోల్చాడు. (కోటి, సూర్యునిలా దుప్పటి ఎగవేసుకుంటూ డొంకలోకి దిగాడు.) సూర్యుడు చీకటిని చెరిపేసి వెలుతురును తెస్తుంది. కోటి పాత్ర కూడా అన్యాయం అనే చీకటిని పారద్రోలి న్యాయం అనే వెలుతురును నింపడానికి ప్రయత్నిస్తాడు. ఈ కథలో కోటి కొడుకు నాగలింగం. ఈ నాగలింగం వీరన్న పన్నిన వలలో పడి చివరికి తన ఆస్తినే కోల్పోయిన దౌర్భాగ్యపు వ్యక్తి. వీరన్న కేసు గెలిచే వరకు తన గడ్డం గీయించుకోడు అంటే రాయలసీమలో పగ ఎలా ఉంటుందో కథకుడు తెలియచేశాడు. అలాగే వీరన్న మోసం చేసింది కోటికి తెలుసు, నాగలింగంకు తెలుసు అయితే మళ్ళీ నాగలింగం దగ్గరే వీరన్న క్షౌరం చేయించుకున్నాడు. అంటే మంగలి కులంలో పుట్టిన నాగలింగం ఆ కులానికే పేరు తెచ్చాడు. అది ఎలా అంటే నాగలింగం చేతిలో కత్తి ఉంది అది శత్రువు మెడ మీద ఉంది కానీ చిన్నగాటు కూడా పెట్టకుండా పని చేసాడు. వీరన్నని చంపలేదు. కథకుడు పాఠకుడిని ఉత్సుకతకు గురి చేసి ఆలోచింపచేయడం కోసం ముగింపులో 'అయిపోయింది' అన్నాడే గానీ వీరన్నని చంపలేదు. ఎందుకంటే మంగలి కులంలో ఇప్పటి వరకు మంగలి కత్తితో గొంతుకోసిన దాఖలాలు లేవు. ఎందుకంటే మంగలి కులంలో వృత్తిని దైవంగా భావించి నీతి, నిజాయతీగా బతుకుతారు కాబట్టి. ఈ విధంగా నాగలింగం మంగలి కులానికి మంచిపేరు తెచ్చి పెట్టాడు.

ఓ వ్యవస్థ చేతిలో మరో వ్యవస్థ తలను అప్పగిస్తే  ఏం జరుగుతుంది? అనే ప్రశ్నను రేకెత్తించి కథను ఆపకుండా చదివే విధంగా తలలేనోడు కథను ఇనాక్ తీర్చిదిద్దాడు.

### 3.3.7.2. పల్లె మంగలి కతలు

"వాళ్ళకి రెక్కలున్నాయి

వాళ్ళ రెక్కల కష్టం యీ దేశానికి తలకట్టు నిచ్చింది

నాగరికత నిచ్చింది

కులవృత్తి వాళ్ళ మెళ్ళో గుదిబండ

మనుషుల ఎదుగుదలకి

అడ్డంకి అయిన దేదయినా

అంతరించి పోవాల్సిందే

ఈ మూడు కథల్లోని జీవితం ఆ కులపోళ్ళు ఆత్మగౌరవం కోసం పడుతున్న సంఘర్షణే"[5].

అనే వాక్యాలతో మొదలైంది ఈ సంకలనం. పై వాక్యాల్లో ఈ వృత్తుల వల్ల దేశ నాగరికత పెరిగి దేశానికి అభివృద్ధి నిచ్చింది అని తెలుస్తుంది. ఈ వృత్తులు మానవులకి శుచి, శుభ్రతలు తీసుకొచ్చాయి. ఈ వృత్తుల వల్ల ఎదుగుదల అసాధ్యం. అది అడ్డంకిగా మారినప్పుడు కులవృత్తులు అంతరించి పోవాలి అన్న అర్థం కూడా గ్రహించవచ్చు. వృత్తి ద్వారానే జీవనం సాగించాలి, లేకపోతే ప్రత్యామ్నాయం లేదు ఆత్మహత్యే శరణ్యం అన్న వాదన తప్పు. ఇది కాకపోతే ఇంకో వృత్తి చేసుకొని బతకవచ్చు అనే ఒక ఆశను కూడా ఈ సంకలన ముందు మాట ద్వారా గ్రహించవచ్చు.

#### 3.3.7.2.1. అడపం

'పల్లె మంగలి కతలు' అన్న సంకలనంలో తుమ్మల రామకృష్ణగారు రాసిన 'అడపం' కథలో "మొగిలప్ప కులవృత్తిని దైవంగా భావించేవాడు. చుట్టుపక్కల పల్లెల్లో ఆ వృత్తిలో అతనంత చెయ్యితిరిగిన మరో వ్యక్తి లేడంటే అతిశయోక్తి కాదు. కత్తిని నూరడం కానీ కత్తిని తీడడం కానీ చాలా నేర్పుగా చేసేవాడు. అతను ఉదయం లేచి సద్దితాగి అడపం సంకకు తగిలించుకొని పల్లెల్లోకి వెళ్ళి బ్రాహ్మలిండ్లలో పని చూసుకుని వాళ్ళిచ్చిన కాఫీ తాగి వీధిలో కొచ్చి అలుపు సొలుపు లేకుండా పొద్దుపోయేదాకా గడ్డాలు గీసి, జుట్లు కత్తిరించేవాడు. మొగిలప్ప మంచితనం చూసి రామన్న బిడ్డ

సరోజ నిచ్చి ఇరవై గుంటలు మడి, ఎకరా చేను ఇచ్చి పెళ్ళి చేశాడు. నరసయ్య యాభై ఎకరాల ఆసామి. పెద్ద కుటుంబం ఆయనకు ఎదురు తిరిగే వారు లేరు. ఊరిలో వర్షం పడి ఊరంత సందడి, సందడిగా వుంటుంది. మొగిలప్ప చేను దున్నడానికి పొలానికి వెళితే నరసయ్య పిలిపిస్తాడు. వెళ్తే నరసయ్య నారాయణ్ణి పిలిపించి క్షౌరం చేయించుకున్న వాడికి ఏ ఆదరవా లేదంటే ఈడే గుడిసేసుకోమని చెప్పినానని మొగిలప్పతో చెప్తాడు. ఇద్దరి మధ్య మాటలు పెరిగి నాలుగు చినుకులు పడితే నీకు తెగె మడక నాకు తెగుతుంది అని మొగిలప్ప అడపం సంచిని సత్తువ కొద్దీ కాలువలోకి విసిరి అక్కడినుండి వెళ్ళిపోతాడు"[6]. స్థూలంగా ఇదీ కథ.

చిత్తూరు జిల్లా మాండలికంలో రచించిన అడపం అనే కథలో వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న మొగిలప్ప తన వృత్తిలో నైపుణ్యం చేత అందరి మన్ననలు పొందుతూ తన పని తాను చేసుకుంటాడు. జమిందారీ వ్యవస్థకు ప్రతీకగా నరసయ్యను చూపిస్తూ నరసయ్య దౌర్జన్యాన్ని కూడా రచయిత చెప్పాడు. మొగిలప్ప తన మామ ఇచ్చినటువంటి ఇరవై గుంటలు మడి, ఎకరా పొలం చినుకులు పడి పొలం దున్నటానికి వెళ్ళిన మొగిలప్పను నరసయ్య రమ్మంటాడు. ఇక్కడ నరసయ్య రమ్మనటానికి కారణం మొగిలప్ప సేద్యం చేసుకోవటం యిష్టం లేదు. వాడు ఊరూరు తిరిగి గడ్డం గీకి, జుట్టు కత్తిరించుకుంటూ బతకాలి. మొగిలప్ప కాస్త బాగుపడితే చూడలేని నరసయ్యకు కడుపుమంట. సేద్యం చేసుకుంటాడని తెలిసిన వెంటనే ఊళ్ళోకి నారయణ్ణి పిలిపించి క్షవరం చేయించుకున్నానని చెప్పగానే 'అదేంది సామి యింటి పనోడుండగా' అనడిగితే 'వాడికి ఏ ఆదరవా లేదంటే ఊళ్లోనే గుడిసెసుకోని వుండమని చెప్పిన' అంటాడు. వ్యవహారం చాలా దూరమొచ్చింది ఏంది సామి తిక్కతిక్కగా మాట్లాడ్తాండావు అని ఇలా మాటల దూరం పెరిగి నీయబ్బ సొత్తా అని నరసయ్య అంటే నాయబ్బ సొత్తే అంటాడు మొగిలప్ప ఇలా అడపం సంచిని కాలువలోకి విసిరికొట్టి వెళ్తాడు.

నరసయ్య ఎదుటి వాళ్ళు బాగుపడితే చూడలేడు. పేదోడు పేదోడుగానే వుండాలి. ధనవంతుడు ధనవంతుడు గానే వుండాలని సమాన స్థాయికి రాకూడదని, అధిక వర్గం వారు కింది కులాల వారిని ఎలా దోపిడి చేస్తున్నారో రచయిత ఈ పాత్ర ద్వారా చూపించాడు. పల్లెటూళ్ళో పొద్దున్నె సద్దితాగి వాళ్ళ

పెద్దలు చేస్తున్నటువంటి వృత్తి వారి ఆస్తిగా భావించి వృత్తి చేసుకునేవారు. ముందుగా బ్రాహ్మణుల ఇండ్లలో చేసిన తర్వాతనే ఊళ్ళోకి వెళ్ళాలనే ఆధిపత్య ధోరణి కూడా కనిపిస్తుంది. 2, 3 తరాలుగా మొదట ఊళ్ళో మల్లప్పోల్ల పొలం దున్నిన తర్వాతనే ఊళ్ళోవాళ్ళు దున్నకుంటే వానలు బాగా వచ్చి పంటలు బాగా పండుతాయనే నమ్మకం. పల్లెటూళ్ళలో ఇలాంటి నమ్మకాలు వుంటాయని చెప్పారు. పల్లెటూళ్ళలో వర్షం పడితే రైతులు, కూలివాళ్లు అందరూ హడావిడిగా తిరుగుతుంటే, పొలాల్లో పిల్లలకు మడక దున్నడం, ఎద్దుల్ని తిప్పడం పెద్దవాళ్లు నేర్పిస్తుండే దృశ్యాలను కళ్ళకు కట్టినట్లుగా చూపించాడు రచయిత.

మొగిలప్ప కొడుకు నరసింహులుకి సేద్యం నేర్పించడం ద్వారా ముందు ముందు వృత్తుల ద్వారా జీవనం గడుస్తుందో లేదో అన్న సందేహాన్ని రచయిత చెప్పకనే చెబుతున్నాడు. ఏ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నవారు ఆ వృత్తిలోనే జీవించాలి అని భావించే నరసయ్య పాత్ర ద్వారా ఆధిపత్య ధోరణి చూపితే, ఈ వృత్తి కాకపోతే మరొకటి చేసుకొని బతుకుతాను అని మొగిలప్ప పాత్ర ద్వారా పురోగమనాన్ని చూపించారు.

మొగిలప్ప అప్పటిదాకా తన సొంత ఆస్తి అనుకొన్న ఊళ్ళో నరసయ్య నారాయణ్ణి పిలిపించి క్షౌరం చేయించుకోవటం ద్వారా నరసయ్యను ఎదిరించి నాలుగు చినుకులు పడితే నీకు తెగే మడక నాకూ తెగుతుంది అని సంకనున్న అడపం సంచితీసి పక్కనున్న కాలువలోకి సత్తువ కొద్దీ విసిరేశాడు అన్నవి చివరి వాక్యాలు. ఈ వాక్యాల్లో కింది కులాల వారిని చూస్తున్నంత కాలం దోపిడి చేస్తూనే వుంటారు. ఎదిరిస్తే అభివృద్ధి సాధించవచ్చని మొగిలప్ప పాత్ర ద్వారా రచయిత ఎంతో అద్భుతంగా చెప్పారు.

### 3.3.7.2.2. అతడు బయల్దేరాడు

పల్లెమంగలి కతలు సంకలనంలో రాప్తాడు గోపాలకృష్ణ రచించిన 'అతడు బయల్దేరాడు' అనే కథలో పండుగ రోజు అని కూడా విశ్రాంతి లేకుండా తన వృత్తి చేస్తూ జీవనం చేస్తుంటాడు నాగన్న. అతని తండ్రి అక్కులప్ప మేనమామ బిడ్డనిచ్చి పెళ్ళిచేస్తాడు. పోతూ, పోతూ గోడకు తగిలించిన తోలు

సంచి, గూడు కొట్టమూ, రెండెకరాలు పొలం నేనిచ్చే ఆస్తి అంటూ జాగ్రత్తలు చెప్పి చనిపోతాడు. ఆ ఊళ్ళో ఫాక్షన్ గొడవల్లో కొండారెడ్డి కుడి భుజమైన నర్సన్నను ఉగాది పండక్కి, యల్లారెడ్డి కుడి భుజమైన రంగన్నను పీర్ల పండక్కి చంపేశారు. నాగన్న ఇద్దరి రెడ్ల దగ్గర పని చేస్తుండగా కొండారెడ్డిని క్షౌరం చేసేటప్పుడు గొంతుకోసి చంపెయ్ నీకు 10 ఎకరాలు, డబ్బు ఇస్తాను కేసు నీ మీదకు రాకుండా చూస్కుంటాను అని యల్లారెడ్డి చెబుతాడు. నాగన్న కొడుకు రమేష్‌ను  డిగ్రీ చదివిస్తాడు. రమేష్ టైపిస్టుగా సెలెక్ట్ ఐతే పట్నంలోనే కాపురం వుంటారు. ప్రతీ పండక్కి నాగన్నే వెళ్ళి తీసుకొచ్చేవాడు. కొడుకు, కోడలికి ఆప్యాయంగా తాటి మంజలు, తేనె కోసుకొచ్చి బాగా చూసుకొనేవారు. ఊళ్ళో ఎలక్ట్రికల్ బల్బులు, రంగు కాగితాలు కట్టడం అందరూ కలిసి సరదాగా వుండేవాళ్ళు. ఒకరోజు పండక్కి పిల్చుకొద్దామని వెళ్ళిన నాగన్నకు కోడలు మేము కమ్మోల్లమని చెప్పి ఇల్లు అద్దెకు తీసుకున్నామని, మంగలోల్లమని తెలిసేసరికి ఇల్లు ఖాళీ చేయమంటున్నారు. బాబు ఊళ్ళో మాట్లాడే అధ్వాన్నపు మాటలు మాట్లాడుతున్నాడు మేము ఊరికి రాలేమని చెబుతుంది. నాగన్న చేసేదేమిలేక బాధతో ఇంటికి వెళ్ళి బాధపడుతూ భార్యకు పండుగ రోజు వస్తారు ఆరోగ్యం బాగాలేదంట అని చెప్తాడు. రమేశ్ పార్కులోకి వెళ్ళి ఒంటరిగా కూర్చొని అన్ని గుర్తుచేసుకొని బాధతో ఊరికి వెళ్ళడానికి బయలుదేరుతాడు. ఇదీ స్థూలంగా కథ.

కథలో పండుగ రోజు అనికూడా చూడకుండా వృత్తిని చేసుకుంటున్న నాగన్న బతుకును చిత్రించాడు. తన తండ్రి చనిపోతూ ఆస్తిగా తోలు సంచి వృత్తిమీద ఆధారపడి జీవించమని చెబుతాడు. ఇది తమ తరాల ఆస్తిగా గుర్తుచేశాడు. రాయలసీమ ప్రాంతాల్లో ఫ్యాక్షన్ గొడవలను ఈ కథలో చెప్పాడు. యల్లారెడ్డి కొండారెడ్డిని చంపమని పొలం, ఆస్తి ఆశ చూపిన కూడ తన వృత్తిపై గౌరవంతో తన తండ్రి మాటలను గుర్తు చేసుకోవటం ద్వారా వృత్తిపై వున్న గౌరవం, నాగన్న వ్యక్తిత్వం అవగతం చేసుకోవచ్చు. రమేష్‌ను నాగన్నను ఊళ్ళో ఒరేయ్ మంగలోడ అని పిలవనివ్వడం యిష్టంలేక డ్రిగీ చదివించి ఉద్యోగంలో స్థిరపడినందుకు నా వృత్తిని నమ్ముకుని జీవినం సాగించకుండా ఉద్యోగంలో స్థిరపడ్డాడని సంతోషపడం, టౌన్లో కమ్మోల్లమని చెప్పి ఇల్లు అద్దెకు తీసుకున్నాం, మంగల్లోలైతే ఇల్లు

అద్దెకివ్వరని చెప్పడం ద్వారా కుల వివక్షను రచయిత చెప్పాడు. మంగలొల్లు అంటే ఇంత అవమానంగా వుంటుందంటె వాన్ని చదివించే వాన్నికాను అని బాధపడతాడు. కన్నపేగును దూరం చేసే చదువులు వుంటే ఎంత లేకపోతే ఎంత అనుకుంటాడు. ముందు ఉద్యోగం వచ్చిందని సంతోషపడ్డ నాగన్న ఇల్లు ఇవ్వరనే విషయంలో ఎంతో మదనపడ్డాడు. పండుగలు వస్తే పల్లెటూళ్ళలో బంధువులతో వీధుల్లో రంగు కాగితాలు అంటించటం, ఎలక్ట్రిక్ బల్బులు వేయించడం ఎంతో ఆనందంగా వుంటుందని పల్లెటూరి వాతావరణం గుర్తుకు చేశాడు. తమ జీవితాలను మార్చుకొని, ఆచార వ్యవహారాలను మార్చుకొని వుండటం అనేది సాధ్యపడని విషయం అని ఆ మట్టివాసనలు వెంటాడుతూనే వుంటాయని చెప్పాడు. రమేష్ పార్క్‌లో కూర్చొని ఊరివాళ్ళను, ఊరి సంబరాన్ని గుర్తు చేసుకుంటూ తమది కాని జీవితం కోసం కన్నవాళ్ళని దూరం చేసుకొని బతకటం ఎంత కష్టమో, పొద్దున లేచినప్పటి నుండి తమ ఆలనా పాలనా చూసుకునే తల్లిదండ్రులను కన్నబిడ్డలను వేరు చూసే జీవితం అవసరం లేదని, చివరికి మనకి చదువు వున్నా, ఉద్యోగం చేసినా, చేయకపోయినా, ఇల్లు అద్దెకిచ్చినా, ఇవ్వకపోయిన చెమటోడ్చి తాగి తందనాలడే, ఆవేశాలను, ఆనందాలను, స్నేహాన్ని, ద్వేషాన్ని కలబోసుకుని స్వచ్ఛంగా బతికే జనం కావాలని రమేష్ ఊరికెళ్దామని బయలుదేరుతాడు. డబ్బు, హోదా ఎన్ని వున్నా ఉన్న ఊరు కన్నతల్లిని మరవకూడదని, బాధలు పంచుకునే మనవాళ్లు లేకపోతే జీవితం ఎందుకు అని రమేష్ పాత్ర ద్వారా ఆలోచింపజేశాడు. అలాగే నాగన్న మంగలోల్లమని ఇల్లు అద్దెకివ్వట్లేదని గుర్తుచేసుకుని బాధపడుతూ అడపం సంచిని విసిరి కొడతాడు. ఇక్కడ కూడా కులం నశించిపోవాలని నాగన్న పాత్ర ద్వారా చెపుతాడు.

### 3.3.7.2.3. అడివోడు

శ్రీనివాసమూర్తి రచించిన 'అడివోడు' అనే కథ 'పల్లె మంగలికతలు' లోనిది. ఈ కథలో గూని మాదన్న ఊరి పెద్దలు చెప్పిన కట్టుబాట్ల ద్వారా వృత్తికి అడ్డుపడింది. మాదన్నకి అడివోడు స్నేహితుడు. తల్లిదండ్రులు చనిపోయిన తర్వాత బడిమానేసినప్పట్నుంచి ఉప్పిరి క్రిష్ణన్న అన్నపేరు అడివోడుగా పిలవడం మొదలుపెట్టారు. అడివోనికి రాని విద్య లేదు. ఏ పనిలో నేర్పరి ఎవరుంటారో వాళ్ళ వెంటపడి

మరీ పని నేర్చుకుంటారు. ఎద్దు నేలబడితే ఊళ్ళో ఎంతమంది ఎన్నో ప్రయత్నాలు చేసినా లాభం లేకపోతే అడివోడు వచ్చి వానికి తెలిసిన నాటు వైద్యం చేసి ఎద్దును పరిగెత్తేలా చేస్తాడు. ఊరంతా అడివోన్ని మెచ్చుకుంటారు.

ఆ ఊరి మాదిగలు పక్కూరికెళ్ళి క్షౌరం చేయుంచుకొస్తూ మాదన్న కనపడి నువ్వే చేస్తే మేము నీదగ్గరికే వస్తాం కదా అని వాళ్ళంటే ఊరి కట్టుబాటు కాదంటే ఊరెళ్ళ గొడతారని మాదన్న అంటాడు. నీకు వచ్చే లాభం నువ్వు చేసుకొ. అంటే మాదన్న రెడ్డి దగ్గరికి వెళ్ళగానే ఏందిరే! పోయినా ఆదివారం పిలిస్తే రాలేదు అనడిగితే జ్వరం వస్తే టౌనుకి పోయుంటి రెడ్డి అంటాడు. మాదన్న వచ్చిన విషయం తెల్సిన రెడ్డి "ఊరి కట్టుబాట్లు కాదనే ధైర్యం ఎవరికి ఉందిరా కాళ్ళు ఇంచుతా మాదిగ నా కొడకా"[7] అంటూ మాదన్నను తమ్ముని దగ్గర తీసుకున్న ఐదువేలు ఇమ్మంటాడు అని చెప్పగానే మాదన్న గొంతులో భయంతో మాటరాక తిరిగివస్తాడు. ఎలక్షన్లలో రెడ్డి బ్యాలెట్‌లోకి నీళ్ళు పోయడం, పోలీసోనికైతే కొమ్మలు వచ్చాయా అంటూ దౌర్జన్యం చేశారు. మాదన్న రెడ్డి దగ్గర జరిగిన విషయం తెలుసుకుని అడివోడు మాదన్న వెంట తిరిగి పని నేర్చుకుని టౌనుకెళ్ళి రాత్రికి రాత్రి మంగలి షాపు పెట్టి రెడ్ల యిల్లు పేల్చివేత ప్రయత్నం, మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం నలుగురికి గాయాలు అన్న వార్తలతో షాపు బయట పేపర్లు అంటించడానికి మాదిగలు అందరూ కలిసి సహాయం చేస్తారు. షాపు ఓనరు మాదన్న నీ కింద నేను పనిచేస్తున్న అని అంటాడు. కటింగు కోసం క్షౌరం కోసం షాపు ముందు వున్న జనాలను చూసి మాదన్న కడుపు నిండినంత సంతోషం అయింది.

ఈ కథలో మాదన్న రెడ్డి దగ్గరి కెళ్ళినప్పుడు రెడ్డి మాటల ద్వారా దౌర్జన్యం, దోపిడిని గురించి రచయిత చెప్పాడు. రెడ్డితో పనుండి వెళితే సూటిపోటి మాటలతో బయపెట్టడం, డబ్బు అడిగి భయపెట్టడం వంటి మాటల ద్వారా ఊరి జనాలను తమ చెప్పుచేతల్లో పెట్టుకోవడం గమనించవచ్చు. ఇలా రెడ్ల ఆధిపత్యం ప్రతి ఊరిలోనూ ఇలాంటి సంఘటనలూ, అణగారిన కులాలకు ఆధిపత్య కులాలకు మధ్య జరుగుతున్న సంఘర్షణలు రచయిత చెప్పాడు. మాదన్న వృత్తిని ఊరి కట్టుబాట్లు కోసం మానేయడం అది ఇతరులు చెప్తే గుర్తు చేసుకోవడం వంటివి కదిలించే సంఘటనలు.

స్నేహితుడి బాధ చూడలేక అడివోడు పని నేర్చుకొని రాత్రికి రాత్రి మంగలి షాపు పెట్టి రెడ్ల పై జరిగిన సంఘటనల పేపర్లను షాపు బయట అతికించడం, మాదిగలు సహాయం చేయడం వంటి సంఘటనల ద్వారా అడివోడు రెడ్లకు వైరం పెట్టుకునేందుకు సిద్ధపడి షాపు పెట్టి స్నేహితుడికి గొప్ప సహాయం చేశాడు. షాపు పెట్టేటప్పుడు కింది వర్గాల వారందరూ సహాయపడటం ద్వారా ఆధిపత్య కులాలవారిని ఎదిరించటానికి కింది వర్గాల వారందరు ఏకమవుతారనే ప్రతీకను చూపాడు. మాదన్న అడివోనికి ఊరి కట్టుబాట్లు గుర్తుచేస్తే నువ్వు షాపు ఓనర్ నేను కూలి చేస్తున్నానంతే అన్న మాటల ద్వారా అడివోని చాకచక్యం గమనిస్తాం. షాపు ముందు లైన్లో నించోని వున్న జనాలను చూసి మాదన్న సంతోష పడ్డాడు. మాదన్న పాత్ర ద్వారా వృత్తులు నశించకూడదనే అభిప్రాయాన్ని చెప్పాడు.

'పల్లెమంగలి కతలు' కథా సంకలనంలో వున్న మూడు కథలు కూడా ముందు మాటలో చెప్పినట్టు మనుషుల ఎదుగుదలకి అడ్డంకి అయినదేదయినా అంతరించి పోవాల్సిందే అన్నట్టు. వృత్తులను తమ తండ్రులు ఇచ్చిన ఆస్తిగా భావించి జీవనం చేసే మొగిలప్ప, నాగన్న పాత్రల ద్వారా అడపం సంచిని కాలువలోకి విసిరిన మొగిలప్ప, మంగలి సంచిని విసిరేసిన నాగన్నలు వృత్తులు వివక్షకు గురవుతూ తమ ఎదుగుదలకి అడ్డంకి అయిన వృత్తులు నశించిపోవాలని కోరుకున్నట్టు రచయితలు చెప్పడం గమనించవచ్చు. షాపు పెట్టిన మాదన్న బంకు ముందు లైన్లో నించున్న వారిని చూసి మాదన్నకు ఆనందం కలగడం గమనించవచ్చు. మాదన్న పాత్ర ద్వారా వృత్తులు నశించకూడదనే విషయాన్ని చెబుతున్నాడు.

### 3.3.7.3. మహావిద్వాంసుడు

కులంకంపులో ఉన్న జనాల్ని నిద్రలేపి చైతన్యవంతం చేయడానికి మహావిద్వాంసుడు బయలుదేరాడు అని ఈ కథ ద్వారా చెప్పవచ్చు. ఎందుకంటే ఈ దేశంలో కులం కన్నా గుణం గొప్పది. అనేది చాలా కాలం నుంచి వస్తున్న నానుడి. అయితే ఈ కథ చదివిన తర్వాత గుణం కన్నా కులం గొప్పది అని తెలుస్తుంది. ఎలాగంటే 'కన్నదాసు కచేరీ విని శభాష్ అన్నారు. ఏమి రాగాలాపన ఏమి కల్పనా ఏమి ప్రస్తానం అని పొగిడారు. ఆ తర్వాతనే మొదలైంది. కన్నదాసు ఏ వూరి వాడు? ఏ కులం

వాడు? అంటూ ఆరా తీశారు. ఏదో అపచారం జరిగినట్లు బాధపడ్డారు. మాటల్లో తేడా చూపించారు.'[8] ఇలా ఫలానా కులం అని తెలిసేసరికి వాళ్ళలో ఏదో తెలియని తేడాలు కన్పిస్తున్నాయి. ఇది ఇప్పుడే కాదు జాషువ గారు ఒక పద్యంలో తను పడిన బాధను తెలియజేశాడు.

"నా కవితా వధూటి వదనంబు నెగాదిగ జూచి రూపురే
ఖా కమనీయ వైఖరులు గాంచి భళిభళియన్న వాడే మీ
దే కులమన్న ప్రశ్న వెలయంచి చివాలున లేచిపోవుచో
బాకున గ్రుమ్మినట్లగు పార్థివ చంద్ర ! వచింప సిగ్గగున్"[9]

జాషువ తను ఎదుర్కొన్న కులవివక్ష సంఘటనను గురించి పై పద్యంలో తెల్పాడు. అలాగే తుమ్మల రామకృష్ణ మహావిద్వాంసుడు కథలో కులవివక్ష వల్ల ఎంతో జ్ఞానం ఉన్నా కూడా సరైన గుర్తింపు రాదు అని తెలియజేశారు.

ఇలా ఎంతో నైపుణ్యం ఉన్నా కూడా కుల వివక్ష వల్ల మానసికంగా బాధపడుతూ సమాజంలో రానించలేకుండా ఉన్నారు. కాబట్టి ఈ లోకంలో కులం లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉంది అని తెలుస్తుంది. ఈ కథ ప్రధాన ఉద్దేశం ఏమిటంటే జ్ఞానం ఎంత ఉన్నప్పటికీ మనిషిని కులంతో ముడిపెట్టి చూసే పద్ధతి భారతదేశ విష సంస్కృతి పోవాలని ఆకాంక్షిస్తూ రాసిన కథ మహావిద్వాంసుడు.

### 3.3.7.4. దృశ్యాదృశ్యం

జి. వెంకట కృష్ణ రచించిన 'చిలుకలు వాలిన చెట్టు' అనే సంపుటిలో 'దృశ్యాదృశ్యం' అనే కథలో ఆనంద్ తను ఉన్నవారు శ్రీశైలం డ్యామ్ ముంపుకు గురౌతుందని తెలిసి బాధతో గంగిరెడ్డి సలహాతో కర్నూల్లో షాపు అద్దెకు తీసుకుని మంగలి వృత్తి చేసుకుంటాడు. పదెళ్ళు గడిచిపోయాయి. కష్టమర్లు ఎక్కువయ్యారు. ఓనర్ వచ్చి నెల రోజుల్లో ఖాళీ చేయాలి అని చెప్పేసరికి ఆనంద్ గుండె పగిలినట్లయ్యింది ఆనంద్‌కి గంగిరెడ్డి కొడుకు హనుమంతరెడ్డి, ఆనంద్ ఒకే ఊరివాళ్ళు ఐనందుకు ఆనంద్ రెడ్డి దగ్గరకు వెళితే చూసి చూడనట్టు ప్రవర్తిస్తాడు. గంగిరెడ్డి కుటుంబానికి ఆనంద్ తల్లిదండ్రులు చేసిన సేవలను తండ్రి గుర్తు చేస్తూండేవాడు.

ఆనంద్ కొడుకు రవికి షాపు కాళీ చేయమనే విషయం తెలిసి ఇన్నేళ్ళయినా రెండు సెంట్లు భూమి కొనుక్కోలేదా నాయనా అని అడుగుతాడు. చివరికి షాపు ఓనర్ నారాయణ రెడ్డి ఖాళీ చేయిస్తుంటే తన సామాన్లు వేరే షాపులోకి మార్చుకుంటూ తనలో సజీవంగా ఉంచుకున్న ఊరి చిత్రాన్ని హనుమంతరెడ్డి ద్వారా బలవంతంగా చెరిపాడు.

పై కథలో ఉన్న ఊరును వదిలివెళ్ళాలన్నప్పుడు ఆనంద్ పడే బాధ, ఆలోచనలు వేరే ఊరు వదిలి ఎలా బతకాలి అన్న ఆలోచనలతో సతమతమవుతూ వుంటాడు. మంగలి షాపును పెట్టుకొని జీవితాన్ని సాధిస్తున్న ఆనంద్ రవి చదువుకి ఇంటి పోషణకి, తల్లిదండ్రుల ఆరోగ్యానికి మందులకు మాత్రమే సరిపోయే చాలించాలని డబ్బు ద్వారా మధ్య తరగతి బతుకులను చిత్రించారు. షాపు ఖాళీ చేయమన్నప్పుడు ఒక ఊరివాడైన హనుమంత రెడ్డి దగ్గరికి వెళ్తే చూసిచూడనట్టు డబ్బు పెరిగే కొద్ది మనుషుల ఆలోచనలు ఎలా వుంటాయో హనుమంతరెడ్డి పాత్ర ద్వారా అహంకారాన్ని చూపించాడు. ఆనంద్ వాళ్ళ తల్లిదండ్రులు గంగిరెడ్డికి చేసిన సేవలు మరచిపోయి కృతజ్ఞతా భావంలేని, అధిక కులాల మనస్తత్వాలను చిత్రిక పట్టాడు. స్థలానికి ఎంత విలువ వుందో  ఈ కథలో చెప్పాడు. చివరగా రచయిత చెట్ల వేళ్ళ మాదిరి దిగిన బంధాలు ఒక ఊరిలో, ఒక ప్రాంతంలో తెంచుకుని వేరే చోటికి వెళ్ళాలంటే ఎంత యాతన అనుభవించాడో ఆనంద్ పాత్ర ద్వారా చూపించాడు.

### 3.3.7.5. నీ లీల పాడెద దేవా:

జి. ఉమామహేశ్వర్‌గారు రాసిన 'నీ లీల పాడెద దేవా' అనే కథలో మంగలి వృత్తిలో తండ్రి తన కొడుక్కి సన్నాయి నేర్పుతుంటాడు. ఆ వృత్తి చేయడం యిష్టం లేక, సన్నాయి నేర్చుకొనే ఆసక్తిలేక తండ్రికి చెబితే దేవుడు మనకు సల్లంగ ఒక దారి చూపినప్పుడు ఆ దారెమ్మట పోవాలి అని అంటాడు. తన కొడుకు నేనెంత నేర్చుకున్న నాకు రావటం లేదు అంటే ఏదైనా సాధన చేస్తే కానీ రాదు నీకు పన్నేండేళ్ళే కాబట్టి బాగా నేర్చుకోవచ్చు అని చెప్తాడు.  పెళ్ళి జరగాలంటే బాపనొల్లు మంత్రాలు చదవాలా, మేదరోడు పందిరేయ్యాలా. నేసేవోళ్ళు గుడ్డలియ్యాలి. కంసాలొల్లు నగానట్రా చెయ్యాలి. మాదిగొల్లు, యనాదొళ్లు ఎవరి పనివాళ్లు చేయాలి అంటూ వృత్తుల గురించి రచయిత చెప్పాడు.

పెళ్ళికి మనం ముందుండి మేళాలు వాయిస్తే కాని మొదలుపెట్టరు కానీ మనం అంటే ఎందుకింత చిన్నచూపు చూస్తారు. నీకు పద్దెండేండ్లే కదరా ఎందుకింత పెద్ద మాటలు అని కొడుకును మాట్లాడకుండా చేస్తాడు. అయినా శృతి తప్పితే ఎవరు పట్టించుకుంటారు అని అడిగితే మనం డబ్బు తీసుకుంటున్నాం మనవృత్తికి మనం న్యాయం చేయాలి అన్న మాట ద్వారా వాళ్ళ వృత్తిపై వారికి ఎంత గౌరవం వుందో తెలుసుకోవచ్చు. నువ్వు ఇన్నేళ్ళుగా సన్నాయి వాయిస్తున్నావు. నీ కష్టం ఎవరైనా పట్టించుకున్నారా అని అడుగుతాడు. ఇవన్ని అడిగినందుకు తన కొడుక్కి సన్నాయి వాయించడం ఆసక్తి లేదని, ఆ వృత్తి అంటే ఇష్టం లేదని తెలుసుకున్నాడు. ఈ కథలో వృత్తిని దేవుడిచ్చిన వరంలా భావిస్తాడు. వృత్తిపై అతనికున్న గౌరవాన్ని ఈ కథ ద్వారా తెలుసుకోవచ్చు.

### 3.3.7.6. మంగలి వృత్తి ఇతర కథలు

రామిల్లి బాలక్రిష్ణమూర్తి రాసిన కథల సంపుటి భజంత్రీ కథలు. ఇందులో **పనసపండు** అనే కథలో అగ్ర వర్ణాలకు, పంచములకు మధ్య ఎంత తేడా ఉందో సమాజంలో మంగలి కులస్తులు తమవృత్తిని కేవలం అగ్రవర్ణాలకు, మిగిలిన వర్ణాలకే చేయాలి గానీ, తక్కువ కులాలుగా భావించే వారికి (మాదిగ, మాల) తమ వృత్తిని చేయనీయని దౌర్భాగ్యపు వ్యవస్థ గురించి తెలియజేయడం ఈ కథ ఉద్దేశం. అలాగే **కత్తీకత్తెర** అనే కథలో మంగలి వృత్తి వాళ్ళని మేర పేరుతో జరిగే మోసాన్ని తెలియజేయడం జరిగింది. అంటే సంవత్సరానికి గానీ ఎంతో కొంత ధాన్యం ఇవ్వడం. అది అందరు ఇవ్వరు పని మాత్రం అందరికి చేయాలి. **మా అమ్మ తడాఖా** అనే కథలో కుల వృత్తులు చేసేవాళ్ళు ఎక్కువ ఆత్మాభిమానంతో బతుకుతుంటారు. అది దెబ్బతిన్నదో వారు ఆ వృత్తిని వదిలి వెళ్ళిపోతారు అని చెప్పడం ఈ కథ ఉద్దేశం. అలాగే **విబూది మంత్రం** అనే కథలో కులవృత్తిని నమ్ముకొని బతికే వారు వాళ్ళ ఇంటిపెద్ద ఏదైనా అనారోగ్యం వస్తే వాళ్ళ కుటుంబ పరిస్థితులు ఎంత దీనంగా దిగజారిపోతాయో ఇందులో తెలియజేశాడు. అలాగే **పాటల పీక** అనే కథలో వృత్తి కులాలు చేసేవాళ్ళు అందరితోనూ వినయంగా బానిసలాగా మెలగాలి గానీ స్వతంత్రంగా బతికే పరిస్థితి ఒకప్పటి సమాజంలో లేదు అని బాలక్రిష్ణమూర్తి తెలియజేశాడు. ఆ తర్వాత **సన్నాయి గురువు** అనే కథలో

గురువు శిష్యునికి పాఠాలు చెప్పకుండా తన సొంత పనులకు ఏ విధంగా ఉపయోగించుకున్నాడో తెలియజేశాడు. అలాగే 'ముసుగేస్తే అంతే, పులి మహారాజు, నా మంగలి మేళం, మాఅమ్మకికూడా తెలుసు, భలే చిన్నస్వామి, ఉజ్జోగమొచ్చింది, భజంత్రీలు వంటి కథల్లో మంగలి కులస్థుల బాధలను బాలక్రిష్ణమూర్తి గారు తెలియజేశారు.

మంగలి వృత్తికి సంబంధించి తర్వాత కథలు రాసిన వ్యక్తి జిల్లెల బాలాజీ. ఈయన **వొంతు** అనే కథలో మంగలి వృత్తిని వదిలి ఉద్యోగం చేసి మంచి జీవితాన్ని గడుపుదాం అనుకునే వృత్తికారుల పిల్లలకు నిరుద్యోగం అనే పెద్ద సమస్య జీవితాన్ని ఎలా అతలాకుతలం చేసిందో తెలియజేశాడు. అలాగే **సజీవం** అనే కథలో కాలంలో వచ్చిన మార్పులకు తగినట్లుగా కులవృత్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వట్లేదు. దానివల్ల కులవృత్తుల వాళ్ళ స్థితి పూటగడవడం కూడా ఇబ్బందిగా ఉంది అనే విషయాన్ని తెలియజేశాడు. ఆ తర్వాత **కొలువు** అనే కథలో కులవృత్తి చేసేవాళ్ళు తమ వృత్తిని ఏ విధంగా అమితంగా ఇష్టపడి పని చేస్తారో అనే విషయాన్ని ఇందులో తెలియజేశాడు. **జ్వలనం** అనే కథలో మంగలి కులంలో మేళం మగవాళ్ళే కాదు ఆడవాళ్ళు వాయిస్తారు. అయితే వారిపట్ల సమాజంలో ఉన్న చిన్నచూపు గురించి తెలియజేశారు కథకుడు.

మంగలి వృత్తి గురించి **మావూరి మంగలి కథలు** అనే కథా సంపుటాన్ని రచించిన మూరిశెట్టి గోవింద్ అభినందనీయుడు ఎందుకంటే తను ఆ కులానికీ సంబంధించిన వ్యక్తి కానప్పటికీ ఆ కులంలో ఉన్న బాధ ప్రయాసలను గురించి ఒక పుస్తకం వేయడం. అంటే ఎవరికైనా తాను అనుభవిస్తే గానీ దాని బాధ తెలియదు అంటారు, కానీ హృదయం ఉంటే అనుభవించకపోయినా స్పందించే గుణం ఉంటే చాలు బాధలు అర్థమవుతాయి ఆ బాధలను కథలాగా రచించవచ్చు అని ఈ కథకుడు నిరూపించాడు.

### 3.4. చాకలి వృత్తి చరిత్ర :

కైలాసంపైన పరమేశ్వరుడు పార్వతీదేవితో కలిసి వున్న సమయంలో దేవాసురులందరూ అక్కడ శివుని స్తుతిస్తుండగా దక్షుడు అక్కడికి వస్తాడు. శివుడు వారినందరిని గౌరవించిన అనంతరం దక్షుని గౌరవించాడు. అందుకు దక్షుడు శివుడు తనని అవమానించినట్లు భావించి,

కోపగించి ప్రతీకారంగా ఒక యాగాన్ని చెయ్యడానికి నిశ్చయించుకొంటాడు. దేవతలు, మునులు అందరినీ ఆహ్వానించి శివుడు లేకుండా యజ్ఞాన్ని ప్రారంభించాడు. అయినా పార్వతి ఆ యజ్ఞగుండం వద్దకు వెళుతుంది. దక్షుడు తన కూతురైన పార్వతిని, అల్లుడైన శివుడిని పట్టించుకోడు. పార్వతి అవమాన భారంతో యజ్ఞగుండంలోకి దూకి ఆత్మాహుతి అవుతుంది. ఈ విషయం తెలిసిన శివుడు వీరభద్రున్ని దక్షయజ్ఞాన్ని నాశనం చేసి రమ్మని పంపుతాడు. దక్షయజ్ఞాన్ని సర్వనాశనం చేసిన తర్వాత, త్రిమూర్తుల వద్దకు వెళ్లి దక్షున్ని చంపి కాల్చి, మాడ్చి, ఊడ్చి వేశానని చెప్తాడు వీరభద్రుడు. అప్పుడు త్రిమూర్తులు యజ్ఞాన్ని నాశనం చెయ్యమంటే దానితోపాటు స్త్రీ హత్య, శిశు హత్య, బ్రహ్మహత్యలు కూడా చేసి పాపి అయ్యావు. కాబట్టి నీ నీడ మాపై పడకూడదు. నువ్వు పాలగుండంలో స్నానం చేసి మడేలయ్య అవతారం ఎత్తమంటారు. అప్పుడు వీరభద్రుడు పాలగుండంలో దూకి భీకరించే సరికి, ఆ భీంకారానికి ఇద్దరు ప్రవాస కర్తలు పుడతారు. వాళ్లే మడేలయ్య, మాచయ్యలు. మడేలయ్య బట్టలు ఉతకడం, మాచయ్య దేవునికి పూజ చేయడం చేస్తుండేది. మాచయ్య అన్నం ఆహారం లేకుండా పూజలోనే ఉండేది. ఎవరైనా వచ్చి ఇస్తేనే తినేది. లేకుంటే లేదు. ఒకరోజు బాగా ఆకలి వేసిన మాచయ్య, మడేలయ్య అడుక్కుని తెచ్చుకున్న అన్నాన్ని ఒక్కడే తింటాడు. స్నానం చేసి భోజనానికి వచ్చిన మడేలయ్య కోపించి మాచయ్యతో పంచినదాన్ని మారుపంచుడయితే లేదు. నేను అడుక్కున్న అన్నాన్ని నువ్వు తిన్నోనివి *కాబట్టి యాడాదికోసారి అర్తివాడివయ్యి నా ఇంటికి వస్తే నీకు త్యాగం ఇస్తానంటాడు*. అందుకే వీరి మధ్య మంచం పొత్తు ఉన్నప్పటికీ వియ్యపు పొత్తు లేదు. చాకలి వారికి మాచయ్యలు ఆడబిడ్డలు వంటివారు. అందుకే ఆడబిడ్డ దీవెన జంగం దీవెనతో సమానం అంటారు.

వీరభద్రుని అవతారం అయిన మడేలయ్య నూటముప్పది కోట్ల దేవతలు విడిచిన వస్త్రాలను పాపపరిహారం చేసుకోవడానికి పన్నెండు సంవత్సరాలు పిండుతాడు. పన్నెండు సంవత్సరాలు పిండడం పూర్తయిన తరువాత ఒకసారి పరమశివుడు మడేలయ్యను పరీక్షించదలిచి వృత్తిపరమైన కఠినమైన పరీక్షలకు గురిచేస్తాడు. ఆ పరీక్షల్లో నెగ్గిన మడేలయ్యకు శివుడు ప్రత్యక్షమై ఏదైన వరం కోరుకొమ్మంటాడు. అప్పుడు మడేలయ్య తనకు చాకలి వృత్తి కావాలని; వండని కూడు, వడకని బట్ట, పిండని పాడి ఇంటి ముందు తడి వస్త్రాలు పొడి వస్త్రాలు తరగకుండా ఉండాలని ఎటువంటి రాజపుంగవులు కోకలు అయినా తాము ధరించినప్పటికీ తమనేమి అనకుండా ఉండాలని

కోరుకుంటాడు. అప్పుడు పరమశివుడు అలాగేనని దీవించి *ముందుగా నీకు అన్నం పెట్టినవారు ముక్తి పొందుతారు. పెట్టనివారు నరకం వెళతారు. మరుజన్మలో బండకింద కప్పగా జన్మిస్తారు. ఇండ్లలో ఏ శుభకార్యం జరిగినా నీకు కట్నాలు కానుకలూ ఇస్తారని* ఆశీర్వదించి మాయమవుతాడు. ఈ విధంగా జీవించే మడేలయ్య వంశం వారే చాకలివారు.

### 3.4.1. మాచయ్య పటం కథ :

మడేలయ్య తెచ్చుకున్న అన్నాన్ని మాచయ్య తిన్నాడు కాబట్టి ఆయన వంశస్తులు పటం సహాయంతో చాకలివారికి స్థంభపురాణం, పార్వతీ కళ్యాణం, దక్షయజ్ఞం, మడివేలు పురాణం వంటి శివపురాణాలకు సంబంధించిన కథలు చెప్తారు. ఈ పటంని వరంగల్ జిల్లా, చేర్యాల గ్రామంలో తయారు చేస్తారు. ఈ నకాశి చిత్రకారులు నాలుగు అడుగులు వెడల్పు ఆరుగజాల నుండి ఇరవై గజాల పొడవు ఉన్న నూలుగుడ్డను తడిపి దానికి గంజి రాసి ఆరిన తరువాత తిరిగి చింతగింజల గంజి రాసి ఎండబెడుతారు. తరువాత తాము స్వయంగా స్పటికాల రాళ్ళతో మసి, పిడకల బొగ్గు, తరకి చెట్టు బంకతో కలిపి తయారు చేసుకున్న రంగులతో బొమ్మలు వేస్తారు. వేదిక : కథ చెప్పే ప్రదేశంలో వెడల్పు ఎనిమిది అడుగులు, పొడవు అయిదు అడుగులు ఉండేవిధంగా ఒక నాలుగు గుంజల పందిరి చేస్తారు. రంగస్థలం వెనుక భాగంలో తెల్లని పరదా గుడ్డ కడతారు. రంగస్థలం వెనుక భాగంలో తెల్లని పరదా గుడ్డ కడతారు. ముందు భాగానికి పైన కుచ్చుల పరదాతో అలంకరిస్తారు. వెనుక తెల్ల పరదా దగ్గర మరి రెండు గుంజలు నాటి గుంజల పైన చుట్టిన పటం కడతారు. కథ చెప్పేటపుడు ఈ పటంను పై నుండి క్రిందకు లాగుతూ ఉంటారు. ఈ విధంగా లాగుతున్నపుడు ఒక క్రమపద్ధతిలో కథకు అనుకూలంగా దృశ్యాలు వస్తుంటాయి. అదేవిధంగా కథ చెపుతున్నపుడు తప్పకుండా రాగిసన్నత్ ఉంటుంది. రాగి సన్నత్ రంగస్థలం మీద లేకుండా కథ చెప్పనివ్వరు. పటం దగ్గర కథ చెప్పే వ్యక్తి నిలబడి ఉండగా, ఎడమవైపుగా ఒక పక్కన వంతలు, వాద్యకారులూ ఉంటారు. కథకుడు చేతి బెత్తంతో పటం చూపుతూ కథను వచనంగాను, పాటగాను రాగయుక్తంగా వివరిస్తుంటే వంతలు వాద్య సహకారం ఇస్తూ వంతపాడుతూ కొనసాగిస్తుంటారు. మధ్య మధ్యన కథకుడు ప్రేక్షకులను ఉత్తేజితులను చేయడానికి ఎగరడం, హాస్యపు మాటలు చెప్పడం చేస్తుంటారు. కథకుడు చేతిలో బెత్తం, కాళ్ళకు గజ్జెలు, మెడకు రుమాలు, చేతికి వెండిపొంచి చెవులకు కుండలాలు, భుజాలపైకి పడుతున్న

జుట్టుతో మెడలో వెండి గొలుసులతో హుందాగా కనిపిస్తాడు. కథ మొదటి రోజు మొదలుపెట్టే ముందు ఊదుబత్తి ముట్టించి, కొబ్బరికాయ కొట్టి పటాన్ని క్రిందికి దించి మొదలుపెడతారు. పటంపై వైపున కడతారు. కాబట్టి పై నుండి క్రిందకు ఒక దృశ్యం తరువాత మరొక దృశ్యాన్ని లాగవలసి ఉంటుంది. పనుల కాలంలో ఎక్కువగా రాత్రిపూట కథ చెప్తారు. పనులు లేని తీరిక కాలంలో గ్రామాల్లో సంచార జీవనం చేస్తూ కథలు చెపుతుంటారు. పూర్వం గుర్రాలు ఉన్నపుడు గుర్రాల మీద సామాన్లు వేసుకుని వెళ్లేవారట. చాకలివారు ఇంటి పట్టునే వీళ్లు కూడా చూరు క్రింద ఆశ్రయం పొందుతారు. ఆ గ్రామంలో ఉన్నన్ని రోజులూ మాచయ్యలను పోషించాల్సిన బాధ్యత ఆ చాకలి కులస్థులదే. రాగి సన్నత్ : మాచయ్యల దగ్గర పూర్వం రాజులు ఇచ్చిన రాగి సన్నత్ ఉంటుంది. రాజులు లేక పాలకులు తమ ఇలాఖాలోని గ్రామాలలోని వివిధ కులాలను ఆశ్రయించడానికి ఉప కులాల వారికి (ఆయాకులాలపై ఆధారపడ్డ కులాలవారికి) ఉన్న హక్కును తెలియజేస్తూ రాసి ఇచ్చిన రాగి శాసనాన్ని సన్నత్ అంటారు. గ్రామంలోకి ప్రవేశించిన వెంటనే చాకలి కులపెద్దను కలిసి ఈ రాగి సన్నత్ అతనికి చూపించి త్యాగం ఖరారు చేసుకుంటారు. తరువాత కులపెద్దలు ఒక చాపలో ఉత్తరం లేదా తూర్పు వైపు ముఖం ఉండే విధంగా కూర్చుని రాగి సన్నత్ పైన కుడి చేయి ఉంచగా మాచయ్య వారికి బొట్టు పెట్టి, దీవనార్తి పెడతాడు. ఈ విధంగా అందరు కులపెద్దలకూ చేస్తాడు మాచయ్య. త్యాగం అంటే మాచయ్యకు హక్కు కింద చాకలి వారు ఇచ్చే డబ్బు లేదా ధాన్యం. కథ మొదలు పెట్టే ముందు స్నానం చేసి శుచిగా రంగస్థలం వద్దకు వచ్చి ముందు ఊదుబత్తులు ముట్టించి కొబ్బరికాయ కొడతారు. ప్రేక్షకులకు కుంకుమ బొట్లు పెడతారు. తరువాత ఓంకార్ విరాట్ తో కథ ప్రారంభిస్తారు. ఓంకార్ విరాట్ సృష్టికర్త. భూమి ఆకాశం చిమ్మచీకట్లలో ఉన్నపుడు ఓంకార విరాట్ మిణుగురు పురుగుగా అవతరిస్తాడు. ఈయనకు ఎడమవైపుగా ఆది మహాశక్తి వెయ్యి హస్తాలతో వెయ్యి ఆయుధాలతో నిలబడి ఉండగా కుడివైపున ఆది బసవేశ్వరుడు ఉంటాడు అని వీరి నమ్మకం. ఈ విధంగా ప్రారంభమైన శివపురాణంకు సంబంధించిన కథలు ఒక క్రమపద్ధతిలో చెప్పబడుతుంటాయి. వీరి కథలు వినడానికి చాకలివారే కాదు అన్ని కులాల వారు వీలును బట్టి వస్తుంటారు. కథ చెప్పడం పూర్తయిన తర్వాత మంగళహారతిలో ప్రేక్షకులు డబ్బులు వేసి మాచయ్యల వద్ద దీవెన పొందుతారు.

### 3.4.2. సామాజిక పాత్ర

పెళ్లిల్లలో చాకలి చేయాల్సిన సాంప్రదాయ పనులు చాలా వుంటాయి. దివిటి పట్టడం, "చాకలి సాంగెం" అనె ఒక కార్యక్రమం వుండేది. అది లేకపోతె చాలా లోటు. పంతులు గారు కూడా కొన్ని సందర్భాలలో చాకలి ఎక్కడ అని పిలుస్తుంటాడు. పెళ్ళి సందర్భంగా చాకలికి ప్రత్యేకించి డబ్బులు ఇవ్వరు. కాని అక్కడ తలంబ్రాలు పోసిన బియ్యం చాకలికే చెందుతాయి. అలాగే మంగళ స్నానం తర్వాత విడిచిన బట్టలు కూడా చాకలికె చెందుతాయి. జాతరలు, గ్రామ దేవతల పూజలందు చాకలే పూజారి. సమాజంలో ముఖ్యమైన పాత్ర వహించిన ఈ చాకలి వృత్తి ప్రస్తుతం పూర్తిగా కనుమరుగైనది. అప్పట్లో వంకల్లో వాగుల్లో ఎక్కడ పడితె అక్కడ నీళ్లు లభించేవి. వారి పని సులువయ్యేది. రాను రాను నీటి లభ్యత తక్కువయ్యే కొద్ది నీటి కొరకు పొలాలలోని బావుల వద్దకు పరుగులు తీసి, అవికూడ అడుగంటగా, రైతులు వరి పండించడం మానేయగా.. వారికి రావలసిన మేర సరిగా రాక, ఇలా ఎన్నో అడ్డంకులు ఎదుర్కొని క్రమంగా ఆ వ్యవస్థ కనుమరుగైనది. చాల తక్కువగా వుండే చాకలి కులం సామాజిక మార్పులతో చెల్లా చెదురై అంతరించి పోయింది. తరతరాలుగా బట్టలుతికిన చాకిరేవులలో చాకి బండలు నునుపు దేలి చాకలి వృత్తికి సాక్షిభూతంగా నేటికి అక్కడక్కడా పడి ఉన్నాయి. పల్లె ప్రజలు ఎవరి బట్టలు వారె వుతుక్కుంటూ కాలం వెళ్ల దీస్తున్నారు. కాకపోతె బట్టల మురికి అతి సులభంగా వదలగొట్టడానికి ఆనాడు లేని డిటర్జెంటులు, పౌడర్లూ, సబ్బులు, బట్టలు ఉతికే యంత్రాలు ఇప్పుడొచ్చాయి. పైగా మురికి అంతగా అంటని, అంటినా సులభంగా వదిలిపోయే టెర్లిన్, టెరికాట్, పాలిస్టర్ వంటి బట్టలు ఎక్కువైనాయి. దాంతో గృహస్తుల బాధ కొంత వరకు తీరింది. చాకలి లేని లోటు కొంత వరకు తీరింది. చాకలి వృత్తి కేవలం మురికి బట్టలను వుతకడం మాత్రమే కాదు.... అతనికి అనేక సామాజిక పనులు కూడా వుండేవి. అన్ని ప్రాంతాలలోను చాకలి వృత్తి ఇంచు మించు కనుమరుగైనది. ఎవరి బట్టలను ఎక్కువగా వారే వుతుక్కుంటున్నారు. మరి.... ఇతర సామాజిక కార్యక్రమాల సంగతి...... అవి ఏవంటే..... ముట్టు బట్టలను ఉతకడం, ఆడపిల్లలు సమర్థాడినప్పుడు స్నానం చేయించడము, పురుడు పోసినప్పుడు స్నానం చేయించడము, చావు వంటి అశుభ కార్యాలకు దివిటి పట్టడం, పెళ్ళి వంటి శుభకార్యాలకు దివిటి పట్టడం, ఇలాంటి కార్యక్రమాలు ఏనాడో కనుమరుగైనవి. పాత సంప్రదాయాలను మరువలేని వారు ఆయా సమయానికి ఒక చాకలి కులస్తుని అద్దెకు పిలిపించి తూ తూ మంత్రంగా ఆ కార్యక్రమం

జరిగిందనిపిస్తున్నారు. దీన్ని బట్టి చాకలికి ఆ రోజుల్లో ఎంతటి పరపతి ఉండేదో ఊహించుకోవచ్చు. అది ఆనాటి చాకలి ప్రాముఖ్యత.

### 3.4.3. చాకలి సామెతలు

1. చదువుకున్నోడికన్నా చాకలివాడు మిన్న.

వివరణ: నిరక్షరాస్యుడైన చాకలి వాడు తాను ఉతికిన బట్టలను పంచేటప్పుడు ఎవ్వరి బట్టలను వారి ఇంటికే చేరుస్తాడు. ఎక్కడా పొరబడడు. అంచేత చదివిన వాడికన్నా చాకలి మిన్న అనే సామెత పుట్టుకొచ్చింది.

2. చాకలి కూర.

వివరణ: చాకలి ప్రతిరోజు తాను బట్టలు ఉతికే వూరిలోని ప్రతి ఇంటికి వెళ్ళి అన్నం కూరలు తీసుకొస్తుంది. అలా తీసుకునేటప్పుడు అన్నాన్ని ఒక బుట్టలోనూ, కూరలను ఒక పాత్రలోను పోసుకుంటుంది. ఊరి వారి కూరలన్నీ ఒక పాత్రలోనే పోయించు కుంటుంది. అలా ఆకూరలన్ని కలగా పులగం అయిపోయి కొత్త రుచి వస్తుంది. ఆ విధంగా కలగాపులగం అయిన వాటిని చాకలి కూరతో పోలుస్తూ ఈ సామెతను ఉటకిస్తారు.

3. సరదాకి సమర్థాడితే చాకల్ది చీర పట్టు కెళ్ళిందట

వివరణ: ఆడ పిల్లలు సమర్థాడి నప్పుడు వారి వంటి పైనున్న బట్టలు చాకలికే చెందుతాయి. ఇది పల్లేల్లో ఒకనాటి సంప్రదాయము. దీనిని బట్టే ఒక సామెత పుట్టింది. అదేమంటే.....ఒక ఆడపిల్ల సరదాకి సమర్తైనట్లు అపద్దం చెప్పి ఎలా వుంటుందో చూడాలనుకున్నది. ఆ వేడుక ఎలా వున్నా చాకలి వచ్చి ఆ ఆడపిల్ల ఒంటిపైనున్న బట్టలన్నీ తీసుకెళ్ళి పోయిందట.. *సరదాకి సమర్థాడితె చాకలి వచ్చి చీరపట్టు కెళ్లిందట*. ఈ సామెతలో..... సరదాకి కూడా అబద్ధం ఆడ కూడదనే సందేశం ఉంది.

చాకలి అంటే శుభ్రపరచు అని అర్థం. వేటిని శుభ్రపరచడం అంటే బట్టలను. ఆ బట్టలను ఉతకడం, ఇస్త్రీ చేయడం అనేది వీరి ప్రధాన వృత్తి. అయితే ఈ వృత్తి ఎప్పటి నుండి చేస్తున్నారో కచ్చితంగా తెలియదు. అలాగే ఈ పనితో పాటుగా గ్రామాలలో సమాచారాన్ని చేరవేసేదానికి కూడా

చాకలి వాళ్ళను అప్పటి గ్రామీణ వ్యవస్థ నియమించుకుంది. అలాగే అగ్రకులాల వాళ్ళు ప్రయాణం అయితే వాళ్లకు ముందుగా వీళ్ళు వెళ్ళేవారు. ఇంకా పండగలు, ఊరేగింపులు వంటి సందర్భాలలో పల్లకీలు మోయడం కూడా ఈ చాకలి వాల్లే చేసేవారు. ఇలా అనేక పనులకు ఉపయోగించుకునే వారు పూర్వం. అయితే ఆధునికంగా వచ్చిన మార్పుల వల్ల చాకలి అంటే కేవలం ఇస్త్రీ చేసే వాల్లగానే మిగిలిపోయింది. ఇలాంటి వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న రాయలసీమ చాకలి వృత్తి వెతలను ప్రముఖ కథకులు కథలుగా మలిచి వారి అభ్యున్నతికి తమ వంతు కృషి చేసారు. ఆ కథలను ఇప్పుడు పరిశీలిద్దాం.

### 3.4.4. చాకలి వృత్తి కథలు

#### 3.4.4.1. పిండీకృత శాటి

ఈ కథా రచయిత కొలకలూరి ఇనాక్. ఈ కథ ఊరబావి అనే కథల సంపుటిలోనిది. ఈయన **పిండీకృత శాటి** ఈ పేరు పెట్టడంలోనే కథకునికి ప్రాచీన సాహిత్యంపై ఉన్న పట్టును తెలియజేస్తుంది. ఎందుకంటే ఈ పదాన్ని శ్రీ కృష్ణదేవరాయలు ఆముక్తమాల్యదలో ప్రయోగించాడు. **పిండీకృత శాటి** అంటే బట్టలు ఉతకడం అని అర్థం. ఇది ఒక చాకలి గూగుడి కథ. ఈ గ్రామంలో రత్తయ్య అనే వ్యక్తి పట్టుబట్టలు కోసం గూగుడు ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా వాటిని జాగ్రత్తగా తీసుకొని వెళ్తాడు. అంటే ఆనాటి గ్రామాలలో చాకలి వృత్తి చేసుకొని బతికేవాళ్ళు ఆ గ్రామ పెద్దల పట్ల ఎంత వినయంతో ప్రవర్తించారో ఈ కథ ద్వారా తెలుస్తుంది. ఇందులో ఆనాటి సాంఘిక జీవితంలో కులం అనేది ఎంత ప్రాధాన్యం వహించిందో తెలుస్తుంది. గూగుడు తన వృత్తికోసం సొంత ఇంటిని పొలాన్ని కోల్పోయిన దృశ్యం మనకు కథలో కనపడుతుంది.

#### 3. 4. 4. 2. మ్యార

కర్నూలు కథా సంకలనంలో 'డి.నాగమ్మ'గారు రాసిన 'మ్యార' అనే కథలో గోవిందస్వామి చాకలి వృత్తిని చేసుకుంటూ చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ తన కులపోళ్ళందరికీ సహాయం చేస్తూ మంచి పేరు సంపాదించుకున్నాడు. రాజాబాబు, రాంబాబు, గంగ పిల్లల్ని చదివిస్తున్నాడు. రాంబాబు

ఏ.పి.పి.యస్. పరీక్ష పాసై యం.డీ.ఓ.గా సెలెక్ట్ అయ్యాడు. రాజాబాబు తనకు పోస్టింగ్ ఇచ్చిన ఊళ్ళో చాకలి వాళ్ళ పరిస్థితి, చాకిరేవు మీద ఆధారపడి బతుకుతూ చాలిచాలని మ్యారతో జీవనం గడపడం, రాంబాబు మేనమామ ఊళ్ళో మ్యార పెంచమని గట్టిగా అడిగినందుకు ఊరినుండి వెలేయడం, రాంబాబు ఊరెళ్ళినప్పుడు అక్కడి సమస్య మ్యార పెంచడం ద్వారా పరిష్కారమవుతుంది. ఇదీ సూక్ష్మంగా కథ.

చాకలి వాళ్ళు మ్యారమీద ఆధారపడి జీవించటం చాకిరేవు కెళ్ళి బట్టలుతుక్కొని రావటం, ఊళ్ళో వున్న వాళ్ళకి సాయంత్రం బట్టలు ఇచ్చి రావటం వంటి సంఘటనలను చాకలి వృత్తి గురించి రచయిత్రి చెప్పింది. రాంబాబు యం.డి.ఓ. కాబట్టి లేబర్ యాక్ట్ ప్రకారం సంపాదన ఇస్తే కులం కనపడదు. వెట్టి కులాలు ఎదగకుండా వెట్టి చాకిరి చేసే కులాలకు రాజ్యాంగ సూత్రాలను భూస్వాములు కనబడకుండా చేస్తున్నారని రచయిత్రి చెప్పింది. పిల్లలను వృత్తిలోకి వదలకుండా బాగా చదివించాలని అందుకు రాజ్యాంగం కూడా సహకరిస్తుందని ఈ కథ ద్వారా చెప్పారు. కులవృత్తి ఏదైనా గొప్పగా వున్నప్పుడు గొప్పదే. ఆ వృత్తి వల్ల జీవితాలు బాగుపడకపోతే ప్రత్యామ్నాయాలు వెదుక్కోవాలి. అది మన అభివృద్ధికి కారణమైన దానిని ఆదరించవచ్చు, ఆరాధించవచ్చు. అడ్డుగా వచ్చినప్పుడు వదిలివేయవచ్చని, గ్రామంలో కులాన్ని పోషించి కోవడం అంటే మన వృత్తిలో మనం ఎదగలేక పోవటం అన్న వాక్యాల ద్వారా ప్రస్తుత కాలంలో వృత్తి ద్వారా జీవితాలు వెలుగు నిండవు అన్న విషయాన్ని గుర్తు చేశారు. పల్లెటూళ్ళలో ఒక ఊరికి ఒక్క కొడుకు మాత్రమే బట్టలుతక లేదు ఇంకొక కొడుకు కావాలని ఒక అమాయకుడు అంటాడు. ఆ అమాయకత్వాన్ని కొందరు మూర్ఖత్వం అనుకుంటారని రాంబాబు చెప్తాడు. బట్టలుతికి తీసుకు వస్తే పసువు నీళ్ళు చల్లి తీసుకుంటారు కుల వివక్ష చూపుతున్నారు. మ్యార పెంచమని అడిగినందుకు వెలేయడం ద్వారా ఆధిపత్య కులాల దౌర్జన్యం కన్పిస్తుంది. మ్యార పెంచడం కోసం కలెక్టర్ని వీలైతే సి.యం.ని కలిసి సమస్య వివరిద్దాం అన్నప్పుడు రాంబాబు పాత్ర ద్వారా చైతన్యంను కూడా గమనించవచ్చు. రచయిత్రి స్వయంగా డిప్యూటీ కలెక్టర్

కాబట్టి లేబర్ యాక్ట్  గురించి చెప్పి ప్రతి పనికి కూలి నిర్ణయించబడుతుందనే విషయాన్ని ఈ కథ ద్వారా రచయిత్రి చెప్పడం గమనించవచ్చు.

### 3.4.4.3. గంగమ్మ తల్లి సాక్షిగా

కె. సుభాషిణి రచించిన 'మర్మంమెల్ల గ్రహించితి తల్లి' అనే కథా సంపుటిలో 'గంగమ్మ తల్లి సాక్షిగా' అనే కథలో 'గంగమ్మ'ను చేయటానికి 'లచ్చుమ్మ' అలాగే తన చాకలి కులం వాళ్ళందరు కలిసి చేస్తారు. ప్రతి యింటిలో బియ్యం, బాళ్ళు, డబ్బు తేవడానికి సుభద్రమ్మ ఇంటికెళ్ళినప్పుడు సుజాత, ప్రసన్న ఇద్దరు కలిసి చదువుకున్నప్పటికి టీ కీ స్తోమత లేక ప్రసన్న ఇంటి దగ్గరే వుంటుంది. గంగమ్మ తల్లిని చేసేటప్పుడు భక్ష్యాలు వంటలు చేసుకొని  మేకపోతును బలివ్వడానికి కులంవాళ్ళు అందరూ కలిసి హంద్రీ కాలువకు వెళ్ళి గంగమ్మను చేస్తారు.

ఈ కథలో ప్రసన్న, సుజాత ఇద్దరూ పదవ తరగతి దాక కలిసి చదువుకున్నప్పటికీ ప్రసన్న ఆర్థిక స్తోమత వల్ల చదువు మానేసి వాళ్ళ జేజి వెంట బట్టలుతకటానికి వెళ్తుంది. ప్రసన్న సుజాత యింటికి వెళ్ళినప్పుడు ముట్టు బట్టలు పిండెయ్యమని సుభద్రమ్మ చెప్పినప్పుడు అన్ని గుర్తు చేసుకుంటూ పిండేస్తుంది. సుజాత పాత్ర ద్వారా కులాల మధ్య బేధాన్ని చూపారు. సుజాత, ప్రసన్ని స్నేహితులైనప్పటికీ ఆ వృత్తివారు ఐనందువల్ల బట్టలు పిండేయడం ద్వారా ప్రసన్నను ఎంతో ఆలోచింపజేస్తుంది. సుభద్రమ్మ బియ్యం, బాళ్ళు, 2ము రూపాయలు ఇచ్చి మీ పనే బాగుంది. అన్నీ మా దగ్గరే తీసుకుని పండుగ చేస్తారు అంటుంది. ప్రసన్నకు వాళ్ళ జేజి కమ్మలను 5ముము రూపాయలు కుదువపెట్టి డబ్బులు తెచ్చుకుంటుందని తెలిసినప్పుడు  ఆ 5ముము రూపాయలతో నన్ను చదివించొచ్చు కదా! సుభద్రమ్మ అన్నీ మాదగ్గరే తీస్కొని పండుగ చేస్కుంటారంటుంది అని జేజిని అడుగుతుంది. ఈ పండుగ ఎందుకు చేస్తారంటే వానలు కురవాలని, పంటలు పండాలని, వంకల్లో, ఏట్లో నీళ్ళుంటే మనం బట్టలుతుక్కుని దీని మీదనే బతకాలి అన్నప్పుడు చాకళ్ళ వృత్తి ఏవిధంగా వుంటుందో చెప్పారు. ఇట్లాగే బతకాలా చదువుకోవద్దా అనడిగితే ఇది మనకి దేవుడిచ్చిన వరం అని ఇది మన వృత్తి అని చెబుతుంది. బ్రాహ్మణుడైన కాంతారావు కొడుకును టీచర్ చేయించాడు. కాపోళ్లైన

సుజాతను చదివిస్తున్నారు మరి మనం మాత్రం వృత్తి చేసుకొని ఎందుకు జీవించాలి  అన్న మాటలకు జేజి పలుకు లేదు. టీచర్ని చేయడం తన కులవృత్తికి ప్రత్యామ్నాయంగా గమనించవచ్చు.  కమ్మలు తాకట్టు పెట్టి మూడు రూపాయల వడ్డికీ తెస్తే అసలు అంతా పట్టుకొని మిగిలిన జీతం సంవత్సరం ఆఖర్లో ఇచ్చే సేటు దోపిడితనాన్ని, శ్రమ విలువలను గుర్తించలేని వాళ్ళు సమాజంలో వున్నారు. సుభద్రమ్మ మాటలు ద్వారా తను ఇచ్చిన బియ్యం,బ్యాళ్లు 2ము రూపాయలు వస్తువులతోనే పండుగ చేస్తారనంటుందని ఆడిగినప్పుడు వాళ్ళు ఎలా మాట్లాడిన ఊరకుండాలి. నువ్వు చిన్న పిల్లవి అని ప్రసన్నను జేజి అన్నప్పుడు సుభద్రమ్మ శ్రమదోపిడికి వెల కట్టలేని వస్తువులు ఇచ్చి కూడా సూటిపోటి మాటలతో బాధ పెడుతుంది. పదవ తరగతి దాకా చదువుకున్న ప్రసన్న మాటల ద్వారా ఈ వృత్తిలోనే వుండాలా చదువుకోవడానికి హాస్టల్స్ ఫ్రీగా వున్నాయని చైతన్యమైన మాటలు ద్వారా ఆలోచింపజేస్తుంది. సుభద్రమ్మ అహంకారం. డబ్బుకన్న వాళ్ళ మనస్తత్వం, సేటు యొక్క దోపిడితనంను రచయిత్రి బాగా చెప్పింది.

### 3.4.4.4. కాలిన గూడు

జి. వెంకటకృష్ణ రచించిన 'కాలిన గూడు' కథలో నరసింహులు తన భాగానికి వచ్చిన 13 ఇండల్లో 5 ఇండ్లవారు ఖాళీ చేసి వెళ్ళిపోయేసరికి జీవనం గడవడం కష్టమై తను ఊరొదిలి కర్నూల్లో బ్యాంకు లోను ద్వారా షాపు పెట్టుకొని బట్టలుతికి, ఇస్త్రీ చేసిచ్చేవాడు చేతి నిండా పనుండేది. పండక్కి యింటికెళ్ళినప్పుడు తల్లిదండ్రులకు కొత్త బట్టలు తీసుకెళ్తాడు. రంగసామి రెడ్డి పిలుస్తున్నాడు పొలం బేరం పెడతాడు రమ్మన్నాడంటే కమీషన్ కోసమని తెలుసుకొని రంగసామి మాటలు లెక్కచేయకుండా వెళ్ళిపోయిన రెండు రోజులకే బంకు తగుల బెట్టేస్తారు. డిగ్రీ చదివిన నాగరాజు బంకు తగులబెట్టారంట కదా కంప్లైంట్ ఇవ్వలేదెందుకు అనడిగితే తెలిసీ ఏమి చేయలేను అన్నప్పుడు మన కులపొళ్ళపై జరుగుతున్న అన్యాయాలను జరగనీయకుండా రజక సంఘం పెడుతున్నానని ఆదివారం సంఘం మీటింగుంది రమ్మని చెప్పి వెళ్ళిపోతాడు. ఇది స్థూలంగ కథ.

నరసింహులు టౌనుకెళ్ళి బాగా బతుకుతున్నాడన్న విషయం తెలిసి రెడ్డి కింద బతుకుతున్న

రంగసామి నరసింహులు బంకును తగులబెట్టడం, ఆ పని చేసిన వారు తెలిసినప్పటికీ నరసింహులు ఏమి చేయలేకపోవటం రెడ్డి, రంగస్వామిల దౌర్జన్యం చూపించాడు. ఆ ఊరిలో కింది కులంవాడు పక్కూరికెళ్ళి బాగు పడితే చూసి ఓర్వలేని తనంను చూపించాడు. పొలాలు అమ్మేటప్పుడు కమీషన్ అడగడం ద్వారా ఈ వ్యవస్థను చూపటం, ఈ కులపోళ్ళకు చెందిన నాగరాజు డిగ్రీ దాకా చదువుకుని వీళ్ళపై జరిగే దౌర్జన్యాలను ఆపడానికి 'రజక సంఘం' పెడుతున్నానని చెప్పడ్డం ద్వారా చైతన్యం, దోబీఘాట్, మ్యార పెంచమనే అంశాలను పైవారి దృష్టికి తీసుకెళ్ళాలని నాగరాజు చెప్పినప్పుడు నరసింహులు ఆనందం, ఊళ్ళో వాళ్ళు కూడా సంఘంలో చేరుతారని చెప్పాడు అభివృద్ధి సాధించాలి అని ఈ కథలో చెప్పడం గమనార్హం. నరసింహులు ఊరు వదిలి వెళ్తుంటే మా మురికి బట్టల ఎవడుతుకుతాడు నువ్వు వెళితే నీ కత చూస్తానన్నప్పుడు నరసింహులు ఊరు వదిలెళ్ళిన ఐదిండ్ల రెడ్లని పిల్చుకరా నేను ఊర్లనే వుంటానన్నప్పుడు నరసింహులు ఎదురు చెప్పి ఊరెళ్ళడం ముందునుంచి నరసింహులు పాత్ర రచయిత చైతన్యవంతంగా నడిపాడు.

### 3.4.4.5. చాకలి వృత్తి  ఇతర కథలు

చాకలివృత్తి నేపథ్యంగా ఇంకా రాయలసీమ నుండి రాసాని సురసాగరమథనం, నేను బతకలేను సిన్నమ్మ అనే కథను జి. ఆర్. మహర్షి,  న్యాయం అనే కథను మధురాంతకం నరేంద్ర, ఇంకా వినోదిని, మోహన వంటి ప్రసిద్ధ కథకులు కథలు రాశారు. మూరిశెట్టి గోవింద్ గుర్రప్పబడి చాకిరేవు కథలు అనే పుస్తకాన్ని తీసుకొని వచ్చాడు. వీరు రాసిన కథలలో ప్రధానంగా కులవివక్షతో భాధపడే చాకలి వాళ్ళ స్థితిగతులు తెలుస్తాయి. ఆ వృత్తి వల్ల వాళ్ళకు కనీసం పూటగడవడం కూడా కష్టమవుతుంది. కాబట్టి వారిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని తమ కథలలో  తెలియజేశారు.

## 3.5. చేనేత వృత్తి చరిత్ర :

### 3.5.1. పద్మశాలీ అర్థ వివరణ

చేనేత వృత్తి మొదట పద్మశాలీలు చేసేవారు కాబట్టి పద్మశాలి గురించి తెలుసుకుందాం.

పద్మశాలీ : పద్మశాలీ అమరకోశం ద్వారా గ్రహిస్తే అది ఈ విధంగా ఉంది. పద్మశాలీ అనేది రెండు పదాల కలయిక పద్మము మరియు శాలి (పద్మ+శాలి = పద్మశాలి) వాక్యాలకు అమరకోశము వివరణ ఇవ్వలేదు కేవలం పదాలకు మాత్రమే వివరణ ఇస్తుంది.

**పద్మ(ము) :** "పద్యతేఁత్రలక్ష్మీరితిపద్మ:"(అమరకోశము)లక్ష్మిబ్రహ్మలు, సరస్వతి శివుడు, పార్వతి విష్ణువులను అన్నా చెల్లలుగా పండితులు వివరిస్తారు. ఇందుకు గల కారణం ఒకే తత్వమును వీరు కలిగి ఉండుట వలన ఈ విధంగా పండితులు వివరించడం జరిగింది. తెలుగులో కూడా ఇదే అర్థం వచ్చును.

**శాలి** : "శాల్యన్తే శ్లాఘ్యన్తే జనైరితి శాలయః (శాలి)" జనుల చేత పొగడబడునది.

పద్మశాలీ (లి) అనగా వృద్ధి పొందుట వలన పొగడబడినవారు లేదా వృద్ధి పొందుట వలన ప్రకాశించిన వారు అని అర్థం. ఇక్కడ వృద్ధి అనగా సృష్టించుట, పైకి ఎగబ్రాకుట, మార్పుచేయుట, కొత్తదానిని ఆవిష్కరించుట మొ.. లగు నానార్థములు ఉన్నాయి. అన్ని కూడా అత్యుత్తమమైన ప్రతిభ కల్గిన అని మూలార్థం. పద్మశాలి అనునది ఒక బిరుదు. ఇలా బిరుదు పొందిన వారి సమూహాన్ని పద్మశాలీలు అని అంటారు.

### 3.5.2. పద్మశాలి ఎవరు?

భృగువంశ సంజాతుడు అయిన మార్కాండేయ మహాఋషి ఔరస పుత్రుడు అయిన వేదశీర్షుడే (భావనాఋషి) ఈ పద్మశాలి. వస్త్ర నిర్మాణం చేసి దేవ, ఋషి, మానవాదుల మానాలను సంరక్షించుట వలన సాక్షాత్ శ్రీ మహావిష్ణువు ద్వారా ఈయన ఈ బిరుదును పొందాడు. ఇలా పొందిన మొట్టమొదటి వ్యక్తి కూడా ఈయనే. ఈ పద్మశాలీ అనే బిరుదును భావనాఋషి నూర్గురు పుత్రులు పొందడం వలన ఈ సమూహం పద్మశాలి కులం అయ్యింది.

### 3.5.3. కులం మూలాలు

**పురాణాలలో వంశ ప్రస్తావన**

పద్మశాలీ వంశానికి (కులము) మూలం భృగు వంశం. ఈ భృగు వంశంను భార్గవ వంశం అంటారు. భృగువు నుంచి ప్రారంభం అయిన వంశం మార్కండేయ మహాఋషి పుత్ర, పౌత్రుల ద్వారా పద్మశాలిగా మారింది. ఈ వంశానికి మూలపురుషుడు మార్కండేయ మహాఋషి ఈయనద్వారానే ఈ కులం లేదా వంశం ఏర్పడింది.

బృగు (భార్గవ) వంశ ప్రస్తావన పురాణేతిహాసాలలో ఉంది. కేవలం పద్మశాలీ (లి) (మార్కండేయ) వంశ లేదా కుల ప్రస్తావన మార్కండేయ పురాణం రుద్రసర్గంలో, విష్ణుపురాణం, ప్రథమఖండం, ధశమాధ్యాయంలో, వాయు పురాణం ఋషివంశ వర్ణనలో, పద్మ పురాణం, ఉత్తరఖండం, మాఘస్నాన ఫలంలో, ఇతిహాసం అయిన మహాభారతం ఆదిపర్వం, ద్వితీయఖండంలో, ఉపపురాణం అయిన భార్గవ పురాణంలో, ఇంకా కులపురాణం అయిన భావనారాయణ చరిత్రలో ఈ పద్మశాలి (లీ) (మార్కండేయ వంశ (కుల) ప్రస్తావనలు ఉన్నాయి.

**అమ్మవారు (లక్ష్మి, సరస్వతి, పార్వతి) పద్మశాలి(లీ)ల ఆడపచు**

భృగువుకు ఖ్యాతి ద్వారా శ్రీ (లక్ష్మి) జన్మించింది. అందువలనే ఆమెను భార్గవిగా పిలవడం జరుగుతుంది. భృగుర్ ఇయం భార్గవ: లింగ భేదమున భార్గవి: అని అమరకోశ వాక్యం అనగా ఇది భృగువు కావున భార్గవ లింగభేదమున భార్గవి అని పిలవబడును. ఈ భృగువంశంన మొట్టమొదటగా అమ్మాయి పుట్టినది ఆమే లక్ష్మి. భృగువుకు పులోమ ద్వారా ఉమా, చండి గౌరి అను మూడు రూపములచే పార్వతిదేవి జన్మించింది.

అగస్థ్య మహర్షి సరస్వతిదేవిని స్తుతి చేస్తు ... పద్మజా పద్మవంశాచ పద్మరూపే నమోనమ: (సరస్వతి స్తోత్రం 11వ శ్లోకం రెండవపాదం) అనగా పద్మమునందు పుట్టినదానావు, పద్మవంశస్థురాలవు, సాక్షాత్ పద్మస్వరూపానివి అట్టి మీకు నమస్కరిస్తున్నాను అని అర్థం. ఈ మూడు స్వరూపాలు (లక్ష్మి, పార్వతి జన్మచేతను, సరస్వతి తత్వము చేతను) ఈ వంశంనకు చెందినవారే. మరియు 15వ శతాబ్దమున తిరుచానూరు పద్మావతి దేవి ఆలయమందు జరిగిన ఉదంతం ఇందుకు చక్కటి ఆధారం. దేవాంగులకు మరియు పద్మశాలీయులు అమ్మవారు మా ఆడపడుచు అంటే మా ఆడపడుచు అని

వాదం ఏర్పండిందట. అప్పుడు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల మనుమడు శ్రీ తాళ్ళపాక చిన్నన్న గారు ఈ వాదాన్ని తన భుజస్కందాలపై వేసుకొని అమ్మవారి చేత సాక్ష్యం చెప్పిచ్చారు అట. అమ్మవారు స్వయంగా తాను పద్మశాలీ ఇంటి ఆడ పడుచునని పలికెనట. అందుకు గల ఆధారాలు నేటికి తిరుమల తిరుపతి దేవస్థానముల రాగి (తామ్ర)శాసనాలు ఉన్నాయి. నేటికి తిరుచానూరు దేవాలయములో ఆడపడుచు లాంచనాలు సమర్పించుటకు కేవలం పద్మశాలీలు మాత్రమే అర్హులు.

**వైశ్య**

పద్మశాలీలు వస్త్రాలను నేసి వ్యాపారం చేస్తూ ఉంటారు కనుక వీరు కొన్ని చోట్ల వైశ్య వర్ణంగా పరిగణిస్తారు దీనికి ఉదాహరణ పూర్వం పెద్ద శెట్టి– చిన్న శెట్టి అనేవారు. అనగా పెద్ద శెట్టి వైశ్యులు అని చిన్న శెట్టి అనగా పద్మశాలి అని తెలుస్తుంది.

## 3.5.4. చేనేత వృత్తి కథలు

### 3.5.4.1. ఏటిఒడ్డు చేపలు

ఈ కథ రచయిత దాదాహయత్. ఇందులో చేనేత వృత్తిని నమ్ముకొని జీవించే వరాలు అనేవ్యక్తి జీవన స్థితిగతులుతెలుస్తాయి. అంటే అద్దె కట్టుకోలేక పెన్నానదిలో ఇల్లు ఏర్పాటు చేసుకొని బతుకుతుంటే రాజకీయ నాయకుల కక్షల వల్ల తన సొంత ఊరిని వదిలేసి బతకాల్సిన చేనేత కార్మికుడి హృదయ విదారకర సంఘటన మనకు కన్పిస్తుంటుంది. చేనేత వృత్తి వల్ల వాళ్ళకి ప్రయోజనం లేకపోయినా ఆ వృత్తిని నమ్ముకొని బతికే నేటి కుటుంబాలు చాలా ఉన్నాయి.

### 3.5.4.2. సంకట విమోచని

ఈ కథా రచయిత కేతు విశ్వనాథ రెడ్డి ఈయన కడప కథకు గడప లాంటి వాడు. ఎందుకంటే గడప ద్వారానే ఇంట్లోకి వెళ్ళాలి అలాగే కడప కథ గురించి తెలుసుకోవాలంటే కచ్చితంగా విశ్వనాథరెడ్డి గురించి తెలుసుకోవాలి. ఈయన కథలలో కడప ప్రాంత పరిస్థితులు మనకు కన్పిస్తాయి. అయితే సంకట విమోచని కథలో తిరుపతి యూనివర్సిటీ కన్పిస్తుంది. చెన్నారెడ్డి, మల్లీశ్వరి అనే ఇద్దర స్నేహితుల మధ్య వున్న దూరానికి గల కారణం కులం, రిజర్వేషన్లు అని అనుకునే చెన్నా రెడ్డి కళ్ళుతెరిచి కులం కన్నా తెలివి ముఖ్యం అని తెలుసుకోవడం ఇందులోని కథ. అయితే సాలె

కుటుంబానికి చెందిన మల్లీశ్వరి తనకు మేలుచేసిన చెన్నారెడ్డి కుటుంబాన్ని ఎప్పుడూ తక్కువ భావంతో చూడలేదు. చెన్నారెడ్డి తన తప్పును తెలుసుకొనేలా తెలియజేసింది మల్లీశ్వరి.

### 3.5.4.3. ఈ తాళి చాలు

ఈ కథ రచయిత చెన్నా రామమూర్తి. ఈయన ఈ కథలోని గంగాధరం పాత్ర చేనేత కార్మికుడి ఆర్థిక ఇబ్బందులను గురించి తెలియజేస్తుంది. ఈ చేనేతను నమ్ముకొని బతికే వారి జీవితం ఏ పూటకాపూట గడుస్తుందే తప్ప మిగులుగా దాపెట్టుకోవడానికి సరిపడే ఆదాయం రాదు. కానీ చేనేత కార్మికులు అంతా ఆ వృత్తినే నమ్ముకొని జీవిస్తున్నారు. నేతన్నల వ్యథలను చక్కగా ఈ కథలో చొప్పించాడు.

ఆ తర్వాత 'తాతకో నూలుపోగు' అనే కథను రాచపూటి రమేష్ రాశాడు. అయితే ఇందులో చేనేత వారు తయారుచేసిన బట్టలను కొనేవాళ్ళు లేక నేతన్నలు పడే బాధలను తెలుపుతుంది. అలాగే తక్కువకు కొని ఎక్కువకు అమ్ముకొనే దళారుల వ్యవస్థను ఇందులో చూపించాడు. అందుకే తాత పాత్ర ద్వారా సమాజంలో ఉండే డొల్లను తెల్పాడు. ఇలా చేనేత కార్మికుల బాధలను కథలుగా మలిచిన ఎందురో కథకుల ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటున్నాను. అయితే మిగతా వృత్తి కులాల కంటే చేనేత వృత్తికి కొంత వెసలబాటు ఉంది. ఏమిటంటే మిగతా వృత్తికారులను చూసే విధంగా తక్కువ భావన చేనేత వృత్తికి లేదు. చేనేత వృత్తికారుల బాధ కేవలం ఆర్థిక సంబది మాత్రమే. కానీ మిగిలిన వృత్తికారులది ఆర్థిక, సాంఘిక, రాజకీయ, సామాజికంగా వివక్షను ఎదుర్కొనడం.

## 3.6. కురుబ వృత్తి చరిత్ర:

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వెనుకబడిన కులాల జాబితాలో బి.సి.బి.గ్రూపు కులం **కురుబ**. దీన్ని కురవ అనికూడా అంటారు. గొర్రెల కాపరులైన కురువ కులస్థులు సంచార జీవులు, మేకల మందలే వీరి జీవనాధారం. గొంగళివేయడం వీరి ప్రధానవృత్తి. కొండలు– గుట్టలు, అటవీ ప్రాంతాల్లో తిరుగుతూ గొర్రెలను మేపటానికి గరిక భూములు, త్రాగటానికి నీటి సౌకర్యంగల ప్రదేశాలను వెతుక్కుంటూ వెలతారు. పూర్వం కురుమలు కొండమీద నివసిస్తూ గొర్రెలు, మేకలు మేపుకొంటూ ఇతర ప్రాంతాలకు వెళ్లివచ్చేవారు. నేటికీ దాదాపు అలాగే

జీవనం సాగిస్తున్నారు. ఈ కులానికి చెందినవారిలో 90 శాతానికి పైగా గ్రామాల్లో జీవిస్తున్నప్పటికీ, ఏడాదిలో ఆరు మాసాలు స్వస్థలం విడిచి పచ్చిక దొరికే ప్రాంతాలకు గొర్రెలతో వలస పోతుంటారు. ముఖ్యంగా జనవరి నుంచి జూన్ వరకు వలస పోతుంటారు. ఆ కాలంలో వీరు చింత, మామిడి తొక్కు పచ్చడితో వీరు రోజులు గడుపుతారు. ఈ విధంగా వలసలు పట్టిన రోజుల్లో గొర్రెలకు మేత కరువై, సరైన వైద్య సదుపాయం లభించక, రోగ నిరోధక శక్తి తగ్గటంలో అవి రోగాల బారిన పడతాయి. ఒక్కొక్కసారి పరిస్థితి విషమించి గొర్రెలు మొత్తం మృతిచెందితే భుజాన గొంగళి, చేతికర్రతో స్వగ్రామం చేరిన గొర్రెల కాపరులూ ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉన్ని పరిశ్రమ దెబ్బతిన్నప్పటికీ, కురుమలు మాత్రం ఇప్పటికీ కంబళ్లు నేస్తూనే ఉన్నారు. మెదక్ జిల్లా జోగిపేట, వరంగల్ జిల్లా ఆకునూరు, రాంపూర్ లో ఇప్పటికీ భారీగా కంబళ్లు ఉత్పత్తి అవుతున్నాయి. రాష్ట్రంలోని గొర్రెల కాపరులు నేటికీ గొంగడి లేనిదే బయటికి వెళ్లరు. జడివానలో సైతం గొంగళి కప్పుకుంటే చుక్క నీరు లోపలికి రాదు. చలికాలం కప్పుకుంటే వెచ్చగా అమ్మవడిలో నిద్రపోయినంత అనుభూతి కలుగుతుంది. రాష్ట్రంలో ఉన్నటువంటి లక్షల గొర్రెలలో దాదాపు కొన్ని వేల గొర్రెలు ఉన్ని ఉత్పత్తి చేసేవే. దక్కన్ జాతి గొర్రెల నుంచి ఉన్ని ఎక్కువ వస్తుంది. గొర్రెల నుంచి కత్తిరించిన రెండు కిలోల ఉన్నిని 40, 50 రూపాయలకే కొని అదే రెండు కిలోల ఉన్నితో తయారయ్యే శాలువాలను ఏడెనిమిది వందల రూపాయలకు విక్రయిస్తున్నారు వ్యాపారులు. గొర్రెల నుంచి ప్రతి ఏడాదీ రెండు సార్లు ఉన్ని కత్తిరించే అవకాశముంది. ప్రతి గొర్రె నుంచి దాదాపు రెండు కిలోల ఉన్ని ఉత్పత్తి అవుతోంది. అందులో నుంచి సగం పనికివచ్చే ఉన్ని లభించినా ఎనిమిది వేల మెట్రిక్ టన్నుల ఉన్ని చేతికందుతుంది. దీని ద్వారా ఏడాదికి దాదాపు 20 లక్షల కంబళ్లు ఉత్పత్తి చేయవచ్చు. అంటే దాదాపు వంద కోట్ల రూపాయలు ఆదాయం చేతికందటంతోపాటు, వేలాదిమందికి ఉపాధి లభించే అవకాశముంది. ఈ జాతి వారిని  తెలంగాణలో కురుమ, రాయసీమలో కురుబ అని పిలుస్తున్నారు. మాంసాన్ని ఇచ్చే గొర్రెలు మహబూబ్‌నగర్ ఎక్కువ. మాంసం విషయానికి వస్తే, మొత్తం గొర్రెల్లో ఏడో వంతు మాంసం కోసం విక్రయించినా దాదాపు 800 కోట్ల రూపాయలు ప్రతి ఏటా లభించే అవకాశముంది. వీటి చర్మం ద్వారా మరో 100 కోట్ల రూపాయలు అందుతున్నాయి. కురుమలు పట్టిందల్లా బంగారం ఐనా మధ్య దళారీలే లబ్ధిపొందటంతో కురుమలకు మిగిలేది శ్రమ మాత్రమే. నేడు అమలవుతున్న ఎగ్జిమ్ విధానం ద్వారా

విదేశీ మాంసం ఉత్పత్తులు, పాల ఉత్పత్తులు దేశంలోకి ప్రవేశించటం ద్వారా స్వదేశీయులు సృష్టించే ఉత్పత్తులకు గిరాకీ తగ్గింది.

## 3.6.1. ఒగ్గుకథ

కురుమ జాతివారు శివున్ని, బసవన్నని పూజిస్తారు. కురుమలకు ప్రత్యేక పూజారులు, కుల వాయిద్యకారులు ఉన్నారు. తెలంగాణలో ఒగ్గువాళ్లు, బీరప్పలు ముఖ్యులు. వైవిధ్యం కలిగిన ఒగ్గుకథ గాన, కళారూపం ఒక్క తెలంగాణాలోనే కనిపించడం విశేషం. కురుమ కుల పురోహితవర్గానికి చెందినవారు ఒగ్గుకథని చెప్పే వృత్తిని స్వీకరించారు. బీరన్నలకు ప్రత్యేకమైన వాయిద్యం ఒగ్గు (డమరుకం ) ఉపయోగించి చెప్పే వృత్తి పురాణం గురించి తెల్సుకోవడం అంటే కురుమ జాతి చరిత్ర, సంస్కృతుల గురించి తెలుసుకోవటమన్నమాట. ఒగ్గు దీక్ష ఒకటి ఈ కురుమల్లో కనిపిస్తోంది.

ఒగ్గు కథలో తర్ఫీదు పొందాలంటే కులపెద్దల అనుమతితో శైవక్షేత్రాలలో ఏదో ఒక క్షేత్రానికి వెళ్తారు. ఆలయ లోగిళ్లలో పట్టాలువేసి విభూతి ధరించి, నామాలను జపించుకొంటూ మల్లన్న దేవుడినే ధ్యానిస్తారు. ఈ పూజ అయిపోగానే ఒగ్గువంతులు మంత్రం బోధించి ఆశీర్వదిస్తారు. ఎల్లమ్మ ప్రసాదించిన ఏడు గవ్వల హారం మెడలో వేసుకుని మల్లన్నకు ఒదుగుతూ ఒగ్గులవుతారు. ఈ ఒగ్గు దీక్ష తర్వాతే వారు బీరన్న, మల్లన్న కథలుచెప్పేందుకి అర్హత సంపాదించుకొన్నట్లు అవుతుంది. కురుమలు బీరప్ప దీక్ష తీసుకున్న వాళ్లు బీరప్పలవుతారు. ఈ సంప్రదాయం పూర్వం నుంచే వస్తోంది. కురుమల్లో పౌరోహిత్యం చేసేది ఈ ఒగ్గులే. కొంత మంది ఒగ్గులు దేవుని పెట్టెలో మల్లన్న దేవుని విగ్రహాలు పెట్టు కొని కావడి కట్టుకొని ఊరూరా తిరుగుతారు. వీరు నెత్తి విరబోసుకోని, నుదిటిని పసుపు రాసుకొని, కళ్లకి కాటుక రాసుకొని ఎర్రని పొట్టి చేతుల చొక్కా, మువ్వల లాగు ధరించి కాళ్లకి గజ్జెలు కట్టుకొని నృత్యం చేస్తూ శైవగీతాలుపాడతారు.

రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో కురుమలు గొంగళ్లను, తివాచీలను మగ్గాలపైనే నేస్తున్నారు. వాటిని ఆధునీకరించాల్సిన అవసరం ఉంది. వీరు 8ము నియోజకవర్గాలో ఉన్నారు. ఈ మధ్య జరిగిన కురుమ మహాగర్జనకు రెండు లక్షలమంది హాజరయ్యారు. శాస్త్రీయ పద్ధతిలో గొర్రెల పెంపకందార్లకు శిక్షణ యాజమాన్య పద్ధతులు ఇవ్వాలనీ గొర్రెల ఆరోగ్య రక్షణకై కావలసిన

మందులను ప్రతి గ్రామంలో అందుబాటులో ఉంచాలనీ ఉన్నికి సరైన మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని కురుమలకు ప్రత్యేక హాస్టళ్లు ఏర్పాటు చేసి విద్యాపరంగా అభివృద్ధిపరచాలని వీరు కోరుతున్నారు. లెదర్ బోర్డు, సిల్కు బోర్డు, టీ బోర్డు ఏర్పాటు చేసినట్లే, షీప్ బోర్డు కూడా ఏర్పాటు చేస్తే మన రాష్ట్రంలో ఉన్ని, తోళ్ల, మాంసం పరిశ్రమ అభివృద్ధి చెందుతుందంటారు. కురుమ కులంలో ముఖ్యమైన వ్యక్తులు 'దొడ్డి కొమురయ్య, దొడ్డి మల్లయ్య' చుక్క సత్తయ్య, కోనపురి సాంబ శివుడు, కోనపురి రాములు, బండారు దత్తాత్రేయ.. మొదలైనవారు.

### 3.6.2. కురవ వృత్తి కథలు

### 3.6.2.1. అవశేషం.

ఈ కథ రచయిత బండి నారాయణస్వామి. ఈ కథ మొదట రంజని పత్రికలో 25.01.1991లో అచ్చైనది. ఈ కథ ప్రారంభంలో 'కురవోల్లది పెద్ద పండుగ పన్నెండేల్లకు ఒకసారి జరుగుతుంది. కానీ యాభై ఏండ్లకు జరుగుతున్న పండుగ' అని ప్రారంభిస్తాడు. దీని ద్వారా పాఠకుడికి ఉచ్చుకత కలుగుతుంది ఇలా కలిగేలా చేయడం కథకుని గొప్పతనం. అలాగే తండ్రికి బాగలేదని కొడుకు ఆసుపత్రికి పిలుచుకొనిపోతే అక్కడ ఎక్కువ రోజులు ఉండాల్సి వస్తుంది. కానీ ఇంటి దగ్గర గొర్రెలు మేపుకొనిరావడానికి ఎవరూ ఉండరు. అంటే ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు అయినా సరే గొర్రెలను తమ కుల దేవతలుగా భావిస్తారు కనుక మనుషుల కన్నా వాటికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు అని తెలుస్తుంది. అవశేషం అనే కథలో స్వామి కురబల గురువు పూర్వ కాలంలో ఎలా ఉండేవాడు. మారుతున్న కాలానుగుణంగా ఎలా మారాల్సి వచ్చింది అనే విషయాన్ని స్పష్టంగా తెలియజేశాడు.

### 3.6.2.2. నాలుగో నాటకం

ఈ కథా రచయిత విఆర్ రాసాని. ఈ కథలో కురబ కులంలో గురవయ్య దీక్ష తీసుకుంటారు. ఈ దీక్ష ఎలా ఉంటుందో రచయిత ఇలా తెలియజేశాడు. "శ్రీశైలంలో ఉండే శివయ్య పేరు మీదపెండ్లిగాని మొగోనికి శివదీక్ష ఇచ్చి గురవయ్యను చేస్తారు. జంగమదేవర్లు వేసుకొనే నల్లగౌను తొడగించి, నడుముకు గవ్వలపట్టి యేసి, నెత్తిన ఎలుగుబంటి శర్మముతో కుట్టిన మూరెడు ఎత్తు ఉండే టోపీ పెట్టి, సంకకు జోలె తగిలిస్తారు. బిచ్చమెత్తుకునే దానికి దోనే చేతికిచ్చి వదిలేస్తారు. ఇంక

అప్పట్నుంచి దీక్ష తీసుకున్నట్లు శివదాసరి. శివయ్య మాదిరే బిచ్చమెత్తుకుని బతకాల్సిందే''. అంటే కురబల కులంలో ఇలాంటి ఆచారం ఉండేదని నేటి కురబలకే తెలియకపోవచ్చు. అయితే రాసాని కథల వల్ల తమ కుల మూలాలు, ఆచారాలు, సంప్రదాయాలు, తెలుసుకోవడానికి ఎక్కువగా అవకాశాలు ఉన్నాయి. ఇలా అనేక అంశాలు కురబల గురించి ఈ కథలో పేర్కొనడం జరిగింది.

## 3.7. యాదవుల వృత్తి చరిత్ర

యాదవులు పురాతన భారతదేశ ప్రజలు. పురాణ రాజు యదు వారసులు. యాదవ్ రాజవంశం ప్రధానంగా ఆభీరాస్ (ప్రస్తుత అహిర్ ), ఆంధక్, వృష్ణి, సత్వత్ అనే సమాజాలను కలిగి ఉంది, వీరు శ్రీకృష్ణుని ఆరాధకులు. పురాతన భారతీయ సాహిత్యంలో ఈ ప్రజలు యదువంశ ప్రధాన అవయవాలుగా వర్ణించబడ్డారు. అందులోని **యాదవ** అనేది భారతదేశానికి చెందిన ప్రాచీన జాతి. యాదవ తెగ వేదవ్యాసుడు మహాభారత కావ్యంలో పేర్కొనబడటంతో ప్రసిద్ధిపొందినది. ఆ కావ్యంలో యాదవులు చంద్రవంశపు క్షత్రియులు అని ప్రస్తావన ఉంది. మహాభారత కావ్యం ప్రకారం వృషిణి అను తెగకు చెందిన యదు అను రాజు సంతానమునకు యాదవులని పేరు వచ్చింది. భారతీయ రిజర్వేషన్ ప్రకారం ఒ.బి.సి. వర్గాలకు చెందినవారు. ఆంధ్రప్రదేశ్ లో బి.సి.(డి)కి చెందుతారు. వీరి ప్రధాన వృత్తి పశు పోషణ. దక్షిణ భారత దేశంలో వీరు చాలా అధిక సంఖ్యలో ఉన్నారు.

### 3.7.1. యాదవ వంశాలు

- యదువంషి – యదు యదువుని వంశ వృక్షం
- నంద్ వంషి – (అహిర్స్) నందుని వంశ వృక్షం
- గ్వాల్వంషి – హౌలీ గ్వాల వంశ వృక్షం,(కురుమగొల్ల / కురుబ గొల్ల)
- అందక వంశం– గొల్ల వారు

వీరి ఆరాధ్య దైవం మహాభారత కావ్యంలోని శ్రీకృష్ణుడు.

### 3.7.2. యాదవులలో రాజకీయ ప్రముఖులు :

- అనిరూద్ జగన్నాథ్ , మారిషస్ దేశ మాజీ రాష్ట్రపతి, ప్రధాన మంత్రి
- ప్రావింద్ జగన్నాథ్ , మారిషస్ దేశ ప్రస్తుత ప్రధానమంత్రి
- ములాయంసింగ్ యాదవ్, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి
- లాలూ ప్రసాద్ యాదవ్ , బీహార్ మాజీ ముఖ్యమంత్రి

### 3.7.3. యాదవ సంబంధిత ఇతర తెగలు

భారతదేశంలోని పశుపోషణ వృత్తిగల తెగలు చాలా ఉన్నా, ఆ తెగలను వివిధ రాష్ట్రాలలో వేర్వేరు పేర్లతో పిలుస్తారు . యాదవులు మహాభారత కావ్యంలో పేర్కొనబడటంతో దేశ ప్రసిద్ధినొందారు. కొన్ని తెగలు ఒకే వృత్తిని జీవనాధారంగా కలిగియున్నప్పుడు ఆ తెగలన్నీ ఒకే జాతికి చెందినవారనే భావన కలుగడం సహజము. ఆ క్రమంలో వృత్తిపరంగా యాదవులను పోలిన ఇతర పశుపోషణ వృత్తిగల తెగలు యాదవులను తమ పూర్వీకులుగా భావించాయి. యాదవులను పూర్వీకులుగా విశ్వసించే జాతుల పేర్లు, గోపాలులు, ఏయాగొల్లలు, కురుమగొల్ల , సద్గోప, గౌర్, అహిర్, గౌడ, దుమల గౌడ, మధురపురియ గౌడ, నంద గౌడ, కంజ గౌడ, మగధ గౌడ, లక్ష్మీనారాయణ గౌడ, జడేజా, రావత్, జాదవ్,కురుబ/ కురుబ గొల్లలు.

### 3.7.4 యాదవ వృత్తి కథలు

#### 3.7.4.1. చిచ్చు

'కందనవోలు' కథా సంపుటంలో 'చిచ్చు' కథా రచయిత ఎం. హరికిషన్. ఈ కథలో గొల్ల లక్ష్మన్న, గొల్ల రాముడు వారితో పాటు బోయ వెంకటేశులు జీవాలపై ఆధారపడి జీవనం చేస్తుంటారు. ఎండకాలం పచ్చగడ్డి లేక భగ్గుమంటున్న ఎండలు, నీళ్ళు లేని పరిస్థితులు జీవాలు మేపటానికి శ్రీశైలం అడవుల్లోకి వెళ్దామంటే పోలీసులుంటారని చెప్తే వాళ్ళకి ఎప్పటిలాగే వాళ్ళడిగిన 2 గొర్రెలను పడేస్తే చాలంటాడు లక్ష్మన్న. రెడ్డి నుండి కబురు వచ్చిందని లక్ష్మన్న వెళ్తే ఇరవై గొర్రెలను మీదాంట్లో కలుపుకొని మేపుకోరా అని చెప్తే సరేనని వెళ్తాడు. ఒకరోజు రాత్రి రోడ్డు దాటేటప్పుడు రెడ్డి కొడుకు, స్నేహితులు 70 జీవాలకు పైగా తమ జీపుల కింద సజీవదహనమౌతాయి. పంచాయితిలో రోడ్డుకు

అడ్డంగా జీవాలను తీసుకెళ్తున్నారు ఇందులో మీదెంత తప్పుందో వాళ్లది అంతే తప్పుందని 7ము జీవాలకు సగం మేము సగం మీరు వేసుకోండి 2ము జీవాలు మీరే తీసుకొండని తూతూ మంత్రంగా పంచాయితీ చేసి పంపిస్తారు. కోపం వచ్చి వెంకటేశులు పంచాయితీ అంటే నలుగురు మెచ్చేట్లుగా వుండాలి మీయిష్టంగా చెప్పకూడదంటే రెడ్డి వెంకటేశును బూతులు తిట్టి పంపుతాడు.

పై కథలో గొర్రెలు మేపుకొనేవారు గొర్రెలను మేపుకొంటూ ఊరూరు తిరిగి కొన్ని రోజుల తర్వాత మళ్ళీ వాళ్ళ ఊరికి వచ్చేటువంటి గొల్ల వృత్తిని ఈ కథలో చెప్పారు. గొర్రెలు పొలంలో ఆపితే మంచి ఎరువు నిస్తాయి. ఇలా ఎవరి పొలంలో ఆపాలో సాయంత్రం వెళ్ళి మాట్లాడుకొని వస్తారు. అందుకు వారికి 1,500– నుండి 2,000/– రూపాయలు పొలాన్ని బట్టి డబ్బు ఇస్తారు. మామూలుగా గొర్రెలను వదలటానికి ఒక్క గొర్రెకు ఇంత డబ్బు తీసుకుంటారు. కానీ రెడ్డి గొర్రెలైనందుకు లక్ష్మన్న మారు మాట్లాడకుండా వెళ్ళటం, డబ్బులడిగితే రెడ్డి తంతాడనే భయం, అలాగే జీవాలు చనిపోయినప్పుడు పంచాయితీలో రోడ్డు దాటించటం మీ తప్పని, తెలిసో తెలియకుండా జీవాలు చనిపోయాయి. మీ తప్పెంతుందో మాది అంతే వుంది, నేనిచ్చిన ఇరవై జీవాలు మీరే తీసుకొండి అనటం రెడ్డి ఆధిపత్యం, దౌర్జన్యం, కింది వర్గాల వారిని ఎలా బాధిస్తున్నారో తెలుస్తుంది. అలాగే అడవిలోకి వెళ్ళేటప్పుడు పోలీసులు పట్టుకుంటారని అడిగితే వాళ్ళు అడిగిన 2 గొర్రెలు ఇస్తే వాళ్ళేమి మాట్లాడరు అనటం ద్వారా సమాజంలోని పోలీసుల యొక్క అస్తిత్వం ఏ విధంగా వుందో, అసలు డ్యూటీ చేయడం లేదని ఈ కథలో చెప్పాడు. రాజు ఎవరెవరికి ఏ ఏ వృత్తి వాలో తీసుకోమంటే బోయలు ఏ వృత్తి తీసుకోకుండా రాజు దగ్గర రాజు కింద పని చేస్తూండేవాళ్ళం. క్రమంగా రాజరిక వ్యవస్థ అంతమైంది. మాకు ఏ వృత్తి లేదని వెంకటేశులు ద్వారా బోయలకు ఏ వృత్తి లేదని గమనించవచ్చు. గొర్రెలను మేపుకొంటూ ఊరూరు తిరిగే కురువల వృత్తిని జీవితాన్ని ఈ కథలో చిత్రించాడు.

అలాగే 'నేలరాలిన వసంతం'తో రాసాని, 'వేపకాయంత నిజం'తో జి. వెంకటకృష్ణ గొల్లల/యాదవ వృత్తి జీవిత చిత్రణ చాలా చక్కగా తమ కథల్లో తెలియజేశారు.

### 3.8. దాసరి వృత్తి చరిత్ర:

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల జాబితాలో 'ఎ' గ్రూపుకు చెందిన కులం **దాసరి**. నుదుటున నిలువు నామాలు, నెత్తిన కలశం, చేతిలో చిడతలతో వీధుల్లోకి వచ్చి దేవుని నామాన్ని స్మరిస్తూ గ్రామాలలో తిరుగుతూ భజన చేస్తారు దాసరివారు. ప్రేమతో ఎవరేదిచ్చినా ఈశ్వరార్పణం అంటూ తీసుకుంటారు. ఇవ్వకపోయినా ముందుకు సాగిపోతుంటారు. ప్రాంతాన్ని బట్టి వీరి జీవన విధానం మారుతుంది. ఏ ప్రాంతానికి చెందినవారైనానప్పటికీ వీరంతా సంచార జాతులకు చెందినవారు. కాలగమనంలో వచ్చిన మార్పులతో ఒకప్పుడు చిడతలు పట్టి రాగాన్ని రక్తి కట్టించిన చేతులు నేడు రాళ్లు మోస్తున్నాయి. ఆంధ్ర ప్రాంతంలోని హరిదాసులు సంక్రాంతి సీజన్‌లో దర్శనమిస్తుంటారు. వీరు వంశపారంపర్యంగా గ్రామాలు తిరుగుతారు కనుక ఆయా దాసరి కుటుంబాల వారు గ్రామాలను పంచుకుంటారు. తెలంగాణ ప్రాంతంలోని దాసరి కులస్తులు యాచక వృత్తి చేయటంతోపాటు వీధి బాగవతాలు ఆడుతుంటారు. చిడతలు, తంబుర, హార్మోనియం వీరి ప్రధాన వాయిద్యాలు. వర్షాకాలం మినహా మిగతా రోజుల్లో గ్రామాల్లో తిరిగి ప్రదర్శనలు ఇస్తుంటారు. వీరు ప్రదర్శించే వీధి బాగవతాలపై నాటి సినిమాల ప్రభావం పెద్దగా ఉండేది కాదు. టీవీలు, వీటికి కనెక్షన్లుగా వస్తున్న కేబుల్ నెట్‌వర్కుతో వీరి వృత్తి పూర్తిగా దెబ్బతింది. వ్యయప్రయాసలకోర్చి గ్రామాలు పట్టి తిరిగినా నేటి దాసరి కులస్తుల వీధిబాగవతాలకు పేక్షకులు కరువయ్యారు. దీంతో బతుకుభారమైన వీరు కూలీలుగా మారారు. మిగిలిన పనులు చేయటం చేతకాకపోవటంతో వీరు చెత్తలో ప్లాస్టిక్ కవర్లు, పాత ఇనుము, సీసాలు కొనుగోలుచేసి వ్యాపారులకు అమ్మేవారిగా రూపాంతరం చెందారు. అక్కడ కూడా భుక్తి గడవనివారు రాజధాని హైదరాబాదుకు వచ్చి రాళ్లు మోస్తున్నారు. వీరి పూర్వీకులు సంచార జీవులు కావటంతో ఏ గ్రామంలోనూ రెండు మూడు నెలలకు మించి ఉండేవారు కాదు. కనుక వీరి పిల్లలు పాఠశాలకు వెళ్లే అవకాశం లేకుండా పోయింది. దీంతో తరతరాలుగా వీరు విద్యకు దూరమయ్యారు. కనుకనే అన్ని రంగాలలో వెనుకబడ్డారు. విద్య విలువ తెలుసుకున్నవారు ఇప్పుడు వారి పిల్లలను పాఠశాలలకు పంపిస్తున్నారు. గతంలో వీరు చేసిన వృత్తినే చేసిన హొలియ దాసరి కులస్తులు నేడు వీరికన్నా అభివృద్ధి చెందటంతో వీరిలోనూ పట్టుదల పెరిగింది. కష్టం చేసైనా తమ పిల్లలను చదివించి వారి జీవితాల్లో మార్పు తేవాలనే దృఢసంకల్పంతో ఉన్నారు. దాసరి కులానికి ప్రత్యేక ప్యాకేజీ, ప్రత్యేక కార్పొరేషన్

ఏర్పాటు చేసి ఆదుకోవాలని జిల్లాకొక రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేయాలనేది వీరి ప్రధాన డిమాండ్లు.

### 3.8.1. దాసరి వృత్తి కథలు

### 3.8.1. 1. గరుడస్తంభం

జి. వెంకట కృష్ణ గారు రచించిన 'గరుడస్తంభం' అనే కథ సంపుటిలో 'గరుడ స్తంభం' కథలో తలకు పేటా జుట్టి, నుదుట తిరునామం దిద్ది, మెడకు తోలుతిత్తి తగిలిచ్చుకొని ఒక చేతిలో వెలుగుతున్న గరుడస్తంభం, మరో చేతిలో వెలుగుతున్న జేగంటతో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయక తిరునామధారీ సర్వ జగద్రక్షకా అంటూ తిరునామం వల్లిస్తూ ఇల్లాల్లు తిరిగి వారిచ్చె దాన్యంతో జీవనం గడిపేవారు దాసరి వృత్తివారు. వీరి గురించి ఇందులో ఉంది. ఈ వృత్తి చేయడం యిష్టం లేని నారాయణ పొలం కొని సేద్యం చేసుకుంటూ బతుకుతుండగా వ్యవసాయంలోని వుండే కష్టాలు, బాధలు తెలుసుకొని మళ్లీ వృత్తిలోకి వెళ్తాడు.

తండ్రి చేస్తున్న వృత్తి యిష్టం లేక కూడపెట్టన సంపాదనంతా పొలం కొని అప్పటికే పొలంపై అప్పులు తెచ్చిన నారాయణ యింటికి శెనగల సంచులు వచ్చేసరికి శాంతప్ప కొడుకు దగ్గర తెచ్చిన అప్పుకి శెనగలు కాటా వేసుకొని సాయంత్రం లారీ వస్తుందని చెప్పి వెళ్ళిపోతాడు. ఇంతలోనే సొసైటీలో బోర్లేసే స్కీము వచ్చిందని సెక్రటరీ రెడ్డి కలిసి నారాయణకి బోరేయిస్తానని సంతకం పెట్టించుకుంటాడు. సొసైటీ వాళ్ళు వచ్చి అప్పు కట్టమంటే నేను తీసుకోని అప్పును నేనెలా కట్టను రెడ్డి తీసుకున్నాడు కాబట్టి రెడ్డినడగండి అంటే ఆ శెనగలు అమ్మానని నావి కావని చెప్పినప్పటికీ వాటిని ట్రాక్టర్ కేసి తీసుకెళ్తారు. శెనగల సంచులు లేనందువల్ల నారాయణ్ణి కిందపడేసి కొట్టి వెళ్తాడు శాంతప్ప కొడుకు.

రెడ్డి నారాయణ్ణి ఊళ్ళోవాళ్లని మోసం చేసి లోన్ తీసుకొని ఊరొదిలి వెళ్ళిపోతే సొసైటీ వాళ్ళు వాళ్ళకు సంబంధం లేకపోయినప్పటికి సంతకం పెట్టిన వాళ్ళ దగ్గర నుండి డబ్బు వసూలు చేసుకుంటారు. ఇలా ప్రభుత్వ విధానాన్ని చూపించాడు. రెడ్డిని నమ్మి సంతకం పెడితే రెడ్డి మోసాన్ని

చూపించాడు. అప్పు కట్టలేనందుకు శాంతప్ప కొడుకు వచ్చి వీధిలో పారేసి తన్ని వెళ్ళడం ద్వారా అప్పిచ్చిన వారు ఎంత కఠినంగా ప్రవర్తిస్తారో చెప్పారు. వృత్తిని మాని పొలం నమ్ముకుని జీవిద్దామనుకున్న నారాయణకు అందులో వున్న కష్టాలు తెలిసి పొలాన్ని ఎలా కాపాడుకోవాలో తెలియక తండ్రి ఆస్తి ఐన గరుడ స్తంభం తీసుకొని చీకట్లో బయలుదేరాడు. వృత్తిని వదులుకోకూడదని వృత్తిని నమ్ముకుని జీవించిన రోజుల్లో యిలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదని బాధపడుతూ తండ్రి ఆస్తిగా ఇచ్చిన గరుడస్తంభం తీసుకొని బయలుదేరిన నారాయణ జీవితం ఎలా చిధ్రమైందో ఈ కథ ద్వారా తెలుసుకోవచ్చు.

### 3.7.1.2. మాయమైన గానం

'కందనవోలు' కథా సంపుటంలో 'మాయమైన గానం' అనే కథ దాసరి వృత్తికి సంబంధించిన కథ. జమ్మన్న తన కులవృత్తి అనుకొని ఇంటింటికి వెళ్ళి అడుక్కునేవాడు. ఒకరోజు ఇంట్లో ఎవ్వరు లేరు గాసగాడీ బర్రెను కడుగుతూన్న ఇంట్లో అడుక్కుంటుంటే గాసగాడు ఎవ్వరులేరు పోయిరా అంటే మళ్ళీ అలాగే అడుక్కుంటుంటే చెప్తే అర్థం గాదా అట్ల పొయ్యిరా అంటే పిచ్చికుక్కలాగా అరుస్తాండావె అంటే ఇద్దరి మధ్య మాటలు పెరిగి గాసగాడు జమ్మన్నను చనకలా తీసుకొని కొట్టి పంపిస్తే ఇంటికి వచ్చి బాధపడుతూ మీ కులవృత్తి ఇది కాదు మీది దాసరి కులవృత్తి అని చెప్తాడు. తుంబురాలు, బుడగలు ద్వారా బొటనవేలుకు వేసుకున్న అందెలు లయబద్ధంగా మోగిస్తూ, తంబురా మీటుతూ అల్లిరాణి కతనో, మరాటీల కతనో, ఎల్లమ్మకతనో, దేశింగురాజు కతనో పాడుతూ మధ్య మధ్యలో పిట్టకథలు చెబుతా వుంటే జనాలు లీనమై "ఏడుస్తూ, నవ్వుతూ రెప్పవేయకుండా రాత్రంతా వినేటోళ్ళు" అని చెబుతూంటే తాత గుర్తుకు వస్తాడు జమ్మన్నకు అప్పటినుండి అడుక్కోవటం మానేసి కాయకష్టం చేసి బతుకుతాడు. ఇది జమ్మన్న కథ.

ఈ కథలో జమ్మన్న దాసరి వృత్తిని కాకుండా అడుక్కుంటూ బతకడం అనేది వృత్తి అనుకొని జీవిస్తుంటాడు. సుంకన్న దాసరివృత్తి అని గుర్తుకు చేస్తాడు. ఆనాడు దాసరులు నెత్తికి తలపాగా చుట్టుకొని, చేతికి రంగు రుమాలు కట్టి, ఎడమ చేతి బొటన వేలుకు వేసుకున్న అందెలు లయబద్దంగా

మోగిస్తూ, కుడిచేత్తో తంబూర మీటుతూ ఏ అల్లిరాణి కతనో, ఆరె మరాటిలకతనో దేశింగు రాజు కతనో, ఎల్లమ్మ కతనో పాడుతూ మధ్యలో పిట్టకథలు చెబుతూంటే కతలో లీనమై ఏడుస్తూ, నవ్వుతూ రెప్పవేయకుండా రాత్రంతా వినేటోళ్ళు అన్న మాటల ద్వారా దాసరి వృత్తిని చూపించాడు. దాసరి వృత్తిలో వేషధారణ వారి పాటలను కూడా రచయిత చెప్పాడు. ఆ కాలంలో దాసరి పాట పాడేవాళ్ళకి గాసగళ్ళలో కావల్సినంత భత్యం పంపించేవాళ్లు. వాళ్ళని పండితులతో సమానంగా చూస్తారనటం ఈ కథ ద్వారా తెలుసుకోవచ్చు. ఇవి కనుమరుగై పోవటానికి నాటకాలు మొదటి దెబ్బ, సినిమాలు రెండో దెబ్బ అని వీటి మూలంగా కనుమరగయ్యాయని చెప్పడం, జమ్మన్న తన తాత వాడిన తంబురానీ, గుమ్మెటనీ ప్రేమగా తడిమాడు. తన భవిష్యత్తును మార్చుకోవటానికి జమ్మన్న బయలుదేరడం వృత్తులు నశించిపోవటం కొత్త పని చేసుకోవటానికి బయలుదేరిన జమ్మన్నను చూసి గమనించవచ్చు. అలాగే రాసానిగారు వీరజాటి, చావుకూడు, ఇరసాలమిట్ట అనే కథలలో దాసరుల జీవితాన్ని చక్కగా వివరణాత్మకంగా తెల్పాడు.

### 3.9. కంసాలి వృత్తి చరిత్ర:

### 3.9.1. వ్యుత్పత్తి

కంసాలీలు విరాట్ విశ్వకర్మ సంతతి. విరాట్ విశ్వకర్మ పంచ ముఖాల నుండి మను, మయ, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞ బ్రహ్మలు అనువారు ఉద్భవించారు. ఈ పంచ బ్రహ్మల నుండి అయోకార (కమ్మర), దారుకార (వడ్రంగ), కాంస్యకార (కంచర), శిల్పకార, స్వర్ణకార అనే ఐదుగురు విశ్వబ్రాహ్మణులు ఉద్భవించారు.

సహజంగా పూర్వకాలంలో వీరంతా, గ్రామంలో ఒక స్థలంలో ఈ ఐదు వృత్తులనూ చేస్తూ గ్రామానికి కావల్సిన వస్తువులను సమకూర్చేవారు. ఆ స్థలాన్నే విశ్వకర్మశాల అని ఆ రోజుల్లో వ్యవహరించేవాళ్ళు. క్రమేణా ఆ పేరు కాస్తా 'కర్మశాల'గా మారి, 'కమశాల'గా మారి, 'కంసాల' కులం పేరుగా, ఆ కులంలో పుట్టిన వారిని 'కంసాలి' గా పిలవడం జరిగింది.

### 3.9.2. అయోకారుడు

అయోకారుడు ముడి ఇనుమును సంగ్రహించడం, ఇనుమును తయారుచెయ్యడం, ఆ ఇనుముతో వ్యవసాయానికి కావల్సిన కర్రు, పార, పలుగు, గునపం, గొడ్డలి, బండికట్టు మొదలైనవి తయారుచేయడం. అలాగే దేశానికి కావల్సిన వంతెనలు, పరిశ్రమలు, పడవలు, ఫిరంగులు... ఇలా ఇనుప వస్తువు ప్రతిదీ చేసి ఇచ్చే మొట్ట మొదటి మెటల్ ఇంజనీర్ ఇతనే. ఆ రోజుల్లోనే వీరు చేసిన ఇనుములోని స్వచ్ఛత ఈ రోజుకీ నేటి విదేశీ ఇంజనీర్లు సైతం రాబట్టలేకున్నారు.

### 3.9.3. ధారుకారుడు

దారుకారుడు (వడ్రంగి)వ్యవసాయానికి కావల్సిన కాడి, మేడి, నాగలి, బండి..మొదలైనవీ తయారుచేయడం. అలాగే ప్రజలు బ్రతకడానికి కావల్సిన ఇల్లు, తలుపు, ద్వారబందం, పీట, మంచం.. మొదలగు మానవ జీవిత చరిత్రలో అభివృద్ధికి మొట్టమొదటి మెట్టైన 'చక్రంను తయారుచేసింది ఈయనే.' చెక్కతో తయారయ్యే ప్రతిది...పిల్లలు ఆడుకునే బొంగరం నుండి దేవుణ్ణి ఊరేగించే రథం వరకూ, ఊయల నుండి పడవల వరకు..తయారు చేసిన మొట్ట మొదటి వుడ్ ఇంజనీర్ ధారుకారుడు.

### 3.9.4. కాంస్యకారుడు

కాంస్యకారుడు ప్రజలకు కావల్సిన ఇత్తడి, రాగి, కంచు పాత్రలు ఉగ్గు గిన్నెల దగ్గర్నుండి గంగాళాల వరకు ... ముడి ఇత్తడి సంగ్రహించడం దగ్గర్నించి, దానిని రాగిగా, కంచుగా మార్చి కరిగించి కావల్సిన ఆకారంలోకి పోత పోసే వరకు ఉద్ధరిణిల దగ్గరినుండి ఊరేగింపు వాహనాల వరకూ... ప్రతి పని చేసే మొట్ట మొదటి వ్యక్తి కాంస్యకారుడు.

### 3.9.5. శిల్పకారుడు

శిల్పకారుడు (శిల్పి) అంటే రాళ్ళను విగ్రహాలుగా చేసేవాడు అని కాదు. ఏదైనా తయారు చేసే వాడు (క్రియేటర్)అని అర్థం. దురదృష్టవశాత్తూ, శిల్పి అంటే శిల్పాలు చెక్కే వాడు అని అర్థం మారి పోయింది. శిల్పి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ నాడు మన భారతదేశంలో మనం చూస్తున్న విగ్రహాలు, అద్భుతమైన దేవాలయాలు, మహామహా నిర్మాణాలు, వంతెనలు, శిలా శాసనాలు, అజంతా ఎల్లోరా గుహలు, కోటలు, మహల్ లు, చెరువులు, ఏకశిలా రథాలు,...... ఎన్ని చేశారో మహానుభావులు. వీరినే 'స్థపతులు' అని అంటారు. జంతర్ మంతర్, నలందా విశ్వవిద్యాలయం,

తాజ్మహల్, చార్మినార్, మహాబలిపురం, తిరుపతి, శబరిమల, ఎర్రకోట, గోమతేశ్వర, మధురమీనాక్షి.....ఇలా శిలా నిర్ణయం దగ్గర నుండి విగ్రహాలు చెయ్యడం దగ్గర నుండి, స్థల పరీక్ష దగ్గర నుండి, వాస్తు పూజ దగ్గర నుండి, భవన లేదా దేవాలయ ప్లాన్ దగ్గర నుండి... గృహ ప్రవేశం లేదా దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపనాధికార పర్యంతం...వీరు చెయ్యలేని, వీరి చెయ్యి లేని పని లేదు. వీరు ప్రపంచ దేశాలలో భరత ఖండాన్ని సగర్వంగా తల ఎత్తుకునేలా చేసిన పుణ్యమూర్తులు. భారతదేశానికి పర్యాటకం మీద ఆదాయం రావడానికి మూలకారణం వీరి చలవే. వీరి కట్టాడాలలోని నైపుణ్యాన్ని, రహస్యాలను ఈనాటికీ మేటి విదేశీ సైంటిస్ట్ లు సైతం అందుకోలేక పోతున్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి అసలైన ఇంజనీర్లు వీరు.

### 3.9.6. స్వర్ణకారుడు

స్వర్ణకారుడు అంటే ముడి బంగారాన్ని సేకరించి దాని నుండి అసలైన బంగారం గ్రహించి, దానికి రత్న మాణిక్యాలను కూర్చి, దాన్ని అనుభవ యోగ్యంగా, ఆభరణాలుగా మార్చగలిగిన వాడు.

### 3.9.7. కంసాలి వృత్తి కథలు:

కంసాలి వృత్తి గురించి రాయలసీమ నుండి కొలకలూరి ఇనాక్ కొలిమి అనే పేరుతో మొదటి కథను రాశాడు. ఆ తర్వాత రాసాని కొలిమి అనే పేరుతోనే కంసాలి వృత్తి గురించి రాశాడు. ఆ తర్వాత కంసాలి వృత్తి గురించి రాసిన కథకులలో సుంకోజి దేవేంద్రాచారి ముఖ్యుడు. ఆయన అన్నంగుడ్డ, సానరాయి అనేపేర్లతో కథలు రాసి ఎంతో పేరు ప్రఖ్యాతులు పొందాడు. కంసాలికి పూర్వం ఎంత విలువ ఉండేదో, వారి జీవితం ఎంత హాయిగా గడిచిపోయోదో తెల్పి ప్రస్తుతం ప్రపంచీకరణ వల్ల కంసాలి వారికీ జీవనం కరువైన  విషయాన్ని హృదయ విధారకరంగా కథలను  నడిపించాడు. వాటిని కింద పరిశీద్దాం.

#### 3.9.7.1. కొలిమి.

కొలిమి వృత్తి పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉంటుంది. కొలిమి వృత్తిలో ఎన్ని ఇబ్బందులు ఉన్నాయో కొలిమి కథ ద్వారా రాసాని చెప్పారు. అన్యాయంగా పోలీసోడు బొజ్జన్నను జైలుకు పంపే విధానాన్ని కళ్ళకు కట్టినట్లుగా చూపించాడు. పోలీసు రైల్వే ఇనుము తెచ్చి ఇస్తాను అన్నప్పుడు బొజ్జన్న వద్దు అని అనడంలో వృత్తి కులాలకు ఎంత నిజాయతి ఉంది అనేది తెలుస్తుంది.

బొజ్జన్నను పోలీసులు పట్టుకొని పోయేటప్పుడు  భార్య సాలెమ్మ  ఏడుస్తుంటే ఆమెతో ఇలా అన్నాడు. 'ఎందుకే ఏడుస్తావు? మన బతుకే కొలిమి లాంటిది. అది ఎప్పుడూ మండతా ఉండాల్సిందే. ఊరికే ఉండు .... దేవుడు ఎట్టా పెడితే అట్టా గానీ' (పయనం : కొలిమి, పుట55) అంటాడు. దీన్ని బట్టి వృత్తికులాలు వాళ్ళు దేవుణ్ణి నమ్ముతారుగానీ సమస్యకు సంబంధించిన చైతన్యం లేదని తెలుస్తుంది.

### 3.9.7.2. అన్నంగుడ్డ

ఈ కథ రచయిత తన సొంత అనుభవంలోంచి రాయడం వల్ల  వస్తువులోగాని కథా నిర్మాణంలోగానీ తనదైన ప్రత్యేకమైన శైలిని మనం గమనించవచ్చు. కథ ప్రారంభంలో 'రావుకాలాలు మంచిరోజులు పాటించడం వల్లనే మన బతుకులు ఇట్లా వున్నాయి.' అని ఆచారి భార్య ద్వారా కథకుడు చెప్పించాడు. ఎక్కువగా కాలాలు, ముహూర్తాలు బ్రాహ్మణులూ పాటిస్తారు. ఆ తర్వాత కంసాలిలు పాటిస్తారు. కానీ మారుతున్న కాలానుగుణంగా కంసాలి వృత్తికి ఆధరణ తగ్గిపోతుంది అని పాఠకుడికి కథా ప్రారంభంలోనే  ఆ మాటల ద్వారా తెలియజేశాడు. కాలంలో వచ్చిన మార్పుల వల్ల కంసాలి స్థానంలో  యంత్రాలు రావడం వల్ల వాళ్ళకి పనిలేక వేరేపని చేయలేక వాళ్ళుపడే మానసిక భాదలను కథకుడు పాఠకుణ్ణి ఆలోచన చేసే విధంగా కథను ఆవిష్కరించాడు.

### 3.9.7.3. సానరాయి

ఈ కథ రచయిత  సుంకోజి దేవేంద్రాచారి. ఈ కథ అంతా తిరుపతిలో జరుగుతుంది. కాంట్రాక్టర్లు, బిల్డర్లు కంసాలి వాళ్ళను ఏ విధంగా మోసం చేస్తారో తెల్పాడు. నెల అద్దెలు కట్టలేక, చేసిన పనికి సరైన కూలీ ఇవ్వక, ఇంట్లో భార్య కడుపుతో ఉంటే ఆసుపత్రికి పిలుచుకొనిపోలేని స్థితిలో కంసాలి వృత్తుకారులు ఉన్నారని వాస్తవ జీవితాన్ని కళ్ళకు కట్టినట్లుగా చిత్రించాడు కథకుడు. సురేంద్ర అనే పాత్రద్వారా మొత్తం కథను నడిపిస్తాడు. సైకిల్ లో పని కోసం తిరిగే సురేంద్రలు నేటికి ఉన్నారు. వాళ్ళ జీవితాల్లో వెలుగు నింపడం కోసం కథకుడు కథ రాసి ప్రజల్ని చైతన్యవంతం చేశాడు. ఇలాంటి కథలు నేటి వృత్తికథకులకు ఆదర్శం.

## 3.10. కుమ్మరి వృత్తి చరిత్ర

కుమ్మరికులం ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల జాబితా బి గ్రూపులో 8ది. మట్టితో కుండలను చేసేవానిని **కుమ్మరి** (Potter) అంటారు. వీరి వృత్తిని కుమ్మరం (Pottery) అని అంటారు. ఈ వృత్తి వారసత్వముగా వస్తున్నది. దీనిని చేయడానికి తగిన అనుభవము ఉండాలి. మట్టి గురించి అవగాహన, చేసేపనిలో శ్రద్ధ, కళాదృష్టి లాంటివి ఈ పనికి తప్పనిసరి. పూర్వము నుండి కుటుంబ వృత్తిగా ఉన్న కుమ్మరము నేడు కనుమరుగయినది. కేవలము కొన్ని గ్రామాలలో తప్ప కుమ్మరులు కనిపించుట లేదు.

### 3.10.1. మూల కథలు

ఈ కులానికి సంబంధించి ఒక్కో రాష్ట్రంలో ఒక్కో చరిత్ర ఉంది. కుమ్మరులు భారతీయ హిందూ దేవతలైన త్రిమూర్తులు (బ్రహ్మ, విష్ణు, శివుడు) ఆశీస్సులతో భూమిపై అవతరించామని చెపుతారు. వారికి బ్రహ్మదేవుడు ఈ కళను అందిచాడనీ, విష్ణువు తన చక్రాన్ని అందించాడనీ, లయకారకుడైన శివుడు తన రూపాన్ని అందించాడని అంటారు. వారి మొదటి ఉత్పత్తి నీటి కుండ.

---

- ఒకరోజు బ్రహ్మ తన కుమారులకు చెరకు గడను భాగాలుగా చేసి యిచ్చాడు. వారిలో ప్రతీ ఒక్కరూ దానిని తిన్నారు. కానీ కుమ్మరి తన పనిలో నిమగ్నమై ఆ చెరకు ముక్కను తినడం మరచిపోయాడు. ఆ చెరకు ముక్క మట్టి కుప్పపై ఉంచాడు. అది వేర్లు తొడిగి చెరకు మొక్కగా పెరిగింది. కొన్ని రోజుల తరువాత బ్రహ్మ తన కుమారులను చెరకు గురించి అడిగాడు. కానీ ఎవరూ తిరిగి యివ్వలేకపోయారు. కానీ కుమ్మరి చెరకు పూర్తి మొక్కనే యిచ్చాడు. బ్రహ్మ కుమ్మరి యొక్క ఏకాగ్రతను మెచ్చుకొని ప్రజాపతి బిరుదు నిచ్చాడు.
- విక్రమాదిత్యుడితో యుద్దంలో శాలివాహనుడికి సైన్యం లేకపోతే శాలివాహనుడిది కుమ్మరి కులవృత్తి కాబట్టి తమ కులదేవత నాగేంద్ర స్వామి మహిమతో అప్పటికప్పుడు మట్టిబొమ్మలు తయారు చేసి వాటికి ప్రాణం పోసి, ఆ బొమ్మల సైన్యం సహాయం తోనే యుద్దం చేసి, విక్రమాదిత్యుడిని ఓడించి "రాజ్యాధికారం" చేపట్టి మన జాతిని జనరంజకంగా

పాలించాడట. ఆయన వంశమే తర్వాత"శాతవాహన వంశం" గా పేరుగాంచి నాలుగు వందల యేండ్లు తెలుగునాట రాజ్య పాలన చేసారు. (మౌఖిక కథ)

### 3.10. 2. కుమ్మరి కుండలను తయారు చేసే విధానం

కుమ్మరి సమీపంలోని చెరువు నుండి మెత్తటి ఒండ్రు మట్టిని సేకరించి తీసుక వచ్చి దానిని మరింత మెత్తగా చేసి అందులో వున్న చిన్న చిన్న రాళ్లను వేరు చేసి దానిని నీళ్లతొ తడిపి నాలుగైదు రోజులు ముగ్గ బెడతారు. ఆ తర్వాత దానికి నీళ్లు కలిపి కాళ్లతో బాగా తొక్కుతారు. అలా తయారైన మట్టిని సుమారు ఒక అడుగు కైవారం రెండడుగులు ఎత్తు వున్న స్థూపాకారంగా తయారు చేసి దానిని కుమ్మరి చక్రం మధ్యలో పెడతారు. ఆ కుమ్మరి చక్రం సుమారు రెండడుగుల వ్యాసార్థం కలిగి క్రింద ఒక చిన్న లోహపు బుడిపె వంటిది వుండి అది క్రింద నున్న మరొక లోహపు గిన్నె పై నిలబడి బాలెన్సుడుగా నిలబడి వుంటుంది. ఆ చక్రానికి ఒక చోట సుమారు ఒక అంగుళం లోతున ఒక చిన్న రంధ్రం వుంటుంది. కుమ్మరి ఆ రంధ్రంలో ఒక కర్రను పెట్టి చక్రాన్ని తిప్పుతాడు. అది చాలా వేగంగా తిరుగుతుంది. అప్పుడు దానిమీద వున్న మట్టి ముద్ద కూడా తిరుగుతుంది. అప్పుడు కుమ్మరి చక్రానికి అవతల నిలబడి వంగి తన చేతులతో చక్రంపై వున్న మట్టి ముద్ద పైబాగాన కొంత మట్టిని ఒడిసి పట్టి తనకు కావలసిన కుండ మూతి ఆకారానికి మలుస్తాడు. కొత్త ఆకారాల కోసం అతడు చిన్న చిన్న పుల్లలను వాడుతాడు. చక్రం వేగంగా తిరుగుతున్నందున కుమ్మరి తన చేతులతో మట్టిపై వత్తిడి కలుగజేసినందున అది గుండ్రటి ఆకారానికి వస్తుంది. అలా పూర్తిగా కుండ ఆకారానికి రాగానే ఒక సన్నని పుల్ల తీసుకొని కుండ అడుగు బాగాన గుచ్చుతాడు. అప్పుడు చక్రం వేగంగా తిరుగుతున్నందున దానిపై వున్న మట్టి ముద్దకు పైన తయారైన కుండకు బంధం తెగి పోయి కుండ మట్టిముద్దపై అలానె వుంటుంది. అప్పుడు కుమ్మరి ఒడుపుగా ఆ కుండను తీసి క్రింద పెడతాడు. అప్పుడు కుండకు అడుగు భాగం వుండదు. అక్కడ ఖాళీగా పైమూతి లాగానె ఒక పెద్ద రంధ్రం వుంటుంది. చక్రం వేగం తగ్గితే మరలా కర్ర తీసుకొని దాని వేగాన్ని పెంచుతాడు. అలా చక్రం పైనున్న మట్టి అంతా అయిపోయినంతవరకు కుండలను, కూజాలను, ఇతర పాత్రలను చేసి వాటిని పక్కన పెడతాడు. అలా తయారయిన ఆ పాత్రలు పచ్చిగా వున్నందున అతి సున్నితంగా వుంటాయి. వాటిని అలా నీడలో ఒక రోజు ఆర బెట్టితె కొంత వరకు గట్టి పడతాయి. అప్పుడు కుమ్మరి ఒక్కొక్క పాత్రను తన ఒడిలోకి తీసుకొని ఎడం చేతిలోని ఒక అతి నునుపైన రాయిని తీసుకొని, కుండలోకి పెట్టి లోపల కుండ

అంచులకు తాకించి కుడి చేత్తో కుండ పైన, క్రింద రాయి ఆనించిన భాగాన మెత్తగా కొడతాడు. అలా కుండ ఉపరితలమంతా కొట్టగా ఆ మెత్తటి కుండ సాగి అడుగున వున్న రంధ్రం మూసుక పోతుంది. అప్పుడు దానిని నీడలో పక్కన పెడతాడు. అదే విధంగా కుండలన్ని పూర్తిగా చేసి రెండు రోజులు నీడలో ఆరబెడతారు. ఆరిన కుండలను కాల్చడానికి ఉపయోగించే ఒక పొయ్యి ఉంటుంది. ఇది అర్థ చంద్రాకారంలో వుండి మధ్యలో సుమారు మూడడుగుల ఎత్తు వుండి క్రింద ఒక అడుగు కైవారంతొ ఒక రంధ్రం వుండి ఒకడుగు మందంతో గోడ వుండి ఆ గోడ రానురాను ఎత్తు తగ్గి చివరకు భూమట్టానికి వుంటుంది. దీనినే కుమ్మరి వామి అంటారు. ఆరిన కుండలను ఇందులో నిండుగా వరుసగా పేర్చి తర్వాత అన్నికుండలకు కలిపి పైన చెత్త, ఇతర ఆకులు అలుములతో కప్పులాగ వేసి దానిపై బురద మట్టితో ఒక పొరలాగ అంతటికి ఒక కప్పు వేస్తారు. ఇప్పుడు ముందున్న రంధ్రంలో చెత్త, కంపలు మొదలగునవి వేసి మంట పెడతారు. అలా సుమారు ఒకరోజు కాల్చి ఆ తర్వాత దాన్ని అలాగే వదిలేస్తారు. ఆ వామి చల్లారిన తర్వాత ఒక వైపున మెల్లిగా పైనున్న కప్పును తొలగించి తనకు కావలసిన కుండలను తీసుకొంటారు. ఆ విధంగా కుమ్మరి కుండలను తయారు చేస్తారు. కుమ్మరి మట్టితో కుండలను చేసే విధానము చాలా సున్నితమైనది, నేర్పరి తనం కలిగినది, జాగ్రత్తగా చేయ వలసినది.

కుమ్మరి మట్టితో కుండలు చేసి కాల్చి రైతులకు ఇచ్చేవారు. వీరికి కూడా ప్రతి ఫలితం'మేర' వరి మోపు ఇచ్చేవారు. పెద్ద వస్తువులైన కాగు, తొట్టి, ఓడ మొదలగు వాటికి కొంత ధాన్యం తీసుకొని ఇచ్చేవారు. పెళ్ళి సందర్భంగా ''అరివేణి'' కుండలని కుమ్మరి వారు ఇవ్వాలి. అనగా కొన్ని కుండలకు రంగులు పూసి కొన్ని బొమ్మలు వేసి ఇచ్చేవారు. ఇవి పెళ్ళిలో అత్యవసరం. అదే విధంగా ఎవరైనా మరణించినా ఆ కార్యక్రమాలకు కొత్త కుండలు అత్యవసరం. వాటిని కుమ్మరి సమకూర్చే వాడు. ఈ కుమ్మరి వ్యవస్థ చాలాకాలం క్రితమే కనుమరుగైనది. మట్టి కుండల స్థానంలో లోహ పాత్రలు వచ్చినందున వాటి ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. పెళ్ళిల్లలో అరివేణి కుండలు ఏనాడో మాయమైనవి. కాని మరణానంతర కార్యాలకు మాత్రం కొత్త కుండల అవసరం ఈ నాటికి తీరలేదు. వాటికోసం కొన్ని పల్లెల్లో, పట్టణాలలో కొనుక్కోవాలి. అవి అరుదుగానైనా దొరుగుతున్నాయి. మట్టి కుండల అవసరము శుభాశుభ కార్యక్రమాలకేకాకుండా అనేక దేవాలయాలలో కొత్త మట్టి కుండలలోనే మొదటి ప్రసాదము వండుతారు. ఇది ఒక సంప్రదాయము.

మట్టి కుండలు గతంలో ప్రతి ఇంట్లోను అత్యవసరం. నీళ్లు తాగే గ్లాసులు తప్ప ఇంకొన్ని చిన్న వస్తువులు తప్ప మిగతావి అన్ని మట్టితో చేసినవే. అదొక సాంప్రదాయం. మట్టి కుండల్లో చేసిన వంటలు రుచిగా వుంటాయని నమ్మేవారు. ఆ తర్వాత కొంత కాలానికి లోహ పాత్రలు వచ్చినా కొన్ని వంటలకు మట్టి పాత్రలనే తప్పని సరిగా వాడేవారు. ఉదాహరణకు పాలు కాగ బెట్టడానికి తప్పనిసరిగా మట్టి పాత్రనే వాడేవారు. దానివలన పాలకు, మజ్జిగకు మంచి రుచి వస్తుంది. అలా పాలను కాచె మట్టి పాత్రను "పాలసట్టి" అనేవారు. అలా వంటింటి పాత్రలే గాక ఇళ్లలో ధాన్యం నిలవ చేసుకునే పెద్ద వస్తువులైన, "ఓడ","కాగు" "బాన" "నీళ్ల తొట్టి" మొదలగునవి కూడా మట్టితో చేసినవే. ప్రస్తుతం ఇటువంటివి చాలా వరకు కనుమరుగైనవి. కొన్ని ఇళ్లల్లో పాతవి కొన్ని ఇప్పటికి కనబడతాయి. లోహ పాత్రలు అందుబాటులోకి వచ్చింతర్వాత కుమ్మరి వృత్తి పూర్తిగా కనుమరుగైనది. వారు తమ బ్రతుకు తెరువుకు ఇతర మార్గాల వైపు మరలిపోయారు.

## 3.10.3. కుటీర పరిశ్రమగా కుమ్మరం

కొందరు కుమ్మరులు దీనిని ఒక పరిశ్రమగా కూడా విస్తరించి, కేవలం కుండల వరకే కాక మట్టితో వివిధ రకాలైన అలంకరణ సామగ్రి సైతం తయారు చేసి విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ఈ వృత్తి వారు గతంలో వున్నంత లేకున్నా వున్నవారు కొన్ని కుండలు, ఎక్కువగా పట్టణాలలో కూజాలు, పెద్ద భవంతులలో అలంకరణ సామాగ్రి చేసి అమ్ముతున్నారు. అవి ఎంతో ఆకర్షణీయంగా కూడా వుంటున్నవి.

## 3.10.4. కుమ్మరి వృత్తి కథలు

### 3.10.4.1. వెన్నెల బొమ్మలు

ఈ కథా రచయిత లంకిపల్లె కన్నయ్య నాయుడు. తెలుగు కథా సాహిత్యంలో కుమ్మరల వృత్తి గురించి మొదటి కథ రాసిన వ్యక్తి లంకిపల్లె. ఈయన లంకిపల్లెగా ప్రసిద్ధి. కుమ్మరిజీవితంలో గల కష్టాలను కళ్ళకికట్టినట్లు కళాత్మకంగా వివరించిన కథ వెన్నెల బొమ్మలు. ఇందులో కథను ఒకసారి గమనిస్తే 'కుమ్మరిపల్లె గ్రామం ప్రభుత్వ పథకాలకు ఆమడదూరంలో ఉంది. కుమ్మరివాండ్ల ఇండ్లు ఊరి నుండి విసిరేయబడినట్లుగా ఉన్నాయి. వాళ్ళలో ఒకడు అరిమేను. అరిమేను కుండలు అందంగా తయారుచేస్తాడు కనుక ఆ పేరు పెట్టారు. ఈయన జీవితం చాలా సజావుగా సాగుతూ ఉంటుంది.

అయితే చెరువులో మట్టికి వెళ్లి పాముకాటుతో అరిమేను భార్య మరణిస్తుంది. ఆ తర్వాత కొడుకు మురళి పదో తరగతి పాసు అవుతాడు. ఆ ఊరి భూస్వామి కొడుకు దొరబాబు పది ఫేలవుతాడు. అందుకని మురళి మీద ఈర్షతో మురళి ఊరు వదిలి వెల్లిపోయేలా చేస్తాడు భూ స్వామి. ఆ తర్వాత దొరబాబు మురళి మరదలు రాధ మీద కన్నేసి మట్టి కోసం చెరువుదగ్గరికి వెళ్ళిన రాధను చెడపాలని చూస్తాడు. అయితే రాధ తప్పించుకొని ఇంటికి వస్తుంది. ఆ తర్వాత మురళి ఇంటికి చేరుకొని రాధను తండ్రిని వెంటబట్టుకొని ఊరు వదిలి వెళ్ళిపోతాడు.' అంతటితో కథ ముగుస్తుంది. ఈ కథలో కుమ్మరి వృత్తి చేసుకొని బతికే అరిమేను ఆ వూరి భూస్వామి వల్ల ఆ ఊరినే వదిలేయాల్సిన దుస్తితిని కథకుడు చిత్రాంచాడు. వృత్తికళాకారులపై భూ స్వాముల పెత్తనం అప్పటికీ ఉంది. అయితే ప్రపంచీకరణ వల్ల భూస్వములపెత్తనం పోవడంతో పాటు వృత్తులు కూడా నాశనం అయ్యాయని ఈ కథ ద్వారా తెలుస్తుంది.

### 3.10.4.2. మూలాధార చక్రం

ఈ కథా రచయిత వీరపల్లె వీణావాణి. ఈ కథలో కుమ్మరి తుకారాం కథా నాయకుడు. ఈయన తన పిల్లలను చదివి పెద్ద చేస్తే తన తండ్రిని పట్టించుకోకుండా తన ఆస్తిని అమ్ముకొనిపోయే కొడుకుల గురించి కుమ్మరి వృత్తి గురించి ఈ కథలో ఉంది. తుకారం తన సారెను తన గుండెకాయ లాగా భావిస్తాడు. తన భార్య, పిల్లల్ని పోషించినది, తన కడుపును ఇప్పటికి కొంత అయినా నింపుతున్నది కులవృత్తే అని అతని నమ్మకం. అందుకనే మనిషి తన వృత్తిని నమ్ముకుంటేనే కాసింత జీవనం దొరుకుతుంది అంటాడు. అయితే మారుతున్న కాలాన్ని బట్టి ఆ వృత్తిని పట్టుకొని వేలాడితే ప్రయోజనం లేదని కొడుకుల పాత్ర ద్వారా రచయిత తెలియజేశాడు. అంతరించిపోతున్న కుమ్మరి వృత్తి గురించి హృదయ విదారకంగా ఇందులో తెలియజేశాడు. అలాగే కుమ్మరివారి గురించి గోపిని కరుణాకర్ 'కుమ్మరి చక్రం', పి. రామకృష్ణా రెడ్డి 'ఆంకట్ట' అనే కథలను రాశారు.

## 3.11. గౌడ కులవృత్తి చరిత్ర:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంల్లో గౌడ వంశ కుటుంబాలు చాలా మంది ఉన్నారు. గౌడకు పర్యాయ పదాలు, వర్ణాలు గమళ్ళ, కలలీ, గౌండ్ల . గౌడ కులంలో ముఖ్యంగా రెండు రకాలు ఉన్నాయి. వాటిలో ప్రధానంగా

1. పాలించిన వారు (కౌండిన్యులు)
2. కల్లు గీత వారు.

కౌండిన్యులు (గౌడులు) క్రీ.శ.12వ శతాబ్దము నుండి చాళుక్య చక్రవర్తుల ఆధీనంలో దక్షిణ భారతదేశంలోని ముఖ్య ప్రాంతాలను పాలించారు. వారిలో చెప్పుకోదగిన వారు 1650వ సంవత్సరంలో సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ గోల్కోండ ఖిల్లాని పరిపాలించాడు. కన్నడ దేశాన్ని పాలించిన **'కెంపెగౌడ'** (1513-1569) భారతదేశంలో ప్రముఖ నగరమైన బెంగుళూరు (1537లో) నిర్మించాడు. కెంపె గౌడ వంశీకులు 18వ శతాబ్దం వరకు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ముఖ్య ప్రాంతాలను పాలించారు.

గౌడ లేదా గౌడ్ ఈ పేరు రావడానికి చాలా కారణాలు ఉన్నాయి అని చారిత్రక పరిశోధకులు చెప్తారు. గౌడ అనగా గౌరీవనాలను పూజా ఫలము చేస్తారు కావున గౌడ్ లు అని, అలాగే పూర్వకాలములో గ్రామ పెద్దను గ్రామణీ అని వ్యవహరించేవారు దానినుండే గ్రామణి గౌడ అయినది అని, శ్రీ కంఠమహేశ్వర వర ప్రసాదముగా జన్మించారు కావున కంఠ మహేశ్వరున్ని కాటమయ్య అని గ్రాంధిక భాషలో గాడమయ్య అని, ఆ గాడమయ్య నుండి గౌడ్ వచ్చిందని రకరకాలుగా కథలు మౌఖికప్రచారంలో ఉన్నాయి.

కల్లుగీత, తాటిచెట్టు గురించి పురాణల్లోను ప్రస్తావించబడింది. తాళపత్ర గ్రంథాలు తాటిచెట్టు మేలురకం తాటికొమ్మలు నుండి ఆకులు భద్రపరిచి తయారు చేసేవారు. ఈ ఆకులపైనే తెలుగు సాహిత్యం మొత్తం లిఖించబడింది. ఇక కల్లు చాలా పురాణల్లోను అమృతం అని, సురపానకం **అని** ప్రస్తావించబడింది. దేవతలు సేవించినట్లు దానవులు కల్లు కోసం దేవతలతో యుద్ధాలు చేసేవారని పురాణల్లోను చెప్పబడింది.

### 3.11.1. కల్లు గీత వారు

వీరు వృత్తిని తల్లిగా భావిస్తారు. వీరి కాళ్లకి బంధం, నడుమకు మోకు, వెనక లొట్టి, పక్కన కత్తుల పొది...ఇలా నిత్యం చెట్లు ఎక్కీదిగే గీత కార్మికుల వేషం ఇది. వీరి వృత్తి మృత్యువుతో పోరాటమేననాలి. చెట్లమీదకి ఎక్కేవీరు పసిరికపాములు, తేళ్లు, మండ్రగబ్బలతో సహజీవనం చేస్తుంటారు. పాము కాటుకు గురైనా, కాలుజారి చెట్టుపైనుంచి జారిపడినా మరణమే. కల్లుగీతను బతుకుదెరువుగా చేసుకున్నవారు **చాలా** మంది ఉన్నారు. అన్ని జిల్లాల్లో ఈ వృత్తిమీద బతికేవారు ఉన్నారు. కల్లు వృత్తిలో వేలం పాటల విధానాన్ని ప్రవేశపెట్టటంతో స్వయంగా చెట్టెక్కి కల్లుతీసి అమ్ముకునే గీత వృత్తిలో వేతన కార్మికులు ప్రవేశించారు. ఫలితంగా వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గీత వృత్తిదారుడు కాంట్రాక్టరుపై ఆధారపడే పరిస్థితి దాపురించింది. మత్తు విషయానికి వస్తే నేల, చెట్టును బట్టి 2.5శాతం నుంచి 7 శాతం వరకు కల్లులో ఆల్కహాల్ ఉంటుంది. కల్లు రుచిలో తీపి పులుపు గురించి చెబుతూ నిల్వ ఉంచేకొద్దీ కల్లు పులుస్తుందనీ, బాగాపులుపు కావాలంటే ఎండలో కాసేపు ఉంచుతారు. తీపి కల్లు కల్లు తెల్లటి నురగతో ఉంటుంది కావాలంటే తాటిచెట్టు నుండి తీసిన వెంటనే ఇస్తారు. కల్లును శుభ్రం చేయటానికి, చీమలు బయటకి రావటానికి మంగకాయలు వాడతారు. దాని వల్ల కల్లు కల్తీ కాదు.

1999 మద్యపాననిషేధం సడలింపుతో కారుచౌకగా చీప్ లిక్కర్ అందుబాటులోకి వచ్చింది. నిజంగా వృత్తిపై ఆధారపడి జీవించేవారికి ఇది పెద్ద పోటీ అయ్యింది. ఫలితంగా గీత కార్మికుల వలసలు పెరిగాయి. ఈ నేపథ్యంలో 1400 కల్లు కాంపౌండ్లను ప్రభుత్వం రద్దు చేయటంతో వృత్తి కోల్పోయిన 25 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. బోగస్ సొసైటీలను, అక్రమ వ్యాపారాన్ని కులంపేర సమర్థించేవారి సంఖ్య పెరిగింది. పెరుగుతున్న వేతన కార్మికులకు సరైన వేతనాలు, రక్షణ లేకుండా పోయింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం విస్తరించడంతో చెట్లను నరికేస్తున్నారు. భూస్వాములు ఇదే అదనుగా భావించి అదనంగా చెట్టు పన్ను అంటూ వసూలు చేస్తున్నారు. అడిగినంత ఇవ్వకుంటే కిరోసిన్ పోసి నిప్పు పెడుతున్నారు. లేదా చెట్లను నరికేస్తున్నారు.

## 3.11.2. రాజకీయ గౌడ ప్రముఖులు

- హెచ్.డి.దేవెగౌడ (భారతదేశం 11వ ప్రధానమంత్రి)
- హెచ్.డి.కుమారస్వామి(దేవే గౌడ కుమారుడు కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి **)**
- పినరయి విజయన్ గౌడ (కేరళ ముఖ్యమంత్రి )
- తమిళిసై సౌందరరాజన్ **(**తెలంగాణ రాష్ట్రానికి రెండవ గవర్నర్.)

## 3.11.3. గౌడ వృత్తి కథలు

### 3.11.3.1. కల్లుముంత

ఈ కథ రచయిత కె. సభా. ఈయనను రాయలసీమ మొదటి వృత్తి కథకులుగా నేటి సాహిత్యలోకం కొనియాడుతుంది. ఈ కథ ముఖ్య ఉద్దేశం కల్లు తాగడం వల్ల జరిగే నష్టాలను, కల్లు అమ్ముకొని బతికేవారి స్థితిగతులను తెలియజేస్తుంది. ఇందులో పోట్టేలుగాడు, నాయుడుగారి చేతుల్లో ఎలా ఇరుక్కున్నాడో తెలుస్తుంది. నాయుడు ఆ ఊరిపెద్ద. అతను ఏది చెప్తే అది అందరూ చేయాలి. ఈ పోట్టేలుగాడు చేయని నేరానికి జైలుకు వెళ్తే తన భార్య ఎలా భాదలు పడిందో చక్కగా వివరించాడు. చివరికి నాయుడుకి కల్లుముంత అక్షయపాత్ర అయిపోయింది. అని ముగిస్తాడు.

ప్రతి కథా రచయిత తన జీవితంలో తాను ఎదుర్కొన్న సంఘర్షణలు, సంఘటనలు రాశారని పై కథలను విశ్లేషించటం ద్వారా తెలుస్తుంది. వృత్తిరీత్యా వృత్తి కళాకారులు అనుభవిస్తున్న భాదలను, కథా వస్తువుగా స్వీకరించి కథలు రాశారు.

చివరగా ఒక మాట ఒక వృత్తిలో జీవనం సాగించలేని ఒక కుటుంబ బ్రతుకు ఆ వృత్తిని వదులుకొని ప్రత్యామ్నాయ వృత్తిని ఎన్నుకోవటం ఆధునిక సమాజంలో వచ్చిన మార్పు. బ్రతకటానికి ఎలాంటి వృత్తినైనా ఎన్నుకోవచ్చు. కాబట్టి వృత్తిని గౌరవించాలి కానీ కులాన్ని కాదు. తర్వాత అధ్యాయంలో వృత్తికథలలో గల వస్తుశిల్పాల గురించి తెలుసుకుందాం.

[1] నేను హిందువునెట్లయిత. పుట. 25

[2] కులం–వర్గం పుట.2ము

[3] పోతన భాగవతం. అష్టమ స్కందం. పుట. 63

[4] తలలేనోడు.కథ.

[5] పల్లె మంగలి కతలు. ముందుమాట.

[6] పల్లె మంగలి కతలు. పుట.12

[7] పల్లె మంగలి కతలు. పుట 2ము

[8] మహావిద్వాంసుడు కథ

[9] గుర్రం జాషువ సమగ్ర రచనలు. పుట. 251

# అధ్యాయం – 4

# వృత్తిజీవనచిత్రణ కథలు – వస్తుశిల్పా లు

## 4.0. పరిచయం.

రాయలసీమలోని వృత్తికథల్లో వస్తువు, శిల్పం ఎలా ఉంది, శిల్పంలో భాగాలైన కథనం, పాత్ర చిత్రణ, ఎత్తుగడ వంటి అంశాలు కథకులు ఎలా నిర్వహించారో సోదాహరణంగా వివరించడం జరిగింది.

ఆధునిక కథానికకు వస్తు, శిల్పాలు ప్రధానమైనవి. కథకు వస్తువు ఎంత ముఖ్యమైనదో కథా గమనం సాగడానికి శిల్పం కూడా అంతే ముఖ్యమైనది. శిల్పం వస్తువుతో ముడిపడి ఉంటుంది. చాలా మంది రచయితలు కథలను రాస్తుంటారు కాని వస్తు శిల్పాలకు సరైన తేడాలు తెలియవు. వారి శిల్పనైపుణ్యం కథలో నిర్వహించిన తీరును బట్టి రచయిత ప్రతిభను మనం అంచనా వేయవచ్చు. రచయిత ప్రతిభను కొలవడానికి 'శిల్పం' కొలబద్ధ వంటిది. రచయిత ఒక కథను రాయటానికి పూనుకున్నప్పుడు వస్తువును తీసుకుని కథలో ఏ పాత్రను తీసుకోవాలి, కథాప్రారంభం ఎత్తుగడ నుంచి ముగింపు వరకు ఎలా వుండాలో నిర్ణయించుకుంటాడు. ఇలా కథను రాస్తున్నప్పుడు ఎలా నిర్వహించాడో తెలియజేసేది శిల్పం. పాఠకులను ఆద్యంతం చదివేలా చేయడానికి శిల్పం పరోక్షంగా దోహదపడుతుంది. కథా వస్తువు ఎలాంటిదైనా సరైన శిల్ప నిర్మాణం సరిగా లేకపోతే ఆ కథ అనుకున్నంతగా రక్తికట్టదు. కథలో శిల్ప నిర్మాణం పాఠకుడిని కట్టిపడేసేలా వుండాలి. పాఠకుడు కథను చదివేటప్పుడు బలవంతంగా చేతిన పట్టుకొని లాగి మరీ కథను చదివించేలా వుండకూడదు. పాఠకుడు కథను ఆద్యంతం ఆసక్తికరంగా కథను ముందుకు ఎలా నడిపించాడు అనే ఉత్కంఠతతో కథ ముందుకు సాగిపోతూ వుండాలి.

ఆధునిక సాహిత్య ప్రక్రియగా ఈనాడు మనం పరిగణిస్తున్న కథకు ప్రాచీన సాహిత్యం అంతకు ముందు అజ్ఞాత కర్తృత్వమైన జానపద కథలు ప్రాచీన సాహిత్యపు పంచతంత్ర కథలు, పంచవింశతి కథలు, శుకసప్తశతి కథలు, సింహాసిన ద్వాత్రంశిక లాంటి కథలు వున్నప్పటికి ఈ కథల్లో ప్రధానంగా వస్తువునే చూస్తాం.

ఆధునిక సాహిత్యంలో వచ్చిన కథ (కథానిక)లలో వస్తువు ప్రధానంగా వుంటూనే శిల్పం కూడా ప్రాధాన్యతను సంతరించుకుంది. వస్తువుతో పాటు శిల్పం ప్రధానాంశం. రచయిత తన కథలో ఏమి చెప్పాలనుకున్నాడో అది వస్తువు, ఎలా చెప్పదలుచుకున్నాడో అది శిల్పం. 'Technique' అనే ఆంగ్ల పదానికి సమానార్థకంగా తెలుగులో శిల్పం అనే పదాన్ని వాడుతున్నాం. ఏ పనిలోనైనా కళానైపుణ్యాన్ని చూపే పద్ధతినే శిల్పమనవచ్చు. శిల్పి ఒక బండరాయిని తీసుకొని తను నేర్చుకున్న నైపుణ్యాన్నంతటిని మేళవిస్తూ శిల్పాన్ని రూపొందిస్తాడు. అలాగే ఒక రచయిత తన స్వీయానుభవంలో కాని, ఇతరుల జీవితాలు నుండి కాని తీసుకున్న వస్తువును తన మనస్సులో ఏర్పడ్డ భావనకు నైపుణ్యంతో రూపం కల్పించే తీరునే శిల్పం అంటారు.

'కథావస్తువు ఎముక గూడులాంటిది. దానివల్ల ఆకర్షితులయ్యే వాళ్ళెవరూ వుండరు. అస్థిపంజరం ప్రాణిగా రూపొందటానికి కండరాలు, నరాలు, నెత్తురు, చర్మం లాంటివి ఎలాగైతే అవసరమో 'వస్తువు' కథానికగా రూపొందటానికి వాతావరణ చిత్రణ, పాత్ర పోషణ, సన్నివేశ కల్పన అంతే అవసరం'[1] అని మధురాంతకం రాజారాం అంటారు.

**కథానిక శిల్ప వర్గీకరణ**

పోరంకి దక్షిణామూర్తి త్రిముఖాత్మకంగా విశ్లేషించిన కథానిక ప్రక్రియలో అభివ్యక్తమయ్యే రచనా శిల్పాన్ని కింది విధంగా ఎనిమిది రకాలుగా వర్గీకరించారు.

అవి:
1) వస్తువిన్యాసశిల్పం
2) పాత్ర చిత్రణ
3) సంఘటనఘటనా శిల్పం
4) సంఘర్షణోత్పాదన శిల్పం
5) సన్నివేశకల్పనాశిల్పం
6) కథన శిల్పం
7) వర్ణన శిల్పం
8) శీర్షికా శిల్పం

ఈ ఎనిమిది కలిస్తేనే శిల్పం ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. కాని దేనికది ఒక శిల్పంగా వుండదు. అలాగే ఒకే కథలో అన్ని అంశాలు వుండాలన్న నియమం లేదు. ఈ ఎనిమిది శిల్పంగాలను మాత్రమే తెలియజేసి పరిశోధన కథలను సోదాహరణంగా వివరించాను.

## 4.1. వస్తువైవిధ్యం:

కథా రచనలో వస్తువు, శిల్పం అని రెండు అంశాలు ఉంటాయి. కథలో చెప్పే అంశాన్ని వస్తువు అంటారు. చెప్పిన విధానాన్ని శిల్పం అంటారు. వస్తువు రచయిత అనుభవంలోంచి, ఆలోచనల్లోంచి, అధ్యయనంలోంచి ఎన్నుకుంటాడు. ఏ రచయితకైనా జీవితం ముడిసరుకు ఆ జీవితంలోంచే సృజనకారుడు కథావస్తువును ఎన్నుకుంటాడు. రచయితకు బాగా తెలిసిన జీవితంలోంచి వస్తువును ఎన్నుకుంటే రచయిత తన రచనలో సఫలీకృతుడు అవుతాడు. కథా వస్తువు కాలాన్ని బట్టి, పరిస్థితులను బట్టి, సామాజిక అవసరాన్ని బట్టి మారుతూ ఉంటుంది. ఒక రచయిత రచన చేయటానికి తన చుట్టూ సమాజంలో జరుగుతున్న సంఘటనలు, సంఘర్షణలు తనను ప్రభావితం చేసిన అంశాలను వస్తువుగా తీసుకొని రచన చేస్తాడు.

"సాహిత్యం మానవ వ్యాపారం చేత ముడి సరుకును మానవ జీవితంలోంచే ఎన్నుకుంటాడు. ఈ ముడిసరుకునే సాహిత్య పరిభాషలో వస్తువు అంటాం"[2]. అని వల్లంపాటి వెంకట సుబ్బయ్య అన్నారు.

రాయలసీమ నుండి వచ్చిన కథా సాహిత్యంలో వృత్తికి సంబంధించిన కథల్లో వస్తువు కింది విధంగా ఉంది.

భూస్వామ్య వ్యవస్థలో ఒక సామాన్య వృత్తి చేసుకుంటున్న వ్యక్తి ఆ ఊరి మున్సబు చేతిలో ఏ విధంగా ఇరుక్కొనిపోయాడో తెలయజేయడం 'తలలేనోడు' కథలో వస్తువు. అలాగే 1975 నాటి ఎమర్జెన్సీ పరిస్థితుల్లో వృత్తి జీవితంతో గడుపుతున్న మంగలి వ్యక్తి కూడా సమాజహితం కోసం ఎటువంటి పనులు చేశాడో తెల్పడం 'క్షురకర్మ' కథలోని వస్తువు. భారతదేశంలో నిరుద్యోగ సమస్యను తెలియజేసి విద్యార్థులను రాజకీయ నాయకులు స్వార్థంకోసం వారి జీవితాలతో ఆడుకోవడం, చివరికివారు తమ కులవృత్తులతోనే జీవనం సాగించాల్సి వస్తుందని చెప్పడం మల్లెమాల వేణుగోపాలరెడ్డి 'కులవృత్తి' లోని వస్తువు.

'అతడు బయలుదేరాడు' అనే కథలో మంగలి వృత్తి చేసుకుంటూ జీవిస్తున్న నాగన్న తనలాగా తన కొడుకు రమేష్ "ఊళ్లోవాళ్ళచేత 'ఓరే', 'మంగలోడా', అని పిలవనీకుండా వృత్తిలోకి రానీయకుండా దూరంగా టౌన్లో డిగ్రీ చదివిస్తాడు". రమేష్ డిగ్రీ చదివి టౌన్లో ఉద్యోగం చేసుకుంటూ ఉంటాడు. ఊరికి తీసుకెళ్ళడానికి నాగన్న వచ్చినప్పుడు మంగలి వృత్తి వాళ్ళకి ఇళ్ళు అద్దెకివ్వట్లేదని వివక్ష చూపుతున్నందుకు నాగన్న ఇంటికెళ్ళి బాధ పడుతూ 'తన తోలుసంచిని

విసిరేయడం' వృత్తిని వదులుకోవటం ఇలా మంగలివృత్తిపై చూపే వివక్ష గురించి చెప్పడం ఈ కథలో వస్తువు.

'అడపం' అనే కథలో మొగిలప్ప మంచితనం, కష్టంచూసి "రామన్న సరోజినిచ్చి ఇరవై గుంటలు మడి ఎకరాపొలం ఇచ్చి పెళ్ళి చేస్తాడు". సేద్యం చేసుకోవడానికెళ్ళిన మొగిలప్పను నరసయ్య పిలిపించటం ఇద్దరికి మాట మాట పెరిగి మొగిలప్ప "అడపం సంచిని తీసి కాలువలోకి విసురుతాడు". అంటే ఆత్మగౌరవం దెబ్బతింటే వృత్తికులాల వాళ్ళు తన వృత్తి వదులుకోవటానికి అయినా  వెనకాడరు అని చెప్పడం ఇందులోని వస్తువు.

'అడివోడు' అనే కథలో మంగలి వృత్తి చేసుకొని జీవిస్తున్న మాదన్న ఊరిపెద్ద మాటవల్ల వృత్తికి అడ్డంకి కలుగుతుంది. పక్కూరిలో క్షౌరం చేయించుకొస్తున్న మాదిగలు నువ్వు బంకు పెట్టుకో అని చెప్పడం, రెడ్డి దగ్గరికి వెళ్తే సూటిపోటి మాటలతో మాదన్నని తిప్పి పంపడం, బాధపడుతున్న మాదన్నను స్నేహితుడైన అడివోడు మంగలి షాపు పెట్టివ్వడం జరుగుతుంది. అంటే ఎక్కువ కులాల వారు తక్కువ కులాల వారికి మంగలి వృత్తిని చేయనివ్వరు అయితే, షాపుల వల్ల ఆ సమస్య పోతుంది అని చెప్పడం ఇందులోని వస్తువు.
మనిషిని జ్ఞాన పరంగా కాకుండా కుల పరంగా చూసే విష సంస్కృతి గురించి తెలియజేయడం 'మహావిద్వాంసుడు' లో వస్తువు.

'చిలుకలు వాలిన చెట్టు' సంపుటిలో దృశ్యాదృశ్యం అనే కథలో ఊరు ముంపుకు గురౌతుందని తెలిసి టౌనులో కెళ్ళి అద్దెకు మంగలి షాపు పెట్టుకొని జీవిస్తున్న ఆనంద్ పదేళ్ళ తరువాత నారాయణ రెడ్డి ఖాళీ చేయమనటం తన ఊరి రెడ్డి, నారాయణ రెడ్డి స్నేహితులని రెడ్డిని అడగటానికి వెళ్తే చూసి చూడనట్టు రెడ్డి ప్రవర్తన చూసి వెళ్ళిపోయి షాపు ఖాళీ చేసి వేరేచోటికి మార్చుకుంటాడు. ఇలా ఎక్కువ కులాల వారు తక్కువ కులాల వారిని ఏవిధంగా తొక్కేస్తున్నారో తెలపడం ఇందులో వస్తువు.

జి. వెంకటకృష్ణ రచించిన 'కాలిన గూడు' కథలో నరసింహులుకు ఊరిలో వాళ్లిచ్చే మ్యార సరిపోక లోనులో టౌన్లో బంకుపెట్టుకొని బతుకుతున్న నరసింహులు బంకును కాల్చివేస్తారు. ఇలాంటి దౌర్జన్యాలు జరుగుతున్నందుకు నాగరాజు రజకసంఘం స్థాపిస్తాడు. ఇలా కుల సంఘాల ద్వారా కొంత ప్రయోజనం ఉంది అని చెప్పడం  ఈ కథలో వస్తువు.

'మర్మమెల్ల గ్రహించితి తల్లీ' సంపుటిలో 'గంగమ్మ తల్లి సాక్షిగా' అనే కథలో లచ్చుమ్మ చాకలి వృత్తి చేసుకుంటూ జీవిస్తుంది. మనుమరాలు అయిన ప్రసన్నను చదివించడానికి ఆర్థిక స్తోమత లేక బట్టలుతుకడానికి తీసుకెళ్తుంది. ప్రసన్న మాటలు వృత్తి చేసుకొని ఎందుకు జీవించాలి, నన్ను చదివించమని అడగటం.  కుల వృత్తుల వారికి చదువుకోవాలి అని అన్నా చదువుకునే వెసులబాటు లేదు అని చెప్పడం ఇందులోని వస్తువు.

'మ్యార' కథలో డిగ్రీ పాసై యం.డి.ఓ.గా ఉద్యోగం చేస్తున్న రాంబాబు తను ఉద్యోగం చేసే ఊళ్ళో చాకళ్ళ పరిస్థితి, మేనమామ ఊళ్ళో మ్యార అడిగినందుకు ఊరి నుండి వెలేయడం రాంబాబు వచ్చి సమస్య పరిష్కరించడం కులవృత్తుల వాళ్ళు చదువుకుంటే ఏ సమస్యను అయినా పరిష్కరించుకోగాలుగుతారు అని చెప్పడం ఇందులో కథా వస్తువు. చేనేత కార్మికుల జీవితంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయో తెలుసుకొని వాటిని వస్తువుగా ఎన్నుకొని కథలు రాసినవారు దాదాహయత్, కేతువిశ్వనాథ రెడ్డి, చెన్నా రామమూర్తి, రాచపూటి రమేష్.

దాదాహయత్ 'ఏటిఒడ్డు చేపలు' అనే కథలో చేనేత కార్మికులు ఎన్ని ఊర్లు మారినా వారి జీవితంలో సుఖసంతోషాలు లేవు అని చెప్పడం వస్తువు. అలాగే 'సంకట విమోచని'లో వృత్తికులాల వాళ్ళు రిజర్వేషన్ల వల్ల వాళ్ళు తొందరగా అభివృద్ధి చెందుతున్నారు అనే అపోహలో ఉన్న అగ్రకులాల వాళ్ళ ఆలోచనను మార్పు చేయడం ఇందులో వస్తువు.

'కందనవోలు కథలు' సంపుటిలో మాయమైన గానం కథలో జమ్మన్న ఇంటింటికెళ్ళి అడుక్కుంటుంటాడు. సుంకన్న ద్వారా జమ్మన్న వాళ్లది దాసరి వృత్తిని తెలుసుకొని ఈ వృత్తికి ఇప్పుడు ఆదరణ లేదని సొంతంగా కష్టం చేసుకొని బతకడానికి వెళ్ళడం జరిగింది. కులవృత్తులకు కాలం చెల్లిందని చెప్పడం ఇందులో వస్తువు.

'గరుడస్తంభం' సంపుటిలో గరుడస్తంభం కథలో నారాయణ తండ్రి దాసరి వృత్తి చేసుకొని జీవిస్తాడు. ఆ వృత్తి చేయడం యిష్టంలేని నారాయణ పొలంకొని సేద్యంలో వున్న కష్టాలు, అప్పులు, సొసైటి లోన్లు తెలుసుకొని దాసరి వృత్తి మేలు అనుకొని వాటిని తీసుకొని బయల్దేరుతాడు. ఇలా తన కులవృత్తి కాకుండా వేరే వృత్తిని చేస్తే ఎన్నో ఇబ్బందులు ఉంటాయి అని చెప్పడం ఇందులో వస్తువు. కంసాలిలు పనిలేక ఎంత ఇబ్బందులు పడుతున్నారో వారి భాదలను వస్తువుగా ఎన్నుకొని వచ్చిన కథలు 'కొలిమి, అన్నంగుడ్డ, సానరాయి. అలాగే కుమ్మరుల బాధలను వస్తువుగా ఎన్నుకొని కథలు రాసిన వారు లంకపల్లె కన్నయ్య నాయుడు, వీరపల్లె వీణావాణి.

కురుబల వృత్తిని వస్తువుగా ఎన్నుకొని కథలు రాసిన వారు బండి నారాయణస్వామి, వి.ఆర్. రాసాని. యాదవల వృత్తిని వస్తువుగా ఎన్నుకొని రచనలు చేసిన వారిలో హరికిషన్, వి.ఆర్. రాసాని, వెంకట కృష్ణ ముఖ్యులు. గౌడ వృత్తిని వస్తువుగా ఎన్నుకొని రచన చేసినవారు కె. సభా. ... ఇలా అనేక వృత్తులలో ఉండే భాదలను, పేదరికాన్ని, కష్టాలను, నష్టాలను వస్తువుగా ఎన్నుకొని రాసిన వృత్తి కథలు రాయలసీమ నుండి వచ్చాయి.

### 4.2. పాత్ర చిత్రణ:

రచయిత కథను నడిపించేటప్పుడు కథలోని వస్తువు స్వభావానికి అనుగుణమైన విధంగా పాత్రలను సృష్టించి, కథలోకి పాత్రలను ప్రవేశపెడతాడు. ఒకసారి పాత్రలను సృష్టించి కథలోకి ప్రవేశింపజేస్తే కథకు తగ్గట్టుగా పాత్రలు ఒదిగిపోతూ, కథకనుగుణంగా వాటి యిష్టంగా అవి సాగిపోతూ వుండాలి.

"తెలివి, చాకచక్యం, చొరవ, చురుకుదనం, సాత్త్విక, రాజసతామసగుణాలు, హృదయ సౌకుమార్యం, తిరుగులేని తెగువ వ్యక్తమవుతుంటాయి. చైతన్యంలో జీవిస్తుంటాయి. ఈ మాదిరి పాత్రలకు రూపకల్పన చేసి రమ్యంగా చిత్రీకరించడంలో ఆయా రచయితల కల్పనా శిల్ప చాతుర్యం వెల్లడవుతూ వుంటుంది"[3].

నవలలోని పాత్ర అతని జీవితంలో జరిగిన ప్రతి సంఘటనను చర్చిస్తుంది. అలాగే జీవితాన్ని సమగ్రంగా ఆవిష్కరిస్తుంది. కథలోని పాత్ర కేవలం ఒక సంఘటనను మాత్రమే దృష్టిలో ఉంచుకుని ఆ సంఘటన చుట్టే కథకుడు పాత్రను తీర్చిదిద్దుతాడు.

#### 4.2.1 మొగిలప్ప, నరసయ్య:

అదపం కథలో మొగిలప్ప మంగలి కులానికి చెందినవాడు. కులవృత్తిని దైవంగా భావిస్తాడు. వృత్తిలో మంచి నైపుణ్యం గలవాడు. మరో పక్క వ్యవసాయంలోకి కూడా అప్పుడప్పుడే అడుగు పెడుతూ ఉంటాడు. నాలుగు చినుకులు పడి సొంత పొలంలో దున్నుకుంటున్న సందర్భంలో నరసయ్య పిలిపిస్తే పని మానేసి వస్తాడు. నరసయ్య దగ్గరికి వెళ్తే ఈ రోజు గడ్డం మాసిండ్లేదులే నారాయణ్ణి పిలిపించి చేయించుకున్నానంటాడు. ఇంటి పనోదుండగా వానితో ఎలా చేయించుకుంటారు అంటాడు. ఇలా మాటకు మాట పెరుగుతుంది. నరసయ్య దురుసుగా మాట్లాడతాడు. మొగిలప్పను నరసయ్య మాటలు బాధిస్తాయి. ఆత్మాభిమానంతో బతికే మొగిలప్ప నరసయ్యను ఎదిరించి "నాలుగు చినకులు పడితే నీకు తెగే మడక నాకూ తెగుతుంది"[4] అని తెగేసి

చెప్పి సంకలో ఉన్న అడపం సంచిని సత్తువ కొద్దీ కాలువలోకి విసిరేస్తాడు. చూస్తున్నవాళ్ళు అవాక్కయిపోతారు. ఈ కథలో మొగిలప్పకు అంత ధైర్యం ఎక్కడిది అని పాఠకులు ప్రశ్నించుకుంటారు. మొగిలప్ప వృత్తితోపాటు వ్యవసాయంలోకి అడుగుపెట్టినవాడు. భూమి, వ్యవసాయం వృత్తిదారుడికి కూడా ఆత్మగౌరవాన్ని ధైర్యాన్ని అందిస్తుందని పాఠకుడు అర్థం చేసుకున్న తర్వాత మొగిలప్ప చర్యను ప్రజాస్వామిక భావాలు గల పాఠకుడు సమర్థిస్తాడు. తుమ్మల రామకృష్ణ ఆ వృత్తిని వ్యవసాయాన్ని బాగా అర్థం చేసుకొన్న రచయిత కావడంతో ఆయన సృష్టించిన పాత్రలు చైతన్యానికి నిదర్శనం.

### 4.2.2. **గూగుడు, రత్నయ్య**

కొలకలూరి ఇనాక్ రాసిన పిండీకృతశాటి అనే కథలోని ప్రధానపాత్ర గూగుడు. ఈ గూగుడు చాకలివృత్తికి సంబంధించిన పాత్ర. చాకలివృత్తిని నమ్ముకుని బతకడంలో గల కష్టాలను తెల్పాడు. ఆనాటి రత్నయ్య లాంటి ఊరి పెద్దల చేతుల్లో కింది కులాలు ఏ విధంగా మగ్గిపోతున్నాయో గూగుడు ద్వారా తెల్పాడు. రత్నయ్య గూగుడి జీవితాన్ని సమస్త శక్తుల్ని పీల్చి పిప్పి చేస్తాడు. చివరికి వాడికున్న గుడిసె ఎకరా పొలం కూడా తనకు కాకుండా పోతుంది. 'గూగుడంటే గూగుడు ఆగడంటే ఆగడు' అనే వాక్యం ద్వారా భూ స్వామ్య వ్యవస్థలో కులవృత్తుల వారి పరిస్థితి ఏ విధంగా ఉండేదో గూగుడు పాత్ర ద్వారా తెలుసుకోవచ్చు.

### 4.2.3. **నరసింహులు, నాగరాజ్**:

జి. వెంకటకృష్ణ రచించిన 'కాలిన గూడు' కథలో నరసింహులు చాకలి వృత్తికి ఊరిలో మ్యార సరిపోక టౌన్లో బంకు పెట్టుకుని జీవిస్తాడు. అతని బంకును తగుల బెట్టేస్తారు. తెలిసినా ఏమి చేయలేక, రెడ్డి మనుషులని ఏమి చేయలేని పాత్రగా నరసింహులు పాత్రను చూపించారు.

నాగరాజ్ చాకలి వాళ్ళపై జరిగే దౌర్జన్యాలను చూసి ఆపడానికి రజకసంఘం పెట్టాలని నిశ్చయించుకుని, నరసింహులు సహకరించడంతో సంఘం పెడతారు. నాగరాజ్ నరసింహులు సహకారంతో సంఘం పెట్టి తమ వాళ్ళపై జరిగే అన్యాయాలను ఎదిరించడానికి నాగరాజ్, నరసింహులుల పాత్రలు చిత్రించబడ్డాయి.

### 4.2.4. **రాంబాబు**:

మ్యార కథలో రాంబాబు డిగ్రీ చదువుకొని ఏ.పి.పి.యస్. రాసి యం.డీ.ఓ.గా ఉద్యోగం సంపాదిస్తాడు. తన కులం వాళ్ళ యొక్క పరిస్థితులను గురించి ఆలోచిస్తాడు. "మన అభివృద్ధికి

ఆటంకం కలగనంత వరకు మనం దేన్నయినా ఆచరించవచ్చు, ఆరాధించవచ్చు. కాని అభివృద్ధికి ఆటంకంగా మారినప్పుడు, దాన్ని వదిలేసి, అభివృద్ధి వైపు అడుగులు వేయాలి"[5] అంటూ వృత్తి అబివృద్ధికి ఆటంకం అయినప్పుడు వదులుకోవాలని ఈ పాత్ర ద్వారా చెప్పించాడు. తన మేనమామ ఊళ్ళో మ్యార పెంచమని ఊరి పెద్దలను అడిగితే ఊరు వెలేశారన్న విషయం తెలుసుకొని వెళ్ళి పోలీసు స్టేషన్‌లో కంప్లైంటు ఇచ్చి రమ్మని సలహా ఇస్తాడు. వాళ్ళు మ్యార పెంచేలా రాంబాబు చేశాడు. ప్రస్తుతకాలంలో చదువుకోవడం అత్యవసరమని రాంబాబు పాత్రద్వారా తెలియజేయడం జరిగింది.

### 4.2.5. నారాయణ:

'గరుడస్తంభం' కథలో తండ్రి చేస్తున్న దాసరి వృత్తి యిష్టం లేని నారాయణ పొలం కొనుక్కొని వ్యవసాయం చేసుకుంటాడు. వ్యవసాయం చేయడానికి అప్పులు పాలౌతాడు. సొసైటిలోను అప్పు అని శెనగలు సొసైటివాళ్ళు తీసుకెళ్తారు. శాంతప్ప కొడుకు చేత దెబ్బలు తింటాడు. పొలం కూడా వేలానికి వేసే సమయంలో "వేలానికి రానిలే.... ఎవుడొచ్చి కొంటాడో కొనమను"[6] అంటాడు. తండ్రి చేసే వృత్తి వదిలి తనకు అలవాటు లేని వ్యవసాయం ద్వారా ఎలా దెబ్బతిన్నాడో, వ్యవసాయంలో ఎలాంటి కష్టాలు వస్తాయో నారాయణ పాత్ర ద్వారా రచయిత చెప్పాడు.

### 4.3. కథా కథనం:

కథానిక శిల్పంలో ప్రధానంగా కథనం అంటే కథ చెప్పే విధానం. కథను ఉత్తమపురుషలో చెప్పాడా? లేదా ప్రథమపురుషలో చెప్పాడా? లేదా మరి ఏదైనా కోణంలో నడిపించాడా? అని పాఠకుడు గ్రహించాలి. రచయిత కథను ఎలా చెప్పాలనుకున్నాడు అని చెప్పే దాని గురించి తెల్పేది కథనం. కథనం అంటే చెప్పే పద్ధతి. కథలో కథాకథనం చాలా ముఖ్యమైనది.

కథను చెప్పే దృష్టి కోణాలను ఇలా కొన్ని రకాలుగా విభజించవచ్చు. "ప్రథమ పురుష దృష్టి కోణం (సర్వసాక్షి దృష్టికోణం), ఉత్తమ పురుష దృష్టికోణం, నాటకీయ దృష్టికోణం, లేఖా కథనం చైతన్య స్రవంతి కథనం, ప్లాష్ బాక్ కథనం"[7] అని వల్లంపాటి వెంకట సుబ్బయ్యగారు పేర్కొన్నారు.

రాయలసీమ నుండి వెలువడిన వృత్తి కథల్లో కథాకథనం కింద విధంగా ఉంది.

#### 4.3.1. ప్రథమ పురుష కథనం:

"కథలో ప్రత్యక్షం లేకుండా కేవలం సాక్షిభూతుడుగా నిల్చి కథకుడు చెప్పేది ప్రథమపురుష కథనం"[8]. ఇందులో కథకుడు పాత్రలను అతడు, ఆమె, నరసయ్య, లచ్చిమి, మొగిలప్ప, వెంకటేశం .. ఇలా పేర్లతో ప్రథమ పురుషలో సంబోధిస్తూ ఉండటం చేత  ఈ దృష్టి కోణాన్ని ప్రథమపురుష దృష్టి కోణం అంటారు. రచయితే కథకుడుగా వ్యవహరిస్తూ కథలో తన ద్వారా చెప్పేటువంటి వాక్యాలు ప్రథమ పురుష కథనం కిందకి వస్తాయి.

'అడపం' అనే కథలో "**మొగిలప్ప** మంచితనం, మొగిలప్ప పనితనం చూసి చుట్టుపక్కల గ్రామాల్లో మంగల కులంలో పుట్టాల్సినోడు కాదు. తండ్రి చనిపోయిన దగ్గర నుండి మొగిలప్ప జీవితంలోని కష్టాన్నంత చవి చూశాడు..."[9] ఇలా మొగిలప్ప గురించి కథను చెప్పడం వల్ల ఇది ప్రథమ పురుష కథనంలోకి వస్తుంది.

అలాగే మోహన్(ఎల్. విజయమోహన్ రెడ్డి) 'రాములవారి గుడిముందు' అనే కథ ప్రథమ పురుషలో సాగుతుంది. '**శివా** గుమ్మం వద్దనే ఆగి అలసట తీర్చుకొని లోపలికివెళ్లి పళ్ళెం అడుగు నుంచి ఓ రొట్టె తీసుకొని అత్తా పప్పు పప్పోయ్ అంటూ రొట్టె ముందుకు చాచాడు. రంగమ్మ చేస్తున్న పని ఆపి, తలెత్తి నొసటి మీద చమటను మోచేత్తో తుడుచుకుంటూ పప్పు చెయ్ లేదు, బెల్లం పెట్టె బీగం తీసి రెండు ఉంటలు తీస్కో అంది....' ఇలా సాగుతుంటుంది.

దాదాహయత్ 'ఏటి ఒడ్డు చేపలు' అనే కథలో '**వరాలుది** సాలె కుటుంబం. వరాలు తండ్రి కాలంలో వృత్తికి గిరాకీ లేకుండా పోయింది. దాంతో తన వృత్తికి విలువ ఉన్న చోటకు వరాలు తండ్రి కుటుంబంతో సహా దేశం విడిచి వెళ్ళారు. ఆ వెళ్ళిన చోటే చనిపోయారు. వరాలుకు ఒక నాయనమ్మ ఉంది..... ఇలా నడపబడింది కాబట్టి ఇది ప్రథమ పురుషలో  సాగిన కథగా చెప్పవచ్చు.

అలాగే పిండీకృతశాటి, నేనుబతకలేను సిన్నమ్మా, చాకిరేవు దుఃఖం.... ఇలా ఎక్కువ కథలు ప్రథమ పురుష కథనంలో ఉన్నాయి. ఎందుకు ఎక్కువగా ప్రథమ పురుషలో కథలు ఉంటాయి అని ప్రశ్నించుకుంటే ఉత్తమ పురుష కథనంలో కొన్ని పరిమితులు ఉన్నాయి. ఎలాగంటే ఉత్తమ పురుషలో తన కథ తనే రాయాల్సి వచ్చినప్పుడు కథలో నిర్దిష్టత ఎక్కువగా ఉంటుంది. అదే ప్రథమ పురుషలో అలాంటి పరిమితులు ఉండవు. అందుకనే ఉత్తమపురుష కన్నా ప్రథమపురుషలో కథలు ఎక్కువగా వచ్చాయి.

### 4.3.2. **ఉత్తమ పురుష కథనం**:

"కథలో పాత్ర అయినవాడు తన ఉనికి తెలిసేటట్లుగా చెప్పే కథనం ఉత్తమ పురుష కథనం"[10]. దీంట్లో తరచుగా నేను/మేము, నన్ను, నా, మా, నాకు అన్న ప్రస్తావన సాగుతూ ఉంటుంది. ఆ పాత్ర భావాలు అతని మాటల్లోనే వెలువడుతూ వుంటాయి.

'క్షురకర్మ' అనే కథలో 'మాసిన గడ్డానికి మందంగా సబ్బు దట్టించి, సానరాతి మీద ఒక చుక్క కొబ్బరినూనె వేసి కత్తిని సానపెడుతూ, అదో రకంగా **నన్ను** చూస్తూ అడిగాడు వెంకటేశం' ఇలా కథ సాగుతుంది. ఇందులో నన్ను అని ప్రయోగించాడు కనుక ఇది ఉత్తమపురషలో సాగిన కథగా చెప్పవచ్చు.

బండి నారాయణస్వామి 'అవశేషం' అనే కథలో '**మా** ఇంటి దేవుడు కందుకూరి ఉజ్జినప్ప.ఆ గుడికట్ట పూజారి ముసలోడు అయిపోయాడు. కాబట్టి మరో కొత్తపూజారిని కూడా నియమించే పనోంది పండుగలో. ముసలి పూజారి మా ఇంటికి వచ్చాడు. అడ్డపంచే కట్టి మోచేతుల వరకు అంగి వేసుకొని ఉన్నాడు. గుడ్డలు నలిగిపోయి ఉన్నాయి. మనిషి నల్లగా ఉన్నాడు. చేతికి కడియం, మెడలో ఎదో తాయత్తు, తెల్లగా నరిసిన వెంట్రుకలు, మాసిన గడ్డం బాపన పూజారిలా కాకుండా బాగా జిడ్డుగా మురికిగా ఉన్నాడు....' ఇలా కథను ఉత్తమపురుషలో నడిపించాడు.

తర్వాత మూరిశెట్టి గోవింద్ 'పోలీస్ టేసన్లో పంచాయతి' అనే కథ ప్రారంభంలోనే '**నేను** సాకిరేవుకాడ వొంకలో ఒంగి, గుడ్డలు ఉతుక్కుంటూ ఉండా. ఎవరో గురవన్నా అని పిలిచినట్టు ఉంటే, ఎవరబ్బా అని సూస్తి. తలారి గెరివాయన ఒక దొడ్డుకట్టి బుజం మింద పెట్టుకొని, ముందొక సంచి, వెనుకొక సంచి, వాట్లో నిండా గుడ్డలు కావిడి మాదిరిగా తగిలించుకొని నిలబడుకోనున్నాడు... ఇలా సాగింది కథ. కాబట్టి ఇది ఉత్తమపురుషలో సాగిన కథగా చెప్పవచ్చు. ఇలా గూళురు బాలక్రిష్ణమూర్తి కథలు 'పనసపండు, కత్తీకత్తెర... మొదలగు కథలు ఉత్తమపురుషలో సాగిన కథలుగా పేర్కొనవచ్చు.

### 4.3.3. **లేఖా కథనం**:

కథా కథన పద్ధతుల్లో మొదటిది లేఖా కథనం. శ్యామ్యుల్ రిచర్డ్ సన్ 'ఫమేలా'1740 అనే నవలలో లేఖా కథనాన్ని ఉపయోగించాడు. అందుకే దీన్ని మొదటి కథన పద్ధతిగా విమర్శకులు కొనియాడుతారు. ఈ కథన పద్ధతిలో పాత్రలు తక్కువగా ఉంటాయి. అందువల్ల ఆ పాత్రలకు

ఉత్తరాల్లో తమ ఆలోచనల్ని, అనుభూతుల్ని, చెప్పుగోగలిగే భావచైతన్యం, భాషాపటిమ ఉండాలి. లేఖా కథనంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఎలాగంటే పాత్రలు తక్కువ ఉండటం వల్ల పాఠకుడు ఆసక్తి చూపకుండా పోయే అవకాశం ఉంటుంది.

డి. నాగమ్మ రాసిన 'మ్యార' అనే కథ లేఖా కథనంలో క్రిందివిధంగా సాగుతుంది. "**ప్రియమైన అన్నకు,** రాజబాబు వ్రాయునది యిక్కడ అంతా క్షేమం. నీవు కూడా బాగున్నావనుకుంటా. మన చిన్న నాయనకు కొడుకు పుట్టి మరుసటి రోజే చనిపోయినాడు. **ప్రియమైన తమ్ముడు రాజబాబుకు,** మీ అన్న రాంబాబు రాయు ఉత్తరం ఏమనగా నేను ఇక్కడ క్షేమం. భోజనానికి కొంత ఇబ్బందిగానే ఉంది. నేను పనిచేస్తున్న మండలం బాగా వెనుకబడిన మండలం."[11] ఇలా లేఖా కథనంలో సాగుతుంది.

## 4.4. సంఘర్షణ:

కథా రచనలో సంఘర్షణ అనే అంశం అత్యంత ప్రధానమైనది. ఈ సంఘర్షణ రకరకాలుగా ఉంటుంది. ఈ సంఘర్షణ చప్పగా ఉంటే కథను బలంగా నిరూపించలేము. సంఘటనలోని బలం సంఘర్షణలోని బలం పాఠకున్ని వేదనకు గురి చేస్తుంది. ఈ వేదనలోంచి విముక్తి కోసం పాఠకుడు ఆసాంతం కథ చదువుతాడు. సంఘర్షణ అనేక రకాలుగా వుండవచ్చు. ఇద్దరు శక్తుల మధ్య, ఒకే వ్యక్తిలోని రెండు అంశాల మధ్య, రెండు భావాల మధ్య, రెండు వర్గాల మధ్య, రెండు సిద్ధాంతాల మధ్య, రెండు జీవిత దృక్పథాల మధ్య ఇలా ఎన్నింటి మధ్యనైనా వుండవచ్చు అంతే కాకుండా ఈ సంఘర్షణ భౌతికంగా కాని, మానసికంగా కాని వుండవచ్చు. ఈ రెండింటిలో ఒకటి సులభమని, మరొకటి కష్టమని చెప్పటానికి వీల్లేదు. ఈ సంఘర్షణ మనిషిని ఆలోచింపచేస్తుంది.

రాప్తాడు గోపాలకృష్ణ 'అతడు బయలుదేరాడు' కథలో నాగన్న పడే ఘర్షణ ఇలా ఉంది. "మేళాలు వాయించకపోతే శుభకార్యాలు జరగవు. మేం చేసే పనికి అంత విలువ వుంది. మాకేమో నయా అంత విలువ లేకపాయ చదువుకొని ఉద్యోగం చేస్తే ఇల్లు అద్దె కివ్వరని తెలుసుంటే చదివించను గడ్డాలు కొరిగినందుకే కన్నపేగు తెగిపోతుందని తెలుసుంటే కొడుకుని కనేవాణ్ణి కాదు"[12] అంటూ తోలు సంచిని తీసి మూలకు విసిరాడు. తన వృత్తిపై వివక్ష చూపినందుకు నాగన్న తనలో తాను సంఘర్షణ పడుతున్నాడు.

'దృశ్యాదృశ్యం' అనే కథలో ఆనంద్ ఊరు వదిలి పద్దెదేండ్లు తాను కష్టపడితే సంపాదించిందంతా ఏ పూట కాపూట ఇల్లు గడవటానిక సరిపోయింది. సైకిల్ స్థాయికి మించి

ఎదగని తన స్తోమత. తల్లిదండ్రుల ఆనారోగ్యాలకి, కూతురు పెళ్ళికే, ముజఫర్‌నగర్ లాంటి మారుమూల ప్రాంతంలో చిన్న యింటికి అప్పులు అవకుండా చూసుకోవటం, ఈ ఏరియాలో తనలాంటి వాడు స్థలం కొనేట్లుందా. అప్పుడు పదిరవైవేలు వుంటే ఇప్పుడు లక్షన్నర పెట్టుబడి వున్నోల్లకే కాలం కాని లేనివాళ్ళకు కాలంలేదని రవికెట్లా చెప్పాలని ఆనంద్ కుమిలిపోతాడు"[13] టౌన్లో మధ్య తరగతి పరిస్థితి ఆనంద్ పడుతున్న సంఘర్షణ ద్వారా తెలుసుకోవచ్చు.

'గంగమ్మ తల్లి సాక్షిగా' కథలో ప్రసన్న "దేవుడు రాశాడని మైల బట్టలుతుక్కుంటుందాం. బాపనయ్య కొడుకులకు మంత్రాలు నేర్పకుండా టీచర్లను చేసినాడు, కాపోళ్ళ పాప సుజాతకు నాకు ఒకే మార్కులొచ్చినా నన్ను మైలు బట్టలుతకనీక, సుజాతనేమో హైదరబాద్‌లో చేర్పించారు"[14] అంటూ ప్రసన్న తను పడుతున్న బాధను సంఘర్షణను జేజికి చెబుతుంది.

ఇలా వృత్తికళాకారులలో ఉండే సంఘర్షణను వృత్తికథలలో తెలియజేశారు.

## 4.5. సన్నివేశం:

"కథలో జరిగే వాటికి అనుగుణమైన పరిసరాలను, నేపథ్యాలను, వాతావరణ స్థితిగతులను అత్యంత సహజంగా ప్రతీకాత్మకంగా చిత్రించడమన్నది సన్నివేశ కల్పనా శిల్పం"[15].

కథానిక, నవల, నాటకం, చలనచిత్రం మొదలైన ప్రక్రియల్లో పాత్రల చుట్టూ వున్న స్థానిక పరిసరాలను, కాలాన్ని వాతావరణాన్ని పరిస్థితిని సమిష్టిగా సన్నివేశం అని అంటారు.

"కథ జరగటానికి కారణం వున్నట్టే స్థలం (Place), కాలం (Time) కూడా వుంటాయి. స్థల కాలాల చిత్రణే కథా సాహిత్యంలో నేపథ్య చిత్రణ"[16].

పై నిర్వచనాల ద్వారా స్థల, కాలాలను గురించి రచయిత కథలో చెప్పడం, కథా ప్రారంభం కాలంతో మొదలవడం, ముగింపులో కూడా స్థల కాలాల ప్రాముఖ్యత చాలా ఉంటుంది.

'గరుడస్తంభం' కథలో "రాత్రి పొద్దుపోయింది. కీచురాళ్ళ చప్పుడూ, దూరంగా పిల్లలు కొట్లాడుతున్న భీకర శబ్దమూ, ఎక్కడో తీతువు అరుపు తప్ప అంతా మహా నిశ్శబ్దంగా వుంది"[17] ఇక్కడ సాయంత్రం వాతావరణ పరిస్థితి చెబుతున్నాడు రచయిత. అలాగే నారాయణ జీవితంలో చీకటి రావడం కూడా రచయిత ఈ వాక్యాల ద్వారా చెప్పదలచుకున్నాడు.

తుమ్మల రామకృష్ణ 'మహా విద్వాంసుడు'లో "కన్నదాసు మూలింటి కొట్టిడిలోకి అడుగుపెట్టాడు. మౌనంగా నాలుగు మూలలు పరికించి చూశాడు. పాతరాతి గోడలు,సున్నం గచ్చుతో కట్టిన గోడలు, పెచ్చులు ఊడిపోయిన గోడలు, పేడ మన్ను కలిపి మెత్తిన తేపలు, సున్నం

ఎలిసిపోయిన తేపలు, పాతబడి రేపోమాపో పడిపోవడానికి సిద్ధంగా ఉన్న గోడలు…” ఇలాకథకు అవసరమైన సన్నివేశాన్ని సహజసిద్ధంగా దృశ్యమానం చేయడం కథకుని ప్రతిభకు నిదర్శనంగా చెప్పవచ్చు.

అలాగే చెన్నా రామమూర్తి ‘ఈ తాళిచాలు’ అనే కథలో కష్టంలో ఉండే భర్తకు భార్య ఎలా తోడు ఉండాలో ఒక సన్నివేశం ద్వారా అద్భుతంగా చెప్పాడు. “గంగాధరం మగ్గంపై దీక్షగా నెమలి కన్ను జరీ బూటాలు దించుతున్నాడు. అందంగా తయారవుతూ ఉంది చీర. ఉక్కతో వీపంతా చెమటతో తడిసింది. రంగమ్మ పైటకొంగుతో తుడుస్తూ ఉంది. తాళిబొట్టు సరటు ప్రస్తావన రాగానే రంగమ్మ లేచి వెళ్తూ ‘ఈ తాళి బొట్టుచాలు నా జీవితానికి సరటు ఏమి వద్దు’ అంది. వెళ్తున్నంతసేపు రంగమ్మ వైపు చూస్తుండి పోయాడు గంగాధరం”. ఇలా చేనేత కుటుంబంలో ఎదురయ్యే ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని సన్నివేశాన్ని సహజంగా చిత్రించాడు. ఇలా వృత్తికథల్లో కథకులు సన్నివేశాలను కథకు అనుకూలంగా చిత్రించారు.

**4.6. ఎత్తుగడ**:

“మనస్సులో ఏర్పరుచుకున్న ఇతివృత్తాన్ని ఆవిష్కరించే ప్రక్రియలో రచయిత మొదట ఏ అంశాన్ని ఎత్తుకుంటాడో ఆ రచనలో అదే ఎత్తుగడ”[18].

కథలో ఆరంభం ఎత్తుగడ అయితే అంతం ముగింపు ఇది ప్రతి కథలోనూ వుంటాయి. ఎత్తుగడ ద్వారా కథలోకి ప్రవేశించి ఆద్యంతం కథను సంఘటన, సంఘర్షణ, సన్నివేశాల ద్వారా రక్తి కట్టిస్తూ కథను ముగిస్తాడు.

ప్రక్రియ పరంగా చూస్తే కథానికకు ‘ఏకసూత్రత’ ప్రధానమైన లక్షణం. ఈ సూత్రానికి ఉండే కోసల్లో మొదటిది ఎత్తుగడ, రెండోది ముగింపు. ఈ రెండు విడివిడిగా వేలాడే దారపు కొసలు కావు. రచయిత వీటిని తప్పని సరిగా ముడిపెడతాడు. సడలింపు కిక్కడ అవకాశం లేదు”[19].

రచయిత కథలోని మొదటి వాక్యం రాసేటప్పుడు చెప్పదలుచుకున్న వస్తువును దృష్టిలో పెట్టుకొని కథకు ఆరంభ వాక్యానికి సంబంధముండేలా రాస్తాడు. ఈ వాక్యం చదవగానే పాఠకుడికి ఆసక్తి కలిగిస్తాడు. దీనిని ఎత్తుగడ లేక ఆరంభం అంటారు.

కొన్ని కథల్లో రచయిత కథలో చెప్పదలచిన వస్తువుకు ముందు ముందు రాబోయే పాత్రలను దృష్టిలో పెట్టుకొని ఆ వాతావరణాన్ని గాని ఆ మనస్తత్వాన్ని చిత్రించే విధంగా ఎత్తుగడ వుంటుంది.

### 4.6.1. సంభాషణాత్మక ఎత్తుగడ:

కథలోని రెండు పాత్రల మధ్య సంభాషణ ద్వారా కథ ప్రారంభమైతే సంభాషణాత్మక ఎత్తుగడ.

కె. సుభాషిణి 'గంగమ్మ తల్లి సాక్షిగా' అనే కథలో "అబ్బా ఏం ఎండలే ప్రసన్న.... ఒక్క వాన గూడ పళ్ళేదు ఇంత వరకు.... మన్నాడు గంగమ్మను చేసుకున్నాకనే యింగ వానలు పడేది"[20] అంటు ప్రసన్న, లచ్చుమ్మ మధ్య సంభాషణతో కథ మొదలౌతుంది.

జి. ఉమామహేశ్వరరావు ' నీ లీల పాడెదదేవా' అనే కథలో

"నీ లీల పాడెద దే....వా! ఊ.. దేవా !

మళ్ళీ అట్లే అంటావ్? ఏంరా ! ఏ ఖయాల్లో ఉన్నావ్?"

నాకొద్దు నాకు రాకుండింది. నేను నేర్చుకోను..

గాడిదలు కాస్తావేంరా? కులవృత్తి కళ్ళకద్దుకుని చెయ్యాల........" ఇలా తండ్రి కొడుకు సంభాషణతో కథను ప్రారంభించాడు.

### 4.6.2. నేరుగా కథను ప్రారంభించే ఎత్తుగడ:

ఎత్తుగడలో ఎటువంటి వర్ణనలు లేకుండా ఒక పాత్ర గురించి పరిచయం చేసే కథను ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

శ్రీనివాస మూర్తి 'అడివోడు' అనే కథలో "రెడ్డిగార్ల గెడ్డాలు గీకి, నెత్తులు గొరిగి యెండ చుర్రుమనే యాలకు సుంకులమ్మ కట్టకాడి కుచ్చినాడు గూనిమాదన్న"[21] అంటూ గూని మాదన్న పాత్రను పరిచయం చేస్తూ కథలోకి వెళ్ళడం చూడవచ్చు.

అలాగే ఎం. హరికిషన్ 'మాయమైన గానం' కథలో " అమ్మా... తల్లీ... కాస్త ఏమన్నా ఉంటే ఏయ్ తల్లీ.. పుణ్యము ఉంటాది." పదిహేడేళ్ళ జమ్మన్న, గొంతును సాధ్యమయినంత దీనంగా, అవతలివాళ్ళ హృదయాలు కరిగిపోయేటట్లు మార్చి ఒక్కొక ఇంటి ముందే ఆగాగి అరుస్తూ ఉన్నాడు...." ఇలా కథను నేరుగా ప్రారంభించాడు.

### 4.6.3. వర్ణనాత్మక ఎత్తుగడ:

ఒక ప్రదేశం కాని, ఒక పాత్ర కాని, సన్నివేశం కాని వర్ణించడంతో కథ ప్రారంభమైతే దానిని వర్ణనాత్మక ఎత్తుగడ అంటారు.

కొలకలూరి ఇనాక్ ‘తలలేనోడు’ కథ ప్రారంభంలో వర్ణన అద్భుతంగా ఉంది. సూర్యోదయ వర్ణనతో కథ ప్రారంభమవుతుంది. ఈ వర్ణన కూడా చాలా సహజంగా ‘రాత్రంతా నిద్రపట్టక తలనొప్పితో కళ్ళనొప్పితో చలికి వణుకుతూ నిద్రలేచిన ముసలివాళ్ళా కళ్ళు మూస్తూ, తెరుస్తూ కంది చేలోంచి కప్పుకున్న మంచు దుప్పటి దులుపుకుంటూ కోటి కిరణాలతో వస్తున్నాడు సూర్యుడు’. పల్లెలలో రోజు ఎదురయ్యే సన్నివేశంతో ప్రారంభం అవుతుంది.

అలాగే దాదాహయత్ ‘ఏటి ఒడ్డుచేపలు’ అనే కథలో “కొండల్లో ఎక్కువ ఉధృతంగా వాన కురిసినప్పుడు ఎడారిపాయగా మన్నుతిన్న పాములా సచ్చుగా పడుండే పెన్నానది ప్రాణం పోసుకొని బుసబుసా పొంగుతుంది. ఎక్కడెక్కడి కాలువలు, ఇసుక దిబ్బలు, సజీవ జలాలతో పునీతమైపోతాయి. వరద నీళ్ళు పరవళ్ళు తొక్కుతుంది. ముళ్ళకంపలు, చెత్తా చెదారం సమూలంగా పెకలించుకుపోతాయి. అంతకాలం చైతన్యం లేకుండా పడి ఉన్నందుకుఆగ్రహంతో పెన్నా నది మహోగ్రరూపం ధరించి, తనలోని కాలుష్యాన్ని తానే నోరు తెరిచి మింగేస్తుంది. ఇలా వర్ణనాత్మకమైన ఎత్తుగడతో కథను చదివించేలా చేశాడు రచయిత.

ఇలా కథకులు వృత్తికథల్లో వృత్తికులస్తులు వృత్తిద్వారా పడుతున్న బాధలను తెలియజేయడానికి ప్రతి కథలోను వర్ణనలను బాగా ఉపయోగించుకున్నారు.

### 4.7. సంఘటన/సంవిధానం:

“కథాశరీరంలో ఆకర్షణకు కేంద్రంగా భాసించేది, బాహ్యాంతర స్థితులను ప్రభావితం చేసేది. వాటిలో మార్పు తెచ్చేది కథా గమనాన్ని మలుపు తిప్పేది సంఘటన”[22] అని పోరంకి దక్షిణామూర్తి అన్నారు.

“కథ కాలక్రమంలో ఉన్న సంఘటనల వరసైతే కథా సంవిధానం కథ యొక్క పథకం. కథలోని సంఘటనల మధ్య ఉన్న సంబంధాన్ని – కార్య కారణ సంబంధాన్ని – సంవిధానం తెలియజేస్తుంది. ఏ సంఘటనకు కారణం ఏ సంఘటనో తెలియజేయడమే కథా సంవిధానం యొక్క ఉద్దేశం, ప్రయోజనం. సంవిధానం తర్కబద్ధంగా లేకపోతే కథాంశానికి అర్థస్ఫూర్తి ఉండదు”[23] అని వల్లంపాటి వెంకట సుబ్బయ్య అన్నారు.

కథ ముందుకు సాగడానికి పాత్ర స్వభావాన్ని తెలియజేయడానికి సంఘటన తోడ్పడుతుంది. కథలోని వస్తువును బట్టి సంఘటనలను సృష్టిస్తాడు రచయిత.

అడివోడు అన్న కథలో మాదన్న మంగలి వృత్తికి ఊరి పెద్దల మాటల వల్ల షాపు పెట్టుకోలేక పోవటం అటునుంచి వస్తున్న మాదిగలు పక్కూరికెళ్ళి క్షౌరం చేయించుకున్నామని నువ్వే షాపు పెడితే నీ దగ్గర చేయించుకుంటాం లాభం నీకే వస్తుంది కదా అంటే మాదన్న భార్యతో ఆలోచించి పొద్దునే రెడ్డి దగ్గరికి వెళ్తే అది తెల్సుకొన్న రెడ్డి ఊరి కట్టుబాట్లు కాదనే పలాతులయితిరేమిరా మీరు! మాదిగ లంజకొడుకుల్లారా! అంటూ గాసగాన్ని తిట్టిన తిట్లు మాదన్నకు వర్తించేలా తిడుతాడు. రెడ్డి తమ్ముడికి యివ్వవలసిన 5,000 గుర్తు చేస్తాడు. మాదన్న మాట్లాడలేక తిరిగి వచ్చి అక్కడ జరిగిన సంఘటన భార్యకి చెపుతాడు. ఈ మాటలు విని బాధపడుతున్న మాదన్నను చూసి స్నేహితుడు ఒక రోజంతా మాదన్న వెంట తిరిగి పని నేర్చుకొని ఎవరికీ తెలియకుండా టౌనుకెళ్ళి మంగలి షాపు పెట్టడానికి కావలసిన చెక్క పెట్టెలు పట్కొని బస్సు దిగాడు. ఆచారి దగ్గరికెళ్ళి యాపచెక్కలు, బాడిస సుత్తి, వులి తెచ్చుకొని తుమ్మ చెట్టుకింద చెక్కలేస్కొని రాత్రింబవళ్ళు పనిచేసి పొద్దున పొద్దున సుంకలమ్మ గుడి దగ్గర మంగలి షాపు పెట్టాడు. అడివోడు. ఇది రెండవ సంఘటన. ఊరి కట్టుబాటు కాదంటే తలిమేస్త్రా "నీకు ఊరి మంగలోనికి కట్టుబాటు నేనుప్పరోణ్ణి ఏ పనైనా జేస్తా నువ్వు షాపు పెట్నావు, లేను నికింద పని చేస్తున్నా నంటాడు. షాపు చెక్కలకు న్యూస్ పేపర్లో రెడ్డి యిల్లు పేల్చివేత, రెడ్డి పై హత్యా యత్నం పేపర్లు అంటిచ్చి కాపొల్లకు ఎదురు తిరిగి షాపు పెట్టి స్నేహితుడైన మాదన్నకు మంచి జీవితం ఇచ్చాడు.

అలాగే జి. వెంకటకృష్ణ రాసిన 'వేపకాయంత నిజం' అనే కథలో గొల్ల మద్దయ్య, మద్దయ్య యాదవ్ గా మారడానికి గల సంఘటనలు ఇప్పుడు పరిశీలిద్దాం. గొల్ల మద్దయ్య ఇంటర్ వరకు చదివి మధ్యలో ఆపేసిన 26 ఏండ్ల యువకుడు. తను జీవితాధారం సి.డి. ప్లేయర్ కొని ఇంట్లో ఉన్న టి.వి. నుంచే వీధిలో వాళ్ళకు సినిమాలు చూపిస్తుంటాడు. అయితే తన మామ నాగేశ్వరావు ప్రభావం వల్ల కర్నూలులో జరిగే బి.సి.ల మీటింగులకు, సమావేశాలకు, ధర్నాలకు వెళ్ళేవాడు. అప్పుడు అక్కడ జరిగిన సంఘటన వల్ల చైతన్యం పొంది బి.సి.లకు ఎదో ఒకటి చేయాలి అని తనపేరును మద్దయ్య యాదవ్ గా మార్చుకున్నాడు. ఇలా కొన్ని సంఘటనల వల్ల మద్దయ్య యాదవ్ పెద్ద నాయకుడుగా ఎదగడం అది చూసి తట్టుకోలేని అగ్రకులాల వాళ్ళు అడ్డమైన కేసులు పెట్టి ఇరికించడం వంటి సంఘటనల ద్వారా కథను నడిపించాడు.

ఇలా ప్రతి వృత్తి కథలోను ఒక సంఘటన మరో సంఘటనకు అనుసంధానం చేసి కథను నడిపించడంలో కథకులు సఫలీకృతులైనారు అని చెప్పవచ్చు.

### 4.8. ముగింపు:

"కథా స్థానం నిలిచిపోయే స్థానమే ముగింపు"[24] అని పేర్కొన్నారు పోరంకి దక్షిణామూర్తి. కథా హృదయంలోకి ప్రవేశించడానికి ముఖద్వారం కావలసింది 'ఎత్తుగడ'. ఆ మందిరంలో నుంచి నిష్క్రమించడానికి ఉపయోగించే ద్వారం ముగింపు. ఏ కథకైనా ప్రారంభం, ఎత్తుగడ కచ్చితంగా వుండాలి. కాని వాటి ప్రయోజనాలు వేరు. ఆరంభం పూర్వ పీఠిక అంతం ప్రతిపాద్యం అని చెప్పవచ్చు.

సాధారణంగా ముగింపులు పాఠకుడు అనుకోని విధంగా వుండాలి. ముగింపులో ఏం జరుగుతుందో పాఠకుడికి తెలియకుండా ఆద్యంతం పాఠకుడికి ఆసక్తి కలిగించే విధంగా ఆశ్చర్యాన్ని కలిగించేవిగా వుండాలి. కొన్ని కథల్లోని ముగింపును పాఠకుడికే వదిలేయ్యాలి. పాఠకుడే నిర్ణయించే ముగింపులు ఇపుడు చాలా వస్తున్నాయి.

### 4.8.1. పాత్రలకు సంబంధించిన ముగింపు:

కథలో పాత్రకు సంబంధించిన వాక్యాలతో కథ ప్రారంభవ్వడం. ఆ పాత్రకు సంబంధించిన స్వభావాన్నే ముగింపులో కూడా వుంటుంది. వాక్యాల్లో తేడా వుంటుంది కానీ మొదటి పాత్ర స్వభావం ఎలాగైతే చెబుతుందో కథలోని సంఘటనల ద్వారా అతని మనస్తత్వం ఎలా వుంటుందో చెప్పడం ముగింపువల్ల సాధ్యపడుతుంది.

'అడపం' అనే కథలో కథా ప్రారంభంలో మొగిలప్ప మంచివాడని, చుట్టూ పక్కల గ్రామాల్లోని అందరిలో మంచివాడని అనిపించుకుంటూ కష్టపడటం జీవితం నేర్పింది అంటూ మొదటి వాక్యాల ద్వారా పరిచంయ చేసిన రచయిత నరసయ్యకి ఎదురుతిరిగి నువ్వెంతంటే నేనంతే అనే స్థాయికి తీసుకువస్తాడు పెత్తనం చెలాయించే నరసయ్యపై ఎదురు తిరగడం ద్వారా అన్యాయాన్ని సహించలేడు. ఆత్మాభిమానం చంపుకోలేడు అంటూ అతని పాత్ర స్వభావాన్ని ఎంతో చైతన్యవంతంగా తీర్చిద్దిన ముగింపు ఇందులో కన్పిస్తుంది.

### 4.8.2. సాధారణ ముగింపు:

కొన్ని కథల్లో ప్రత్యేక ముగింపు లేకుండా సాధారణ ముగింపు కూడా వుంటుంది. ఈ ముగింపును పాఠకుడు కథను చదువుతూ ఐపోయే దశకు వచ్చినప్పుడు ఇలా జరిగి వుండవచ్చు అని పాఠకుడు ఊహించవచ్చు ఇలా జరిగితే, ఈ ముగింపునే సాధారణ ముగింపు అంటారు.

'అడివోడు' కథలో స్నేహితుడి బాధను చూడలేక ఊళ్లోనే మంగలి షాపు పెడతాడు. పక్కూరికి వెళ్ళకుండా మాదిగలు అందరూ "నీషాపుకాడ గడ్డాలు గొరిగిచ్చుకోనీకే టాన్‌లో నిలబడ్నట్టు వరసబెట్నారు మాదిగోల్లు"[25] పదారు పండ్లు కన్పించేటట్లు యిలిగిచ్చినాడు అడివోడు అన్న వాక్యాలతో ముగుస్తుంది. మాదన్నకు షాపు పెట్టివ్వడం ద్వారా ఊరిలో వాళ్ళందరూ షాపు దగ్గరికి వచ్చి గడ్డాలు చేయించుకుంటారని పాఠకుడు ఊహించవచ్చు.

### 4.8.3. ఆశ్చర్యాత్మకమైన ముగింపు:

కొలకలూరి ఇనాక్ 'తలలేనోడు' అనే కథలో "అయిపోయింది" అని ముగిస్తాడు. అసలు ఏమి అయిపోయిందో పాఠకుడికి అర్థం గాక ఆశ్చర్యానికి గురై ఆలోచనలోకి పడతాడు. ఇలా చేయడమే కదా కథకుని పరమార్థం. ఇలా ముగింపు ఇవ్వడంలో కథకుని ప్రతిభ తెలుస్తుంది. అందుకే ఎలా మొదలపెట్టాం అనేది కాదు ఎలా ముగించాం అనేదే ప్రధానమైనది అనే నానుడి ప్రచారంలోకి వచ్చింది.

### 4.8.4 విషాదాత్మకమైన ముగింపు:

'గరుడస్తంభం' అనే కథలో "తీరునామధారీ సర్వజగద్రక్షక"[26] అంటూ చీకటి వీధుల వెంట దీపధారుడై నడకనందుకున్నాడు. అతను జాగంట మోతతో వులిక్కిపడి ఊరు మేల్కొంటొంది. అన్న వాక్యాలతో కథ ముగుస్తుంది. అంతకు ముందు నారాయణ అప్పులపాలై పొలాన్ని వెలానికి వేస్తారో ఏం చేయాలో తెలియక 'చీకటి వీధుల వెంట దీపధారుడై నడకనందుకున్నాడు' అన్న వాక్యంతో అతని జీవితం విషాద చాయలతో కమ్ముకుందని చెప్పాడు.

ఇలా రాయలసీమ సాహిత్యంలో వృత్తికి సంబంధించిన కథల్లో ప్రతి కథలోనూ ఎత్తుగడకు, ముగింపు చెప్పదలుచుకున్న విషయానికి అనుబంధంగా వున్నట్టు తెలుసుకోవచ్చు.

## 4. 9. శీర్షిక:

కథకి పేరు పెట్టడమే శీర్షిక. ఈ శీర్షిక పెట్టడంలో కథకుడి నేర్పు తెలుస్తుంది. కథకు రచయిత పెట్టిన పేరు కథలోని ముఖ్యమైన అంశాన్ని, ఉద్దేశాన్ని స్ఫురింపచేసేదిగా ఉండాలి కాని కాల్పనికంగా వుండకూడదు. కొన్ని కథల్లో శీర్షికలు శీర్షికను బట్టి కథలను గ్రహించేవిగా వుంటాయి.

కథా శీర్షికను చూడగానే, వినగానే, పాఠకుడికి అనుభూతి కలగడం, చదవాలనే ఆసక్తి గలగడం ఈ శీర్షిక ద్వారా జరుగుతుంది. కొన్ని కథల్లో శీర్షిక సగం కథ అర్థమయ్యేట్టుగా కూడా వుంటాయి.

"కథకి పేరు పెట్టేటప్పుడు ఆలోచించి పెట్టాలి. అది కథ పట్ల కుతూహలాన్ని కలిగించాలి. చదివేలోగా పేరుతోనే కథ ఏమిటో తెలిసిపోకూడదు. విలక్షణమైనా ఆ పేరు కథకు అవసరమైతే ఫరవాలేదు కాని ఆకర్షణ కోసం పెడితే బెడిసి కొట్టవచ్చు. మన అభిరుచుల దృష్ట్యా కాకుండా పాత్రలకు తగ్గ పేర్లుంచాలి" అని కాళీపట్నం రామారావుగారి అభిప్రాయం.

రాయలసీమ కథా సాహిత్యంలో వృత్తి కథలకు గల శీర్షికలను కింది విధంగా గమనించవచ్చు.

- కథలో ప్రధాన వస్తువును సూచించే విధంగా కథకు పేరు పెట్టడం. దృశ్యాదృశ్యం, గంగమ్మ తల్లి సాక్షిగా, మ్యార, కాలిన గూడు, చిచ్చు, అడపం, న్యాయం, కొలిమి, అన్నంగుడ్డ.. వంటి కథలను గమనించవచ్చు.
- జీవిత సత్యాన్ని, దృక్పథాన్ని వెల్లడి చేసే విధంగా పేరు పెట్టడం. గరుడస్తంభం, మాయమైన గానం, మహావిద్వాంసుడు, వొంతు, కొలిమి, సంకట విమోచని...
- కథలోని పాత్రను బట్టి ఆ పాత్రకు ఉన్న ప్రాధాన్యతను బట్టి పేరుపెట్టడం అడివోడు.
- కథలోని పాత్ర ప్రాధాన్యతను, పాత్ర యొక్క మనస్తత్వ ఆలోచనలను ముగింపు వాక్యాల ద్వారా కూడా శీర్షికను పెట్టడం అతడు బయలుదేరాడు.
- కథలో వున్న విషయాన్ని సూచించే విధంగా చమత్కారంగా పేరు పెట్టడం పిండీకృతశాటి, సురసాగరమథనం, సంకట విమోచని.
- నేరుగా వృత్తిని సూచించే విధంగా శీర్షిక పెట్టడం 'కుమ్మరి చక్రం, కొలిమి, చాకిరేవు, సన్నాయి గురువు, నా మంగలి మేళం, భజంత్రీలు, సిక్కెంటిక, చాకిరేవు దుఃఖం, చాకలి కూడు, మూలాధార చక్రం, కల్లుముంత... వంటివి.

## 4.10. శైలి

భాషలో మాట్లాడేటప్పుడు అయినా, రాసేటప్పుడు అయినా ఎవరికీ వారికే తమదైన విధానం ఉంటుంది. ఆ విధానాన్ని శైలి అని, రీతి అని అంటారు. ఆంగ్లంలో అయితే style అని అంటారు. ఈ శైలి శిల్పంలో భాగంగా ఉంటుంది. ఈ శైలి వల్ల రచయిత పాఠకున్ని

ఆకట్టుకోగలుగుతాడు. శైలికి సంబంధించి తెలుగులో చాలా తక్కువ పరిశోధనలు జరిగాయి కారణం దానిపట్ల అవగాహన లేకపోవడం.

కథలలో ప్రధానంగా సరళ గ్రాంధికం, వ్యవహార శైలి, మాండలిక శైలి, ప్రామాణిక శైలి ఇలా రచయిత అభిరుచి మేరకు శైలి రకాలు ఉంటాయి. ఒక కథలో ఒక శైలి ఉండవచ్చు, లేదా అంతకు మించి ఉండవచ్చు. ఎందుకంటే రచయిత పాత్ర స్వభావం అనుసరించి భాషా శైలిని ఉపయోగిస్తాడు. రాయలసీమ నుండి వెలువడిన వృత్తి కథలలో మాండలికం, ప్రామాణికం రెండూ ఉన్నాయి. అడపం, మహావిద్వాంసుడు.. మొదలగు కథలలో మాండలిక ప్రయోగం ఉంటే, తలలేనోడు, ఏటిఒడ్డుచేపలు, కులవృత్తి, కల్లుముంత... మొదలగు కథలు ప్రామాణిక భాషా శైలిలో ఉన్నాయి.

**మాండలిక శైలికి ఉదాహరణ.**

"దాపతెద్దును ఎగదోల్రా, గడ్డి పోతాది,
వలపతెద్దును బాగా తాడు బిగేసుకో...
పైపైనే దున్ను ... పెళ్లలు లేస్తాయి
కొత్తగా మేడి పట్టిన పిలకాయలుకు పెద్దోళ్ళు చెబుతున్నారు.
కొత్తగా మడక కట్టిన గిత్తలు అనుకు వేసుకుంటున్నాయి.
దొంగ నాయాలి గొడ్డు ముక్కులు బిగబట్టారా
ముక్కుల్లో నీళ్ళు పోయి అదే లేస్తాది....." ఇలా మాండలిక శైలిలో సాగిపోతుంది. (అడపం)

**ప్రామాణిక శైలికి ఉదాహరణ**

"మా శివాజీకి పోలీసు ఇనస్పెక్టర్ గా ప్రమోషన్ వచ్చింది సార్. అన్నాడు చెంగాల్రాజు. ఆహా ఎక్కడికి వేశారు శివాజీని... అతను ఏమవుతాడు నీకు అని రామకృష్ణ చెంగాల్రాజుతో అన్నాడు. మా అన్న కొడుకు సార్ కష్టపడి చదువుకున్నాడు. సెలక్షన్ లో ఫస్ట్ వచ్చాడు." ఇలా వ్యవహారిక శైలిలో సాగిపోతుంది. (కులవృత్తి)

కథలో వస్తువు, శిల్పం రెండూ ప్రధానమైనవే అని వృత్తి కథలలో కథకులు నిరూపించారు. తర్వాత అధ్యాయంలో వృత్తికథలలోని భాషా విశేషాలు తెలుసుకుందాం.

[1] **కథన రంగం వ్యాసం**

[2] అనుశీలన: వల్లంపాటి వెంకటసుబ్బయ్య: పుట.38.

[3] కథానిక స్వరూప స్వభావాలు: పోరంకి దక్షిణా మూర్తి, పుట.311.

[4] పల్లె మంగలి కతలు: పుట.20.

[5] కర్నూలు కథ: పుట.437.

[6] గరుడ స్తంభం: పుట.17.

[7] కథా శిల్పం: వల్లంపాటి వెంకట సుబ్బయ్య: పుట.39.

[8] కథానిక స్వరూప స్వభావాలు: పోరంకి దక్షిణా మూర్తి, పుట.282.

[9] పల్లె మంగలి కతలు: పుట.12.

[10] కథా శిల్పం: వల్లంపాటి వెంకట సుబ్బయ్య: పుట.30

[11] కర్నూలు కథ: పుట.334.

[12] పల్లె మంగలి కతలు: పుట.9.

[13] చిలుకలు వాలిన చెట్టు: జి. వెంకటకృష్ణ: పుట.100.

[14] మర్మమెల్ల గ్రహించితి తల్లి: కె. సుభాషిణి: పుట.125.

[15] కథానిక స్వరూప స్వభావాలు: పోరంకి దక్షిణా మూర్తి, పుట.313.

[16] కథా శిల్పం: వల్లంపాటి వెంకట సుబ్బయ్య: పుట.39.

[17] గరుడస్తంభం: జి. వెంకటకృష్ణ: పుట.16.

[18] కథానిక స్వరూప స్వభావాలు: పోరంకి దక్షిణా మూర్తి, పుట.224.

[19] కథానిక స్వరూప స్వభావాలు: పోరంకి దక్షిణా మూర్తి, పుట.225.

[20] మర్మమెల్ల గ్రహించితి తల్లి: కె. సుభాషిణి: పుట.120.

[21] పల్లె మంగలి కతలు: పుట.12.

[22] కథానిక స్వరూప స్వభావాలు: పోరంకి దక్షిణా మూర్తి, పుట.270.

[23] కథా శిల్పం: వల్లంపాటి వెంకట సుబ్బయ్య: పుట.23.

[24] కథానిక స్వరూప స్వభావాలు: పోరంకి దక్షిణా మూర్తి, పుట.242.

[25] పల్లె మంగలి కతలు: పుట.27.

[26] గరుడస్తంభం: పుట.17.

# అధ్యాయం – 5

# వృత్తిజీవనచిత్రణకథలు – భాషావైవిధ్యం

## 5.1. కథారచన భాష

భావ వ్యక్తీకరణ సాధనం భాష. భాష సాధించిన అభివృద్ధి మూలంగా మనిషి తక్కిన ప్రాణుల కంటే భిన్నంగా జీవిస్తున్నాడు. ఈ భాష ద్వారానే ఆయా ప్రాంతాల, జాతుల, కులాల వర్గాల సంస్కృతి సంప్రదాయాలు తెలుస్తాయి. ప్రస్తుతం తెలుగు మాట్లాడే ప్రజలు ప్రపంచమంతా ఉన్నా భారతదేశంలో తెలుగు మాట్లాడే రాష్ట్రాలు రెండు. ఒకటి ఆంధ్రప్రదేశ్ రెండు తెలంగాణా. ఈ రెండు రాష్ట్రాలలోను మాట్లాడేది తెలుగు అయినప్పటికీ భాషలో, యాసలో, జాతీయాలలో, నుడికారాల్లో, సామెతల్లో, అర్థాల్లో, క్రియారూపాల్లో తేడాలు కొట్టొచ్చినట్లు కన్పిస్తాయి. కారణం భౌగోళిక, సామాజిక, చారిత్రక, సాంస్కృతిక ప్రభావాలుగా చెప్పవచ్చు. కాబట్టి ఎవరి బిడ్డ వారికి ముద్దు అన్నట్లు ఎవరి భాష, యాస వారికి వినసొంపు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం 13 జిల్లాలు ఉన్నాయి. అయితే అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు ఈ నాలుగు జిల్లాలను కలిపి రాయలసీమ అని అంటారు. ఈ రాయలసీమలోని భాష వైవిధ్యాన్ని రాయలసీమలోని వృత్తి కథల ఆధారంగా పరిశీలించడం జరుగుతుంది. ఇది ఈ అధ్యాయంలోని ప్రధాన ఉద్దేశం. భాష వ్యక్తికీ వ్యక్తికీ మధ్య, కులానికీ కులానికీ మధ్య, ప్రాంతానికీ ప్రాంతానికీ మధ్య వ్యవహారంలో వైవిధ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి కులవృత్తుల కథల్లో ప్రయోగించేది ఆ సామాజిక వర్గ భాష. కనుక వృత్తి కథల్లో భాషావైవిధ్యం తప్పకుండా బలంగా కన్పడుతుంది. అలాగే ప్రాంతీయ మాండలికం కూడా కనిపిస్తుంది. మొదట తెలుగు మాండలికం గురించి తెలుసుకొని, రాయలసీమలోని వృత్తి కథల్లో మాండలికాలను తెలుసుకుందాం.

## 5.2. భాష వైవిధ్యం

తెలుగు మాండలికాలు **అంటే** తెలుగు భాషకు సంబంధించిన మాండలికాలు. మండలం అంటే సరిహద్దులు గల ప్రాంతం. భాషలో ప్రధానంగా వ్యవహారంలో మాట్లాడే భాష ఒక రకంగా ఉంటుంది. కావ్యభాష మరోరకంగా ఉంటుంది. మనవాళ్ళు కావ్యభాషను గ్రాంథిక భాష అనీ, మాట్లాడే భాషను వ్యవహారిక భాష అని రెండుగా విభజించారు. 'ఆధునిక సాహిత్య ఆవిర్భావ

అనంతరం తెలుగులో వ్యవహారిక భాష బలమైన వ్యక్తీకరణలతో కూడుకొన్న వచన రచనల భాషగా రూపుదిద్దుకొంది. వ్యవహారికభాషలో ఆయా ప్రాంతాన్నిబట్టి ఆయా ప్రాంతపు మాండలికాలు భాషకు మరింత సొగసును, అందాన్ని బలాన్ని చేకూర్చాయి' అంటారు తుమ్మల రామకృష్ణ. ప్రతి భాషకి మాండలిక భాష ఉంటుంది. అలాగే తెలుగు భాషలో భాషాభేదాలున్నాయి. మాండలిక భాష అనేది ప్రత్యేకమైన భాషకాదు. ప్రధాన భాషలో మాండలికపదాలు అంతర్గతంగా ఉంటాయి. ఒక ప్రాంతంవారి భాష ఇంకో ప్రాంతంవారికి కొత్తగా కన్పిస్తుంది. కారణం ఆ ప్రాంతంవారు వాడే మాండలికాలు. ఏ ప్రాంతానికి చెందిన భాషా భేదమైనా తెలుగు భాషలో భాగంగానే ఉంటుంది. మాండలిక భాష వ్యవహార ప్రధానమైనది. కొందరు మాండలిక భాషలో రచనలు చేసినా సార్వజనీనంగా ఉండే అవకాశం తక్కువ అనుకుంటారు. మాండలిక భాషల్ని అవగాహన చేసుకోవడం అనేది ఆయా ప్రాంతాలతో ప్రత్యక్ష సంబంధం కలిగినపుడు సులభం అవుతుంది. ప్రధాన భాషలు పరిసరాల భాషల ప్రభావం వల్ల భాషా స్వరూపం మార్పుకు లోనవుతూ ఉంటుంది. ఉదాహరణకి తెలంగాణా తెలుగుపై ఉర్దూ ప్రభావం, రాయలసీమ తెలుగుపై అటు కన్నడ ప్రభావం, ఇటు తమిళ ప్రభావం, అలాగే ఉర్దూ ప్రభావం ఉంది. కారణం భౌగోళిక పరిస్థితుల ప్రభావం, పాలకుల ప్రభావం వల్ల అన్య పదాలు ఏర్పడుతూ ఉంటాయి. సముద్రతీరంలోని వాళ్ళ భాషాపదాలు, ఎడారి ప్రాంతంలోగల భాషాపదాలు, అడవి ప్రాంతంలో గల భాషా పదాలు భిన్నంగా ఉంటాయి. జాతిని బట్టి, కులాన్ని బట్టి, వర్గాన్ని బట్టి, వృత్తిని బట్టి, మతాన్ని బట్టి మాండలిక భాషాభేదాలు ఏర్పడతాయి. మనదేశంలో కొన్ని కులాల భాష ప్రత్యేకంగా ఉంటుంది. కుమ్మరి, కమ్మరి, జాలరి, వడ్రంగి, మంగలి, చాకలి, గౌడ, కురబ...మొదలైనవారి భాష ప్రత్యేకంగా ఉండి వృత్తి మాండలికాలుగా వ్యవహరింపబడతాయి. క్రైస్తవమతస్థులైన తెలుగువారి భాషకి, హిందూ మతస్థులైన తెలుగువారి భాషకి, ముస్లిం మతస్థులైన తెలుగువారి భాషకు భేదాలు గమనించవచ్చు. తెలుగు వృత్తిమాండలిక పదకోశాలను తెలుగు అకాడమి ప్రచురించింది. ఇవి ఉత్పత్తికులాలకు సంబంధించిన వృత్తిపదకోశాలు వచ్చాయికానీ, సేవక కులాలకు సంబంధించిన వృత్తిపదకోశాలు రాలేదు. ఈ సేవక వృత్తికి సంబంధించిన వృత్తిపదకోశాలు రావాల్సిన అవసరం ఉంది. అలాగే వృత్తిపదకోశాలు కనీసం ప్రతి 10 సంవత్సరాలకు ఒక సారైనా నవీకరించాల్సిన(update) అవసరం ఉంది. కానీ అది తెలుగులో జరగలేదు. ఈ పరిశోధన తర్వాత అటు పయనించి తెలుగు భాషా సంపదకు కృషి చేస్తాను.

## ప్రధానమైన తెలుగు మాండలికాలు (తెలుగు భాషా చరిత్ర:2012)

తెలుగు భాషలో ప్రాంతాల ఆధారంగా నాలుగు ప్రధానమైన మాండలికాలున్నాయి. కానీ ప్రతి జిల్లాకు, ప్రతి మండలానికి, ప్రతి కులానికి సంధించిన మాండలిక పదాలు ఉన్నాయి. వాటిని సూక్ష్మంగా పరిశోధించాల్సిన అవసరం ఉంది.

- 1. మధ్యాంధ్ర మాండలికం: కృష్ణా, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం, ఉభయ గోదావరి జిల్లాలలోని మాండలికం
- 2. రాయలసీమ మాండలికం : చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల మాండలికం
- 3. తెలంగాణ మాండలికం : తెలంగాణ ప్రాంతపు 31 జిల్లాలలోని మాండలికం
- 4. కళింగాంధ్ర మాండలికం : విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల మాండలికం

## 5.2.1. వృత్తి కథల్లో మాండలికం/ యాస

**తలలేనోడు**

- డొంక = వంక (ఎత్తు ప్రాంతం నుంచి కిందకి దిగువ ఉన్న ప్రాంతం)
- తడిదువ్వ = నీటితో నిండిన దారి
- కొంకులు = మోకాలి వెనక భాగం
- చిల్లకంప = ముళ్ళ కంప
- ఆవుపేడ = ఆవుపెండ(పెంట)
- జీతగాడు = వెట్టి చేసేవాడు.
- ఏడకి = ఎక్కడికి
- ఈడకే = ఇక్కడికే
- గరువు = మెట్టభూమిలో ఒక రకం
- దిగదుడుపే = తక్కువ వాడే
- ఆమడదూరం = ఒక కిలోమీటరు
- దబారా = గిన్నె
- **అడపం**
- అయినాతి ఇండ్లు – ప్రధానమైన/ముఖ్యమైన ఇండ్లు

- సద్ది – అంబలి
- అడపం – Barber Kit.
- గోతం పట్ట – జనపనార సంచి .
- పురమాయించి – ఒప్పించి
- టెంకాయ సమురు – కొబ్బరి నూనె
- వాటంగా – అనుకూలంగా
- తలవాటం – తల ఉండే విధం
- అడ్డపిల్లు – బోదతో కప్పి అడ్డు గోడలతో ఉండే ఇల్లు
- సేద్యం – వ్యవసాయం
- మడి /కయి – వరి పండే భూమి
- మేర – చేసిన పనికిగాను సంవత్సరానికి ఇచ్చేది .
- తిరిపం – అమూల్యం
- తగువ – కొట్లాట
- దండగ – జరిమానా
- మడక – నాగలి
- దాపట వలపట , – ఎడమ వైపు .కుడి వైపు ,
- అనుకేసుకోవడం – ముందుకు వెళ్ళకుండా మోరయించడం
- ఊరిబిండి – చెట్నీ
- దుడ్లు – డబ్బులు
- **<u>అతడు బయలుదేరాడు</u>**
- వసారా = లోగిలి
- కుచోప్పా = కూర్చోండి
- గోగ్గాల్లమీద = కొక్కిరి కూర్చోడం
- వొడుపుగా = పదునుగా

- జరం = జ్వరం
- సందకాటికి = సాయంత్రానికి
- వక్కాకు = తాంబూలం
- బిరంగా = తొందరగా
- ఇంటితాన = ఇంటిదగ్గర
- కొట్టం = ఇల్లు
- దుడ్లు = డబ్బులు
- **<u>అడివోడు</u>**
- నేనోత్సాండూ = నేను వస్తాను ఉండు
- ఇదిలించడం = దులపడం
- బేస్తారం = గురువారం
- యాడికి = ఎక్కడికి
- **<u>మహావిద్వాంసుడు</u>**
- కొట్టిడి = ఇంటి లోపల ఉండే చిన్న గది
- గూటాన = గొత్తులో
- సూరు = (ఇంటికి ఉండేది) ఇంటి కప్పు కొసభాగం
- శలాకు = పొడగాటి సన్నని కమ్మి
- ఆవలింటికాడికి = ఆవులు ఉండే చోటకి
- చేను = మెట్టపొలం (ఎఱ్ఱరేగడి నేల)
- మడి = వరి పండించేది. (నల్ల రేగడి నేల)
- సలవబండ = చెట్లకింద నీడలో కూర్చోవడానికి అనుకూలంగా వేసిన బండరాయి.
- **<u>దృశ్యా దృశ్యం</u>**
- చానా ఏండ్లు = చాలా సంవత్సరాలు
- ఈడ్నే = ఇక్కడినే
- యాష్టం = విసుగు

- అంపుతాండా = పంపిస్తున్నాను
- ఎనుములు = బర్రెలు
- వొయనంగా = నేర్పుగా
- పదైదు = పదిహేను
- **పనసపండు**
- నడిపోదు = మధ్యలోవాదు
- చానా = చానా
- టయానికి = సమయానికి
- తట్ట = కంచం
- సంగటి ముద్ద = రాగిముద్ద
- పులగూర = ఆకు కూర కలిపి చేసేది
- రొంత = కొంత
- సవకం = భుజాన వేసుకునే టవాలి
- సరక్కమని = అకస్మాత్తుగా
- 
- **కత్తీకత్తెర**
- ఆయమ్మి = ఆ అమ్మాయి
- యాడాపోలె = ఎక్కడికి పోలేదు
- దుత్త = కడవ
- శుబ్బరం = శుభ్రం
- పత్తా ఉండవు = అసలు ఉండవు
- రంపులు = గొడవలు
- అండా = నీళ్ళు నిల్వ చేసుకునే పాత్ర
- సాంగ్యాలు = ఆచారాలు
- చిన్నాయనా = బాబాయి

- తూర్లు = సార్లు
- సక్రంగా = చక్కగా
- **<u>ఏటిఒడ్డు చేపలు</u>**
- ఆడికి = అక్కడికి
- బిర్న = తొందరగా
- కునుకుతీస్తోంది = నిద్రపోతుంది
- అడపాదడపా = అప్పుడప్పుడు
- రొండు = రెండు
- రూకలు = డబ్బులు
- నూరు = వంద
- బొరుగులు = మర్మరాలు
- అబ్బ = నాన్న
- మడక = నాగలి
- కునుకు = నిద్ర
- 
- **పిండీకృతశాటి**
- మొగదల = మొదట
- గరువు = మెట్టభూమిలో ఒకరకం
- బువ్వబుట్ట = చద్ది
- చిల్లాకట్టె = పిల్లలు ఆడే ఆట
- యెనుములు = బర్రెలు
- దుడ్లు = డబ్బులు
- గ్యాపకం = గుర్తు
- ఇసయం = విషయం

## 5.3. తెలుగు జాతీయాలు

**జాతీయాలు** ఒక జాతి ప్రజల సంభాషణలో స్థిరపడిపోయిన కొన్ని నానుడులు. ప్రతి భాషలో ప్రత్యేకమైన పదబంధాలు కొన్ని ఉంటాయి. అవి ఆ భాషలోని విశేష అర్థాలను తెలియజేస్తుంటాయి. అలాంటి వాటిని జాతీయాలు అంటారు. మనిషి జీవితంలో కంటికి కనిపించేది, అనుభవంలోకి వచ్చేది, అనుభూతిని కలిగించేది ఇలా ప్రతి దాని నుంచి జాతీయాలు పుట్టుకొస్తూనే ఉంటాయి. వేటూరి ప్రభాకరశాస్త్రి, నేదునూరి గంగాధరం, బూదరాజు రాధాకృష్ణ వంటి సంకలనకర్తలు అనేక జాతీయాలను అర్ధ వివరణలతో సేకరించి ప్రచురించారు.

ఆంగ్ల భాషలో "జాతీయము" అన్న పదానికి **idiom** అనే పదాన్ని వాడుతారు. జాతీయం అనేది జాతి వాడుకలో రూపు దిద్దుకొన్న భాషా విశేషం. ఒక జాతీయంలో ఉన్న పదాల అర్థాన్ని ఉన్నదున్నట్లు పరిశీలిస్తే వచ్చే అర్థం వేరు, ఆ పదాల పొందికతోనే వచ్చే జాతీయానికి ఉండే అర్థం వేరు. ఉదాహరణకు "చేతికి ఎముక లేదు" అన్న జాతీయంలో ఉన్న పదాలకు నిఘంటుపరంగా ఉండే అర్థం "ఎముక లేని చేయి. అనగా కేవలం కండరాలు మాత్రమే ఉండాలి" అని కాదు, ఈ జాతీయానికి అర్థం "ధారాళంగా దానమిచ్చే మనిషి" అని అర్థం.

జాన్ సయీద్ అనే భాషావేత్త చెప్పిన అర్థం – idiom as words collocated together happen to become fossilized, becoming fixed over time. అనగా తరతరాల వాడుక వలన భాషలో కొన్ని పదాల వాడుక శిలావశేషంగా ఘనీభవించింది. కనుక భాషతో పరిచయం ఉన్నవారికే ఆ భాషలో ఉన్న జాతీయం అర్థమవుతుంది. "నీళ్ళోసుకోవడం", "అరికాలి మంట నెత్తికెక్కడం", ముంజేతి కంకణం, తల్లో నాలుక, – ఇవన్నీ జాతీయాలుగా చెప్పవచ్చు. జాతీయాలు సంస్కృతికి అద్దం పట్టే భాషా రూపాలు.

సామాన్యంగా జాతీయాలను పని గట్టుకొని ఎవరు పుట్టించరు. అలా పుట్టించినా అవి కలకాలం ప్రజల నోళ్ళలో వుండవు. జాతీయాలు ఒక భాషలో సహజంగా పుట్టి ప్రజల నోళ్ళలో నానుతుంటాయి. తరతరాలుగా అలా వాడుకలో వుంటూనే వుంటాయి.

**సామెతలతో పోలిక**

కొన్ని జాతీయాలను సామెతగాను, సామెతలను జాతీయాగాను పొరబడు సందర్భాలున్నాయి. నిజానికి ఈ రెండు వేరు వేరు. సామెతలోని అర్థం సంపూర్ణము. ఉదాహరణ: సామెత. *గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించిందట./ కాకిపిల్ల కాకికి ముద్దు. / తిన్నింటి వాసాలు లెక్క పెట్టడము.* ఇలా... ఇందులో అర్థం సంపూర్ణము. దాన్ని అన్వయించడములో కొంత తేడా కనబడుతుంది. జాతీయములో అర్థం అసంపూర్ణం. సగము వాఖ్యమే వుంటుంది. జాతీయము: ఉదాహరణ:..*కడతేర్చాడు* /కడుపుమంట అగ్గినిప్పు./పంటపండింది. *పంటికిందరాయి./పక్కలో బల్లెం* ఇలా వుంటాయి. పైగా వాటి సహజార్థాలు వేరుగా వుంటాయి. మరొక అర్థంలో వాటిని వాడతారు. ఉదాహరణకు.... పంట పండింది. అనగా అతని వరిపంట పండిందని అర్థం కాదు. అతనొక గొప్ప విజయము సాదించాడని అర్థము. *పప్పులో కాలేశాడు.* అనగా పప్పులో నిజంగా కాలు వేశాడని కాదు గదా. అనగా పొరబడ్డాడు అని అర్థము. ఇంతటి గూడార్థమున్నా జాతీయాలు సామాన్య మానవులు.... చదువులేని వారికి సైతం అర్థం అయి వారే ఎక్కువగా వాడుతుంటారు. అందుచేత జాతీయాలు ఆ భాషకు ఆభరణాలు అని చెప్పవచ్చు.

### 5.3.1. వృత్తికథల్లో జాతీయాలు

**అడపం**

- కత్తిమీద సాము . – చాలా నైపుణ్యంతో చేయాల్సిన పని
- పైచేయి – ఆధిపత్యం
- ఇంటి నిండా బిడ్డలే – ఎక్కువగా బిడ్డలుఉన్నారుఅనే అర్థంలో వాడుతారు.
- ఇంటిల్లిపాది – ఇంట్లో మొత్తం జనాలు
- జానుడో మూరడో – తక్కువగా ఉంది అనే సందర్భంలో వాడుతారు .
- నోరు పారేసుకోవడం – ఎక్కువగా కోపంతో ఆవేదనతో మాట్లాడటం ,
- కండ్లు పైకెక్కినాయి – గర్వం ఎక్కువ

**తలలేనోడు**

- పంటి కింద రాయి పడ్డట్టు – ఇబ్బంది కలిగే సందర్భంలో వాడతారు.
- పీడిరగడవుద్ది – పూర్తిగా సమస్య తీరిపోవడం
- ఆడిసావాడు జత్తాల్లె – పట్టించుకోకుండా వదిలేయడం

- జవజచ్చినోడయ్యాడు – కదలిక లేదు
- చల్లని చూపు చూశాడు. – సహాయం చేశాడు
- లంకంత ఇల్లు – చాలా పెద్ద ఇల్లు
- నోరెత్తలేదు – మాట్లాడలేదు
- ఆరు నూరైనా నూరు ఆరైనా – ఏది ఏమైనా
- రెండాకులు ఎక్కువ చదివాడు. — ఎక్కువ తెలివైనవాడు
- గుండెలో కత్తిపోటు అయింది – చాలా బాధ కలిగింది
- గొంతులో గాలం అయింది – సమస్యలో ఇరుక్కుపోయాడు

**క్షురకర్మ**

- గొంతులు చించుకుంటారు – ఎక్కువగా అరుస్తారు
- అడ్డదారులు తొక్కింది – తప్పు చేసింది
- మసిపూసి మారేడుకాయ చేయడం — మోసం చేయడం

**అతడు బయలుదేరాడు**

- గొంతులో ఏలక్కాయ పడినట్లు – సమస్య ఎక్కువ అయింది
- పార్టీ పడింది – గొడవ అయింది
- పచ్చి గడ్డివేస్తే భగ్గుమనేట్లు – శత్రువులు మధ్య గొడవ ఎక్కువగా ఉంది
- గొంతు పెగల్లేదు – మాటలు రాలేదు
- తలలు వేలాడేసి ఉన్నారు — నీరసించి పోయారు

**అడివోడు**

- కాలం చేసినారు – మరణించారు
- ముక్కున వేలేసినారు – మాట్లాడలేదు
- నగరం ఉలిక్కి పడింది – జాగ్రత్త పడ్డారు

**మహావిద్వాంసుడు**

- గుండెకు గాయాలయ్యాయి — మనసుకు బాగా భాద అయింది
- ఉబ్బి తబ్బిబ్బైపోయాడు – చాలా ఆనందపడ్డాడు

- మూతులు ముడుచుకున్నారు – కోపంతో ఉన్నారు
- అల్లుకుపోయింది – అంతటా వ్యాపించింది

**దృశ్యాదృశ్యం**

- కాళ్ళు కడుపులు పట్టుకున్నారు – ప్రాదేయపడ్డారు
- పుల్లవిరుపుగా మాట్లాడారు – బాధ పెట్టేటట్లు మాట్లాడారు
- ఊరును ముంపు మింగింది – ఊరు కొట్టుకోనిపోయింది
- కట్టకట్టుకొని – అందరూ
- స్వర్గం కనబడుతుండే – చాలా ఆనందంగా ఉండడం

**పనసపండు**

- వేలుకోసుకున్నా సున్నం పెట్టడు – చాలా పిసినారి

**కత్తీకత్తెర**

- ఎగిరినాడు – అరిసాడు

**జ్వలనం**

- ఇప్పుడే సిటికెలో వస్తాను – వెంటనే వస్తాను
- అరికాలి మంట నెత్తికెక్కింది – చాలా కోపంతో ఉన్నాడు.

**వొంతు**

- డబ్బులు ముట్టచెప్పండి – డబ్బులు ఇప్పించడం
- కాలమయ్యాడు – మరణించాడు

**ఏటిఒడ్డుచేపలు**

- నిండుకుండ – నిర్మలంగా ఉంటాడు.

**సంకటవిమోచని**

- పిల్లికి బిచ్చం పెట్టడు – పిసినారి

  కాలికి బుద్ధిచెప్పాడు – పరిగెత్తాడు

## 5.4. తెలుగు సామెతలు:

**సామెతలు** లేదా **లోకోక్తులు** (Proverbs) ప్రజల భాషలో మరల మరల వాడబడే వాక్యాలు. వీటిలో భాషా సౌందర్యం, అనుభవ సారం, నీతి సూచన, హాస్యం కలగలిపి ఉంటాయి. సామెతలు ఆ భాష మాట్లాడే ప్రజల సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి. *"సామెత లేని మాట ఆమెత లేని ఇల్లు"* అంటారు. సామెతలకు ఏ ఒక్కరినీ రచయితగా చెప్పలేము. ప్రజలు తమ అనుభవాల్లోనుంచే సామెతలను పుట్టిస్తారు. సామెతలలో ఉన్న భేదాలను బట్టి వాటిని "సూక్తులు", "జనాంతికాలు", "లోకోక్తులు" అని కూడా అంటుంటారు.

సామెతలు ప్రసంగానికి దీపాల్లాంటివి. అవి సంభాషణకు కాంతినిస్తాయి. సామెతలో ధ్వని ఉంటుంది. ప్రసంగోచితంగా ఒక సామెతను ప్రయోగిస్తే పాలల్లో పంచదార కలిపినట్లుంటుంది. సామెతలు సూత్రప్రాయంగా చిన్న వాక్యాలుగా ఉంటాయి. ఇవి ఒక జాతి నాగరికతను చెప్పకనే చెబుతుంటాయి. ఇవి పూర్వుల అనుభవ సారాన్ని తెలియజేసే అమృత గుళికలు ("ఆకలి రుచి ఎరుగదు. నిద్ర సుఖమెరుగదు"). పండితులకు, పామరులకూ పెట్టని భూషణాలు ( *"ఊరక రారు మహానుభావులు"*). సామెతలు ఒక నీతిని సూచింపవచ్చును ( *"క్షేత్రమెరిగి విత్తనం వెయ్యాలి, పాత్రమెరిగి దానం చేయాలి"*). ఒక అనుభవ సారాన్ని, భావమును స్ఫురింపజేయవచ్చును ( *"ఓడలు బళ్ళవుతాయి, బళ్ళు ఓడలవుతాయి"*, *"కడివెడు గుమ్మడి కాయైనా కత్తిపీటకు లోకువే"*). ఒక సందర్భములో సంశయమును నివారించవచ్చును ( *"అందానికి కొన్న సొమ్ము అక్కరకు పనికొస్తుంది"*). వ్యక్తులను కార్యోన్ముఖులను చేయవచ్చును ( *"మనసుంటే మార్గముంటుంది"*) ప్రమాదమును హెచ్చరించవచ్చు ( *"చిన్న పామునైనా పెద్దకర్రతో కొట్టాలి"*). వాదనకు ముక్తాయింపు పాడవచ్చును ( *"తాంబూలాలిచ్చేశాను తన్నుకు చావండి"*). హాస్యాన్ని పంచవచ్చును ( *"ఆత్రపు పెళ్ళికొడుకు అత్తవెంట పడ్డాడట"*) ఇలా చాలా సామెతలు తెలుగు భాషలో ఉన్నాయి.

### సామెతలు అంటే ఏవి

- Pertridge అనే ఆంగ్ల రచయిత ఇలా చెప్పాడు " –In the potted wisdom of the world's proverb literature, there is shrewdness, Commonsense, good sense and at times we ftnd at times a penetrating profundity, humour and wit beneficient satire and expedient salvation."
- ప్రజా బాహుళ్యంలో ఎక్కువగా ప్రచారంలో ఉండి, మరల మరల వాడబడే వాక్యాలు లేదా పదజాలాలు సామెతలు అవుతాయి. ఇవి సాధారణంగా సరళమైన భాషలో ఉంటాయి.

ఎక్కువ మందికి తెలిసి ఉంటాయి (అంటే సామెత చెప్పిన వ్యక్తి దాని అర్థాన్ని వివరించనక్కరలేదు). అనుభవాత్మకంగా గాని, సామాన్య జ్ఞానంతో గాని తెలిసిన విషయం సామెతలో కొన్నిమార్లు సూటిగాను, కొన్నిమార్లు అన్యాపదేశంగాను, కొన్నిమార్లు సోదాహరణంగాను చెప్పబడుతుంది. పదాల కూర్పులో పొందికగాని లయగాని ఉండడం కద్దు. సామెత ప్రధానంగా సూటిగా నీతిని బోధించేదయితే దానిని "సూక్తి" లేదా "నీతి వాక్యము" అంటారు. మరీ చిన్నవైన వాక్యాలు (రెండు మూడు పదాలు మాత్రమే) ఉంటే అది "జాతీయము" కూడా కావచ్చు.

- "లోకోక్తి" పదాన్ని తెలుగులో "నానుడి" అని, తమిళంలో "పళమొళి", పంళచొళ్ళు" అని, కన్నడంలో "నాన్నుది" అని అంటారు. ఇవన్నీ "జనుల మాట" అన్న అర్థాన్నే ఇస్తాయి. కనుక సామెతలు అంటే "పలువురు వాడిన మాట", "జనుల నోట నానిన మాట" అని చెప్పవచ్చు.
- సామెతల వినియోగం సందర్భానుసారంగా వివిధ ఫలితాలనిస్తుంది. ఒకోమారు కటువైన విషయాన్ని సామెతల ద్వారా మెత్తగా చెప్పవచ్చును. ఒకోమారు ఒక వ్యక్తి తన బలహీనమైన వాదానికి తరతరాల అనుభవాన్ని జోడించిన బలం పొందగలుగుతాడు. ఒకోమారు సంభాషణకు కాస్త చైతన్యం లభిస్తుంది. ఉపన్యాసకులు సామెతల ద్వారా తమ ప్రసంగాన్ని రక్తికట్టించగలుగుతారు. సామెతల అధ్యయనం అనేక ప్రయోజనాలకు వాడుతారు – జానపద సాహిత్యం అధ్యయనం చేసేవారికి ఇది చాలా ఆసక్తిదాయకమైన అంశం. ప్రజల నాగరికతలో వచ్చిన మార్పులు, వలస వెళ్ళినవారు క్రొత్త సమాజంలో ఇమిడిన తీరు, ప్రకటనలలో ఆకర్షణ, పాఠ్యాంశాల బోధనలో మెళకువలు – ఇలా అనేక ప్రయోజనాలున్నాయి.
- సామెతలు అధికంగా ప్రజల జీవనం నుండి, అనుభవంనుండి పుడతాయి. కాని సాహిత్యంనుండి, మత గ్రంథాల నుండి, రాజకీయ నేపథ్యంనుండి కూడా పుట్టవచ్చును.

## సామెతలు ఎలా వస్తాయి

సామెతలకు ఏ ఒక్కరినీ రచయితగా చెప్పలేము. ప్రజలు తమ అనుభవాల్లోనుంచే సామెతలను పుట్టిస్తారు. ఇవి ఒక జాతి నాగరికతను చెప్పకనే చెబుతుంటాయి. ఇవి పూర్వుల అనుభవ సారాన్ని తెలియజేసే అమృత గుళికలు.

### సామెతల లక్షణాలు

సామెత అనే మాట 'సామ్యత' నుంచి వచ్చింది. సామ్యత ముఖ్య గుణాల్లో సామ్యతలో (పోలికను) చెప్పడం కూడా ఒకటి. దృష్టాంతము అనే అర్థంలోనే హంగరీ భాషలో వెల్డబెగెడ్ అని అరబ్బీ భాషలో 'మతల్' అని సామెతకు పేర్లున్నాయి. జన జీవితానికున్నంత వైవిధ్యం ఈ సామెతలకు ఉంది. జానపద విజ్ఞానంలో ఉన్న అన్ని అంశాల లాగే సామెతలు కూడా సంప్రదాయబద్ధమైనవి. వివేకాన్ని కలిగించడం, సంక్షిప్తంగా ఉండడం వాటి ప్రత్యేకత. సామెతలు దాదాపుగా అన్ని సంక్షిప్తంగానే ఉంటాయి. వాటిలో 40 పదాలకంటే ఎక్కువ ఉండవు. అలా ఉంటే అవి సామెతలు కావని కొందరు విద్వాంసుల అభిప్రాయం. అల్పాక్షరాలలో అనల్పార్థ రచన అన్న వాక్యానికి సామెతలు. ఉదాహరణలుగా ఉంటాయి. సామెతలు సామాజిక కట్టుబాట్ల నేపథ్యంలోనూ చారిత్రాకాంశాల సంబంధంగానూ పురాణాల ఇతిహాసాలు కథలు తదితరాల ఆధారంగానూ ఉద్భవిస్తూ ఉంటాయి. సామెత రూపాయి నాణెం వంటిది. నాణెం ముద్రించగానే చెలామణిలోకి రాదు. ప్రభుత్వం వారు ముద్రించినా ప్రజల్లో చలామణి అయిన తర్వాత నాణానికి విలువ వస్తుంది. అదేవిధంగా సంప్రదాయం, జనప్రియత్వం ఉన్న వృత్తులు మాత్రమే సామెతలుగా ముందు తరాలకు అందుతాయి.... సామెతలను సందర్భానుసారంగా ఉపయోగిస్తూ మాట్లాడటం ఒక అద్భుతమైన కళ. ... ఎంత విషయ రహితంగా ఉన్న ఉపన్యాసమైనా సామెతలను జోడించినప్పుడు ఎంతో అందంగా శ్రోతలకు మనోరంజకంగా ఉంటోంది. ఈ కారణంతోనే సామెతను "ఆమెత" (విందు భోజనం) తో పోల్చిచెబుతుంటారు. విందు భోజనం పెట్టడం గృహస్తుడికి, అతిథికి ఇద్దరికీ ఆనందదాయకంగా ఉంటుంది. విందు భోజనం పెడుతున్న వ్యక్తి భాగ్యవంతుడని సులభంగా గ్రహించినట్లు సామెతలను ఉపన్యాసంలో వాడుతున్న వ్యక్తి జ్ఞానసంపన్నుడని ఎవరయినా వెంటనే గ్రహించేస్తారు.

## 5.4.1. వృత్తి కథల్లో సామెతలు

### అడపం

- ఏ సెరువు నీరు ఆ సెరువులో ఇంకాల్సిందే
- పగటి మాటలు పని చేటు రాత్రి మాటలు నిద్రకు చేటు

### క్షురకర్మ

- పులగరా పులగరా పోలిక అంటే ఎద్దు కాలికింద ఐదు బాటలు జల్లాలన్నోడొక పోలిగాడు

**మహా విద్వాంసుడు**

సుగం మరిగిన దాసప్ప పదం మర్సినట్లు వుందప్పా

- గుండెల్లో సుడిగుండాలు తిరుగుతున్నాయి
- గొంతులో గంధర్వులు కొలువుండర్రా
- ఆలోచనలు ముసురుకుంటున్నాయి
- మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉంది

**సంకటవిమోచని**

- వేన్నీళ్ళకు చన్నీళ్ళు తోడుగా
- ముక్కున్నంత కాలం పడిశెముంటాది. – ఎప్పుడూ కష్టాలు ఉంటాయి
- పుణ్యకాలం కాస్త గంగలో కలిసింది.

**కుమ్మరి చక్రం**

- ఎంగిలిచేత్తో కాకిని కూడా తోలదు
- నెత్తి నేసుకొనేంత ఉన్నా ఎంగిలి చేత్తో కాకిని తోలదు

## 5.5. ధ్వన్యనుకరణ పదాలు

తెలుగులో ధ్వన్యనుకరణ పదాలు చాలా ఉన్నాయి. ఇవి శబ్దాలంకారాలలో ఎక్కువగా ఉపయోగిస్తారు. వృత్తికథల్లోని ధ్వన్యనుకరణ పదాలను ఇక్కడ గమనించండి.

- తళతళలాడే
- కరకరలాడాయి
- కువకువ
- పరపర
- చకచక
- అనకవ మనకవ
- కూలి నాలి
- చెత్తా చెదారం
- పటకూ పటకూ

- పరాపరా
- కసాబిసా
- చినుకు చిట్రా
- భూమి బుట్ర
- తిరిపం సరిపం
- కలకలలాడటం
- పటపటా
- గబగబా
- సరసర
- విసవిస
- గడగడ
- బుసబుస
- గలగల
- జలజల
- జరజర
- బిరబిర
- తపతప
- గజగజ
- పటపట
- కరకర
- బెరబెర
- వలవలా

## 5.6. అన్యదేశ్యాలు

అన్యదేశ్యాలు అంటే తెలుగేతర పదాలు అని అర్థం. ఇవి వృత్తికథల్లో  కథకులు ప్రయోగించారు. వాటిని కింద తెల్పాను.

- క్రాపు
- బస్తీ
- సెలూన్లు
- బలాదూరు
- మాలిష్
- మునసబు
- వరండా
- కోర్టు
- రివాజు
- కాఫీ
- మెయిన్ రోడ్డు
- మునిసిపాలిటి
- రెకమెండేషన్
- ఎమర్జెన్సీ
- ఆర్టీసి బసు
- బస్సురూట్లు
- పోలీసు ఇనస్పెక్టర్
- సబ్ ఇనస్పెక్టర్
- సార్
- ప్రమోషన్లు
- డి.యస్పీ
- న్యూస్ బూరో

- ఫస్ట్
- సెలక్షన్
- ఆఫీసర్
- డ్యూటి
- కరెక్టు
- స్ట్రైక్
- స్టూడెంట్స్ యూనియన్
- సెక్రటరీ
- మోడరన్ సెలూన్
- ఆల్రైట్
- సరంజామా
- ప్రిన్సిపాలు
- గ్రేస్
- రిసల్ట్
- కాలర్
- సెంటు
- సూట్కేసులు
- బ్యాగ్స్
- హాస్టల్
- ఎలక్ట్రిక్
- ఫ్యాన్
- క్యారియర్
- బాడుగ
- గవర్నమెంట్
- లైన్ మ్యాన్

- కరెంట్
- కచ్చేరీలు
- కోలాహలం
- షేవింగ్ సెలూన్
- షాప్ ఓనర్
- టి.వి.షాప్
- ఏరియా
- గిరాకీ
- షాపింగ్ కాంప్లెక్స్
- కస్టమర్
- కాలేజీ ఫీజు
- లాస్ట్ డేట్
- స్కూటర్
- ఫ్రెండ్స్
- కండిషన్
- రెసిప్షిన్
- ట్రూప్
- ల్యాప్ టాప్
- మార్కెట్
- హుషారు
- షేడ్స్
- రివాల్వర్
- యస్సై
- కంప్యూటర్స్
- ఇంజనీరింగ్

- ఇంటర్
- ఎంసెట్
- డొనేషన్
- సాహుకారు
- నగిషీలు
- చెమ్కీలు
- పోస్ట్ మ్యాన్
- దర్బారు

## 5.7. మంగలి వృత్తి పదాలు

- కత్తి – కటింగ్ చేయడానికి ఉపయోగించేది
- అడపం / పొది – మంగలి వృత్తి పనిముట్లు వేసుకునే సాధనం
- నూర్రాయి / రాయి – కత్తిని నూరుకోవడానికి ఉపకరించే రాయి .
- మడపు కత్తి – కత్తిని మడిచి సంచిలో పెట్టుకోవడానికి వీలుగా ఉండే కత్తి .
- తీడు బిల్ల – కత్తులు తీడుకోవడానికి ఉపయోగించే పరికరం
- షేవింగు = గడ్డం చేసుకోవడం
- క్రాపు = కటింగ్
- కత్తెర = క్రాప్ చేసే పరికరం
- దువ్వెన = తల వెంట్రుకలు దువ్వడానికి ఉపయోగపడేది.
- షాపు = మంగలషాపు
- తోలుసంచీ = అడపం
- చిన్న అద్దం
- బ్రష్ = గడ్డం తడపడానికి ఉపయోగపడే సాధనం
- నాదస్వరం = మేళం
- తిత్తి = నాదస్వరం వేసుకోడానికి ఉపయోగించే సంచి
- ఆకులు = నాదస్వర పీకలు

- జోల్నా – ఆకు కండె వేలాడు తీసే కుచ్చు
- కండెలు – నాద స్వర ఆకులు అమర్చేది
- అనుసు – నాదస్వరం కింద పడగ ఆకారంలో ఉండేది.
- డోలు
- సెక్సోఫోన్
- తాళం
- సైడ్ డ్రం
- ముర్కసలు
- గిన్నె
- చైర్
- బ్లేడ్లు
- బెంచి
- సెలూన్లు
- క్షౌరం
- మేర
- సబ్బు

## 5.8. చేనేత వృత్తి పదాలు

చేనేతకు సంబంధించిన వృత్తిపదకోశం వచ్చింది కనుక కొన్ని పదాలను మాత్రమే తెలియజేశాను.

- మగ్గం
- పడుగు
- నేత
- కండెలు
- నూలు
- పోగులు
- గంజి

- రాట్నం
- జరీ
- బూటాలు

## 5.9. చాకలి వృత్తి పదాలు

- బాన
- బట్టలు
- గుడ్డలు
- పులమడం
- ఉతకడం
- మూడురాళ్ళ పొయ్యి
- సోడా
- సాకిరేవు
- సబ్బు పెట్టడం
- ఇస్త్రీ పెట్టె
- ఇస్త్రీ
- ఇస్త్రీ బండి
- ఇస్త్రీ బొంకు
- బొగ్గులు
- మ్యార
- దోభీ ఘాట్
- డ్రైక్లీన్

## 5.10. కురబ/ గొల్ల/ యాదవ వృత్తి పదాలు

కురబ, గొల్ల /యాదవ కులాల వృత్తి పశుసంపద, గొర్రెల పెంపకం. కనుక రెండిటిని కలిపి ఇచ్చాను.

- గొర్రెబడ్లం – గొర్రె చర్మంపైన ఉండే బొచ్చు
- కదురు – గొర్రె బొచ్చుతో దారం తీసే సాధనం
- గొర్రె కంకణం– వివాహ సమయాల్లో ముంజేతికి గొర్రె బొచ్చుతో పేడిన దారం కట్టుకోవడం
- కంబలి – గొర్రె బొచ్చుతో నేసిన దుప్పటి
- పెద్ద కత్తిరి – గొర్రె బొచ్చును కత్తిరించేది
- జీవాలు – గొర్రెలు
- గొర్రెలు
- తగిడి జోగోళ్ళు – కుల పెద్దలు
- తీరవ – కుల ప్రచారకర్తలకు ఇచ్చే ధాన్యం, గొర్రెలు, ధనం మొదలగునవి.
- తగురు – పెద్దగా కొమ్ములు తిరిగిన పొట్టేలు
- ఎద్దునోము – కులస్తులు అందరూ ఒకచోట ఊరి చివర చేరి ఎద్దుకు పూజ చేస్తారు. (6,7 సంవత్సరాలకు ఒకసారి చేస్తారు.)
- ఆకురాయి
- దండెము – కొలిచే సాధనం
- గొర్రెలకు వచ్చే వ్యాదులు – గుండు ముసర, దొమ్మ ముసర, బొబ్బల వ్యాధి, ముసర
- పొలుంపోవడం – గొర్రెల ఆహారంకోసం ఇతర ప్రాంతాలకు వలసవెళ్ళడం

- గొర్రె పింటికలు – గొర్రెల మల విసర్జన
- గొర్రెలమంద
- గొర్రెలదొడ్డి
- బండారు
- మరక
- గొర్రెబొచ్చు
- దేవర
- గొర్రెపిల్ల
- మచ్చలగొర్రె
- నల్ల,తెల్ల, ఎర్ర, చిన్న, పెద్ద, కుంటి, దొంగ వంటి పేర్లతో గొర్రెలను పిలుస్తారు.

### 5.11. కంసాలి వృత్తి పదాలు

- కొలిమి.
- కొడవలి
- కర్రు
- పార
- పలుగు
- గునపం
- కాడి
- మేడి
- బల్ల
- నిప్పులు
- దాలవద్రం

- మంచాలు
- మడకలు
- నొగలు
- గూటవలు
- గొడ్డళ్ళు
- సుత్తి
- సమ్మెట

## 5.12. కుమ్మరి వృత్తి పదాలు

- కుండలు
- మట్టి
- కూజ
- అరవేణి కుండలు
- కుమ్మరి చక్రం
- మట్టి ముద్ద
- మూకటి
- కుమ్మరి పొయ్యి
- బాన
- గాదె
- మట్టి పాత్రలు

## 5.13. గౌడ వృత్తి పదాలు

- **కల్లు**
- **కల్లుగీత**

- నీర
- తాటిముంజలు
- మోకు
- కల్లుకుండ
- కల్తీ కల్లు
- తాటిచెట్టు
- ముంతకల్లు

5.14. దాసరి వృత్తిపదాలు

- గరుడస్తంభం
- తిరునామం
- దాసరోల్లు
- తంబుర
- చిడతలు
- హార్మోనియం
- జేగంట
- దుత్త
- సంచి

పరిశోధన గ్రంథవిస్తరణ దృష్ట్యా నేను కొన్నిటిని మాత్రమే ఇక్కడ చెప్పాను. ఇంకా ఎన్నో పదాలు అనేక వృత్తులలో ఉన్నాయి. ఇలా అనేక వృత్తికులాలలోని పద సంపదను సేకరించి వాటిని భద్రపరచాల్సిన అవసరం ఎంతగానో ఉంది. అని తెలియజేస్తూ ఇంతటితో ఈ అధ్యాయాన్ని ముగిస్తున్నాను.

# సింహావలోకనం

"**రాయలసీమ కథా సాహిత్యం– వృత్తిజీవితచిత్రణ**" అనే పరిశోధనాంశంలోని కథలను అధ్యయనం చేసిన తర్వాత కథలను రచించిన రచయితలు తమ అనుభవంలోంచి, ప్రత్యక్ష సంఘటనల నుండి తమ జీవితాల్లోనుండి తీసుకున్న కథా వస్తువులుగా కన్పిస్తున్నాయి. కథలో ముఖ్యంగా వుండవలసినది, వీడదీయలేనిది జీవితం, అతని చుట్టూ వున్న సమాజం. ఏ కథలోనైనా ఈ అంశాలు ఖచ్చితంగా వుంటాయి. రచయితలు తమచుట్టూ వున్న అంశాల నుండి గ్రహించిన సంఘటనలు తీసుకుని రచన చేయడం గమనించవచ్చు. కథలన్నీ ఇలాగే వున్నాయి.

**మొదటి అధ్యాయంలో** రాయలసీమకు '**రాయలసీమ**' అనే పేరు ఎలా వచ్చింది, రాయలసీమలో ఉన్న నదులు, శీతోష్ణస్థితి, వర్షపాతం, సరిహద్దు ప్రాంతాలు, చారిత్రక నేపథ్యం, జిల్లాల ఏర్పాటు మొదలగు విషయాలు తెలియజేశాను. **రెండో అధ్యాయంలో** రాయలసీమలో కథ ఎప్పుడు మొదలైంది, మొదలైనప్పటి నుండి నేటి వరకుగల ప్రసిద్ధ కథకులను, వారి కథలను జిల్లాలవారిగా అకారాది క్రమంలో పరిచయం చేశాను. **మూడో అధ్యాయంలో** కులవృత్తుల నేపథ్యాన్ని, ప్రాచీన సాహిత్యంలోను, ఆధునిక తెలుగులోని కల్పనా సాహిత్యంలోను గల కులవృత్తుల ప్రస్తావనను తెల్పి, అలాగే రాయలసీమలోని కథకులు వృత్తిని నమ్ముకొని బతికేవారి జీవిత స్థితిగతులను వృత్తి కథలలో చిత్రాంచారు. ఆ వృత్తి జీవిత చిత్రణను తెలియజేశాను. **నాలుగో అధ్యాయంలో** రాయలసీమలోని వృత్తికథల్లో వస్తువు, శిల్పం ఎలా ఉంది, శిల్పంలో భాగాలైన కథనం, పాత్ర చిత్రణ, ఎత్తుగడ, సంఘర్షణ వంటి అంశాలు కథకులు ఎలా నిర్వహించారో సోదాహరణంగా వివరించడం జరిగింది. **ఐదో అధ్యాయంలో** భాషా విశేషాలు అంటే మాండలిక పదాలు, వృత్తి పదాలు, అన్యదేశ్యాలు, జాతీయాలు, సామెతలు, ధ్వన్యనుకరణ పదాలు మొదలగు వైవిధ్యాలు తెలియజేశాను.

అయితే నాటి కులవృత్తులు నేటి పరిస్థితిలో ఎలా ఉన్నాయో స్థూలంగా తెలుసుకుందాం. రైతులు దేశానికి వెన్నెముక అంటారు. దేశానికి ఆహారం పెట్టగలిగిన వాడు రైతు. దేశ జనాభాలో అధిక శాతం రైతులే. వీరు ప్రకృతి కరుణా కటాక్షం మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. రైతుల మీద ఆధారపడి అనేక కులవృత్తుల వారు ఉన్నారు. నిజానికి రైతులు, కులవృత్తి పనివారు ఒకరి మీద ఒకరు ఆధారపడి ఉన్నారు. ఆ ఇద్దరి బాంధవ్యం ఎంతగా పెనవేసుకుని పోయిందంటే ఒకరు లేనిదే మరొకరు లేరనే విధంగా వుండేది. ఇదంతా గతం. భూమిని నమ్ముకొని ప్రకృతి మీద ఆధార పడిన

రైతులు వర్షాలు లేక వారి జీవన విధానం విచ్ఛిన్నమైనది. రైతులనే అంటి పెట్టుకొని వున్న ఈ కులవృత్తి పని వారి జీవన విధానం కూడా మరింతగా విచ్ఛిన్నమై పోయింది. ఈ కులవృత్తి వారు రైతులకు పొలం పనులలో సహాయం చేస్తూ వారికి కావలసిన పనిముట్లును తయారు చేసి ఇవ్వడమే కాకుండా రైతుల సంస్కృతిలో, సామాజిక పరంగా కూడా విడదీయ లేని బాంధవ్యం కలిగి వుండేవారు. ఇదంతా ఒకప్పటి సంగతి. వారిరువురి బాంధవ్యం ఎలా వుండేదో, ఇప్పుడెలా వుందో గత అర్థ శతాబ్దకాలంలో జరిగిన మార్పులను గమనిస్తే తెలుస్తుంది.

మంగలి వృత్తి ఆనాటి సమాజంలో చాలా ప్రధానమైన వృత్తి. ప్రతిసారి ప్రతిఫలం ఆశించకుండా అందరికి క్షవరంచేసి, జుట్టు కత్తరించే వీరు ఆ పనికి ప్రతి ఫలితానికి మేర ద్వారా ఐదు బళ్లల వడ్లు, ఒక మోపు వరి తీసుకునేవారు. ఫలితమంటే ఒక పంట కాలము. ప్రతి రోజు మంగలి పల్లెలలోకి వచ్చి క్షురక వృత్తి చేసేవారు. తల క్రాపు చేయడం, గడ్డం చేయడం వంటివి చేసేవారు. మంగలి వారు వాడే వస్తువులు 1. కత్తెరలు 2. మంగలి కత్తులు 3. కాలి గోర్లు తీసే సాధనము 4. చిన్న కత్తెర, 5. సాన రాయి 6. చిప్ప లాంటి గిన్నె 7. బ్రష్, 8. అద్దము, 9. చెవులో గుమిలి తీయడానికి ఒక సాధనము.,. వీటిని పెట్టుకోవడానికి నాలుగు పొరలున్న నలుచదరంగా ఉన్న ఒక తోలుసంచి వుంటుంది. దీన్ని అడపం అంటారు. వారి భోజనం ఆరోజుకి వారు పనిచేసిన ఆ వూర్లోనే గడిచిపోతుంది. శుభకార్యాలలో మంగళ వాయిద్యాలు వాయించేవారు. దానికి ప్రతిఫలం వేరుగా వుండేది. అది కూడా అప్పట్లో ధాన్య రూపంలోనే వుంటుంది. రైతులు తమ ఇంట్లో శుభ కార్యాలకు ఎక్కడి నుండో మంగలి వాళ్లను తీసుకుని రావడానికి వీల్లేదు. వేరెవ్వరు రారు కూడ.. ఒక వేళ ఎక్కువ మంది వాయిద్య కారులు కావలసివస్తే ఆ వూరి మంగలే మిగతా వారిని సమకూర్చుతాడు. దానికోసం వారికొక బృందం ఉంటుంది. ఇది వారి వంశ పారంపర్య హక్కు. పెళ్ళిల్లలో జరిగే అనేక కార్యక్రమాల వివరాలు మంగలికే బాగా తెలుస్తాయి. ఆ సందర్భాలలో వారిదే పైచేయి. పెళ్ళి చేసే పంతులుగారు కూడా కొన్ని సందర్భాలలో తర్వాత చేయవలసిన కార్యక్రమం ఏమిటని మంగలివారిని అడిగే సందర్భాలు కూడా వుంటాయి. పెళ్ళి కొడుక్కి మంగళ స్నానం చేయించేందుకు మంగలి రావలసిందే. పెళ్ళి కూతురుకైతే మంగలి స్త్రీ రావలసిందే. ఆ సందర్భంగా మంగలి వారికి పరిహారం వేరుగా వుంటుంది. ఈ పరిహారం వారు చేసిన పనిని బట్టి గాక రైతు హోదాను బట్టి వుండేది. అశుభ కార్యక్రమాలకు కూడా మంగలి తప్పని సరిగా వుండాలి. ఈ మంగలి వారు చేసే పనిని *ఉద్యోగం అనే వారు. వారు ఎప్పుడైనా ఒక రోజు*

*రాకుంటే ఏమి ఈ రోజు ఉద్యోగానికి రాలేద* ని అడిగేవారు. ఉద్యోగం అంటే అదేందని అప్పట్లో చాలా మందికి పెద్ద అపోహ. అప్పటి ప్రజలకు ఎవరి గడ్డాలను వారు గీసుకోడానికి కూడా రాదు. దానికి తగిన సామాగ్రి కూడా వారి వద్ద వుండేది కాదు. వర్షాభావంతో రైతులు పంటలు పండించక, మంగలి వారికి ఇవ్వవలసిన మేర ఇవ్వక మంగలి వారు తమ జీవనోపాధికి వేరే మార్గాలను వెతుక్కోవలసి వచ్చింది. కొందరు ప్రభుత్వ ఉద్యోగుల వైపు మొగ్గు చూపగా... మరి కొందరు తమ కులవృత్తినే నమ్ముకొని పట్టణాలలో చిన్న చిన్న దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం మంగలి కులవృత్తి పల్లెల్లో పూర్తిగా కనుమరుగైనది. అంటే పల్లె ప్రజలు అందరు గడ్డాలు మీసాలు, జుట్టు పెంచుకుని తిరుగుతున్నారని కాదుగాని మంగలి చేయవలసిన సామాజిక పరమైన చాలా పనులు వారు లేకనే జరిగిపోతున్నాయి. గడ్డం పని ఎవరికి వారే చేసుకుంటున్నారు. మంగలిషాపులు ఇప్పుడు గ్రామాలలో కూడా వెలశాయి.

మంగలి తర్వాత చాకలిది కూడా ప్రధానమైన వృత్తి. ఈ చాకలి వృత్తి, వారి వారసత్వ హక్కు. రెండు, మూడు పల్లెలు కలిపి ఒక చాకలి కుటుంబం వుంటుంది. వారు తప్ప వేరే చాకలి ఆవూరి వారి బట్టలను వుతకరాదు. పల్లె వాసులకు కూడా వేరొక చాకలిని పెట్టుకోడానికి హక్కు లేదు. ఒక చాకలికి ఇద్దరు మగ పిల్లలుంటే వారు వేరు పోవాలనుకుంటే, వారి ఆధీనంలో వున్న ఊర్లను పంచుకుంటారు. చాకలి లేనిదే పల్లెల్లో సాంప్రదాయమైన పనులు చాలా జరగవు. వారి ముఖ్యమైన పని అందరి బట్టలను ఉతికి తేవడం. మధ్యాహ్నం ఒకరు వచ్చి ప్రతి ఇంటి వద్ద కొంత అన్నం కూర తీసుకుని వెళ్లి తింటారు. అలాగే రాత్రికి కూడా కొంత అన్నం పెట్టాలి. ఊరి వారి బట్టలు అన్ని కలిపి వున్నా సాయంత్రానికి ఎవరి ఇంటి బట్టలు వారివి వేరు చేసి వారి వారికిస్తారు. బట్టలను వారు అంత బాగా గుర్తు పట్టగలరు. అందుకే *చదివిన వాడికన్న చాకలి మిన్న అన్న నానుడి పుట్టింది* . వారు బట్టలను ఉతికే ముందు కొన్ని బట్టలను ఉబ్బకేస్తారు, ఉబ్బ అంటే మూడు పెద్ద మట్టి కుండలను త్రికోణాకారంలో పెద్ద పొయ్యి మీద పెట్టి వాటి చుట్టూ మట్టితో దిమ్మ కడ్తారు. ఆ కుండల మూతులు మాత్రమే కనిపిస్తుంటాయి. వాటిల్లో సగం వరకు నీళ్లు పోసి, ఆ మూడు కుండల మీద ఉబ్బకు వేయాల్సిన బట్టలను సౌడు నీళ్లతో తడిపి చుట్టలు చుట్టలుగా రెండు మూడు అడుగులఎత్తు వరకు అమర్చుతారు. తర్వాత ఆ బట్టల కుప్పకు ఒక పెద్ద బట్టను కప్పుతారు. ఇప్పుడు కుండల క్రింద మంట పెడ్తారు. కుండలలోని నీరు ఆవిరై అది పైనున్న బట్టలన్నింటికి వ్యాపిస్తుంది. అలా ఒక గంట ఆవిరి పట్టాక వాటిని తీసి నీళ్లలో వుతుకుతారు. అప్పుడు ఆ బట్టలు చాల తెల్లగా వస్తాయి. వీటిలో రంగు బట్టలు వేయరు. ఎందుకంటే ఒకదాని రంగు మరొక దానికి

అంటుతుంది. సౌదును బట్టలు ఉతకడానికి ఉపయోగిస్తారు. సౌదు అనగా సౌదు భూములలో పైకి తేలిన ఉప్పటి నున్నటిమట్టి. బట్టలు ఉతికినందుకు చాకలికి ఫలితానికి ఒక సారి మేర ఇవ్వాలి, మేర అంటే ఐదు బళ్ళ వడ్లు. అలాగే వరి కోతలప్పుడు అందరి పని వాళ్లతో బాటు చాకలికి కూడా ఒక మోపు వరిని కూడా వదిలి పెట్టాలి. దాన్ని చాకలి ఇంటికి తీసు కెళ్లతాడు. అలా అందరి రైతుల వద్దనుండి వచ్చిన వరి మోపులను ఒక్క రోజున నూర్చి వడ్లను తీసుకుంటాడు. పెళ్ళి పత్రికలు రాకముందు పెళ్ళి పిలుపులకు చాకలినే పంపేవారు. తమలపాకులు, వక్కలు ఇచ్చి ప్రతి ఇంటికి, వేరే వూర్లో వున్న బంధువులకు చెప్పిరమ్మని చాకలిని పంపేవారు. స్వంతగాళ్లు పిలిచిన పిలిపు కంటే చాకలి పిలుపుకే గౌరవం.... మర్యాద.... సాంప్రదాయం కూడ. ఏశుభ కార్యానికైనా ఆకు వక్క ఇచ్చి పిలిస్తేనె అది మర్యాద. లేకుంటే అయిష్టంగా పిలిచినట్లే భావించే వారు. ఆ సందర్భంగా పుట్టినదే ఈ నానుడి: *నాకేమైనా ఆకు,* వక్క *ఇచ్చి పిలిచారా నేను రావడానికి?* అదేవిధంగా పిల్లలు పుట్టినపుడు పురుడుకు వూరివారి నందరిని చాకలే పిలవాలి నీళ్లు పోయడానికి. చాకలే ముందు నీళ్లు పోయాలి. ఆడ పిల్లలు సమర్తాడినప్పుడు (పుష్పవతి) విషయాన్ని ఊరి వారందరికి చాకలితో చెప్పి పంపుతారు. ఆడ పిల్లలు సమర్థాడి (పుష్పవతి) నప్పుడు వారి వంటి పైనున్న బట్టలు చాకలికే చెందుతాయి. దీనిని బట్టే ఒక సామెత పుట్టింది. అదేమంటే.... *సరదాకి సమర్థాడితె చాకలి వచ్చి చీరపట్టు కెళ్లిందట.* ఈ సామెతలో.. సరదాకి కూడా అబద్ధం ఆడ కూడదనే సందేశం ఉంది. ఎవరైనా ప్రయాణమై వెళుతున్నప్పుడు చాకలి ఎదురు పడితే శుభ చూచకంగా బావించేవారు. పెళ్ళిల్లలో చాకలి చేయాల్సిన సాంప్రదాయ పనులు చాలా వుంటాయి. దీవిటి పట్టడం, చాకలి సాంగెం అనే ఒక కార్యక్రమం వుండేది. అది లేక పోతే చాలా లోటు. పంతులు గారు కూడా కొన్ని సందర్భాలలో చాకలి ఎక్కడ అని పిలుస్తుంటాడు. పెళ్ళి సందర్భంగా చాకలికి ప్రత్యేకించి డబ్బులు ఇవ్వరు. కాని అక్కడ తలంబ్రాలు పోసిన బియ్యం చాకలికే చెందుతాయి. అలాగే మంగళ స్నానం తర్వాత విడిచిన బట్టలు కూడా చాకలికే చెందుతాయి. శోభనము నాడు కూడా చాకలికి ప్రధాన పాత్ర ఉంది. జాతరలు, గ్రామ దేవతల పూజలందు చాకలే పూజారి. ప్రతి పండక్కి ఊరి వారందరు ప్రతి రోజు అన్నం పెట్టినట్టే పిండి వంటలు ఇస్తారు. సమాజంలో ముఖ్యమైన పాత్ర వహించిన ఈ చాకలి వృత్తి ప్రస్తుతం పూర్తిగా కనుమరుగైనది. అప్పట్లో వంకల్లో వాగుల్లో ఎక్కడ పడితే అక్కడ నీళ్లు లభించేవి. బట్టలుతికే వారి పని సులువయ్యేది. రాను రాను నీటి కొరకు పొలాలలోని బావుల వద్దకు పరుగులు తీసి, అవికూడ అడుగంటగా వారికి దిక్కు తోచ లేదు. పైగా రైతులు వరి పండించడం మానేయగా.. వారికి

రావలసిన మేర సరిగా రాక, ఇలా ఎన్నో అడ్డంకులు ఎదుర్కొని క్రమంగా ఆ వ్యవస్థ కనుమరుగైనది. చాల తక్కువగా వుండే చాకలి కులం సామాజిక మార్పులతో చెల్లా చెదురై అంతరించి పోయింది. తరతరాలుగా బట్టలుతికిన చాకిరేవులలో చాకి బండలు నునుపు దేలి చాకలి వృత్తికి సాక్షిభూతంగా నేటికి అక్కడక్కడా పడి ఉన్నాయి. ప్రజలు ఎవరి బట్టలు వారే వుతుక్కుంటూ కాలం వెళ్ల దీస్తున్నారు. చాకలి, మంగలి లేకుండా శుభ, అశుభ కార్యక్రమాలు జరిగే అవకాశమే లేదు ఒకపుడు. కాని విధి లేని పరిస్థితిలో ప్రస్తుతం వారు లేకుండానే ఆ కార్యక్రమాలు జరిగి పోతున్నాయి. పట్టణాలలో కళ్యాణ మండపాలలో జరిగే పెళ్ళిల్లలో వారి అవసరమే లేకుండా జరిగిపోతున్నాయి. కాకపోతే బట్టల మురికి అతి సులభంగా వదలగొట్టడానికి ఆనాడు లేని డిటర్జెంటులు, పౌడర్లూ, సబ్బులు, బట్టలు ఉతికే యంత్రాలు ఇప్పుడొచ్చాయి. పైగా మురికి అంతగా అంటని, అంటినా సులభంగా వదిలిపోయే టెర్లిన్, టెరికాట్, పాలిస్టర్ వంటి బట్టలు ఎక్కువైనాయి. రాబోవు తరాల వారికి చాకలి అంటే పుస్తకాలలో చదువు కోవలసిందే.

లోహ వస్తువులను తయారుచేసే వారిని **కంసాలి** అంటారు. వీరు కత్తులు, గొడ్డల్లు, కొడవళ్లు వంటి లోహ సామానులు చేసేవారు. ఇప్పుడు వాటి అవసరం ఎక్కువ లేదు. అయినా యంత్రాలతో తయారైన రడిమేడ్ పరికరాలు సంతల్లో దొరుకుతున్నాయి. గతంలో అక్కడక్కడా "కొలిమి" వుండేది. కాని ఈరోజుల్లో కొలిమి ఎక్కడా లేదు. ఈ తరం పిల్లలకు కొలిమి అంటే అసలు తెలియదు. దానిని బొమ్మల్లో చూపాల్సిందే.

కుమ్మరి మట్టితో కుండలు చేసి కాల్చి రైతులకు ఇచ్చేవారు. వీరికి కూడా ప్రతి ఫలితానికి 'మేర' వరి మోపు ఇచ్చేవారు. పెద్ద వస్తువులైన, కాగు, తొట్టి, ఓడ మొదలగు వాటికి కొంత ధాన్యం తీసుకొని ఇచ్చేవారు. పెళ్ళి సందర్భంగా "అరివేణి" కుండలని కుమ్మరి వారు ఇవ్వాలి. అంటే కొన్ని కుండలకు రంగులు పూసి కొన్ని బొమ్మలు వేసి ఇచ్చేవారు. ఇవి పెళ్ళిలో అత్యవసరం. అదే విధంగా ఎవరైనా మరణించినా ఆ కార్యక్రమాలకు కొత్త కుండలు అత్యవసరం. వాటిని కుమ్మరి సమకూర్చే వాడు. ఈ కుమ్మరి వ్యవస్థ చాలాకాలం క్రితమే కనుమరుగైనది. మట్టి కుండల స్థానంలో లోహ పాత్రలు వచ్చినందున వాటి ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. పెళ్ళిల్లలో అరివేణి కుండలు ఏనాడో మాయమైనవి. కాని మరణానంతర కార్యాలకు మాత్రం కొత్త కుండల అవసరం ఈ నాటికి ఉంది. ఇలాగే కురబ, చేనేత, దాసరి,గౌడ, యాదవ మొదలగు కులవృత్తి కళాకారులు వృత్తిపని చేయలేక, వేరే పని లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ జీవితాన్ని గడుపుతున్నారు.

‘ఏ దేశ చరిత్ర చూసిన ఏమున్నది గర్వకారణం నరజాతి సమస్తం పరపీడన పరాయణత్వం’ అన్న శ్రీశ్రీ వాక్యంలాగా ఏ కులవృత్తి చరిత్ర చూసిన ఏమున్నది గర్వకారణం కులవివక్షకు గురికావడం తప్ప అని చెప్పవచ్చు. ఎందుకంటే కులవృత్తుల వాళ్ళు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనకబాటుకు గురి అవుతున్నారు. కారణం విద్య లేకపోవడం. ఈ విద్య చదివినా ఉద్యోగ అవకాశాలు లేకపోవడం ఇలా రకరకాల కారణాల వల్ల వృత్తి కులాలవాళ్ళు ఎదుగుదలకి దూరంగా ఉన్నారు. వీరి ఎదుగుదలకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి. కులవృత్తుల జీవితాల్లో ఏ కొంత అయిన వెలుగు నింపడానికి నా పరిశోధన ఉపయోగపడతుందని ఆకాంక్షిస్తూ ముగిస్తున్నాను.

**పరిశోధన ఫలితాలు**

1. రాయలసీమకు రాయలసీమ అనే పేరు పెట్టింది చిలుకూరి నారాయణరావు అని తెలుస్తుంది.
2. రాయలసీమలో కథా సాహిత్యం 1882 నాటికే ఉందని అయితే దాని కర్త తెలియదని తెలుస్తుంది.
3. రాయలసీమ మొదటికథ కడపటిపైసా అనీ, ఋతుచర్య అని, చిరంజీవి అని ఇలా వాదోపవాదాలు చేస్తున్న వేళ కథకుని పేరు ఉన్న కథ రోజాంబ, శ్వేతాంబ అని నిర్ధారించడం జరిగింది.
4. రాయలసీమలో కథకులు మొత్తం 222 మంది అని, అందులో పురుషులు 181, మహిళలు 41 అని తెలుస్తుంది. (ఇప్పటి వరకు)
5. అనంతపురం జిల్లా కథకు జి. రామకృష్ణ బదులు ఆలూరి శేషాచార్యులను, చిత్తూరు జిల్లాకు కె. సభాకు బదులు యం.వి. పాపన్న గుప్తను, కడప జిల్లాకు నాదమునిరాజుకు బదులు అయ్యగారి నరసింహ మూర్తిని, కర్నూలు జిల్లాకు సముద్రం శ్రీ మహావిష్ణువుకు బదులు గాడిచర్ల హరిసర్వోత్తమ రావులను జిల్లాల మొదటి కథకులుగా తెలియజేయడం జరిగింది.
6. రాయలసీమలో కడపజిల్లాలో కథా రచయిత్రులు తక్కువ వుండటం వల్ల కడప జిల్లా స్త్రీలలో సాహిత్య స్పృహ తక్కువని చెప్పవచ్చు.
7. రాయలసీమలో మొదటి వృత్తి కథా రచయితగా కె. సభాని పేర్కొన్నాను.(కల్లుముంత)
8. రాయలసీమలో మొదటి చాకలి, మంగలి కులవృత్తి కథకుడు కొలకలూరి ఇనాక్ అని పేర్కొనడం జరిగింది.

9. వృత్తి పదకోశాలు చేసిన పెద్దలు సేవక వృత్తి కులాలవారిని విస్మరించారు. వారికి వృత్తి పదకోశాలు తీసుకురావాలని ప్రతిపాదించాను.

10. తెలుగు మాండలికాలు స్థూలంగా నాలుగు అయినప్పటికీ సూక్ష్మంగా చాలా మాండలికాలు ఉన్నాయి. వాటిని గురించి అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశాను.

11. వృత్తికథలు రాసినవారిలో ఆ కులానికీ సంబంధించిన వారు రాయడానికీ, వేరే కులంవారు రాసిన దానికి కథా నిర్మాణంలో శిల్పాన్ని బట్టి తేడాలు తెలుసుకోవచ్చు.

12. వృత్తి కులాల వారిని రాజకీయనాయకులు ఎన్నికలు కోసం వాడుకుంటున్నారనే నిజం కథల ద్వారా తెలియజేసిన విషయాన్ని తెల్పాను.

13. వృత్తి కులాలకు సంబంధించిన వ్యక్తులు అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా విద్య అభ్యసించాలి అనే విషయం తెల్పాను.

# ఉపయుక్త గ్రంథసూచి


1. అనంతరామశాస్త్రి, నేతి. **ఆధునిక తెలుగు భాషాశాస్త్ర విజ్ఞానం**. హైదరాబాద్: ఓరియంట్ లాంగ్మన్ లిమిటెడ్. 2001.
2. అంబేద్కర్, బి.ఆర్. **కుల నిర్మూలన**. మహారాష్ట్ర : లీమ్ పబ్లికేషన్స్. 1978.
3. అంబేద్కర్, బి.ఆర్. **భారతదేశంలో కులాలు వాటి పుట్టుక పనితీరు, అభివృద్ధి.** హైదరాబాదు: హైదరాబాదు బుక్ ట్రస్టు.2005.
4. అహోబలరావు, కల్లూరు. **రాయలసీమ రచయితలు (నాలుగు సంపుటాలు).** హిందూపురం: శ్రీకృష్ణదేవరాయ గ్రంథమాల ప్రచురణలు. 1977.
5. ఆంజనేయులు గుడికాడి. **కులపురాణాలు – గౌడపురాణం**. హైదరాబాదు: విశాలాంధ్ర బుక్ హౌస్. 2009
6. ఇనాక్, కొలకలూరి. **ఊరబావి.** అనంతపురం: జ్యోతి గ్రంథమాల. 1993
7. ఐలయ్య, కంచె. **నేను హిందువునెట్లయిత.** హైదరాబాదు: హైదరాబాదు బుక్ ట్రస్టు.2000
8. ఓబుల రెడ్డి, తవ్వా. **కడప కథ**. (సంకలనం)కడప: నందలూరు కథా నిలయం.2007
9. కథా సమయం మిత్రులు (సం). **కథా సమయం**. హైదరాబాద్: చరిత గ్రాఫిక్స్. 2001.
10. కృష్ణమూర్తి, భద్రిరాజు (సం). **తెలుగుభాషాచరిత్ర**. హైదరాబాద్: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం. 2010.
11. కృష్ణమూర్తి, టి.ఎస్.ఎ. **చిత్తూరుజిల్లా వందేళ్ళ కథా సారథులు**. మదనపల్లె: కళాప్రచురణలు. 2013
12. కొండలరావు.కె. **ఈ శతాబ్ది బి.సి. వాదం**. హైదరాబాదు: చరిత ఇంప్రెషన్. 2007
13. గంగాధర్, వేంపల్లి. **రాయలసీమ కథా సాహిత్యం ఒక పరిశీలన**. తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి సమర్పించిన సిద్ధాంతగ్రంథం. 2010.
14. గౌరీ శంకర్, జూలూరి (సం). **వెంటాడే కలాలు వెనుకబడిన కులాలు** కోదాడ: స్పృహ సాహితీ సంస్థ. 2001

15. గౌరీ శంకర్, జూలూరి . బీసీ **కులాలు సంచార జాతులు హైదరాబాదు**: అడుగుజాడ పబ్లికేషన్స్. 2019

16. గోపాల కృష్ణ, రాప్తాడు. **అతడు బయలుదేరాడు**. విజయవాడ : విప్లవ రచయితల సంఘం.2000

17. గోవింద్, మూరిశెట్టి. **మా వూరి మంగలి కథలు.** తిరుపతి: ప్రజాశక్తి ప్రచురణలు. 2019

18. గోవింద్, మూరిశెట్టి. **గుర్రపుబడి చాకిరేవు కథలు.** తిరుపతి: ప్రజాశక్తి ప్రచురణలు. 2019

19. చంద్రశేఖర్ రెడ్డి, రాచపాళం. **కథాంశం** అనంతపురం: లక్ష్మీగ్రాఫిక్స్. 2006.

20. జి. యన్. రెడ్డి, **భాషా విజ్ఞాన పరిచయం**. మద్రాస్: లక్ష్మీ గ్రాఫిక్స్. 1997.

21. తారకం, బొజ్జా. **కులం వర్గం.** హైదరాబాదు: హైదరాబాద్ బుక్ ట్రస్ట్. 2013.

22. దక్షిణామూర్తి, పోరంకి. **కథానిక స్వరూప స్వభావాలు**. హైదరాబాద్: విప్ల కంప్యూటర్ సర్వీసెస్. 2009.

23. దేవేంద్రాచారి, సుంకోజి. **అన్నం గుడ్డ కథలు**. తిరుపతి : యుక్త ప్రచురణలు. 2007

24. నవీన్, వాసిరెడ్డి. పాపినేని శివశంకర్ (సం) **పాతికేళ్ళ కథ,** బెంగళూరు: మనసు ఫౌండేషన్. 2017.

25. నాగరాజు, సాకం. **తెలుగు కథకి జేజే!** తిరుపతి: అభినవ ప్రచురణలు. 2007.

26. నిత్యానందరావు, వెల్దండి. **విశ్వవిద్యాలయాల్లో తెలుగు పరిశోధన.** హైదరాబాదు: వి. గీతారాణి పబ్లికేషన్స్.2014.

27. పద్మారావు, కత్తి . **కులం పునాదులు**. పొన్నూరు : లోకాయత ప్రచురణలు. 2000.

28. బాలాజీ, జిల్లెల. **వొంతు.** తిరుపతి: పార్వతి విశ్వం ప్రచురణ:2016

29. బాలాజీ, జిల్లెల. **సిక్కెంటిక.** తిరుపతి: పార్వతి విశ్వం ప్రచురణ:2013

30. భూమన్. **రాయలసీమ ముఖచిత్రం.** నంద్యాల: సీమ సాహితీ ప్రచురణలు.1997

31. బ్రహ్మయ్య, అన్నవరపు. **తొలివైద్యులు**. విజయవాడ: తెలుగుతోరణం ప్రచురణ. 2013.

32. రాజారామ్, మధురాంతకం. నారాయణ, సింగమేనని. **తెలుగు కథకులు కథన రీతులు**. హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. 2000.

33. రాజారామ్, మధురాంతకం. **మధురాంతకం రాజారాం కథలు**: హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. 1996

34. రాధాకృష్ణ, బూదరాజు. **అనంతపురంజిల్లా తెలుగు మాండలికం.** హైదరాబాదు: తెలుగు అకాడమి.1984

35. రాధాకృష్ణ, బూదరాజు. **కడపజిల్లా తెలుగు మాండలికం.** హైదరాబాదు: తెలుగు అకాడమి.1972

36. రాధాకృష్ణ, బూదరాజు. **కర్నూలు జిల్లా తెలుగు మాండలికం.** హైదరాబాదు: తెలుగు అకాడమి.1984

37. రాధాకృష్ణ, బూదరాజు. **చిత్తూరు జిల్లా తెలుగు మాండలికం.** హైదరాబాదు: తెలుగు అకాడమి.1983

38. రాంబాబు, వేదగిరి. **తెలుగు కథానిక. ప్రపంచతెలుగు మహా సభలు:** తిరుపతి 2012.

39. రామకృష్ణ, తుమ్మల **పల్లె మంగలి కతలు**. హైదరాబాద్: తుంగభద్ర ప్రచురణలు. 1996

40. రామకృష్ణ, తుమ్మల. **బహుముఖం** (ఆధునిక సాహిత్య వ్యాసాలు). హైదరాబాద్: చంద్రకళ పబ్లికేషన్స్. 2009.

41. రామకృష్ణ, తుమ్మల. **మట్టిపొయ్యి**, కర్నూలు: చంద్రకళ పబ్లికేషన్స్. 1992.

42. రామకృష్ణ, తుమ్మల. **పరిచయం** (ఆధునిక సాహిత్య వ్యాసాలు). హైదరాబాద్: చంద్రకళ పబ్లికేషన్స్. 2014.

43. రామకృష్ణ, తుమ్మల. (సం.)**అడపం**. హైదరాబాద్: చంద్రకళ పబ్లికేషన్స్. 2016.

44. రామప్రసాద రెడ్డి, తప్పెట. **సీమకథ శిలాజాలు.** అనంతపురం: దిక్సూచి పబ్లికేషన్స్.2015

45. రాములు, బి.యస్. **బహుజన తత్త్వం**. హైదరాబాదు: సాహిత్య అకాడమి, 2004

46. రాములు, బి.ఎస్. **బి.సి. కథలు(ఒక విశ్లేషణ 2000-2010).** హైదరాబాదు: విశాల సాహిత్య అకాడమీ.2011

47. రాయుడు, యం.వి. (సం) **జాషువ (సర్వలభ్య రచనల సకలనం),** బెంగళూరు: మనసు ఫౌండేషన్. 2013.

48. రాసాని వి ఆర్. **మెరవణి**. హైదరాబాదు: విశాలాంధ్ర బుక్ హౌస్. 2005.

49. రాసాని వి ఆర్. **పయనం**. హైదరాబాదు: విశాలాంధ్ర బుక్ హౌస్. 2007.

50. రాసాని వి ఆర్.. **విషప్పురుగు**. హైదరాబాదు: విశాలాంధ్ర బుక్ హౌస్. 2017.

51. రాసాని వి ఆర్.. **లోచూపు**. హైదరాబాదు: విశాలాంధ్ర బుక్ హౌస్. 2014

52. రాసాని వి ఆర్. **తెలుగు కథ – దళిత, మైనార్టీ, గిరిజన, బహుజన జీవిత చిత్రణ**. విజయవాడ : బాల వినాయక గ్రాఫిక్స్. 2012.

53. లక్ష్మీ కాంతం, పింగళి. **సాహిత్య శిల్ప సమీక్ష**. హైదరాబాద్. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. 2012.

54. విజయలక్ష్మి , మూలె. **తెలుగు మాండలిక పదకోశం చిత్తూరు జిల్లా.** తిరుపతి: యమ్మి యమ్మార్ ప్రచురణ. 2019.

55. వివిన మూర్తి. **దిద్దుబాటలు**. యు.ఎస్.ఎ. తానా ప్రచురణలు. 2015

56. వెంకటక్రిష్ణ, జి. **గరుడస్తంభం కథలు**. విజయవాడ: నాగేంద్ర ప్రెస్. 2005.

57. వెంకటక్రిష్ణ, జి. **చిలకలు వాలిన చెట్టు**. కర్నూలు: స్ఫూర్తి ప్రచురణలు. 2010.

58. వెంకట సుబ్బయ్య, వల్లంపాటి. **అనుశీలన** (వ్యాసాలు). హైదరాబాద్: హైదరాబాద్ బుక్ ట్రస్ట్. 1985.

59. వెంకట సుబ్బయ్య, వల్లంపాటి. **కథా శిల్పం**. హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. 1995.

60. వెంకట సుబ్బయ్య, వల్లంపాటి. **రాయలసీమలో ఆధునిక సాహిత్యం – సామాజిక సాంస్కృతిక విశ్లేషణ**. హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. 1995.

61. వెంకటయ్య, తవ్వా. **రాయలసీమ తొలితరం కథలు**. కడప: అక్షరదీపిక పబ్లికేషన్స్. 2015.

62. వెంకటయ్య, తవ్వా. **సీమకథా తొలకరి**. కడప: అక్షరదీపిక పబ్లికేషన్స్. 2014.

63. వెంకటేశ్వరరావు, దార్ల. **బహుజన సాహిత్య దృక్పథం.** హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయం ఆర్థిక సహకారం. 2012

64. వెంకటేశ్వర్లు, లంకా. **ఆధునిక సాహిత్యంలో వృత్తి చైతన్యం.** హైదరాబాద్: మార్వేత్లాస్ ప్రింటర్స్. 2014.

65. శశిశ్రీ. **రాయలసీమ సాహిత్యం**. హైదరాబాద్: తెలుగు అకాడమి.2014.

66. శర్మ. ఆర్. ఎస్.. **శూద్రవర్ణం ఎలా పుట్టింది**. హైదరాబాద్: హైదరాబాద్ బుక్ ట్రస్ట్. 1972

67. శ్రీ శ్రీ. **మహాప్రస్థానం.** హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.2012

68. సంగిశెట్టి శ్రీనివాస్, వెల్దండి శ్రీధర్, మేడికుర్తి ఓబులేసు (సం) **పదుగు పేకలు**. హైదరాబాదు: ఫోరం ఫర్ కన్సర్నేడ్ బిసీస్. 2016

69. సింగమనేని, నారాయణ **సీమ కథలు.** హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. 1992.

70. సిధారెడ్డి, నందిని. **కులవృత్తులు తెలంగాణ సాహిత్యం**. హైదరాబాదు: తెలంగాణా రచయితల వేదిక. 2008

71. సుందర్రాజు, నాగప్పగారి. **మాదిగోడు**. హైదరాబాద్: కురిని వాలీ క్రానికల్స్. 2010.

72. సుభాషిణి, కె. **మర్మమెల్ల గ్రహించితి తల్లీ**. విజయవాడ: శ్రీశ్రీ ప్రింటర్స్. 2008.

73. సుబ్బాచారి పులికొండ. **తెలుగులో కుల పురాణాలు ఆశ్రిత వ్యవస్థ**. హైదరాబాదు: ప్రజా శక్తి ప్రచురణలు. 1990

74. సుబ్బారావు, వై.వి. **ఆంధ్రప్రదేశ్ దర్శిని.** హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. 1996.

75. స్వామి ననుమాస. **గౌడ పురాణం – పటం కథ** హైదరాబాదు: ఉదయశ్రీ ప్రచురణలు. 2004

76. హరికిషన్, ఎం. **కందనవోలు కథలు**. హైదరాబాద్: గాయత్రి గ్రాఫిక్ ప్రింటర్స్. 2015.

77. హరికిషన్, ఎం. **కర్నూలు కథ** (కథా సంకలనం). విజయవాడ: నాగేంద్ర ప్రింటర్స్. 2005.

78. హరికిషన్, ఎం. **కర్నూలు జిల్లా చరిత్ర**. హైదరాబాద్: గాయత్రి గ్రాఫిక్ పాయింట్. 2015.

79. హరినాథ రెడ్డి, అప్పిరెడ్డి. **మొదటి తరం రాయలసీమ కథలు** (1882–1944). హైదరాబాద్: అబ్జ క్రియేషన్స్. 2015.

**నిఘంటువులు**:

1. బ్రౌణ్య **ఇంగ్లీషు – తెలుగు నిఘంటువు**. విజయవాడ. విక్టరీ పబ్లికేషన్స్. 2005.

2. సీతారామాచార్యులు బహుజనపల్లి, **శబ్దరత్నాకరం**. విజయవాడ. విక్టరీ పబ్లికేషన్స్. 2005.

**ఆంగ్లగ్రంథాలు**

1. Hutton. J.h. **Cast in india**. Bombay: prakashan. 1997.
2. Edgar Thurston **Castes and tribes of south india**. Cosmo publication: delhi. 1987**.**
3. Kondal rao. K **empowerment of the other backward classes and state policy** critical quest: delhi. 2014

**వృత్తి పదకోశాలు**

1. కృష్ణమూర్తి, భద్రిరాజు. **వ్యవసాయం**. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి. 1974

2. కృష్ణమూర్తి, భద్రిరాజు. **చేనేత**. హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి. . 1997

3. దక్షిణామూర్తి, పోరంకి **మేదరి.** హైదరాబాదు: తెలుగు విశ్వ విద్యాలయం. 1992.

4. దోణప్ప, తూమాటి **మత్స్య**. హైదరాబాదు: తెలుగు విశ్వ విద్యాలయం. 1998.

5. నాగయ్య, జి. **లోహకార వృత్తి**. హైదరాబాదు: హైదరాబాదు తెలుగు విశ్వ విద్యాలయం. 1991

6. రెడ్డి, జి.ఎన్. **వడ్రంగి**. హైదరాబాదు: తెలుగు విశ్వ విద్యాలయం. 1997.

7 . రెడ్డి, జి.ఎన్. **కుమ్మరి**. హైదరాబాదు: తెలుగు విశ్వ విద్యాలయం. 1997.

**పత్రికలు**

1. ఆంధ్రభూమి
2. ఆంధ్రజ్యోతి
3. తెలుగు వెలుగు
4. ఇండియా టుడే

**అంతర్జాలం**

www.ఆంధ్రభారతి. Com

www.teluguthesis.com

www.kathanilayam.com

# అనుబంధం

ప్రసిద్ధ కథకులు, బహుముఖ గ్రంథ రచయిత, వృత్తికథకులకు ఆదర్శవంతుడైన డా.విఆర్. రాసానిగారితో చేసిన ముఖాముఖిని కింద పొందుపరిచాను.

**1. తెలుగు కథా సాహిత్యంలో వృత్తి కథలు ఎప్పుడు మొదలయ్యాయి?**

జ. తెలుగు కథా సాహిత్యంలో వృత్తి కథలు చింతా దీక్షితులు రాసిన దాసరి పాట తోనే ప్రారంభమైంది. బహుశా ఆ కథ 1927–30 మధ్య వచ్చి ఉండవచ్చు.

**2. రాయలసీమ మొట్టమొదటి వృత్తి కథ ఏది?**

జ. రాయలసీమలో కె. సభా “ముంతకల్లు” (1944) తో ఆరంభమైనాయి వృత్తి కథలు.

**3. వృత్తి కథ అంటే ఏంటి మీ మాటలో చెప్పండి?**

జ. కొన్ని వృత్తులు కొన్ని కులాలకే పరిమితమై ఉంటాయి. వాటి ఆధారంగానే వేల సంవత్సరాల నుంచీ ఆ కుటుంబాలు బతుకుతుంటాయి. అలాంటి కుటుంబాలు తమ కులవృత్తుల్లో ఎదురైన సమస్యల్ని, అణచివేతల్ని, అసహ్యతను, దోపిడీని చిత్రించడం, లేదా సాంకేతిక పరిజ్ఞానం పెరిగి కులవృత్తులు దెబ్బ తినడం ద్వారా అతలాకుతలమైన వృత్తి కుటుంబాల గురించి చిత్రించడం లేదా కుల వృత్తుల వారి బాధలు, వారి ఉత్పత్తులు నిరాధారణకు గురై ఆ వృత్తి వ్యక్తులు దారిద్ర్యంలో కూరుకుపోవడం వంటివి చిత్రంచడం అనేవే కులవృత్తి కథలు.

**4. రాయలసీమ నుంచి ఏ వృత్తి  కథలు ఎక్కువగా వచ్చాయి?**

జ. రాయలసీమ నుంచి ఎక్కువగా రైతు కథలు వచ్చాయి. ఆ తర్వాత మంగలి, కురబ, గొల్ల, కంసాలి, చాకలి, జంగం కులాలకు సంబంధించిన కథలు ఎక్కువగా వచ్చాయి. ఈడిగ, నేతగాళ్ళ కథలు కూడా అతి తక్కువగా నైనా వచ్చాయి. కారణం ఆయా కులాల నుంచీ ఎదిగిన రచయితలే ఎక్కువగా వుండడం ఒక కారణం కావచ్చు.

**5. రాయలసీమ వృత్తి కథలపై మీ అభిప్రాయం ఏమిటి?**

జ. రాయలసీమ నుంచి వచ్చిన వృత్తి కథలలో ఉన్నంత గాఢత, వెత మిగిలిన ప్రాంతపు కథల్లో సన్నగిల్లాయి. అందుకే రాయలసీమ నుంచి వచ్చిన వృత్తి కథలకు ఎక్కువ ప్రాధాన్యత, ప్రచారం లభించాయి.

**6. రాయలసీమ వృత్తి కథలకు, తెలంగాణా వృత్తి కథలకు, కోస్తాంధ్ర వృత్తి కథలకు ఏమైనా తేడాలు ఉన్నట్లు మీరు గమనించారా?**

జ. ఎందుకులేవు , తెలంగాణలో పరాయి పాలన, అణచివేత, నిరాదరణపై ఆవేశం, ఉద్యమాలు ఎక్కువ, రాయలసీమలో కరువు కక్షలు ఎక్కువ, కోస్తా సమృద్ధి ప్రాంతం. ఈ సామాజిక , ఆర్థిక కారణాల వల్ల సీరియస్ సాహిత్యం కోస్తా నుంచి అతి తక్కువగా వచ్చింది. కోస్తా నుంచి వృత్తి కథలు రాసిన వారు దాదాపు లేరు. ఒకటి అరా కథలు వచ్చినా వాటిలో వృత్తుల వెతలు గాఢత తక్కువ. తెలంగాణా ప్రాంతంలో కాలువ మల్లయ్య, బి.యస్. రాములు, పెద్దింటి అశోక్ కుమార్, శిరంశెట్టి కాంతారావు లాంటివారు వృత్తి కథలు రాశారు. ఆ తర్వాత రాయలసీమలో స్వామి, రాసాని, వెంకటకృష్ణ, జిల్లెల బాలాజీ, సుంకోజి దేవేంద్రాచారి, తుమ్మల రామకృష్ణ, బాలక్రిష్ణమూర్తి, రాప్తాడు లాంటి వారు కులవృత్తుల కథలు రాశారు. ఎక్కువ కుల వృత్తుల కథలు రాయలసీమ నుంచే రావడం విశేషం.

**7. రాయలసీమ వృత్తికథల్లోని భాషా వైవిధ్యాన్ని తెలుపగలరు?**

జ. భాష వ్యక్తికీ వ్యక్తికీ మధ్య, కులానికీ కులానికీ మధ్య, ప్రాంతానికీ ప్రాంతానికీ మధ్య వ్యవహారంలో వైవిధ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి కులవృత్తుల కథల్లో ప్రయోగించేది ఆ సామాజిక వర్గ మాండలికం. కాబట్టి వృత్తి కథల్లో భాషావైవిధ్యం తప్పకుండా ఉంటుంది. అలాగే ప్రాంతీయ మాండలికం కూడా కనిపిస్తుంది. ఇదీ వైవిధ్యమే.

**8. వృత్తి కథలు రాసిన కథకులు జీవిత అనుభవంలోంచి రాశారా? లేక ఊహా కల్పనలతో రాశారా?**

జ. ఊహా కల్పనలతో రాసేవి సీరియస్ కథల కిందకి రావు. అవి పాపులర్ సాహిత్యం కిందకి వస్తాయి. సమాజం గురించి సీరియస్ గా ఆలోచించే రచయితలే సీరియస్ కథలు రాయగలరు. ప్రతి సీరియస్ కథ వారి జీవితానుభావంలోంచి లేదా తనకు తెలిసిన వ్యక్తుల జీవితానుభావంలోంచి రాయబడుతుంది. కులవృత్తుల కథలు దీనికి మినహాయింపు ఏమీ కాదు.

**9. మారుతున్న కాలానుగుణంగా కులవృత్తులు అవసరమా? లేదా?**

జ. కులవృత్తులకు ఆదరణ లేనప్పుడు వాటినే పట్టుకొని వేలాడడం అజ్ఞానం. కులాలు సృష్టించే ఉత్పత్తులకు కళలకు ఆదరణ లేనప్పుడు, వాటి ద్వారానే బతుకు గడవనప్పుడు ఆ వృత్తులతో అవసరమే లేదు. వాటికి బదులు ప్రత్యామ్నాయ పనుల్ని వెదుక్కోవడం చాలా అవసరం. అట్లా లేనప్పుడు కులవృత్తుల వారి బతుకులు నరకమైపోతాయి. పైగా కొన్ని కులవృత్తుల్ని బట్టి కులాలను గుర్తుపెట్టుకొని మిగిలిన సామాజికులు వారిని అసహ్యించుకోవడం వారిని నిరాదరించడం కూడా జరుగుతుంది. ఉదా. నాకథలో హోమం చదవండి. అలాంటప్పుడు ఆ వృత్తుల్ని వదిలేయడమే మేలు. పైగా ప్రపంచీకరణ ప్రభావం వల్లా ప్రతీది ఆర్థిక సంబంధంగానే గాక, వ్యాపార సంబంధంగా మారిపోతుంది. మానవ సంబంధాలు వాణిజ్య సంబంధాలుగా మారిపోతున్నాయి. ప్రపంచమే ఒక పెద్ద మార్కెట్ లా తయారైంది. అందులో ప్రతి మనిషి ఒక మార్కెట్ వస్తువుగా మారిపోతున్నాడు. ఈ నేపథ్యంలో కొన్ని కులాల వృత్తులు కార్పోరేట్ మార్కెట్లో వస్తువుగా మారిపోయి కుల వృత్తులపై ఆధారపడి జీవించేవారికి బతుకుతెరువు కోల్పోయింది. ఇలాంటి పరిస్థితుల్లో కులవృత్తులు ఎందుకు? కడుపులు కాల్చుకోవడానికా?

### 10. వృత్తి కథలు సామాన్య ప్రజల్ని చైతన్యపరుస్తున్నాయి అని మీరు భావిస్తున్నారా?

జ. మనం ఎవరిని ఉద్ధరించాలని కథలు రాస్తున్నామో వారికి మనం రాసే కథలు అందడం లేదు. అందినా  వారు చదివుంటారు అనుకోవడం అత్యాశే.  ఆ కథలు వారికే చేరనప్పుడు మరి వారు ఎలా చైతన్యం చెందుతారు? ఆ యా వర్గాల నుంచి వచ్చిన సాహిత్యాభిలాషులు, రచయితలు మాత్రం తప్పక చదువుతున్నారు. వారు కాస్తో కూస్తో చైతన్యం పొందుతున్నారు. వారి శాతం ఎంత? ప్రపంచీకరణ ఫలితంగాను, పెరిగిన సాంకేతిక జ్ఞానం వల్లనూ ఇబ్బడిముబ్బడిగా అందుబాటులోకి వస్తున్న సెల్ సంస్కృతి అందులో యుట్యూబ్లు, వంటి వాటి వల్లనూ, టి.వి. చానళ్ళ వల్లనూ, వాట్సాప్, ట్విట్టర్, ఫేస్బుక్ వంటి సామాజిక మాధ్యమాల వల్ల పుస్తకాలు, పేపర్లు చదవడమే మనుషులు మానేసి చాలా కాలమైపోయింది. పేపర్లు, పుస్తకమే చదవనివారు కథల జోలికి ఎందుకు వస్తారు. రావడంలేదు. లైబ్రరీకి పోయే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇంకా పాఠకులు తయారయ్యేది ఎప్పుడూ, అయినా కథలు చదివేదేప్పుడు, చదివినా చైతన్యాన్ని పొందగలిగేదేప్పుడు అంతా భ్రమ! విద్యావంతులయిన వారి పరిస్థితే ఇలా వుంటే ఇక సామాన్యుల గురించి చెప్పాల్సిన పనే లేదు.

### 11. వృత్తికథలు రాయడం వల్ల సమాజంలో అసమానతలు తొలగిపోతాయా?

జ. అసమానతలు తొలిగిపోవడానికి సాహిత్యమెంత మాత్రమూ చేయలేనిది. అది ఒకరిద్దరిని చైతన్య పరిచినా ఆ చైతన్యం వ్యక్తిగతంగానే మిగిలిపోతుంది. అసమానతలు తొలిగిపోవడానికి అన్ని సామాజిక వర్గాలు ఆర్థికంగా బలోపేతమైతే అప్పుడు అసమానతలు తగ్గే అవకాశం ఉంటుంది. అలా జరగాలంటే ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి. నిరుద్యోగ సమస్య పేదరికం లేకుండా చేయాలి.

### 12. కులవృత్తులు వారసత్వ సంపదగా ఉండాలా? వద్దా? ఎందుకు?

జ. దేన్నైనా వారసత్వంగా కోరుకోవచ్చుగానీ ఈనాటి పరిస్థితుల్లో ఆ వారసత్వాలు లేకుంటేనే మేలు.

**13. ప్రపంచీకరణ వల్ల వృత్తులు నాశనం అయ్యాయని మీరు భావిస్తున్నారా?**

జ. తప్పకుండా

**14. 'కొన్ని వృత్తులు కొన్ని కులాలు వారే చేయాలి' అనే వాక్యంపై మీ అభిప్రాయం ఏంటి?**

జ. అసలు ఆయా కులాల వారు ఆయా వృత్తుల్నే చేస్తున్నారా? చెప్పులు కుట్టేవాడు చెప్పులు అమ్మాలి. కానీ చెప్పుల షాపులన్నీ 90% అగ్రకులస్తులవే. బ్రాహ్మణుల సైతం చెప్పులు షాపులు పెట్టుకొని వ్యాపారం చేస్తున్నారు. అలాగే నేతగాల్లో చేతల్లోంచి మగ్గాలు వ్యవసాయ పరికరాలు, పాత్రల తయారీలు కంసాలి, కుమ్మరి కులాల నుంచి ఎప్పుడో దూరమైపోయాయి. అలాగే లాండ్రీ షాపులు చాకలలు నడపడం లేదు. అగ్రకులస్తులే వారి నుంచి లాగేసుకున్నారు. ఇన్ని జరుగుతున్నా వారి కులవృత్తుల్ని వారే చేసుకోవాలనడం చాలా దుర్మార్గమే.

**15. సమాజాబివృద్ధికి వృత్తికథలు తోడ్పడ్డయ్యా?**

జ. సాహిత్యమే చదివేవారు లేనప్పుడు సమాజాభివృద్ధి ఏమిటి? అయినా మల్లీ చెబుతున్నా కేవలం సాహిత్యం వల్లనే ఏ సమాజమూ అభివృద్ధి చెందదు. ఒకవేళ కాస్త చైతన్యాన్ని రగిల్చి ఏవో కొన్ని మూఢ ఆచారాలను, దురాచారాలను తగ్గించే ప్రయత్నం అయితే సాహిత్యం వల్ల జరిగింది. ప్రస్తుతం ఆ అవకాశం కూడా లేదు. కారణం బుక్ కల్చర్ ని లుక్ కల్చర్ ఎప్పుడో మింగేసింది.

**16. వర్తమాన, భవిష్యత్ వృత్తి కథలకు మీరిచ్చే సూచనలు సలహాలు?**

జ. ఇన్ని ఇబ్బందులున్నా వృత్తికథలు ఇంకా రాస్తున్న రచయితల్ని అభినందించకుండా ఉండలేకపోతున్నా, నిజానికి ప్రపంచీకరణ ప్రభావం ప్రారంభమైన 1990 నుంచి వృత్తి కథలపైన రచయితలకు దృష్టి పడింది. కారణం ఈ గ్లోబలైజేషన్ కులవృత్తుల గూబలు పగలకొట్టింది. తొక్కేసింది. ఆ కారణం కుల వృత్తులు చేసుకుంటున్న బతుకులు అతలా కుతలము అయ్యాయి. ఈ దుస్థితిని చూసి రచయితలు కుల వృత్తుల కథలు రాయడానికి పూనుకున్నారని అనిపిస్తోంది. పైగా బ్రాహ్మణులకు పౌరోహిత్యం తప్పితే మరో కులవృత్తి లేదు. కుల వృత్తులు అన్నీ దళిత

బహుజనులవే. ఒకటి అరా గిరిజన మైనారిటిలవి ఉన్నాయి. కాబట్టి ఈ వర్గాల నుంచీ వచ్చిన రచయితలు ఆయా కుల వృత్తుల కథలు రాస్తున్నారు. వారలా చైతన్యం పొందడం చాలా అవసరం. ఈ కథల వల్లా ప్రభుత్వాల, స్వచ్ఛంద సంస్థల దృష్టి వారిపైన పడి వారికి మేలు జరిగే అవకాశం ఉంది.

ఈ కథల వల్ల ఇదొక ప్రయోజనం, అలాగే ఆయా కుల వృత్తులు రాబోయే కాలం అసలు కనిపించకుండా పోతాయి. ఈ క్రమంలో ఆయా కులవృత్తుల తీరు, ఆయా కులాల వృత్తుల పరిభాషలు, మాండలిక విశేషాలు పూర్తిగా పోయేకాలం ఎంతోదూరంలో లేదు. వృత్తులు కూడా మన సంస్కృతిలో భాగమే. వాటిని ఈ కథకులు రికార్డు చేస్తున్నారు. ఆ కారణంగా వీటి గురించి భావితరాలకు తెలుస్తాయి. వీటిని ఎవరో ఒకరు రికార్డు చేయాలి. ఆయా కులాల నుంచీ వచ్చిన రచయితలు ఈ విషయాలు గుర్తుంచుకొని వీలైనన్నీ ఎక్కువ వృత్తికథలు రాయగలరని ఆశిస్తున్నాను.

RNI No. APTEL/2003/12253

# భావవీణ

తెలుగు సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Telugu Literary, Culture & Language Study

Vol : 16 Issue No. 11(2) Monthly November 2019 ISSN No. : 2456-4702 Rs. : 15/-

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Approved Journal
No. 42500



జానపద కళాబ్రహ్మ

## కర్నాటి లక్ష్మీనరసయ్య

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు



# BHAVA VEENA (భావ వీణ)

**Journal of Telugu Literary, Culture & Language Study**

(తెలుగు సాహిత్య, సాంస్కృతిక, భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

**Vol. 16 - Issue. 11(2) - November 2019 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**

## EDITORIAL BOARD

*Chief Editor*
**PITTA SANTHI**
***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,***
**C/o. Dr. Busi Venkataswamy**
Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

## ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
   Dept. of Telugu,
   Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
   Dept. of Telugu,
   Sri Padmavathi Mahila University,
   Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
   Dept. of Telugu, Faculty of Arts,
   Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
   HOD & Research Guide, Dept. of Telugu
   PAS College, Pedanandipadu.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
   Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Ponnama Reddy Kumari Neeraja** M.A., Ph.D.
   HOD, Dept. of Telugu,
   Govt. Degree College, Puttur, Chittor Dist.

## ASSOCIATE EDITORS

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor,
   Dept. of Telugu & Comparative Literature,
   Sri Krishna Deva Raya University,
   Ananthapuram, Andhra Pradesh.
2. **Dr.V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
   Associate Professor, Dept. of Telugu,
   Madras University,
   CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor, Dept.of Hindi,
   Moulana Azad National Urdu University,
   HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
   Board of Studies Chairman,
   Telangana University, Dichpally,
   Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
   Dept. of Telugu & O.L.,
   Acharya Nagarjuna University,
   Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
   Associate Professor, Dept. of Telugu,
   Kakatiya University, Warangal District.
   Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Asst. Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr.D.ESWARA RAO,** M.A.,
Associate Professor, Dept.of English,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr.P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

14. **Dr.K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu, C.R. Reddy College,
West Godavari District. A.P.

15. **Dr. G. Swarnalatha,** M.A., PhD.
Asst. Proffesor, Dept. of Telugu,
Govt. Women's College (A), Guntur.

16. **Dr. V. Naga Rajyalakshmi,** M.A., PhD.
Rt Principal,Govt .Degree College,
Chebrole , Guntur, A.P.

17. **Dr. Guntupalli Gowri,** M.A., PhD.
Dept. of Telugu,
Govt. College for Women, Guntur - 522 002.

18. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
S.S.N. College, Narasaraopet - 522 601.

19. **Dr. K. Pushpamma,** M.A., PhD.
HOD, Dept. of Telugu,
SVRM College,
Nagaram - 522 035.

20. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Andhra University, Visakhapathan.

21. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

22. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, CIIL, Mysore.

23. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

24. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

25. **Dr. M. Prasad,** M.A., M.A.(San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

26. **Dr. V. Triveni**
Head & Assistant Professor,
Dept. of Telugu Studies,
Telangana University, Dichpally, Nizamabad.

27. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

**LEGALADVISER**

**Dr. A. GURAVAIAH**, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# కర్నాటి లక్ష్మీనరసయ్య

బహుముఖ ప్రజ్ఞాశాలి, స్వాతంత్ర్య సమరయోధుడు, రంగస్థల నటుడు, సినిమా నటుడు, జానపద కళాబ్రహ్మగా సుప్రసిద్ధులైన వారు శ్రీ కర్నాటి లక్ష్మీనరసయ్య. చదివింది మెట్రిక్యులేషనే అయినా అసాధారణ ప్రజ్ఞాపాటవాలతో, బహుముఖీన ప్రతిభతో కళారంగానికి ఎనలేని సేవ చేశారు. తెలుగు, హిందీ, ఉర్దూ భాషలలో పాండిత్యం గల కర్నాటి లక్ష్మీనరసయ్య నిండు పంచెకట్టుతో, స్ఫూర్తిరూపంతో చెరగని చిరునవ్వుతో ఆత్మీయతా భావనా మనస్సుతో, పదహారణాల తెలుగుదనపు దేదీప్యమానంతో కనిపిస్తూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సంచరించే మహోన్నత చైతన్యమూర్తి, ఆదర్శవాది అంతకంటే మానవతావాది అనటంలో అతిశయోక్తి లేదు.

జానపద కళాబ్రహ్మగా ప్రసిద్ధి చెందిన కర్నాటి లక్ష్మీనరసయ్య మంచి ప్రయోక్త, గొప్పవక్త, గంభీర వాచస్పతి, గంధర్వులను తలపించే గాయకుడు, అన్నిటికి మించి జనజీవనంలో మమేకమైపోగల మంచి మనీషి. నటరాజ దత్త పుత్రుడుగా పిలువబడే కర్నాటి గారు ఎన్నో జానపద కళలను ప్రదర్శించి ఎంతోమంది శ్రోతలను, ప్రేక్షకులను దశాబ్దాలపాటు మంత్రముగ్ధలను చేశారు. బుర్రకథ, జముకుల కథ, గొల్ల సుద్దలు, జంగం కథ, బొమ్మలాట, వీధి బాగోతం, పిట్టలదొర, కోలాటం, ఒగ్గుకథ, తప్పెట గుళ్ళు వంటి అనేక ప్రాచీన జానపద కళలను ప్రదర్శించి ఆ కళారూపాలకు ప్రాణం పోశారు. పౌరాణిక, ఆధునిక వీధి నాటకాలలో అద్వితీయంగా నటించి అజరామర కీర్తిని అందుకున్నారు.

కళ కళకోసం కాదు ప్రజల కోసమని నమ్మే కర్నాటి ప్రజా నాట్యమండలి ద్వారా సామాజిక రుగ్మతలపై గళమెత్తుతూ పౌరాణిక, ఆధునిక వీధి నాటకాలతోపాటు, జానపద కళలతో ప్రజలను చైతన్యం చేసిన మహనీయుడు. ప్రజలను చైతన్యపర్చటం, నటన, జానపద కళారూపాలను పరిపోషించటమే ధ్యేయంగా చివరకు వృద్ధాప్యంలో కూడ నిర్విరామంగా పరిశ్రమించిన ప్రజా కళాకారుడు. కళ ప్రజల కోసమని మనసా వాచా కర్మణా విశ్వసించిన సాంస్కృతిక మేధావి.

నిజాం రజాకార్ల పోరాటంలో ఉద్యమకారులతో కలసి కదం తొక్కారు. ప్రభుత్వం అనేక నాటకాలపై నిషేధం విధించినప్పుడు ఆ నాటకాలను ధైర్యంగా ప్రజల ముందు ప్రదర్శించి జైలు పాలయ్యి జైలు జీవితాన్ని అనుభవించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొని అనేకసార్లు జైలుకు వెళ్ళారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించే కర్నాటి జీవితం ఎందరికో ఆదర్శప్రాయం. సమాజంలోని చెడును తొలగించి శాంతిని నెలకొల్పాలని సమత మమతలను పాదుకొల్పాలని కలలుకన్నారు. తన జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనప్పటికీ, ఉద్యమాల ద్వారా జైలు జీవితాన్ని గడిపినప్పటికీ దేనికి వెఱవక ప్రజానటుడిగానే అంతిమయాత్ర సాగించిన అమరజీవి. వారు ఎప్పటికీ సదా స్మరణీయులే.

**- సంపాదకవర్గం**

**BHAVAVEENA**
**Vol. 16, Issue. 11(2), November - 2019**
**ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253**
భావవీణ
UGC Approved Journal No. 42500

# Contents (విషయ సూచిక)


| | | |
|---|---|---|
| 1. కాళోజీ - వచన కవిత్వం | - డా॥. జి. కిషన్ ప్రసాద్ | 6 |
| 2. జానపద కళాబ్రహ్మ కర్నాటి లక్ష్మీనరసయ్య | - డా॥ ఋసి. వెంకటస్వామి | 11 |
| 3. “తెలంగాణ ఆధునిక పద్యకవులు - కావ్యాలు” | - బానోత్ వెంకటేశ్వర్లు | 14 |
| 4. కపిలవాయి లింగమూర్తి - అచల తత్త్వ పరిష్కరణలు | - డా॥. వి. త్రివేణి | 18 |
| 5. కాకిపడిగెల వారి కళా ప్రదర్శన | - ఉప్పు కనకయ్య | 25 |
| 6. సాహిత్య బ్రహ్మ అనుమాండ్ల భూమయ్య | - మద్దిరాల సత్యనారాయణరెడ్డి | 29 |
| 7. బి.సి. అస్తిత్వ వాదం - బహుజన దృక్పథం | - పి. బాలాంజనేయులు | 31 |
| 8. తెలుగు సాహిత్యంలో సాహితీ దిగ్గజం జంగయ్య | - పుప్పాల రవీందర్ | 35 |
| 9. పులుగుర్త లక్ష్మీనరసమాంబ కథలు- వస్తువైధ్యం | - ఆర్. బాలసుబ్రమణ్యం | 38 |
| 10. బంజారాల జీవన విధానం - తులనాత్మక పరిశీలన | - దువ్వల రాజేశ్వర్ | 45 |
| 11. బి. ఎస్. రాములు కథలలోని విభిన్న కోణాలు | - రంగు శ్రీకాంత్ గౌడ్ | 50 |
| 12. “ఎచ్చరిక” కథానిక - దళిత వాదం, సామాజిక చైతన్యం | - వి. వెంకటేశన్ | 54 |
| 13. యిక్కుర్తి గారి నాటిక “నరజాతి చరిత్ర సమస్తం” సామాజిక అంశాలు | - గౌరారపు శ్రీనివాస్ | 59 |
| 14. తెలంగాణా కథ - మానవ సంబంధాలు | - జి. అశోక్ | 63 |
| 15. దళిత కవిత్వంలో బాలల సమస్యల చిత్రణ | - ఐ. సజని | 66 |
| 16. రాయలసీమ వృత్తి కథా సాహిత్యం - పరిశీలన | - కందుకూరి శ్రీధర్ | 71 |
| 17. చింతకింది శ్రీనివాసరావు కథలు - భాషావిశేషాలు | - యస్. మాధవీలత | 77 |
| 18. జానపద కథలు - పుట్టు పూర్వోత్తరాలు | - ఉమ్మడి రవింద్రా రెడ్డి | 80 |
| 19. చైతన్య స్రవంతి - తెలుగు నవలలు | - డా॥. ఎ. బాలకృష్ణ | 83 |
| 20. అపరాజితుడు - ఓ నిసర్గ మానవుడి అపురూప జితాన్వేషణ | - డా॥. స్వర్ణలత గొట్టిముక్కల | 90 |
| 21. ఆధునిక తెలంగాణ మొదటి గేయకావ్యం-నాగార్జున సాగరం | - డా॥. కసప నరేందర్ | 92 |
| 22. సంచార జాతులు - సాంస్కృతిక జీవనం | - డా॥. గుడికాడి ఆంజనేయులు గౌడ్ | 99 |
| 23. సామాజిక ప్రేమికుడు - గురజాడ | - డా॥ జి. వెంకట రమణ | 103 |
| **24.** Translating Anantajeevanam into Awakened Soil : | - *Mohan Banothu* | 106 |

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


# రాయలసీమ వృత్తి కథా సాహిత్యం - పరిశీలన

- కందుకూరి శ్రీధర్, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

రాయలసీమను మౌర్యులు, పల్లవులు, శాతవాహనులు, చాళుక్యులు, విజయనగర రాజులు పరిపాలించారు. క్రీ.శ 1336-1650 వరకు అధికారంలో ఉన్న విజయనగర సామ్రాజ్యంలో రాయలసీమ రత్నాలసీమగా, రాయలేలిన రత్నగర్భగా కీర్తించబడింది. చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం రాయలసీమలోని జిల్లాలు. రాయలసీమ జిల్లాలకు "దత్తమండలాలు", "సీడెడ్ జిల్లాలు" అని పేర్లు కూడా ఉన్నాయి. రాయలసీమ అనే మాటను మొట్టమొదట ప్రయోగించిన కావ్యం రాయ వాచకం (క్రీ.శ్. 1590-1602) ఇందులో "రాయల వార్ణిషమ" అనే ప్రయోగం ఉంది. 16,17శతాబ్దాలలో నడిమింటి వేంకటపతి రచించిన "అభిషిక్త రాఘవము" అనే ప్రబంధంలో మట్ల అనంతరాజు పౌరుష వర్ణనా సందర్భంలో ఈ "రాయలసీమ" అనే ప్రయోగం ఉంది.

"గాయకుల శ్వరాయ బలభానుల మట్ల అనంత
రాజ కాక్షేయక ధారద్రెవ్విరని చెప్పెదరింతయు
కాక వేలపున్ 'రాయలసీమ'లోన చతురంగ
బలంబుల తోడ వైరము లేపాయక యున్న
వారు సరిపాళెము వైచినమట్ల జస్రమున్"

రాయలసీమ ప్రాంతం క్రీ.శ. 1565 తల్లికోట యుద్ధం తర్వాత క్రీ.శ 1677-1678 వరకు శివాజీ పాలనలో ఉండేది. తర్వాత నిజాం పాలనలోను, ఆపైన మైసూర్ రాజ్యంలో హైదరాలీ పాలనలో ఉండేది. 1792 ఒప్పందంతో నిజాం ఆధీనంలోకి వచ్చింది. ఆ తర్వాత క్రీ.శ. 1792-99 సంవత్సరాల మధ్య టిప్పుసుల్తాన్‌కు తూర్పు ఇండియా కంపెనీ సైన్యానికి మధ్య జరిగిన యుద్ధంలో టిప్పుసుల్తాన్ ఓడిపోయాడు. ఆ తర్వాత టిప్పుసుల్తాన్ పాలన కింద ఉన్న నెల్లూరు, చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు మొదలైన ప్రాంతాలను నిజాం నవాబు పరిపాలించేవాడు. ఈ ప్రాంతాన్ని నిజాం సీడెడ్ జిల్లాలను తూర్పు ఇండియా వారికి (బ్రిటిష్ వారికి) అప్పజెప్పాడు. ఫలితంగా దత్తమండలాలు లేదా సీడెడ్ జిల్లాలుగా వ్యవహరింపబడుతున్న ఈ ప్రాంతాలు బ్రిటిష్ ఆధీనంలోకి వెళ్ళాయి.

18వ శాతబ్దంలో పాలెగాళ్ల ఆరాచక పాలనలో రాయల సీమ ప్రజలు చితికిపోయారు. భద్రత కరువై సాంఘిక జీవితం అల్లకల్లోలమైంది.తూర్పు ఇండియా పరి పాలనలో రాయలసీమ నిత్య కరువు కాటకాలకు నిల యంగా మారిపోయింది. రాయలసీమ ప్రాంతంలోని కరు వులు రైతాంగానికి జీవన్మరణ సమస్యగా తయారయ్యాయి. జాతీయోద్యమం దేశమంతటా వ్యాపించింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా జాతీయోద్యమం రగులుకుంటున్న రోజులవి. తెలుగువారు ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించడం కూడా ప్రారంభించారు. తెలుగు ప్రజలకు "దత్త" అనే మాటపై ఏవగింపు కలిగింది. దత్త అనే పేరు బానిసత్వానికి మారుగా ఉపయోగిస్తున్నట్లు అనిపిస్తుండేది. ఈ సమయంలోనే చిలుకూరి నారాయణరావు ఉద్యోగం కోసం రాజమహేంద్రవరం నుంచి అనంతపురం వచ్చారు. అప్పటికే 'దత్త' అనే మాటపై ఉన్న వెగటును విని అర్థం చేసుకున్నారు. సీమ ఘనతను మంజరీ ద్విపదలో పొగిడారు.

"దత్తనందురు నన్ను దత్తనెట్లగుదు
రిత్త సమాటల చేత చిత్తము కలిగే
....... ....... .......... ....... .....
యమర జేసెనటన్న మట్లన్నదిది
ఆధుని చరిత్రలో 'రాయలసీమ'

దత్తమండల ప్రజలు తమ హక్కులు, అవసరాల కోసం, సంఘటితమై రాయలసీమ అభివృద్ధిని గురించి ఆలోచిస్తున్న రోజులవి. అలాంటి సమయంలో క్రీ.శ.1928 నవంబర్ 18న కడప కోటిరెడ్డి అధ్యక్షతన ప్రథమ సమా

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

వేశం జరిగింది. ఈ సమావేశంలో దత్త మండలానికి ఏ పేరు పెడితే బాగుంటుందనే చర్చ జరిగింది. దత్త మండలాలు అన్న పేరు రాయలసీమ వాసులకు ఏవగింపుగానే ఉంటూ వచ్చింది. కానీ దానికి ప్రత్యామ్నాయాన్ని ఎవరూ ప్రతిపాదించలేదు. మొట్ట మొదటిసారిగా ఆ పని చేసినవారు చిలుకూరి నారాయణరావుగారు. 1928 నవంబర్ 17,18 తేదీలలో నంద్యాల ఆంధ్ర మహాసభ జరిగింది. రెండవ రోజు కడప కోటిరెడ్డి అధ్యక్షతన మొదటి దత్తమండల ప్రతినిధుల సమావేశం జరిగింది. అందులో దత్తమండలాలు అన్న పేరుకు ప్రత్యామ్నాయం ఏమిటనే చర్చ వచ్చింది. చిలుకూరి నారాయణరావుగారు "రాయలసీమ" అన్న పేరును సూచించారు. అది వెంటనే ఆమోదాన్ని పొందింది. "వదురుబోతు" పత్రిక సంపాదకుడు పప్పూరి రామాచార్యులుగారు తీర్మానాన్ని ప్రతిపాదించారు. సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

గుత్తికేశవ పిళ్ళై, కడప కోటిరెడ్డి, పప్పూరి రామాచార్యులు, కల్లూరి సుబ్బారావు, గాడచర్ల హరిసర్వోతమ రావు, టి.ఎన్. రామకృష్ణారెడ్డి మొదలైన మొదటి తరం రాయలసీమ నాయకులూ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, గడియారం వేంకటశేషశాస్త్రి, పుట్టపర్తి నారాయణాచార్యులు, విద్వాన్‌విశ్వం, తిరుమల రామచంద్ర వంటి కవులూ, విద్వాంసులు "రాయలసీమ" అన్న పేరుకు విస్తృతమైన ప్రచారాన్ని తెచ్చి పెట్టారు. గతంలో హిరణ్యక రాష్ట్రం, ములికినాడు, రేనాడు మొదలైన అనేక పేర్లు కలిగిన ఈ ప్రాంతం ఆధునిక చరిత్రలో "రాయలసీమ"గా స్థిర పడింది.

03.01.1946లో చిలుకూరివారు "మన రాయలసీమ భాషా సంపద" అనే అంశం మీద రేడియో ప్రసంగం చేస్తూ "రాయలసీమ" పేరు పెట్టినందుకు గర్విస్తున్నట్లు చెప్పుకుంటున్నారు.

**రాయలసీమ మంగలి వృత్తి కథలు - విశ్లేషణ :**

రాయలసీమలో మంగలి వృత్తిని ఇతివృత్తంగా ఎన్నుకొని 26 కథలు వచ్చాయి. అయితే ఈ వ్యాసంలో 4 కథలను (తలలేనోడు, అడపం, అతడు బయలుదేరాడు, అడివోడు.) విశ్లేషించాను. మొదటి కథ రాసిన వ్యక్తి కొలుకలూరి ఇనాక్. ఈయన రాసిన కథ తలలేనోడు. ఈ శీర్షికను ఎన్నుకోవడంలోనే కథకుని ప్రతిభ కనిపిస్తుంది. ఈ కథ మొదట భారతి పత్రికలో 1972లో అచ్చయింది. ఆ తర్వాత ఊరబావి అనే కథల సంపుటిలో ముద్రణ పొందింది. ఈయన ఈ కథలో ఏమి చెప్పాలనుకున్నాడు అని మనం ప్రశ్నించుకున్నట్లయితే సమాజంలో పెద్ద కులాల వారు చిన్న కులాల వారితో ఎలా వ్యవహరిస్తున్నారనే విషయం చాలా స్పష్టంగా తెలుస్తుంది. వీరన్న లాంటి వ్యక్తులు ప్రతి గ్రామంలో ఇప్పటికి ఉన్నారు.

సూర్యోదయ వర్ణనతో కథ ప్రారంభమవుతుంది. ఈ వర్ణన కూడా చాలా సహజంగా 'రాత్రంతా నిద్రపట్టక తల నొప్పితో, కళ్ళనొప్పితో చలికి వణుకుతూ నిద్రలేచిన ముసలవాళ్ళా కళ్ళు మూస్తూ, తెరుస్తూ కంది చేలోంచి కప్పుకున్న మంచు దుప్పటి దులుపుకుంటూ కోటి కిరణాలతో వస్తున్నాడు సూర్యుడు'. పల్లెలలో రోజు ఎదురయ్యే సన్నివేశంతో ప్రారంభం అవుతుంది. ఈ కథలో కథానాయకుడు కోటి. అందుకే కోటిని సూర్యుడితో పోల్చాడు. (కోటి, సూర్యునిలా దుప్పటి ఎగవేసుకుంటూ డొంకలోకి దిగాడు.) సూర్యుడు చీకటిని చెరిపేసి వెలుతురును తెస్తుంది. కోటి పాత్ర కూడా అన్యాయం అనే చీకటిని పారద్రోలి న్యాయం అనే వెలుతురును నింపడానికి ప్రయత్నిస్తాడు. ఈ కథలో కోటి కొడుకు నాగలింగం. ఈ నాగలింగం వీరన్న పన్నిన వలలో పడి చివరికి తన ఆస్తినే కోల్పోయిన దౌర్భాగ్యపు వ్యక్తి. వీరన్న కేసు గెలిచే వరకు తన గడ్డం గీయించుకోడు అంటే రాయలసీమలో పగ ఎలా ఉంటుందో కథకుడు తెలియచేశాడు. అలాగే వీరన్న మోసం చేసింది కోటికి తెలుసు, నాగలింగంకు తెలుసు అయితే మళ్ళీ నాగలింగం దగ్గరే వీరన్న క్షౌరం చేయించుకున్నాడు. అంటే మంగలి కులంలో పుట్టిన నాగలింగం ఆ కులానికే పేరు తెచ్చాడు. అది ఎలా అంటే నాగలింగం చేతిలో కత్తి ఉంది. అది శత్రువు

మెడ మీద కత్తి ఉంది. కానీ చిన్న గాటు కూడా పెట్టకుండా పనిచేశాడు. కానీ, వీరన్నని చంపలేదు.

కథకుడు పాఠకుడిని వస్తుగత ఉత్సుకతకు గురి చేసి ఆలోచింపజేయడం చేయడం కోసం ముగింపులో 'అయి పోయింది' అన్నాడే గాని వీరన్నని చంపలేదు. ఎందుకంటే మంగలి కులంలో ఇప్పటివరకు మంగలి కత్తితో గొంతు కోసిన దాఖలాలు లేవు. ఎందుకంటే మంగలి కులంలో వృత్తినే దైవంగా భావించి నీతి, నిజాయితీగా బతుకుతారు కాబట్టి. ఈ విధంగా నాగలింగం మంగలి కులానికి మంచి పేరు తెచ్చి పెట్టాడు. ఓ వ్యవస్థ చేతిలో మరోవ్యవస్థ తలను అప్పగిస్తే ఏం జరుగుతుంది. అనే ప్రశ్నను రేకెత్తించి కథను ఆపకుండా చదివే విధంగా 'తలలేనోడు' కథను ఇనాక్ తీర్చిదిద్దాడు.

### వాళ్లకి రెక్కలున్నాయి :

వాళ్ళ రెక్కల కష్టం ఈ దేశానికి తలకట్టు నిచ్చింది
నాగరికత నిచ్చింది
కులవృత్తి వాళ్ళ మెళ్ళో గుదిబండ
మనుషుల ఎదుగుదలకి
అడ్డంకి అయిదేదయినా
అంతరించి పోవాల్సిందే

ఈ మూడు కథల్లోని జీవితం ఆ కులపోళ్ళు ఆత్మ గౌరవం కోసం పడుతున్న సంఘర్షణే". అన్న వాక్యాలతో మొదలైన ఈ సంకలనం పై వాక్యాల్లో ఈ వృతుల వల్ల దేశ నాగరికత పెరిగింది. దేశానికి అభివృద్ధి నిచ్చింది. ఈ వృత్తులతో మానవుల యొక్క శుచి, శుభ్రతలు తీసు కొచ్చింది. ఈ వృత్తుల వల్ల ఎదుగుదలకి సాధ్యం.అది అడ్డంకిగా మారినప్పుడు కులవృత్తులు అంతరించిపోవాలి. అన్న అర్థం గ్రహించవచ్చు. వృత్తి ద్వారానే జీవనం సాగిం చాలి. లేకపోతే ప్రత్యామ్నాయం లేదు. ఆత్మహత్యే శరణ్యం అన్న వాదన తప్పు. ఇది కాకపోతే ఇంకో వృత్తి చేసుకొని బ్రతకవచ్చు అనే ఒక ఆశను కూడా ఈ సంకలన ముందుమాట ద్వారా గ్రహించవచ్చు.

### అడపం :

'పల్లె మంగలి కతలు' అన్న సంకలనంలో తుమ్మల రామకృష్ణ గారు రాసిన 'అడపం' కథలో మొగిలప్ప కుల వృత్తినే దైవంగా భావించేవాడు. చుట్టుముట్టు పల్లెల్లో ఆ వృత్తిలో అతనంత చెయ్యి తిరిగిన మరో వ్యక్తి లేడంటే అతిశయోక్తి కాదు. కత్తిని నూరడం కానీ కత్తిని తీడడం గాని చాలా నేర్పుగా చేసేవాడు. అతను ఉదయం లేచి సద్దితాగి అడపం సంకకు తగిలించుకొని పల్లెల్లోకి వెళ్లి బ్రాహ్మణలిండ్లలో పని చూసుకొని వాళ్ళిచ్చిన కాఫీ తాగి వీధిలోకిచ్చి అలుపు సొలుపు లేకుండా పొద్దుపోయేదాకా గడ్డాలు గీసి, జుట్లు కత్తిరించేవాడు. మొగిలప్ప మంచి తనం చూసి రామన్న బిడ్డ సరోజనిచ్చి ఇరవై గుంటలు మడి, ఎకరా చేను ఇచ్చి పెళ్లి చేశాడు. నరసయ్య యాభై ఎకరాల ఆసామి. పెద్ద కుటుంబం. ఆయనకు ఎదురు తిరిగే వారు లేరు. ఊరిలో వర్షం పడి ఊరంతా సందడి, సందడిగా ఉంటుంది. మొగిలప్ప చేను దున్నడానికి పొలానికి వెళితే నరసయ్య పిలిపిస్తాడు. వెళ్తే నరసయ్య నారాయణ్ణి పిలిపించి క్షౌరం చేయించుకున్న వాడికి సౌరం వాడికి ఏ ఆదరవా లేదంటే ఈడే గుడిసేసుకోమని చెప్పి నానని మొగిలప్పతో చెప్తాడు. ఇద్దరి మధ్య మాటలు పెరిగి "నాలుగు చినుకులు పడితే నీకు తెగె మడక నాకు తెగుతుంది అని మొగిలప్ప ఆడపం సంచిని సత్తువ కొద్దీ కాలువలోకి విసిరి అక్కడి నుండి వెళ్ళిపోతాడు". స్థూలంగా ఇదీ కథ.

చిత్తూరు జిల్లా మాండలికంలో రచించిన ఆడపం అనే కథలో వృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న మొగిలప్ప తన వృత్తిలో నైపుణ్యం చేత అందరి మన్ననలు పొందుతూ తన పని తాను చేసుకుంటాడు. జమీందారీ వ్యవస్థకు ప్రతీకగా నరసయ్యను చూపిస్తూ నరసయ్య దౌర్జన్యాన్ని కూడా రచయిత చెప్పాడు. మొగిలప్ప తన మామ ఇచ్చి నటువంటి ఇరవై గుంటల మడి, ఎకరా పొలం చినుకులు పడి పొలం దున్నడానికి వెళ్ళిన మొగిలప్పను నరసయ్య రమ్మంటాడు. ఇక్కడ నరసయ్య రమ్మనటానికి కారణం మొగిలప్ప సేద్యం చేసుకోవటం ఇష్టం లేదు. వాడు ఊరూరు తిరిగి గడ్డం గీకి, జుట్టు కత్తిరించుకుంటూ బత కాలి. మొగిలప్ప కాస్త బాగుపడితే చూడలేని నరసయ్యకు కడుపు మంట. సేద్యం చేసుకుంటాడని తెలిసిన వెంటనే

ఊళ్లోకి నారాయణ్ణిని పిలిపించి క్షవరం చేయించుకున్నానని చెప్పగానే 'అదేంది సామి యింటి పనోడుండగా' అన డిగితే 'వాడికి ఏ ఆదరవా లేదంటే ఊళ్లోనే గుడిసెసుకోని వుండమని చెప్పిన' అంటాడు. వ్యవహారం చాలా దూరమొచ్చింది ఏంది సామి తిక్కతిక్కగా మాట్లాడ్తాం డావు అని ఇలా మాటల దూరం పెరిగి నీయబ్బ సొత్తా అని నరసయ్య అంటే నాయబ్బ సొత్తే అంటాడు మొగి లప్ప ఇలా అడపం సంచిని కాలువలోకి విసిరికొట్టి వెళ్తాడు.

నరసయ్య ఎదుటివాళ్ళు బాగుపడితే చూడలేడు. పేదవాడు పేదోడుగానే ఉండాలి. ధనవంతుడు ధన వంతుడుగానే ఉండాలని సమాన స్థాయికి రాకూడదని, అధిక వర్గం వారు కింది కులాల వారిని ఎలా దోపిడి చేస్తున్నారో రచయిత ఈ పాత్ర ద్వారా చూపించాడు. పల్లెటూళ్ళో పొద్దున్నె సద్దితాగి వాళ్ళ పెద్దలు చేస్తున్నటు వంటి వృత్తి వారి ఆస్తిగా భావించి వృత్తి చేసుకునేవారు. ముందుగా బ్రాహ్మణుల ఇండ్లలో చేసిన తర్వాతనే ఊళ్లోకి వెళ్లాలనే ఆధిపత్య ధోరణి కూడా కనిపిస్తుంది. రెండు, మూడు తరాలుగా మొదట ఊళ్ళో మల్లప్పోల్ల పొలం దున్నిన తర్వాతనే ఊళ్ళోవాళ్ళు దున్నకుంటే వానలు బాగా వచ్చి పంటలు బాగా పండుతాయనే నమ్మకం. పల్లె టూళ్ళలో ఇలాంటి నమ్మకాలు ఉంటాయని చెప్పారు. పల్లెటూళ్ళలో వర్షం పడితే రైతులు కూలివాళ్ళు అందరూ హడావిడిగా తిరుగుతుంటే పొలాల్లో పిల్లలకు మడక దున్నడం, ఎద్దుల్ని తిప్పడం పెద్దవాళ్లు నేర్పిస్తుండే దృశ్యాలను కళ్లకు కట్టినట్లుగా చూపించాడు రచయిత.

మొగిలప్ప కొడుకు నరసింహులుకి సేద్యం నేర్పిం చడం ద్వారా ముందు ముందు వృత్తుల ద్వారా జీవనం గడుస్తుందో లేదో అన్న సందేహాన్ని రచయిత చెప్పకనే చెబుతున్నాడు. ఏ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నవారు ఆ వృత్తిలోనే జీవించాలి అని భావించే నరసయ్య పాత్ర ద్వారా తిరోగమనాన్ని చూపితే, ఆ వృత్తి కాకపోతే మరోకటి చేసుకొని బతుకుతాను అని మొగిలప్ప పాత్రద్వారా పురో గమనాన్ని చూపించారు.

అప్పటిదాకా తన సొంత ఆస్తి అనుకొన్న ఊళ్ళో నరసయ్య నారాయణ్ణిని పిలిపించి క్షౌరం చేయించు కోవటం ద్వారా నరసయ్యను ఎదిరించి నాలుగు చిను కులు పడితే నీకు తెగే మడక నాకూ తెగుతుంది అని సంకనున్న అడపం సంచి తీసి పక్కనున్న కాలువలోకి సత్తువ కొద్దీ విసిరేశాడు అన్నవి చివరి వాక్యాలు. ఈ వాక్యాల్లో కింది కులాల వారిని చూస్తున్నంత కాలం దోపిడి చేస్తూనే వుంటారు. ఎదిరిస్తే అభివృద్ధి సాధించవచ్చని మొగిలప్ప, నరసయ్య పాత్రల ద్వారా రచయిత ఎంతో అద్భుతంగా చెప్పారు. వృత్తిని వదులుకునే పరిస్థితి వచ్చినప్పుడు మొగిలప్ప ఎంత బాధపడ్డాడో చివరి వాక్యాల ద్వారా అర్థం చేసుకోవచ్చు.

**అతడు బయలుదేరాడు :**

పల్లె మంగలి కతలు సంకలనంలో రాప్తాడు గోపాల కృష్ణ రచించిన 'అతడు బయల్దేరాడు' అనే కథలో పండుగ రోజు అని కూడా విశ్రాంతి లేకుండా తన వృత్తి చేస్తూ జీవనం చేస్తుంటాడు. నాగన్న తండ్రి అక్కులప్ప మేన మామ బిడ్డనే ఇచ్చి పెళ్లి చేస్తాడు. పోతూ, పోతూ గోడకు తగిలించిన తోలు సంచి, గూడు కొట్టమూ, రెండెకరాల పొలం నేనిచ్చే ఆస్తి అంటూ జాగ్రత్తలు చెప్పి చనిపోతాడు. ఆ ఊళ్లో ఫ్యాక్షన్ గొడవల్లో కొండారెడ్డి కుడిభుజమైన నరసన్నను ఉగాది పండక్కి, యల్లారెడ్డి కుడిభుజమైన రంగన్నను పీర్ల పండగకి చంపేశారు. నాగన్న ఇద్దరి రెడ్ల దగ్గర పని చేస్తుండగా కొండారెడ్డిని క్షౌరం చేసేటప్పుడు గొంతు కోసి చంపెయ్ నీకు 10 ఎకరాలు, డబ్బు ఇస్తాను కేసు నీ మీదకు రాకుండా చూసుకుంటాను అని యల్లారెడ్డి చెబుతాడు. నాగన్న కొడుకు రమేష్‌ను డిగ్రీ చదివిస్తాడు. రమేష్ టైపిస్ట్‌గా సెలెక్ట్ ఐతే పట్నంలోనే కాపురం వుంటారు. ప్రతీ పండక్కి నాగన్నే వెళ్ళి తీసుకొచ్చే వాడు. కొడుకు, కోడలిని ఆప్యాయంగా తాటి మంజలు, తేనె కోసుకొచ్చి బాగా చూసుకొనేవారు. ఊళ్ళో ఎలక్ట్రికల్ బల్బులు, రంగు కాగితాలు కట్టడం అందరూ కలిసి సరదాగా ఉండేవాళ్ళు. ఒకరోజు పండక్కి పిల్చుకొద్దామని వెళ్లిన నాగన్నకు కోడలు మేము కమ్మొల్లమని చెప్పి ఇల్లు

అద్దెకు తీసుకున్నామని, మంగలోల్లమని తెలిసేసరికి ఇల్లు ఖాళీ చేయమంటున్నారు. బాబు ఊళ్ళో మాట్లాడే అధ్వానపు మాటలు మాట్లాడుతున్నాడు మేము ఊరికి రాలేమని చెబుతుంది. నాగన్న చేసేదేమిలేక బాధతో ఇంటికి వెళ్ళి బాధపడుతూ భార్యకు పండుగ రోజు వస్తారు ఆరోగ్యం బాగాలేదంట అని చెప్తాడు. రమేష్ పార్కులోకి వెళ్ళి ఒంటరిగా కూర్చొని అన్ని గుర్తుచేసుకొని బాధతో ఊరికి వెళ్ళడానికి బయలుదేరుతాడు. ఇదీ స్థూలంగా కథ.

కథలో పండుగ రోజు అని కూడా చూడకుండా వృత్తిని చేసుకుంటున్న నాగన్న బతుకును చిత్రించాడు. తన తండ్రి చనిపోతూ ఆస్తిగా తోలుసంచి వృత్తి మీద ఆధారపడి జీవించమని చెబుతాడు. ఏది తమ తరాల ఆస్తిగా గుర్తుచేశాడు. రాయలసీమ ప్రాంతాల్లో ఫ్యాక్షన్ గొడవలను ఈ కథలో చెప్పాడు. యల్లారెడ్డి కొండారెడ్డిని చంపమని పొలం, ఆస్తి ఆశ చూపిన కూడ తన వృత్తిపై గౌరవంతో తన తండ్రి మాటలను గుర్తు చేసుకోవడం ద్వారా వృత్తిపై ఉన్న గౌరవం, నాగన్న వ్యక్తిత్వం అవగతం చేసుకోవచ్చు. రమేష్‌ను నాగన్నను ఊళ్ళో ఒరేయ్ మంగలోడ అని పిలవనివ్వడం యిష్టం లేక డిగ్రీ చదివించి ఉద్యోగంలో స్థిరపడినందుకు నా వృత్తిని నమ్ముకొని జీవనం సాగించకుండా ఉద్యోగంలో స్థిరపడ్డాడని సంతోషపడటం, టౌన్‌లో కమ్మొల్లమని చెప్పి ఇల్లు అద్దెకు తీసుకున్నాం. మంగల్లోలైతే ఇల్లు అద్దెకివ్వరని చెప్పడం ద్వారా కుల వివక్షను రచయిత చెప్పాడు. మంగలొల్లు అంటే ఇంత అవమానంగా వుంటుందంటే వాన్ని చదివించే వాన్నికాను అని బాధ పడతాడు. కన్నపేగును దూరం చేసే చదువులు వుంటే ఎంత లేకపోతే ఎంత అనుకుంటాడు. ముందు ఉద్యోగం వచ్చిందని సంతోషపడ్డ నాగన్న ఇల్లు ఇవ్వరనే విషయంలో ఎంతో మదనపడ్డాడు. పండుగలు వస్తే పల్లెటూళ్ళలో బంధువులతో వీధుల్లో రంగు కాగితాలు అంటించడం, ఎలక్ట్రిక్ బల్బులు వేయించడం ఎంతో ఆనందంగా వుంటుందని పల్లెటూరి వాతావరణం గురుకు చేశాడు. తమ జీవితాలను మార్చుకొని, ఆచార వ్యవహారాలను మార్చుకొని వుండటం అనేది సాధ్యపడని విషయం అని ఆ మట్టివాసనలు వెంటాడుతూనే వుంటాయని చెప్పాడు. రమేష్ పార్కులో కూర్చొని ఊరివాళ్ళను, ఊరి సంబరాన్ని గుర్తుచేసుకుంటూ తమది కాని జీవితం కోసం కన్నవాళ్ళని దూరం చేసుకొని బతకడం ఎంత కష్టమో, పొద్దున లేచినప్పటి నుండి తమ ఆలనా పాలనా చూసుకునే తల్లిదండ్రులను కన్నబిడ్డలను వేరు చూసే జీవితం అవసరం లేదని, చివరికి మనకు చదువు వున్నా, ఉద్యోగం చేసినా, చేయకపోయినా, ఇల్లు అద్దెకిచ్చినా, ఇవ్వకపోయిన చెమటోడ్చి తాగి తందనాలడే, ఆవేశాలను, ఆనందాలను, స్నేహాన్ని, ద్వేషాన్ని కలబోసుకుని స్వచ్ఛంగా, నగ్నంగా బతికే అలగా జనం కావాలని రమేష్ ఊరికెళ్ధామని బయలుదేరుతాడు. డబ్బు, హెూదా ఎన్ని వున్నా ఊరు కన్నతల్లిని మరువకూడదని, బాధలు పంచుకునే మనవాళ్లు లేకపోతే జీవితం ఎందుకు అని రమేష్ పాత్ర ద్వారా ఆలోచింపచేశాడు.అలాగే నాగన్న మంగలోల్లమని ఇల్లు అద్దెకి ఇవ్వట్లేదని గుర్తు చేసుకొని బాధపడుతూ ఆడపం సంచిని విసిరి కొడతాడు. ఇక్కడ కూడా కులం నశించిపోవాలని నాగన్న పాత్ర ద్వారా చెపుతాడు.

**అడివోడు :**

శ్రీనివాస మూర్తి రచించిన 'అడివోడు' అనే కథ 'పల్లె మంగలికతలు' లోనిది. ఈ కథలో గూని మాదన్న ఊరి పెద్దలు చెప్పిన కట్టుబాట్ల ద్వారా వృత్తికి అడ్డుపడింది. మాదన్నకి అడివోడు స్నేహితుడు. తల్లిదండ్రులు చనిపోయిన తర్వాత బడిమానేసినప్పట్నుంచి ఉప్పిరి కృష్ణన్న అన్న పేరు కాసత్ అడివోడుగా పిలవటం మొదలు పెట్టారు. అడివోనికి రాని విద్య లేదు. ఏ పనిలో నేర్పరి ఎవరుంటారో వాళ్ళ వెంటపడి మరీ పని నేర్చుకుంటారు. ఎద్దు నేలబడితే ఊళ్ళో ఎంతమంది ఎన్నో ప్రయత్నాలు చేసినా లాభం లేకపోతే అడివోడు వచ్చి వానికి తెలిసిన నాటు వైద్యం చేసి ఎద్దును పరిగెత్తేలా చేస్తాడు. ఊరంతా అడివోన్ని మెచ్చుకుంటారు.

ఆ ఊరి మాదిగలు పక్కురికెళ్ళి క్షౌరం చేయించుకోస్తూ మాదన్న కనబడి నువ్వే చేస్తే మేము నీదగ్గరికే

వస్తాం కదా అని వాళ్ళంటే ఊరి కట్టుబాటు కాదంటే ఊరెళ్ళ గొడతారని మాదన్న అంటాడు. నీకు వచ్చే లాభం నువ్వు చేసుకొ. అంటే మాదన్న రెడ్డి దగ్గరికి వెళ్లగానే ఏందిరే. పోయినా ఆదివారం పిలిస్తే రాలేదు అనడిగితే జ్వరం వస్తే టౌన్‌కి పోయుంటి రెడ్డి అంటాడు. మాదన్న వచ్చిన విషయం తెలిసిన రెడ్డి ''ఊరి కట్టుబాట్లు కాదనే ధైర్యం ఎవరికి ఉందిరా కాళ్ళు ఇంచుతా మాదిగ నా కొడకా'' అంటూ మాదన్నను తమ్ముని దగ్గర తీసుకున్న ఐదువేల రూపాయలు ఇమ్మంటాడు అని చెప్పగానే మాదన్న గొంతులో భయంతో మాటరాక తిరిగివస్తాడు. ఎలక్షన్లలో రెడ్డి బ్యాలెట్‌లోకి నీళ్ళు పోయడం, పోలీసోనికైతే కొమ్ములు వచ్చాయా అంటూ దౌర్జన్యం చేశారు. మాద్దన్న రెడ్డి దగ్గర జరిగిన విషయం తెలుసుకొని అడివోడు మాదన్న వెంట తిరిగి పని నేర్చుకొని టౌన్‌కెళ్ళి రాత్రికి రాత్రి మంగలి షాపు పెట్టి రెడ్ల యిల్లు పేల్చివేత ప్రయత్నం, మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం నలుగురికి గాయాలు అన్న వార్తలతో షాపు బయట పేపర్లు అంటించడానికి మాదిగలు అందరూ కలిసి సహాయం చేస్తారు. షాపు ఓనర్ మాదన్న నీ కింద నేను పనిచేస్తున్న అని అంటాడు. క్షౌరం కోసం షాపు ముందు ఉన్న జనాలను చూసి మాదన్న కడుపు నిండినంత సంతోషం అయింది.

ఈ కథలో మాదన్న రెడ్డి దగ్గరకు వెళ్ళినప్పుడు రెడ్డి మాటల ద్వారా దౌర్జన్యం, దోపిడిని గురించి రచయిత చెప్పాడు. రెడ్డితో పనుండి వెళితే సూటిపోటి మాటలతో భయపెట్టడం, డబ్బు అడిగి భయపెట్టడం వంటి మాటల ద్వారా ఊరి జనాలను తమ చెప్పుచేతల్లో పెట్టుకోవడం గమనించవచ్చు. ఇలా రెడ్ల ఆధిపత్యం ప్రతి ఊరిలోనూ ఇలాంటి సంఘటనలు, అనగారిన కులాలకు ఆధిపత్య కులాలకు మధ్య జరుగుతున్న సంఘటనలు రచయిత చెప్పాడు. మాదన్న వృత్తిని ఊరి కట్టుబాట్ల కోసం మానేయడం అది ఇతరులు చెప్తే గుర్తు చేసుకోవడం వంటివి కదిలించే సంఘటనలు.

స్నేహితుడి బాధ చూడలేక అడివోడు పని నేర్చుకొని రాత్రికి రాత్రి మంగలి షాపు పెట్టి రెడ్లపై జరిగిన సంఘటనల పేపర్లను షాపు బయట అతికించడం, మాదిగలు సహాయం చేయడం వంటి సంఘటనల ద్వారా అడివోడు రెడ్లకు వైరం పెట్టుకునేందుకు సిద్ధపడి షాపు పెట్టి స్నేహితుడికి గొప్ప సహాయం చేశాడు. షాపు పెట్టేటపుడు కింది వర్గాల వారందరూ సహాయపడటం ద్వారా ఆధిపత్య కులాల వారిని ఎదిరించడానికి కింది వర్గాల వారందరు ఏకమవుతారనే ప్రతీకను చూపాడు. మాదన్న అడివోనికి ఊరి కట్టుబాట్లు గుర్తుచేస్తే నువ్వు షాపు ఓనర్ నేను కూలి చేస్తున్నానంతే అన్న మాటల ద్వారా అడివోని చాకచక్యం గమనిస్తాం. షాప్ ముందు లైన్లో నించోని ఉన్న జనాలను చూసి మాదన్న సంతోష పడ్డాడు. మాదన్న పాత్ర ద్వారా వృత్తులు నశించకూడదనే అభిప్రాయాన్ని చెప్పాడు.

'పల్లె మంగలి కతలు' కథా సంకలనంలో ఉన్న మూడు కథలు కూడా ముందుమాటలో చెప్పినట్టు మనుషుల ఎదుగుదలకి అడ్డంకి అయినదేదయినా అంతరించి పోవాల్సిందే అన్నట్టు. వృత్తులను తమ తండ్రులు ఇచ్చిన ఆస్తిగా భావించి జీవనం చేసే మొగిలప్ప, నాగన్న పాత్రల ద్వారా ఆడపం సంచిని కాలువలోకి విసిరిన మొగిలప్ప, మంగలి సంచిని విసిరేసిన నాగన్నలు వృత్తులు వివక్షకు గురవుతూ తమ ఎదుగుదలకి అడ్డంకి అయిన వృత్తులు నశించిపోవాలని కోరుకున్నట్టు రచయితలు చెప్పడం గమనించవచ్చు. షాపు పెట్టిన మాదన్న బంకు ముందు లైన్లో నించున్న వారిని చూసి మాదన్నకు ఆనందం కలగటం గమనించవచ్చు. మాదన్న పాత్ర ద్వారా వృత్తులు నశించకూడదనే విషయాన్ని చెబుతున్నాడు.

Volume 9, Issue 6(7), June 2020

# International Journal of Multidisciplinary Educational Research

Published by
Sucharitha Publications
Visakhapatnam
Andhra Pradesh – India
Email: victorphilosophy@gmail.com
Website: www.ijmer.in

# Editorial Board

**Editor-in-Chief**
**Dr.K. Victor Babu**
Associate Professor, Institute of Education
Mettu University, Metu, Ethiopia

## EDITORIAL BOARD MEMBERS

**Prof. S. Mahendra Dev**
Vice Chancellor
Indira Gandhi Institute of Development Research, Mumbai

**Prof.Y.C. Simhadri**
Vice Chancellor, Patna University
Former Director
Institute of Constitutional and Parliamentary Studies, New Delhi &
Formerly Vice Chancellor of
Benaras Hindu University, Andhra University
Nagarjuna University, Patna University

**Prof. (Dr.) Sohan Raj Tater**
Former Vice Chancellor
Singhania University, Rajasthan

**Prof.R.Siva Prasadh**
IASE
Andhra University - Visakhapatnam

**Dr.V.Venkateswarlu**
Assistant Professor
Dept. of Sociology & Social Work
AcharyaNagarjuna University, Guntur

**Prof. P.D.Satya Paul**
Department of Anthropology
Andhra University – Visakhapatnam

**Prof. Josef HÖCHTL**
Department of Political Economy
University of Vienna, Vienna &
Ex. Member of the Austrian Parliament
Austria

**Prof. Alexander Chumakov**
Chair of Philosophy
Russian Philosophical Society
Moscow, Russia

**Prof. Fidel Gutierrez Vivanco**
Founder and President
Escuela Virtual de AsesoríaFilosófica
Lima Peru

**Prof. Igor Kondrashin**
The Member of The Russian Philosophical Society
The Russian Humanist Society and Expert of The UNESCO, Moscow, Russia

**Dr. Zoran Vujisiæ**
Rector
St. Gregory Nazianzen Orthodox Institute
Universidad Rural de Guatemala, GT, U.S.A

**Prof.U.Shameem**
Department of Zoology
Andhra University Visakhapatnam

**Dr. N.V.S.Suryanarayana**
Dept. of Education, A.U. Campus
Vizianagaram

**Dr. Kameswara Sharma YVR**
Asst. Professor
Dept. of Zoology
Sri.Venkateswara College, Delhi University, Delhi

**I Ketut Donder**
Depasar State Institute of Hindu Dharma
Indonesia

**Prof. Roger Wiemers**
Professor of Education
Lipscomb University, Nashville, USA

**Dr.Kattagani Ravinder**
Lecturer in Political Science
Govt. Degree College
MuluguTelangana

**Dr.B.S.N.Murthy**
Department of Mechanical Engineering
GITAM University,Visakhapatnam

**Dr. Mustapha Inul Manuha**
Institute of Indigenous Medicine
University of Colombo, SL.

**Dr.S.V Lakshmana Rao**
Coordinator
A.P State Resource Center
Visakhapatnam

**Dr.S.Kannan**
Department of History
Annamalai University
Annamalai Nagar, Chidambaram

**Dr. B. Venkataswamy**
H.O.D.,& Associate Professor
Dept. of Telugu, P.A.S. College
Pedanandipadu, Guntur, India

**Dr.E. Ashok Kumar**
Department of Education
North- Eastern Hill University, Shillong

**Dr.K.Chaitanya**
Department of Chemistry
Nanjing University of Science and Technology
People's Republic of China

**Dr.Sandeep Narula**
Dept. of Management Sciences
IIHMR University, Jaipur

**Dr. BipashaSinha**
S. S. Jalan Girls' College
University of Calcutta,Calcutta

**Prof. N Kanakaratnam**
Dept. of History, Archaeology & Culture
Dravidian University, Kuppam
Andhra Pradesh

**Dr. K. John Babu**
Department of Journalism & Mass Comm
Central University of Kashmir, Kashmir

**Dr.T.V.Ramana**
Department of Economics, Andhra University
Campus, Kakinada

**Dr.Ton Quang Cuong**
Dean of Faculty of Teacher Education
University of Education, VNU, Hanoi

**Prof. Chanakya Kumar**
Department of Computer Science
University of Pune,Pune

**Prof. Djordje Branko Vukelic**
Department for Production Engineering
University of Novi Sad, Serbia

**Prof.Shobha V Huilgol**
Department of Pharmacology
Off- Al- Ameen Medical College, Bijapur

**Prof.Joseph R. Jayakar**
Department of English
GITAM University
Hyderabad

**Prof. Francesco Massoni**
Department of Public Health Sciences
University ofSapienza, Rome

**Prof. Mehsin Jabel Atteya**
Al-Mustansiriyah University
College of Education
Department of Mathematics, Iraq

**Prof. RonatoSabalzaBallado**
Department of Mathematics
University of Eastern Philippines,Philippines

**Satheesha H**
Mettu University
Mettu, Ethiopia

**Dr.J.B.Chakravarthi**
Assistant Professor
Department of Sahitya
Rasthritya Sanskrit Vidyapeetha, Tirupati

**Dr.NiLuh Putu Agustini Karta**
Department of Tourism
TriatmaMulya Institute of Economy
Bali, Indonesia

© **Editor-in-Chief, IJMER®**
**Typeset and Printed in India**
**www.ijmer.in**

**IJMER, Journal of Multidisciplinary Educational Research, concentrates on critical and creative research in multidisciplinary traditions. This journal seeks to promote original research and cultivate a fruitful dialogue between old and new thought.**

## C O N T E N T S

**Volume 9** **Issue 6(7)** **June 2020**


| S.No | | Pg.No |
|---|---|---|
| 1. | కుటుంబ వ్యవస్థ - భారతీయ సంస్కృతి<br>డాక్టర్ లేబాకు విజయ కృష్ణారెడ్డి (ఎల్వీకే) | 1 |
| 2. | తెలుగు సాహిత్యంలో భారతీయ సంస్కృతి అంశాలు<br>ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, | 7 |
| 3. | భారతీయ సంస్కృతి - తెలుగుసాహిత్యం<br>ఆచార్య కె. దామోదరనాయుడు | 18 |
| 4. | సాహిత్యవిమర్శ – భారతీయత<br>డా. సిహెచ్. లక్ష్మణ చక్రవర్తి | 23 |
| 5. | 'ఆధ్యాత్మిక సంస్కృతి - అచలం'<br>డా॥ వి.త్రివేణి | 28 |
| 6. | సాహిత్యం (కవిత్వం–వైవిధ్యం) – మానవీయ విలువలు<br>డా॥ బోద జగన్నాథ్ | 37 |
| 7. | తెలుగు సాహిత్యం - భారతీయ సంస్కృతి<br>డా.కె. కరుణశ్రీ | 40 |
| 8. | రాయలసీమ కరువుసంస్కృతి<br>(మొలకల పున్నమి - వేంపల్లిగంగాధర్)<br>గోపవరం పద్మప్రియ | 44 |
| 9. | సుళ్ళు ఉత్సవం<br>మల్లెంబాక వెంకటరావు | 51 |
| 10. | 'మహాభారతంలో చతుర్విధ పురుషార్థాలు'<br>డా. గోదావరి వేంకట మురళీ మోహన్ | 53 |
| 11. | తెలుగు కవయిత్రుల కవిత్వం<br>ఆనాటి స్త్రీల సామాజిక స్థితిగతుల చిత్రణ<br>**Dr.N.Suryakanthi** | 60 |
| 12. | శతక సాహిత్యంలో ధార్మికాంశాలు<br>డాక్టర్ తండు కృష్ణయ్య | 65 |
| 13. | చేనేత వృత్తి పురాణం – పద్మశాలి పురాణం<br>రావిరాల లక్ష్మీకాంతం | 74 |

14. రామాయణంలో – మానవ సంబంధాలు 80

డా. కనుకుర్తి. ఈశ్వరమ్మ

15. భారతీయ సంస్కృతి – అతిథి దేవోభవ 83

డా॥ మంగమూర మునిలక్ష్మి

16. మలయాళీ సంస్కృతిని ఆవిష్కరించిన 'అగ్నిసాక్షి' 87

డా. నల్లపనేని విజయలక్ష్మి

17. శ్రీనాథుని ఈశ్వరార్చన కళాశీలత - సాంస్కృతిక వైభవం 90

డా॥ జి. స్వర్ణలత

18. గిరిజనుల సాంఘీకాచారాలు 94

డా॥ గుంటుపల్లి గౌరి

19. చిత్తూరు జిల్లా గంగ జాతర విశేషాలు 100

డా॥ చిలకా అనిత,

20. ఎఱ్ఱన భారతం – భారతీయ సంస్కృతి 105

డాక్టర్ కానుకొల్లు బాలకృష్ణ

21. సాహిత్యం - సమాజం 109

డాక్టర్ మానస మునిరత్నం

22. ప్రపంచీకరణ నేపథ్యంలో - టీవీ -కుటుంబ సంబంధాలు 113

డా. ,ఇ. వాసు

23. నామిని సినబ్బకథలు – కుటుంబ వ్యవస్థ 119

కటంరెడ్డి రామలింగారెడ్డి

24. షోడశ సంస్కారములు – భారతీయత 123

డా॥ పొందూరి మల్లికార్జున వరప్రసాద్

25. సాంఘిక ఆచార వ్యవహారాలు 129

డాక్టర్ వాసిలి చెంచురామయ్య

26. కుటుంబ వ్యవస్థ 134

పి యామిని అమ్మాజీ

27. జానపద సాహిత్యం - ప్రధాన ప్రక్రియలు 139

శ్రీమతి జొన్నలగడ్డ శ్యామలా దేవి,

28. తెలుగు సాహిత్యంలో భాగవతం – పోతన భక్తితత్వ కవిత్వం 146

డా॥ వి. శివనాగార్జున రెడ్డి,

29. ఆధునిక గిరిజన కవిత్వం – సాంస్కృతిక ప్రపంచీకరణ 151

Dr. Nunavath Rambabu

30. ఆధునిక తెలుగు కవిత్వంలో 'రాయలసీమ ఆకలికేకలు,కరువులు 158

డా.జి.వెంకట రమణ,

31. కూనలమ్మ పదాలు - సామాజికాంశాలు 162

డా॥ పి. జయచంద్రుడు,

32. "గిరిజన సంస్కృతికి ప్రతీకలు పండుగలు" 168

జె.సంగీత,

33. భారతీయ కుటుంబ వ్యవస్థ-గొప్పదనం 171

శ్రీమతి డా.ఎన్.శారద

34. స్త్రీవాద సాహిత్యం – పరిణామం 176

డా . కె . గిరిజ

35. భగవద్గీతలో మానవ జీవితాదర్శములు, విలువలు 181

కె. మాధవి

36. "భారతీయ సంస్కృతికి దర్పణం-నిగమశర్మ అక్క ఔచిత్యం" 185

డా॥ ఏ. నాగజ్యోతి,

37. కుటుంబ వ్యవస్థ 190

డా॥ కొయ్యా శ్రీనివాసులు

38. 19 వ శతాబ్ధి ప్రారంభంలోని తెలంగాణ చారిత్రక సాంస్కృతిక నేపథ్యం 193

ఏ.వెంకటప్రసాదు

39. ఆంధ్రమహాభారతం – సామాజిక విలువలు 195

Dr. V.K.T. MAHALAKSHMI,

40. రాయలసీమ వృత్తి కథల్లో సంస్కృతి సంప్రదాయాలు 199

కందుకూరు శ్రీధర్

41. ప్రాచీన శాస్త్ర పునరావలోకనం – శిలాయజ్ఞం నవల 205

డా॥ జంపాల అనూరాధ

42. దివిసీమ సాహిత్య కళారూపం – యక్షగానం 211

కైలా హేమ బాంధవి,

43. కర్నూలు జిల్లా – గ్రామీణ గేయాలు 214

డా. మల్లెపోగు.వెంకటలక్ష్మమ్మ

44. చింతామణి నాటకం - పాత్ర చిత్రణ 219

తోట రామకృష్ణ

45. రాయల యుగములో వేషధారణ 222

రౌతు లక్ష్మీనారాయణమూర్తి

46. *కందుకూరి వారి అభిజ్ఞాన శాకుంతలం - భారతీయ సంస్కృతి* 227

*డా: పి. అనసూయా ప్రసన్న లక్ష్మి,*

47. దేవాలయము - సంగీతము 239

డా॥ జి.సుహాసిని

48. వేదాలల్లో మన భారతీయ సంస్కృతి 243

-చక్రహారి రమణ

49. జానపదుల సాంఘికాచారాలు - ఆరోగ్య రహస్యాలు 250

M. Ramalakshmi

50. భారతీయ సంస్కృతి – అహింసాస్వరూపం 258

డా. ఎస్.ఎల్.వి. ఉమామహేశ్వరరావు

51. ఆదర్శనీయం బారిష్టర్ పార్వతీశం 263

పరుమల భరత్

52. భారతీయ సంస్కృతీ సాదానికి పునాది - షోడశ సంస్కారములు 266

డా.విన్నా నరసింహస్వామి

53. అనివార్యమైన మహాభారత యుద్ధం 272

Dr. R.HAREENA KALAA

54. అన్నమయ్య కాలంనాటి సాంఘిక పరిస్థితులు 276

డా॥ రాచపాళెం పురంధీశ్వరి

55. భారతీయ సంస్కృతి – అనువాద సాహిత్యం 281

డా. కె. జ్యోతిలక్ష్మి,

56. జానపద కళలు – సంస్కృతికి ప్రతిరూపాలు 288

డా॥ డి.మస్తానమ్మ

57. తెలంగాణా బంజారా తీజ్ పండుగ గెయాలు - ఒక పరిశీలన 294

అజ్మీర సుజాత

58. తెలుగుసాహిత్యంలో "గురుదక్షిణ" 298

డా॥ గుమ్మనూరు ఉషారాణి

59. హరవిలాసం – సంస్కృతి, సంప్రదాయాలు 305

డా॥ దోమల ధాత్రికుమారి,

60. డా॥ బొర్రా గోవర్ధన్ బౌద్ధ సాహిత్యం - పరిశీలన 311

ఎలగొండ రాములు

61. ఆదివాసీల అస్తిత్వం సాంస్కృతిక పోరాటం 317

నందిగామ నిర్మలకుమారి

62. తిరుప్పావై లో తెలుగు సంస్కృతి పరిమళాలు 321

డా. ఎస్. దివిజాదేవి,

63. శకుంతలోపాఖ్యానం – భారతీయ సంస్కృతి 326

డా॥ డి. ప్రవీణ

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :6.514(2020); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed:VOLUME:9, ISSUE:6(7), JUNE :2020

# రాయలసీమ వృత్తి కథల్లో సంస్కృతి సంప్రదాయాలు

కందుకూరు శ్రీధర్
పరిశోధక విద్యార్థి
తెలుగు శాఖ
హైదరాబాదు విశ్వవిద్యాలయం
హైదరాబాదు-46
9963325206

## 1. పరిచయం

భారతదేశం గొప్పతనం గురించి ప్రపంచదేశాలు ఇప్పుడు కరోనా సమయంలో ప్రశంసించడం భారతీయుడిగా గర్వించదగ్గ విషయం. ఇలా ప్రశంసలు పొందదానికి కారణం మనదేశంలో మనం అవలంభిస్తున్న  సంస్కృతులు, సంప్రదాయాలు, ఆచారాలు, అలవాట్లు, ఆహారాలు ఇలా అనేక అంశాలు అని చెప్పవచ్చు. ఈ దేశంలో అనేక మతాలు, అనేక తెగలు, అనేక కులాలు, అనేక వర్గాలు, అనేక కుటుంబాలు  ఇలా రకరకాల అంశాల కలగలుపు ఉన్నా ఐకమత్యంలో ఎటువంటి ఇబ్బందులు లేవు అందుకనే భిన్నత్వంలో ఏకత్వం గల దేశం అని అంటారు. ఈ దేశంలో అనేక రాష్ట్రాలు, అనేక జిల్లాలు, అనేక మండలాలు, అనేక గ్రామాలు ఉన్నాయి. అన్నిటికి మూలం గ్రామాలు. అందుకే దేశానికి పట్టుకొమ్మలు పల్లెలు అంటారు. ఈ పల్లెలలో అవలంభించే కుటుంబ విధానం మనిషిలో ఒక మానసిక ప్రవర్తనను కలుగజేస్తుంది. ఈ ప్రవర్తన ఆధారంగా తన భవిష్యత్తు నిర్మితవుతుంది. కాబట్టి కుటుంబ విధానం ఆధారంగానే మనకు సంస్కృతులు సంప్రదాయాలు తెలుస్తాయి. వీటిని మనం తెలుసుకొని తర్వాత తరాలకు అందజేయాల్సిన బాధ్యత మనపై ఉంది. తెలుగు సాహిత్య ప్రక్రియలలో ఎక్కువ ప్రజాధరణ పొందినది కథ. ఈ కథ అలా అధరణ పొందదానికి దానికి ఉన్న లక్షణాలే కారణం. నేను రాయలసీమ ప్రాంతానికి చెందినవాణ్ణి అందుకని రాయలసీమ వృత్తి కథల్లోని సంస్కృతి సంప్రదాయలను తెలియజేయడం ఈ పత్రం ప్రధాన ఉద్దేశం.

రాయలసీమ నుండి అనేక వృత్తి కథలు వచ్చాయి. అయితే వాటన్నిటిని ఇక్కడ చెప్పడం కుదరదు అందుకని కంసాలి వృత్తి కథల్లో సంస్కృతి సంప్రదాయాలు ఎలా ఉన్నాయో తెలపడం ఈ పత్ర పరిధిగా నిర్ణయించుకున్నాను. రాయలసీమలో కంసాలి వృత్తికి సంబంధించి నాలుగు కథలు వచ్చాయి. అవి 'కొలిమి, అన్నంగుడ్డ, సానరాయి, కొలిమి' వీటి రచయితలు వరుసగా 'కొలకులూరి ఇనాక్, సుంకోజి దేవేంద్రాచారి, వి ఆర్ రాసాని'. ఈ కథల గురించి తెలుసుకొనే ముందు కంసాలి వృత్తి చరిత్ర గురించి తెలుసుకొని తర్వాత కథల్లోకి వెళ్దాం.

## 2. కంసాలి వృత్తి చరిత్ర:

### 2.1. వ్యుత్పత్తి

కంసాలీలు విరాట్ విశ్వకర్మ సంతతి. విరాట్ విశ్వకర్మ పంచ ముఖాల నుండి మను, మయ, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞ బ్రహ్మలు అనువారు ఉద్భవించారు. ఈ పంచ బ్రహ్మల నుండి అయోకార (కమ్మర), దారుకార (వడ్రంగ), కాంస్యకార (కంచర), శిల్పకార, స్వర్ణకార అనే ఐదుగురు విశ్వబ్రాహ్మణులు ఉద్భవించారు.

సహజంగా పూర్వకాలంలో వీరంతా, గ్రామంలో ఒక స్థలంలో ఈ ఐదు వృత్తులనూ చేస్తూ గ్రామానికి కావల్సిన వస్తువులను సమకూర్చేవారు. ఆ స్థలాన్నే విశ్వకర్మశాల అని ఆ రోజుల్లో వ్యవహరించేవాళ్ళు. క్రమేణా ఆ పేరు కాస్తా 'కర్మశాల'గా మారి, 'కమశాల'గా మారి, 'కంసాల' కులం పేరుగా, ఆ కులంలో పుట్టిన వారిని 'కంసాలి' గా పిలవడం జరిగింది.

### 2.2. అయోకారుడు

అయోకారుడు ముడి ఇనుమును సంగ్రహించడం, ఇనుమును తయారుచెయ్యడం, ఆ ఇనుముతో వ్యవసాయానికి కావల్సిన కర్రు, పార, పలుగు, గునపం, గొడ్డలి, బండికట్టు మొదలైనవి తయారుచేయడం. అలాగే దేశానికి కావల్సిన వంతెనలు, పరిశ్రమలు, పడవలు, ఫిరంగులు... ఇలా ఇనుప వస్తువు ప్రతిదీ చేసి ఇచ్చే మొట్ట మొదటి మెటల్ ఇంజనీర్ ఇతనే. ఆ రోజుల్లోనే వీరు చేసిన ఇనుములోని స్వచ్ఛత ఈ రోజుకీ నేటి విదేశీ ఇంజనీర్లు సైతం రాబట్టలేకున్నారు.

### 2.3. ధారుకారుడు

దారుకారుడు (వడ్రంగి)వ్యవసాయానికి కావల్సిన కాడి, మేడి, నాగలి, బండి..మొదలైనవీ తయారుచేయడం. అలాగే ప్రజలు బ్రతకడానికి కావల్సిన ఇల్లు, తలుపు, ద్వారబంధం, పీట,

మంచం.. మొదలగు మానవ జీవిత చరిత్రలో అభివృద్ధికి మొట్టమొదటి మెట్టైన 'చక్రంను తయారుచేసింది ఈయనే.' చెక్కతో తయారయ్యే ప్రతిది...పిల్లలు ఆడుకునే బొంగరం నుండి దేవుణ్ణి ఊరేగించే రథం వరకూ, ఊయల నుండి పడవల వరకు..తయారు చేసిన మొట్ట మొదటి వుడ్ ఇంజనీర్ ధారుకారుడు.

### 2.4. కాంస్యకారుడు

కాంస్యకారుడు ప్రజలకు కావల్సిన ఇత్తడి, రాగి, కంచు పాత్రలు ఉగ్గు గిన్నెల దగ్గర్నుండి గంగాళాల వరకు ... ముడి ఇత్తడి సంగ్రహించడం దగ్గర్నించి, దానిని రాగిగా, కంచుగా మార్చి కరిగించి కావల్సిన ఆకారంలోకి పోత పోసే వరకు ఉద్ధరిణిల దగ్గరినుండి ఊరేగింపు వాహనాల వరకూ... ప్రతి పని చేసే మొట్ట మొదటి వ్యక్తి కాంస్యకారుడు.

### 2.5. శిల్పకారుడు

శిల్పకారుడు (శిల్పి) అంటే రాళ్ళను విగ్రహాలుగా చేసేవాడు అని కాదు. ఏదైనా తయారు చేసే వాడు (క్రియేటర్)అని అర్ధం. దురదృష్టవశాత్తూ, శిల్పి అంటే శిల్పాలు చెక్కే వాడు అని అర్ధం మారి పోయింది. శిల్పి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ నాడు మన భారతదేశంలో మనం చూస్తున్న విగ్రహాలు, అద్భుతమైన దేవాలయాలు, మహామహా నిర్మాణాలు, వంతెనలు, శిలా శాసనాలు, అజంతా ఎల్లోరా గుహలు, కోటలు, మహల్ లు, చెరువులు, ఏకశిలా రథాలు,...... ఎన్ని చేశారో మహానుభావులు. వీరినే 'స్థపతులు' అని అంటారు. జంతర్ మంతర్, నలందా విశ్వవిద్యాలయం, తాజ్మహల్, చార్మినార్, మహాబలిపురం, తిరుపతి, శబరిమల, ఎర్రకోట, గోమతేశ్వర, మధురమీనాక్షి.....ఇలా శిలా నిర్ణయం దగ్గర నుండి విగ్రహాలు చెయ్యడం దగ్గర నుండి, స్థల పరీక్ష దగ్గర నుండి, వాస్తు పూజ దగ్గర నుండి, భవన లేదా దేవాలయ ప్లాన్ దగ్గర నుండి... గృహ ప్రవేశం లేదా దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపనాధికార పర్యంతం...వీరు చెయ్యలేని, వీరి చెయ్యి లేని పని లేదు. వీరు ప్రపంచ దేశాలలో భరత ఖండాన్ని సగర్వంగా తల ఎత్తుకునేలా చేసిన పుణ్యమూర్తులు. భారతదేశానికి పర్యాటకం మీద ఆదాయం రావడానికి మూలకారణం వీరి చలవే. వీరి కట్టాడాలలోని నైపుణ్యాన్ని, రహస్యాలను ఈనాటికీ మేటి విదేశీ సైంటిస్ట్ లు సైతం అందుకోలేక పోతున్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి అసలైన ఇంజనీర్లు వీరు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :6.514(2020); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed:VOLUME:9, ISSUE:6(7), JUNE :2020

### 2.6. స్వర్ణకారుడు

స్వర్ణకారుడు అంటే ముడి బంగారాన్ని సేకరించి దాని నుండి అసలైన బంగారం గ్రహించి, దానికి రత్న మాణిక్యాలను కూర్చి, దాన్ని అనుభవ యోగ్యంగా, ఆభరణాలుగా మార్చగలిగిన వాడు.

### 3. కంసాలి వృత్తి కథలు:

కంసాలి వృత్తి గురించి రాయలసీమ నుండి కొలకలూరి ఇనాక్ కొలిమి అనే పేరుతో మొదటి కథను రాశాడు. ఆ తర్వాత రాసాని కొలిమి అనే పేరుతోనే కంసాలి వృత్తి గురించి రాశాడు. ఆ తర్వాత కంసాలి వృత్తి గురించి రాసిన కథకులలో సుంకోజి దేవేంద్రాచారి ముఖ్యుడు. ఆయన అన్నంగుడ్డ, సానరాయి అనేపేర్లతో కథలు రాసి ఎంతో పేరు ప్రఖ్యాతులు పొందాడు. కంసాలికి పూర్వం ఎంత విలువ ఉండేదో, వారి జీవితం ఎంత హాయిగా గడిచిపోయోదో తెల్పి ప్రస్తుతం ప్రపంచీకరణ వల్ల కంసాలి వారికీ జీవనం కరువైన విషయాన్ని హృదయ విధారకరంగా కథలను నడిపించాడు. వాటిని కింద పరిశీద్దాం.

### 3.1. కొలిమి.

కొలిమి వృత్తి పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉంటుంది. కొలిమి వృత్తిలో ఎన్ని ఇబ్బందులు ఉన్నాయో కొలిమి కథ ద్వారా రాసాని చెప్పారు. అన్యాయంగా పోలీసోడు బొజ్జన్నను జైలుకు పంపే విధానాన్ని కళ్ళకు కట్టినట్లుగా చూపించాడు. పోలీసు రైల్వే ఇనుము తెచ్చి ఇస్తాను అన్నప్పుడు బొజ్జన్న వద్దు అని అనడంలో వృత్తి కులాలకు ఎంత నిజాయతి ఉంది అనేది తెలుస్తుంది. బొజ్జన్నను పోలీసులు పట్టుకొని పోయేటప్పుడు భార్య సాలెమ్మ ఏడుస్తుంటే ఆమెతో ఇలా అన్నాడు. 'ఎందుకే ఏడుస్తావు? మన బతుకే కొలిమి లాంటిది. అది ఎప్పుడూ మండతా ఉండాల్సిందే. ఊరికే ఉండు .... దేవుడు ఎట్టా పెడితే అట్టా గానీ' (పయనం : కొలిమి, పుట55) అంటాడు. దీన్ని బట్టి వృత్తికులాలు వాళ్ళు దేవుణ్ణి నమ్ముతారుగానీ సమస్యకు సంబంధించిన చైతన్యం లేదని తెలుస్తుంది. ఈ వృత్తి తమ తాత ముత్తాల నుండి వస్తుంది. కాబట్టి మనం ఇదే వృత్తిని చేసుకొని బతకాలి మన కట్టుబాట్లు, ఆచారాలు వదలకూడదు అని ప్రతి కంసాలి వ్యక్తి అనుకుంటాడు అని రచయిత తెలియజేశాడు.

### 3.2. అన్నంగుడ్డ

ఈ కథ రచయిత తన సొంత అనుభవంలోంచి రాయడం వల్ల వస్తువులోగాని కథా నిర్మాణంలోగానీ తనదైన ప్రత్యేకమైన శైలిని మనం గమనించవచ్చు. కథ ప్రారంభంలో 'రావుకాలాలు మంచిరోజులు పాటించడం వల్లనే మన బతుకులు ఇట్లా వున్నాయి.' అని ఆచారి భార్య ద్వారా కథకుడు చెప్పించాడు. ఎక్కువగా కాలాలు, ముహూర్తాలు బ్రాహ్మణులూ పాటిస్తారు. ఆ తర్వాత కంసాలిలు పాటిస్తారు. కానీ మారుతున్న కాలానుగుణంగా కంసాలి వృత్తికి ఆధరణ తగ్గిపోతుంది అని పాఠకుడికి కథా ప్రారంభంలోనే ఆ మాటల ద్వారా తెలియజేశాడు. కాలంలో వచ్చిన మార్పుల వల్ల కంసాలి స్థానంలో యంత్రాలు రావడం వల్ల వాళ్ళకి పనిలేక వేరేపని చేయలేక వాళ్ళుపడే మానసిక భాదలను కథకుడు పాఠకుడ్ని ఆలోచన చేసే విధంగా కథను ఆవిష్కరించాడు. పనికోసం వెళ్ళిన చోట పనిలేక వారు అనే మాటలు భరించలేక తమ వృత్తిని వదలలేక చాలా మానసిక క్షోభను అనుభవిస్తున్న వైనాన్ని కథకుడు కళ్ళకు కట్టినట్లు చూపించాడు. అలాగే దేవేంద్రాచారి సానరాయి కథలోనూ, ఇనాక్ గారి కొలిమి కథలోను ఆచారవ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు చెప్తూనే వారి బతుకుల్లోని వెతలను తెల్పారు.

### 3.3. సానరాయి

ఈ కథ రచయిత సుంకోజి దేవేంద్రాచారి. ఈ కథ అంతా తిరుపతిలో జరుగుతుంది. కాంట్రాక్టర్లు, బిల్డర్లు కంసాలి వాళ్ళను ఏ విధంగా మోసం చేస్తారో తెల్పాడు. నెల అద్దెలు కట్టలేక, చేసిన పనికి సరైన కూలీ ఇవ్వక, ఇంట్లో భార్య కడుపుతో ఉంటే ఆసుపత్రికి పిలుచుకొనిపోలేని స్థితిలో కంసాలి వృత్తుకారులు ఉన్నారని వాస్తవ జీవితాన్ని కళ్ళకు కట్టినట్లుగా చిత్రించాడు కథకుడు. సురేంద్ర అనే పాత్రద్వారా మొత్తం కథను నడిపిస్తాడు. సైకిల్ లో పని కోసం తిరిగే సురేంద్రలు నేటికి ఉన్నారు. వాళ్ళ జీవితాల్లో వెలుగు నింపడం కోసం కథకుడు కథ రాసి ప్రజల్ని చైతన్యవంతం చేశాడు. ఇలాంటి కథలు నేటి వృత్తికథకులకు ఆదర్శం.

కంసాలి కత్తులు, గొడ్డల్లు, కొడవళ్లు వంటి లోహ సామానులు చేసేవారు. ఇప్పుడు వాటి అవసరం ఎక్కువలేదు. అయినా యంత్రాలతో తయారైన రడిమేడ్ పరికరాలు సంతల్లో దొరుకుతున్నాయి. గతంలో అక్కడక్కడా "కొలిమి" వుండేది. కాని ఈరోజుల్లో కొలిమి ఎక్కడా లేదు. ఈ తరం పిల్లలకు కొలిమి అంటే అసలు తెలియదు. దానిని బొమ్మల్లో చూపాల్సిందే.

రాయలసీమ కంసాలి వృత్తికథల్లో సంస్కృతి సంప్రదాయాలు, ప్రపంచీకరణ వల్ల నాశనం అవుతున్న భారతీయ కులవృత్తులు వారి జీవిత బాధలు ఇలా అనేక అంశాలను పై విధంగా పేర్కొనవచ్చు.

**ఆకర గ్రంథాలు**

1. కథా నిలయం
2. దేవేంద్రాచారి, సుంకోజి. **అన్నం గుడ్డ కథలు**. తిరుపతి : యుక్త ప్రచురణలు. 2007
3. రాసాని వి ఆర్. **పయనం**. హైదరాబాదు: విశాలాంధ్ర బుక్ హౌస్. 2007.
4. వెంకట సుబ్బయ్య, వల్లంపాటి. **రాయలసీమలో ఆధునిక సాహిత్యం – సామాజిక సాంస్కృతిక విశ్లేషణ**. హైదరాబాద్. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. 1995.

# D.K.Govt. College for Women(A), Nellore

NAAC 'A' Grade & College with potential for Excellence
Affiliated to Vikrama Simhapuri University – A.P.

ज्ञान-विज्ञान विमुक्तये

DODLA KOUSALYAMMA GOVT. COLLEGE FOR WOMEN, NELLORE
EDUCATION IS THAT WHICH LIBERATES
DKW COLLEGE

## International Online Seminar Certificate

**అంతర్జాతీయ అంతర్జాల తెలుగు సదస్సు - 1st & 2nd July, 2020**

**తెలుగు సాహిత్యంలో భారతీయ సంస్కృతి** (Indian Culture in Telugu Literature)

This is to Certify that Mr./Mrs. కందుకూరు శ్రీధర్, పరిశోధక విద్యార్థి ..................... , హైదరాబాదు విశ్వవిద్యాలయం ..................... has participated in the International Online Seminar and presented paper on రాయలసీమ వృత్తి కథల్లో సంస్కృతి సంప్రదాయాలు ..................... (Rayalaseema vrutti kathallo samskruthi sampradayalu .....................), organised by Dept. of Telugu.

Dr. S. Divija Devi
Convener

Dr.Ch.Masthanaiah
Principal

# THE PEDANANDIPADU COLLEGE OF ARTS & SCIENCES

Accredited by NAAC with "B" Grade

PEDANANDIPADU,GUNTUR-522 235,A.P.

Affiliated to Acharya Nagarjuna University,Guntur

## DEPARTMENT OF TELUGU

## CERTIFICATE

This is to certify that Kandukuru Sreedhar research scholar of University of Hyderabad has presented a paper entitled Rayalaseema vrutti kathallo vastuvu, Katha kathanam in the National Webinar on "AADHUNIKA TELUGU SAHITYAM -- SAMAJIKA JEEVANA CHITRANA" Organized by the Department of Telugu,The Pedanandipadu College of Arts & Sciences,Pedanandipadu,Guntur(Dt)-522 235 on 03 rd & 04 th July 2020.

PBYSB0-CE000235

Dr BUSI VENKATASWAMY
Seminar Director

Sri D Eswara Rao
Principal & Chairman

# D.K. Govt. College for Women(A)

**Naac'A' Grade & College with Potential for Excellence**
**Affiliated to Vikrama Simhapuri University**

## Department of Telugu &
## Board of Research Studies
## One Day Online National Workshop
## Research Methods

---

**Kandukuru Sreedhar, Research Scholar, University of Hyderabad,**

*has participated in the One Day Online National Workshop on "Research Methods"*

*on 17 June 2020 Organized by D.K. Govt. College for Women (A), Nellore. A.P.*

**Dr.K.Karuna Sri**
*Head, Department of Telugu*

**Dr.Ch.Masthanaiah**
*Principal*